శ్రీరస్తు.

శ్రీరామచంద్రాయనమః

శ్రీమోక్షగుండరామాయణము

యక్షగానము.

(సవరణకూర్పు)

శ్రీ తాళ్ళూరి నారాయణ సత్కవి విరచితము.

ఎనిమిదవ కూర్పు.

రామా అండ్ కో.,

విద్యావిషయికప్రచారకులు,

ఏలూరు.

సత్యాభిరామా ముద్రణాలయము.

1933

కాపీరైట్ రిజష్టర్డు]

[కాలికోబైండు వెల రు 2-8-0

పోస్టు ఖర్చులు వేరు.

పీఠిక

ఆర్యులారా!

"పరిత్రాణాయ సాధూనాం వినాశాయ చ దుష్కృతాం
ధర్మసంస్థాపనార్థాయ సంభవామియుగేయుగే.."

అను శ్రీకృష్ణభగవానుని వాక్యమననుసరించి భగవదవతారంబు లనంతములుగా విరాజిల్లు చుండెను. అందిరువదియొక్క యవతారంబులు ప్రాముఖ్యతను వహించి యుండెను. అందును నత్యుత్తమంబై శ్రీరామావతారంబు విరాజిలుచుండె. ఈయవతార పురుషుండగు రాముండు చిరకాలము బహుజన సమ్మతముగ రాజ్యపాలనంబు చేసెను. అందుచే లోకంబున "రామరాజ్య"మను గౌరవనీయవాక్యము స్థిరముగా నెలకొని యుండెను. ఈతని మించిన యవతారమూర్తి మఱియొకండు లేడు. ఆ మహాత్ముని చిత్రచారిత్రంబును మున్ను వాల్మీకి రచియించె. దాని నాధారంబుగఁ జేసికొని మహర్షులు కొంతమంది తమతమ నామములతో రామాయణంబులను పలువిధములుగ వ్రాసి యుండిరి. అన్ని దేశముల నన్నిభాషల యందు నీయుత్తమ చారిత్రము పవిత్రవంతమయినదిగా పద్యగద్యాత్మక ప్రబంధములుగాను, పదములుగాను వ్రాయఁబడి యాబాలవృద్ధముగాఁ బఠింపఁబడు చుండెను. ఆంధ్రదేశమున నీమోక్షగుండ రామాయణము, సంగీతమునకుం బ్రాణమ్మనొసగు స్వారస్యములగు ననమాన సంకీర్తనంబుల తోడను, తోఁహరలు, తేనెలొలుకు పలుకులనిండిన పద్యములతోడను, హరికథారూపంబున వ్రాయఁబడినది. ఈగ్రంథమింత స్వల్పకాలములో నెనిమిదికూర్పులు వేలకొలఁది పడుటయే దీని ప్రాశస్త్యమునకు నిదర్శనము. రసవంతమగు గ్రంథమగుటంబట్టియే మిగుల వాడుకలోనున్నదని నిశ్చయముగాఁ జెప్పవచ్చును. ఇట్టి యుత్తమ గ్రంథమును బఠించి యెల్లరు భక్తిముక్తుల రెంటంగడవులేని యశంబున నొప్పుదురనుటకు సందియము లేదు.

1915 సంవత్సరములో సర్వహక్కులును మేము పొంది ముద్రించుచున్నాము.

ఏలూరు,
24—9—29.

ఇట్లు విధేయుఁడు,
ఈదర వెంకయ్య పంతులు,
ప్రొప్రైటరు.
రామా అండ్ కో, ఏలూరు.

ఓం.

శ్రీ గురుభ్యోనమః.

విషయసూచిక.

బాలకాండము 1—95 పేజి

ర్థన.

- కవి వంశావళి.

—♦ కథారంభము ♦—

కథ దెల్పుమని శివుని ప్రార్థించుట.

సంతానము లేదను సంతాపమును సభాసదులతో వివరించుట.

ముతో నశ్వమేధముచేసిన, బుత్రులు గలుగుదురని సూతుఁడు

మేధ యాగ మొనర్చుట.

సంతుష్టుండై దశరథునకుఁ బాయసమిచ్చుట.

శ్రీరామాది జననము.

విద్యావంతుల జేయుమని దశరథుఁడు వసిష్ఠుని బ్రార్థించుట.

యజ్ఞరక్షణమునకు రామలక్ష్మణులు విశ్వామిత్రునివెంట బోవుట.

మెచ్చి గాధేయుఁడు రాముని మిథిలకుఁ గొనిపోవుట.

చనము.

జనకుండు స్వాగతమిచ్చుట.

పి తత్ప్రభావంబు జనకుండు తెలుపుట.

వణుఁడు పరాభవంబునొందుట.

చుట.

జనకుండు దశరథమహారాజును బిలిపించుట.

కొడుకులకు జనక కన్యకల నిమ్మని యడుగుట.

ంతము శతానందుఁడు దెలుపుట.

పరశురాముని గెలుచుట.
అయోధ్యకుజేరి మేనమామ కూతుంద్ర శ్రీరాముండు పెండ్లియాడుట.
దీపావళికి మిథిలకు వచ్చుట.
మార్గంబునడుమ రాముండు రాజుల జయించుట.
ముద్గలమహాముని సమాగమము.
విష్ణుండు రాముండై పుట్టుటకుఁ గారణము ముద్గలముని దెల్పుట.
వృందకథ.
దశరథ పూర్వవృత్తాంతము ముద్గలుండు దెల్పుట.
కలహోపాఖ్యానము.
అయోధ్య సేరి దశరథుండు భరత శత్రుఘ్నుల మేనమామగారి యూరికి బంపుట.

అయోధ్యాకాండము 96—148 పేజి.

నారదమహర్షి యయోధ్యకువచ్చి రావణవధకుఁ జనుమని రాముని ప్రేరేపించుట.
రామునకుఁ బట్టంబు గట్టుటకు దశరథుండు పౌరులసమ్మతి బడయుట.
పట్టాభిషేక ప్రయత్నముగని మంథర కైకకెఱిగించుట.
నిజదాసివలన రామపట్టాభిషేకవార్త విని కైక యానందించుట.
భరతునకుఁ బట్టముగట్టి రాముని దండకాటవులకు బంపుమని భర్తనడుగుమని మంథర దుర్బోధచేయుట.
దశరథుండుఁ గైకయింటికి వచ్చుట.
దాసి బోధవలనఁ గోప గృహంబుననున్న కైకను దశరథుండుఁ గని వేడికొనుట.
భరతునకు రాజ్యమిచ్చి రాముని నడవులకు బంపుమని కోరుట.
దశరథుండు దుఃఖాక్రాంతుండై మూర్ఛిల్లుట.
సుమంత్రునివెంట రాముండు కైకయింటికివచ్చి సర్వంబు నెఱుంగుట.
కైక యభిమతంబు దీర్ప రాముం డరణ్యంబున కరుగ నిశ్చయించుట.
కౌశల్య శోకంబున రాముని బోవలదని తెలుపుట.
లక్ష్మణుని యాగ్రహము.
కౌసల్య నోదార్చి లక్ష్మణయుతంబుగ రాముండు సీతనుజూచుట.
సీత దాను వెంటవత్తునని రాముని యనుమతంబుగొనుట.
రాముండు త్రిజటుండను విప్రునకు గోదానంబులిచ్చుట.
సీతా లక్ష్మణ సహితుండై రాముండు దండకారణ్యగమనము సేయుట.
కైకాదేవి నారచీరలిచ్చుట.
సుమంత్రుండు రామాదులఁ దేరెక్కించుకొని పురముదాటించుట.

రాముని వియోగము సహింపలేక వెంటనంటిన పౌరజనుల మోసగించి వని ప్రయాణంబు సేయుట.
గుహుని సహాయంబున రాముండు గంగానదిని దాటి భరద్వాజాశ్రమంబు సేరుట.
రాముండు చిత్రకూటంబు సేరుట.
వాల్మీకి తన పూర్వవృత్తాంతంబు నాడి రామునకు వసతి నేర్పరచుట.
కాకాసుర వృత్తాంతము.
సుమంత్రుండు తిరిగి రథంబుతో నయోధ్యకు జని సంగతి చెప్పుట.
దశరథుండు దుఃఖాతురుండై యజ్ఞదత్తుని కథ కౌసల్యకుఁ జెప్పుట.
దశరథుని మరణము.
భరతుం డయోధ్యకు వచ్చి తండ్రికి నగ్నిసంస్కారాదు లొనర్చుట.
రాజ్యంబు వర్జించి వసిష్ఠాదులతోఁ గలిసి భరతుండు రాముని దర్శింపఁ బోవుట.
చిత్రకూటాద్రియందున్న రామునికి భరతుండు మ్రొక్కుట.
దశరథునకు రాముండు దుఃఖించి యుదకక్రియ లొనర్చుట.
రాముని పాదుకలు గొని భరతుండు నందిగ్రామము సేరుట.

అరణ్యకాండము 149—186 పేజీ.

రాముం డత్రిముని యాశ్రమంబు సేరుట.
అనసూయ సీతకుఁ బతివ్రతాధర్మములు బోధించుట.
దండకారణ్య ప్రవేశము.
విరాధ కథ.
శరభంగాశ్రమ ప్రవేశము, సమీప మునులు రక్షింపు మనుట.
రాముఁ డగస్త్యముని దర్శించి సంభాషించుట.
రామలక్ష్మణులు జటాయువు సహాయమునఁ బంచవటి సేరుట.
శూర్పణఖ యందు లక్ష్మణుండు ఖరుని బంపుట.
ఖరుని వృత్తాంతంబు విని రాముండు వ్యగ్రుండగుట.
శూర్పణఖ రావణుసమీపమునకుఁ బర్ణశాలకుఁ జేరుట.
కాంచనమృగ వృత్తాంతము.
రావణుండు సీతాపహరణ కథ.
మృగమారి రాముని నాశ్రమ మెరుగుట.
రాక్షసి శ్రీరాముని చూచుట. మంత్రాలోచన చేయుట.
రాముండు ఋష్యమూకము దగ్గరకుఁ బోవుట.
సీత వెదకుటకు లక్ష్మణుండు దక్షిణదిక్కు పోవుట.
శబరి యాశ్రమంబున రాముండు వసతి సేయుట.

భిక్షు యీ వచ్చిన సీతను దశకంఠుండు లంకకుఁ గొనిపోవుట.
జటాయువు యుద్ధము, సీతావిలాపము.
సీతారహితమగు పర్ణశాలఁగని రాముండు దుఃఖించి వెదుకఁబోవుట.
జటాయువును గృతార్థుఁజేయుట.
కబంధ వధ.
శ్రీరామలక్ష్మణులు శబర్యాశ్రమము సేరుట.
శబరివలన సుగ్రీవాదుల వార్త దెలిసి పంపాసరోవరము సేరుట.

కిష్కింధాకాండము 187—231 పేజీ.

పంపాసరోవరవర్ణన.
హనుమత్సమాగమము.
రామలక్ష్మణులు ఋశ్యమూకాద్రి చేరుట.
సీతాభరణములు గని రాముండు విలపించుట.
వాలికి దనకుఁ గల వైరకారణము సుగ్రీవుఁడు రామునితోఁ దెలుపుట.
వాలిని దునిమి వానరరాజ్యము నీకుఁ గట్టుదునని రాముండు ప్రతిజ్ఞ సేయుట.
సప్తతాళధ్వంసము.
వాలిసుగ్రీవుల ప్రథమ యుద్ధము.
యుద్ధమునకుఁ బోవలదని వాలినిఁ దార ప్రార్థించుట.
రెండవ యుద్ధమున రామునిచే వాలి హతుండగుట.
భర్తృమరణమునకు దుఃఖించు తారకు రాముండు విజ్ఞానంబు గరపుట.
సుగ్రీవ పట్టాభిషేకము.
వర్షాకాలము వోవునంతకు రామలక్ష్మణులు ఋశ్యమూకాద్రి గుహాయందుండుట.
సుగ్రీవుండు దడసినందుకు రాముం దలిగి లక్ష్మణుని గిష్కింధకుఁ బంపుట.
లక్ష్మణుని గౌరవించి సుగ్రీవుండు కపిసైన్యముతో రాముని జేరుట.
సీతాన్వేషణంబునకుఁ గపుల నలుదెసలకుఁ బంపుట.
దాహాతురులై వచ్చిన హనుమదాదుల సేదదీర్చి స్వయంప్రభ రాముని దర్శింపఁబోవుట.
సముద్రతీరము సేరి వానరులు ప్రాయోపవిష్టులగుట.
తమను మ్రింగవచ్చిన సంపాతికి వానరులు జటాయువు మరణవార్త దెలుపుట.
జటాయువు మృతిని విని దుఃఖించి సంపాతి తనపూర్వవార్త తెలుపుట.
సంపాతివలన సీతజాడ తెలిసి వానరులు లంకకుఁబోవ యత్నించుట.
అంగదాదుల ప్రేరణమున హనుమంతుండు సముద్రము లంఘింపఁబూనుట.

సుందరకాండము 232—284 పేజీ.

ఆంజనేయులు సముద్రము దాటుచో మైనాకుం డాతిథ్యమిచ్చుట.
దేవతలపంపున సురస హనుమంతునిఁజేరి తన్మహిమఁ దెలుపుట.
లంకాద్వారంబున లంకిణి యడ్డుపడి పోరాడుట.
లంకిణి దెలిపిన ప్రకార మాంజనేయుఁడు లంకలోనికిఁబోయి పురమును వర్ణించుట.
దశకంఠుని విభవమునకు పవమాననందనుం డచ్చెరువందుట.
రావణుని శయ్యయందున్న మందోదరిని జూచి సీత యని భ్రమయుట.
మందోదరి జన్మవృత్తాంతము.
హనుమంతుం డశోకవనంబు సొచ్చి సీతను వెదకుట.
సీతను గానక చింతించి పావని తిరిగి ధైర్యంబునొందుట.
శింశుపావృక్షంబుక్రిందనున్న సీతను జూచి మారుతి సంతసించుట.
స్వప్నవిషయము నెఱుఁగుటకు రావణుఁ డపరరాత్రి సీత దగ్గరకు వచ్చుట.
సీతను జంపఁబోవు రావణుని మందోదరి యడ్డుపడి నిలుపుట.
రావణాజ్ఞచే రాక్షసస్త్రీలు సీతను బెదరించుట.
త్రిజటాస్వప్నవృత్తాంతము.
జానకి ప్రాణత్యాగంబు సేయ యత్నించుట.
ఆంజనేయులు సీతను డాసి యంగుళీయక మిచ్చుట.
రాముల క్షేమము దెల్పి జానకి యనుమానంబుదీర్ప మారుతి విశ్వరూపంబు జూపుట.
సందియంబుదీరి సీత తలమానికంబునిచ్చి తన కష్టంబు దీర్చుమని రామునకు శ్రిత పఱపుమనుట.
సీతాదేవి యనుమతమున నశోకవనము పావని నాశము సేయుట.
రావణు ప్రేరణమున వచ్చిన రక్కసుల పెక్కుమందిని జంపుట.
జంబుమాలి వధ.
అక్షయకుమారుండు చచ్చుట
ఇంద్రజిత్తు బ్రహ్మాస్త్రప్రయోగ మొనర్చి హనుమంతునిబంధించిరావణునికడకుజేర్చుట.
రావణాంజనేయ సంవాదము.
రాముఁడు పరాత్పరుఁడని రావణునకు హనుమంతుండు బోధించుట.
దశకంఠుఁ డలిగి మారుతి తోక గాల్పించుట.
లంకాదహనము.
లంకాపురము స్వర్ణమయముగ నుండు కారణము.
బ్రహ్మదేవుఁ డుత్తర మొకటి రాముని కిమ్మని యాంజనేయున కిచ్చుట.

సీతకు మ్రొక్కి హనుమంతుండు సముద్రంబుదాటి యావలిదరి జేరుట
హనుమద్గర్వభంగము.
హనుమంతుఁడు కపులతోఁ గలసి మధువనంబు సొచ్చుట.
హనుమదాదులు శ్రీరాముని జేరి సీతవార్త దెలుపుట.
శిరోమాణిక్యమును గని రాముండు విచారపడుట.

యుద్ధకాండము 285—507 పేజి.

రాముండు లంకపైకి దాడివెడలుట.
డెబ్బదెండు వేలకపులతో రాముండు సముద్రతీరంబు సేరుట.
వారధితీరంబున విడిసి సీతను దలంచి రాముండు చింతించుట.
రావణుండు సభదీరి మంత్రులతో నాలోచించుట.
రాక్షసులు రావణునితో ధైర్యవచనంబులాడుట.
విభీషణుఁడు రామునకు సీత నిమ్మని బోధించుట.
కొలువులో రావణుండు విభీషణునితన్ని లంక విడిచి పొమ్మని చెప్పుట.
నలుగురు మంత్రులతో వచ్చి విభీషణుఁడు రాముని శరణుసొచ్చుట.
విభీషణున కభయప్రదానము.
శుకుండు రావణుని పనుపునవచ్చి సుగ్రీవునితో బ్రసంగించుట.
రాముఁడు సముద్రముపై బ్రహ్మాస్త్రము వేయఁబూనుట.
సముద్రుఁడు దెలిపినటుల గపులచే సేతువు గట్టింపఁబూనుట.
రామలింగ ప్రతిష్ఠ సేయఁదలఁచి హనుమంతుని కాశికిఁ బంపుట.
ప్రస్తావవశంబున వింధ్య మేరుపర్వత సంవాదకథ శివుండు హనుమంతునకుఁ దెలుపుట.
అగస్త్యుండు కాశిని విడువలేక దుఃఖించుట.
హనుమంతుం డాలస్యంబుసేసిన రాముండు సైకతలింగ ప్రతిష్ఠ చేయుట.
హనుమంతుండు రామప్రతిష్ఠితలింగము దీయబోయి మూర్ఛిల్లుట
మూర్ఛదెలసి హనుమంతుండు రాముని ధ్యానించుట.
శివుండు ప్రసన్నుండై రామలింగేశ్వర ప్రభావంబు దెలుపుట.
వానరులు వారధిగట్టుట.
ఉడుతభక్తికి సంతసించుట.
లంకపైకి యుద్ధయాత్రకు వెడలి సువేలాద్రియందు విడియుట.
కైకేసి రావణునకు నీతి దెలుపుట
దశకంఠునకు మాల్యవంతుఁడు బోధించుట.
రాముని ప్రభావంబును వానరుల బలమును శుకుఁడు రావణునకుఁ దెలుపుట.

శుకుండు దనశాపకారణము దెలుపుట.
అంగద రాయబారము.
అంగదునిబోధ వినక రావణుండు యుద్ధమును బ్రకటించుట.
ప్రథమ సంకులయుద్ధము.
రావణుని యాజ్ఞచేఁ ద్రిజట సీతకు నాగాస్త్రబద్ధులైన రామలక్ష్మణుల జూపుట.
సీతావిలాపము.
గరుడుండు వచ్చి నాగపాశంబులఁ దొలగించుట.
ధూమ్రాక్షుని యుద్ధము.
అకంపనుని యుద్ధము.
మహాకాయ మహానాగుల యుద్ధము.
ప్రహస్తుని యుద్ధము.
మందోదరి యుద్ధంబుమానుమని దశకంఠుని వేడికొనుట.
రావణుని ప్రథమయుద్ధము.
పరిభవమొంది రావణుడు లంకజేరుట.
కుంభకర్ణుని నిద్రలేపుట.
కుంభకర్ణుఁడు యుద్ధమునకు బోవుట.
కుంభకర్ణుఁడు సుగ్రీవునిచే విరూపియై వగచుట.
కుంభకర్ణుఁడు వానరుల ధిక్కరించి రామునిపయి కరుగుట.
రామునిచేఁ కుంభకర్ణుఁడు మడియుట.
నరాంతకుని యుద్ధము.
మహోదర, దేవాంతక, త్రిశిరులయుద్ధము.
అతికాయయుద్ధము.
అతికాయుని చావునకు రావణుండు దుఃఖించుట
ఇంద్రజిత్తు బ్రహ్మాస్త్రమువైచి వానరుల రామలక్ష్మణుల మూర్ఛిలజేయుట.
హనుమంతుండు ద్రోణాద్రియందలి మందులుదెచ్చి రామాదుల మూర్ఛదీర్చుట.
శోణితాక్ష యూపాక్షాదులవధ.
మకరాక్షుని యుద్ధము.
ఇంద్రజిత్తు ప్రథమయుద్ధము.
ఇంద్రజిత్తు రెండవపరి మాయాయుద్ధ మొనర్చుట.
ఇంద్రజిత్తు మూఁడవయుద్ధమున మాయాసీత తలదరుగుట.
ఇంద్రజిత్తు నికుంభిళాహోమము సేయుట.

ఇంద్రజిత్తు విభీషణుని దురుక్తులాడి నిందించుట.

లక్ష్మణుండు ప్రయోగించిన యింద్రాస్త్రముచే నింద్రజిత్తు మడియుట.

ఇంద్రజిత్తు మరణమునకు దుఃఖించి రావణుండు సీతను నరకఁబోవుట.

సులోచన సహగమనము.

మూలబలయుద్ధము.

దశకంధరుని రెండవయుద్ధమున యుద్ధోన్మత్తవిరూపాక్షాదులు నీల్గుట.

మైరావణుని యుద్ధము.

రావణుండు మయుదత్తశక్తిచేత లక్ష్మణుని మూర్ఛిలఁజేయుట.

రాముఁడు రావణుని లంకలోనికి దరుముట.

మూర్ఛనొందిన లక్ష్మణునిజేరి రాముండు దుఃఖించుట.

ఆంజనేయుఁడు ద్రోణాద్రికరుగుట.

హనుమంతుడు కాలనేమి యాశ్రమంబు సేరుట.

ధాన్యమాలి తనశాపకారణ మాంజనేయునకుఁ దెలుపుట.

ద్రోణాద్రి మందులీకున్న మారుతి పర్వతంబు పెకలించి తెచ్చుట.

భరతునిఁజూచి రాముండని హనుమంతుఁడు భ్రమయుట.

వార్ధిమధ్యమందు మాల్యవంతుఁడు దాకి పావనిచేఁ బరాజితుఁడగుట.

ద్రోణాద్రిప్రభజూచి సూర్యోదయంబని రాముఁడు శంకించుట.

సంజీవకరణి ప్రభావంబున లక్ష్మణుండు మూర్ఛదేరుట.

శంకుకర్ణాది రాక్షసులు మారుతిచే జచ్చుట.

మైరావణుని కథ.

మైరావణుఁడు మోసపుచ్చి రామలక్ష్మణులఁ గొనిపోవుట.

మకరధ్వజునిచే మార్గంబుదెలిసి హనుమంతుండు పాతాళలంక జొచ్చుట.

మాతంగి మైరావణునకు నీతిగఱపుట.

మైరావణుని మంత్రులు హనుమంతునితోఁ బోరి చచ్చుట.

మైరావణ ధైరావణులు యుద్ధమునకు వెడలుట.

విరావణుని యుంపుడుకత్తెయగు నాగకన్యక మైరావణుని మర్మంబు హనుమంతున కెఱింగించుట.

మైరావణుని ప్రాణపు నాశ్రయించియున్న తుమ్మెదల హనుమంతుండు నలుముట.

మైరావణ ధైరావణులు మడియుట.

కృష్ణావతారంబున నిన్నుఁగూడుదునని రాముండు నాగాంగనకు వరంబిచ్చుట.

రామలక్ష్మణుల మకరధ్వజహనుమంతులు లంకకుఁ జేర్చుట.

మైరావణాదుల మృతివార్త విని రావణుండు శుక్రునితోఁ దన యుదంతంబు దెలుపుట.
పాతాళహోమము.
హోమంబు సెరుపఁబోయిన వానరులు మండోదరిని బాధించుట.
మండోదరి పరాధీనముగని రావణుండు హోమంబు చాలించుట.
రావణుండు మూఁడవపర్యాయము యుద్ధమునకుఁ బోవుట.
రామరావణుల కడపటి యుద్ధము.
దేవేంద్రుని పనుపున మాతలి రథముదెచ్చి రామున కర్పించుట.
ఇంద్రప్రేషిత రథారూఢుండై రాముండు యుద్ధంబు సలుపుట.
అగస్త్యుని యుపదేశంబున రాముం డాదిత్య హృదయం బనుష్ఠించుట.
రావణుండు మూర్ఛిల్లి తెప్పిరిలి తిరిగి యుద్ధమున కుపక్రమించుట.
ఛేదించిన తలలు క్రమ్మఱ మొలచుటంగని రాముం డాలోచించుట.
విభీషణుండు రావణుని మర్మంబు రామునకు నివేదించుట.
బ్రహ్మాస్త్రంబు వేయుమని మాతలి దెలుపుట.
బ్రహ్మాస్త్రప్రయోగంబున రావణుండు దెగుట.
విభీషణుండు దుఃఖించుట.
మండోదరి రణభూమిం బడియున్న రావణునిఁజూచి దుఃఖించుట.
రాముని పనుపున విభీషణుండు రావణాదుల కుత్తరక్రియలు సేయుట.
విభీషణపట్టాభిషేకము.
రాముని యానతి శిరసావహించి హనుమంతుండు లంక కేగుట.
విభీషణుండు సీతను బల్లకియం దుంచుకొనివచ్చి రామున కర్పించుట.
సీత యగ్ని ప్రవేశించి నిజరూపంబు గైకొనివచ్చుట.
పుష్పకారూఢులై వానరులతో రాముఁ డయోధ్యకు వెడలుట.
భరద్వాజాశ్రమము సేరి మారుతిచేత దమరాక భరతునకు దెలుపుట.
భరతాదులు రామున కెదురుగ నడచుట.
నందిగ్రామంబు సేర్చి భరతుండు రాజ్యం బర్పించుట.
సాకేతంబు ప్రవేశించుట.
సముద్రోదకంబు దెచ్చుటకు హనుమదాదులం బంపుట.
రామాదుల నలంకరించుట.
శ్రీరామ పట్టాభిషేక మహోత్సవము
ఇంద్రాదులు రాముని స్తుతించుట.
రాముండు కపులకు బహుమానంబు లిచ్చుట.
ఏకాంతసేవ.
పానుపుసేవ.

అవతారిక.

కృతిపతివంశానుక్రమణిక.

గీ. కోవిదులు మెచ్చ 'రామాంకుశో' రచించె,
ప్రాభవ మ్మందె 'పట్టాభిరామ ప్రెస్సు'
తెనుఁగుదేశాన నింటింటఁ దేజరిల్లె,
అంతయును గల్గె రామకటాక్షమహిమ.

క. శ్రీలలితాంధ్రధరిత్రీ
ఫాలస్థలతిలకముగఁ దపఃపరతంత్ర
ప్రాలంబశీల మగు నా
ర్వేలనియోగాఖ్యశాఖ వెలయు ధరిత్రిన్. ౧

క. వారలలో మంత్రకళా
ధౌరంధర్యాభిరామ తత్త్వజ్ఞనిధుల్
భారద్వాజసగోత్రులు
పేరొందిరి రాజనీతివిభవాంచితులై. ౨

క. భూదేవుల దీవనలన్,
భూదారుల మన్ననలఁ బ్రమోదితమై, సం
పాదితనీతివిభవ మగు
"ఈదర" కులదుగ్ధవార్ధి యెసఁగు సరసతన్. ౩

శా. ఆ వంశంబునఁ బోలమంత్రి జననంబై సత్కళావైభవ
ప్రావీణ్యుం డయి దొడ్డిచింతలపురీపర్యంతసీమాళులన్
దేవబ్రాహ్మణవృత్తులన్ బెనిచి భూదేవౌఘసంస్తుత్యుఁడై
శ్రీవిభ్రాజితుఁడై తనర్చె నృపతుల్ స్నేహం బపేక్షింపఁగా. ౪

ఉ. ఆతనిపుత్రుఁ డుజ్జ్వలదయానిధి రామయమంత్రి సద్ద్విజ
వ్రాతమునం దభిజ్ఞుఁ డయి భవ్యకవిత్వపటుత్వచాతురీ
రీతుల నగ్రగణ్యుఁ డయి శ్రీరఘురామపదారవిందసం
జాతమరందపానరుచిసక్తత నొప్పె రసజ్ఞు లౌ ననన్. ౫

సీ. సప్తసంతానముల్ సంతరించి యశంబు
నాచంద్రతారార్క మలరఁ జేసె;
ఏడువారంబుల కేకైకవిధముగా,
భజనప్రబంధముల్ ప్రచురపఱిచె;
గరిమమై వైకుంఠపురమును నిర్మించి,
శిలలతోఁ బెన్గోట వెలయఁజేసె;
వర్తకవృత్తి ప్రవర్తిల్లఁగా బిడ
డ్లనుగూర్చి ధనసమార్జన మొనర్చె;
గీ. తనదు వంశాభిధేయాంకితంబుగాఁగ
నలర నీదరవారితటాక మొండు
రాజిలఁగఁ జేసె నీదర రామమంత్రి;
ఆతనికి సాటికలరె ఈతన్మాతలమున! ౧

ఉ. రామయమంత్రిదేవి యభిరామగుణాకర మంగమాంబ ని
స్సీమయశోభిరామయయి చెల్వలలోఁ దలమానికంబునై
కామునితల్లికంటె సిరిగల్గి నిరంతరభర్తృసేవనో
ద్దామదయార్ద్రచిత్తయయి దన్పెను బేదల నాదరంబునన్. ౨

గీ. మంగమా- రామమంత్రి దంపతుల కనుఁగు
సుతులు నల్వురు, మఱియును సుతలు నల్వు,
రమలగుణధన్యు లుదయించి; రందు జివర
మహితపట్టాభిరామయమంత్రి పొడమె. ౩

క. ఆ నీతి ప్రవణుఁడు ల
క్ష్మీనరసాంబికను సాధ్విఁ జేపట్టి, కనెన్
సూనుల ముచ్వుర సజ్జన
మానితులన్ సాధుగుణసమంచితమతులన్. ౪

గీ. రామసచివుఁడు, వేంకటరాయమంత్రి,
వేంకయామాత్యుఁ డను పేర్ల వృద్ధిఁ గనిరి;
ప్రబలయోగమ్ముచేత వర్తకముచేత
దీక్షఁ గొనిరి సరస్వతీదేవిఁ గొలువ. ౧౦

సీ. తన చిన్నతనమున దైవమ్ముప్రేరణ
ఏలూరుగడ్డపై గాలు వెట్టె;
పెట్టి మువ్వురలోనఁ జిఱుతయయ్యును నేగు
పలరార నేర్చె విద్యాప్రశస్తి;
నేర్చి బుద్ధిస్థైర్యనిపుడై వ్యాపార
కలనలోఁ గన్గొనెఁ గౌశలంబు;
ముద్రణశాలయుఁ బుస్తకక్రయశాల,
నెలకొల్పి వర్ధిల్లె నేర్పుమీఱ;

గీ. దాన వచ్చెడి ధనము సాధనముగాఁగఁ
దమిని బంధుల రావించి తత్తదుచిత
విధులయందు నియోగించె వినుత వినయ
మూర్తి వేంకయామాత్యుండు పూజ్యయశుఁడు. ౧౧

ఉ. రాముఁడు సర్వసంపదభిరాముఁడు భక్తజనైకరక్షణో
ద్దాముఁడు తత్కులంబునకు దైవతమై తనరారుచుండ నా
రామునిపేరఁ గంపెనియుఁ బ్రస్తుతిగాంచిన ప్రెస్సుఁగూర్చి శ్రీ
రామపదంబు వ్యాప్తి పొసఁగం బచరించె ననేకరీతులన్. ౧౨

సీ. ధన మిచ్చి మంచిపాత్రములు వ్రాయించెఁ బం
డితులచేఁ బఠితృసంతతులు బొగడ;
పాఠశాలలలోని బాలుర కను వగు
సరణిఁ బుస్తకముల సమయ మెఱిఁగి;

ఊరూరఁ బ్రకటించి యుత్సాహముం గూర్చి
విద్యార్థులను జదివించి మించె;
విద్యాధికారులు విరచించు నూత్నపు
స్తకముల నాంధ్రదేశమునఁ బఱపె;

గీ. దేశభాషకుఁ గ్రొంగ్రొత్తతెన్ను లరసి
ప్రబలతరదీక్ష నూరూరఁ బర్యటించి
గ్రంథరాజమ్ములం బ్రచురణ మొనర్చె;
మాన్యచరితుండు వేంకయామాత్యఘనుఁడు. ౧౩

సీ. భర్తృశుశ్రూషణపరతంత్రచిత్త యౌ
పార్వతి వామపార్శ్వంబు గాఁగ;
జిలిబిలిపలుకులు గులికించు పట్టాభి
రాముఁ డాత్మీయపుత్రకుఁడు గాఁగ;
చిన్నారి పొన్నారి చిట్టి లక్ష్మీనర
సమ పట్టి ముద్దుముచ్చటలు గాఁగ;
సంతతం బమృతహస్తమున దీవన లిచ్చి
వెలయు లక్ష్మమ తల్లి వేల్పు గాఁగ

గీ. వేంకయాఖ్యుండు సద్గుణవిశ్రుతుండు,
సముచితోదారశీలుండు శాంతమూర్తి
యలరఁ జేయుచు నుండు రామాంకితముగ
దశదిశలు మ్రోవఁగా శారదాసపర్య. ౧౪

ఆ. తల్లి పుట్టినిల్లు, తన యత్తగారిల్లు
సంతరించె రామచంద్రు కరుణ;
పుట్టినాఁడు తనకుఁ బట్టాభిరాముఁడే;
తనకు రామభక్తి తారకమ్ము;

ప్రకటవృత్తి తనకు 'రామాండుకో'యయ్యె;
ననదె సిరులు వేంకయార్యమణికి! ౧౫

గీ. సుందరీ- రామ దంపతుల్ సుకృతిరతులు
అవ్వ- తాతలు తన్నుఁ గాపాడినారు;
వారియాశీః ప్రభావ మేపారుచుండ
నభ్యుదయ మొందు ఈ వేంకయప్రధాని. ౧౬

గీ. మేనకా- హిమవంతులు మృడునకు బలె
నిజసుతం దన ధర్మపత్నిగ నొనర్చె
నట్టి శ్రీలక్ష్మియును రామయప్రెగడయు
న త్తమామలుగా వేంకయార్యుఁ డెసగె. ౧౭

—♦ అంకితము. ♦—

గీ. ఒకటితక్కువ మైదువేలు కలివత్స
రములు గడవ విళంబివర్షమునఁ జైత్ర
మాసమున "మొక్కగుండ రామాయణమ్ము"
వ్రాసితిని రామునకు సమర్పణముగాఁగ. ౧౮

తే. గీ. అట్టి కథ జనమంచి శేషాద్రిశర్మ
కోవిదుఁడు సంస్కరించె నాకోరి కలర;
శిష్యతతు లద్ది పఠియించి చెల్వమీఱ
హరికథలఁ జెప్పి రందందు సంభ్రభూమి. ౧౯

తే. గీ. ప్రబలెఁ బ్రఖ్యాతి దానఁ, గరంబుఁ బ్రీతిఁ
బ్రజలు బఠియింప నుత్సాహభరితు లగుచు
నచ్చుఁ గూర్పించి మత్పుత్త్రు లధికభక్తి
నంధ్రభూమిని బ్రచురించి రాదరమున. ౨౦

తే గీ. ప్రథమముద్రణపుం బ్రతుల్ వ్యయముజెంద,
శక్తికిని మించి యున్న బ్రసక్తియగుట

వృద్ధదశ గల్గుటయు నింక నె ట్లటంచుఁ
జింత యోజించుచుండ నా శ్రీశు కృపను- ౨౧

ఉ. శ్రీయుతుఁడార్య సన్నుతుఁడు శ్రీరఘురామపదారవిందసే
వాయతచిత్తుఁ డీదరకులాంబుధిచంద్రుఁడు వేంకమంత్రి నా
రాయణసత్కవిన్ నను నయంబునఁ బిల్చియు మోక్షగుండ రా
మాయణనామసత్కృతి తదంకితమున్ బొనరింపఁ గోరుచున్- ౨౨

తే. గీ. దివ్యతాంబూల మొసఁగె నెంతే ముదమున;
రాముకథ కృతి; తత్పదారాధకుండు
భక్తు డీవేంకయామాత్యవరుఁడు మత్కృ
తీశ్వరుఁడు; ధన్యతముఁడ నా కే మటంచు- ౨౩

క. నెమ్మది సంతోషించియు
సమ్మతి సూచించినంత శాలువజోడుం
గ్రమ్మలు భూషణములు ద్ర
వ్యమ్మును తాంబూలమొసఁగినంత నె ప్రీతిన్- ౨౪

క. శ్రీరఘునాయకపదయుగ
సారసమకరందసక్తషట్పదమునకున్
సారాచారవిశేషవి
హారావేశునకు వేంకయామాత్యునకున్. ౨౫

గీ. పుత్త్ర పౌత్త్ర ప్రపౌత్త్ర విస్ఫూర్తు లలర
నఖిలవిధభోగభాగ్య విన్యాస మొనర
ఆయు రారోగ్య విభవ సౌఖ్యంబు లోలయు
భవ్యయశ మొందఁ బ్రీతి దీవనలొనర్తు. ౨౬

వ. నా యొనర్చిన రామాయణహరికథాకాలక్షేపంబునకుఁ గృతిపతిగా నొనర్చి, కథాక్రమం బుపక్రమించెద. ౨౭

శ్రీరామచంద్రగురుపరబ్రహ్మణేనమః.

అవిఘ్నమస్తు.

శ్రీమోక్షగుండరామాయణము

హరికథ.

బాలకాండము.

శా. శ్రీమద్భూమిజ వామభాగమునఁ, బ్రీతిన్ గేసరీ పుత్రుఁడున్,
సామోదంబునఁ బార్శ్వయుగ్మమున నాశత్రుఘ్నభరతాత్మజుల్,
ప్రేమన్ బశ్చిమమందు లక్ష్మణుఁడు నావేష్టింపఁ, జెలువొందు శ్రీ
రామబ్రహ్మపదారవిందముల నారాధింతు నశ్రాంతమున్.

మ. మఖముంగాచి, విరాధముఖ్యరిపులన్ మర్దించి, సుగ్రీవునిన్
సఖుఁగా నేలి, దశాస్యు ద్రుంచి, యవనీజం గూడి సాకేతమున్
సుఖమైచేరి స్వరాజ్యభోగములచే శోభిల్లు శ్రీరాఘవుం
డఖిలాఘంబుల ద్రుంచి భక్తులకు నిత్యానందమున్ గూర్చుతన్.

బేహాగ్: ఆదితాళము.

రామా మహీజావరా! పరం ధామా! సుగుణాకరా॥
రామా! త్రిలోకాభి రామా! దనుజవి రామా! వినుతసు త్రామా! దశరథ॥ రా॥ సంగరశూరా! వి హంగతురంగ! ఘనాంగ! కలుష విభంగ! జనకజ॥ రా॥ ఖండేందుమౌళి కోదండవిఖండన! పండిత నుత! మోక్షగుండపురరఘు॥ రా॥ వారణదుఃఖనివారణ! త్రిలోక కారణ! తాళ్ళూరినారాయణార్చిత॥ రా॥

మలయమారుతము: అటతాళము.

శ్రీగురుప్రభో చిదఖండరూపభో॥ శ్రీగు॥ బాగుగ నీపాదభజన ముచే భవసాగరముదాటఁగా గల్గె ధన్యుడ॥ శ్రీగు॥ చతురగ్రమున

సత్యరూపమున। మోక్షగుండమందు-సాక్షిగ నెలకొన్న। యక్షయ తేజ నారాయణశర్మహృల్లక్షిత ! పూర్ణవిలాస ! వేంకటశివ॥ శ్రీగు॥

ఆదితాళము. (రవికులతిలక-వలె)

నను దయగనవే పరమేష్ఠిరాణి॥ నను॥ నన్నుగైకొనవే ఘన పావనివే॥ నను దయ॥ ఆపదల్మాపగన్ - పాపముల్బాపగన్-నీ పాటివారలు రూపింపగా లేరు; నీపదయుగళము ప్రాపగు॥ నను॥ భావంబునన్ సేవించెదన్ - నావాక్కునన్ నీవెప్పుడున్- శీవిగ నిలిచి శుభావహ మగు నటు, గావింపు జగత్పావని॥ నను దయ॥ మోక్షగుండము దనయము నీవు రంజిల్లి-యాక్షితి నారాయణకవి సేలెదుతల్లి యక్షయకటాక్షమునన్ దీక్షమీఱ వీక్షింపుచు॥ నను।

శంకరాభరణము: రూపకతాళము.

శ్రీయుమాకుమారా ! పాహి శ్రీ దాయరా దా ! యఘాళి ద్రోయ బాళి॥ శ్రీ॥ పాయక నీ పదాబ్జములు సదా గొలుతు॥ శ్రీయు। కామేంద్రియపరిహారా ! కాయజారిసుకుమారా ! తోయజాతభవ వందిత ! శ్రేయము లిడరాదా ! శ్రీయుత నారాయణ కవిరాయ వినుత ! మోక్షగుండనాయక ! నిర్విఘ్నంబుగ నాయభీష్ట మొసగ గూర్పుము॥ శ్రీయుమా॥

ఆ. వె. ప్రస్తుతమున నాకు వాసార్హమై యొప్పు
మోక్షగుండనామపురమునందు
భవ్యరాఘవోత్సవమును విళంబి వ
త్సరమునందుఁ దనరు చైత్రమందు.

వ. యథావిధిగ నాచరింప సమకట్టి ప్రవాళ రజిత నీల స్ఫటిక తేజోరాజితంబగు నొక్క దివ్యమందిరంబున నష్టదళవిరాజిత భద్రపీఠంబుపయిఁ భరత శత్రుఘ్న లక్ష్మణ సీతాసమేతంబుగఁ గోటిసూర్య ప్రభాభాసమానుండయి వేంచేసియున్న శ్రీరామచంద్రమహాప్రభు

కొలువు సేయం గోరి సర్వేంద్రియవ్యాపారంబుతోఁ గలియకుండ మనంబును మారుతముతో జతపఱిచి పంచప్రాణంబులు నవి రెండు కేకీభవించి, పెద్ద మార్గంబులు రెండింటిని విడిచి, నడిమి సన్నబాటను జని తన్మందిరంబునకుఁ గల ద్వారపాలకుల నాశ్రయించి మొదటి వానికి నాలుగునూఱులు, రెండవవానికి నాలుగువేలు, మూఁడవవానికి నాలుగువేలు, నాలవవానికి నాలుగువేలు, నైదవవాని కొకవేయి, యాఱవవాని కొక్క వేయి, కడపటివాని కొక్క వేయిగ సహస్రాకారము లంచ మిచ్చి వచ్చుచుఁ బోవుచుండుటకు నిరాతంకముగా స్వతంత్ర మేర్పఱచుకొని చేరి యర్ఘ్య పాద్యస్నానంబులు గంగాదినదీజలంబులుగ, షట్కమలంబులు పూజా ద్రవ్యంబుగా, సూర్యచంద్రులే హారతులుగ, నిజానందంబే నైవేద్యంబుగ భావించి యాత్మారాముని సేవించుచుఁ దన్మయత నున్న సమయంబున,

ఉ. తంబురఁ గాలిగజ్జెలును దాళమృదంగము ఖాదిభవ్యనా
దంబులు పొల్పుమీఱ హరిదాసచయంబు బయల్వెడలి నృత్తగీ
తంబుల రామమూర్తిచరితంబును బాడుచు నుత్సవంబు సాం
తంబగు నంతదాఁక భజనంబు లొనర్చిరి సంతసంబునన్.

వ. ఇట్టి సత్కాలక్షేపంబు సర్వజననేత్ర శ్రోత్ర మానసానంద కరంబుగనున్న కాలంబున,

సీ. శ్రీరమణీయ వేమూరిసదన్వయ క్షీరాంబునిధిపూర్ణశీతకరుఁడు,
మహనీయసత్సభామండలరంజిత సంగీతవిద్యావిశారదుండు,
దేవ మహీదేవ దేశికసజ్జనావళులయెడ సద్భక్తి నిలుపువాఁడు,
పాపార్యవర్యుండు పరగ శేషాంబిక యందుఁ గన్నట్టి నెయ్యంపుకొడుకు,

గీ. సుబ్బయార్యునికుఁ బ్రియ సోదరుండు,
నలరు నరసింహశర్మకు నగ్రజుండు,
శ్రేష్ఠసుధ రామనామైక చింతనుండు,
యజ్ఞనారాయణుండు సత్యవ్రతుండు.

వ. ఉత్సవారంభదివససాయంతనంబునఁ బూజాసమయంబునకు వచ్చి యందు వేంచేసియున్న సాకారరామమూర్తిని వీక్షించి,

ఏకతాళము: దిలలగావా.

కలిగె నాకు శ్రీరాఘవునిగొలువ॥ కలి॥ ఘల్లుఘల్లున జిరు గజ్జెలు మెఱయ। నలినాక్షునికడ నాట్యము జేయ॥ కలి॥ తాళ మృదంగ ఫిడేలు తంబుఱలు। బాళిని మ్రోయ భజనఁజేయ॥ కలి॥ భూమిజయుతుఁడై పాద లెడురాముని। వేమరుగన్నుల వీక్షింపఁగను॥ కలి॥ అక్షరుడంయి నా, రా యణు నేలెడు। మోక్షగుండపతి మ్రోల నిలువ॥ కలిగె॥

వ. ఇట్లత్యానందంబు నొందుచు హరిదాసబృందంబులం గలిసి భజన మొనర్చి యవభృథానంతరము మదంతికంబున నిలిచి సద్రను భావంబున,

సీ. శ్రీవత్ససంజ్ఞరాజితగోత్రభవుఁడ వార్వేలకులాంబుధి ద్విజవిభుఁడవు;
తాళ్లూరికృష్ణప్రధాని జ్ఞానాంబయం దాదరంబున గన్నయాత్మజుఁడవు;
ఘనమైలవరపు వేంకటశివాచార్య కృపాలబ్ధవిజ్ఞానభాసితుఁడవు;
మూర్తిత్రయాతీతముఖ్య సచ్చిత్సుఖ మయవస్తుతత్వవిమర్శకుడవు;
గీ. కేవలాఖండమోక్షలక్ష్మీయుతుడవు;
భక్తి శ్రీరామచంద్రోత్సవవ్రతుఁడవు;
సరసపదపద్యనిర్మాణసక్తమతివి
హతదురితకర్మ నారాయణాఖ్యశర్మ.

అని సంబోధనచేసి యిట్లనియె:

క. రామాయణంబు హరికథ
గా మీరు రచించియుంచు కారుణ్యమునన్;
నేమమున నేఁ బఠించెద;
భూమిని నాకొదవు భుక్తి ముక్తులు రెండున్.

వ. ఈమహోపకారంబుఁ గట్టుకొం డని ప్రార్థించిన సమ్మతించి వారిని సమర్యాదముగాఁ బంపి పిమ్మట నొక్కనాడు నామనంబున,

సీ. ఛందోవిచారంబు సలుపఁగా నేనెఱి; వ్యాకరణంబు నేర్వంగ లేదు;
కావ్యంబులనుమాట గలలో నెఱుంగను; నైఘంటికంబులనంగవినను;
నవరసాలంకార నైపుణి లేదయ్యె; భరతశాస్త్రంబు చొప్పరయ లేదు;
రాగతాళములమార్గముగోచరముగాదు;స్వరవిభేదంబులజాడ తెలుఁగ

గీ. నీమహాకావ్యరత్న మిం కేవిధమున
హరికథ నొనర్తు శక్తి లే దనక నేను
సమ్మతించితి; నిది యెట్లు చక్కపడునొ!
యొండు శరణంబు లేదు రాముండు దక్క.

వ. అని యోజించి రాముని బ్రార్థించి యారాత్రి నిద్రించునపు యంబున నాపాలి ప్రత్యక్షదైవం బగు శ్రీరామమూర్తి మదీయకారణాచార్యులగు వేంకటశివార్యవర్యరూపంబున స్వప్నంబునఁ గనఁబడి దయారసం బొలుక నిట్లనియె:

తే. గీ. వత్స! వాల్మీకిముఖమునివరులు, నితర
నరులు, మును సంస్కృతాది నానావిధస్వ
భాషలను శక్తికొలఁదిని భక్తిచేత
నెన్ని రీతులనో రచియింప లేదె!

క. అందఱిలో నీ వొకఁడవు;
సందేహము నీ కిఁ కేల! సద్గురుకరుణా
నందంబున రామాయణ
ముం దగ హరికథ రచింపు ముదము దలిర్పన్.

ఉ. చొక్కపుహేమ మెవ్వ రెటు సొమ్ములు సేసిన వన్నెవచ్చు న
ట్లెక్కువ రామమూర్తికథ నెవ్వరు సెప్పిన నొప్పిదంబగున్;

జక్కఁగఁ దత్కథారచన సాంగముగా నెఱవేర్చి భక్తితో
గ్రక్కున మోక్షగుండపుర రాముని కర్పణ సేయు పుత్రకా!

వ. దీనికి మోక్షగుండ రామాయణమను నామం బొసంగుము. నీకు మేలయ్యెడు మని సెల విచ్చి వారు కను మొఱంగిన నేను మేలు కాంచి శ్రీమద్వేమూరి యజ్ఞనారాయణాఖ్యహరిదాసస్తోత్రాహంబున కనుగుణంబుగ సద్గురుకటాక్షంబు గలిగెఁగదా! యింక లోపం బేమి యని యానందించి యి ట్లనుకొంటి:

ఉ. ఈయవనిం గవీశ్వరు లనేకులు నేర్పరు లుండియుండ రా
మాయణముం రచింప నను మన్ననఁ బ్రేరణచేసె యజ్ఞనా
రాయణపాటి మిత్రులు ధరంగలరే! యిక నాదుభాగ్య మెం
తో యధికం బటంచు ధృతితోఁ దలపోసి యనంతరంబునన్.

వ. ఒక్క శుభదినంబున నుపక్రమించి యిష్టదేవతా సద్గురు సత్కవీశ్వరులఁ బ్రార్థించి,—

పద్యాంతములు: అటతాళము. (కలియుగవర్ణన)

1. రామునకు జితభృగు-రామునకు జగదభి-రామునకు దానవ వి।
రామునకు మోక్షగుండ ॥రా॥

2. ధీరునకు నిగమసం-చారునకు రణరంగ। శూరునకు శరధి గం।
భీరునకు మోక్షగుండ ॥రా॥

3. ఖండశశిమౌళి ఘనో-ద్దండ కోదండ వర। ఖండీకృత బాహు
బలా। ఖండునకు మోక్షగుండ ॥రా॥

4. దివ్యునకు సుజన సం। భావ్యునకు మరుత్సుత-సేవ్యునకు మాని
మం। తవ్యునకు మోక్షగుండ ॥రా॥

5. ప్రీతునకు భువన వి। ఖ్యాతునకు రవివంశ। జాతునకు సీతా స।
మేతునకు మోక్షగుండ ॥రా॥

. నారాయణశర్మ స్వామిక్కి । హరునకు సనంతాన । తారునకు భక్త
మం । దారునకు మోక్షగుండ ॥ రా॥

వ. సమర్పితంబుగా నాసేస్పుకొలంది సేయంబూనిన శ్రీమోక్షు
ండ రామాయణహరికథా విధానం బెట్టు లనిన,—

క. శ్రీమత్కైలాసాచల
ధామంబుననున్న చంద్రధరునిం గని త
ద్వామార్ధశరీరిణి యగు
హైమవతీరమణి ప్రమోదయడిగెఁ బ్రియమునకు.

క. మంత్రములలోన నుత్తమ
మంత్రం బన నెద్ది? దాని మహిమంబును ద
న్మంత్రాధిదైవమును, ద
న్మంత్రానుష్ఠానవిధము మహితా దెలుపవే.

వ. అని యడిగినవచనంబునఁ బ్రార్థించిన నానందభరితాంతః
కరణుండయి 'కాంతామణీ! బుధలోకములను సగోచరంబగుగూఢవిచా
రంబు నన్నడిగితివి యిది సేయుదని దయచే సన్నానివచించెద వినుము.

శివునికీర్తనము—ఏకతాళము.

రామమంత్రము, గను దివ్యమంత్రము। భూమిలోన లేదు దాని,
కలుమంత్రము ॥ మంచిమంత్రము। విబుధు లెంచుమంత్రము, మించి
నవాగ్నిని దా లెంచుమంత్రము॥ ౧॥ నిత్యమంత్రము। విమల సత్య
మంత్రము। ప్రత్యగభిన్నాత్మతత్త్వ । ఘనమగుమంత్రము ॥ రా॥ దీక్షమంత్ర
కదు దివ్యమంత్రము । మోక్షగుణమంతావలయు ముఖ్యమంత్ర
, రామ పరమమంత్రము, యిదే పరమమంత్రము, ధరను నారాయణ
సోజ్జస్ఫురితమంత్రము॥ ౧॥

రమణీ ! విను మిది శ్రీరామ నామమంత్రము
యనుచు బ్రహ్మాదివిబుధులు మనమునలందు

గని రమించుచు నుండిన కారణమున
రాముఁ డను పేరు వచ్చెఁ బరాత్పరునకు.

వ. కాబట్టి యమ్మంత్రరాజంబు నీ వనుష్ఠింపఁదగినది. దీని యనుసంధానంబునఁ బునరావృత్తిరహితశాశ్వతబ్రహ్మానందపదవి ననుభవింపవచ్చునట్టి రామమూర్తికిని నాకును భేదంబులేదు సుమీ యని యమ్మంత్రం బుపదేశించిన నానందించి, యోపరమేశ్వరా! రాముండు పరమాత్ముండయ్యును మాయతోఁ గలసి యవతారంబు లెత్తినట్లు పురాణవచనంబుగలదు. అందువలన నతని కేమిప్రయోజనంబు సెలవిమ్ము మహాత్మా! యని వేడిన నానందించి శంకరుం డిట్లనియె:

క. ప్రకృతి విలక్షణుఁడగు నా
త్మకు సృష్ట్యాదులు వికల్పితంబులు లేమా!
యొకటని నంటక యాతఁడు
సకలంబును జేయుచుండు సర్వాధికుఁడై.

వ. ఇట్లు గావున జగత్సృష్టిస్థితిలయకారణకర్తయైనపరమాత్మ దుష్టనిగ్రహ శిష్టపరిపాలనంబుకొఱకును ధర్మసంస్థాపనంబుకొఱకును బతియుగమునందు మాయాసహితుండై యనంతావతారంబు లెత్తుచుండు. అందొక్కటియగు రామావతారచరిత్రములోకత్రయపవిత్రంబై శ్రోత్రానందకరంబయి యలరారునది దెలిపెద సావధానచిత్తవగుము.

పల్లవి. తోహార. రామరామయనవే! శ్రీ రామాయణకథవినవే! రామారఘుకుల రామా! సీతారామా! రామా! యనవే। రామామణిరో రమ్యంబగు శ్రీరామాయణకథ వినవే॥ రామా॥

వ. ఓపార్వతీ! ఈప్రపంచంబున నార్యావర్తంబునఁ గోసలదేశంబున మాంధాతృ సగర దిలీపేక్ష్వాకువులు మొదలగు సూర్యవంశరాజులకు ముఖ్యపట్టణమయి యయోధ్యయను నొక్కనగరంబు వెలయు. అది నవరత్నస్థాపితమయిన దివ్యభవనంబులచేతను, విశాలములయిన

రాజవీథులచేతను, రమ్యంబులగు విపణిమార్గంబులచేతను, నగాధములగునగడ్తలచేతను, మోదప్రదంబులగు శశికాంతవేదులచేతను, బచ్చలతోరణములచేతను, ముత్యాల ముగ్గులచేతను, దనరారి వర్ణాశ్రమాచార నియతులయిన చాతుర్వర్ణ్యములవారికి నివాసయోగ్యంబయి యలకాపురంబుకన్న మిన్నయై వన్నెఁగన్న యయోధ్యనగరంబున,

తోహర. దశరథుఁ డనునొక ధరణీనాథుఁడు తరణివంశసంభవుఁడు। దశ
దిశలందును విశదంబుగఁ దన యశము నిండఁగా నెగడు॥ రామా॥

వ. మున్నూటయేఁబదిమంది భార్యలలో ముఖ్యులయిన కౌసల్య కైక సుమిత్ర లను ముగ్గురు భార్యలతోఁ గూడి సమస్తసుఖంబు లనుభవించుచుఁ బెద్దకాలంబు రాజ్యంబు చేయుచుండి తనకు సంతానంబు లేని కొఱంతచేఁ జింతించి సుమంత్రుండులోనగు సేనమంత్రిసామంతులను రావించి సభచేయించి వసిష్ఠాదిమునులను బిలిపించి పూజించి ముకుళితహస్తుండయి దశరథుం డిట్లనియె:

దశ-కీర్తన: ఆదితాళము.

మునులారా! నా మొఱ వినరే। యోగీశ్వరులారా హితులారా!
ధారుణి బుత్రులు లేరిఁక నాకు నే తీరున నోర్తు తీరునో సూరి
వరులారా॥ సంతతిలేకను సద్గతిలేదఁట యెంతెనసినంతన చింతు
సేవింతుబుధులారా॥ మోక్షగుండ కమలాక్షుని కృపాకటాక్షము
గలుగున యత్నముగ॥ బుధులారా॥

వ. "అపుత్రస్య గతిర్నాస్తి" సుతులు లేని వారికి గతులు లేవని శ్రుతిస్మృతులు పలుకుచున్నవి. పెక్కు కాలంబయ్యె; నాకెక్కాలనయి పడయినఁ గలుగదు. కాఁబట్టి సంతానంబుగలుగు తెఱంగెఱింగింపుఁడు,

సంధి: తోహర.

అని యిటు దశరథుఁడాడిన పలుకులు। వినిరి మునులు మోదమున। దనరఁగ సూతుఁడు దాను విన్నదంతయును దెలిపె వేగమున ॥ రామా॥

సూతు- కీర్తన- కమాచ్, ఆది:

విను ధరణీనాయకా, వినుధర, సురుచిరతనుజిత సుమసాయక విను॥ ధర॥ సంతతి లేదని చింతయేల మీ । మంతనమున మనవి ని లిపి॥ విను ధరణీ॥ ఎలమిఁ బుత్రకా మేష్టి జేసినను। వెలయగఁ దనయులు గలుగుదు రిల విను॥ ధర॥ అవని మోతుగుం డాధిపు కృపచే । వివిధ సుఖంబుల । వీఁగగలవు విను॥ ధర॥

వ. ఓ దశరథమహారాజా ! పూర్వంబున అంగమహీపాలుం డగు రోమపాదుండను రాజు తన రాజ్యంబున ననావృష్టి దోషంబు ప్రాప్తించి జనక్షోభము గలిగిన నది నివారించుటకయి ప్రాజ్ఞుల వలన వర్ష హోమాది క్రియలు చేయించియు వానలు లేకున్న జింతించుచుండఁగా నప్పుడు కొందఱు పెద్దలు విభాండకుని తనయుఁడు ఋశ్యశృంగుడను నతఁడు జన్మించినది మొదలు తపస్సంపన్నుడయి యున్నవాఁ డమ్మహా నీయుండున్న దేశంబున దుర్భిక్షభయంబులు దొలఁగుగాన నతని నిందు రప్పింపు డని పలుకఁగ విని రోమపాదుండు చాతుర్యనిపుణలగు గణికాం గనలఁ బిలిపించి యమ్మునిని తపోవిఘ్నంబు సలిపి తోడి తెండని పంచిన మంచి దని,

రూపకము, రామల్ నలుగు-'వలె'.

వారల్ చనిరి మోదమున । నో యారమునీ మీరఁగ॥ వారల్ ॥ సారెకు ఋశ్యశృంగుఁ ధీరుఁ వలపింపగఁ గోరి తదాశ్రమవనికిని జేరఁ॥ వారల్॥ మాటల్ చెఱకు రసము వలెఁ . మాధుర్యము గారఁ । మాటికి సయ్యాటలతోఁ బాటలు పాడుచు గను గీటులఁ దగ చిఱునగవుల తోడఁ॥ వారల్॥ మానిఁ మఱపించి ధరా జాని పురముఁ జేర్పఁ । బూని సదా మోతుపుర శ్రీనాథుని పదములు । ధ్యానించెడు మునివర్యుని గానఁ॥ వారల్॥

సీ. విరహిణీమృగముల వేటాడగ మకించి మరుడు వైచినపుష్ప♦శరము లనగ!
గడు వేడ్కతోఁ బాల♦కడలిని జన్మించి జగతికి వచ్చు న♦చ్చరల నాఁగ!

ధారాధర వినిర్గతంబులై దెసలకు బఱతెంచు క్రొక్కాఱు మెఱుపు లనఁగ
శృంగారరసములం జేరి క్రీడింపంగఁ గడగివచ్చెను రాజకన్యలనగ;

గీ. నించుకైనను మది సంశయించ కవుడు
మించుబోణులు మిగులఁ గా మించి సంత
సించి మునియాశ్రమముఁ బ్రవేశించి యతని
గాంచి వలపించికొని పోవ నెంచి రంత.

ఉ. వీనుల విందుఁ గొల్పెడగు వీణెల మీటుచు నాట్యము క్రియన్
గానము సేయుచున్ మఱియుఁ గాంతలు సుంతయు భీతిలేక యా
మ్మౌనిని దాఁకుచున్ గడఁగి మాటలు నీటు చెలంగఁ బల్కుచున్
బూని విచిత్రమార్గముల మోహితుఁ జేయఁగఁ గోరి రాతనిన్.

వ. ఇట్లు గొన్ని దినంబు లతని నాశ్రయించి తమ స్వాభావిక చేష్టల గనపఱచుచుండిన నతండు పూర్ణ సమాధిని జాలించి,

తోహర. కన్నులు విచ్చి యఖండ తేజములఁ గనఁబడు వారలఁ గాంచి । ఎన్నఁడు జూడని యీ నరరూపము లేమిటివో యని యెంచి ॥రామ॥

వ. స్త్రీపురుష భేదాభేదంబు దెలియఁగని యతండు వారలఁ దన వంటి ఋషులనుగా భావించి యిట్లనియె,

ఋశ్య, కీర్తన, ఏకతాళము, కలిపని-వరి:

ప్రమదమమరగ మిముఁ జూడగలిగెను । తమ యాశ్రమము లెంత దవ్వొండు దెల్పుఁడంత సముచిత సంభావనములొనరఁ గొనెదము॥ ప్రమ॥ మాకు గోచరమ్ము గాను మాకెతెలనుండు । మీరు రమ్మనరింక॥ ప్రేమలైన కొమ్మలుండ। మాకెటు మహాసి యులేక దాకేఁడుదు ॥ప్రమ॥ మీరెన్నఁడిటకు రారదినరను సారకు మాకుఁగూడ నెట్లు సత్కృప తోడ । జేరిన కారణము జెప్పుగఁ దగును॥ ప్రమదమ॥

ఉ. అక్షయమైన తళుక్కులహాహా దేసలన్ వెలిగించుచున్న రు
ద్రాక్షలు కంఠమందు వెలయన్ ధరియించితి రాణ్యలార! యీ
వృక్షము లెచ్చటన్ గలవి యెట్లు లభించెను మీకుఁ దెల్ప నే
నాక్షణ మేగి తెచ్చుకొని హారముగూర్చి ధరింతుఁ గుత్తుకన్.

క. పరిమళము గల్గు భస్మము
ధరియించితి రంగములనుదగ నిది గనులన్
దొరికినదో! చేసినదో!
కరము గురుతుఁ దెలుపరయ్య కవివరులారా!

గీ. హంస దండంబు లెచ్చటనలవడె? నివి
చేతముట్టిన నాదంబుఁ జేయుచుండు?
నిట్టి చిత్రాసనంబు లేతట్టుకలవో
మావనంబున దొరకవు మానులార!

వ. ఇట్లు వారియందు బద్ధానురాగుండై తపస్సమాధి జాలించి
వారింగలసి యిచ్ఛావిహారంబుగాఁ జరించుచు గాలంబు బుచ్చుచుండ
నొక్కనాఁడు వారాంగన లిట్లనిరి:

క. మా యునికిపట్టు సేరఁగఁ
బోయెదమో మానివర్య! పొందుగ నెన్నా
ళ్ళాయె నిటువచ్చి యుఁకఁ సెల
వీయుము మాకన్న నాతఁడింతుల కనియెన్.

ఋషి, కీర్తన: ఏకతాళము, హంసధ్వని, రవిరుల గతి.

విడువగ దగునా మహనీయులారా। తగునా। వగఁ దోగి
యగఁ మే లగునా॥ విడువ॥ ఈడుగన్ । జోడుగన్ । దోడుగన్ ।
గూడియున్ । వేడుకతో డుత విహరించియు విడ నాడగదఁలఁ చుట
పాడియె॥ విడువఁగ దగునా॥ నే వచ్చెదన్। మీ వెంబడిన్ । వే వేలుగన్ ।
భావింపకన్ । బావనులార । కృ పావహులైకొని । పోవుదునమ్మితిఁ ।

గావున॥ విడువగ దగునా॥ ఒంటిగ | ఈ వనమున నే నుంటిగా | మిము వేడుకగాఁ గంటిగ | గలసి మెలసి యుంటిమిగ | ఇఁక నను విడువగఁ దగునా॥ మోక్షగుండ విభులఁదలచుచు మీ యాశ్రమముల్ | వీక్షింపఁగఁ మా కిచ్చినవాఁడమె నిదిమేలు ! ఈక్షితి మీ-మ్మొద బాయక - ఈక్షణమున రానీయుము॥ విడువంగ దగునా॥

వ. అని యిట్లు వెంబడించిన వారకాంతలు దమ యుత్సాహంబు సిద్ధించెనని సంతసించుచు నా ఘనుని యంగదేశంబునకుం జేర్చిరి రంత నాదేశంబున వర్షంబు గురిసి కాలంబు సుభిక్షంబయ్యెను. రాజు తన సుతయగు శాంతను ఋశ్యశృంగునకిచ్చి పెండ్లిచేసిన నతండు గృహస్థుండయి యా రాజునింట భార్యాయుక్తంబుగనున్న వాఁడమ్మునిని దోడి తెచ్చి ముందశ్వమేధ యాగంబుచేసి పిమ్మటఁ బుత్రకామేష్టి సేసిన సుకుమారులయిన నలుగురు కుమారులను బడసెదవు. నిశ్చయమ్ము సనత్కుమారునివలన నీ వార్తమును నే వినియున్నవాఁడఁ గానఁ జెప్పితి నాప్రకార మాచరింపుడు,

తోహర. అని సూతుడు తెల్పిన దశరథుఁడతి హర్షాంబుధిలోఁ బొదలి చనియె రోమపాదుని నగరమునకు మునినిఁ బిల్చుకుఁ గదలి॥ తా॥ శాంతతోడ ఋష్యశృంగుని దా సాకేతమునకుఁ దెచ్చెగ, సంతానమునకు, జన్మము జేయించఁగఁదగ విదుతిద్యొనచ్చెగ॥ రా॥ అతని సమ్మతిని, నశ్వమేధమున కపుడు ప్రయత్నము చేసెగ, అతివేగ వసిష్ఠాది, మునులఁ జ-య్యన ఋత్విక్కు-లఁ జేసెగ॥ రామ॥

కీర్తన: జంఝూటి, రూపకము.

అశ్వమేధ మఖముసేసె నవనిపాలుఁడు శాశ్వతముగఁ గీర్తి వెలయ సత్యశీలుఁడు॥ అశ్వ॥ గురులు వసిష్ఠాదిమౌని వరులు జెల్వగ। సరగ వేద మంత్రములను జదివి చెల్వగ॥ నశ్వ॥ స్పష్టముగ సర్వజనులు దుష్టినొందఁగ। నిష్టమయినభోజనంబు లిచ్చిపొందుగ॥ నశ్వ॥ కోరినట్లు

ధనచయంబు గోట్లకొలఁదిని। ధారుణీ సురాదులకును దానమొసగుచు॥ అశ్వ॥ ఈక్షితి నారాయణ కవిరక్షకుండగు మోతుగుండదేవుని కటాక్షమొందుచు॥ నశ్వ॥

సంధితోహర. ఇటుజన్నముసేసి, యుంచి పుత్రకా, మేష్టిరొనర్పింపఁగను, దిటముగ యాగహా, విస్సులుపొందిన, దేవతలందఱుదగను॥ రా

వ. సత్యలోకంబున కరిగి బ్రహ్మకుఁ బ్రణమిల్లి తండ్రీ! మీ రిచ్చిన వరగర్వవశమున రావణాసురుండు విజృంభించి సాధువులకు బాధ చేయుచున్నవాఁడు. వాని ధాకకు లోకంబులు తేనువచెడి చీకాకుపడి యున్నవి. కావున నతని పొంగడంగు తెఱంగెఱింగింపవే! యని వేడిన దక్షణంబున,

సంధితోహరః వనజభవుడు దేవతలను దోడ్కొని, వైకుంఠము నకుఁజేరి, యనువుగనారాయణమూర్తికి వందనములొసఁగి మదిగోరి॥ రా

కీర్తనః ఆదితాళము, (హరిచరణాస్మరణా) వలె.

పరమపురుషహరి। పాహిజనార్దన। సరసిజలోచన। సురవినుతా॥ రణార్థులమము, జల్లనిచూపుల, నరసిబ్రోవవే। హతదురితా॥ పరమ॥ నీ వఖిలమునకు నేతవు దాతవు, నీ వెఱుంగనిది లేవు చూడు! దేవ మునుల బాధించుచు రావణుఁ డీవిశ్వమును జయించినాడు॥ పరమ॥ దురమున నాతని॥ దునిమి మాబాధలు సరగున బాపుము శశివదనా! ధరను నారాయణదాసవినుత! కరి వరద! మోతుగుండ పురసదనా ॥పరమ॥

వ. శ్రీమదఖిలాండకోటి బ్రహ్మాండనాయకా! మహానుభావా! విశ్రవసుబ్రహ్మకుమారుఁ డగురావణబ్రహ్మ లంకలోనివసించి లోకకంటకులగు పెక్కండ్రు రక్కసులం గూర్చుకొని భీకరంబుగ లోకంబులఁ బీడించుచున్నాఁడు. దేవతలు తనయునికి పట్టుల నిలుచుటకు వెరవు లేదు. కాఁబట్టి పుత్రులకొఱకయి యశ్వమేధయాగంబొనర్చి శుచిర్మయియున్న

రథుని భార్యలయిన కౌసల్య కైక సుమిత్రలయందు మీారు
లుగు రూపంబుల నవతరించి దశకంఠునిరూపుమాపిమమ్ము రక్షింపవే!

సంధితో హరః అని వేడిన బ్రహ్మాదులపలుకులు, వినిహరిదయతో
యెూ, జను డిఁక మీాయిష్టానుసారముగ, సలిపెద నేననియనియెూ॥
వ॥ అంతట సురలకు నజుఁడు తెలిపె మీా, యంశంబుల వానరుల,
కమీాఱఁ గల్పించి తోడుపడు, డెంతయు ద్రుంతు నసురుల॥ రామ॥

సంధి, వ. అని విరించి యెంచి వివరించిన మంచిదని దేవతలు
స్థానంబులకుఁ జని తమతమయంశంబుల డెబ్బదిరెండు వేల్వవనచరుల
పించిరి. వార లతిబలశౌర్యధైర్య సాహసంబులు మెఱయ గొంద
ద్ర నందనుండగువాలిని, గొందఱు సూర్యతనయుఁడగు సుగ్రీవుని,
ందఱు వాయుసుతుండగుహనుమంతుని, గొందఱువహ్న్యంశసంభవుం
ం నీలుని నిట్లొక్కొక్క మొనగాండ్రతోఁ గొంతకొంత బలగము
కొలుచుచు దుర్గమంబులగు విపినమార్గంబుల సంచరించుచుండిరి;
-డ నయోధ్యయందు,

కీర్తన, అటతాళము.

ఒకదివ్యపురుషు డుదయించె నంతఁ। బ్రకటహోమాగ్నిలో పల
డి వింత॥యొక॥ హరినీలనీలాంగుఁ డరుణతేజుండు, నరుణాంబరుండు
గసవిక్రముండు॥ నొక॥ పాయసపాత్రను బాణితలమునఁ బాయక
ంచి పరమహర్షమున॥ నొక॥ గురుతరముగ మోక్షు శ్రీహరిని, స్థిర
ృతో నుతి సేయుచు ధృతిని॥నొక॥

ఆ. వె. తనను జూచియద్భుతం బందుచును లేచి
వినుతుఁడైన విభునివెలయఁ గాంచి
భూమినాథయజ్ఞపురుషుండ సుతుల నీ
యంగ వచ్చితిని బ్రియంబుమీాఱ.

శ్లో. అనువుగ నీకర మాన్నమ్మును నీ యంగనలకుఁ బంచిమ్ము
ఇనకులవర ! నీ-యిష్టార్థంబును, ఇఁకను బొందెదవు సుమ్ము ॥రా॥

వ. అనియిట్లు యజ్ఞపురుషుండు పాయసమహిమంబు సెప్పి తత్పాత్రను దశరథున కిచ్చి యదృశ్యుండయిన ధరణీవిభుఁ డక్కలశంబులోని పరమాన్నంబును కౌసల్యకు సగము, కైకకు సగము నిచ్చిన వారిద్దఱుఁ దమ యంశంబులో సగము సుమిత్రకు నిచ్చిన నంతట వారదిపుచ్చుకొనిరి, పిమ్మట భూవిభుండు ఋశ్యశృంగాదిఋత్విక్కులస్వదేశంబులకు వీడ్కొలిపి తాను గాంతాయుతంబుగ స్వకీయసౌధంబు జేరి సుఖలీల నుండె. అప్పాయసమహిమ వలనఁ గౌసల్యాదికాంతలు గర్భవతులయిరి; అంత.

ఉ. మన్నురుచించె నెన్నడలు మందము లైతగె; మోముదమ్ములున్
గన్నులుఁ దెల్లవారెఁ బొసఁగన్ వలుపెక్కెను జూచుకంబులున్;
అన్న మసహ్యమయ్యె; బహుళాభరణాంబర పత్రి భారమ
య్యె; న్నెల లంత కంతకును హెచ్చెఁగఁ గాంతల కబ్బురంబుగన్.

వ. ఇట్లు క్రమక్రమంబున పండ్రెండు నెలలు నిండిన,

శ్రీరామాది పుత్రజననము.

కీర్తన- కమాసు; రూపకము.

పుత్రోదయమాయెనప్పుడు, మిత్రకుల పవిత్రుండగు, ధాత్రీ
పతి-చిత్రమొందఁ ॥బు॥ చైత్ర శుద్ధ నవమి పగలు సౌమ్యవాసరాదితి
న క్షత్ర కటకలగ్నయుత పవిత్రంబగు వేళను శుభ గాత్రియైన
కౌసల్యకు ॥బు॥ ప్రాకటముగఁ బుష్యతారఁ, బదిరెండవ లగ్నమందు,
కేకయరాజ పుత్రియైన శ్రీదశరథుచ జిత మంగళ కోశకు నా
కైకకు నొక ॥ పు ॥ పాత్రంబగు కటకంబున, ఫణితారను గ్రహములు
నతి, మైత్రిమెలఁగంగను శత పత్రాయత నేత్రకు శుభ, గాత్రకు సు
మిత్రకు బహు॥ పుత్రో॥ రక్షకుఁడయి తాళ్లూరి నారాయణ కవి నేలు

చుండవు, మీ కుగుండనిలయ కృపా వీక్షణమునఁ నా క్షణమున, నశు యశుభ లక్షణములగు॥ పుత్రోదయ॥

క. తనయులు గలిగిన దశరథుఁ
డనుపమ సంతోషపులకితాంగుం డగుచున్
దనర వసిష్ఠుని బిలిపిం
చిన నాతం డరుగు దెంచి చిత్రం బలరన్.

సంధితో హార నామకరణ పుణ్యాహవాచనము లామునివర్యుఁ డొనర్చెన్ - రామ భరత లక్ష్మణ శత్రుఘ్న సునామములవు పేర్చి చెన్॥ రామ॥

వ. ఇట్లు వసిష్ఠమహర్షి స్వస్తివాచనమైన పిదప భార్యాత్రయ శిశుచతుష్కయుతంబుగా దశరథుని పీఠంబులపై నాసీనుఁ జేసి సభా సదుల సమక్షంబునఁ గౌసల్యాసుతునకు రాముండనియు, కైకేయీనందనునకు భరతుండనియు, సుమిత్రానందనులకు లక్ష్మణ శత్రుఘ్నులని యు, పేరులు పెట్టి రాజువలన బహుమతులు వడసి చనియె. అంత సంక ల్పసిద్ధియైనందునకు భూకాంతుండు సంతసించి కాంతలతోఁ గూడి సుఖంబుండె. పిమ్మట శ్రీరామ లక్ష్మణ భరత శత్రుఘ్నులు తల్లులవలన దాదుల వలనను సాఁకఁబడుచు బాలసూర్యులవలె దినదిన ప్రవర్ధమాను లయి చిన్న వయస్సునందే యాటలాడ నానత్తుత్రె,

కీర్తన-ఏకతాళము. (ఆశరాంబు బాయ)- దరు.

వారలాటలాడి రిదు వారిఁ గూడుచున్; కొరిఁ-వరి చేరుచున్
బాలుచున్ పోరుమంబులున్, సారెను నగడన్, బారులు వాగడన్॥
వారలాట॥ నొవ్వన్, నవ్వన్, జవ్వడున్, గవ్వచున్, నవ్వటిగనినన్।
బువ్వల చెండున్ - రువ్వచుండున్॥ వారలాట॥ దాగి - మూగి,
లోగకన్, వాగకన్, బాగిరంబులున్, బాగుగఁ దిసరిన్, తేగను

చనకన్॥ వారలాట॥ దీక్షన్‌, గక్షక్, దక్షులై, తలఁగకన్, మోక్షపుర పతియక్షయ కరుణా వీక్షణ గలుగన్॥ వారలాట॥

వ. ఈలీల బాలక్రీడాలోలురై కాలంబు పుచ్చుచున్న సమ యంబున,

సంధితోహర: కైక దాసి యొక్కతె మంధర వేళాకోళంబని యెంచి, చేకొని చేతులఁ-జెండుదట్టుటయు, శ్రీరాముఁడు గోపించి, కట్టె దీసికొని కొట్టెనంత నొక - కాలు విరగ నత్తరుని, యట్టెమదిని జెర గొట్టుచు గొణగుచు నవతలఁ జనెనత్తని॥ రామ॥

క. ఈలీల బాలురాటల
పాలయి క్రీడించుచుండఁ బరికించి మహీ
పాలుఁడు వసిష్ఠమౌనిని
మేలుగఁ బిలిపించి పలికె మృదువాక్ఫణితిన్.

దళ, కీర్తన, దర్బారు అటతాళము - (రమ్మని పిల -) వలె.

మ్రొక్కెద నార్య, మునికుల వర్యా, అక్కట బాలకులాటల మరిగిరి॥ మ్రొక్కెద॥ చదువులు సాములు, చదివించివీరల, ముదమున నీతి కో॰ విదులను జేయవే॥ మ్రొక్కెద॥ మోక్షగుండాధిపు సాక్షిగ బిడ్డల, నక్షయ విద్యా దక్షుల జేయవే॥ మ్రొక్కెద॥

క. బాలురను బుద్ధికౌశల
శీలుర గావింపుడని వసిష్ఠునితో భూ
పాలుఁడు పలుఁగఁక విద్యా
శాలకుఁ గొనిపోయి చెప్పెఁ జదువులు సాముల్.

వ. ఇట్లుదశరథుని నియోగంబున రామలక్ష్మణ భరత శత్రు ఘ్నుల విద్యాశాలకుఁ గొనిపోయి వసిష్ఠమహాముని స్వల్పకాలంబుననే చౌషష్టి విద్యాపారంగతులఁజేసి తోడితెచ్చి యొప్పగించిన భూపాలుంను

సంతసించి వారివలననే యుపనయనంబులు సేయించి వివాహంబునకు యత్నించుచున్న సమయంబున,

సాగ్రహోహార. దండకమండల, ధారుడగుచు మౌ, దంబున గాధేయుండు, కుండలిశయనుని - గొసియాగము గ్రక్కునను వచ్చె ధీరుండు॥ రామ॥

కీర్తన: అటతాళము.

రామ కృపాకర ! రఘుకులశేఖర ! స్వామి, నిశాచరసంహార ! శ్రీకర ! ॥రామ॥ మత్స్య కూర్మ కిటి నరసింహ వటురూపక భృగు వంశజ రాఘవ ! ॥రామ॥ సాక్షి స్వరూపక ! మోక్షగుండు పురాధ్యక్షా! నారాయణ దాసనుతా ! జయ ॥రామ॥

తో॥ వచ్చిన మునివరు వార్త తెలిసి భూవల్లభుడెదురుగనరిగి, చెచ్చెరదోడ్కొని, వచ్చి సుఖాసన మిచ్చి పలికె దానెలిగి ॥రామ॥ ఏమిపనికి మీ రిటకు వచ్చితిరో యెఱిగింపుడు దయతోను; స్వామి, నేడు-నిశ్చయముగ నా పని వలసిన సెప్పుడని యనెను.

విశ్వా: కీర్తన-నాదనామక్రియ-చాపుతాళము.

ఓ మహారాజా ! నా మనవి విను ॥ఓ మహా॥ అహహా నే నొక్క-యాగము చేయ సు । బాహులు మారీచులు । బహువిఘ్నములు సేతు॥ రోహో॥ భూమిపులు వారిని, బాలించుటకును మన-రామ లక్ష్మణులను ప్రేమతోఁ బంపుము ॥ఓ మహా॥ అక్షయముగను నారాయణ కవినేలు మోక్షగుండీసుతు రక్షించు మిమ్ము నో ॥ఓ మహా॥

వ. నేను యాగంబు సలుప సమకట్టిన త్రిలోకకంటకులగు దశకంఠునిచే సనుజ్ఞాతులై మారీచ-సుబాహులు వచ్చి విఘ్నంబులు చేయుచున్నారు. కావున వారిని జంపి యజ్ఞంబు పరిసమాప్తినొందింప కుమారులలో రామ-లక్ష్మణుల నా వెంట బంపుమని విశ్వామిత్రుం డడిగిన దశరథుండు,——

దశరథుని కీర్తన: దర్బారు, రూపకము.

వీరి నంపఁ జాలమౌని వీర నీను వెనువెంటను। జనుడంచునను। కూర్ర రాక్షసులతోఁ బోర। నేరరు నా కుమారులు సుకుమారులు గద ॥వీరి॥ తల్లుల నెడబాయలేరు; విల్లమ్ములు పట్టనేరరుఁగ; రల్ల యుద్ధభూములలో నుల్లంబుల నల్లన భీతిల్లరె! యిక ॥ వీరి నంప॥ మోతుకుండపురనివాసు సాక్షిగ విను డీరు యజ్ఞ దీక్షబూను డేను వచ్చి, యాక్షణమున రాక్షసులను శిక్షింతును ॥వీరినంప॥

సం॥ తో॥ దశరథు డిటువలెఁ దనతోఁ బలికిన - తాత్పర్యము నాలించి, విశదంబుగనా విశ్వామిత్రుఁడు వినకయనియెఁ గోపించి॥ రా॥

విశ్వా-కీర్తన-బేహాగ్: ఏకతాళము.

బలే, బాగునీమాటమహారాజా! బలే॥ బాగాయెగా-యాగా శాబాస్‌బలే ॥బాగు॥ నే గావించెద నీపను లనుచును వేగముతో వాగితివి; మేలు శబాస్ బలే ॥బా॥ భానువంశజులు పలుక రబద్ధము; నీ నాడుగాన బడె; మేలు శబాస్ బలే ॥బా॥ మోతుకుండవిభు సాక్షిగ సభలో నీక్షణమే యేమంటి? మేలు శబాస్ బలే ॥బా॥

సం ॥తో॥ విశ్వామిత్రుఁడు వీరావేశము - వెల్లివిరియఁ బలుకఁ గను; విశ్వంభరపతి వెఱచుచు గురునకువినతు డగుచు నిట్లనెను ॥రా॥

దశ. కీర్తన: ఆదితాళము.

వినవే మునివర! వినవే తెలిపెద; వినవే నామొర వినవే! కడువడి ॥విన॥ విను వసిష్ఠవర మునిచంద్రమ! మొర ॥వినవే॥ రామలక్ష్మణుల వే మఖరక్షణకై ముని బిల్వఁగఁ గదలి వచ్చెనిది ॥విన॥ తాపసవరుని వృథాగను బంపినఁ, గోపముతోడను శాపము వెట్టును॥ విన॥ లేక లేక కల్గిరి వీరలు నా కీకాలమునకు! నెటులబంపుదును!॥విన॥ మోతుకుండకమ లేక్షణుకృపతో! దీక్షగ నా సందియముఁ బాపవే॥విన॥

క. అనితనతో నాలోచిం। చినభూపతి వాక్యములను జిత్తం బలరన్ వినియవ్వసిష్ఠమునిపతి। యనుపమమృదు వాక్యసరణినవుఁ డిట్లనియెన్.

వసిష్ఠునికీర్తన-హిందూస్థాని-రాఘ: ఆటతాళము.

రాము నంపినభయ మేమీ తెల్పు భూమీపాల! ॥ రా ॥ రాముఁ డన సామాన్యుఁడా శ్రీమహావిష్ణువగు॥ రాము॥ ఉరగపతిలక్ష్మణుఁడు; ధర-సుదర్శనములు భరత శత్రుఘ్నులల పద్మాసక్తియె సీత॥ రాము॥ రాక్షసుల శిక్షింపఁగ, నీక్షితి నారాయణాఖ్య రక్షకుండు మోక్షగుండాధ్యక్షుఁడయి కలిగె నీకు॥ రాము॥

వ. ఈ గాధేయునకు మొదట కోరిన దాని నిచ్చెదనని చెప్పి యిప్పుడు బొంకవచ్చునా! సూర్యవంశరాజులు సత్యవంతులనియెన్నికఁ గన్నకీర్తి యేల పోనాడెదవు? రామలక్ష్మణులకు రాక్షసులవలన గీడు మూడునను సంశయము మానుము. దీనివలన నీకు దప్పక మేలు గలుగును. నీ కుమారులను యజ్ఞసంరక్షణకొఱకు గాధిపుత్రుని వెంట బంపుము.

సంధితోహార: అని వసిష్ఠుడిట్లనుటవలన నెమ్మనమున నానందించి, జననాథుఁడు రాముని సౌమిత్రిని దనచెంతకు రావించి ॥రా॥

దశ. కీర్తన-ఆటతాళం.

నాయన యీరాముని నాయకు వెంబడి నీయనుజునిగూడి పోయి రావోయి ॥నా॥ ఈయన యజ్ఞము చేయఁగ దానవు లాపెదఁ గొన సాగ నీయరట దాన ॥ నా॥ యాగవిఘాతకు లగు మారీచాదుల వేగమె ద్రుంపుము; సాగు నామీఁద ॥ నా॥ సుక్షితిలోపల మోక్ష గుండేశ్వరుఁ దక్షయ శుభముల నాక్షణ మిచ్చును॥ నాయన॥

ఉ. మాటికి బుద్ధిదెల్పెదఁ గుమారకులార; పరస్థలంబునం
దాటలఁ బాటలం దిరిగి యారడి నొందక యోగ మీచు నా
తాటకలోనుగాఁగలుగు దైత్యసమూహము ద్రుంచి నొంచి యి
మ్మాటికి బ్రీతిజేయుఁడట మీద యశం బలరారు మీకిలన్.

వ. అని కుమారులకు బోధించి విశ్వామిత్రమునిని గాంచి దశరథుండు గరకమలంబులు ముకుళించి.

దళ-కీర్తన-అటతాళము-హిందూ, తోడి.

తల్లిదండ్రుల చాటువారలు తాపసోత్తమ వీరలు; మెల్లనను గొనిపోయి వేగమె యిల్లుచేర్చుడు మీరలు ॥ తల్లి ॥ ఆకటికి దప్పికిని నొక క్షణమైన నోర్వగజాలరు; నీ కృపారస మెట్లుజూపెదో! నీకు దాసులు బాలురు॥తల్లి॥మోతుగుండపురీశు కృపతో ముదముతో సేతెంతురు; ఆక్షణంబున వచ్చి మఖసంరక్షణము గావింతురు॥ తల్లి॥

సంధితోహర : అని గాధేయున కప్పగించి తన తనయుల నటు దీవించి, చనుడని పంపించిన తలిదండ్రులెంత మునివెంబడిమోదించి॥ రామ॥

వ. ఇట్లు శ్రీరామ లక్ష్మణులు మునివల్లభునితోఁగూడి యారాత్రికి అర్ధయోజనము నడిచి సరయూనది తీరమునకుఁ జేరి మహాశ్రమ నొందుచున్నఁ గరుణించి విశ్వామిత్రుండు దాను మున్ను బ్రహ్మవలనఁ దపోమహిమచే నార్జించిన బలాతిబలములను దివ్యమంత్రముల నుపదేసించిన నామంత్రయుగ్రప్రభావమ్ముచే రాజపుత్రులు క్షుత్పిపాసలు మొదలగు బాధలనొందక దృఢగాత్రులయిరి. అంత నారాత్రి యక్కడ నివసించి మరుదినము ప్రయాణమై పోవుచు నా చెంగట నొక మహాధ్వని విని యిదియేమియని రాముడడిగిన మునీంద్రు డిట్లనియె:

విశ్వా-కీర్తన-ఖ్యాండు స్వరము: ఆదితాళము.

రామ రామ విను మది రాజితగంగానది; యీ మహానదిని మున్నీశునితలనుండి ప్రేమ భగీరథుఁడీమహికిని దెచ్చె॥ రామ రామ॥ పట్టుగా నయోధ్యను జుట్టివచ్చి యిచటను దిట్టముగా నీ నదీసంగమం బగు నట్టులగాన మహాధ్వని గల్గెను॥ రామ॥ అక్షయఫల మిచ్చును, నఘములఁ బోకార్చును, మోతుగుండపురాధ్యక్షు, నారాయణ రక్ష, మీ పదముల రహిని బుట్టె మున్ను॥ రామ॥

వ. ఇట్లు గంగానదీప్రభావంబు గాధేయునివలన విని యానందించుచు నాస్థానంబు గడచి యంగాశ్రమము మొదలగు ప్రదేశములు చూచుచుఁ బోవుచున్న యెడ,

సంధి తోహర: కన్నుల నిప్పుల కణము లురుల ది క్కరులు మదని బెదరఁగను, దన్ను గెలువువారు ధర లే రనుచును దాటక వచ్చెను దగను॥ రా॥

వ. అప్పుడు శ్రీరాముఁడు లక్ష్మణునిఁ జూచి,

రాముఁడు. కీర్తన-ఆదితాళము. 'భజియింప వే మనసా'వలె.

కనుగొంటివా! లక్ష్మణా! కనుగొంటివా! దనుజవచ్చెడితీరుఁ ॥కనుగొం॥ మిడిగ్రుడ్లు కోఱలు దెఱచి, మిన్నువగులఁగఁ బెడబొబ్బ లిడుచు బుడమి యదరఁగ॥ కను॥ మోక్షగుండవిభుని నిన్ను, ముట్టడించిన రాక్షసి పోవఁగ గలదె ప్రాణముతోన॥ కనుగొంటివా॥

వ. అని తెలుపుచుండ,

సంధితోహర: అంతట రక్కసి మిడిసిపైకిఁ దా గంతులు వైచుచు రాగా, మంతనమున దాని మర్దింపుఁడని మౌనివర్యుఁ డనె వేగ॥ రామ॥ మంచిదనుచు నొక మహితశరము సంధించి రాముఁడటు వ్రేయ మించి యురముభేదించి ప్రాణము వధించిన నది పడిపోయె ॥రా॥

క. తాటక మడిసిన, రాముని। గాటముగాఁ గౌగిలించి, గాధిసుతుం డ
మ్మేటికిసమంత్రకంబుగ। సూటిగశస్త్రాస్త్రములనుసొంపుగనిచ్చెన్.

వ. ఇట్లొసంగి ప్రియంబున నారాజసుతులఁ దనయాంగస్థానం బగు వామనాశ్రమభూమికిఁ గొనిపోయిన, రాముఁడు,

రాముని కీర్తన, బేగడరాగము: ఏకతాళము.

మఖము జేయుఁడు, మౌనితిలక మీరు॥ మఖము॥ అఖిల ఋషులఁగూడి, యమితమోదమున॥ మఖము॥ అసురపీడలు నే దది చెరుపగను;

గుసుమశరారిని గూడిరా విడువ॥ మఖము॥ భూమి మోతుగుండ పుర
మున వెలసిన స్వామి కృపచేత, సన్మునిచంద్రమ॥ మఖము॥

వ. ఇట్లు చెప్పిన,

ఉ. అంతట గాధిసూనుఁడు మహాముద మొందుచు రాముసాజ్ఞచే
నెంతయు దీక్షఁబూని, సమునీశ్వరుడై మఖ మాచరింపఁగా
మంత్రము లుచ్చరించుచును మానులు హోమము చేయుచుండ భూ
కాంతుసుతుల్ ప్రియంబునను గాంచుచునుండిరి పంచరాత్రముల్.

సంధితోహర: వరమారీచ సుబాహులు గడపట వచ్చి మాయ
లకు జొచ్చి, పోరి మలమూత్రం బులు హోమాగ్నుల గురిపింపగ
గడు హెచ్చి॥ రా॥ రాము డొక్కశర రాజము వైచిన, నామారీచుని
వడిగ, దామసించి తత్తరపడ వైచెను నామహాబ్ధిలో బడగ॥ రా॥ పదపడి
మతియొక బాణము వైవ సుబాహుడు నీలిగె నంత; ముదమున శ్రీరా
ముని దీవించుచు మునులు పొగడి రాచెంత॥ రామ॥

మునుల కీర్తనము-యదుకుల కాంభోజి: ఆదితాళము.

శ్రీరామరామ రామ, సునా శ్రీరాదివినుతనామా, సారెకునీ
మాయ దాటనేరము భక్తకామా॥ శ్రీరామ॥ నీకంటె నొం డేమియు,
లేక నిండియున్నావనియు బ్రాకటముగ, శ్రుతులు పలుకు లోకేశ
నిక్కమదియు॥ శ్రీరామ॥ యాగముగాచినావు; తాటకామల దునిమి
నావు; రాగ రహిత యోగులకు బాగుగావించినావు॥ శ్రీరామ॥ సాక్షి
స్వరూపుడవు; శ్రీ మోతుగుండేశుడవు; సాక్షాన్నారాయణ కవిని
రక్షింతు వెపుడు నీవు॥ శ్రీరామ॥

వ. అని కొనియాడి మును లిట్లని యాలోచించిరి:

తోహర: జనకుడు శంకర చాపము సారిం చిన వరరాజసుతు
నకు, దనకూతురు సీతను నిచ్చెద నేనని చాటించెను నటకు॥ రా॥ మన

ముని గొని చనినసుభంబగు నని మును లాలోచించి, దినకరకుల
ని రాముని గనుగొనిపలికిరి మోదించి॥ రా॥

మునుల కీర్తన - కమాస్: ఆదితాళము.

పోదము రా! రాఘవ॥ పో॥ సముచిత సంభాషణములతో
కము; అనిమిషాదులకు నలవిగాని యొక ధనువు గలదు జనకుని
లో । మనము దాని గను గొని వత్తము॥ పోదము రా॥ నయముగ
హ్యారి నారాయణకవి ప్రియమున గొలువంగ దయ గనుచు, రయ
ు మోక్షగుండ రమణ! రామ॥ పోదము రా॥

క. అని రామలక్ష్మణులం దో
డ్కొని గంగాతీరమునకుఁ గూరిమితోడం
జను నెడ నిర్జన మగు నొక
వన మగుపడఁ గాంచి మౌనివరునకు ననియెన్.

రాముని కీర్తన - కమాచ్: ఆదితాళము.

ఈవన మెవరిది సుధీవర! తెల్పు॥ వి॥ ఈవనమును పావనము
ము బావులు దీవులు తావులు గలిగిన॥ ఈవన॥ శ్రీకరమౌ శిఖ
ప్రాకటమౌ కేకులమూకల కేకలుగలిగిన దీనన జరులేదని। గన
ు మును పిచట మునులుండిన తావని తోచెను మది॥ ఈవన॥
క్షగుండాధ్యక్షుకృపాసీక్షణ చేలక్షణ వృక్షములక్షయముగ గల॥ ఈవన॥
సంధితోహార: రాముం డీటుబలె రయమున నా విశ్వామిత్రు
నడుగ, స్వామి, తెలిపెదను జక్కగ విను బ్రాహ్మణవిశేషమును
రా॥

విశ్వామిత్రుని కీర్తన: ఆదితాళము.

గౌతమువన మిది కనుగొను రాఘవ! యాతని భార్య యహల్య
, వాలరుణిని బురుహూతుఁడు గలియంగఁ బ్రీతితో నెంచి గామా
పై ॥గౌ॥ కుక్కుటరూపుఁ గైకొని నడిరేయినిఁ గొక్కురొ

కోయని కూయగను । జక్కన నమ్ముని స్నానార్థము జన నిక్కడ రతుల సుఖంపఁగను ॥గౌత॥ కాలముగా దని క్రమ్మర వచ్చియుఁ జాల వారిచేష్టలకలిగి యాలిని గని శిలయటు లగు మని యా వేళను మౌని శపింపఁగను ॥గౌత॥ రక్షింపుము శాప మోక్షము దెలుపుము; కడు వద్దనగ, గరుణతోను మోత్కుగుండరాముని పాదము సోక నాక్షణ మే తీరు నని యనెను॥ గౌతమ॥

వ. ఇట్లు శాపవిమోచనకాలంబు చెప్పి గౌతముండు హిమవంతంబునకుఁ జనియె అది మొదలీ వనంబు నిర్జనమైయున్నది. రామా ! పరంధామా !

తో: కావునను రాఘవ యీరాతిని గావింపుము వనితగను నావుడు రాముఁడు, నవ్వుచు నటులనే కావించెద నరి యనెను ॥ రామ॥ రాముం డా మార్గంబున నేగియు రాతిమీఁద బద మిడఁగ గోమలియై గ్రక్కున లేచి శ్రీరాముని బొగడఁ దొడఁగెను॥ రామ॥

అహల్య, కీర్తన-ఆదితాళము : (తంగమెట్టు) వలె.

వందనమో రఘువర్య, మందరధైర్య ! సుందర పాదారవింద యుగ్మమునకు॥ వంద॥ నా పాపమున శిలా రూపము నొందిన శాపము బాపిన నీపాదపద్మములకు ॥వంద॥ భువనత్రయంబును బవిత్రముగ జేయు దివిషత్స్రవాహిని భవమైన పదములకు ॥వంద॥ మూఁడడుగులు భక్తి తోడ నిచ్చిన బలి మాడు పైనుంచిన మంగళపాదములకు ॥వంద॥ భాసుర మోత్కుగుండ వాస నారాయణ దాసమనోజ్ఞనం వాసిత పాదములకు ॥వంద॥

తోహర. అని యిటు వందన మాచరించి రాముని వీడ్కొని యా కాంత ! ఘనివినియెను దన భర్త చెంతకును నినకుల సంభవుడంత ॥రా॥

వ. గంగానదినిఁజేరి యన్నదిని దాఁటుటకు నావ యెక్కఁబోవు రామునకు నావికుం డిట్లనియె:

ఆ. వె. రామ! తమ పదాబ్జరజముసోకంగనె
కఠినమయిన రాయి కాంతయయ్యె!
నావ దారుమయము; నాతిగాకుండునే!
యెటుల బ్రదుకువాఁడ నినకులేశ!

వ. కావునఁ, దమ పదంబులు గడిగికొనక నావయెక్కవలదన్న, నవి యటులనే కానిమ్మనినఁ, గర్ణధారుండు గంగానదీ జలంబులచే రాము పాదద్వయ ప్రక్షాళనంబుఁజేసి వస్త్రంబుచేఁ దుడిచి యారోహింపఁజేసి, నది దాటించిన, పిదప,—

తోహర: తాపసవర్యుఁడు రాముని వర మిథిలాపురి కేగ నెంచెఁ। బ్రాపుగ జనక ధరాపాలుడు దా బరుగున నెదురుగ నరిగి ॥రామ॥

వ. తోడుకొనిపోయి సభాస్థానంబునకుఁ జేర్చి రత్నసింహాసనాసీనులం జేసి,

క. రంగుగ గౌశికునకు సా
ష్టాంగ నమస్కార మొసగి యర్చించి యనఁత
గాంగులగు రామ లక్ష్మణు
లంగని సంతోషమునఁ జెలంగుచుఁ బలికెన్.

జనకుని కీర్తన—సురటరాగము ఆదితాళము.

మునీంద్రా! వీరెవరో తెలుపుము॥ మునీం॥ మనోజ సుందర మంగళరూపులు ॥మునీం॥ మరుసమానసుధీరులు నతిసుకుమారులు సవరకుమారకులో వీరిటు రాగను గారణమేమో॥ మునీం॥ వేడి వెలుగు జే వెలుగులవలెనే జోడుగూడి మీతోడుతను వేడుకతోడుత

నేడు వచ్చిరి ॥మునీం॥ మోక్షగుండపురమున వెలసి జగద్రక్షణచే పరాత్పరునిదీక్షమీర వినుతించుచు తెలుపుము॥మునీం॥

ఉల్లంబులు రంజిల్ల విల్లమ్ములు గరపల్ల వమ్ముల నల్లనల్లన యుంచి మెల్లమెల్లన వచ్చిన యీ మారసమాకారులు సుకుమ లెవరి కుమారులో దెలుపవే! మహానుభావ! తపఃప్రభావ!

తో. అని యిటువలె వేడిన యాజనకుని వినయ వాక్య లించి, వినుమని బాలుర వృత్తాంతము మునివిభుడు దెలిపెమోద ॥రామా॥

విశ్వా- కీర్తన. జంఝూటి- అటతాళం.

మహారాజ! దశరథ తనయు లాదిన రాజకుల ఘనులు; రాజకులఘనులు। శ్రీరామ-లక్ష్మణులు॥మహా॥ చను దెంచి మారీ సుబాహుల జయించి యాగమ్ము, జయించి యాగమ్ము, సా గి దినమ్ము॥ మహారాజ॥ శిలరూపమైన యహల్యశాపము వాపిరి శ్రీ వెత బాపిరి వీరు; కృపతోప గనినారు ॥మహా॥ మీ యింటగల చాపమును గను గొంటకై కోరి, కనుగొంటకై కోరి, నా వచ్చిరి॥మహా॥ శ్రీ మోక్షగుండాధ్యక్షు కృప నిట లాక్షు విలు స నిట లాక్షు విలుసూపి, పరీక్షగనుడోపి ॥మహా॥

చ. మునివిభుఁ డిట్టు లాడఁగ, బ్రమోదకముతో జనకావనీశుఁ
పిన పదివేలమంది భటవీరులు దోర్బలవంతు లేగి, య
మ్మనసిజవైరి విల్లుగల మందస నీడిచి తెచ్చి తత్సభ
ఘనముగ నిల్పఁగాంచి నృపకాంతుడు కౌశికుఁగాంచి యిట్లనె

జన - కీర్తన కాఫీరాగము-రూపకము.

విన్నపమయ్యా మన్నింపుము మౌనివర్య॥ విన్నప॥ మున్నుభ దున్నగ నొక కన్నియ వే గమున దొరకె॥ విన్నప॥ కూతుగగా ఖ్యాతిగ నే సాకుచుంటి: చేత మలర సీత యనుచు ప్రీతిగ నే బిల

టి॥ విన్న॥ అక్షయపదవి సాక్షాన్నారాయణకవి కక్షయ మీా
నిడి రక్షించెడి మోక్షగుండ విభుసాక్షిగ॥ విన్నప॥

వ. ఇట్లు గారాబంబునఁ బెంచుచుండ నబ్బాలికారత్నంబు శుక్ల
చంద్రునింబోలె దినదిన ప్రవర్ధమానయై యలరార,

గీ. పటికనార్చిన కనకంబుపదిగి, మృగమ
దంబుఁ గూర్చిన దివ్యచందనముభాతి,
సానబట్టిన వజ్రంబుచందముసను
యౌవనస్ఫూర్తిఁవహియించి యలరె సీత.

ఇట్లు జవ్వనంబు నిండారి యున్నతఱి,—

జనక. తో: మాళవ ఘూర్జర మగధ నిషధపాం చాల సింధు
ర, చోళ వంగ నేపాళముఖ్య దేశాల నృపులు వేర్వేర ॥రా॥

వ. చతురంగబలంబుతోఁ గూడి వచ్చి మద్రాజధానిం జేరి
క్రమంబున ని ట్లని యడిగిరి:

రాజుల కీర్తన-కమాచ్: ఏకతాళము.

వినవయ్యా జనకభూవరా! వినవ॥ నెయ్యముతోడ మీా
సుము గోరి, యిచ్చోటకును మే మేతెంచితిమీా॥ యయ్యా॥ నిరు
ాత్రికి నీ వరపుత్రికి సరియగునాతని బరికింపుము ॥వినవ॥ మా
నెవరికి బోలునో వానికి, నా లలనామణి నర్పింపుము॥ విన
య్యా॥ అండబాయక మోక్షగుండవిభుడు బ్రోచుచుండు సదా మిము
కృపతో ॥వినవయ్యా॥

వ. అని యడిగిన వారికి నే నిట్లంటి.

తోహర: ఈశునివిలు మాయింట గలదు దాని నెక్కిడు
ామరునకు। నీ శుకవాణిని నిచ్చి పెండ్లిగా వింతు నన్న విని
ప ॥రా॥ రా కుమారకు లనేకులు గుములై ప్రాకటబలులరై
యూ కోదండము నెత్తగ నోపకనిందుండిరి కను వారి॥రామ రామ॥

క. ఈవింటఁ గూల్చెఁ ద్రిపురముఁ;
గీవింటఁగజాంధకాద్యనేక రిపుల ముం
దే వధియించెను; శంకరుఁ
డీవింటనె దక్షయాగ మేడ్తెర నడచెన్.

వ. అప్పుడు మా మూలపురుషుండగు నిమిచక్రవర్తికి నాఱవ తరంబువాఁడు దేవరాతుడు సాయపడి దేవతలఁ దోలిన మెచ్చి యతని కీశ్వరుఁ డీ విల్లు నిచ్చె.

తో: అది మొదలుగ మా యన్వయజాతులు హరదత్తశరాసనము, ముదమున మందసమున నిడి సంతత మును బూజింతురు నిజము॥ రామ॥

జనక-కీర్తనము-కాఫీ: ఏకతాళము.

ఈ శరాసనంబసాధ్య మేరికైనను। కౌశిక మునిచంద్ర! యీ మహీశు లరయను ॥ఈ॥ భీతిలేక రాముఁడెక్కు- వెట్టి తిగిచిన, సీత నిచ్చి నేను బెండ్లి సేతు బ్రియమున ॥సీత॥ ఈ క్షితి నారాయణాఖ్య రక్షకుం డగు మోక్షగుండనగర విభునిసాక్షిగవినుడు॥ ఈ॥

వ. అని జనకమహారాజు సెప్పుచుండ, సీతాదికాంత లంతఃపురంబునుండి యాలించి, సోరణగండ్లనుండి శ్రీరాముని వీక్షించి సీతకుం జూపుచుఁ జెలులిట్లనిరి:

క. రాకొమరు లనేకులు నేఁ
డీకార్ముక మెత్త వచ్చి యుండుండి; రిదో
యీకోమలి, వా రెవ్వరు
నీకమనీయాంగు బోల; రిది నిజముసుమీ!

ఉ. ఆ నగుమోముసుందరము, నాకరపల్లవ కోమలంబు, నా
జానువు లంటు బాహువులచందము, నాకనుదోయి యందమున్,

ానిని, కాంచుమా త్రిదివ మర్త్య రసాతలలోకవాసులం
వమోహనాంగునకు నీ డగు వా రొక రైన లే రహా !

చెలికీర్తన- శహానరాగము; రూపకతాళము.

నీకు దగిన మగడు గదవే! నీలవేణిరో ! శ్రీకామరుని యాకా
జేకొనినాడో కోమలి ॥నీకుదగిన॥ మున్నునోచినట్టినోము లన్ని
ఏవు మున్ను ॥ కన్నారగఁ గన్నావటె! వన్నెలచేఁ జిన్నెలచే
పుండరీకనయనమోక్ష గుండవిభు డగు ॥పుండ॥ దండిగ
ంబుచు ఖండించును ఖండితముగ ॥నీకు దగిన॥

వ. అనిపలికిన సిగ్గువడి జానకీదేవి యవతలజని చెలికత్తియలు
న దమమనంబున.—

క. మాతండ్రి విల్లు విఱిచిన
యాతనికే నన్ను నిత్తునని తన ప్రతినన్
భూతలి జాటింపించెను;
సీతనిచే నానో ! కాదో ! యెటుసేయఁ దగున్?

తే. ఇదివఱకు గొంద ఱరుదెంచి యెత్తలేక
పాఱిపోయిరి; వారితోపాటు సీతఁ
జేగునో! లేకమోపెట్టి యెలమి నన్ను
గొనునో! నా ప్రాప్త మెటు లౌనోకో! తలంప!

సీత-కీర్తన, అఠభిరాగము; ఆదితాళము.

మరునికోపు మాపు రూపు మరునితూపు మాపుజూపు ॥మరుని॥
ంకు నోపు నడకలు; గమలారికిదాపు వదనము; సరసిజ
న గరములు వాపు; కురు లళితతులను బరువడిలేపు ॥మరుని॥
ంబు గలకంఠంబు; నంబరంబు ఆమధ్యంబు; భంబుల జెలువంబు
ఖంబుల పొంకంబు మోక్షపురంబులోన నారాయణకవికి
ిచ్చు శ్రీరమణుని సుతుడగు ॥మరు॥

వ. ఇట్లు సీతాదేవి రామసౌందర్యం బుపలక్షించి వర్ణించుచుఁ దండ్రి నుద్దేశించి మనంబున,

తే. కమఠ పృష్ఠకఠోర మీ కార్ముకంబు
నమితసుకుమారమూర్తి యీరఘుకులుఁడు
దీని నెక్కిడునటుల విధించుటకట
తాత, మీ రిడు పణ మతిదారుణంబు.

వ. అంత,

క. ఈవార్తఁ జెప్పిపంపక
యేవేగులవలనఁ దెలిసి యెలమిని సీతా
దేవిని గొన మిథిలకుఁ దా
రావణు డరుదెంచి జనక రాజునకనియెన్.

రావణుని కీర్తన-జంఝూటి: ఆదితాళము. (వాసంతికా—వలె)

నీకన్యకామణి నీరా జనక ॥నీకన్య॥ నాకన్నను జగదేకవీరు లీలోకమునను గలరే! యొకలోపము లే దిక ॥నీకన్య॥ కులగోత్రంబులు, గుణమును రూపము బలిమియు గలిమియును, గలవరునకు నీ దగు ॥నీకన్య॥ మోతుగుండపతి ముద్దుకొమరుని కటాక్షము బొందితిని విను రాక్షస విభుఁడను ॥నీకన్యకా॥

వ.అనిపలికిన రావణాసురునిగాంచి,

జనక-తోహ: శంకరునిశరాసనము గలదు మాసదనంబున నది దాల్చి, కొంకక నీవును గుణము సారించినఁ గూతు నిత్తు నన లేచి॥రామ॥

రావణ, కీర్తన-ఆదితాళము : మంగళంహారి.

ఏదిరా యోరి! ధనువేదిరా యోరి ॥యే॥ ఏదిరా చాప మేదు గింతు భూప! నాదుప్రతాపనైపుణి దోప॥ నేదిరా॥ పట్ట నేరన్నా! మోపెట్ట జాలనా! పట్టికి నిట్టిపందెము గట్టి పెట్టితోఁ జుట్టి పెట్టితివట్టి॥ దేదిరా॥ ఎల్ల రాజులవలె నెంచి తౌ బళా! ముల్లనజెల్లు మోపెట్ట బెల్లుపెల్లున

విల్లు గిల్లుచు డుల్లు॥ నేదిరా॥ చోకపురపతి గన, నోకమూపతి, అక్షీణబలుఁడు నతివిక్రముడు రాక్షసవరు డూరకపోడు చూడు॥ మేది॥

వ. అని పరాక్రమంబున నాడిన, మంచి దని విల్లున్నచోదన దెలిపిన, నవ్వుచు రావణుండు——

తో॥హ॥ ఎడమకరంబుల నెత్తగ నాధను వేమియు లేవకయున్న। గుడిహస్తంబులఁ గోరి యెత్త దలపడినను గదలకయున్న ॥రామ॥

వ. దశదిశలు కలయఁ జూచి దశవదనంబులఁ గోపంబు జేగురింప నపుడు గఱచుచు——

క. ఇరువది కరముల నెత్తఁగ
దొరకొన బరువైన నతని దోర్బల మెల్లం
దఱిగి పరివారు నవ్వఁగ
వెఱచుచు ధరమీఁద వెల్ల వెలకిలఁ బడియెన్.

వ. ఇట్లు వెలకిలఁబడిన రావణుని యురంబున హరశరాసనంబు వడియె. నా భారంబు దుస్సహంబయిన లేవలే డయ్యె; నప్పుడు,——

క. లాలా మూత్ర స్వేదము
లాలో నేఱు లయిపాఱె; నక్షులు దిరిగెన్;
నాలుకలు సాచె; నిలపయి
వ్రాలెఁ గిరీటములు; మేను వడకఁ దొడంగెన్.

వ. ఈ యవస్థ గనుంగొని యచ్చటనున్న రాజులు పక్కున నవ్విరి. అదిచూచి జనకధరారమణుఁ డురుకృపారస పరిపూరితహృదయుండై సభయం దున్న రాజన్యులతట్టు చేయిసాచి, యిట్లనియె.

జనకుని కీర్తనము—కమాచ్: ఆదితాళము.

లే రైరే శూరులు! రా రైరే ధీరులు!॥ లేరై॥ వారక నీ సభ వారెల్లను గన్నారఁగ గను చున్నారదేల?॥ లేరై॥ పింటి క్రిందబడి

పీడు తన్నుకొను చుంటఁ గాంచి యూరకుంటిరేల?॥ లేరై॥ త్రాణ లేదు వాస్తవముగ నీతని ప్రాణంబులు గాపాడువారు॥ లేరై రే॥ మోతుకుగుండపతి సాక్షి జీవసంరక్షణజేయ నుపేక్ష యేల?॥ లేరై రే॥

వ. అని యిట్లు రావణుని విషయమై దయాపహాస్యంబులు గనుపట్ట జనకుండాడిన వాక్యంబులు విని,—

క. అక్కపయినున్న చాపముఁ
జక్కగఁ దొలఁగించి ప్రోచు శక్తి నృపులలో
నొక్కరికిని లే దయ్యెను;
గ్రక్కున రాముండు గాంచె గాధితనూజున్.

వ. అప్పుడు శ్రీరామభద్రుని యభీష్టం బెఱింగి విశ్వామిత్రుండు—

కీర్తన, బేహాగ్—ఆదితాళము.

ఇఁక లెమ్మా! శ్రీరామా! లేచి రమ్మా! నీవిమ్మహాధనువు చే కొమ్మా॥ ఇక లెమ్మా॥ లెమ్మా రమ్మా కొమ్మా కోదండ! ॥ యిక లెమ్మా॥ ఆది వరాహమై మున్ను నీవు కోర వసుంధర నెత్తిన మేటి వవురా! ॥ అరపు వెరపు మఱపు లేక యి॥ నిక లెమ్మా॥ ఈ కార్య మెంతది రఘురామా! జనవర్యులు జూడ గుణధామా! శౌర్య ధైర్య స్థైర ధుర్యుఁడ॥ విక లెమ్మా॥ తఱగొండ మూపున నెత్తలేదా! మోతు గుండేశ! యెక్కుపెట్టరాదా! నిండియుండు; బెండు వంటిది॥ లేలెమ్మా॥

వ. అని యిట్లు గాధేయుం డుత్సాహంబు గల్పించిన రాముండు కట్టాయితుండై,—

క. కోదండపాణి తనవర
కోదండము లక్ష్మణునకుఁ గొమ్మని యిడి త
త్కోదండ మెత్త మునిపతి
కైదండయొసంగ నడచెఁ గడు చిత్రముగన్.

వ. ఇట్లు చని దశవదనుని మొదలు బోదలు నరసురాసురగరు
డుల కసాధ్యంబగు ముక్కంటివింటిని రాముండు వామకరంబున
బెగ నెత్తినం దద్ధ్వారంబు గోలంగుటచే మెల్లన బోరలి లేచి
తమ బోడిశలలతోఁ దిరిగి చూడక పోవుచు,—

రావణ-కీర్తన-కమాచ్-ఆదితాళము.

ఈకన్యయేల నా కనుకూల గాకుండు జాలఁ! గైకొనఁజాల!
లు॥ కావలయునన్న నీవిల్లు దిన్నఁగా వీరలెన్నగా నెత్తలేన॥
ముని మోక్షకుండ ఘను గొల్చుచుండఁ గని రోసి పుడ
ద్బ్రనాడ ॥నీకన్య॥

అని పదరుచు రావణుండు యుద్ధేచ్ఛం జనియె; నంత—

క. రాముఁడు శంకరధనువును
వామకరంబునను బెండువలె దాలిచి, సు
త్రామాదిసురలు వొగడఁగ
భూమీశ్వరు లరయ, జనకభూపతి కనియెన్:

రాముని కీర్తన-కన్నడ: ఆదితాళము.

గోధనువు నరపాల! చూడుమి॥ ఇది ప్రాతది గద గుణశీల॥
ది కడుజులు కనగాదా! నా కిది యిది నిస్సారం భనరాదా!॥
మహాముని నే మని పొగడుదు నోమునికులవర్యా! నాము
- నాటికిఁ దీరెను; నీమోహనాంగున కిచ్చెద సీతను ॥ఈ॥
మోక్షకుండ రాముని మిత్రుని వరశరాసన మెత్తగ నర సురా
ధర కిన్నరులకైన దరముగా దీత డిత్తటి బట్టి విఱిచెను.

అని యీప్రకారంబున జనకచక్రవర్తి భూసుతయగు సీతా
రామచంద్రమహాప్రభువున కిచ్చి వివాహంబు సేయ నిశ్చ
యము సింగారింపుఁడని యాజ్ఞయిచ్చి, దశరథమహారాజును

కుటుంబపరివారయుతముగఁ బిలుచుకొని రావలసినదని బుద్ధిశాలురగు మంత్రుల బంపిన వారును బ్రయాణంబై మూఁడుదినంబులకు సాకేత పురికి జేరిరి. అంతలో నక్కడ దశరథుండును తనపుత్రులతో నిట్లను చున్నాఁడు;

దశ-కీర్తనము. హిందూస్తానితోడి-రూపకము (భుజం)నకె.

కొడుకు లరిగిరి చాల తడవు నిలిచిరి; గడియ యైనఁ గాని నన్న విడిచి యుండరు॥ కొడుకు॥ ఎన్నఁడు గందు! వార్త నెన్నఁడు విందు! గన్నులకును గట్టినటుల నున్నది యుందు॥ గొడు॥ అరివధచేయ జేశనైన నదో లేదో! గురుతర మోక్ష గుండవిభుని కరుణ లేదేమో॥ కొడు॥

కీర్తన-కమాచ్: రూపకము.

విల్లు విఱిగెఁ బెల్లు పెల్లున॥ మెల్లన రిపు లుల్లంబులు జల్లన భీతిల్లగ శివు ॥విల్లు॥ అల్లన దశదిక్కు లదర, నల్ల దిగ్గజములు బెదరి తల్లడమున బాఱ, నల్ల కల్లోలము గా వార్నిధు లెల్లను ఘూర్ణిల్లగ శివు ॥విల్లు॥ ధరణిని శ్రీమోక్షగుండ ధాముఁడు శ్రీరాముఁడు దీ వర మున దిగి యంగ, సురగవరులును భూచరులును ఖేచరులును గడు వెరగుపడఁగ ॥విల్లు॥

తో: జనకుఁడు గౌశికమునియు రామ-లక్ష్మణులు దప్ప నందఱును! మునుకొని యాధ్వని విని మూర్ఛలలో మునిగి పడిరి తందరను ॥రామా॥

వ. ఈప్రకారంబున శ్రీరాముండు ఖండేందూధర కోదండఖండ నం బొనర్చినఁ గాంచి, డెందంబున నానందంబు నొందుచు గాధినందను నకు జనకవసుంధరాపురంధరుం డిట్లనియె:

జనక-కీర్తన-కాంభోజి: అటతాళము.

చూడ మి॥ పోగడితి నాకడయు దీని తెగగొన నిలువదు; విరిగిన జూడు॥ మోక్షగుండధర్త్రిన్నాన్నాకు లక్ష్మణు దీని నెత్తగలేనా॥ చూ॥

వ. అని నిర్లక్ష్యంబుగఁ బలుకుచు, —

ధితనూతనికామకోమాంచంబుతోఁ గూడ నెత్తెను దొడరివిల్లు
నావనీశ్వరాననసరోజములతోడ వంచె నెత్తఁ బురవైరి విల్లు;
కభూపాలసంశయ బుద్ధితోఁ గూడ గదలించె నప్పుడు శంకరునివిల్లు
కకన్యామనస్సంకల్పయుతముగా గనుపడి లాగ ముక్కంటివిల్లు

కార్తవీర్యార్జునుని బలాఖర్వగర్వ
నిర్వహణశక్తియుక్తమానితకుఠార
భరిత లసదంసతలుఁడైన పరశురాము
విపులదుర్మదయుతముగా విఱిచె విల్లు.

కాకుత్స్థుం డీరీతిని
బ్రికటముగ శరము దొడిగి పటుముష్టిని దా
నాకర్ణాంతము దిగిచినఁ,
జీకుపుడకగతిని విల్లు ఫెళ్ళుగ విఱిగెన్.

వ. అక్షీణబలదర్పులగు రాక్షసులను శిక్షించి మునియాగ మొనరింపఁ దక్షిణమున రామలక్ష్మణులేగిరి. మొక్కలంపులచే జిక్కనదిరో! యొక్కడనున్నారో! యొక్కరివలననైనఁ దక్కటా!

తో. హా: అని తనయులు రాసందుకు నగచెను నాదశరథ విభుడునిమంత్రులు వినతులగుచు నిట్లని పలికిరి శ్రీమూరి॥ రామ॥

మంత్రుల కీర్తన — అఠాణము.

రాజా దశరథ రాజ మహారాజ! ఆజనకాధీసు నాప్తమంత్రు ॥రాజా॥ నీ ముద్దుతనయులు, రామలక్ష్మణులు సామోదమున వనము గాచినారు ॥రా॥ ప్రాపుగ నహల్య శాపము బాపి పురి జేరి శివు చాపము విఱిచినారు ॥రా॥ తనపుత్రి సీతను కినియ్య, జనకుండు తలంచి మమ్మనిచెను మిమ్ముఁ బిలువ॥ రా॥

ప్రకటిత మోక్షగుండ పతిని దలంచుచు సకుటుంబ పరివార సన్నాహముగ రండు॥రా॥

సం.తో॥హ: అని జనకుండు పంపిన వస్తువులను సర్పించిన, దశరథుడు, మనమున నలరుచు మంత్రుల నార్యులఁ గని పలికెను దానపుడు ॥రా॥

దశ-కీర్తనము-ఆదితాళము: (రామమంత్రము) వలె.

మీరు వింటిరా! సభ వారు గంటిరా! వీరు జనక రాజసనివ వీరవరులట! ॥మీ॥ గాధిపుత్రునిఁ గూడి కరము మైత్రిని నాదు సుతులు మిథిలలో నున్నారట సుఖులై॥ మీ॥ లక్షణాంగుఁడై సర్వ సాక్షిరూపుఁడై మోక్షగుండ దేవుడు గటాక్షముంచెను॥ మీ॥

తో॥హ: అలసురాసురుల కలవిగాని హరు విలుబిలిచెను రాముండు; చెలఁగి యాతనికి సీతనిచ్చి పెండ్లి సేయఁదలచి జనకుండు॥రా॥ మమ్ము ర మ్మనుచు మంత్రుల బంపెను; నెమ్మది మనసునఁ దలచుము, సమ్మోదంబునఁ జనుదము ప్రయాణమ్ములు సేయుడుస్థిరము ॥రా॥

వ. అని చెప్పి జనకునిమంత్రులకు బహుమతులిచ్చి పట్టణమలంకరింపించి బాధువులకు శుభలేఖ లంపి వసిష్ఠాదిమునులును భరత శత్రుఘ్నులును దక్కిన పరిజనులును రాజబంధువులును దోడరాఁ గనలి కరి రథతురంగంబులమీద సమస్తవస్తుసంభారంబులు సాగించుకొని ప్రయాణంబై నాలుగుదినములకు మిథిలాపురికిఁ జేరిన, సమాచ్ర్త విని, జనకుం డెదురేగి వసిష్ఠాది మునులకు నమస్కరించి దశరథుని కుశలం బడిగి బంధువుల సన్మానించి తోడి తెచ్చి విడిదికిఁ జేర్చి యిట్లనియె:

జనక- కీర్తన-ఆదితాళము (తంగమెట్టు) వలె.

సాకేతరాజ, నీకుమారునకు నాకూతు నియ్యగను బూనితి; మీకు వార్తల నంపితి ॥సాకేత॥ ఈవసిష్ఠాదులు నీ తెంచుటచేత,

ంశము గేహము జన్మము పావన మాయెగదా॥ సాకేత ॥భూపాల
రేపే మూహూర్తము రూపించియున్నారుగా విబుధులు! లోప
లేవుగా! ॥సాకేత॥ ధారుణి దాళ్వారి నారాయణాఖ్యా ధారుడె
గుండధాముడు శ్రీరాము డౌ నిజము॥ సాకేత।

క. జనకుడు పలికిన వాక్యము లను విని
దశరథుఁడు గడుఁ జెలంగుచు, దన నె
మ్మనమున సంతోషించుచు
వినయముతో సభ్యులెల్ల వినఁగాననియెన్:

దశ. కీర్తన-బేహాగ్: అటతాళము

మిథిలాధినాథా, విను, నాదు పలుకులు॥ మి॥ పృథివిని నాకుఁ
మగు నీసరి వియ్య మెన్నటికిని జిక్కదు; నాదుపల్కులు॥ మి
సుమిత్రా నందనునకు నీయూర్మిళాదేవి నీయుము; నాదుపల్కులు
రుదుగ నీసోదరుని కుమార్తెల భరత శత్రుఘ్నుల కీయుము;
ల్కులు॥ మి॥ అక్షయశుభము లీక్షితి నిచ్చు మోక్షగుండే
మునకును నాదుపల్కులు॥ మి॥

వ. అనిన,

తోహ. మంచిది మీసమ్మతమే మాసమ్మత మని జనకుడు
నంచితముగ సభయందునున్న వారనిరి తథాస్తని కడక ॥రామ॥

వ. అంత జనకుండు పని పురాలంకారము మొదలుగాగల వివా
హ్నములోనుండె. అప్పుడు విశ్వామిత్రుండు రామ లక్ష్మణులఁ
దశరథుని బసకువచ్చినఁ నమ్మహీపతి యెదురుగఁజని పూజించి
చ్చి కనకపీఠంబుపై వసియింపంజేసిన, దీవించి మౌనియిట్లనియె:

విశ్వా-కీర్తన-రూపకము.

మంగళమగు మంగళమగు మంగళమగు రాజా! పొంగుచు
్వరము బొందెద వినతేజ ॥ మంగళ॥ నీకొడుకులు నాకార్యము

నెఱవేర్చిరిరాజా ! యేకొఱతలు లేకుండిరి, నాకడ మహారాజా ! మంగళ॥ కొడుకులగైకొని, శుభములు, వడయుము మహారాజా! కమువడి మోతుగుండేశుని కరుణను మహారాజా ॥మంగళ॥

సం-తో-హ: అని తెలిపెడు తఱిఁ దనతనయులు మొ(?)క్కిన ముదమున దీవించి, ఘనముగ కౌఁగిట జొనిపి దశరథుం డనిరమను మానినిగాంచి ॥రామ॥

దళ-కీర్తన శంకరాభరణము, ఆదితాళము.

తాపసేంద్ర, దయారసము దోప మీరు చూడఁగ నాపుత్రుల కెన్నటికి లోపము లుండవుగా ! ॥తాప॥ మీసేవ చేయుట చేత మేటి గుణములందును భాసురముగ బ్రబలులై పరగిరి వీ రెందును ॥తాప॥ దీక్ష నారాయణకవిని రక్షించుచుండెడు మోతుగుండవిభునకును మ్రొక్కి- కొలుచుచుండెను ॥తాప॥

వ. ఇట్లు ప్రశంసించుచున్న తఱి శతానందుండు దశరథమహారాజు దర్శనార్థమై వచ్చిన, వారికి దగిన మర్యాద నిలిపి పీఠంబాసంగి కూరుచుండఁజేసి పూజించి ప్రస్తావవశంబునదశరథుం డిట్లనియడిగె:

క. జనకునకుఁ బురోహితుఁ డవు;
ఘనుడ; వహల్యాత్మజుఁడవు; గావున, సర్వం
బును వేద్యం బగు నీకును;
వినిపింపగ దగును సీత వృత్తాంతంబున్.

వ. ఈసీత జనకక్ష్మాపతియౌరసపుత్రికయా? దత్తపుత్రికయా? అటులయిన నామెను గనిన తల్లిదండ్రు లెవరు? వివరింపవే, మునివరా, యని వేఁడిన, శతానందుండు:

శతా - కీర్తన - త్రిశ్రజాతి.

విన్నవించెద వినుము వీనులలర ॥విన్న॥ నన్ను దెలుపు మని, యన్న జనక సుతపూర్వచరిత ॥విన్న॥ మునుపద్మాత్ముఁడను జనపాలు

ను డెనలేక దనరాజ్య మేలుచుండెను ॥విన్న॥ తనయఁగ లక్ష్మిని, కగాఁ గోరి ఘనమైనతపము సాగించె నారాజు ॥విన్న॥ ఆ ను న్నై మహారాజవర్యుని కామిత మొసఁగ గ్రన్నన బలికెను నీ నన్యతంత్రుడు గాన, మోక్షగుండ శ్రీనాథు వేడుము భూనాథ ముఖ్యగ ॥విన్న॥

వ. అంత నాభూకాంతుండు శ్రీకాంతుని బహుకాలం బారా నతఁడు ప్రత్యక్షంబయి,

విష్ణు-తోహార: ఏమిగోరి తప మిపు డొనరించెద విస్తార్థము విన హేమిపాలక! ప్రేమ నిత్తునిఁక బొనఁగ దపముఁ జాలింపు॥ నాను॥ అని నుడివిన సద్భక్తిపూర్వకంబుగా బ్రముఖ— పద్మాక్షుండు—

పద్మాక్ష-కీర్తన ఏకతాళము; (కంజలోచనా) వలె.

'ఓన్నమో నారాయణాయ" యోగివిధేయ, సన్నుతింప నెంత జనధ్యేయ ॥ఓన్నమో॥ కన్నయుఁగ లక్ష్మిని నేఁగాంచి సాకంగ కోరిక యటు లొసఁగవే వేగ ॥ఓ॥ సంతసించు మోక్షగుండ యీనయ్య యింతకంటె నొందుకాంక్ష యేమి లేదయ్య ॥ఓ॥

అని యడిగిన సంతుష్టుండై —

౧౧. తో॥ శ్రీతరుణీపతి క్షితివిభునకు నొక మాతులుంగఫల మాతనిగాంచిన, నగ్రస్థానుండైన ఫలము గొని తెచ్చి కాంచిన నందొక కాంచనాంగి యగు, కన్నియయుండిన నలరి, నుండెను బ్రీతి పద్మయని పేరిడి ముచ్చటలూరి ॥రామా॥

వ. గారాబంబున బెంచుచు నంకతలంబునఁ గూర్చుండఁ బెట్టి యాడుచు నుండగాఁ, గొంతకాలంబునకు బాల్యంబు గడచిన న —

పద్మాక్ష - కీర్తన - కన్నడ : అటతాళము.

కన్యకైన యుగుకాంతు డెవ్వాడో! యా॥క॥ ధన్యుడైనట్టి రాజన్యుం డెందున్నాడో! ॥క॥ రూపవయోగుణ సంపన్నతలను లోపములు లేక లోకములో మన ॥కన్యకైన॥ నరులలోపల విద్యాధరులలో బన్నగ వరులలో మఱియు ఖేచరులలో గాంచిన ॥క॥ మోతుగుండప్రభు వత్యుత్కృపా కటాక్షము చే నిచ్చినట్టినా నెయ్యంపు ॥కన్యకైన॥

వ. అని యోజించి, యనంతరంబ స్వయంవరంబు చాటించె. అప్పుడు—

చ. నరులును ఖేచరుల్ సురలు నాగులు యక్షులు సిద్ధచారణుల్
గరుడులు రావణాద్యసురకాంతులు మానులు వాగ్ఘలున్ గిరుల్
దరువులు కామరూపములు దాల్చి మహావిభవంబుతో స్వయం
వరమును జూచు కోరికను వచ్చిరి తన్నగరంబుఁ జేరఁగన్.

వ. ఇట్లు వచ్చిన వా రందరు విన,

తే. రహిని నాకాశనీలవర్ణంబు రీతి
నెవనితనుకాంతి వెలయునో, యవని నతని
కీ శుభాంగిని నిచ్చినే నిపుడు పెండ్లి
చేయ బూనితి నని పల్కె క్షితివిభుండు.

వ. పద్మాక్షుని వాక్యంబున కందఱు కుపితులై యిట్లనుకొనిరి:

రాజులకీర్తన—కన్నడ: రూపకము.

బలుమోసకాడుగాడె యీతడు! బలు॥ కడు నాసకొల్పి మనలను రాఁ జేసి యిటుల భాషించెడు! ॥బలుమోస॥ ఈ కన్నెచక్కదనము ఏ కన్నె లందుగనము! చేకొన్న వాని భాగ్య మది యెన్న నలవిగా కుండును ॥బలుమో॥ ఆచంద్రమైన రూపు, మన యందు నెవరి కొద్దవు! భువియందు మోతుగుండ విభునందు నుండఁ గాఁ జెల్లును ॥బలుమోస॥

వ. స్వయంవరమని పిలిపించి వంచించి యెందునులేని యొడ్డ
బన్నియున్నవాఁడు. ఇన్నరాధముని గదనంబున వధియించి యీ
౦ను గైకొందమని యెంచి యందరును, యుద్ధాభిముఖులయిన
పద్మాక్షుండు—

తోహర : వారల నెల్లను వాడి శరంబుల వైచుచు బోరాడ
నూరతఁ బోవిడి సురలు మానవులు స్రుక్కి యనలఁ జనగాను ॥ రా॥

వ. పద్మాక్షుండు విజృంభించి తఱుముచుండిన సహింపనోపక దాన
మాత్రము వెనుదీయక పోరాడి,

మత్తకోకిల.

అక్షయంబుగ బాణముల్ గొని యాతనిన్ వడివైచి, యూ
పేక్షణంబులఁ జూచుచుం దగ నేపుమాపిన, స్రుక్కి ప
ద్మాక్షుఁ డాహవభూమిఁ గూలిన నందఱున్ జెలఁగైకొనన్
ఆక్షణంబున రాఁగ దాఁచెను నామె దేహము వహ్నిలోన్.

వ. ఇట్లగ్నియందు దాఁగి కనబడకుండిన నా కన్నియను వెదకి
యా పురంబంతయు గాల్చి శ్మశాన తుల్యంబుఁ జేసి యందరు
౦ం జనిరి. లక్ష్మీకామతప్తుండై పద్మాక్షుండిట్టి దశ ననుభవించె,

క. వరియింపరు లక్ష్మిని ధీ
వరు లెన్నఁడును నెమ్మనమున భయ శోకంబుల్
మరణముఁ జిత్తచలనమును
సిరిఁ బొందిన వారికెపుడుఁ జేకురు ననుచున్.

వ. అంత నతని పత్నులు వేయిమంది సహగమనం బొనర్చిరి.
బహుకాలంబునకు దశకంఠుండు విమానారూఢుండై దిగ్విజ
యరగువాఁడా మార్గంబునవచ్చిన—

తోహర: అనలకుండ బాహ్యప్రదేశమున నాపద్మ చరింపగను,
ణు డా, కన్యను దశకంఠున కటుజూపఁగఁ గనెను.

వ. ఇట్లు గాంచి యతఁడు మోహంబుచే విమానంబు గ్రిందికి బడఁబడుచు,

రాగ-కీర్తన. పూరికల్యాణి: అటతాళము.

ఉండుండవె యోచెలి ॥యుం॥ దండిమగండ ప్రబలుండ దయ నిండారగ ॥నుం॥ లోకు లనేకులు నీకొఱకై గద యీకడ నీకొఱకుగ దాకి మును వేకూలిరి ॥యుండు॥ అప్పుడు దప్పిన, విప్పుడు దప్పని! యొప్పులకుప్ప ముదమొప్ప నను మెప్పుజేయు ॥నుం॥ రాక్షసరాజను రావణనాముడ: నీక్షితి మోక్షగుండాధ్యక్షువరసాక్షి యాగు ॥నుం॥

వ. అని పలుకుచు డాయం జనిన, నామె మరల నగ్నికుండం బునం బ్రవేశించినఁ, గోపించి,—

రా॥ తోహార: బహుజనమును బాధించెను దా దహనమునని లోపలఁజేరి, యహహా! యిప్పుడు నటులనె జేసెను నతివ కను చమ త్కారి ॥రామ॥

వ. అయిన నీరహస్యంబుఁ దెలిసితిగదా! ఇఁకను సాధించెద నని యెంచి,

సీ. అంతట రావణుం డాయగ్నికుండంబు
జల్లార్చి చూచిన, నరగ నందుఁ
బంచరత్నంబులేర్పడఁ గనుపట్టిన,
నవి పెట్టెలోఁ దాఁచి, యది విమాన
మున నుంచికొని పురమున కేగుదెంచి
తత్పేటిక దేవమందిరమునందు
నునిచి, యారాత్రి మందోదరితో
ననె 'భామిని, నే రత్నపంచకంబు

తే. నీకునై తెచ్చి, దేవమందిరమునందు
బెట్టినా'నన, నామె యాపెట్టెకడకుఁ

చేరి హృత్తాపంబు జాలక సిగ్గునొంది
భర్తతోఁ దెల్ప నద్భుతపడుచు; నతఁడు.

వ. ఆ మందిరంబునకుఁ జని,

సం-శ్లో: కదిలించిన నది కదలక యుండినఁ గడురోషము పెన గొన్న, నెద మెచ్చుచు నిరువది కరములతో నెత్తిన లేపక యున్న॥ రా॥

వ. అతండు మహాపరాక్రమంబున లాగి మూఁత దీసిన, నందుఁ గోటిసూర్య ప్రభావిరాజమానయై కన్నుల మిఱుమిట్లు గొలుపుచున్న కన్నియ యున్నఁ, గన్నులారఁ గని మందోదరి-

మందో-కీర్తన-బిలహరి: రూపకము- (ఘోరణా) దరు.

ఏమి యీ విధము నా మనంబులో సంశయ మగు! ॥ఏమి॥ స్వామి, రత్నము లేవి లే విట! యీమె యెవ్వా రగు! ॥ఏమి॥ మేలు మే లగు! బాలికామణి నేను దెచ్చితి వేళ నిప్పుడీల గన్పడెఁ। జాల దెల్పుము బాలమేటికి! ॥ఏమి॥ కాంతిమ మాతృగుండ శ్రీహరి నారిగా బోలు! నేను నా గంత భార మానదా రే! తేరిచూడఁగ నేర లేవ్వాగును॥ ఏమి॥

వ. అని యడిగిన రావణుండు పద్మాక్షభూపాల కులసంభూత యగు నీచెలికొలఁకుఁ బూర్వంబు తపసపడిన పాల్గన్నియు నగ్నికుండంబునఁ దాఁగిన నామము దాఁ దెచ్చిన విధంబును దెలిపినవిని, మందోదరి యదరిపడి, ...

మం-శ్లో: స్వకులధ్వంసమునకు నీ మను లంకకుఁ దెచ్చితి నగు నేమి! అకటా! యిది బాలిక యని యెంచకు మాదిశక్తి యగు జూడు! ॥రా॥ నీ వంశంబును నీరు జేయు నిక, గాపున, నిటు నిల్పకుము! రావణ, వనములలో విడిచించిన బోన్ను నచటి సత్యమ్ము॥ రా॥

మం-కీర్తన-హిందూస్తాని కాఫి-రూపకము. (నను మారు) వలె.

మరు మాట తెలుపవలదు వినుము మానవాశనా! పేటికయం దీమె నుంచి పేర్మితోడను నొకచోట భూమి దవ్వి, యందు మాట దగును॥ మరు॥ వరగృహస్థుడయ్యు విషయవాంఛ దవులక, ధరబరగు రాజయోగియింట బెరుగు ముందిక ॥మరు॥ సర్వజ్ఞును మోక్షగుండ స్వామి మయముగ గను నిర్వచారు గీనునందు నిలుచు నింపుగ ॥మరు మా॥

వ. ఎంతమాత్ర మీా సమయమందిచ్చట నుంపవలదని నొక్కి-వక్కాణించిన, భయకంపిత గాత్రుం డయి రావణుండు—

తో: మందసమందా సుందరి నుంచి విమానముపయి నుంచు కొని, యెంధైనను ధరయందు బూడ్చి రం డిప్పుడె యని చెప్ప విని॥ రా॥

వ. రాక్షసభటులు సిద్ధపడుచుండ నప్పుడు సర్వాలు విన, నాకస్య యిట్లని యె:

సీ. ఈసారి లంకకు నేతెంచి రావణుఁ
బుత్రమిత్రులతోడ బొలియ గూల్చు;
మూడవసారి నేర్పున వచ్చి పౌండ్రకు
శతకంఠు రావణు సంహరించు;
నాల్గవసారి మానక వచ్చి మూల
కాసురుఁ డను ఘటకర్ణసుతుని గూల్చు;
నని చెప్ప నాలించి యసురులెల్లనమృత
ప్రాయులైరంతట రావణుండు

గీ. భయము నొందియు, నదియు లోపల నడంచి,
దీని నిప్పుడె పట్టి వధింతు ననుచు,
కత్తి ఝళిపించి పైకి శీఘ్రమున నుఱుక,
నడ్డమై నిల్చి మయ కన్య యనియె నిట్లు.

సురటి రాగ-ఆదితాళము: (సీతతో) దశ.

చాలు నీ కింత పుణ్యము గలిగె రావణా! ॥చాలు॥ శూలిశరా
సన జంపఁజాలు నా! రామ రావణా॥ చాలు॥ ఎన్నఁడో వచ్చి యిందుకు
న్న ప్రాంతమునను నన్నుమానలను నులికి, యాబల ప్రాంతమునను
న్నాడ! మంత వెఱ్ఱి యయ్యెదో! నాయను ॥చాలునీ॥ ముందువచ్చు
ట మీపుడే యొసఁగుడు గోరెదవు మందబుద్ధి పొందుచేసి నుంచి
న గాసవు! పోఁడుగా శ్రీరామచంద్రుండిదగుని నెఱుగవు!
ఁనీ॥

వ. నీవు న్యాయమ్ము ప్రాయమ్ము యనఁదోరించిననీ నిజమైన నిన్నుఁడే
న నేమి చేయఁగలవు? కాలాంతరమందలి గతి యోజింపుము. ఇంతే
నీయింగితము విను నిన్ను యన్ను, నిన్ను మన్నకుండు. అంత రాక్షస
లు,

మానినియున్న చోటికి నిమానమునందిడి శీఘ్రముగన్ను నా
మార్గమున గమించి, మిక్కిలి పురిదేశమునందు నా నిలిచి నా
రాణిని బాధపెట్టి, వని దానవ నేతకు విన్నవించెదఁగా,
సలరాణు మింట ప్రమాణము చిరకాలము దాటి సంతసించె.

- ఒక సూర్య ప్రకాశము నాఁ
 పరుఁటుంనముతో సి దేవుఁ డాఘమును దా
 నాగ విప్రుఁడు నవ్వు
 ప్రకటముగ చూసుకొనెయుఁ, దత్త్వముండితోఁ.

వ. బుధులాలంబు పలికించి యమునకు దర్శిని మంగళాంతరంబు
ం దమన్నంబుని యుమిక్కి నగలను నిడుముంచిన, నతండు,

సం. శ్లో: నాగలిచే నన్నుగను నాలా గ్రమునాటి ముంద
తీవ, వేగము పల్గ్రహము విప్రుని ఁనతను చేసి ప్రముకి, 'భూదేవ
' నీవు వచించిన లగ్నము, మందిర మనసే యుసిన, 'మించి
ం గనుపించు నిది కాను' యంచు నొసగ మానసమున॥ రాము॥

వ. ఆపెట్టె మెత్తించుకొని జనకమహారాజు సభకుఁ జేరఁబోయి, ద్విజుండు,

విప్ర-జనక సంవాదము కీర్తన-ఆదితాళము.

వి 'భూమిపాలవరా! ప్రేమను నా మనవిని వినదగు! భూ॥'
రా. 'భూమీదేవరా! ధీమతితోఁ దెలుపఁగ దగు నది॥భూ॥'
వి-'తా మొసంగిన భూమి దున్నఁగ నేమొ కాని యిది యొక టగపడె ॥భూ॥'
రా-'ఏమి యున్నను నేమి కర్తలు స్వామి తామే; సంశయ మేటికి॥భూ॥'
వి'-దాన మిడునది ధారుణియకద! యీనిధాన మిడి యుండితివే ॥భూ॥'
రా-'దాన మిచ్చిన ధరణినుండిన, దాని నేను దగఁ గైకొందునె ॥భూ॥'
వి'-ఈక్షితికి రాజేంద్రులే యధ్యక్షులౌదు రంతటికిని నిను ॥భూ॥'
రా-'మోతుగుండాధ్యక్షుని పదసాక్షిగను సర్వము తమదే ॥భూ॥'

వ. అని విప్రరాజన్యులు వివాదపడుచుండ సభవారి ట్లనిరి:

తోహర: వలదు వలదు సంవాద మేమిటికి వాకిలి దీసియు గనిన నెలమి బెట్టెలో నేమియున్నదో తెలియుద మందఱమనిన ॥రా॥

వ. మంచి దని భటులచేత మూతఁ దీయింప నంత మేఘవినిర్గత విద్యుల్లతికయుంబోలె బాలికామణి వెడలి వచ్చిన నాశ్చర్యకలితులై సభాసదు లిట్లనిరి:

క. తన తండ్రియైన సాగరు
గనవచ్చిన లక్ష్మిబోలెఁ, గన్యామణి చ
య్యనఁ దమ గేహమునఁ జేరెను
మనుపం దగుఁ గూతుఁగాఁగ మనుజాధీశా.

వ. అని పలికిన సభ్యుల పలుకుల కలరి యిలాపతి యుంచుమన కియ్యకొనియె. ద్విజుండును బాలామణిని జనకభూపాలున కర్పించి నిజ గృహంబునకు జనియె; అంత.

సం. తో: ఆడిరి గుముల్తై యచ్చరబోటులు, పాడిరి గంధర్వు
లు; కూడి దేవతలు గుసుమవర్షములు గురుపించిరి యచ్చటను॥రామ॥

వ. మాతులుంగఫల సముద్భూత గావున మాతులుంగియనియు, [illegible]కుండంబున నవసించినది గావున నగ్నిగర్భయనియు, రత్నాకరము [illegible]గుటవలన రత్నావళియనియు, ధరణిని జీవద్భూతచే ధరణిజయనియు, [illegible]కునిచేఁ బెంపఁబడుటచే జానకియనియు, సీతాగ్రమునను [illegible] బడుటచేఁ సీత యనియుఁ, బద్మాక్షుఁ [illegible]చేఁ బద్మ[illegible]నియు, ననంతసార్థకనామంబులచే [illegible], [illegible]డు సుశీల యను భార్యతోఁ గూడి గారాబమున [illegible],

క. బాలక్రీడ లొనర్చుచు,
శూలిశరాసనము నెత్తి చులుకగ నీడ్వన్,
బాలికబలమును గని భూ
పాలుడు విస్మయము నొంది భావములోనన్.

వ. ఈ కోదండము బెత్తుట కసాధ్యంబగు! [illegible] మానుష్యరూపంబు న నవతరించిన పరాశక్తియు యుండవచ్చు [illegible]! నా ప్రాణంబు [illegible]చిది. ఈహరశరాసనము బత్తి [illegible] [illegible]ను జెట్టబట్టు [illegible] [illegible] యుండ,

కీర్తన—కల్యాణి: ఆదితాళము. (ముసవిని) [illegible].

దశరథకుమారమణా! మహాప్రభో! దశరథ, యాశమానుజలగ, [illegible] స్నుషయు యులరాగను నీకు మహాప్రభో ॥దశ॥ [illegible]ము [illegible] శిలనిభ [illegible]; మహాప్రభో ॥దశ॥ పద్మాక్షుధరాపాలుని సంకల్పము [illegible] మహాప్రభో ॥దశ॥ [illegible] రు కోదండమును [illegible]; [illegible] మహాప్రభో ॥దశ॥ పదగ్రసుతుండనని మాంతుపుర [illegible] మహాప్ర ॥దశ॥

శతా. తో: తమరడిగిన సీతాస్వయంవరము [illegible]; మలచిత్తమున వింటిరి; పెండిలి సమయము [illegible]యుదను॥ రామ॥

వ. మీరు వివాహమందిరమునకు దయచేయుం డని చెప్పి, శతానందుండు వోయె. ఇక్కడ జనకుండు వివాహమునకు సమస్తము సిద్ధముచేయించి వధూవరులను గైసేయుండని యాజ్ఞాపించినం గాంతలు సని రామ లక్ష్మణ భరత శత్రఘ్నులను, సీత యూర్మిళ మాండవి శ్రుతకీర్తులను, వేఱువేఱ నలంకరింపఁ బ్రయత్నించిరి,

మధురగతి రగడ:

పల్లవి: సీతారాములనుఁ గైసేసిరి వేడుకను; పెండ్లికుమారుల బ్రియమున గొందఱు, పెండ్లికూతులను బ్రేమను గొందఱు ముత్తైదు వులటు ముదమున బిల్వగఁ జత్తరు చవికెనుఁ జేరిరి చెల్వగ; బీటల మీఁదను బెంపుగ నుంచియుఁ, బాటలు బాడుచుఁ, బరువము గాంచియు, సంపెఁగనూనెను సరగున బూయుచు, సొంపుగ నలుగుల శోభిలఁ జేయుచు, నను వొందఁగ స్నానము గావించిరి; చెప్పులుగఁ వడి యార్చిరి మోదించిరి; వన్నెగలుగు దువ్వలువలఁ గట్టిరి; కన్నుల సొగసుగఁ గాటుకఁ బెట్టిరి; ముద్దులమోముల ముదితలు గూర్మిని దిద్దిరి కస్తురితిలకముఁ బేర్మిని; బరిమళగంధము బాగుగ బూసిరి; పరు వడి వరధూపంబులువేసిరి. సురుచిరసుమముల సరులు ఘటించిరి; వర ంచుకముల వాసి ధరించిరి; నవరత్నాభరణంబులు దాల్చిరి; నవనీ రజసమనయనలు గొల్చిరి; మకరికలప్పుడు మసుతను వ్రాసిరి; ప్రకట భూషలొప్పగ గైసేసిరి; అంతట జనకుం డందఱుఁ గూడను, సంతో షంబున సభ్యులతోడను, మంగళకరహితమహిత నాదములు పొంగుచు మ్రోయఁగఁ బొలఁతి ముత్తైదులు, సేసలుచల్లగఁ జెలగుమనములను వాసిమీఱఁగను వరపూజనమును వారక చేసి, వివాహమందిరము వారలఁ దోడ్కొని వచ్చి, సుందరము మీఱగ జేర్చి యమేయవిభవముగఁ దీరుగ లగ్నముఁ దెలిసి విభవముగ॥

సీతాకల్యాణ ఘట్టము.

కీర్తన — కల్యాణి: ఆదితాళము.

కల్యాణ మొనరించెఁ గన్యాదానముఁ జనకుఁడు; కల్యాణరాగసంపద
దైన నృపుఁడు భాగ్యమును గాంచెను దేశమును సుగుణమును గని,
సత్కీర్తినయ్యుండ పాత్రుండనుచును యెంచి, యింది సాఫల్యముగ
రామునకు సీతను గరిమమీరంగ ధారవోసె॥ కల్యాణ॥

ఉత్తమలోకస్థను యెల్ల మునిగణము సన్మతితో వాంఛిల్లు
ను గూర్మితో మాండవిని భరతునకు సుకీర్తి నంతో సత్కీర్తి
శత్రుఘ్ను కీయఁగను నుద్ది, యిచ్చి, నను సర్వులు నను జనకరాజు
సను వేడుకతో ధారవోసె॥ కల్యాణ॥

ధరను నారాయణావాసనమ్మనుచు నను మాంగల్య సీతాసుఁ
చ్యుతుండు, సరగ దమ్ములు దాను ప్రీతిగను సీతాకాంతాల నను
మంగళసూత్రములు దగను గట్టె, పట్టె, సత్వరితముగఁ దండ్రి
చేయఁగ, వసుస రా జను లెల్ల సరముగ॥ గళ్యాణ॥

సంతోషమూరి: బంధువు లందఱు బరమానందము పొందఁగ
వచారాములు, పెంపు లోనర్పుచు వేసుతో గావించెను కల్యాణ
ములు॥ రా॥

తటుకున విప్రశ్రేష్ఠులకుఁ గోరిన యీటులిచ్చె బహుమతులు,
ముసిమ్మెంఁ గన్యాపనులకుఁ దానరసి మెచ్చ సత్యప్రసులు॥ రా॥
గావించినవాఁడు గదరా యయోధ్యకుఁ బోవ నిశ్చయించెను
ప్రవమధ్యమున మార్గమునఁ ముగింప నభుని ధనుమున॥ రా॥

వ. వడవడ వడంగుడు నశ్యమానమును రి పాద్ధుం
ద్ధుండయ్యె నిట్లనియె.

దరు—కీర్తన—హిందూస్థాని కాఫీ : ఆదితాళము. (శ్రీపతి యింతటి వలె)

ఈ విపరీతము లేల దోచెను ! సామి ! ॥ఈ॥ భావుక కార్యములు వడసి యుత్సాహమున బోవ నుత్పాతము లావహిల్లెను గటా ! ॥ఈ॥ గాలియత్యంతముగ గదిరివీవఁగఁబూనె! ధూళి సూర్యునికాంతి తొలఁగఁ గ్రమ్మెను గటా ! ॥ఈ॥ ధరణిని మోక్షగుండవరుకృప రాదాయె! గరితురగాదులకు వెఱపు గలిగెఁ గటా! ॥ఈవిపరీతము॥

వ. అని యడలున నడిగిన దశరథునకు వసిష్ఠుని యిట్లనియె,

వసి. తోహార.

అదఱకు ముందు మహాభయ మొక్కటియావహించి త్వరలోను, అది తొలఁగును; నాపిదప నయోధ్యకు నరుగవచ్చు మేలగును॥ రా॥

వ. అని చెప్పునంతలో—

సీ. తండ్రియానతిని నొదలమోచి తనతల్లి,
కంఠంబు దునిమెనే గణ్యసుతుఁడు
పితృవిరోధిని గార్తవీర్యార్జునుని బట్టి,
ప్రాణముల్ దీసెనే ప్రథితవీరుఁ
డిరువదియొకమాఱు దిరిగి నిర్బాహుజ
మొనరించె నుర్వి నే యుగ్రమూర్తి
కశ్యపునకునిచ్చి కాశ్యపి యనునామ
మొసఁగె నీధరకు నే యసమశూరుఁ,

గీ. డట్టి సిద్ధప్రతిజ్ఞుఁ డధ్యాత్మవిదుఁడు,
పరశురాముండు దివ్యచాపంబు కేలఁ
గ్రాలి శ్రీరామచంద్రభూపాలమౌళి
మ్రోల నిలఁబడె ముల్లోకములు వడంక.

వ. ఇట్లు కట్టెదుట నిలిచిన పరశురామునిం గని శ్రీరాముండు రంబులు ముకుళించి నమస్కరించిన నతం డిట్లనియె:

పర. తోహర: మొక్కిన విడతునె! మును రాజన్యులం జెక్కించిను గూల్చితిని! ఇక్కతి పిక పనిసేయుము! నిన్నును జక్కాడెద ధృతిని ॥రా॥

వ. అనిన నవ్వుచు శ్రీరాముం డిట్లనియె:

రాముని మత్తకోకిల.

ధారుణీతలమెల్లఁ గశ్యపునాపసేందమ్రిన కిచ్చి వి
స్తారశాంతుఁడవై తపంబును సల్పుచుండుటచే నమ
స్కార పాత్రుఁడవంచుఁ జేసితి గాని నీకు భయంబునన్
జేరి మ్రొక్కినవాఁడఁ గాను: హసింప నేటికి భూసురా!

వ. అనిన రోషించి పరసురాముం డిట్లనియె:

పర. కీర్తన — రాగము: రూపకము.

ఆహా నీ సాహసుండ నేను నే సుమా! శ్రీరామ! యాహా॥ హైహయుని సహస్రబాహాస్తుని ముఖ్యనృపులఁ మోహరించి చంపినట్టి సాహసుండ నేను గాని॥ యాహా॥ రాముండ సనఁగ నే నిల రాజిల్లఁగ, వింకొక రాముఁడ నని వచ్చితివా! రాజన్య నిను బోనిత్తునె ॥యాహా॥ త్రిలోకవిభుఁడు శివుఁడు, మాతృగుండనేర నాకు విల్లువిద్దె గఱపె నతని నిగ్రహించి తట! యూస్తునే॥ యాహా॥

వ. అంతనంత శ్రీమద్రామభద్రుం డిట్లనుచున్నాడు:

రాము. కీర్తన—హిందుస్థాని కాఫీ: ఆదితాళము.

నెమ్మదిగ విను భార్గవా॥ నె॥ ఇమ్మహిని నా భుజాసత్వ మిట్టి దానను॥ నెమ్మ॥ నేను వినోదముగ లాంగ గానె విటికిగ; నాకర్ణాంత నిటి యమునంత గలదె ఖ్యుగ్రుసికోదండము॥ నెమ్మదిగ॥ గోవుల ఫులజంపఁ గోర దర్కవాశిజాలు; నీ వగ్గు లెన్ని యూడిన నీకె చెల్ల

నిన్నోంప॥ నెమ్మ॥ సదయుఁడౌ మోక్షగుండేశు సాక్షి నాకుత్సుకంబిది;
యదియె నీ గొడ్డలి; యుచిత మైనరీతి జేయుము॥ నెమ్మదిని॥

వ. అనువాక్యంబులకు నత్యంతకుపితస్వాంతుండయి జామదగ్ని యిట్లనియె,

గీ. నీవు క్షత్రియుఁడవు; నేను విప్రుఁడను;
గర్వ మున్నదటులఁ గాంచఁ బోకు:
నాపరాక్రమంబు నాభుజశక్తియు
నీకుఁ జూపువాఁడ నిశ్చయముగ,

వ. అని పలికి,

పర. కీర్తన. – ఆదితాళము : పోపొమ్ము.

పోనియ్యఁ బోనియ్యరాఘవ! నిను॥బోని॥ పూనికతో నిన్నుఁ బట్టి పొంగడంగఁ జేయక నే॥బోని॥ సారహీనమైన విల్లుఁ బూరిపుల్లక రీతి విఱిచి, వీరుఁడ ననుచు విఱ్ఱవీగుచు నేతెంచెదవు! వైరులను గూల్చ మనవచ్చును నా విల్లు నూడు॥బోని॥ భీమబలుఁడనయిన నన్ను–నెట్టుక దీని లేకయున్న శ్రీ మోతుగుండ శ్రీరఘురాముఁడని యనున్న నిన్ను; నాముందర నీ సామర్థ్య మేమి పనికి వచ్చు నింక॥బోని॥

వ. జనకునియింట నీవు విఱిచిన విల్లును, సేధరించిన విల్లును విశ్వకర్మ యేకకాలమందు నిర్మించియున్నాఁడు. అందొకటి త్రిపురాసురహరణ కాలంబునందు హరునకు సురలచే నియ్యఁబడియె. దానిచేఁ పుర సంహారణంబొనర్చి తనశక్తిని యీశ్వరుండు వేగముగాను మన్న ష్ణుండు శరాకృతిచే సహాయపడ, శివుండు జయించె నని దేవత లాడిరి. ప్రమథులవల్ల విని శివుండు కోపించి హరిని యుద్ధంబునకు రమ్మన, డవ కాండాసనంబు హరికి నిచ్చి దేవతలు పురికొలుప హరిహరు ఁబోరు ఘోరంబయ్యె. అప్పుడు హరికరనిర్ముక్తశరంబు దాఁగుటచే రునివిల్లు నొచ్చి పైకెత్తిన శివునిబలంబు లోఁబడియె. అది గని,

దేవేంద్రాదులుభయులను ప్రార్థించి యుద్ధంబు మాన్పిరి. శంకరుండు తనధనుస్సు దేవరాతున కిచ్చుటచే నది జనకునింట నిలిచె. విష్ణువు తన కోదండంబు ఋచికునకు నిచ్చిన నతండు జమదగ్నికొసంగె. అతండు నాకొసంగె మొదటం గైటభారి వ్రేటునకు నోటువడి పెట్లుత్రి స్వీకరి యుండ మూటియున్న భూతపతిచాపంబుగాను సెటత్తు నవిటువను! నాచేత నున్నది వైష్ణవచాపంబు. దీనిబలంబు నీ వెఱుంగవు. మంచిది! దీని నత్తిగుణము సారించిన నీవు మొనగాండ వని యెంచెద. లేనిచో ననద వని తలంచెద; నిన్ను వధించెద ననిన,

సం. తో: ఇవ్విధమున నటం జెదిరిన రాముం డవ్విలు దాం జేకొనియెఁ; నవ్విధము నొకబాణము సంధించి, మనంబుల నలరుచు ననియెన్॥ రామ॥

రాముని - కీర్తన - ఆదితాళము - (పోషాముక్క) వల.

మంచిది మంచిది భార్గవా! బళి ॥మంచిది॥ మంచి దీన నీపాదములు ద్రుంచి తు) ఖండించెదను॥మంచిది॥ సాక్షాద్విష్ణుండని నిన్నుం జాష్టైతి: గాని నా దీక్షతో రామునిగ, దీన్నిక నే విడిపింతునా! మోక్షగుండాధ్యక్షుండ నని నీకింపతే సైతి నీవు॥ మంచిది॥

వ. అట్టిలం గాలాంతకునికోతి బలాబలంబులు దెలియక ప్రేలుచు మ్రోల నిలువంబడియున్న పరశురాముని కేలనున్న విల్లుం గొని యల్లత్రాడు పెల్లున లాగి భల్లాగొనకుంటి పోడిగి నీ కాళ్లు ముల్లు నేయుదు ననీ,

తో: పల్కిన దయ నిలు పలికిన రాముని పలుకులు విని భార్గవుండు, పూర్వజ్ఞానము పాడమి యాధన్యుం డని పొగడుచు పాడంగ దా నపుడు ॥రామ॥

పరజు. కీర్తన-ఖమాచ్: రూపకము.

రామ! మేఘశ్యామ! జోగ్యన వే! సకలలోకాధి ॥రామ॥
రామా! రణభీమా! ఘననామా! పవి ధామా! రఘు ॥రామ॥

అజుఁడ వవ్యయుఁడవుపరుడవు నానందమయుఁడ వాదిమూలకారణుండవు
నిజమాయాగుణయుతముగ సృజియింతువు ప్రజలను; రఘు ॥రామ॥
సంగసహితులయిన వారలు నిను గాంచలేరు; సంగరహితులయిన
ధీరులు రంగుగ దమమనములలోనం గని యానందింతురు ॥రామ॥
మోక్షగుండపురవిహారకా! నారాయణకవిరక్షక! షడ్భావదూరకా!
మోక్షప్రద! దేహాదుల వీక్షింతువు సాక్షి వగుచు ॥రామ॥

పర. తో: ఆదియందు నే హరిని గూర్చి తప మాచరింపఁగా
నతఁడు, నాదరమున బ్రత్యక్షంబయి యిటు లనుచుఁ బలికెఁ దా
నపుడు ॥రా॥

మచ్ఛిదంశమున మహిని గలిసి నీవు నిచ్చలు హైహయనృపుల,
మెచ్చకత్రుంచి యమేయశమంబును మెఱయఁ దాల్పు మే నవల ॥రా॥

రాముఁ డనఁగ దశరథకౌసల్యలకీమహిలో నుదయించి, నీమము
తోడుత నీకుదర్శనము నే నొసఁగుదు దయ యుంచి ॥రా॥

అని పలికిన నాహరివే నీవై యవతరించి తని వేడి, చనిమె.
మహేంద్రాచలమున కాతని యనుమతిఁ గొని కొనియాడి ॥రా॥

వ. ఇట్లు పలికి పరశురాముండు చనినపిదప రాముండు, భయ
భ్రాంతచిత్తుండై యున్న దశరథునకు నమస్కరించిన, నాతఁడు కొడు
కును గౌగిలించుకొని దీవించి యిట్లనియె:

దశ-కీర్తన-పున్నాగవరాళి: ఏకతాళము.

నాపుత్రరత్నమా! నాపెన్నిధానమా! ముద్దులయ్య! ॥నాపుత్ర॥
నానోముఫలమా! నాపాలిభాగ్యమా! చిన్నితండ్రి! ॥నాపుత్ర॥
నిను వేగ గంటిని; నేఁగీర్తిగొంటిని; లోప మేమి ॥నాపుత్ర॥
వరమోక్షగుండపుర మేలుపుండరీకనయన! ॥నాపుత్ర॥

సం. తో: అని యిటు పలుకుచు నందఱు గమిగా నరిగి యోధ్యను దరిసి, ఘనముగ బౌరులు, గని ముద మొందగ జనిరిఁ 'ముల బొరసి ॥రామ॥

వ. తదనంతరంబున భానుమంతుండుఁ గోసలుఁడు లోనుగాఁగల రెనమండ్రు శ్రీరాముని మేనమామలు తమతమ స్వదేశంబులు ంచుచు రాముని పాణిగ్రహణమహోత్సవమునకు రావలసినదని థుండు శుభలేఖ లంపఁగా వారివారి మనంబులలో వారు వా రి కొనిరి:

తో: రామార్పణముగ రయమున గాంచిన నాముద్దుల ను, ప్రేమ మీఱఁగ వరింపక సీతను బెండ్లి యగుట యెట్లిలను॥రా

వ. అయిన దీని విచారింపవలసిన దని ప్రతివారును యోజించి ంశా విమలజ్ఞాన క్రియాయోగాదినామంబులచే నలరారు తను కూ ్రి నూటయిరువది యెనిమిదిమందిని దోడుకొని యయోధ్యకు దశరథాదులరాక వేచియుండి, వారు గృహప్రవేశమునకు వచ్చు దమున—

క. తనయాయుతముగ రామునిఁ
గన వచ్చిన మేనమామ గారికిఁ బ్రియవం
దనము లొనరించి యుచితా
సనములఁ గూర్చుండఁ జేయ సంతోషమునన్.

వ. ఆసీనులయి యి ట్లనుచున్నారు:

మేనమా—కళ్యాణి: రూపకము.

శ్రీకరముగ భానువంశశేఖర! వినుమా! యీకస్యలఁ గైకొని రిపుము భరింయింపుము నీవు ॥శ్రీకరముగ॥

నీ కర్పితముగను గంటిమి కావున దగను, రాకొమరుల కిం రా దియ్యఁగ సత్యంబుగ ॥శ్రీకరముగ॥

రక్షోవరహరణా! నారాయణకవిశరణా! మోతుకుగుండ పుర వల్లభ, మోహించిరి ముదితలు నిను ॥శ్రీకరముగ॥

తోహ: వీరికోరికలు దీర్చి బ్రోవుము; వీరికి భర్తవు నీవు; వీరు భార్యలిక వెలయంగ నీవును వేడుకఁ జూడక బ్రోవు ॥రా॥

వ. అని పలికిన మేనమామల వాక్యంబులు విశ్వసించి తండ్రి యుండిన సభకుఁ జని నమస్కరించి రాముం డి ట్లనుచున్నాఁడు.

రాము-కీర్తన-రూపకము.

జనక, నామనవి వినుము! మేనమామ లెనముండుగురువీరె యేతెంచినారు; ఘనముగ తాముగన్నకన్యల నూటయిరువ దెనిమిది మందిన్ వెనుకకుఁ గొనుచుఁ గైకొను మనుచుఁ॥ జనక॥

ఆముద్దుబిడ్డల రామార్పణముగ, దాము గన్నారట! తలఁగిపో రట! ఆమోహనాంగుల నన్యుల కీరట! యీమాటలకుఁ దలఁపఁ ఏమనియందుఁ ముందుఁ॥ జనక నామనవి॥

ధరను మోతుకుగుండ ధామునిసాక్షినఁ వరియించి కన్యలు వచ్చిరినేడు; పరిణయ మగుదునో! మరలి పొమ్మందునో! పరమో పాయం బొందున్ సరగఁ దెలుపఁ వలయుఁ జనక నామనవి॥

వ. అని రామచంద్రుం డడిగినఁ దండ్రి యిట్లనియె:

గీ. అగ్నిసాక్షిగ మొదట బెండ్లాడినట్టి
సీత నెమ్మది నొప్పినఁ జెట్టబట్టు;
లేనిచో మానియుండుము; మేనమామ
బిడ్డలైనను ధర్మంబు విడువఁ దగునె!

అని వచించిన తండ్రివాక్యంబున కలరి రాముండు సీతాదేవి యున్న దెస కభిముఖుండై యు నయోక్తుల నిట్లనియె:

రాముని కీర్తన-ఆదితాళము (కనలిపని) వలె.

కలికీ! చిలుకలకొలికి! యాలింపవే! పిలువక మేనమామ
ం నను బ్రేమ దలచిరి; నలచిరి గొలిచిరి; గదవే॥

నను బెండ్లియాడఁగను వేడ్క-తోడ జనకులపనుపునజను దెంచి
గాన, నినుఁ గాంచి, వినిపించితిని మంచి తెలుపవే॥ కలికి॥

మునుమున్ను స్పష్టముగ నీ మనోభీష్టమును, దెల్పుతరళాక్షి, మో
ంహేశుసాక్షి మనమున ననుమానమును బూన వలదే॥ కలికి॥

వ. ఇట్లు తనభర్త యడిగినంతను డెందంబున సందియంబు నొం
దానందంబున ముఖారవిందంబు వికసింప వసుంధరానందన దశ
ందనున కిట్లనియె:

సీత-కీర్తన-కన్నడ: అటతాళము.

వల్లభ! నీకు నావంటిదానాగే కద! యెల్ల జనక జనశ్యము [illegible]
ల్లభ॥ జననము మొదలుగ నినుఁ బతిగాఁగను మనమున గోరి రట
ంలు నోచితిని! ॥వల్లభ నీకు॥

ఇందఱుఁ గనుఁగొన, నీ యుగాదనల సూదెతిఁ బెండ్లియాడు
సాక్షిగ మనో॥ వల్లభ నీకు॥

మోక్షగుండాధవ, మదమున నన్ను నీరిఁ బక్షపాతము లేక
ప నా ప్రాణ॥ వల్లభ॥

భూమిజ పలికిన పలుకులు
కామోదము నొందె యటులు స [illegible] నని సభ్యుల్
వేమఱుఁ బొగడఁగ నంతట
రాముఁడు సీతఁ బెండ్లియాడె గములు నెల్లన్.

వ. ఇట్లు నూటయిరువదియెనిమిదిమంది కన్యకలనునొక్కలగ్నం
గామదేవ వసిష్ఠాదిమునులు సమక్షంబునఁ బాణిగ్రహణంబు సలిపి

సీతతోఁగూడ నూటయిరువది తొమ్మిదిమంది భార్యలతోఁగలసి యేక పత్నీవ్రతుం డను ప్రతీతితో రాముండు వెలసె అంత—-

సం. తో: అగ్రిభార్య యగు నవనీజయుఁజెలు లందఱు వొబడి రాఁగా, స్వగృహమునకును జని తల్లులకును సరగున ప్రమొక్కి-రి వేగ॥ రామ॥

సం - వ. వా రానందంబునొంది వారిని లేవఁదీసి అక్కునఁ జేర్చి యాశీర్వదించిరి. అంత—

సం - కం. శ్రీరాముఁడయోధ్యను సీ
తారామయుతంబుగా ముదంబున నత్య
శ్రీరంజిల వై భోగము
లారూఢిని బొందుచుండె నతివేడుకతోన్.

సీ. కన నెల్లెడల నల్లగను నల్లుకొనిన మ
బ్బులు డుల్లి దెసలెల్లఁ దెలుపునొంద,
జలజాకరతటాకములు వాక లెడలేక,
జలపూర్తినొంది ముచ్చటగ దోప,
ఘనపంకములు డొంకలను నింక నకలంక
గతి జంతుతతికి సంకటము వాయ,
జను లెంతయును సంతసము నొంద ఫలవంత
ముగ నంతటను సస్యములు సెలంగ

గీ. నవనిజయకాంక్షతో రాజు లలరుచుండ,
ధవళకిరణములను సుధాధాముఁ డొప్ప,
నరులు దైవోత్సవముల యత్నములు సేయఁ,
బొడమె శరదాగమంబు సంపూర్ణముగను.

సం-వ. అట్టిసమయంబున దీపావళ్యుత్సవంబు నెఱవేర్ప నుద్య మించి మిథిలాపురిలో జనకచక్రవర్తి తనమంత్రులఁగాంచి,

జనక.తో: రాముఁడు మొదలగు జామాతల సీతాముఖులగు హితలను, భామాయుతముగ బరువడి దశరథ భూమీశుని మం ంలను॥ రామ॥

వ. దీపావళిపండుగకు మననగరంబునకుఁ బిలుచుకొని రావల దని చెప్పిన వారు గదిలి యయోధ్యకుఁ గొన్ని దినంబులకుఁ జేరి దశ సనిచే సమ్మానింప బడి,

మంత్రులు-కీర్తన-ఆదితాళము. (పోవెపాన్పలంకరింపఁగా) వలె.

ధారుణీశ, చిత్తగింపుమా! జనకుండు పంపెను॥ ధారు॥ మీరా ; గోరెఁ మారాజేంద్రుఁడు॥ ధారు॥ దారలు, గోడండ్రు, దన లుఁ జెలికాండ్రు, పౌరులు బంధుగులు, మీరు రాఁదగు॥ ధారు॥ ాకుపుర పతికృపను మిథిలకుఁ దగఁ బోవుదము ప్రయాణం ండు॥ ధారు॥

సం-వ. ఇట్లు జనకుని సచివులు దెలిపిన, దశరథక్ష్మాపతి యా దభరితుండయి భటులను గనుఁగొని,

దశ-సీ. దీపావళికి మిథిలా నగరమునకు మమ్ము
రమ్మని జనకధరావిభుండు
పుత్తెంచెఁ గాన మత్పుత్రులు స్నుషలును
కాంతలు హితులు ప్రధానులాత్మ
బంధువు లాశ్రితుల్ పౌరులు మఱిజాన
పదులును జతురంగబలమువారు,
దగ ప్రయాణంబులై తరలి రావలెనని
చాటింపు మాతట సకలవాద్య,

గీ. నృత్తగీతము లలరార నేడు వార
కామినులు వందిమాగధ గణము లెల్ల

సిద్ధముగనుండు నట్లాజ్ఞ సేయుఁ డఖిల
యానము లలంకరింపుఁడు హర్ష మెసఁగ.

సం-వ. తదాజ్ఞా ప్రకారము సర్వము సిద్ధమయిన సంతసించి.

కీర్తన-కాంభోజి: రూపకము-(శ్రీవణామృత)వలె.

మిథిలాపురమున కేగెను, మిత్రకులుఁడు రథముమీఁద నెక్కి యధికవిభవ మలరారఁగ॥ మిథిలా॥ రామాదికుమారులెల్ల సామజముల బేర్మిమీఱ నెక్కి ప్రియమున దన వెనుక నడవ॥ మిథిలా॥ నుల్లస సీతాది యువతులెల్ల వెంబడి బల్లకీలలోన నుల్లమ్ము లలరఁగ వెడలఁగ ॥ మిథిలా॥ కౌసల్యాదులు పౌరులు జూసి, సదన వాసి మోతుగుండ వాసుని సన్నుతి సేయుచు॥ మిథిలాపుర॥

సం-వ. ఇటుల చటుల విభవంబున శుభంబున బయలుదేఱి కొన్నిదినంబులకు మిథిలఁ బ్రవేశించినఁ, దద్వార్త విని,—

చ. ఘనుఁడు విదేహరాజెదురుగాఁ జని యందఱ గౌరవించి సా
యని యనురక్తిఁ బౌరులు రయంబున సేసలు జల్ల, వారకా
మినులు నటింపఁ, గాయకులు మేలుగఁ బాడ, సువాద్యఘోషముల్
దనరఁగ, స్వీయధామము ముదంబున జేర్చెఁ బ్రసన్నచిత్తుఁడై.

వ. పిమ్మట వారిని మృష్టాన్నపానంబుల సంతుష్టి నొందించి దీపావళి దివసంబున—

తో: కూతుంద్రకు జామాతల కమితఖ్యాతిని దల లంటించి, ప్రీతిగ నలుగులు బెట్టించి శుభస్నాతుల నటుగావించి॥ రా॥ అతులాంబర దివ్యాభరణాలంకృతు లగునటు చేయించి, చతురంగంబుల సద్దాసీ దాసచయంబుల నర్పించి॥ రాము॥

సం-వ. దశరథుని దత్కాంతలను దక్కసబాంధవులను బహువిధ సత్కారంబుల దనిపి దీపావళ్యుత్సవంబు సేయించిన, సానందభరితులై దశరథాదులు—

క. జనకుని వీడ్కొని తమపుర
మున కరుగగ మార్గమధ్యమున రామునితో
నని యొనరింపఁగ గొండఁడు
జనపాలురు వచ్చి రసదృశం బగుబలిమిన్.

సం-వ. హరధనుర్భంగం బొనరించి సీతను గైకొనిన నేరంబు కారణంబుగ శ్రీరామునితోఁ బోరి జయింతునని యత్నమునట్టి నృపు లం బరికించి దశరథుండు కంపితగాత్రుండై మంత్రుల నవలోకించి,

దరు. కీర్తన—ఆదితాళము, (అఠాణా) రాగ.

ఈరాజు లనేకు లెంతో తూగు లక్కటా! సీతతోడఁ బోరెదో నన్నొక్కఁడ ॥సీ॥ పరిణయమ్మై దినమునప్పుడు పరశురాముఁడు వరగ పడఁగ, భంగపఱిచె రాముఁడు ॥ఈ॥ అప్పుడు వీర లేంద్రోవిధి యిటులాను డను! అపజయము నపయశము సాధనాను ॥సీ॥ సర్వాత్మిరుఁడా క్షుని కటాక్షము సున్నదు, ఎంతో ఋషి జయింపనున్నో; నేను ! ॥సీ॥

వ. ఇట్లు చింతింపుచున్న దశరథునిదగ్గఱి రాముండు వినయమ్ముతో,

రా-తో: క్షణమాత్రములో సమయఁజేతు నిజపాలుర యుద్ధ వ! నణుమాత్రము నివాలోచింపక యనుమతి యియ్యవె యనిన ॥రా॥

దశ-తో: బాలుండ నీవు నృపాలు రనేకులు నాలములో రాడ జాలవు! నేజని చంపెద నుండుము-నస్యము బోధ్యను ॥రా॥

వ. నాతోపలికినయప్పు డష్టపను మన రాముఁడను—

రాము - కీర్తన, ఆదితాళము: ([illegible]) రాగ.

తండ్రి! కనుపట్టుగ నైనల ముట్టుద, నిలఁబడఁ గొట్టుద నొట్టుదను; ఏ నీతట్టునిలువ నీయను; కాలయముపట్టణమును చేర్తును; ఈ

వాహినులఁ వెలదులను నేమఱకు ॥పట్టుగ॥ మోక్షపురీశసాక్షిగను దీక్షగను దెలిపెదను ॥పట్టుగ॥

వ. తండ్రికి బ్రణతుండయి యనుజ్ఞవడసి శస్త్రాస్త్రన్యస్తంబై యున్న తండ్రియరదం బెక్కి- లక్ష్మణయుతంబుగఁ గదలినఁ గని,

సం-కం. భరతుడు శత్రుఘ్నుండును
పరువడిఁ బదివేలరాజ భటులను వెంటన్
శరకోదండంబులుగొని
నరపాలురతోడఁ బోర నడచిరి బలిమిన్.

సం. వ. ఇట్లు శత్రురాజుల కభిముఖంబుగ నడచి దిగ్గజంబులు బ్రమొగ్గ, ధనుష్టంకారం బొనర్చినఁ బగతురను వెనుదీయక యెదిరించి,-

రాజుల - కీర్తన - ఆదితాళము. (రామనీదయ) వలె.

నేడు మ మ్మెదిరించి పోరుము శ్రీరామ చూతము॥ నే॥ నాఁడు జనకుని వీడునందల్లనాడు ద్విజరాజ చూడు! ధనువుఁ ద్రుంచి, యీడు రాజుల కెల్ల సిగ్గొనగూడఁ బెండ్లియాడి సీతఁ దోడుకొని చనితి నపుడు॥ నేడు॥ దానమాకవమాన మాయెను; గాన నాలము లోన గరకుటమ్ములూని కడువడిమేన వైతువు; మానసములోన నభిమాన సంయుతుండ వైన ॥నేడు॥ అండమై మోక్షగుండ దేవుఁ డఖండ మగు దయ నిండఁ గనుచు నుండ, ఖండశశిధరచండకోదండఖండనోద్దండ సమర్థుండవై । యలరి తపుడు ॥నేడు॥

వ. అని తృణప్రాయంబునఁ బలికిన రామునిసైన్యంబులు మూఁగి, భటుల:—

ఉ. బుద్ధివిహీనులార ! బలముం దలపోయక రామమూర్తితో
యుద్ధముసేయవచ్చితిర మో శలభంబులు వహ్నిసేరి న
ట్లుద్ధతి మేము సిద్ధముగ నుండఁగ రాఘవుఁడేల మిమ్ము దే !
యుద్ధరఁగూలనేతు మిపుడింటను గెల్చియు; అచ్చగెల్వఁడే!

సం-వ. పరశుకుంత భిండివాలాది సాధనంబులు వచ్చుచున్నవి. దప్పించుకొని పోం డని వైచి భటు లార్భటించిన, వాని లక్ష్యంబు సేక యక్షయమహాక్షేక్షణంబుల వీక్షించి యక్షమాధ్యక్షులు.

భుజంగప్రయాతము.

ధనుర్జ్యానినాదం బుదగ్రంబుగా జే
సి, నారాచముల్ పూన్చి, చేబల్మిఁ ద్రేయం
గ. నాబంటు లండుండఁగాలేక దూరం
బున న్నిల్చి రామీదభూమీశు లెల్లన్—

వ. సింహనాదంబులు సేయుచు రామునికభిముఖులైన భరత శత్రుఘ్న లక్ష్మణు లడ్డగించి,

భరతాదులు:—

సీ. తాటకాదుల నిరాఘాటంబుగాఁ దోలి
యాగంబుఁ గాచిన యది యెఱింగి,
పాషాణరూపమై పడిన యహల్యకు
శాపంబు వాపిన జాడ యెఱిగి,
మీ కసాధ్యంబైన శ్రీకంఠు చాపంబు
వేయెత్తి విఱిచిన విధ మెఱింగి,
పుడమి నరాజకముగ నొనర్చిన భృగు
రాము గెల్చిన పరాక్రమ మెఱింగి

గీ. రాము నెదిరింప వచ్చితి రా! యిదేమి!
యెదిరి బలమును స్వబలము నెఱుఁగలేని
మందమతులైన మిమ్ము నే మందు మింక!
మమ్ము గెలిచిన తదనంత రమ్ము పోందు

వ. మాబాణంబులు రాకముందు ప్రాణంబులు గాపాడుకొనుఁ డని కిక్కిఱిసి యుక్కుగల పెక్కమ్ము లెక్కుపెట్టి చుక్కలు రాలినట్లు గ్రుక్కున నక్కల దిక్కు లక్షించి వైచిన, వా రలిగి,

తో. బహువిధశరములు వఱపి తత్క్షణము భరతుని మూర్ఛిల జేసి, సహజన్ముల లక్ష్మణ శత్రుఘ్నుల సరకుఁ గొనక వెనుడాసి॥ రామ॥ అమితబాణ వర్షముల ముంప, వా రంత యోర్వగాలేక, విముఖులైనఁ గని విక్రమమున రఘువీరుజేరి వెనుదాక॥ రామ॥

రాము-కీర్తన-ఆదితాళము. (సరే సరే) వలె.

బలాబలంబులు దలంప కిటు నను గలంపవత్తువురా! రణకౌశలం బుఁ జూపెదరా! ॥ బల॥ అజాబు లాదిగ్గజంబులను గెల్వఁ జాలునే వినుడీ ! దీని నిజంబుగను గొనుడీ ॥బలా॥ దురంత మాకు మీ పరాక్రమంబుల తెఱంగెఱిగియుంటి ! మిథిలాపురంబులోఁ గంటి ॥బలా॥ ప్రగల్భములు పల్కగా నేల మోతుకుండపతియాన నిలువఁగఁ దగుఁ రణములోన ॥బలా॥

వ. వర్షధారలంబోలి వెడలెడు మద్బాణపరంపరల కోర్చినఁ జాలు నని పలికి. కౌసల్యాది కాంతలు స్మితహాసహింతముగఁ దనయుద్ధ నైపుణ్యంబు జాలరంధ్రంబుల నుపలక్షించుచుండ దశరథుం డచ్చెరు వందె,

శా. వాయవ్యాస్త్రము వింట నెక్కిడి కడుఁ వైశంబ బింకంబుగా
ప్రేయన్ వార్ధితటంబునన్ బడగ, వారిన్ గొందఱన్ ద్రోసి; నా
చాయ న్నిల్చిన వారిగర్వముడుగన్ సమ్మోహనాస్త్రంబుపై
డాయం జేయ, వితాకులైపడిరి చేష్టల్ దక్కి భూనాయకుల్.

వ. రాముండు ప్రియజనకుఁ జేరి నమస్కరించి సోదరుల యవస్థనుగుఱించి విచారింపఁ బోవునంతలో, నైక,—

ఆ. సమరతలమునందు సాయకములఁబడి
మూర్ఛమునిఁగియున్న ముద్దుకొమరు
శిరము స్వాంకతలము జేర్చి యత్యంత దుః
ఖాబ్ధి లోన గూలి యడలుచుండె.

కైక-కీర్తన-ముఖారి: రూపకము (హా ప్రాణనాయక)వలె.

నాకూర్మినందనా! నను నిటు దేరి చూడరా! కైక నేర మేమి
! నీకరణిని శోకాబ్ధిని వేఁగూల్చిరి భూకాంతులు॥ నా॥ పలువురు
సూరు లుండి, కలనను నిడుములఁ బడుచోఁ దలగింపఁగఁ దలపరైరి
॥ మనుకులమున జనియించిన నిను బగతురు చెనకెడుచోఁ, జన
నుగను యుండెను ॥నా॥ జగతిని శ్రీమోక్షగుండనగరేశుఁడు
ద్ధుపడగ జాలక వగ ద్రోసెను ॥నా॥

వ. ఇట్లు దుఃఖింప దశరథ-కౌసల్యాదులు సేరి యూరార్పు
కిరి. అంతట, రాముఁడు లక్ష్మణునిజూచి,—

మ. అనుజా! ముద్గలమౌని యాశ్రమము దాపైయుండుని చోఁటి,కా
యన దివ్యౌషధవల్లికల్ బెనిచె; నీ వం దేగి నాయాజ్ఞఁ దె
ల్పిన సంజీవని నిచ్చు దాన సుఖియై లేచుణ్ దగణ్ గైకజుం;
డను మాసంపకపొమ్ము కార్యవిఫలం బౌ జాగు గావించినన్.

వ. రథారోహణంబుసేసి పొమ్మనఁ దత్క్షణంబ లక్ష్మణుండు
జ్ఞ శిరసావహించి ముద్గలాశ్రమంబుఁ బ్రవేశించి తదీయశిష్యులం
—

సంవాద సీసము:

లక్ష్మ - వటులార యెందున్నవారు మీ గురువులు?
వటులు - యోగసమాధియం దున్నవారు.
లక్ష్మ - మా కార్యములు దీర్చు మాన్యు లిం దెవ్వరు?
వటు - కార్యంబు లెవ్వి చక్కఁగఁ దెలుపుడు?
లక్ష్మ - సంజీవకరణికై చనుదెంచినారము;
వటు - దాని మీకీ నుచితంబు గాదు;
లక్ష్మ - రామాజ్ఞ! లక్ష్మణ నాముఁడ వచ్చితి;
వటు - నెవ్వరైన నేమి? మే మియ్యగాదు.

గీ. లక్ష్మ - ఎప్పు డవి మాకు దొరకునో చెప్పరయ్య !
వటు - ముద్గలార్యుని నడిగి కొంపో గదయ్య!
లక్ష్మ - తడవు జరిగినఁ గార్యంబు చెడును గాదె !
వటు - యందఱకు నిచ్చుటకు గురునాజ్ఞ లేదు.

వ. అంతట నిష్ఫలుండై వేగంబున రామునికడ కరిగి,—

మత్తకోకిల.

మౌనివర్యుఁడు నిర్వికల్పసమాధి నుండెను శిష్యులుం
దేని నన్ను నిరాకరించిరి దేశికాజ్ఞకుబద్ధులై;
నే నిజస్థితిఁ దెల్పి కార్యము నెమ్మినై నెఱవేఱఁగా
వైనముం దెలియంగ వచ్చితి; భావిమార్గము జూపవే!

రా. వ. తడవు జరిగిన భరతున కపాయంబు వాటిల్లు.

లక్ష్మణ-దేవరవారి యాజ్ఞ ననుసరించి చేయ సిద్ధముగా నున్నాను.

రా-బ్రహ్మచారుల ధిక్కరించి యౌషధలతల దేనోపునా !

ల-ఋషివర్యునకలుక వొడమిన మనకు ముప్పు సంభవము.

రా-ఈకార్య మనుకూలమయిన పిదప వారికోపశాంతిఁ నేఁ జేయుదుఁగదా!

ల- చిత్తము వెళ్ళుచున్నాను.

చ. చటులజవంబుతో నరిగి సంయమి యోగసమాధినుంట సం
తటఁ బరికించి యౌషధలతల్ గొన నడ్డము వచ్చినట్టి యా
వ్వటుల నిరాకరించి బలవంతముగా నవి సంగ్రహించి, శీ
ఘ్రమ్మట నరదంబునన్ జని ప్రగసుంబున నర్పణచేసి ప్రమొక్కినన్.

వ. రాముడు పరమానందభరితుఁడయి యమ్మూలికను ప్రయోగించినఁ దత్ప్రభావంబున భరతుండు సుప్తునింబోలి మేల్కని తనయగ్రజునకు రామునకుఁ బ్రణమిల్లె. వారు దీవించిరి. కైక పరమసంతోషిత

తయయ్యె. అక్కడ బ్రహ్మచారులు హాహాకారంబులు సేయుచు
వును డగ్గఱి, -

వటుల-కీర్తన కన్నడ: అటతాళము-(చూడవేల)వలె.

మౌనినాథా! మాయానుగోధ- మానసవే! తప మానసవే!
||మా|| భూనాథుఁ డెవ్వఁడో కాని నే డేతెంచి, తానామధవల్లి
కొని పోయె ||మౌ|| మే మంతట వెల్వడఁ దానుననముఁ జూచి,
గా, బెదరించి చనియె నేమందుము! ||మా|| మోహగుండేవు
ంముఁ గొన్న మీ యుత్తమతపోశక్తి సత్యమా మాయెను||మౌ||

వ. మీరు శాంత బుద్ధి నున్నచో దపఃప్రభావము నిరర్థకంబు
అని పలువిధంబులఁ బలవింపుచున్న బాలకుల వాక్యంబు
చి కన్నులువిచ్చిచూచి,

బాలకులార! యేల యిటు పాముఱ లట్లు విచారమంద? మీ
ు పితామనొందెద దక్షుఁడు లేని భక్తాళిబోలి యే
లికి బోక సత్వగుముఁ జూచెదమాకుఁ గొల్లంతయేమి యు.
లవిపర్యయమున్న నెఱుగిం దగు సత్వముఁ జెప్పుడీ యనఁగా.

వటులు-వ. మీరు చిన్నమాధ నున్నతఱి నొక్క భూపాల
కుఁడు వచ్చి దివ్యౌషధులతోలు మమ్ము దిరస్కరించి తస్కరించి
ను. మే మశక్తులము మిన్నకుంటిమి. అది విని మునీంద్రుండు-

ఏకాలమందైన భూకాంతు లీటువలె
బుుషులకు నిగ్రహించి నారె!
ఏబోలి యెఱుఁగము రాజాధములఁ జేరి
యున్నవస్త్రంబుల నడుగఁబోము;
అడవులలోఁ బడి యాకలములఁ దిని
యుందుము మృగములు వందమునను,

నిరపరాధులము మానిలయంబులకువచ్చి
గోటియుఁ దోడ్తేలు బొడిచినట్లు,

గీ. రేపుచుందురు రిదివిపరీత మనక
తపము సాత్త్వికవృత్తి వ్యర్థంబుగాఁగ!
మూలనుండిన వారిని ముంగిటులకు
దీయ న్యాయమె యీభూమినాయకులకు!

ముని-వాని నామధేయం బెఱుంగుదురా?

వటు-ఇదివర కెఱుఁగము. లక్ష్మణుం డని వచించె.

ముని- క్రోధతామ్రాక్షుండై ఎక్కడి లక్ష్మణుఁడు! మన వన మెక్కడ! నతం డెం దుండువాఁడు! అక్రమప్రవేశ మేలచేసె! మదీయ కోపానలజ్వాలలు ప్రజ్వరిల్లిన నతఁడు భరింపఁగలఁడే!

వటు-రామునిసోదరుం డనని మాటోఁ బలికె. రాముఁ డెవ్వఁడో!

ముని-ఏమీ! రామునిసోదరుఁడా? (అని యోజించి దివ్యదృష్టితోఁ గని,

చ. దశరథరాజనందనుఁ డుదారయశోనిధి రామచంద్రుఁడా
కుశికతనూజుతో మిథిలకుం జని తత్పురమందు నున్న యా
పశుపతివిల్లుఁ ద్రుంచి శుభంబుగ సీతనుగొన్నయట్టి నే
విశదముగాఁగ వింటి మును వీరవరుం డతఁడే యితండహో.

వ. అయిన మాన మతనిఁ దర్శించి రాఁ దగును-అని శాంతంబు వహించి ప్రయాణంబగుచుండ నిక్కడ దశరథుండును విషాదంబున సతీసుతాదుల నవలోకించి,

దశ. కీర్తన -ఆనందభైరవి: రూపకము (ఓ మహాత్మా) వలె.

ఏమిసేతు నేయుపాయము నా కేది తోప ॥ప॥

ఆమునీంద్రునాజ్ఞఁగొనక నౌషధములు దెచ్చిరంట! తామసించి శాపమిడక సామాన్యముగాఁ గనునే! ॥ఏమి॥

మానులవిశ్వాసమునకు భూనాథులుపాత్రు లగుదు; రీనాఁడది
ద వ్వాయెను; ఈ నేరం బెట్లు వాయు! నేమి॥ మోక్షుగుండవిభుభక్తుల
కీక్షితి సఫకారంబును బక్షపాతమునఁజేయఁగ నాక్షేపింపరే లోకు!
॥ లేమి॥

దశ-వ. ఇదిగాక యతనియనుమతంబు నడయక తెచ్చిరి. ఆఘనుండు సమాధిచాలింపక యున్నపోయి క్షమాపణ వేడుకొనియెద నని యందఱతోఁ గలసి మునియాశ్రమంబున కరిగె. ఆమునియు నెఱిఁగి ఎదురుజని,

ముని—

కం. క్షితినాథ, సతీ-సుత-భట
హితయుతముగ వచ్చినారు హృత్తోషము స్వా
గతమొనఁగెద; సీదినమున
నతిథులరై నిలువవలయు నాశ్రమమందున్.

వ. ఇది మదీయేప్సితం బని యసదృశకుసుమసమన్విత వృక్షలతాసముదయంబులపొంత నాసీను లగుటకు వసతులుగల్పింప, అందు వసించి దశరథుండు విన్నదనంబున—

దశ- మునీంద్రా! భవత్పాదారవిందంబుల కనేక వందనంబులు.

ము-దిగ్విజయోస్తు! పుత్రపౌత్రాద్యభివృద్ధిరస్తు!

సంవాద-సీసము.

ద-అపకారమొనరించి రయ్యా! నా నందను;
లలుగక కృపఁజూడ వలయు నేడు;
ము- అపకార మేమి చేయఁగలేదు భూనాథ
హితము చేసిరి యుపకృతియె తలఁచి
ద-ఔషధలతలు మీయాజ్ఞఁ గైకొనక స్వ
తంత్రించి తెచ్చుట తప్పుగాదె!

ము-రాముండు సుగుణాభిరాముండు సర్వలో

క స్వతంత్రుండగుఁ గాదె భూప

ద-తే. కోపగించితిరో యని తాప మంది

శాంతి పఱుపంగ వచ్చితి సంయమీంద్ర!

ము-మనుజరూపము దాల్చిన మాధవుండు;

రాముఁడాతని మాకోప మేమిసేయు.

సం - వ. అంతఁ గౌసల్యాదికాంతలు, సీతాదిస్నుషలు, రామాది కుమారులు వేర్వేఱ సుమతీ-ముద్గలులకుఁ బ్రణామనంక లాచరించి వారి దీవన లంది, పిమ్మట వారి యాతిథ్యం బంగీకరించి యాదినమందుండిరి. అప్పుడు——

దశ-

కం. మునివర్య! యొక్క-విషయము

వినఁగోరితి మిమ్మునుండి విశ్రాంతినొందుఁడా'

అనవుఁడు, తులసీఖండం

బునకును గొనిపోయి వివరముగ నడుగుమనన్,

దశ-తో. తమ రెఱుఁగనివిషయము లుండవు; నా కొమరుఁడైన రామునకుఁగ్రమమున రాఁగల కాలశుభాశుభగతు లెఱిఁగింపుఁడు నాకు॥

సం - వ. ముద్గలుఁ డానందకందళితహృదయులై వినుండఁడు,-

ము - కీర్తన-హిం, కాఫి : ఆది (మెంట్రిక్కు-దరు) వరుస.

చెప్పెద నీవను భూధవా! ఇప్పుడు చేసిన ప్రశ్న కొప్ప ప్రత్యుత్తరము॥ చెప్పెదన్॥ శ్రీరాముఁ డనఁగ నాదినారాయణుఁ డుద్భవించె ధారుణీశ! నీదుపుణ్యకారణమునకు ॥నీకు॥ జప్పెనష్టమైనధర్మమునుసృష్టి పైఁగ్రమ్మఱ నిలుపు, దుష్టులను శిక్షించుచు శిష్టులను రక్షించుఁ ॥చె॥ శ్రీమానినియంశమైన సీతనుజాయఁగ గొని భూమిని శ్రీమోతు గుండ ధాముఁడై రంజిల్లును ॥చెప్పెద॥

ముద్గలుఁడు-

కొలఁదికాలంబునకును నీవు దివి కేగ
గలవు వృందాశాపకారణమున;
రాముఁడు దండకారణ్యంబునకు జని
యవల నయోధ్యకు నరుగుదెంచి
రాజ్యంబుగైకొని పూజ్యంబుగా నేలు
లీల బదునొకండు వేలయేండ్లు
కొడుకు లిద్దఱు మఱి కోడండ్రు నల్వురు
మనుమ లిర్వదినాల్గుమంది మనుమ
రాండ్రు పండ్రెండుగురు ప్రపౌత్రాళి యగణి
తంబుగా నిట్లు సూర్యవంశంబు నెంచి
దీప్తులేడింటిఁ దాన సాధించి యేలఁ
గలఁడు నీయగ్నిసుతుఁ డొక కాలమందు.

వ. ఇదియ నీకొడుకు భావికాలవర్తమాన మనిన,

దశ-తో. వృంద యనఁగ నెవ రెందుండును నాసుందరి విభుఁడె
డు ? ముందు శాప మా యిందిరాపతికి నెందు కొసఁగె నది
॥రా॥

వ. ఆకథావిధానంబు కరుణారసపరిపూరిత హృదయుండనై
గింపు డన ముద్గలుండు—

ము. నాట-రూపకము, (జనకా) వలె.

వినుము భూమిపా మునుపు శంకరుని ఘనకోపవహ్ని వన
డిన జయించె నందులో జలంధరాసురుఁ, డనఁగఁ; వరుణుఁ డ
అనురాగమునం బెనిచె॥ విను॥ జాలంధర మనుపౌ్రలు
చి చాలఁగ నందు లీలవసించి, కాలనేమిగన్న కన్యను వృంద
బాలఁ సద్గుణజాలఁ ఆలింగాఁ దాఁ గైకొనె॥ విను॥ దఁడి

వీరుఁ డనఁ దనరివేలుపుల దండించి తొలిదర్పముదూల, నుండతావు లేక బెండువడి మోక్షగుండనగరవిభుని యండ జేరి తెల్పిరి॥ విను॥

వ. ఇటువలెఁ దనశరణుసొచ్చిన దేవతల నాదరించి విరించి జనకుఁడు:—

విష్ణు-క. పురహరుఁడు దక్క నొరు లె
వ్వరు వాని జయింపలేరు వాస్తవమాశం
కరునారాధింపుండా!
తఱిగని నేఁ దోడుపడుదు; దైత్యుడు మడియున్.

వ. అంతదేవతలు:—

శివప్రార్థన—దేపి-లావణి.

పురవైరీ! పురవైరీ! పురవైరీ! పురవైరి! విధృతవనజారి! విను తఘనసూరినిచయ! కరివైరీ! కరివైరియానవర, శౌరి! మాత్తహర భూరిభయద నరకారీ! నరకారివినుత పద వారిజాత! స్మరవైరి! హర! గరుడారి! గరుడారితల్పశరధారి! విమతపరిహారి! లోక హిత కారీ! ॥1॥ శ్రీమోక్షగుండధామాక్షదామ! ప్రతిపక్షద్విరదహర్యక్షా! హర్యక్షవక్త్రిబుక్షాక్షశూరఘనరాక్షసప్రకరశిక్షా! కరశిక్షోపరి రక్షితరావణ యక్షరాజసంరక్షా సంరక్షిత మునినుత! దక్షాధ్వర సర్వక్షయదివ్యకటాక్ష॥ 2॥

వ॥ ఇక్కరణిఁ బెక్కుగతుల నగ్గించిన ముక్కంటి దేవతలదిక్కు వీక్షించి ప్రసన్నుం డయిన, మ్రొక్కులొసఁగి,—

దేవతలు,—

ఉ. దేవ, జలంధరాసురుఁ డుదీర్ణబలంబున మమ్మదిర్చి మా
తావులు దానగైకొనియెఁ; దాళఁగఁజాలము వాని ధాటికిన్!
యేవిధి నింక వానిసమయించి దయార్ద్రుల మమ్ముఁ బ్రోవఁగా
నీ వసమర్థుఁడౌమ నన, నిం బరు లోపరు చంద్రశేఖరా॥

దే-వ. మాకు శరణ్యుండవుగావే యని యని ప్రార్థించిన, వారి కభయంబిచ్చి వాని యుద్వేగం బడంప నిశ్చయించి,

సం-తో. శూలము గైకొని జాలంధరు నిలఁ గూలుపఁ జనుచుండఁగను వేలుపులను దావెదకుచు నెదురుగ వేగ వచ్చె నాతండును॥రా॥

సం-వ. ఇట్లిరువు రొకచోఁ దారసిల్లి పో రొనర్చుచుండిరి. అప్పుడు——

సం-క. శీతాద్రిజాత ప్రేరణ
చేతరమానేతఁ దనదు చేతమునంద
త్యాతుర మొందుచు వృందా
పాతివ్రత్యంబు సెరుప బరువడి నరిగెఁ.

సం-వ. జాలంధరపురోద్యాన వనంబున నొక శిష్యునితోఁ బ్రవేశించి యొకచో నాసీనుండై తపంబు సేయుచుండె.

తే॥ వృంద నిజభర్తృ పాదారవిందములను
డెందమున గొల్చి యొకనిశియందుఁ దనదు
మందిరంబునఁ బూసాన్పునందు నిదుర
జెంది కలఁ గని లేచి లోఁగుంది కండి.

వృంద-పాట-ఆది (వలదచటికి) వలె.

కల గనినానే! చెలియ! వినుము తెలియగ ॥కల॥ చెలువుఁడ నూనె దలయంటుకొని, వలువ దాలుపకయ యున్నటులను ॥కల॥ ముండియై మహిషమును నెక్కి- నిశిని దండధరునిదిశకు దరలినటుల॥కల॥ మోక్షగుండేశుని యక్షయ కారుణ్యవీక్షణ కలదో! లేదో! తెలియ రాదు ॥కల॥

వృంద- సీ. పలువేలుపుల డీలుపఱిచి పాఱఁ గాదోలు
నలకాలుపస ప్రోలునటుల జేయు;

దగఁ బాసి దెసఁ డాసిఁ తనవాసిఁ గనఁజేసి
మఱి యక్షవరుశిక్ష పఱిచి పసపు
సిరిబిడ్డ గనబడ్డఁ జిఱుగడ్డమునులాఁగు
బలుమాఁటు జడదారు లలయ దూరు
బనిమాలి వనమాలిఁ గని గేలిసేయును
గుఁటిమిూఱ హరుబోరఁ గోరుచుండు

గీ. నెంతదెల్పిన విన డిసుమంతయైన
నిపుడు త్రిపురారి పైకేగ నిపుణుఁ డగుచు
యుద్ధ మగుచున్న దచట మహోగ్రగతులఁ
జెడ్డకలఁగంటి నే నేమి సేయుదాన!

వ. ఈసంతాపంబు కొంత యుపశాంతించుటకు వనాంతరంబున విహరింత మని పలికి, తెల్లవారినపిదప నిరువురు చెలికత్తెలతోఁ గలసి యుద్యానవనంబు సేరి విహరింపుచు ప్రాణనాథుని దలంచి వగపు గలుగ:—

బృంద-కీర్తన-హిం-తోడి: రూపకము-(వరధాత్రీతనయా) వలె.

తరుణీ! నావిభుఁడు తడయుటకు గతంబదేమొ॥ తరు॥ పుర హరుతో బోరుసలుపఁ దర మగునటె తనబోఁటికి! తరు॥ అశుభసూచకములు దోఁపనాయె నేఁడుఁ నా కిఁక విశదంబుగ క్షేమవార్త విను పించెడువారు లేరు॥ తరు॥ ధరణిని శ్రీమోతుగుండధాముఁడయిన శ్రీహరి హరు లజేయు లనుచును బలుమఱుఁ దెలిపిన విన డాయెను ॥ తరుణీ॥

వ. ఇట్లు విలపించుచున్న:—

చెలులు- క. కలకేమి! కనులు మూసినఁ
బలువిధములఁ దోఁచు చుండుఁ బ్రతిదినమును నా;

ఫల మనుభవించితిమి! యీ,
కలదను భయపడఁగవలెనె! కంజదళాక్షీ!

వృంద-వ. నామనసంబునకు మిగుల దిగులును భయమును గలుగుచున్నదమ్మా!

చెలి-వ. నేనుండ భయ మేల తల్లీ!

వృంద-వ. ప్రళయకాలాభీల జగత్కల్లోల దుర్వారజీమూతగర్జనం బునుం బోలిన ధ్వని యొక్కటి వినంబడుచున్నదిగదే!

చెలి-వ. ఇంతలో నీకింత చిత్తచాంచల్యము గలిగినదమ్మా.

వృంద-వ. నాకు చిత్తచలనముగాదు. నీకు బధిరత్వము వచ్చి. (అని కొంచె మాలోచించి.)

చెలి-వ. నీమాట నిశ్చయమయిన నిజ గుహాంతరమునుండి గంబు మాతంగంబుపై లంఘించు గర్జయని తోఁచెడిని:

వృంద-వ. సింగమునకును మన మాహారముగదా:—

చెలి-వ. క్షేమంబున నుందుముగాక.

ఉ. కొండలు తూలుచుండ్రు దిగిభంబులు భీతిలుచున్ గలంప, మా,
ర్తాండుని తేరుఁ దప్ప, పాలయింబడి లోకులు దల్లడిల్లనా,
దాఁడు శిలోచ్చయంబు మదంబున రాక్షసు డుగ్రమొప్పగను,
న్నిండుచుఁ బ్రేలుచుం గాబోలు; దద్దయు భీతిఁ గలంగి రంగసల్.

సం-వ. క్షేమాదభ్రగంభీరమైన స్వనంబుతో వినుకొనిన రాక్షసుఁగని భయవిహ్వలులై పెలుచఁగూయుచు నా చెంగట తపంబు నున్న మునిపుంగవుని శరణాగతిఁ జేసికొని,

వృంద-కీర్తన-బంటువరాళి; ఆదితాళము. (రామిద్దరా) వరస.

మునివర! సనుప్రోవవె! కరుణ గనవె! నిను గని ఘనుఁ
మనమునఁ దెలిసితి॥ మునివర॥ వినుకొని దనుజులు నను దాఁకు

వఃగి భయవసధిని మునింగితి! ఘనముగ శోకగతి॥
ముందాపదనొంది, వగఁజెంది వనమందుఁ జేరి యుంద నాన
దోడిం దోకకీ డొంద నాయె॥ ము॥ తాపసేంద్ర! మహా
క్షీపతిభోలి యిపుడీపాపుల కోపాగ్నిని రూపార్పుము!
॥ మునివర॥ [ఇంతలో]

తో. పటుభయంకరార్భటులతోడ నచ్చటికిరక్కసుల్
నటుఁగని లటుకున నమ్మౌని హుమ్మన నవ్వల కేగిరి వేగా।

వ. అమ్మహనీయుని ప్రభావంబునకు నాశ్చర్యసా
ష్టాంగనమస్కారం బొనర్చి వృందాదేవి—

వృంద. సీ. భవదీయహుంకార పటురవస్ఫూర్తిచే
మత్ప్రతిపక్షులు మాయమైరి;
మీదయారసము నామీఁద వర్షించిన,
సకలభయాగ్నులు సమసిపోయె,
మీరెఱుఁగని దెద్ది మేదినిలో లేదు
మహనీయులరు మీరు మౌనితిలక,
యడిగెద మి మ్మొకయంశంబుదానియ
ర్థాంబు దెల్పఁగా నగును దేవ.

గీ. నాదుమగఁడు జలంధరనామ దనుజుఁ
డభవు నెదిరించి యనిసల్ప నరిగినాఁడు;
బహుదినంబులు జరగె నిప్పటికి రాఁడు
వార్త దెలియక యీగతి వనరుదాన!

వృంద-వ. నాయభీష్టంబు దీర్పుఁడని ప్రార్థింప, ముని
యూర్ధ్వదృష్టితో నవలోకించె. రెండుకోఁతులు వియన్మార్గ
క్రిందికి వచ్చె. నమస్కరించె. మౌనికనుసన్నతోఁ దెలిపిన—

క. గగనమున కెగసి రెండుగ
దెగియున్న జలంధరాఖ్య దేహము గొని, వా
ర్మగుడ జనుదెంచి, వృందకు
నగపఱచిరి క్షణములోన నాశ్చర్యముగన్.

వ. భిన్నమైయున్న భర్తృకళేబరంబు గని వృంద మూర్ఛిల్లిన, మునీంద్రుండు కమండలోదకంబు ప్రోక్షింప, మూర్ఛదెలిసి,

వృంద. కీర్తన - నాదనామః (ఆదిఎంతదుర్ది) వలె.

దైవదుర్బలమో! నావ్రతఫలమో! యీవేళ విగతజీవుఁడాయెను పతి॥ దైవ॥ ఏకాలమున కేమే లగునో, యేకీడగునో యెఱుఁగలే మకట! ॥దైవ॥ విజయము నొంది వేవత్తు నని నిజముగ నమ్మి నే నుంటి నయ్యో! ॥దైవ॥ గురుతర మోక్షగుండేశుఁ గెల్వదర మగునే నీకు! దరి యెవ్వ రింక ॥దైవ॥

వ. అప్పుడు మునివర్యుండు సమీపించి,—

ముని:- క. చచ్చినవారలు గ్రమ్మఱ
వచ్చెదరే! శోక మొంద వలదు విబుధులీ,
వచ్చుట బోవుట సమ మని
చెచ్చెర చెప్పుదురుగాదె శీతాంశుముఖీ!

వ. దుఃఖింపవలదు లె మ్మనదెలివినొందిజడదారిపదములఁబడి—

భుజంగప్రయాతము.

వృంద-మునీంద్రా! భవత్పాదముల్ నమ్మితిన్నా
మనోనాయకుం గాల్చె మారారి యల్కన్,
బునర్జీవితుం జేయఁ బూజ్యుండ వీవే!
కన న్వేరొకం డోపఁగా లేఁడు ధాత్రిన్.

పంచచామరము.

ముని- పురారిగొన్నవీనిప్రాణసుల్ మరల్ప నేఁడు నా
తరంబె! మైన మత్కృపాసుధారసంబు నీపయిన్

గరంబు జెల్గఁ జూడు నీమగం డిదే సజీవుఁడై
కురంగటం జరింప జేతుఁ గూడు మంగనామణీ!

వ. అంతలో జలంధరుండు యథావిధిగ లేచి నిలిచిన వృంద యానందకందళితహృదయయై ముని నభినందించుచుఁ బ్రాణనాథుఁ నాలింగనంబుఁ జేసికొనియె. అది మొదలుగ—

సీ. ఖేలానుకూల విశాలలాలిత మాల
తీలతా నికురంబ కూలములను
సారసకల్హార వారిపూరితదివ్య
చారుసరోవర తీరములను
సంతతసుమఫలసంతాన శోభిత
సంతాపహారతరుప్రాంతములను
మలయానిలాయాతసలలిత సుమరజో
కలితమౌ సైకత స్థలములందు.

గీ. అలజలంధరు రూపుగొన్నట్టిచక్రి
వృంద ముదమందముఖను చుంబించి మోవి
పానకముఁ గ్రోలి చౌసీతిబంధరతుల
గలసిమెలఁగెను దాఁజిరకాల మచట.

వ. ఒకనాఁటి సురతాంతంబున ప్రమాదంబుచే నిజరూపంబున నిదురించుచున్న యతనిం గని వెన్నుం డని గుర్తించి యా యన్నుల మిన్న కన్నుఁగవఁ గెంపు లొలుక—

కీర్తన-కన్నడ: ఆదితాళము (రాకేందు) వలె.

నీ మాయ దెలిసె! మనసు సొలసె! మాయఁజేయ నాయమగునా ॥ నీమా॥ అపకారబుద్ధివచ్చినట్టి శౌరి వని కంటి! కపట తపము గావించితివి ॥నీ మా॥ పరదారనంటి వెంట నుంట గౌరవం

గా! మీర మీారి తౌరా ధీరా। ॥నీ మా॥ గురుండు శిష్యుండాయె,
ఘగుండవర నీకు దండ నుండc దగదు తలcగు ॥నీమా॥

జయవిజయులను నీపారిషదులు నాకు
గీడొనర్చిరి రాక్షసాకృతులతోడc
బుణ్యశీల సుశీలు రిపుడు కపులంబు
నీదు పనుల పాచరించిరి నిశ్చయంబ.

ముం దీవు రాక్షసులచేc
బొందుగ నిజసతిని గోలుపోయి మనములోc
గుంది కపులc దోడ్పడc జే
కొందువు కామినిని మగుడc గూరిమితోడన్.

వ. దండకాననవిహారంబు భార్యావియోగంబు కపిసహాయంబు చనంబునం జేసి నిశ్చయంబుగ నీకు లభింపcగల దని,

సం- తో: ఇందిరాపతికి నిటు శాపం బిడి బృంద విభుని స్మరి
యించుచు ననలము గూర్చి తనువు నానందమ్మున నర్పించి॥రా॥

వ. పరలోక సుఖంబున కరిగె-

ముద్దపాట: అట-(ఓర్చియుండు మిక) వలె.

రాజ రాజ విను దశరథమహా ॥రాజ॥ ఆ జయవిజయులె
బలశాలు రిపుడు ॥రాజ॥ రావణ కుంభకర్ణ నాములైరి మహా
ఘనముగ లంకయందు వసించిరి ॥రాజ॥ లోకకంటకులై య
లరించిరి ॥రాజ। మోక్షగుండేశుపైc బూనిరి వైరము ॥రాజ॥

సీ. మనుజేశ నీకొడుకును గోడలును బంచ
వటియందు నుండ రావణుండు వచ్చి
రాముని నే మరc జేసి భూమిజc గొనిపోయి
తల్లిరీతిని బ్రోచి తనరుచుండు;

వాలినివధియించి వానితమ్మునిఁ గూడి
కపిసేనచే వార్ధిఁ గట్టఁజేసి,
రావణాదులఁ గూల్చి రమణితోడ నయోధ్య
జేరి తాఁ బట్టాభిషిక్తుఁడగును;

గీ. యజ్ఞము లొనర్చి మఱి తీర్థయాత్రలాచ
రించిద్వీపంబులేడు సాధించి యేలు;
నిదియు గోప్యంబు; నీకు నే నెఱుకపఱచి
తిని; మహీవర యొరులకుఁ దెలియనీకు.

శివుని- క. ఈరీతిని ముద్గలముని
శ్రీరాముని భావిచరిత చెప్పిన విని యా
గౌరీ! దశరథుఁడు నను
సాష్టాంగము లర్పించి పలికెఁ బ్రసన్నుఁడగు మునితోన్.

కీర్తన. శంకరాభరణము: అట (పింగళాయి) వ.ల.

సన్మునీంద్ర, సంతసమాయెను ॥సన్ము॥ మన్మనోభీష్టము మానుగఁ దీర్చితి ॥సన్ము॥ రాముఁడు హరియని భూమిజ రమ యని స్వామి తెలిపితిరి ॥స॥ జోడుగ నొడుకుఁ గోడలుగా నను గూడఁగ నేటికి ॥స॥ శ్రీకరమోక్షపురీపతికృపతో నాకథఁ దెల్పవె ॥సన్ము॥

వ. నాపూర్వవృత్తాంతము దయాంతఃకరణముతోఁ గొంత సెలవిండని ప్రార్థింప ముద్గలుం డానందభరితుండై.

మ. ధరణీనాయక, సహ్యపర్వతము చెంతన్ పొంతగా నొక్కక్షేత్ర
కరవీరం బన నొప్పు, నందుఁ గపిలీలన్ ధర్మదత్తాఖ్యుఁడౌ,
సురుఁడొక్కరుఁడు గలండు: సద్గుణుఁడు సుశ్లోకుండు సద్ధర్ముఁడున్,
హరిసేవాపరతంత్రుఁడై మెలఁగు నిత్యాత్మ సంతుష్టితోన్.

వ. ద్వాదశాక్షరవిద్యాపరాయణుండై భార్యాద్వయముతోఁ గూడి యతిథిపూజ యొనర్చుచునుండు, వాఁ డొకపరి—

తో. భాసుర కార్తికమాసంబున హరివాసరమున గుఱియుంచి
గఁ దానుపవాసనియతిమై వాసుదేవు నర్చించి॥రామ॥

సం-వ. రాత్రి జాగరణకొఱకు హరిమందిరమునకు నరుగుచుండ
స్రమధ్యంబున——

సీ. వెడఁదశరీరంబు విన్నుమున్నుననంటి,
కాటుకకొండతో దీటుగాఁగ,
దీర్ఘనిశ్వాసంబు ఘుర్ఘురస్వనమును,
దెగువభీమంబుగ దిశలఁ బర్వ,
రక్తలోచనముల రగులుపిస్ఫులింగంబు,
లలప్రళయజ్వాల ననుకరింప,
లంబజిహ్వాగ్రంబు జుంబించు వక్రదం
ష్ట్రిలు వరాహంబులకోఁ జెలిమిసేయఁ
. గడుదిగంబరమై పైకి గవయు శుష్క-
దేహనొకరక్కసిని గాంచి ద్విజవరుండు
దనువు గంపింప నొక కొంత తడవు భీత
చిత్తుఁడైయందు నిలిచి యోజింపఁ దొడఁగె.

కీర్తన-కదంబరాగము, ఆది(ఇంతపాప మెన్నడైన)వలె

ఏమి యీవికారరూప మిటుల నెదుట దోప, స్వామికేమిలోప
లిపినానో। తలఁప॥ నేమి యీ॥ ఎన్నిసారు లిటు రాలేదు!
డిచటలేదు! చిన్నరూపుగాదు! పై కొన్న దవలబోదు! ॥యేమి॥
గుండహరిని గొలువఁ బోవుచుండతులువ రాక్షసిటుల నిలువ,
డిఁకేమి తోఁచెను!॥యేమి॥

వ. ఆపన్నివారణుండగు హరియుండ భయఁపడనేలయని నిశ్చ
) వాసుదేవద్వాదశాక్షరి జపించి తులసీదళయుక్తం బగు నుద
దాసిపైఁ జల్లిన,——

తో. భాసుర కార్తికమాసంబున హరివాసరమున గుడియుంచి
గఁ దా నుపవాసనియతిమై వాసుదేవు నర్చించి॥రామ॥

సం-వ. రాత్రి జాగరణకొఱకు హరిమందిరమునకు నరుగుచుండ
న్నమధ్యంబున——

సీ. వెడఁదశరీరంబు విన్ను మన్నునకంటి,
కాటుకకొండతో దీటుగాఁగ,
దీర్ఘనిశ్వాసంబు ఘుర్ఘురస్వనమును,
దెగువ భీమంబుగ దిశలఁ బర్వ,
రక్తలోచనముల రగులువిస్ఫులికణంబు,
లలప్రళయజ్వాల ననుకరింప,
లంబజిహ్వాగ్రంబు జుంబించు వక్రదం
ష్ట్రిలు వరాహంబులకోఁ జెలిమిసేయఁ

. గడుదిగంబరమై పైకి గవయు శువక్ర
దేహనొకరక్రసిని గాంచి ద్విజవరుండు
దనువు గంపింప నొక కొంత తడవు భీత
చిత్తుఁడైయందు నిలిచి యోజింపఁ దొడఁగె.

కీర్తన-కదంబరాగము, ఆది(ఇంతపాప మెన్నడైన)వలె

ఏమి యీవికారరూప మిటుల నెదుట దోప, స్వామికేమిలోప
లిపినానో। తలఁప॥ నేమి యీ॥ ఎన్నిసారు లిటు రాలేదు!
డిచటలేదు! చిన్నిరూపుగాదు! పై కొన్న దవలబోదు! ॥యేమి॥
గుండహరిని గొలువఁ బోవుచుండతులువ రాక్షసిటుల నిలువ,
దిఁకేమి తోఁచెను!॥యేమి॥

వ. ఆపన్నివారణుండగు హరియుండ భయంపడనేలయని నిశ్చ
) వాసుదేవద్వాదశాక్షరి జపించి తులసీదళయుక్తం బగు నుద
దాసిపైఁ జల్లిన,——

సం వా-సీ. భి-చెప్పినరీతిగ జేయు వే మదినీవు?
కల-చెప్పి చేయింప నీచేత నౌనె!
భి-ముందుగాఁ దిని పండుకొందు వటే కొమ్మ!
కల-నీయాజ్ఞ నా మీఁద నెఱపఁగలవె!
భి-దేవపూజయు వైశ్వదేవ మెట్లగునింక?
కల-వేఱుపాకంబుఁ గావించుకొనుము
భి-నే వండుకొను నెడ నీ వుండ ఫలమేమి?
కల-నాయింట నుండుట నాకుఁ దగదె!
భి-ఎంత తెగువరి వైతివే యిందువదన!
కల-నీకు లోఁబడుదాననే నిశ్చయముగ!
భి-మారువల్కిన శిక్షింతు మగువ నేఁడు.
కల-కూపమునఁ గూలి ప్రాణంబు గోలుపోనె!

కల-వ. నానామంబు సార్థకంబగునట్లు వితండము లాడుచుఁ బ్రవర్తించుచుండ నపకీర్తిలోఁబడి యతండు బహుకాలంబు గడపి విసిగి యొకనాఁడు తనప్రియమిత్రునింజేరి,—

కీర్తన - ఆదితాళము: (రారాశుభాంగ) వలె.)

విన్నావె మిత్రా యీవేళ నాచరిత్ర ॥విన్నా॥ వినుటకుఁ జిత్ర మీవేళ నాచరిత్ర ॥విన్నా॥ ఇంటిలో పోరహా! యింతింత యః రాదు! కంటకమాయె! వేగమె! నాచరిత్ర ॥విన్నా॥ చెప్పినరీతిగఁ జేయదు పెండ్లాము! తిప్పలబెట్టు! నీ తీరు నాచరిత్ర ॥విన్నా॥ మోక్ష గుండేశునిసాక్షి నాతోఁ బ్రతికక్షగఁ జేయు వేగమె నాచరిత్ర ॥విన్నా॥

వ. ఇహపరసౌఖ్యంబులకు నాలవాలము దార యను కారణంబున నోరిచి యెంతబోధించినను భస్మహుతమువలె వ్యర్థమగుచున్నయది. దీనికే దైన యుక్తిచెప్పుము సఖా! అని వేడిన—

సఖుఁడు:-క. క్రమముగఁ బని చెప్పిన న
క్రమముగ! దా నాచరించుఁ గావుననీ వ
క్రమముగఁ జెప్పుము తా నది
క్రమముగఁ గావించునదియు గార్యముకు పొమ్మా.

వ. ఈయుపాయంబున కచ్చెరువొంది భిక్షుండు వెంటనే గేహము నకువచ్చి యువిద పరీక్షింపఁగోరి,—

దంపతుల వివాదము-మానినీవృత్తము.

భి. మానిని, నాప్రియమిత్రుఁడు ధూర్తుఁడు; మానుగ విందు కుఁ బిల్వకుమా! నేనును నాతనిఁ బిల్వను నావుఁడు—

కల. నేరవు జ్ఞానవిహీన, ధరన్ వానిసమానుఁడు లేఁడు; కృతఘ్నుఁడ; వాపరమాప్తుని దూరెదవా! మానుగ నేఁ జనివిందుకుఁ బిల్తుసుమా నలదన్నను మానుదునా!

వ. ఇట్లుపలికి యతనిఁ దోడితెచ్చి మృష్టాన్నతృప్తునిం జేసి పంపితి. అది మొదలు నిషేధోక్తు లాజ్ఞాపించుచు సంసారంబు నెఱవేర్చుకొనుచుండి యొకనాఁడు—

సంవాద-కీర్తన-అటతాళము: (రాము నంపిన) వలె.

భి-ఇద్దినము నాతండ్రిదిది తద్దినము వినగదె! ముద్దుగుమ్మ, నెర వేర్పవద్దు మన మిద్దఱము ॥ఇది॥

కల-అద్దిరా! యిదేమి యబ్బతద్దినము మానుదుర! బుద్ధిలే దూరకుండు! పెద్ద లిది మెచ్చెదర ॥అద్ది॥

భి-మాటికి నే పేటఁ బెట్టనేటికి కిది బోటి! విను, కూటికై పితరు లిచ్చోటి కరుదెంచెదరె ॥ఇద్ది॥

కల-ఏటి కొడుకవునీవు! చేటులకు మూల మిది! సాటివారు వెలివేయరె! టాటోటుమాటలు చాలు॥ అద్ది॥

భి-ఆక్షేపణలేకయుండ దీక్షగ నే నొక్కనికిఁ గుక్షి కింతకూడు బెట్టి యీక్షణమె పంపెదను॥ ఇద్ది॥

కల-వీక్షగుండ శ్రౌతపదసాక్షిగను శాస్త్రవిధి లక్షింపక యిచ్ఛాగతి నీక్షితిఁ జరించెదవె॥ అద్దిర॥

వ. ఇట్లు భర్తను ధిక్కరించి తత్క్షణమపోయి పదునెనిమిది మంది భోక్తలను నియమించి గృహాదులు శుద్ధిచేసి సమస్తశాక సూప భక్ష్యాన్నములు సిద్ధపఱిచి భోక్తలఁ దోడి తెచ్చి శుద్ధాసనాసీనులఁ జేసి యర్చింపు మన.

భిక్షుండు-నాకుశరీరము జబ్బుపడినది. స్నానము మానుదునా?
కల-ఇంతదురాచారుఁడవా! స్నానముమానిన వృథా శ్రాద్ధముకాదా?

భిక్షు-(స్నానముచేసి వచ్చి యథావిధి నర్చించి)

సంవాదము-ఉత్సాహవృత్తము.

భి- అందఱుఁ భుజించుదనుక నాగ లేవు భామినీ
ముందు నారగించి, పిదప భోక్తలకుఁ బెట్టుమా !
కల- మందమతివి ధర్మశాస్త్రమతమునీకుఁ దెలియదా !
ఇందఱిఁ భుజింపఁజేసి యేను బిదప దినియెదఁ.

వ. ఇట్లపసవ్యంబుగఁ జెప్పినపనులెల్ల సవ్యంబుగ నాచరించు చుంటి. అప్పుడు బిండప్రదానంబుతోఁ గూడ శ్రాద్ధంబు నెఱవేర్చి—

సంవాదము-మత్తకోకిల.

భి-ఈదినం బుపవాస ముండెద నింతి నే భుజియింపనా! మోద మంది భుజించు మిప్పుడు మూఁడుజాములు మీఱెనా !

కల-వాదమా ! యిది పైతృకం బుపవాసహేతువు గాదు మర్యాదగఁ దిను మంచుఁ బెట్టితి; నారగించెను నాతఁడుఁ.

వ. అటుపిమ్మటఁ బ్రిమాఁడంబున—.

తో. ఈపిండంబుల నిపుడుగంగలో నింతి వైచి రమ్మనఁగఁ,
బాప మనక మలకూపములో నవి పడవైచితి నావెనుక॥ రామ॥

వ. ఆ యకృత్యంబున నసూయనొందియు నది లోపల నడంచికొని,

క. మలకూపంబుననుంచుము;
జలములలో, వేయఁ దగదు సతియన, మలిన
స్థలమందు నుండనీయక
తలగించి జలంబులందుఁ దప్పక యిడితిన్.

వ. అట్టి విపరీతకృత్యంబునకు నోర్వలేక యలుకరెట్టింప భిక్షుండు.

కీర్తన-కేదారగౌళ ఆదితాళము (ఇంతరంసం.) వలె.

ఎంతగయ్యాళివే నీవు! నా శాంతముఁ బోఁద్రోచినావు; కుంత ముందూరిచి గొంతుసింపి గుంతలోఁద్రొతునా దోషకారీ! హాంతకారీ! తంత్రకారీ! యంతమొందింతు మర్దింతు నొంతు నెంత॥ దీక్షతో నా యిల్లు సేరి ప్రతికక్షఁ బూనితి నోరా! మోతుకుండేశుని సాక్షిగాను శిక్ష గావింతును జిక్కబట్టి, రక్షపెట్టి రాతఁగొట్టి భిక్షుకుఁ బంపింతు నీక్షణమున॥ నెంత॥

వ. కఠోరంబుగాఁ బలికి నన్నుఁద్యజించి కులశీలసుగుణంబులుగల యొకకన్నియను బెండ్లియాడిన నేను రోషించి విషపానంబున నసువులు విడిచితి; అప్పుడు:—

కల-తో. దండధరుని దూతలువచ్చిరి యుద్దండపరాక్రమ మొప్పఁ;
జండశాసనము సలుపుచుఁ గొనిచని శమనునిసన్నిధి నిలుప॥ రా॥

చ. శమనుఁడు చిత్రగుప్తుఁగని చక్కఁగ నీబిడ చేసినట్టి క
ర్మములు విమర్శచేసి వివరంబుగఁ దెల్పుము నాఁగ నాతఁ డా
క్రమము గణించి దేవర! నిరంతర మీచెలి పాపకృత్యముల్
బ్రిమదముతో నొనర్చె; నిది బంధురశిక్షకుఁ బాత్రురాలగున్.

చిత్రి- సీ. ఇష్టాన్నమును భర్తకీయక తినె గాన,
వల్లు! నీజన్మంబు వడసి స్వసుల
భక్షణ యగు నిజభర్తతో ద్వేషించి
కలహించె నిత్యంబుగాన, నడవి
పందియై స్వసులము భక్షించుచుండును
బాక భాండమునుండి భర్తసూడ
కుండ ముందుగఁ దిని యుండెనుగావున
బిల్లియై తనుఁగన్న పిల్లలఁదినుఁ;
గీ. నధిపుసాధింప నాత్మహత్య యొనరించెఁ
గాన, బ్రేతశరీరంబు పూని ముందు
ననుభవించి యనంతర మవని మూఁడు
తనువు లెత్తఁగఁదగు భానుతనయ! యిపుడు.

చిత్రి-తో. ప్రేతశరీరోపేత యగుచు మరుభూతలమున నుండు
టకుఁ, బ్రీతిగ నాజ్ఞాపించి పంపుఁ డిదె దూతలవెంబడి నటకు ॥ రా॥

వ. ఇది క్రమమైన శిక్షయని చిత్రగుప్తుఁడు పలికిన విని
యముండు నిజభటుల కాజ్ఞాపించిన—

కల- ఉ. దూతలు నన్నుఁ దెచ్చి పగతో మరుభూమిని జేర్చి యిచ్చటన్
ప్రేతశరీర మిచ్చి విడిపించిరి; పంచదశాబ్దముల్ సనెన్!
జేతము క్షుత్పిపాసలఁ గృశింపఁగ దాళఁగలేక నేను గృ
ష్ణాతటమందుఁ జేరఁ గని నన్నట నుండఁగనీక క్రమ్మఱన్.—

వ. హరిహరదూతలు గొని తెచ్చి యీనిర్జలప్రదేశమున వీడిరి.

కీర్తన-తోడి: ఆదితాళము. (వినవే యొకమనవి) వలె.

ధరణీసురతిలక, తత్ప్రవృత్తి యిఁకనే తెల్పి యుందు॥ ధర॥
తరము గాదిఁకను భరియించుటకును! అతిగె బలమాతఁ। దనరె బలు
చింత ॥ధర॥ అలసితి గడు దాహమునన్। వ్యాకులము గలిగె నాకలి

కిక్ నిలువ వశముగాదు। నిజముగను నాదు కలుష మడంచితి; కరు
గాచితి॥ధరణి॥ అయ్యో! ముందు త్రివిధ యోనులను బుట్టుయోగవ
ధరకుల్లఁగ మెల్లఁగ నల్లనఁజేయుము ॥ధరణి॥ క్షితిఁ బురాకృతసు
తంబు హత మొనరించితివి; ధృతపుణ్యాయతివి ॥ధర॥ వెలయఁ ।
బలముగల తను మహిమను దెలియ నెవరితరము ॥ధర॥ జగన్ను
తైన మోక్షగుండహరికరుణ వడసిన ॥ధర॥

వ. నే నెంతదురంత పాపములు సేసి యింతవంతపాలై
భవద్దయాంతఃకరణమున నాకొఅంతలు దీరె తనుకసాధ్యం బేదియు
నన్నుఁ గడఁదేర్పవలయును. దీనదయాపరా ! యని వేడిన విప్రుండ

సీ. నీవు సేసినపాపనికరంబులెల్లను
నిర్మూలమయ్యెను నేటితోడఁ;
బ్రేతత్వమును బాసి పిమ్మట యోనిత్ర
యంబు నొందఁగఁ జాలనని విచార,
పడెదవు నీకు నపాయంబులేని యు
పాయంబుఁ గంటిని భయపడకుము
జన్మాదిగా నేను సలిపిన కార్తీక
వ్రతఫలంబున నర్ధభాగ మిపుడు
గీ. ధారవోసితి గొనుమని ద్వాదశాక్ష
రమును జపియించి తులసియుతముగ జలము
పణియం దుంపఁ బ్రేతరూపం బడంగి,
విమలలావణ్య యగునొక వెలఁది యయ్యె.

వ. అంత నాయింతి తేజోభిరాముయై ధర్మదత్తునకుఁ బ్రణమిల్లి

స్రగ్విణి.
నీప్రసాదంబునన్ నేను ధన్యాత్మనై,
సుప్రభాయుక్తమౌ సుందరాకారమున్,

విప్రచూడామణి, వేగ గైకొంటి నా
నాప్రకారంబులం నాకు మే లయ్యెడిన్.

వ. ఇట్లనుచుండునంతలో దేదీప్యమాన మగు నొకవిమానము గొని విష్ణుదూత లరుదెంచినఁ గని, ధర్మదత్తుండు వారికి సాష్టాంగనమస్కారంబు లర్పించి,

ధర్మ-తో: ఈ విమానమును నెవరికొఱకు మీ రిచటికిఁ దెచ్చితి రిపుడు ? ఆవైనము నా కాన తియ్యు డని యడిగినంత వా రపుడు ॥రామ॥

విష్ణుదూతల కీర్తన. కమాస్: జుల్వ- (నేరమేలజాల) వలె.

నేలవేలుపా వచింతు మాలకింపుమా ! మేలుగ భువన మేలెడు వనమాలిబహిర్ద్వారపాలురము మేము ॥నేల॥ ప్రేతరూపంబున నీ తెరవున నున్న పాతకురాలిని దే నీతపోబలము నాతిని జేసితి; వాతరుణియు పునీతురా లయ్యెను॥ నేల॥ శ్రీమోక్షగుండేసుఁడా మాధవుండు దా వైమానికము బంపెను; భామలతో నీవు నీమానినీమణి యామేటిపుష్పక మెక్కుడు పోదము ॥నేల॥

ఉ. చిన్నటినుండి శ్రీహరికిఁ బ్రీతిగఁ గార్తికమాస సువ్రతం
బెన్నఁగఁ జేసినావు; జపియించితి వెప్పుడు ద్వాదశాక్షరిన్;
బన్నుగ జాగరంబు నుపవాసములున్ జరిగించినావు; నీ
కన్న ఘనుం డెవండు! త్రిజగంబుల భూసురవంశ శేఖరా!

గీ. అట్టిపుణ్యంబునందు నర్ధాంశ మిపుడు
దాన మొసఁగితి నీమెకుఁ; దానఁ జేసి
ద్విగుణ మయ్యెను బుణ్యంబు; ద్విజవరేణ్య,
విష్ణుమూర్తికి నది మహాప్రీతి యయ్యె.

క. సుకృతార్థంబును గొనుటను
సకలాఘంబులకుఁ బాసిసద్గుణఖనియై

యకలంకరూపతేజము,
లకు బానక మయ్యె నీకు లావణ్యనిధీ!

వ. ఈకారణంబున మీకు విష్ణుసాయుజ్యంబు గలిగె; భక్తపరాధీనుండగు వైకుంఠుని దయారసం బపారంబు, వినుము:

సీ. హరిని నారాధింప నౌత్తానపాదికి
దారకామండలస్థాయిదొరకె;
గ్రాహగృహీతుడై గజరాజు ప్రార్థింప
గ్రాహంబు దునిమినాగమును గాచె;
హరిచక్రమునఁ గూలినట్టి యాగ్రాహంబు
విజయుఁడై జనియించె; గజము జయుఁడు
నాఁ బుట్టె నిరువురు నారాయణునిపార్శ్వ
చరులైరివారలవ్వ రుసనేమ

గీ. విష్ణుఁ గొల్చుచు నుండు మా విష్ణునాజ్ఞ
మిమ్ముఁ గొనిపోవ నీవిమానమ్ము వెంట
వచ్చినాము హరిప్రభావమునఁ గాదెఁ
మాకుఁ జెడిపోనిపదవి సంభావ్య మగుట.

విరూ. కీర్తన-కాఫీ: ఆది. (ఆనతిమ్మ) వలె.

ఆనందాబ్ధిలోన దోఁగుచు గదలుఁ డిపుడు॥ఆనం॥ మేనుపొంగగాను నీవిమానమున మఱి యెక్కుడు॥ ఆనం॥ నారాయణునిఁ జేరి చెదము; మీ రా ఘనుని కారుణ్యమునుగోరి నిర్విచారసుఖము లాకరూథముగ ననుభవింపు॥ డానం॥ దీక్ష పుణ్యము క్షీణింప నాక్షణంబునను మోక్షగుండ సంరక్షునిపనుపున నీక్ష్మాతలి కరుదెంతురు॥ఆనం॥

ఆ. ధర్మదత్త నీవు దశరథుఁ డనుపేరఁ
బూర్వకాలమునందుఁ బుట్టఁగలవు;
నీ సతీమణులును గౌసల్యయు సుమిత్ర
యనఁగ బుట్టి భార్యలగుదు రపుడు.

క. జగతీసుర, నీ సుకృతము
నగణ్యముం గొనినట్టి కలనా జనియించును వై
దగ; నేను నీకు మూఁడవ
మగువ నగుదున్; భావి వర్తమాన మిది సుమీ!

గీ. దేవతాప్రార్థనమున శ్రీదేవివిభుఁడు
రాముఁ డను నీకు నుదయించి, రావణాది
దనుజులను గూల్చి, ధర్మసంస్థాపనంబు
సేసి, రాజ్యంబు పాలించుఁ జిత్త మలర.

సీ. మాధవప్రీత్యర్థమాఘమాసంబుల
నుదయంబునను స్నాన మొనరఁ జేసి;
ఏకాదశీవ్రతములు మానకొనర్చితి,
బృందావనము వేసి పెంచి తరసి
బ్రాహ్మణులను మంచి వైష్ణవులను గొప్ప
లను భుజియించితి ననుదినంబు;
మదనాస్త్రంగంబులు మానియోగితిని
జన్మపవిత్రంబుగాఁ జరిపినాను

గీ. గాన విష్ణుండు ప్రీతుండు గాకయున్నె?
నీకు సాయుజ్య మీకున్నె నిన్నుఁ గనుట
చేత మేమును ధన్యులమైతిమిహాహా
హాయని దర్శింపఁ బోదము సరగ నమ్మ.

సం వ. అని పలికి జయవిజయులు వారిని విమానారూఢులఁ జేసికొని దేవసుందర్యగానంబులు వినఁగిని వెలుంగఁ దక్షిణంబున వైకుంఠపురంబున విష్ణుసన్నిధిని జేర్చిరి.

ముద్ద. కీర్తన - భైరవి: ఆదితాళము, (దుర్యోధనా) వరు.

ధాత్రీశ్వరా! దశరథనామ॥ ధా॥ ధర్మదత్తుఁ డెంతయు వింత గను॥ ధాత్రీ॥ గోత్రధరుని గురురూపము నేత్రములఁ గని నివ్వెఱగంది॥

ధాత్రీ॥ మిత్రకులజసుపవిత్రశౌరిపుర చిత్రములను వీక్షించుచు, సుజన
స్తోత్రములకుఁ దాఁ బాత్రుఁడగుచుఁ, గడుమైత్రిని జిరకాలమువసించి
నాఁడచట॥ ధాత్రీ॥ నిర్మలినంబగు నిజకృతిపుణ్యసుకర్మ మడఁగినంతట
నందుండక ధర్మదత్తుఁ డీపుడమిని దశరథవర్మ యనఁగ నవతరించె; నెవ
రన నీవ సుమీ॥ ధాత్రీ॥ అతనిభార్య లిరువురు కౌసల్యాసతి సుమిత్రలై;
రిపుడు కలహ యను సతివ కైక యన నలరెను మువ్వురు: క్షితివర
సతులై చెలఁగిరి నీకును నిశ్చయము॥ ధాత్రీ॥ శ్రీమిాఱఁగ శ్రీమోక్ష
గుండ హరిచాప శంఖచక్రములు గ్రహుముగను: రామ లక్ష్మణ భరత
శత్రుఘ్న సునామములు నీకుఁ గుమారులైరి విను వీరె కను॥ ధాత్రీ॥

వ. జన్మాంతరసుకృతపరిపాకవిశేషంబున నిన్ను ధన్యునింజేయం
గోరి యీ జన్మంబున భగవంతుండు నాల్గురూపంబుల నీయం దవత
రించె. ఈతని కతంబున నీకు విష్ణుసాయుజ్యంబు గలుగు. నిశ్చయము.

క. నీ వడిగిన స్వచరిత్రము
నే వినిపించితిని; ధారుణీవర యింకన్
దేవులతోఁ బుత్రులతో
వేవేగ నయోధ్య సేరి విశ్రాంతిమెయిన్.

వ. నిజరాజ్యపాలనంబు సేయుచు సుఖంబున నుండు మని యా
శీర్వదించిన, దశరథుండుఁ గళత్ర-పుత్రసహితంబుగ మునీంద్రున కనేక
ప్రణామంబు లాచరించి వారిని వీడ్కొని, యనంతరం బాపార్వతీ,—

శివుడు-తో: వందిమాగధులు బృందములై తను ముందరఁ
బొగడుచు నడువ, దుందుభిలోనగు తూర్యరావములు సందడి యలరఁగ
మొఱయ॥ రామ॥

వ. నిజయానంబుల నారోహించి రెండు మూఁడు దినంబులకు
నిజరాజధానియగు నయోధ్యకుఁ జేరి యానందమున నగరు ప్రవే
శించిరి. అంత దశరథుండు కొలువుండి సభికులు విన భరతున కిట్లని యె:

కీర్తన–జంఝూటి–ఆదితాళము.

పా మిమ్మకఁ గేకయభూపతిపురికిని నెమ్మదిఁ బోదలఁగ భరతా॥పా॥ నెమ్మదిని నిన్నిపుడు రమ్మని మీమేనమామ సమ్మతమునఁ బిలువ వచ్చె॥పా॥ తాతకు నవ్వకు నిరతము ప్రీతిని దండము పెట్టుముభరతా॥పా॥ మాతులుని మది గోంటవు నీతోఁగూడ శత్రుఘ్నుని ఖ్యాతిగాను బిలచుకొని॥పా॥ కోరినచదువులు నేరుచుకొను మచ్చట నీవు కొదవల నుంపక ॥పా॥ పౌరులను భక్తిగను ధారుణిని మోక్షగుండధాముని నమ్ముచు వెడలి ॥పా॥

అంత— క. భరతుఁడు జనకుని యాజ్ఞను
సరగున శిరమున వహించి శత్రుఘ్నునితో
బరువడి గేకయ రాట్పురి
కరిగె నిజబంధు దర్శనార్థముగాఁగన్.

కాండాంతతోహర. అని తొళ్ళూరి నారాయణకవి రామాయణమును హరికథను ఘనముగఁ జెప్పెను గద యా దిది బాలకాండము చెలుకును సుధను॥ రా॥

ఇది వినువారల కిహసౌఖ్యంబులు గొదవలేక చేకుఱును; ముదమునఁ దుదకును ముక్తి లభించును మోక్షగుండహరికృపను॥ రామా॥

క. నాచేత నయినకొలఁదిని
జూచి రచించితిని దీని; సుజనులు నెరసుల్
దోఁచినయెడ దిద్దుదు రని
నాచిత్తములోన నమ్మినా ననయంబున్.

శ్రీమోక్షగుండ రామాయణమునందలి బాలకాండము.

సమాప్తము.

శ్రీరామచంద్ర గురు పరబ్రహ్మణేనమః

అవిఘ్నమస్తు.

శ్రీమోక్షగుండరామాయణము

హరికథ.

అయోధ్యాకాండము.

క. శ్రీరాముడు జానకితోఁ
నారూఢిగఁ గలసి మెలసి యంతఃపురిలోఁ
గూరిమిని నున్న వేళను
నారదుఁ డరుదెంచె దర్శనము జేసికొనఁగ.

కీర్తన-కళ్యాణి-ఆదితాళము.

సీతాధిప కరుణాసాగరా॥ సీతా॥
ఆధారాది షడబ్జసమన్విత బోధరూప గుణభూషణా-గుణభూ॥సీతా॥
శుద్ధస్ఫటికవిశోభితచిన్మయ సిద్ధయోగి హృద్గోచరా ॥సీ॥
వ్యష్టిసమష్టిమయప్రపంచఘన సృష్టిస్థితిలయకారణా॥ సీ॥
రాక్షసహర నారాయణకవినుత మోక్షగుండపరిపాలకా॥ సీ॥

తో: అరుదెంచిన యాసురముని కెదురుగ; దరుణితోడఁ దా నరగి, సరగున రఘుపతి సాష్టాంగనమస్కారము లిడియెను జెలఁగి ॥రామ॥

మునినాయక మాబోఁటిగృహస్థుల కనయంబును మీవంటి ఘనులదర్శనము గలుగుటదుర్లభ, మనఘుఁడ నైతిని మంటి॥ రామ॥

వ. అనిన నారదుఁ డిట్లనియె:

కీర్తన-ఫరజు రాగము.

నీమాయను దాటఁగ నేర్తునా రామ॥నీ॥
ఏమాత్రము నీ యెరుక లేకయ సామాన్యముగను సర్వేశా హరి॥నీమా॥
నీవు హరివి, శ్రీదేవియ జానకి; దేవ, నీకృపచేఁ దెలిసితి రామ॥నీ॥
సకలపురుషరూపకుఁడవు నీవే! సకలయువతులీజనకజ; రామ॥ నీ॥
భువిని మోక్షగుండధవ నారాయణకవినుత, సాధుల గావగదే రామ॥నీ॥

గీ. రాజ్యభారంబు దశరథరాజ నీకు
నీయఁ దలఁచెను దాని నీ వియ్యకొనిన
రావణాదినిశాటవర్గముల ద్రుంచి
మమ్ము రక్షించు టెన్నఁడు మదనజనక !

వ. అనిన శ్రీరామచంద్రుఁడు నారదున కిట్లనియె:

కీర్తన-ఆదితాళము.

దేవ మునీశ్వర దెల్పెదను నా వాక్యంబులు నమ్మవిను! రావణాది దుర్మార్గుల ద్రుంచి సురావళిఁ బ్రోచుట కరుదెంచెదనే ॥దేవ॥ దండకాటవిని దాపసవృత్తిని నుండెద బహునాళ్లిం డ్లచట; నుండుఁగ సీతా మిషమున ఖలులను ఖండించెద మోక్షగుండేశుడనై ॥దే॥

వ. ఈ ప్రకారంబున శ్రీరామచంద్రుని రావణవధార్థము చనుమని ప్రేరేపించి ముమ్మారుమనమస్కరించి రాముని సెలవు పొంది నారదుండు యథేచ్ఛఁ జనియె. అంత దశరథమహారాజు రాజ్యపాలనంబు చేయుచు గొలువు కూటంబున బరివేష్టించియున్న సభ్యులఁ గని యిట్లనియె.

కీర్తన-అటతాళము-కాఫీరాగము.

విను డిది సభవారు విన్నప మొక్కటి ఘనముగ మదిసితి మనమున రోసితి పనిఁబూని రాజ్యముఁ బాలింప జాలను; గనుక రామునకును గట్టుదు బట్టము ॥విను॥ మీ కిది సమ్మతమే కద దీనికి జేకొని

సర్వము సిద్ధము సేయుదు మాకులమున గల మర్యాద యగు నిది; యాకరుణాంబుధి యగ్రజు డర్హుండు ॥విను॥ భరత శత్రుఘ్నులు పర గంగ లే రిట నరిగిరి మాతుల పురమును జేరంగ ధరను నారాయణ దాసనుతుం డగు వరమని మోక్షగుండహరిని దలంచుచు ॥వినుండిది॥

తో. వదలక దశరథువాక్యంబును సభవారలు దా నూలించి, సదమలమనుతులయి సంతోషించుచుం బిదప ననిరి యోజించి ॥రామ॥

కల్యాణి-ఆదితాళము.

ఇది ఘనకార్యము భూవరా! మా ॥కిది॥ ఎదలోపల నీ వెంచిన కార్యము ముదమున జేయుము చాలు ॥ఇది॥ మేలుగ ద్రిభువన మేలేడు నేతకు నీలోకము నేలు టెంత ॥ఇది॥ మోక్షగుండ రామమూర్తిని మా కధ్యక్షుని జేయుము రాజ ॥ఇది॥

వ. అనిన,

దశ-తోహర: అప్పుడు దశరథుం డావసిష్ఠుం గని 'యనూర్యా, కులగురువర్యా! ఇప్పుడు రాముని కిది యెఱిగింపంగ నేగుడు సద్గుణ ధుర్యా॥రామ॥

క. అనుడు, వసిష్ఠుండు రాముని
గన నేగినవారిరాకం గని రాముం డెదు
ర్కొని, కాళ్ళు గడిగి తజ్జల
మును శిరమునం జల్లుకొనియె ముదితయుం డానుడ్.

వ. ఇట్లు కులగురువునుదోడితెచ్చి రత్నపీఠంబుపయిం గూర్చుండం జేసి పూజించి కరకమలంబులు ముకుళించి రాముండిట్లనియె.

అటతాళం (నమిలాం) వలె.

మాకు శుభంబు మీ రాక కేవలమును శ్రీకరమై యున్నది, ధీరవర॥మా॥ ప్రాకటముగ గృహపావన మాయెను. మాకుల మిదె పాదలె ॥ధీర॥తమపాదాంబువు చాల్చుటకతన సార్థకమాయె నాజన్మము

॥ధీర॥ అవిరళమోక్షకుండాధీశు గొల్చు మీ రనఘులు ధన్యాత్ములు ధీరవరా॥ మా॥

సం-తో. ఇనకుల వర్యుండీరీతిగ నన విని వసిష్ఠమునివరుండు మనమున నలరుచు మాబోంట్లను నీవు మా య లం బె ట్టె ద వెపుడు॥ రామ॥

నీపదజలమును నెత్తిని దాల్చెను నీలగళుండు ప్రియమునను; నీపదజలమున నీరజభవుండు పునీతుండయ్యె గ్రిమమునను ॥రామ॥

ఇటుల నుపదేశించుటగాదే యిలలోంగల జనులకును బటుతర సాక్షివి పరమాత్ముండ వను ప్రజ్ఞగలదు మీదయను ॥రామ॥

వశి-జంఝూటి-అటతాళం.

దేవదేవుండవు నీవు పుట్టినావు! రావణవధకు శ్రీరామా! రామా! వేవేగ మీసేవ గావింప నీదూష్యజీవనముంచుంటి నీవలకు ॥దేవ॥

అగుణుండ వగు నీవు సగుణుండవై యుందు భగవంతుండనంగను బ్రబలితివీ; తగ నిన్నుం గనుంగొంటి ధన్యుండ నయితిని జగదీశ మాయలోం దగిలింపకే॥ దేవ॥

గురుగురుండవు నీవు, గురుం డని నన్ననుట కరమొప్పు నా భాగ్యగరిమగాదే! నరపాల, తాళ్ళూరి నారాయణార్చిత, వరద, మోక్షకుండవాస! రామ॥ దేవదేవుండవు॥

వ. అనిపలికిన సంతోషించి శ్రీరామచంద్రుం డిట్లనియె.

తోహర: మీ రరుదెంచిన కారణ మేమో కోరి తెలుపు మో స్వామీ! సారెకు నేశిరసావహించి యది సలుపుదు సంశయ మేమీ!

వ. అనిన వసిష్ఠుండిట్లనియె.

కీర్తన-మధ్యమావతి-రూపకము.

రఘునందన! రఘునందన! రఘునందన! రామా! రామా!
అఘసంహార, రాజ్యము నీ కర్పింపంగ నెంచె రాజు॥ రఘు॥

ముద్దియతోఁగూడ నొక్కప్రొద్దుండుము నేఁడు; రేపు ప్రొద్దున మీతండ్రిగారి యొద్దకు నేతెంచినచో ముద్దుగ నన్నియుఁ దెలుపును ॥ రఘు॥ -ఈక్షితిపరిపాలనమున కీవ యర్హుఁడగుదు వయ్యా! మోతుకుగుండ పురమందిర, సాతానూరాయణకవిరక్షక, నే వీడ్కొనియెద॥ రఘు॥

వ. అనిన,

తోహర: మంచిది మీ యనుమతమురీతి గావించెద బొం డని యనఁగ, మించినభక్తి నుతించి దశరథునిఁ గాంచ నేగి యి ట్లనెగా॥ రా॥

శ్రీమీ రంగరఘురాముని కన్నియుఁ జెప్పి వచ్చితిని రాజా! క్షేమ ముగ నభిషేకద్రవ్యముఁ గూర్పుము రవితేజా॥ రామ॥

క. అనిన నృపాలకుఁడు సుమం
త్రుని గని యటుఁ జేయు మనిన, దోడ్తో భటులన్
గని యతఁ డాజ్ఞాపించుడుఁ
జని కూర్చిరి సకలవస్తుసంభారంబుల్.

రగడ:

అంతనృపాలకు నాజ్ఞను జారులు,
వింతఁగ దెల్పఁగ విని యాపౌరులు,
చెలువుగఁ బురి శృంగారించిరి చెలఁగిరి;
నిలయంబులు పన్నీటను నలికిరి;
ముత్తెపుముగ్గులు ముదమునఁ బెట్టిరి;
చిత్తరు వలదిరి, చిలుకులుగొట్టిరి;
పలుతోరణములు బరువడి గూర్చిరి;
చలువపందిళులు చయ్యనఁ దీర్చిరి;
ఎచ్చటఁ గన వాయింతురు భేరులు;
ఎచ్చటఁ గన దీవింతురు పౌరులు;
తులగానని బహుతూర్యనాదములు

వెలసెను నంతట విపుల మోదములు;
కడువడి గాయకగణములు పాడఁగ,
గడనచేడియలు ఘనముగ నాడఁగ,
మంగళజలములు వడి దెప్పించిరి;
అంగుగ నభిషేకార్థమ్ముఁగాచిరి;
పురియెల్లెడలను బాలుపునఁ జూడఁగ,
మురియుచు జనములుముచ్చటలాడఁగ,
నాకలకలరవ మటు మందర యను
కైకదాసి చక్కఁగఁ దా వినియును,
నొక్కమేడపై కొయ్యన నెక్కియు,
గ్రక్కున నాశ్చర్యంబునఁ బొక్కియు,
రాముని దాదిని రయమునఁ గనుగొని,
భామిని యిట్లని పలికెను ఘన మని:

జంఝూటి: ఆదితాళము.

ఏమది! చెలి! నామది! కెరఁగింప వమ్మా॥ యే మది॥
భామినిరో! పట్టణము నేమిటి కలంకరించి॥ రే మది॥
కానఁగను కౌసల్య దానముల నిచ్చుచున్న॥ దే మది॥
చేడియలు నేఁ డేమొ వేడుకలు సేయుచుండి॥ రే మది॥
భామిని శ్రీమోక్షగుండస్వామి దయతోడఁ దెల్పు॥ మే మది॥

తోహర: తన్నడిగిన మందర కారాముని దాది యిటుల దా
నని యెః: బన్నుగ రాముని పట్టాభిషేకం బెన్నఁగ రే పన విని యెన్
రామ॥ తందర నొందుచు మందర కైకేయి మందిరమునకును జేరి,
కిందటి కసి దీర్చుకొన సమయ మని దండడిపడి యానారి॥ రామ॥
కేళీగృహమున డోలికమీఁదను బాలపాన్పుపై జాల లీలతోడ
పవళించియున్న యా లేమ కనియె నవలీల॥ రామ॥

కళ్యాణి: ఆదితాళము.

సరోజసమానముఖి! భరింపఁగ జాల సఖి॥ సరోజ॥

నరేశ్వరుం డరే! యరే! ధరిత్రి నెల్ల రాముఁడే భరింపఁగ వరించెఁగ బరోక్షంబునఁగ॥ సరోజ॥

ననున్ గనుంగొనుఁగ బ్రియంబునన్ విభుం డనంగ నేదినంబుఁగ ఘనంబుఁగ వినేయుండుచుఁగ॥ సరోజ॥

క్షమాధిపత్య మెల్ల నీ కుమారు డూన మోతుగుండ మాన్యుండు మీకుఁగ బ్రమోదం బిడుఁగ॥ సరోజ॥

తోహర: నీమీఁదను గడుఁ బ్రేమగలిగినఁగ నీకొడుకును, బోనాడి రామున కిచ్చునె రాజ్యము దశరథరాజు కపటి వగలాడి॥ రామ॥

వ. అనిన విని కైకాదేవి మందరను గసరివైచుచు నిట్లనియె:

దర్బారు: అటతాళము.

రామున కియ్యగ రా దటె! రాజ్యము, గోమలి! నీకింతకూ్రరత యెటు గలిగె! ॥రామున॥

ఘనముగ గౌసల్య కన్నను మిన్నగ గనుచుండు నన్నును; గడు గుణవంతుఁ డగు ॥రామున॥

ఈమేలువార్త నా కెఱింగించినందుకు బ్రేమతో ముత్యముల దామ మిచ్చెదఁ గొను ॥రామున॥

భరతున కైన నేమి! ధరమోతుగుండ రఘువరునకు నైన నేమి! యిరువు రొక్కటె నాకు ॥రామున॥

వ: అనిన మందర గటకటపడుచు నిట్లనియె:

తోహర:నీసంతోషమునీటనుగలియను!నీసుతుఁ డెక్కువగాదా! ఈసు వహింపవు ఇంతమూర్ఖమా! ఇఁక నయినను వినరాదా ॥రా॥

పీలురాగము: ఆదితాళము.

తల్లితల్లి! భరతునితల్లి! నను (గన్నతల్లి! వినుమీ తల్లి! తెలిపెద॥ తొల్లి నన్నునీతోఁ గూడ మీతల్లిదండ్రులే దాసిగ బంపిరి ॥త॥ తడయక రాముని, ధరణీజను నీకొడుకును గోడలుగొలువఁగ వలదా! ॥త॥ సవతి యంటున కౌసల్యకు లోఁబడి తివిరి దాసివై తిరుగవలదే నీవు ॥త॥ ఆక్షణమే వారిపక్ష మగును పతి మోక్షగుండవిభు సాక్షిగఁ దెలిపెద ॥త॥

తోహర: భరతుని దేశప్రభుని జేయు మని పదునాల్గేండ్లడవులకు బరువడి రాముని, బంపు మనుచు నీవరు నడుగుము! మేలు మనకు ॥రామ॥

వ. అని త్రివక్రవక్రోక్తులు విని కైక యర్ధాంగీకారంబున—

కీర్తన: ఆదితాళము.

ఏ మని యడిగెద నామనోనాథుని రాముని గాననసీమ కంపు మని ॥ఏ॥ అడిగితిబో నన్నదలింమను గాని, చెడుకార్యంబును జేయు నటే సఖి!॥ఏ॥ కైకమానస మెంతకఠినం బనుచునులోకులున్ననుకోకను బోదురా ॥ఏమ॥ సాక్షాన్నారాయణరక్షకుఁడయినట్టి మోక్షగుండేశుఁడె మోహాన రాముఁడు ॥మని॥

ద్వి: అని యిటు పలికిన నాకైకతోడ
ననియె నా మందర యతిహర్షమునను:
యువతి! దేవాసురయుద్ధంబునందుఁ
దవిలి యేతెంచియు దమకుఁ దోడ్పడఁగఁ
నింద్రుండుగోరిన, నేగెను దశర
థేంద్రుఁడు; నీ వప్డు డేగితి వెంట;
రథచీల యూడంగ రణమధ్యమందు

రథచీలగా నీకరం బుంచి లబల !
నీకు ధైర్యమునకు నృపుఁ డలరారి,
నీదుకోరికదెల్పు, నే నిత్తు రెండు
వరముల ననియె; నీ వలన నేవింటి;
మఱచితి వీవు నే మఱువంగ లేదు
ఒకదానికిని రాము నుగ్రాటవులకు
బ్రికటితంబుగఁ బంపఁ, బదునాలు గేండ్లు
మఱియొకదానికి మనభరతునకుఁ
గరుణతో బట్టంబుఁ గట్టునట్లుగను
గోరుము నీకోర్కె కొనసాగువిభుఁడు
సేరవచ్చెడు వేళఁ జెచ్చెర వచ్చె.

వ. మఱియు—

బేగడ: ఏకతాళము.

జవదాటకే చానరో నామాట ॥జ॥ ధవళాక్షి నీకోపభవనము జేరుము ॥జ॥ అలివేణి! సొమ్ము లలంకరింపకు; మలినాంబరము మానక గట్టుము ॥జ॥ క్రిందఁ బరుండుము; సుందరి! నాథుని జిందరవందర చేయుము; నామాట ॥జ। మోక్షగుండేశుని సాక్షిగ బల్కెద దీక్షతో నీకోర్కె దీరును; నామాట ॥జ॥

తోహర: అపుడు కైకదాసి యగు మందర తన కుపదేశించిన కరణి, జపలతనొందక సలుప దలఁచి కోపసదనము జేరియు దరుణి॥రా॥

భూమిపయిఁబడి పొరలుచు నుండఁగ, భూమీశ్వరు డే తెంచి, కామిని బొమ్మనఁ గానక కావలికాని నడిగె వివరించి ॥రామ॥

'కైక యేదిరా! కనబడ తే' దనఁ, 'గారణ మెఱుఁగను రాజా! ప్రికటముగ గోపభవనము చేరెను బరికింపుడు మారాజ' ॥రామ॥

క. ద్వారకుఁడు తెలుపఁగా నా
నారీమణివార్తఁ దెలిసి నరపాలుం డే

కారణమో యని పొగులుచుఁ
జేరఁగఁ జని దేహమును స్పృశించుచుఁ బలికెన్.

కీర్తన: ఆదితాళము.

ఇది యేమే! సుదతీలలామా! యిటు మళ్ళిచూడవే భామా! ॥ఇది॥
కోమలి, నీ కింత కోపము గల్గుట కేమిలోపము వచ్చె ॥నిది॥
వెలలేనిచీరలు విడిచి యీరీతిగ మలినవస్త్రము గట్ట ॥నిది॥
కొమ్మరో! రత్నపుసొమ్ముల నొల్లక నెమ్మది వగవగను ॥నిది॥
మృదుసుమతల్పము వదలి యీ నేలను సుదతి పరుండగను ॥నిది॥
శ్రీమోక్షగుండస్వామిమె సాక్షిగ నీమాట మీఱలేదే ॥యిది॥

తోహర. ఎవ రయినను నిన్నగ్గలు పలికిన వివరింపుము నాతోను। భువిఁ జెలు లయినను, బురుషు లైనను, బోరిగొంపును వ్యధ మాను॥రా॥

నినుమన్నించిన నిరుపేదల నైనను ధనికుల జేసెదను! నినుదూరినచో ధనికులయిన నిర్ధను లగునటుఁ జేసెదను ॥రా॥

రామునిసాక్షిగ రమణిరో నీతల పే మయినను నేదీర్తు; భామినిరో! నా ప్రాణము లిమ్మని పలికిన నవి యర్పింతు ॥రా॥

వ. అని దశరథుఁడు ప్రతిజ్ఞగాఁ బలికినవాక్యంబుల కలరిక న్నృత్తి చూచి తిన్నగా లేచి గద్గదస్వరంబున నిట్లనియె:

జంఝూటి- అటతాళము.

మాట దప్పకు రాజచంద్ర! కోటిసేయును నీకుగుణము భూమీంద్ర! ఘాటిగ దేవ నిశాటులయుద్ధము నాటివరద్వయ మీనాడు నెరవేర్పు ॥మాట॥ ఒకటిదానికి భరతునకు గ్రక్కున బట్టము గట్టుకొ దనకు తక్కక రెండవదానికి రాముని నిక్కడ నుంచక నిలువెళ్ళ వంపు ॥మాట॥

దండకాటవి కేఁగ మనుము; దండిగ బహునాలుగేండ్లుండు మనుము; ఖండితమిదియ నాకాంక్షిత మగు; మోక్షగుండ దేవునియాన రెండవది కోర ॥మాట॥

తోహర: పిడుగువంటి యీ నుడుగు కర్ణములఁ బడిన మాత్రమున నపుడు, గడగడ వడకుచుఁ గడువడి మూర్ఛిల్లి పడియె బుడమిపంబు నృపు ॥రామ॥ డుః కొంత కాలమునకును దెప్పిరి తన చెంతనున్న కామినినీ, యెంతయు గని తనమంతన మెఁరియగ జింతతో ననె నత్తఱిని ॥రా॥

ముఖారి-అటతాళము.

కలికీ ! యిది యేమే ! నాతో నిటు పలికి ఫలమేమే ॥ కలికీ॥

కలికి ! రాముని దండకావనములకు బంపు మటంచు నాతో నలుకకయ, కఠినాత్మురాలా। పలుక నో రెట్లాడె నీకుఁ ॥గలికి।

నిరతము బొగడుదువు రాముగుణనికర మెన్నుదువు; సరగనా కుపచారములు దా సలుపు నా కౌసల్యతోడను । సరిగ ననుచుండుదువు నీ వీవఱకు, నది యిపు డేల మఱచితి॥ కలికి॥

ధరలోఁ దాళ్ళూరినారాయణదాసు కడఁజేరి వరము లిడు శ్రీ మోక్షగుండ నివాసుఁ డెదలో మెచ్చ వలదా! భరతుఁ డిల నేలినను రఘుపతి పురములో నుండంగ దగదా॥ కలికీ యిది॥

తోహర: అని యిటు భూపతి యతినిష్ఠురములనాడిన విని యాకైక, మనమున గోపము మల్లడిగొనఁగా మగనిమాట గైకొనక ॥రామ॥

యదుకుల కాంభోజి-ఏకతాళము.

ననుఁ గారింపక చూచుచూ ! నాథా ! నాథా ! ॥నను॥
మనమున నిసుమంత నిను నమ్మగా లేమ ॥నను॥
వేళాకోళా లేలా! వేలా! మనుజాధిపాల! నను॥

పలుమాటలచే ఫలమా! యిల బొంకుల మారివి చాలు చాలు ॥నను॥

జలజాప్తాన్వయజాతుల్ దెలియ న్నవ్వుల కైనన్ గలలో బొంకరు నీ వాకులజాతుండ, జలమర్యాద దలపోయంగవలదే ॥నేఁడునను॥

'మన సొప్పింతు, బనిగావింతు, నిను మెప్పింతు, వినుమానింతు ననుచును మొదటన నవి తెలిపిన వెనుకను విన నైపక వెతజెందె దవు ॥నను॥

నాకన్న మిన్నయా కాంత లెన్న నీ కున్నవారు గా కేమి! యింక నీకా వరంబులో కైక యీను పో! కాద టంచు బోఁదో్రలరాదే! యీకపటము లిటు ఘటియించుచు ॥నను॥

నరగ మోక్షగుండేను సాక్షిగ శ్రీరామునకున్ ధర యిడి నీ దెవ్వులతో, జిరసౌఖ్యంబుల దేలు! భరతుఁడు నేనును మేనుల్ దొరగ గ; మా తరువాతన్ నిరంతరము సరాసరిగ జరించినను భరించెదరే! సరెసరే! ధరారమణ! ॥నను॥

వ. ఇట్లు కైక మాట్లాడిన కఠోరవాక్యంబులకు బదులు చెప్ప టకుఁ దోఁపక దశరథుండు మహాదుఃఖాంబుధి మునుంగుచు నా రాత్రి నాలుగుజాములు నాలుగు యుగంబులుంబోలెఁ గడపుచుండె. అంత నుదయమైన నక్కడ రామపట్టాభిషేకమందిరమున కందఱుఁ జేరిరి,

ఉ. అంతట జానకీసహితుఁ డైన రఘూద్వహుఁ డగ్నికార్య మ
త్యంతముదంబుతో సలుపునట్లుగఁ జేసి వసిష్ఠమౌని ధీ
మంతునిఁజూచి పల్కెను:'సుమంత్ర! ముహూర్తము వేళయయ్యెభూ
కాంతుఁడు రాఁడు! కారణము గన్గొని యాతనిఁ దెమ్ము వెంబడిన్.

తోహర : అంత వసిష్ఠుని, యానతిచేత సుమంత్రుఁడంతిపురి కరిగి, యింతి, 'విభుఁడు సభ కేటికి రాఁడన, నిట్లు కైక యనెఁ దిరిగి ॥రామ॥

బేహాగ్: ఆదితాళము.

వినుము మంత్రివర్యా! కనకాద్రిధైర్య! ఘనగుణధుర్య! మన రాజుచర్య ॥విను॥ రామునిమీది ప్రేమతో రాత్రి యేమియు నిద్ర యెఱుఁగకయుండె॥ విను॥ ఈవరదనుక లేవఁగలేదు; కావున నీవు గడు వడిఁబొమ్ము॥ విను॥ భూమీశుఁ జూడ భువిమోతుగుండధాముని రాముఁ దగ రమ్మనుము॥ వినుమ॥

తోహర: 'రా జదేమికారణమున బలుకడు రాజీవాక్షిరో!' యనఁగ, రాజు సెప్ప మన నే జెప్పితి నిఁక రాముని ర మ్మను మనెగా॥ రా॥

కైకే యిటుల బల్కఁగను సుమంత్రుఁడుగదిలిపోయిర ఘుపతిని, బాగ్రికటముగ గని పదముల కెఱగియుఁ బలికె నపుడు నెమ్మదిని॥ రా॥

కీర్తన: ఆదితాళము.

రామ! రమ్మిక రఘురామ! లె మ్మిక; భూమివిభుని జూడగాను బోద మింపుగ॥ రామ॥ నిన్ను బిలువగ రాజు నన్నుబంపెగా, బన్నుగ నాకైకయింట నున్నవాడుఁగా॥ రామ॥ తడవుసేయక! రాఁ దగుసుమీ యిక! బుడమి మోతుగుండదేవ, పోయి చూడఁగ॥ రా॥

వ. అని చెప్పిన,—

తోహర: అపుడు రాఘవుం డనుజ యుతంబుగ నరదము నారోహించి, విపులవేగమున బిత్రుసన్నిధికి వింతగాను జనుదెంచి॥ రామా॥

తనపాదములకు దండముపెట్టిన తనయుని లేవగదీసి, కనికరమున నాగాఢాలింగన మొనరిచెఁ జేతుల గదిసి ॥రా॥

వ. అంతట,

క. హాహా! యని దుఃఖించుచు
మోహంబున దశరథుండు మూర్ఛ మునింగెన్!
ఆహా! యీ దుఃఖంబున
కే హేతువొ యనుచుఁ గైకఁ నినకులుఁ డడిగెన్.

వ. 'ఈ ప్రకారంబున నన్నుఁ బిలిపించి మహాత్తరమయిన దుఃఖాంబుధిలో దశరథుండు మునుంగుచున్నాఁ డదేమికారణము తల్లీ!' అనిన, రామునకుఁ గైకాదేవి యిట్లనుచున్నది,

కాఫిరాగము: ఆదితాళము.

రాజుదుఃఖాకారణంబు రామ తెలిపెద; దేజ మలర నీకె చెల్లు దీనిదీర్పఁగ॥ రాజు॥ నాకు రెండువరము లిచ్చినాడు; పిమ్మట శోక మొందుచున్నవాడుచూడు మిచ్చట॥ రాజు॥ నరకములకు బాపి తండ్రి నరసి ప్రోచిన వరసుతుండె పుత్త్రుఁడనఁగ బరగు జూచిన॥ రాజు॥ ఆడి తప్పలేకయున్నవాఁడు జనకుడు; నేడు మోక్షగుండనగరనిలయ! పలుకడు॥ రాజు॥

వ. అనిన రాఘవుండిట్లనియె,

యదుకులకాంభోజి: అటతాళము.

జనకుని కార్యము సలుపలేనట్టి యీజన్మ మేటికమ్మా॥ జన॥ జనయిత్రి; యిట్టిజీవనము కంటె విషమైన ద్రాగుట మేలు॥జన॥ రాజాజ్ఞయైన నీరాజ్యము నైనను, భూజాతనైన విడుతు॥ జన॥ మోక్షగుండవిభుసాక్షిగ తత్క్షణమున వచింపుము తల్లీ॥ జన॥

తోహర: అనిన వాక్యముల కతిహర్షణంబున ననియెఁ గైక రామునకు: దనయ! వరద్వయమున కొక్కటికిని: నిను బాపగ వనమునకు॥ రామ॥ కడమదానికిని: పుడమికి భరతుని యొడయని జేయగ నడుగఁ దడయక ప్రత్యుత్తర మీయక దాబడియున్నా డని నుడువ ॥రామ॥

వ. నీకుఁ బట్టంబు గట్ట యత్నించుచున్న రాజును జూచి భరతునకు బట్టంబు గట్టు మనియు, రాముని జటావల్కలములు ధరించి దండకాటవులఁ బదునాలుగేం డ్లుండఁ బంపు మనియు నేను గోరితి. తొల్లి నాకిచ్చిన రెండువరంబులు లే దన జాలక నిన్నుఁబాసియుండ లేక దుఃఖించుచు నీతో మాటలాడుటకు లజ్జించియున్నాఁడు. కాబట్టి

పితృవాక్యపరిపాలనము చేసి కీర్తిగావడయుము కుమారా! అనిన నైకేకమాటలకాపమోదించి రఘునందనుండు,--

అటతాళం (రామకృపా) వలె.

పోయెద బోయెద బోయెద నాతల్లీ! హాయిగ నే దండకాటవి జేరగ; భరతున కీరాజ్యభార మర్పించియు బరువడి బితృవాక్య పాలన జేయగ॥బోయెద॥ ధరణి మోతుకుండధాముని సాక్షిగ నరమరలేక నన్నంపు మమ్మాటికి॥బోయెద॥

వ. అని రాముఁడు బలుకుచున్న సమయంబున దశరథుండు మూర్ఛదేరి కుమారునిం జూచి శోకావేశంబున-

తేవారము: హా! నా కుమారా! రామా! హా! త్రిలోకాభిరామా!॥ మానుగ రాజ్య మిచ్చి మరల గైకొంటి హెచ్చి నేను భ్రాంతాత్మకుండ నీచవర్తనుఁడ జడుఁడఁ। గానలకు నీవు సనినఁ బ్రాణముల నిలుపఁ గలనా!

వ. అని పలికినఁ దండ్రికి నమస్కరించి యుత్తరీయంబుచేఁ గన్నులఁ నీరు దుడిచి దుఃఖ మపనయించుచు రాముం డిట్లను చున్నాఁడు,

కీర్తన-ఏకతాళం.

వగపేటికి నాతండ్రి! వనసీమకుఁ బనుపండి! తగ బదునాల్గేండ్లుండి తడయక వచ్చెద జుండి। లెండి లెండి జగతీశ మాటమీఱజూడండి ॥వగ॥ తమవాక్యముఁ బాలింపగ దల్లికి బ్రియమును గూర్పగ అమరుల కార్యము దీర్పగ అట మౌనుల సేవింపగ వేగగ బోఁగగ సమకూరె నాకు గాన భావింపగ ॥వగ॥

వర రాజ్యసుఖముకన్నగ వనవాస మధికమెన్నగ భరతుని ప్రభువుగ గొన్నగ బాలించుము గనుగొన్నగ; వత్తుగ జొత్తుగ ధర మోతుగుండదేవు కృపయున్నగ ॥వగ॥

వ. అని యిట్లు దండ్రినూరడఁ బలికి తత్క్షణంబున రామలక్ష్మణులు కౌసల్యమందిరంబున కరుదెంచినప్పుడు,——

తోహార: శ్రీరామునకును క్షేమము గలుగగ గోరి బ్రాహ్మణుల కెల్ల, భూరిదక్షిణాలు పొలుపుగ నిచ్చుచు బాదలుచుండె గౌసల్య ॥రా॥ ఆమెను గని సాష్టాంగము నర్పిన నాలింగన మొనరించి, ప్రేమ ముద్దుగొని ప్రియమున నన్నము వెట్టెద ర మ్మన గాంచి ॥రాను॥

వ. నాయనలారా! నన్నుఁ గన్నతండ్రిలారా! ఆఁకొనివచ్చినారు అన్నంబు వెట్టెదఁ గడుపారఁ దిందురుగాకరంపు! బంగరుకొండా! ఖండిత ఖండేందుధరకోదండా! యనిన నమ్మకుఁ జిన్నికుమారుం డిట్లనియె:

శహాన: రూపకతాళము.

దండకాటవులకు బోదుఁ దండ్రియాజ్ఞను ॥నేదండ॥ దండమిదిగో! సెలవొసఁగుము, దండిగ భూమండలి కధిపుం డట భరతు డింక నే ॥దండ॥

కైకతల్లి గోరెనిట్లు కన్నతండ్రిని: పోకదప్పు దమ్మ నాకు వ్యాకులమున శోకింపగ నీకేటికి నూఱడుమా ॥దండ॥
ధారుణి శ్రీమోక్షగుండధాముని కృపను జేరుదు బదునాలుగేండ్లు; కారూఢిగ నీ రాజ్య మపారంబుగఁ బాలించెద ॥దండ॥

వ. తండ్రియానతిచే నిండిన వేడ్కతో దండకవనమున కేగి పదునాలు గేండ్లుండి పిమ్మట వచ్చెద నవార్య ధైర్యంబున నా రాక కెదురు చూచుచుండుము తల్లీ! యాశ్రితజనకల్పకవల్లీ!

తోహార: శ్రీరాముం డిటు చెప్పినపలుకులు చెచ్చెర కర్ణములందు, నారసములవలె నాటిన మూర్ఛిల్లి నాతి తెప్పిరిలి కుందు॥రామ॥

హిందూస్తానితోడి-అటతాళము.

అయ్యయో! యెటువిందును! హావిధిని నేమందును! నిమ్యెడ నెటు నుందును! యెటుల మఱచియుందును! ॥అయ్య॥

భరతుఁడు ప్రియుఁ డయినను బట్టము గట్టినను బురము విడిచి నిన్నటు బో పొమ్మనగ నేటికి॥అయ్య॥

మోతుకుండనిసానునిసాక్షిగ నిను బాసి నే నీక్షితి నెటు లో
ర్తును! ఏది ది క్కని జూతును ॥అయ్యో॥

సీ. వన్నెలం దేలు నీచిన్నారి నెమ్మోము
నెన్నఁడు జూతురా! కన్నతండ్రి!
నాయన్న! నాకూన! నాపట్టి! యని యింక
నెన్నడు పిలుతురా! చిన్నితనయ!
సూపాన్నపాయసాపూపశాకాదు లిం
కెన్నఁడు నిడుదురా యిద్ధచరిత!
అమ్మా!యటంచు నెయ్యమ్మున నను బిల్వ
నెన్నడు విందురా నృపకుమార !

గీ. కంటకశిలాదిదుర్గమకాననముల
నిడుమలం బడ నెట్లు సహింతు వన్న!
కంటఁ బగవట్టి యీకైకకారణమున
బాపురే ! బ్రహ్మయిటులెడబాపె మనల.

కీర్తన. పీలూ రాగము: ఆటతాళము.

నినుఁ బాసి మే నెట్లు నిలుపుదు నకటా ! వనముల దిరుగ నే వత్తు నీవెంట ॥నిను॥ ప్రియురాలిమాటకు బ్రియుఁ డొప్పి నేఁడు భయ విపినముల వెంబడి బంపినాఁడు॥ నిను॥ నిను నదృష్టశాలి యని గురుఁ డనియె జనన కాలమున; నిశ్చయము గాదాయె ॥నిను॥ నోము లెన్నెన్నియోనోచి కంటినిరా! యీమేలు సవతి సహింపదాయెనురా ! ॥నిను॥ మతిమోతుకుండేశుఁ డరగంట నరయ వెలుపులు గలిగె యీవెతలాయెఁ దనయా ॥నిను॥

ద్వి॥ కైకకు వర మిచ్చు కారణంబునను
నాకూర్మితనయ, కాననసీమలకును,
బొమ్మనుచున్నాఁడు, భూపతి నేఁడు;

నెమ్మది వల దని నేను జెప్పితిని;
నామాట వింటివో! నాయనమాట
యేమటి వింటివో! యెఱిగింపవయ్యా !
తల్లితో సరిగారు తండ్రియు గురువు,
నిల్లు విడిచి పోవ నేటికి వినుము:
వినవేని నేనింక విశ్వంబుమీద
మనియుండుటే కల్ల మఱి మఱి చూడు॥

ఉ. ఎక్కడఁ! గైక! యావరము లెక్కడఁ! గాననలంజరింపని
న్నక్కట! పొమ్మటంచు నృపు డంపుట యెక్కడ ! నీవు పోవుటల్
ఎక్కడ! చాలు నాభరతుఁ డేలినరాజ్యము నేలుగాక, నీ
వెక్కడి కేగఁ బోకు; మనయింట నె నిల్వుము నిర్భయాంబుగన్.

సం-తో: అనునప్పుడు దన యనుజాతుఁడు విని, యతిశౌర్యంబున లేచి, ధనువును జేకొని తల్లియునన్నయు వినఁగ ననియెఁ జేఁజాచి॥ రామ॥

లక్ష్మ- బేహాగ్: ఆదితాళము.

నాసొంపు పెంపు దెంపు గను రామ ! నిలింపులైన నడ్డమే శ్రీ రామ! గుంపులైవచ్చిన గుణధామ! కనులఁ గెంపు లొల్క ద్రుంతు మేఘశ్యామ॥ నా॥

భరతుని దశరథుఁగూడ బట్టి, వారిబందుఁగు లందఱతోడ బట్టి, పురము దాటిపోవ వెళ్ళఁగొట్టి, నే నరయుదుఁ బట్టము నీకు గట్టి ॥ నా॥

ఇల నీ కభిషేకము గాకుండ వేగ వల దన్న వారిఁబట్టి కండఁ లొలుతు;నీకీర్తి మోతుగుండపురనిలయ, సకలదిశల వెలయుచుండ॥ నా॥

వ. అని విపులోగ్ర మహోగ్రహ సముగ్రుండయి నిగ్రహంబున నగ్రజుని యగ్రభాగంబున నిలిచి పలికిన లక్ష్మణుని వాక్యంబుల కలరి కౌగిలించుకొని యుపశాంతికొఱకు రాఘవుం డిట్లనియె:

తోహార: తమ్ముఁడ, నీవంతటి శూరుఁడవే సుమ్ము! వేళగా దిపుడు; సమ్మతి నోర్చుము; క్షణభంగుర దేహమ్మును నమ్మకు మెపుడు॥ రామ॥

సారహీనసంసారములో బడి శాశ్వత మని నమ్మెదరు! సారెకు బుట్టుచుఁ జచ్చుచు నుందురు జనులు భ్రమలఁ బడియెదరు.

బేహాగ్: రూపక తాళము.

ఏదియు నిజ మనుచు నమ్మరాదు వినుము సోదరా! వాద మేల నింద్రజాలవతు గాదా! సోదరా!॥ యేది॥ మనము బొందు స్రక్చందన వనితాది విషయభోగము లనయము మేఘస్థసౌదామనివిధముగ దెలియుము॥ యే॥

కాలినలోహమున జలకణముపడి నశించినపోలిక ప్రతిక్షణ మాయువు పోవు దఱిగి కాంచిన ॥నేదియు॥

సత్య మయిన మోక్షగుండస్వామి యెఱుక లేకయ మృత్యుపాలై యమబాధ మిణుకుచుందురేఁ గాద॥ యేదియు॥

గీ. పాము నోటఁ బట్టువడియుఁ, నీఁగను గప్ప
తినఁగఁ బూనినట్లు, దినముఁ గాల
మనెడు పాము మ్రింగు టరయక యస్థిర
భోగములను బొందఁ బూనుచుంద్రు.

క. కలవంటిది స్త్రీ భోగము;
కలిమియు మైనీడ సమముగద! యౌవనముల్
జలబుద్బుద తుల్యం బగుఁ!
దెలియక జీవులు భ్రమింతు స్థిరమని యనుజా!

క. దేహాత్మబుద్ధి కతమున
మోహించిన జనుల కెట్లు ముక్తిలభించున్!
దేహికిఁ గామక్రోధవి
మోహాది వివర్జనంబె మోక్షమనఁబడున్.

తోహార: క్రోధముచే నడగును మోక్షంబును; గ్రోధముచే మది గలగు; గ్రోధముచే హితగురు పితృభ్రాతృలఁ గూల్చుతలపు మదిమొలఁగు॥ రా। క్రోధముచే నొనఁగూడును సంసృతి; క్రోధమె ధర్మక్షయము; క్రోధము వదలిన గోరిక లెల్లను గొనసాగును నిది నయము॥ రామా। సంతోషంబే నందనవనము; శాంతి కామధేను వగు శాంతి వహించిన సజ్జనపాళికిశత్రువు లెవ్వరొ యెఱుఁగుము॥ రామా॥

క. కావున దేహేంద్రియముల
కావల వెలుఁగొందు నాస్వయంజ్యోతిని సం
భావించుచు నారబ్ధము
వేవేగమె ప్రాజ్ఞుఁ డనుభవింపఁగవలయున్.

గీ. ఎంతకాలముతన్నుఁదా నెఱుఁగ లేఁడొ
యంతదాఁక భ్రమించు దేహాదులందుఁ;
గాన నయ్యాత్మ నెఱిఁగినవాని నెందు
ద్వేషరాగాదు లఁటుఁగా వెఱచువత్స!

తోహార: అనుజున కీరీతిని బోధించియు నాతల్లికి నిట్లనియెన్: ననుదీవనలన్ వనముల కనుపుము; మనమున వగవకుమనియెన్॥ రామ॥

వ. ఇట్లు పలికినఁ గౌసల్య సమ్మతించి యరణ్యవాసంబులం దుఁ బ్రయాసమ్మె లేకుండునట్టుగఁ ద్రిమూర్తులు నిను రక్షింతురుగాక యని దీవించె. అపుడు లక్ష్మణుఁ డన్న కిట్లనియె:

ఆదితాళము: తంగంమెట్టు.

శ్రీరామచంద్ర! కారుణ్యసాంద్ర! ధీర! నాసంశయము రాఘవా తెఱను నిశ్చయము॥ శ్రీరా॥ నీసేవమాని నే నుండలేను; నీవెంట నే వత్తును రాఘవా! నీవు వద్దనబోకుము॥ శ్రీరా॥ రావలదన్నను బ్రాణములొల్లను: వేవేగ మోక్షగుండ రాఘవా! దేవర! నీసాక్షిగ॥ శ్రీరా॥

వ. అనిన, రాముఁడు సమ్మతించి యీవార్త దెలుపుటకు సీత
దేవిగృహంబున కరిగె. ఆయమ్మ యర్ఘ్యపాద్యంబు లర్పించి యిట్లనియె

తోహర: శ్వేతచ్ఛత్రము, వివిధవాద్యములు, వెలయఁ గిరీట
దులును, ఖ్యాతిగ వదలి యొకండ విటుల రా హేతువు వినవ
లెను॥ రా॥

రా-తోహర: దండకాటవికిఁ దరలవలెను మాతండ్రి యాజ్ఞ
నబల! దండిగ మీయత్తను సేవించుచు నుండుమింట బహువిధుల॥ ర

వ. అనిన,

క. 'ఏకారణమున భూవిభుఁ
డాకానల కేగు మనుచు నాజ్ఞాపించెన్ ?
నాకును వివరింపు' మనన్,
గాకుత్స్థ కులుండు దెలిపెఁ గాంతామణితోన్.

చ. భరతునకున్ ధరాతలము బట్టముఁగట్టగ నన్నుఁగాననాం
తరములనుండఁ బంపఁగను దద్దయుఁగోరిన దమ్మకైక భూ
వరుని వరద్వయమ్మతఁడు వందురి సూనృతధర్మమూఁదియా
వరములనిచ్చె; నేనరిగి వత్తు నిటన్ వగఁ దక్కియుండుమీ !

వ. అని సీత యిట్లనియె.

శంకరాభరణము: ఆదితాళము.

ఔ నౌను మీమాట యాశ్చర్య మయ్యెడి గాసల నీ వుం
నే నింట నుందునె॥ యౌనౌ॥ ఇద్దఱ మొకచోట, నొద్దిక నుందవ
వద్దన బోకుము! వచ్చెద నీవెంట॥ యౌనౌ॥ పతిసేవ కన్నను సతి
గతులేవింక? నీక్షితి నారాయణకవినుత, మోక్షగుండేశ ॥యౌనౌ॥

వ. అనిన శ్రీరాముఁడు,

తోహర: కంటకంబులును గఠోరశిలలును, గలవు నడువ
లేవు! వంటక మబ్బదు ఫలములు దుంపలు భక్షింపఁగ లేవు నీవు॥ ర

ఘోరరాక్షసులు క్రూరమృగంబులు గునిసియాడునటవినుము నారీమణి! కాననములకును రానేర వింటనె నిలుము॥ రా॥

వ. అనిన, సీతాదేవి విన్నదనంబున నిట్లనియె.

హిందూస్థాని తోడి; ఆదితాళము.

గడియయయిన గాని మిము విడువఁగఁజాలఁ బ్రియా! అడవుల మీతో నుంట యది యింద్రభోగ మగు॥ గడి॥ మీ రారగించినంత మిగిలిన ఫలమూలాదు లారగించిన నవి యమృతోపమాన మగు ॥ గడి॥ తమతోడ సంచరింప దర్భలు కంటకములు శ్రమలేక మృదువు లయి రాజిల్లుఁగాదే యిక॥ గడి॥ నేరాక మాన నిక నారాయణాఖ్య నుత ధారుణి మోక్షగుండధాము శ్రీరామరామ॥ గడి॥

క. మును జ్యోతిష్కులు పలికిరి:
'తనపతితో నడవికేగు ధరణిజ' యనుచుఁ;
నను రా నియ్యనిచో నా
ఘను లాడిన మాటలెల్లఁ గల్లలుగావే!

స్రగ్విణి. నన్ను రా నీయకే, నాథ, మీ రేగినన్
బన్నుగా దేహమున్ బాయ కెట్లుందు! నా
పన్న సంరక్ష, నాప్రాణముల్ నిల్పవే!
తిన్నఁగా నాదు సందేహమున్ దీర్పవే!

సంధి-తోడి: ఈ మాడ్కిని సతి వేమఱు వేడిన రాముం డిట్టు లనె: 'లలనా! నీమది గనుటకు నే నంటినిగా నిన్ను బాయఁ గలనా॥ రా॥

దండకాటవికిఁ దఱలి నావెంబడి, యండజాక్షి! నీవు రమ్మా! దండిగ నాయరుంధతికి హారములు దగ నుపాయనము లిమ్మా॥ రా॥

వ. ఇట్లు సీత వచ్చుటకు సమ్మతించి వేదవిదులగు బ్రాహ్మణులకును దక్షిణ సమస్తజనంబులకును దరిద్రతాహతంబగునట్లు షోడశమహా దానంబు లవారిగ శ్రీరామలక్ష్మణు లిచ్చిరి. సీతా కౌసల్యా సుమి

త్రులు నరుంధతి లోనగు సువాసినుల కభీష్టవస్తువులు దానంబుసేయు చుండిరి, అప్పుడు—

సం-తో: త్రిజటాఖ్యుం డగు ద్విజుం డొక్కరుండు దరిద్రంబున బాధితుండై, నిజకుటుంబమును నిర్వహించుకొన నేరక యన్నాతురుడై ‖ రా‖

గీ. హాలికవృత్తిని జీవన మాచరింపం
దలంచి, గుద్దలి నాగలిం దలనుమోచి
కొనుచు నేగి, స్వయంకృషిం గోరి చేయు,
నతని యిల్లాలు తత్తణ మచటి కరిగి.

కీర్తన: త్రిశ్రజాతిం (సతతంబున)వలె.

ప్రాణనాయక ! ఫలమేమి నీ కిక‖ ప్రా‖
మేను సుడివడంగ మిగులశ్రమల నలయంగ నేటికి‖ప్రా‖

అగ్రజాతిని బుట్టి యన్యవృత్తికిం జొచ్చి తీ గ్రహచారము నే మందు నయ్యయో! ‖ప్రా‖ శ్రీరామచంద్రుం డవారిగ దానము లీరాత్రి విప్రుల కిచ్చుచున్నాండట‖ ప్రా‖ నీపేరు వివరించి! నీ లేమి వచియించి, మాపేరు వివరించి మఱియు యాచింపుము! ‖ ప్రా‖ శ్రీ మోక్షగుండేశుం డామహనీయుడు; నీమనోభీష్టము నెఱవేర్చుం బో పొమ్ము‖ ప్రా‖

సం-వ. అని పలికిన భార్యమాటల కియ్యకొని,

క. వ్యవసాయపుం బనిముట్లను
నవతలం బాఱంగవైచి యాతురమునరా
ఘవ లక్ష్మణు లుండినయెడ
కవనీసురవర్యుం డరిగి యతివినయమునన్.

కీర్తన: ఆదితాళము.

రామచంద్రమహాప్రభో! నామొఱప్రేమతో వినుమా‖ రామా‖ నే మహీసురుండ నిత్యదరిద్రుండ స్వామి త్రిజటు డను నామమువా

డను। దారపుత్రులకుఁ నిరతము; కోరినట్టుగను కూడును గుడ్డయుఁ కూరిచిపెట్టుట భారమయ్యెను॥ రాము॥ నాదరిద్రము దీరగ దమ రాదరించి యిష్టార్థపదార్థము లీఁ దగు మోక్షపురీశ వేడెదను॥ రాము॥

వ. అనిన శ్రీరామచంద్రుం డిట్లనియె:

తోహా: అన్నిపదార్థము లయిపోయిన వెక, నావులమందలు గలవు; ఎన్నగఊతిని ఉవ్వినంతవఱ కిచ్చెద గైకొనగలవు॥రా॥

వ. అనిన భూసురపుంగవుం డాశాపాశబద్ధుండై లేచి,

సీ. కుడిభుజమ్మున వ్రేలు కొల్లాయిగుడ్డను
బిఱబిఱ నడుముపై బిగియ గట్టి,
దోవతిపై కెగఁ దోసి జుట్టు విదిర్చి
కుఱుచగా శిఖ ముడి కుదుర వైచి,
ప్రాణానిలములు నరమ్ముల బిగఁబట్టి
పాణియం దొక్క-పాషాణ మూని,
కేక వేసియుఁ బిడికిలిబెట్టుగాఁ ద్రిప్పి
మెదమీఁద జందె మ ట్టెట్టుఁ దూలఁ,

గీ. నెమ్మదిని రామమూర్తిని నిలిపి పొగడి,
జూచువారలు రాముండుఁ జోద్య మందఁ,
బ్రదుకుజీవన మిది యని బ్రాహ్మణుండు
తనబలంబున సరయువు దాఁక వైచె.

వ. ఇట్లు త్రిజటుండు సరయువుదాఁక రాయి వేసియంతవఱకుండు నావులఁ గొనిన, రాముం డచ్చెరువొంది యి ట్లనుచున్నాఁడు:

తోహార: పన్నగ మొదవులఁ బదినూర్లిచ్చెద, బాపడ, కోరుమనంగఁ, జన్నమునకు నతిశయ మగునట్లి మ్మన్న, నిచ్చి పను పంగన్॥ రామా॥

వ. అవి యన్నియుఁ గొని సంతోషంబున దారాపుత్రులం గలిసి తన నెలవునకుఁ జని సుఖం బుండె. అనంతరంబున ధనుర్బాణధరులగు రామ-లక్ష్మణులు సీతతోఁగూడ కాంతారంబునకుఁ బోవ నిశ్చయించి యనుజ్ఞకొఱకుఁ దండ్రిగృహంబున కరుగుచుండఁ బురజనంబులు గటకట పడుచుఁ దమలోన——

హిందూస్థాని: రూపకతాళము.

కైక కోరిన వరము లెంత శోకకరములు! వీక నెటుల దిరుగుదురు విపినపథములు॥ కై॥ సీత సుకుమారి నడవఁ జేత గాదుగా! ధాత వ్రాత వాప నెటితరము గాదుగా॥ కై॥ ఈక్షితి దప్పింపరైరి యెవ్వరైనను! మోక్షగుండవరనగరాధ్యక్షు డయినను॥ కై॥

వ. అని పరస్పరం బాడుకొనుచు వగచుపురజనుల దుఃఖ నివృత్తికొఱకు వామదేవుండను ముని యిట్లనియె:

తోహర: మునుపు దశరథుఁడు దనను గూర్చి తప మొనరింపగ హరి మెచ్చి, కనబడ నీ కేమి గావలె నన నీవు దనయుడ వగు మన నిచ్చె॥ రా॥ రాజుకోర్కె దీరగ నుదయించెను; రావణాదులను గ్రుంచను దేజ మలర ముని దేవతలను నూరార్చి వేగ బాలించు॥ రా॥

ఆదితాళము: (పరమపురుష) వలె.

ఆదినారాయణుఁ డగు నీరాముడు; నాదిలక్ష్మి సీత యనికనుడు ఆదిశేషుడే యగు లక్ష్మణుఁడు! మేదిని బుట్టియు మెలగుదురు॥ ఆ॥ కరుణతోడ మీన కమఠ వరాహ నరహరి శ్రీవామన పరశురామ వరరూపము లీవటకు దాల్చి రఘువర తనువిప్పుడు వడసెను మా॥ ఆది॥ అక్షయప్రకృతివి: లక్షణు డితడు; మోక్షగుండపురరక్షకుడు: రాక్షసగణముల శిక్ష యొనర్పగ నీక్షితి బహురూపు లెత్తుచుండు॥ నా॥

తోహర: ఇతనిగూర్చి మీ రేల వగచెదరు! ఇతడు పరాత్పరు డనుచు, సతతము దెలిసియు, సన్నుతి సేయుడు సద్గతి నిచ్చుచు మనుచు॥ రా॥

తోహర: అనవుడు, రాము మాహాత్మ్య మెఱిఁగి యాజను లగ్గించిరి యంత; జనకుని సెలవును గొన జని కైకను గని పలికెను నాకెంత ॥రా॥

క. సీతాలక్ష్మణయుతముగ
నాతల్లీ ఘోరమా వనంబులకును నే
నీతరి వెడలుదు; నీనుడి
నాతండ్రికిఁ జెప్పవచ్చి నాను గదమ్మా!

ద్వి. అని యిట్లు చెప్పిన నా కైక లేచి
ఘనముగా రామ లక్ష్మణసీతలకును
నారచీరలు దెచ్చి నాతి వేర్వేఱ
వారల కిచ్చిన వరుసతో నంది
రామ-లక్ష్మణులు వస్త్రములు వర్జించి
శ్రీమీఱ దాల్చి రాచీరలు సీత
గట్టంగ లేకున్నఁ గాంచి రాఘవుఁడు
గట్టంగఁ బూనె నక్కడ నున్న రాజ
వనితలు మొదలైనవారు దుఃఖింప
గని వసిష్ఠుఁడు వక్కైకతో గనలి-

తేవారము:ఏమిదుర్మార్గురాలా! ఇంతకాఠిన్యమేల!
రాము బాయంగ లేక రమణి పోవంగఁగైక! భూమిజకు జీర లీడగఁ బోలునే నీకు వడిగ నీముఖం బరసినంత నిరయ మేతెంచుఁ గాంత॥

కన్నడరాగము; రూపకతాళము.

ఇది నాయ మానె నీకుఁ బాతకి॥ యిదినాయ। ఇటుఁ జేయ లోకదూష్య మని తలపోయ లేక కావించితి॥ విదినా॥మిడిమేల మేల యింత! నరపాలచంద్రునకును ననుకూలవతివి గాక। మది జాలినొంద

గావించితి॥విడి॥ రఘువీరుబాయలేము; చనుదేరగలము వెంట మనసార నందుమీద బాదూరిలోన నీ వుంపుము ॥ఇది॥ తనతండ్రితోడ గూడి, భరతుండు మోక్షగుండపతియుండఁ జేయుగాక! నీ వుందుచోట దానుందునే ॥ ఇదినా॥

వ. అని వసిష్ఠుండు కఠినముగాఁ బలుకుచు మధరాపుత్రి దుకూలాంబరాభరణంబులు ధరించి పోవునట్లు నియోగించె. అంత రాజు కైక దిక్కుజూచి శోకకోపంబులు మల్లడిగొన నిట్లనియె:

హిందూస్థానితోడి : రూపకము.

అడిగియుంటివా? నన్నడగి॥ పుడమిజాత లక్ష్మణుల నడవి కనుపగ॥ నడిగి॥ హానివృద్ధులు గాన వైతి వయ్యయో! మానుషాకారమున నున్న దానవులారా ॥ అడిగి॥ చిర లియ్యగా నీకు ఁతు లాడగా నారి, మోక్షగుండపుర నాథు సాక్షిగ॥ నడిగి॥

తో: అని నిష్ఠురముల నాడి భూషణములును నుతి దువ్వలు వలును, జనకజ కిప్పించిన ధరియించెను దనపతియనుమతమునను ॥రా॥

వ. అంత సీతాలక్ష్మణసహితంబుగా రాముఁడు మున్నూట యేఁబదిమంది తల్లులకుఁ బ్రదక్షిణనమస్కారము లాచరించి సుమిత్రం జేరి నిలిచిన, నామెదుఃఖ సంతప్తమానసయై ఊరడవలికికొని లక్ష్మణున కిట్లనియె:

క. రాముని దశరథునిగఁ గను;
భూమిజ ననుఁ గాఁగ గనుము; భూరివిపినముల్
శ్రీమదయోధ్యగఁ గనుమా!
సౌమిత్రీ పోయిరమ్ము సౌఖ్యము గదురన్.

వ. అని పలికి శ్రీరాముని గని,

సు- గీ. నీకు సోదరుండు, నీకు నమ్మినబంటు;
నీకు సేవకుండు; నీకు హితుఁడు;

నీకు మేలుగోరి నీ వెంటఁబరతెంచు;
నడవులందుఁ గాఁణ నరసి ప్రోవు.

వ. అని యప్పగించిన, మంచి దని రాముఁడు సీతాలక్ష్మణులం గలసి పోవుచుండె. అప్పుడు.

తో: మనుజేశుండు సుమంత్రుని గనుగొని మన యరదముఁదెమ్మనగా జని యాతఁడు దెచ్చినఁ, బిత్రాజ్ఞను జనకజ నెక్కించెనుగా॥ రా ॥

గ్రక్కున దండ్రికి మ్రొక్కి రామ లక్ష్మణులు ధనుశ్శరములతో, నక్కజముగ రథ మెక్కియుఁ బో నిమ్మనిరి సుమంత్రుని ధృతితో॥ రా॥

వ. ఇట్లతి వేగమున రథము విపినమార్గంబు వట్టిపోవఁ బౌరు లందఱొక్కుమ్మడి రథంబుఁ జుట్టుకొని నడచుచుండిరి. అంత దశరథుండు దుఃఖాతిశయంబున నడవనోపక బహిర్ద్వారంబున నిలిచి చెయ్యెత్తి పిలుచుచు,

తేవారము:- నిలుపు నిలు పో సుమంత్ర, నీకు ద్వరయేల నింత! అలసితిని నింక నవల నడుగుబెట్టంగ నోపఁ! చెలిమితో నాకుమారు చెలువమింకొక్కమాఱు బలుప్రియంబునను గాంచిపంపుదును సమ్మతించి.

గీ. రథము నిల్పు మటంచును రాజు వలుక,
రథముఁ బోనిమ్మటంచును రాముఁ డనఁగ,
కొంచ కాతండు రథముఁ సాగించుచుండె;
నంత బలికె వసిష్ఠుఁ డయ్యవనిపతికి.

తోహార: శోకించుచు నీసుతుని పంపఁగా నీకు దగదు వినవయ్యా! ఏకాలమునకు నేదిప్రాప్తమో యెవరి కెఱుక కనుమయ్య॥ రా॥

తోహార: పదపద మని భూపతిని గాంతలను సదనంబులకును జేర్చెఁ, సదయతనల కౌసల్యాదులఁ దా విదితుఁడగుచు నూరార్చెఁ॥

వ. అంత నయోధ్యకుఁ గ్రోశమాత్రంబుననున్న తమసానదీతీరంబు నకు నా రాత్రి శ్రీరాముఁడు సేరి, యక్కడ విశ్రమించి తనతో వచ్చిన పురజనులఁ గని యిట్లనియె:

తో॰ హార: భరతునిఁ గొల్వుఁడు! పురిని జేరుఁడు! బహుదూరము వచ్చితిరి! బరువడి బొం డని, పలికిన, రాముని బాయమి వారిట్లనిరి॥ రా

రూపక తాళము: (తాపమొందగ) వలె.

మిమ్ము బాయగజాలము మేము వత్తుము రామ! నెమ్మదిలో వెంబడిరా నిమ్ము వేగము రామ॥ మిమ్ము॥ మీరు విహరించినచోటే యూరగు మాకు రామ! మీరు లేనట్టిచోటే కారడవి మాకు రామ ॥మిమ్ము॥ భరతునితోఁ బని మా కేల! బట్టణమేలా రామ! తరుణీ సుత భ్రాతృ ధన ధాన్యము లేల! రామ!॥ మిమ్ము॥ కూడ రావద్దన్న, మోక్షగుండనాయకా, రామ! నేడు మా ప్రాణములు మేన నిలుచు పోక రామ! ॥మిమ్ము॥

వ. అనిన, వారల నిశ్చయం బెఱింగి వారి నేమఱించి పో దలంచి యాకెటుకు సుమంత్రునికిఁ దెలిపి యందఱిని శయనింపుఁడని చెప్పి చొక్కు జల్లిన ట్లందఱు నిద్రించుచుండ.

తో॰ హార: అర్ధమరేయిని ననుజాదులతో నరదము నారోహించి, తద్దయు సాకేతమునకుఁ బోయెడు దారిఁ బట్టుకొని నడచి॥ రామ॥

ఇం కొకదారిని నేగిరి యడవికి నెవరి కెఱుక పడకుండ, శంక లేక దమసానది దాటిరి సరయువుదాటిరి యచట॥ రామ॥

వ. ప్రాతఃకాలంబున—

ఉ. పౌరులు మేలు కాంచి రఘువర్యుని గానక చింతనొంది తా
మారథనేమిమార్గమును నారసి చూడ, నయోధ్యదిక్కుగా
బారినయట్లుతోఁచిన, శుభం బని యూరికిఁ బోయి, రాముఁడున్
జేరమికై వగంబొగిలి చెచ్చెఱ నిండ్లకుఁ జేరిరందఱున్.

తో॰: అంతట నాసాయంత్రికి గంగాప్రాంతములకు వాగుజనుఁడు, సంతసమున నచ్చట నున్నట్టి నిషాదనాయకుఁడు గుహుఁడు ॥రామ॥

క. ఫలములుఁ బుష్పములుఁ దేనెలు
నెలమిని గానుకల గొనుచు నెదురుగఁ జని సా

గిలిపడి దండము లిడి కే
వలభయభక్తులొదవ రఘువర్యున కనియెన్.

ఉ. నేను నిషాదవర్యుఁడను; నిక్కము దెల్పెద: శృంగిబేరసం
స్థానము నేలుచుందును సజ్జనవంద్య! గుహాభిధానుఁడన్;
గానలకేగ మీరటకు గ్రక్కున వచ్చుటెఱింగియుంటి గా
నా నిలయంబునన్ నిలిచి నన్నుఁ గృతార్థునిఁ జేయుదేవరా!

అటతాళము: (ఒకదివ్య) వలె.

స్వామి! నాజన్మము సార్థకమాయె! భూమిపై నాపాపములు గూలిపోయె॥స్వామి॥ ఈనిషాదరాజ్య మేలుము దేవా! నేను నల్పుడను నుందు నీపాదసేవ ॥స్వామి॥ కందమూలాదులు గలవు మాయింట విందుగా గొనుము సేవింతు నీబంట స్వామి! మోక్షగుండధామ! ముని నుతనామ! సాక్షాన్నారాయణ రక్షశ్రీరామా! ॥స్వామి॥

వ. అనిపలికిన గుహుని వినయవాక్కుల కలరి రాఘవుం డిట్లనియె:

ఉత్సాహవృత్తము.

దండకాటవులకు నేగి, తాపసులను గూడి నీ
వుండు మనుచు దండ్రి వనుపనొప్పి వచ్చినాడ నే
నుండఁ దగదు గృహములందు, నూళ్ళయందు గావునన్,
ఖండితముగ నేటిరాత్రి గంగదరిని నుండెదన్.

వ. ఇట్లు తెలిపి సీతాసహితంబుగా జల ప్రాశనంబుఁ జేసి గుహుని చే నిర్మింపఁబడిన కుశపర్ణాస్తరణంబున శయనించి నిద్రించుచుండ లక్ష్మణుఁడు ధనుర్బాణధరుఁడయి శ్రీసీతారామచంద్రగురువు నారాధించుచుఁ బదునాల్గేండ్లవఱకు నిద్రాహారములు వర్జించియుండ నిశ్చయించి, నిద్రాదేవిని స్వాధీనము చేసికొని, తానుమఱల నయోధ్యకుఁ జేరునంతకు నూర్మిళయందు రెట్టింపుగా నుండు మని యాజ్ఞాపించి రామునికి వచ్చినయిడుమల గుఱించి గుహునితో నిట్లనుచున్నాఁడు.

కాంభోజి: ఆదితాళము.

ఎంత చెల్పుదురా సఖా! వీరలకష్ట మెంతని కాంతును నిక ఇంతకు మూలము కైక; వంతలపాల్ సేసె గదరా॥ యెంత॥ కాంచన పర్యంకమున సుఖముగ శయనించు వీరి కింతలోన నెంచగ నీ నేలబవ ళించగవలసెనయ్యో! ॥ యెంత॥ పట్టుపీతాంబరములు శృంగారముగఁ గట్టుచుండెడి వీరలు, నెట్టన నారచీరలు గట్టవలసె నయయో! ॥యెం॥ ఎండగన్నెఱుగరుగా! శ్రీకర మోక్షగుండవాసుని సాక్షిగ దాఁడిగ గాఱ డవుల నుండవలసె నయ్యో॥ యెంత॥

వ. అనులక్ష్మణుని దీనాలాపంబులు విని గుహు డిట్లనుచు న్నాఁడు:

తోహార: పూర్వజన్మకృతపుణ్యపాపమునఁబొందలును సుఖదుఃఖ ములు; సర్వము గుడువగఁ జనుజీవులకును స్పష్టమివి యుస్వకృతములు. అనుభవింపకయ యజునకునైనను నామునకంటికినైన, ననువుగ నారాయణమూర్తికి నైనను దప్పునె భువిలోన॥ రా॥

క. పగ లరుగ రాత్రి, నిశిపో
వఁగఁ బగలును వచ్చునట్లు, వరసౌఖ్యము పో
వఁగ దుఃఖము, దుఃఖము పో
వఁగ సుఖమును జీవతతికి వచ్చుచునుండున్.

క. జలమును బంకము నొకటిగఁ
కలిసి యభిన్నముగ నున్నగతి సుఖ దుఃఖం
బులు రెండు గూడి యుండియుఁ
బొలుపుగ నే దయిన నొకటి పొందును దేహీ.

ఆ-తోహార. కావున సుఖదుఃఖములను సమముగ భావింతురు ధీవరులు; భావములోపల నీవు పీరికొఱకై వగవకు మిక జాలు॥ రామ॥

అని వా రిరువురు ననుకొనుచుండగ నంత దెల్లవాఱగను, జనక తనూజాసహితముగను రామచంద్రుడు మేల్కని తగను॥ రామ॥

ఉ. రాముడు మఱ్ఱిపాలు గొని రమ్మని యాగుహు నంప, నాతఁడుఁ
ధీమతిఁ దెచ్చి యీయఁగను, దీవ్రముతో జడలుఁ ధరించి, మ
హీమనుహాసీయగంగఁ దరియింపగఁ జేయు మటన్న, నావఁదే
గా ముగు రెక్కి; రాదరికి గ్రక్కునఁ జేర్చె నిషాదభర్తయుఁ.

వ. ఇట్లద్దరి జేరినపిదప నడవికి మీతో గూడివత్తు మనికోరిన, సుమంత్ర గుహుల నూరార్చి, సుమంత్రు నయోధ్యకుఁ బొమ్మని సెలవిచ్చి, మే మీసారి వచ్చునంతకు మారాకఁగోరుచు శృంగిబేరంబున నుండు మని గుహునివీడ్కొలిపి గంగాభవానికి నమస్కరించి శ్రీసీతా రామ లక్ష్మణులు గంగను బొగడి యనంతరంబ-

గీ. అచ్చటికి యోజనత్రయ మైన యట్టి
యాభరద్వాజముని ముఖ్యు నాశ్రమంబుఁ
జేరి రాఘవుఁ డనుజుండు సీతబలసి
యరుగుదేరఁగ నాటి సాయంత్రమునకు.

తోహర: రామునిరాక భరద్వాజుఁడు గని ప్రేమను నెదురుగ నేగెఁ; శ్రీమహిళాపతిగా మది దెలిసియు వేమఱుబొగడగ సాగెఁ॥ రా॥

దర్బారు: రూపకము.

శ్రీరామా! శ్రితకామా! శివశంకరిజపనామ! క్షీరాంబుధివరతల్పక! ఘోరాహితధారాధర మారుతసమ! శ్రీ॥ నీభక్తుల రక్షింపగ, భూభారము బరిమార్పగ, నీభువిలో నుదయించిన నీభోగము వేభంగుల సేబొగడెద ॥శ్రీ॥ నారాణకవిపాలిత శౌరి మోక్షగుండేశ్వర! నీరాకయు మేలాయెను, ధీరాత్మక కోరిక లీడేరెనుగద॥ శ్రీ॥

క. అని వేడి పర్ణశాలకుఁ గొని
దెచ్చియుఁ బూజసేసి గురుతరభక్తిఁ
వినమితుఁడయి కొలువఁగ, నా
దిన మచ్చట నిలిచి బయలు దేఱెను విడపన్.

వ. అంత రాముండు భరద్వాజుని వీడ్కొని యమునానది దాటి చిత్రకూటాద్రికిఁ జేరి యందుఁ దపంబు సేయుచున్న, —

తో: వాల్మీకుం డను వరమునిచంద్రుఁడు వారల గనుగొనె నంత; చెల్మిని లక్ష్మణసీతారాములు సెలగి మ్రొక్కి యని రంత ॥ రామ॥ తండ్రియాజ్ఞచేఁ దఱలి వచ్చితిమి దండకావనికి నరుగ; దండిగ గొన్నాళ్ళుండగ సుఖ మగు తావు దెలుపు డన సరిగ॥ రామ॥

వాల్మీ - ఆదితాళము (నీవను) వలె.

నీ వుండనితావు లేవీ! యేవీ! నీవెఱుంగనితావు లేవీ!యేవీ ॥ నీ॥ స్థావరజంగమస్థలములలోపల వేవేగంబున వెతకిన గానీ॥ నీవుం॥ అంతర్బాహ్యములందు నాదిమధ్యాంతరహితమై యలరుచుండీ॥ నీవుండీ॥ నానామానివితానహృదయ సంస్థానంబున విజ్ఞానరూపమై॥ నీవుం॥ మోక్షగుండపురరక్షణ ప్రకృతి విలక్షణ, యంతర్లక్ష్యవశ్యమై॥ నీవుం॥

క. ఏనామస్మరణంబున,
నే నమలుఁడ నైతినో! గణింపఁగ నదియే
నీనామసత్ప్రభావము
దానిని దెలియంగ నెవరి తరము మహాత్మా !

వ. తొల్లి నేను జాతిమాత్రంబున విప్రుండనయ్యుఁ గిరాత వృత్తిచే గిరాతకులం గలసి జీవహింస చోరకర్మాది వృత్తులచే బ్రవర్తించుచు బ్రహ్మర్షుల యనుగ్రహమువల్ల నీనామమును సంపాదించి నిష్ఠతోఁ జపించుచున్న నాపయిన పుట్టలు పెరిగెఁ; బిమ్మట నీయనుగ్రహమును బొంది వల్మీకమును భేదించుకొనిబయటవచ్చుటచే వాల్మీకి యనునామమువచ్చినది. అంత బ్రహ్మర్షినయియిక్కడ నిలిచి తమనామస్మరణ మఱవక చేయుచున్న కారణంబున —

తోహర: నీయనుగ్రహము నేటికి గలిగియు నీదేవీసహితముగ, బాయగ నాకును బ్రత్యక్షంబయి తీఱెడ నిష్టము లిడగ॥ రామ॥

ఇంకను నాతప మీడేరెను నే నెలమి కృతార్థుడనైతి; పంకజాక్ష। యీపర్వతాగ్రమునఁ బరగగ నుండుము ప్రీతి॥ రా॥

వ. అని రామునొడంబఱచి,—.

క. గిరిమధ్య నీటిదాపున
సరసియు నొకపర్ణశాల సత్వర్యభ్రత సుం
దరముగ శిష్యులచేతను
విరచింపఁగ జేసె మౌనివీరుఁడు గడిమిన్.

వ. అంత సంతోషించి శ్రీరాముండు కాంతానుజ సహితంబుగ నాపర్ణశాలయందు వసించియుండె.

క. అంత నొకనాఁడు సీతా
కాంతాంకతలంబు దిండుగాఁ దల నిడియ
త్యంతసుఖాప్తిని రఘుకుల
కాంతుఁడు పవళించియున్న కాలమునందున్.

తోహర: కాకి యొకటి వేగంబున జనకసుత కాలివ్రేలు ముక్కునను, బీకి రక్తమును బీల్చ దోలినను బోక వచ్చు గ్రమ్మఱను॥ రాము॥

వ. ఇట్లే మఱింంచి వచ్చి బాధించుచుండినఁ గొంతవడికి రాముండు నిద్రలేచి వ్రేలియందు రక్తస్రావమగుటఁ దిలకించి యిట్లనియె:

సీతా రామసంవాదము.—పాట:ఆది.

రా॥సరోరుహాక్షి, రక్త మట్లు గారఁగన్ గారణంబదేమొ తిన్నగా వచింపుమా! కూర్రు లేరు లేరు సుమ్మిటు॥ సరో॥

సీ॥సుధీర, మీరు నిద్రయందు దేరఁగన్, జేరియొక్క-కాకిముక్కు-చేత నిటువలెన్ గీరన్ గీరన్ గారె రుధిరము॥ సుధీ॥

రా॥సహోదరుండు లేఁడె దాని మోదఁగన్ బాద మిట్లు జీరినట్టి పాపికాకము ఏదీ యేదీ లేదు చూడఁగన్॥

సీ॥ ఫలాది సంగ్రహంబుజేయఁగా దగన్ నాడుమఱది మోక్షుగుండ నాథ! పోయెను; బోదు మీదబూఁద వచ్చును॥ సుధీ॥

వ. అని వారు చెప్పికొనుచుండు నంతలో—

తోహార: క్రమ్మటి నక్కాకము సీతాంగన కాలు చీరుటను రాఁగ, నెమ్మది గని కోపమ్మున నొక్కతృణమ్మును వైచెను వేగ॥రా॥

వ. ఇట్లు రామకరనిర్ముక్తతృణంబు బ్రహ్మాస్త్రంబై వాయసంబుపైకి ఘోరంబుగా గవిసిన, నది కావు కావు మని వాపోవుచు,—

యదుకులకాంభోజి: అటతాళము.

దేవేంద్ర! యోశచీదేవీమనోనాథ! వేవేగఁ గావు! కావు! ఓవిష్ణునందన! యోవాణీవల్లభ! వేవేగఁ గావు! కావు! ॥దేవేం॥ అతియ బ్రహ్మాస్త్ర మావరించె దిశాధ్యక్షులారా! కావరే! మోక్షగుండేశ్వర ముక్తేశ! నే నిక మ్రొక్కెదఁ గావు! కావు ॥దేవేం॥

వ. అని యిట్లు వాపోవుచు వేడుకొనుచున్న కాకి కేకవాక్యంబుగా వా రందఱిట్లనిరి:

తోహార: రాముడు వైచిన బ్రహ్మాస్త్రంబును మేము నిలుపఁగా గలమా! అనుమానీయుని నాశ్రయించినను నత డుడుపును నికఁ గనుమా! ॥ రామ॥

వ. అని వారిచేత నియమింపఁబడి త్రిలోకంబులు దిరిగియు నెందును శరణంబు లేక కాకంబు గ్రమ్మఱవచ్చి శ్రీరామమూర్తిపాదములకుఁ జొచ్చి భయభక్తుల నిట్లని వినుతించె:

కమాచ్—ఏకతాళము.

సీతాధిపా, శ్రీరామా, త్రిభువననుత! ॥సీతా॥ గౌతముని నాతి నపుడు పునీతను జేయవె ॥సీతా॥ కావు కావు కలుషాపహర ॥సీతా॥ కుజనహరణ, సుజనహృదయ, గురుజలజాతనిలయ ॥సీతా॥ నను గన్న జనకుఁడ వన్న కనుగొన్న నిను నమ్మియున్న నను బ్రోవుమన్న ॥సీతా॥ నీ కన్న వేఱు లోకాధ్యక్షులేరు! కాకుత్స్థ లేరు కాపాడువారు! చేకొని పాపము జిందరవందర జేసి శుభము లిడు ॥సీతా॥ రామ రామ నారాయణకవినుత నామ మోక్షపురధామా! రాజలలామా! పాపవిరామా! సజ్జనకామ! రూపజితకామ! నీరదశ్యామ! శరణు॥ సీతా॥

వ. అని యిట్లు పరిదేవనము సేయుచున్న కాకిని గరుణించి శ్రీరామదేవుండు పలుకుచున్నాఁడు:

క. నా యస్త్రము వృథపోవదు;
నీయంగం బొక్కటి యిమ్ము! నేఁ డది, విని యా
వాయస మొక కన్నిడఁ గాఁ
బోయెను శ్రీరాము నాజ్ఞఁ బొంది యథేచ్ఛన్.

వ. అది మొదలు గాకులకు నొంటికంటి చూపేర్పడె. ఆ పిమ్మట సీతా-రామ-లక్ష్మణులు ఫలాహారంబులు సేసి వాల్మీక్యాది మహర్షుల సాంగత్యంబుచే బ్రహ్మానందంబు నొందుచుండె నిక్కడ, —

తో॰: నంతట నాఁటి సుమంత్రుఁడు రథమును మరలించి యయోధ్యకుఁ జేర్చి; నగరుచేరి తలవాకిటను జని ఘనశోకాంతుఁడై నిలిచె॥ రామా॥

వ. ఇట్లు నిలిచినం గాంచి దశరథుండు పలుకుచున్నాఁ డిట్లు,—

తో॰ హరి: ఇడుములు పడుచును గొనకులు గోడలు వచ్చుట నున్నారోయి? యెడఁగుమ నన్నువని సిద్ధయో నాఁడికో చెప్ప గదోయి॥రామ॥ అని యెలుగెత్తియు హా! యని యేడ్చుచు నడిగిన, నా దశరథుని, గనుఁగొని చింతాక్రాంతుండగుచును సచివ మంత్రి నెమ్మదిని ॥రామ॥

ద్వి. రాజేంద్ర, శృంగిబేరము చేర్చినాను;
వేజలు ఘటించి సెలవి, జాహ్నవిని
దాఁటి, కాల్నడకతోఁ దద్దయు చిత్ర
కూటశైలమ్మునకును జేరినారు;
'తల్లిదండ్రులకు దండముల్ సెప్పు
మల్లన వగవ వద్దను' మనినారు,

సాకేతమునకన్న, సకల సౌఖ్యంబు
లాకానలం దెక్కువని యనినారు;
సీత యత్తలకును, జెప్పె దండములు
భూతలాధిప యిదే పోవార్త లనిన—

మ. విని కౌసల్య విలాప మొందుచు విభుఁ వీక్షించి 'హానాథ! నీ యనుకూలంబు ఫలించెఁ! గైకకొడుకుఁ హర్షంబుతో నిందు ర మ్మని పిల్పించి ప్రభుత్వ మిమ్ము! వల దీయాలస్య మింకేల ? నా తనయుల్ నాకులఁ గూరలై బ్రతుకరా దైన్యంబునన్ గానలన్!'

వ. అను నుడువు లాడలిపైఁ యుడుకు జల్లి నట్లయిన వాపోవుచు-

సురట: ఆదితాళము.

ఎందుకుఁ బల్కుదవే సుందరి॥ ఎందు॥ నందను నెడఁబాసి డెంద ము గుందగ ముందే నే దుఃఖింప నిందఱిలో, నందుకు దోడుగ నగ్ని జిలికిన రీతి॥ ఎందు॥ నే నింక ప్రాణాలు నిలుపఁగ జాలను! గానఁగ శాపము గలదు నాకు! మానిని, యింతలో మర్యాద బోనాడి ॥ఎందు॥ శ్రీమోక్షగుండపురీశుని సాక్షిగ గామిని, నాశాపకారణము వేమరు నే నీకు వినుపింతు నింతలో॥ నెందు॥

గీ. వేట తగులమ్మునం బిన్ననాట వనికి
నరిగి సరయూతటమ్మునఁ దరువుపొంతఁ
బొంచి యుంటిని; యట కొకముని సుతుండు
వచ్చి గుండిగ ముంచెఁ బ్రవాహమందు.

త్రోహ: బుడబుడ మని చప్పుడు గలిగిన నప్పుడు గజ మని నేఁ దలఁచి, జడిగొని వైచితి శబ్దవేది యను శరమును దరిపై నిలిచి ॥రాను 'హాతాతా! హామాతా! మిము నను నావిధి వాపెనె' యనుచు భూతలివ్రాలిన ముని సుతుదరిసితి నాతురతంబడుచు॥ రా॥

వ. ఇటుల చెంతకుఁజేరి యిట్లంటి:

హిం. కాఫీ: ఆదితాళము.

నీ వెవరో తెల్పుము నాకు ॥నీవె॥ నే వనకుంజర మని, భావించి వేసితిని శరము॥ నీవె॥ వేటకు వచ్చితిని; యీ యేటిదరిని నుంటిని; ధాటిగ నయోధ్యనాది; దశరథావనీశుఁడను॥ నీవె॥ కానక చేసితిని; తప్పు గావుము మ్రొక్కితిని పూని నన్ను బ్రహ్మహత్య పొందెనేమి చేయువాఁడ॥ నీవె॥ ఏకుల మేస్థలము రా॰ నేల నీవీయెడకు। ప్రాకటముగ మోక్షగుండపాఁలుదయ లేక పోమె॥ నీవె॥

వ. అనిన, నతండు—

క. నా పేరు యజ్ఞదత్తుఁడు;
భూపాలక, వైశ్యుఁడను; దపోమహితులు మా
తాపితరులు గల రంధకు:
లీపొంతను,నిదిగో కాంచు మీదయ వెలయున్.

గీ. వారిదప్పిఁ దీర్ప వారికై వచ్చితి
నా పురాకృతంబు నన్నుఁబంప;
బ్రహ్మహత్య యనెడు భయము నీ కిఁక లేదు;
మిగిలినట్టి పనికి వగవ నేల !

ధన్యాసి: ఆదితాళము.

ఇఁక బాము ధరణీవల్లభా॥ ఇ॥ అమ్మయు నబ్బయు నతిదాహముచే నల్లాడుచు నున్నారచటికి ॥నిక బా॥ ఆకులపడుదు రాచీకులు నాకై! యీ కలశంబును గైకొని నీ ॥నిక బాము॥ నాపోబడిఁ గానక నే డయ్యో! వాపోవుదు రీవార్త దెలుప ॥నిక బా॥ దక్షతతో వారి దాహము దీర్పగ మోక్షగుండపతి సాక్షిగ నీ ॥నిక బా॥

తో॰హా: శాపం బిత్తురు చను మిక దడయకు; శరవేదన బడ జాల! బ్రాపు జేరి యీ బాణముల గుము ప్రాణము విడుతు నీవేళ॥రా॥

వ. అని పలికినఁ, జింతాక్రాంతుండ నగుచు దగ్గఱి యతని యెడద నాఁటియున్న శరంబు పెఱికిన యజ్ఞదత్తుండు దేహంబు బాసి దివంబున కరిగె. అంత నేను విధిని దూఱుచు నక్కలశంబును నెత్తిన మోచికొని మెల్లన నడుగు లిడుచు యజ్ఞదత్తుండు సెప్పిన గుఱుతు ప్రకారము మునుసల్పున్న చోటికిఁ బోయినఁ, గాళ్ళచప్పుడు విని, ఆముదుసల్లు-

తేవారము:- కొడుక, నీ వింతసేపు దడవుగా నేలఁజెప్పుఁ! బడుగులము దప్పిచేత బడలి యున్నాము; ధాత యిమ్ములొందఁగఁ జేసె నిటుల దలమీఁద వ్రాసె! గడియయును నిన్ను మేము కానకయు నిలువలేము.

వ. అనిన భయభ్రాంతచిత్తుండయి దశరథుఁడు నీటికడవనచ్చట దించివారిపాదంబులపై వ్రాలి,——

తేవారము: నేను మీసుతుఁడ గాను, నిక్కముసేఁ దాపలేను; భానువంశోద్భవుండ బాహుజుండ దశరథుండ; నే నిచట వేటలాడ బూనిజనుదెంచినాఁడ గాన కపకార మొకటి గరువముపై జేసినాఁడ.

వ. అని సవిషాదంబుగా-

చ. 'సరయువుఁజేరి మీకొడుకు చప్పుడుఁ జేయుచు నీరుముంచఁగాఁ,
కరి యని శబ్దవేది యగు కాండము వైచితిఁ! గూలె బిడ్డ మ
ష్కరమగు గిల్బిషమ్ము నోడిఁ గట్టితిఁ గట్టిఁడి' నంచు మ్రొక్కినం
దురితిని: వారి దప్పికకుఁ దోయము లిచ్చి సమాశ్వసించితిన్.

తో: నేపాపాత్ముడ,నీచవర్తనుడ మీపుత్రుని జంపితిని! నాపయి నిక్కలి గోపము సేయక, నను బాలింపుడు ధృతిని॥ రామ॥

మేకొని యుదకము మీకు దెచ్చితిని జేకొని త్రాగుడు నడిగ; నా కృత్యము మానసమున నుంపక నను గృప గనుగొను డనగ॥ రామా॥

వ. అంత వారు మూర్ఛపోయి కొంతవడికిఁ దెలిసి కొడుకుం గూర్చి-

జోగిరాగము: ఆదితాళము.

మా పుత్రరత్నమా, నీవు నన్ను బాసిపోతివా ! ॥ మా॥ నీవు మాపైనగలభక్తి మఱచిపోయితివా! భూపతి నెపమున భువి నింగట్టితో బాపు రేవిధి యెడబాపెను మసలను॥ మా॥ మాకెవ్వరింక దిక్కు మర్యాద చేయగా ! గాకులకొల్ల చేసి కదలి పోతివిగా ! యీకానలలో నెటుల మెలగుదువు! చీకుల ! నెవ్వరు నెట్టబట్టుదురు? ॥ మా॥ భూమీశు చేత నేడు పొలియగ నాయెగా ! శ్రీమాతృగుండ శౌరి ప్రేమ లేదాయెగా ! శ్రీమీఱి చిరంజీవివి గమ్మని మే మను మాటలు మిథ్య లాయెనుగా॥ మాపుత్ర॥

వ. ఇట్లు దుఃఖించి యొక్కకేలకు ధైర్యము బూని,-

తో: క్షితిపాలక నీవు పుణ్యంబు చేర్చియు జనిచెప్పుము త్వరలోన। నతులితగుణ మాసుతు డరిగిన యాగతికి జోనామే మనిన.

గీ. అటులఁ జనిఁ జేర్చి తెలిపిన; నంత వార
లగ్నిలోఁ జొచ్చి 'మునుగా నూయముల నీవుఁ
బుత్రశోకాగ్ని చేతనే పొలియుగల' న
టంచు శపియించి యొడలు దహించి చనిరి.

తో: కావున నా శాపకాలము నచ్చెనుఁ గాదది వ్యర్థము నిజము; వేవేగంబున బోవుచు ప్రాణము వెలుగదో, నిల్వ నవశము ॥ రామ ॥

వ. అని కౌసల్యకుఁ జెప్పి తత్క్షణంబున—

శా. 'హా రామా ! సుగుణాకరా ! ప్రియసుతా ! హా సీత ! హా లక్ష్మణా!
మీరున్ నన్నుడఁబాసి పోవుచుంటిరే మిముఁ విసర్జింపఁ జే
నూరేఁ కైకను దూఱఁగా నేల; విధి బల్ ప్రగూఢత్వముం బూనెనా
చారాటమ్ములన మైదోఱంగి చనె నస్త్రాంగుల్ ప్రతాపింపఁగా.

ఆ॥ తోహార: అంతట గౌసల్యాది మానినులు హాహాకారము తోడ, నెంతయు వగచుచు, నెదలు మోదుకొని వంతమునిఁగి గోడాడ॥ రా॥

కౌసల్య - జోగి: ఆదితాళము.

సుగుణాకరా! రణభీకరా! నృపలోకశేఖరా! యిహలోక భోగము సరిపోక వేగము నిరాకరించి పొందితే! పరలోకసౌఖ్యము॥సుగు॥ నిను దూలనాడితి! గడుజాలిబెట్టితి! సుశీలుడవని నీమది గనఁజాల కెన్నితి॥ సుగు॥ అల్లకైకకృత్యము బహు శోకమూలము। అనేక మైనకష్టము లెపె లేక దోచెను॥ సుగు॥ ధర మోక్షగుండనాథుడు, కక్షగట్టినా సురక్షితంబుగల్గునా! తల వ్రాత దొలగునా!॥ సుగు॥

వ. ఇట్లు రాజకాంతలు దుఃఖించుచుండ.—

తోహ: తెల్లవాఱగను దెలిసియు బురజను లెల్లరు గుములంబు వచ్చి, గొల్లున నందఱుగూడి యేడువగ గొల్లురేగె; నది చూచి॥రామ॥

చ. గురుఁడు వసిష్ఠమౌని చని గొబ్బున నందఱి నూఱడించి, భూ
వరతిలకమ్ము దైలమునఁ బక్వముఁ జేయఁగ బంచి దూతనో
కర్రుని గిరివ్రజమ్మునకుఁ గైక సుతుంగొని తేఱఁబంచె; వాఁ
డరిగి వసిష్ఠునాజ్ఞ భరతాగులకుం దెలిపెఁ వినీతుఁడై.

తోహ: విని భరతుం డతి వికలచిత్తుడయి తనవారలు వీడ్కొలుప, గనుల నశ్రువులు గార్చుచుఁగాళులు గడగడలాడుచుఁ గలఁప ॥రామ॥

శంకరాభరణము-ఆదితాళము.

ఓహో బంధులార, నే నయోధ్య కేగుచుంగదా :! యాహా ! నన్ను బిలువ భటుని నంపిరి యోజించెదా॥ ఓ॥ రాము డెందు బోయినాడో ! రాజుమాటదెలియదు ! ఏమికారణమో ! నా కేమి దోపగా లేదు॥ ఓ॥ దక్షుఁడగుచు వసిష్ఠుఁడు దాను బంపెనేమో ! హా! మోక్షగుండశౌరి కెఱుక మోస మేమో వచ్చె హా!॥ ఓహో॥

వ. అప్పుడు శత్రుఘ్న సహితంబుగా భరతుండు శీఘ్రయానంబున సాకేతనగరంబుఁ జేరి కళాహీనముగానున్న యా నగరంబును గని ఖిన్నుండయి రథంబు దిగి మాతృగృహంబున కరిగి యొంటిగా నున్న తల్లికినమస్కరించిన లేవనెత్తి దీవించి యిట్లనియె:

తోహర: మాతులు డత్తయు మాతామహియును దాతయు జుట్టంబులును; బ్రీతిగ గుశలం బేకద! యన విని మాతకు దా నిట్లనెను॥ రా॥

మధ్యమావతి: ఆదితాళము.

ఎందుబోయె నాతండ్రి నేఁడు॥ యెం॥ ఎందు బోయె! మది యందు దోప లేదు; ముందు నీదు గృహమందు నిలిచి తనడెందమునను నానందమును నిపు డిందు లేడాయె తండ్రి॥ ఎం॥ దుందుభిరవముల సందడు లలరగ వందిమాగధులు బృందములై తనముందర గొలువగ సుందరముగ జెలు వొందు భూమీంద్రు డిపు॥ డెం॥ ఈక్షితి నారాయణకవి నేలెడు మోక్షగుండపురదక్షుకు దయతో నీక్షణమున ప్రతిపక్ష గణంబుల శిక్ష జేసెడిదక్షు॥ డెందు॥

వ. ఇట్లడిగి కించిన్మాత్రంబు దుఃఖితుండయిన, కైకయిట్లనియె-

తో: వగవ నేల సుత వాడి మేధముఖవర యాజకు లేగతికి దగ జనుదురో యాస్థానమునకు మీతండ్రి సేరె సద్గతికి॥ రామ॥

తో: అనగా నామాట వినగా మూర్ఛిలి, యవనిపైనిబడి పొరలి, గొనకొని శత్రుఘ్నునిసహితంబుగ గొంతవడికి దెప్పిరిలి॥ రామ॥

క. నాయన స్వర్గమునకుఁ దాఁ
బోయెడు సమయంబునందుఁ బొలుపుగ మాకున్
ఏయే బుద్ధులు గఱపెను?
నాయెడదయయుంచి తెలుపు నను గన్నమ్మా!

వ. అనినఁ దల్లి యిట్లనియె:

తో: శ్రీరాముని నాసీతను లక్ష్మణు సాకెకు దలపోయుచును, దోరపుదుఃఖముతోఁ బాగులుచు గడతేరె ననగ విని యనెను॥ రామ॥

వా రెచటికి నావలెనే పోయిరో వారక దెలుపఁ గదమ్మా చేరువ కోకరును జేరనిహేతువు జెప్పు మనగ నాకొమ్మ॥ రామ॥

జంఝూటి-ఆదితాళము.

విను తనయా! తెలిపెద॥విను॥ విను గురించి చేసిన నాకృషి ॥విను॥ నట్టడవికి రఘునాథు నంపగా, పట్టము నీకును గట్టగను గట్టిగ గోరితి గాంతునితో ॥విను॥ రెండువరము లిడి యుండె గాన మీతండ్రి యవియు లే దనలేక, దండిమనసుతో దయచేసెను విను ॥తన॥ దీక్షగ సీతా దేవి లక్ష్మణు లాక్షణమున రా నడవులకు, మోక్షగుండపతి సాక్షిగ జనె॥విను తన॥

గీ. వారి నంపి పిదప వారిపైఁ బ్రియమునఁ
బాగిలి పొగిలి చచ్చె పుడమిఱేడు!
కొదువ యేమి యింకఁ! కుతలంబు నేలుము
తనయ, యనిన, నతఁడు గనలి పలికె.

కీర్తన:ఆదితాళము.

పో పో గదే పో గదే పాపాత్మురాల! ॥పో॥ నీపట్టినై ధరనే బుట్టులే రోత॥ పో॥ మాత వనుచు నిఁక బ్రీతిగ గన వచ్చునే తండ్రి జంపిన ఘాతుకురాలవు॥ పో॥ అన్నను వనముల కంపి యీ రాజ్యమున న్నేలు మనెదవు నాలుకెటు లాడె॥ బోపో॥ శ్రీమోక్షగుండపురీశుని సాక్షిగ వేమాఱు నీమోము వీక్షింపఁగానొల్ల ॥పో॥

వ. అని యిట్లు కఠోరంబుగాఁ బలుకుచున్న యెడఁ జూడ వచ్చిన వారిలోఁ గొంద ఱీ మంథరవల్లనే యింతతొందర గలిగె నన, విని శత్రుఘ్నుండు క్రోత్రవంతంబున లేచి,—

ఘూనియుండ నికఁ గూల్చి వేతునని పూనికతో
హత్యకు మదిసంశయపడి మాని కొంత సైరించి
జంపగ దలచిన నిది మాతృద్రోహం బనుచు
పద కౌసల్యా,వరగృహముస కన వినుము॥ రాము॥

) యిరువురుఁ గౌసల్యనగరంబునకుఁ జని భర్తృవి
ప్రిము నామెపదంబులఁ బడి యేడ్చిన, నా

, తండ్రి, సర్వము దల్లిచే నెమ్మది విని యుండుదువు;
నేలుము నీ విక నిష్ఠురంబులు నొదవు॥ రా॥ రామ
జయును నారలచీరెలు ధరియించి, ధీమతి నడవుల
నేవుడె దిక్కు-న గాంచి॥ రాము॥
భరతుం డిట్లనియె,

హిం. తోడి–ఆదితాళము.

దామె తల్లీ! యిక నేమిసేతునే! కుటిలాత్మురాలు
,ము॥ యె॥

,ల్లనిఁమకైకేఁగి యుంచునేని బాధికట బ్రహ్మ
ంచుము॥ ఈ॥ గురుని వసిష్ఠుని తరుణితో గూడను
ు బొందుదు॥ ఈ॥ నాతల్లి మోక్షగుండ నాథుని
జేసి యెఱుగను మన్నించు॥ మెబుదోప॥

తుండు ప్రమాణపూర్వకముగాఁ బలికె. కౌసల్య
ు లేవ నెత్తి 'నాయనా! నీమనోభావంబుఁ గన
వించుచు నొకరి నొకరిగౌగిలించుకొని యెలుఁగెత్తి
శిష్ఠుండు వచ్చి భరతునితో నిట్లనియె:

ర్వమును భావ్యము! చచ్చినవారు వత్తురే!
జ్ఞనుల సన్నుతిఁగాంచు కుమారులం గనేఁ;

తగిలె సమస్త భోగములఁ; దద్జ్ఞత నొప్పి దివంబుఁ జేరె; నా
యగణిత ధర్మశీలునకు నైపలవించుట పామరత్వమా!

సీ. దేహ మెల్లప్పుడు దిరముగా నుండదు
మృత్యువు వెన్నంటి మెలఁగుచుండు;
సర్వసంపదలు నశాశ్వతంబులుకర్మ
ఫలితంబు గుదువక వాసి చనదు;
దారపుత్రాదులు దారు సూ వెన్వెంట
మాయాకృతంబు లీమమత లెల్ల;
బాల్యకౌమార యౌవన జరావస్థలు
సమత నెల్లపుడొక్క క్రమతఁ గనునె?

గీ. ఇట్టితనువుల నెన్నిటి నెత్తినాఁడొ!
పుట్టివచ్చుట సహజంబుభూతతతికి
నశ్వరం బగుదీనిని నమ్మరార్యు;
లింక దుఃఖించినను ఫల మేమి భరత!

క. చినిగినగుడ్డలు విడిచియు
మనుజులు క్రొత్తవి ధరించుమాడ్కిని తనువుల్
వెనుకటివి విడిచి నూతన
తనువుల్ గాలక్రమానఁ దాల్తురు జీవుల్.

క. కావున విజ్ఞతఁ గైకొని
చావులు బుట్టువులు రెండు సమ మని మదిలో
భావించియు, సంస్కారము
గావింపుము తండ్రి కిపుడుఁ గడుభక్తి మెయిన్.

వ. అని బోధించిన వసిష్ఠునివాక్యంబులవలనఁ దెలివినొంది తైలద్రోణంబుననున్న తండ్రి కళేబరంబు దీయించి విధ్యుక్తముగా నగ్నిసంస్కారంబుచేసి దశరాత్రంబులు కర్మ మాచరించి, వేదవిదులగు

విప్రులకు షోడశమహాదానంబు లిచ్చి, సభాస్థానంబునఁ బరిజనమంత్రి సహితంబుగాఁ గొలువు దీరియున్న భరతునకు వసిష్ఠముని యిట్లనియె:

క. మీతండ్రికి మాటుగ నీ
వీతటి భూభరణము౯ వహింపుము; కౌస
ల్యాతనయుఁడు పిమ్మటఁ బృ
థ్వీతలము భరించుచుండు విబుధహితముగా.

ఝంఝూటి: రూపకము.

రాముని సేవింప బోదు- రాజ్య మేటికి? ఓమునీంద్ర, ఇహ సుఖము లెల్లను నే నుల్లంబున ॥రా॥ కాఅడవుల రాము డుండ నూరం నుందునా ! మాఁటుమాట లేదు రేపు మనమందఱ మరుదెంతము ॥ రా॥ కైకదప్ప స్త్రీపురుషులు గడమువారలు ప్రాకటముగ మోక్షగుండ పతికృపతో రావచ్చును॥ రాము॥

తోహ: రాముని దోడ్కొని-రయమున వచ్చియు రాజ్యము వే గట్టెదను; ఆమహానీయుఁడు రానియెడల నే నందే గడపెదను. ॥రా ॥

వ. అని నిశ్చయించియేగిన తరువాత వసిష్ఠాదిమునులును సుమంత్రాదులును దల్లులును జతురంగబలంబులును బౌరులును గూడి రా భరత శత్రుఘ్నులు గదలి గంగాతీరంబునకుఁ జనిన, గుహుండు సూచి,—

గీ 'కాననంబుల దిరిగి రాఘవుఁడు మరల
వచ్చునో! యంచుదండెత్తి వచ్చుచున్న
యటులఁ దోచును నీరాక ! నైన నేమి
నన్ను గెలిచియుఁ బొమ్ము నీ' వన్న ననియె:

గీ 'రాముఁ బ్రార్థించి తోడ్తెచ్చి రాజ్యమియ్యఁ
బోవుచున్నాడ' నన్న, నుప్పొంగి యతఁడు-

ఫండ్లు పాలును దేనియల్ బడవలందు
నుంచి యందఱు నదిని దాఁటించె నపుడు.

వ. భరతశత్రుఘ్నులు రామలక్ష్మణులవలెనే జటావల్కలములు ధరించి యానాఁడు భరద్వాజాశ్రమంబుఁ జేరిన, నతండు—

తోహర: పురి నీ కిచ్చియు బోయిన రామునిఁ బోనియ్యంగా లేవా! భరతా! యిటువెంబడిఁ బడి వారలదఱుమఁగ జను చున్నావా! ॥రామ॥

తోహర: అనిన, భయపడి 'మునివర! రామునిఁ గొని దెచ్చి ప్రభునిఁ జేయఁగ, జనుచున్నా' నన, సంతసించి యాయనయాతిథ్యం బీయఁగ ॥రామ॥

వ. అంనుండి మఱునాఁడు బయలుదేఱి చిత్రకూటాద్రిఁ జేరఁ వచ్చినఁ గాంచి లక్ష్మణుండు మునిజనపరివృతుండయిన యగ్రజుఁ గాంచి,—

కీర్తన: ఆదితాళము.

వారెవరో! చూడుము॥ వా॥ వివిధసేనలతో వెడలివచ్చు ॥వారె॥ సమరథు లున్నారుగా! అతిరథు లున్నారుగా! రథ హయ భట వారణ ములుగల॥ వారె॥ ఇనకులుఁలచిన్నియ నెసయఁగలిగి మన దెస కలరి వచ్చు॥ వారె॥ ప్రతిపక్షవీరులో! ప్రతిమోతుగుండపుర రక్షక యల॥ వారె॥

వ. అనిన, రాఘవుండు—

తో: భరతుఁడు మనలను బురికిఁ బిలువఁగా, వచ్చువాఁడు కాఁబోలు! సరగున సీమది సంశయముడుగుము సౌమిత్రీ యిక జాలు॥ రామ॥

తో: అనుకొనుచుండగ నంతలోన వారరుదెంచిన ముదమంది, జనముల కంజలి సంఘటించి దీవనలఁ గ్రమంబున నంది॥ రామ॥

క. కులగురునకు దండము లిడి
యాలరుచు 'ధన్యుండ నైతి, నయ్యా, మాత
ల్లెలఁ దమ్ములు వచ్చిరి యిట
నలవడి మాయయ్య యేడి? యగపడ' డనఁగన్,

వ. అనిన వసిష్ఠుం డిట్లనియె.

వ-ద్వి. మిమ్ము గానలఁ గంపి మేదినీవిభుఁడు
మిమ్ము దలంచుచు మృతుఁడయ్యె నంత
భరతుని బిలిపించి, పరలోకవిధుల
బరువడిఁ జేయించి ప్రభువు గమ్మన్న
నొల్లక మిముఁ జూడ నొయ్యన వచ్చె
తల్లులతోఁ గూడ దశరథరామ!
అనుపల్కు లాలించి, యా రామవిభుఁడు
జనకజా-లక్ష్మణసహితంబుగాఁగ
గనువడి మూర్ఛిల్లి గ్రక్కునఁ దెలిసి
నుడియుచు నిట్లని శోకింపఁ దొడఁగె.

సాం. తోడి: రూపకము.

తండ్రి! పోతివా! కన్న ||తం|| తీవ్రమయిన వైకల్యోర్కు-దీర్చి పోతివా ||తం|| కొడుకులకొఱకు వెతగుడిచియుఁ గడకు బడలి చెంత నెవరు లేక బాసిపోతివా|| తం|| చాలకాలము నీచాటున మేము లీల మెలగుప్రాప్తి మాకు లేకపోయెను|| తండ్రి|| ఎంతదలచితో! మ మ్మెంత బిలచితో! సంతతంబు మాటుగుండపాపము తెలుకగు|| తండ్రి||

వ. అప్పుడు వచ్చిన వారందఱు కన్నీరు మున్నీరుగాఁ బొఱలి నేడ్వ, వసిష్ఠుండు శాంతవచనంబులఁ వారందఱ నూరార్చి రామునిఁ దగ్గఱి,—

క. లోకంబులు గల్పింపను,
బ్రాకటముగఁ బెంపఁ ద్రుంపఁ బటువయ్యు నిటుల్

బాప్రికృతిని రీతి నీకున్
శోకింపఁగ నేల సకల సురగణపాలా!

వ. నీయంతవాని కిది తగునే! దుఃఖించినఁ జచ్చినవారు వత్తురే! తె మ్మన, గురువాక్యంబునలన రాముండు దేఱి తమ్మునితోఁ గూడ గంగానదియందు స్నాతుండయి తండ్రికి వాసోదక పిండోదకములనిచ్చి యాదిన ముపవసించి, మఱుదినంబున స్నానంబుఁజేసి యథాస్థానంబు నకు వచ్చి మునిజనపరివృతుండై యున్న యన్నకు భరతుండు సాష్టాంగనమస్కారము లర్పించిన, రాముం డిట్లనియె:

క. పితృవాక్యపాలనకు నే
ధృతితోఁగానలకుఁ నేగుదెంచితి; నీవున్
క్షితిభారముఁ దాల్పక యీ
గతి నడవికి రాఁగ నేమి కారణ మనుజా !

వ. అనినఁ భరతుండు దీనాననుం డగుచు నిట్లనియె:

ఝ్యాండుస్వరము: ఆదితాళము.

రామచంద్ర, రమ్మికఁ! రాజ్యమును గొమ్మిక! స్వామి, నిన్ను వీడి చనను నేను బురికిఁక! భూమిఁబాలింపగ బోల నేను; శీఘ్రమిూఱ మిూపంపుఁజేసెదను॥ రాము॥ కపటచిత్తురాలగు కైకమాట దలపకు; తపనకులజ, నామెడ దప్పులేదు చొప్పడ; విపులాటవుల కేగు టిక మానుము; కృప యుంచు నామిూద గేవలము॥ రామ॥ మోక్షగుండ దేవునిసాక్షిగ నీవు రా నని పక్షపాత ముంచిన బాదములు విడుతునా! లక్ష్మణ-సీతలు లలితాంగులు అక్షయ కష్టము లంద లేరు॥ రామ॥

వ. అనిన శ్రీరామచంద్రుం డిట్లనియె:

క. జనకునియాజ్ఞను దాటఁగఁ
జనునా ! రాజ్యంబు నీ కొసంగియు నను గా
ననములకు నరుగ మనియెను;
బనివడి నెఱవేర్చుకున్నఁ బాపము గాదా ?

వ. అనిన భరతుండు శోకవ్యాకులచిత్తుండై యొక్క-దర్భాసనంబునఁ గూర్చుండి యిట్లనియె:

తో: ప్రాణాయామము బట్టియు నేనుఁ బ్రాణంబులు బో విడుతు; గాన మీరు రాక యయోధ్యకు నే బోను సత్య మని యనెను॥ రా॥

వ. అంత భరతుని మనోనిశ్చయంబునకు నేమి చెప్పుటకు దోఁపక శ్రీరాముండు గన్నుఁ గీటిన, వసిష్ఠుండు భరతున కభిముఖుండయి యిట్లనియె:

ఆటతాళము (సాయనా) వరు.

అగ్రజుశాసన మాలింపరాదా! వ్యగ్రతగా నీవు వర్తింపవలెనా! ॥అ॥ కారణ-కార్యము లారయవలదా ! తీరు మిక్కిళులు దెలియగవలదా॥అ॥ రావణు గూల్చి సురావళి నెల్లను బ్రోవగ బుట్టిన దేవుడు గాడా॥ అ॥ ఆపనిదీర్పగ నది కడుమే లగు; పాపాత్ము లెల్లరు బలిసిరి భూమిని॥ అ॥ మోక్షగుండ పురాధ్యక్షునివల్లనే రాక్షసకులములు శిక్షింప బడ నగు॥ అ॥

తో: తిరిగి రాముడరుదెంచిన నాపని దీర్చువార లిక నేరీ! చెరి యొక కార్యము జేయుడు జనులకు క్షేమం బగు నని సూరి॥ రామ॥

సం-వ. ఇట్లు భరతునకుఁ దెలిపి రామునింగాంచి,

వసి-తోహార: పదియు నాలుగబ్దంబులు నిండినపిదప నయోధ్యకురండి! సదమలముగ సజ్జను లౌ ననగా బృథివి నెల్ల నేలండి॥ రామ॥

వ. అని తెలిపిన,

క. ఇందుకు రాముఁ డొడంబడె
నందుకు భరతుండు నొవ్వి నటుపిమ్మటఁ దా
వందన మొనరిచి సభవా
రందఱువిన భరతుఁడనియె నగ్రజుతోడన్.

గీ. అయ్యతర్వాత ప్రభుతనీదగుచుగాని,
నాకు దగదయ్య! సింహాసనంబు నెక్కఁ
బాదుకల నిమ్ము వాని కే భక్తితోడఁ
జేసికొనియెద రాజ్యాభిషేక మింక.

గీ. పాదుకల నిమ్ము; నెమ్మి నీవచ్చుదాఁక
గొలిచి యేర్పడి నెట్టులో సలుపుచుందు
గడవులో రాక తడసిన గరముఁదీని
చత్తునీపాద మాన నిజమ్ము నమ్ము.

వ. అనిన రాముండిట్లనియె

తోహర: 'తమ్ముఁడ! నీయిష్టమ్మురీతిగా, దప్పక నే జేసెదను; బొమ్మిక బాదుకలిమ్మంటివి వైకొమ్మని యిచ్చెను దయను॥ రామ॥

వ. అంత భరతుఁ డానందమొంది పాదుకల శిరసావహించి రామునకుఁ బునఃపునః ప్రణామంబు లాచరించిన, దీవించి యిట్లనియె:

కీర్తన: అటతాళము.

ప్రజలను బాలింపుమీ తమ్ముఁడ! ॥ప్ర॥ సుజనుల గాంచి సారిది బూజించి వృజినపథంబుల నెఱిఁగి తొలంచుచు॥ ప్ర॥ నీతి మానక ఖ్యాతిఁ బోనీకఁ దాతతండ్రులబోలి ధర్మసుగుణముగా॥ ప్ర॥ పేదసాదలను బ్రీతితోఁగనుచు నాదరమున మితముయిన పన్నుగొనుచు॥ ప్ర॥ రాక్షసనాశు మోతుగుండేశు నక్షయఫలదుని నర్చనజేయుచు॥ ప్ర॥

వ. అని బోధించి శత్రుఘ్నుని భరతునికి సహాయంబుగా నుండుమని నియమించి తల్లులకుఁ మగుడ నమస్కరించిన, కైక రామున కిట్లనియె:

తో॥: నీవు దేవుడవు; నిర్వికారుడవు; కేవలపరిపూర్ణుడవు; పావనజునకు నయిన దెలియ దరమవునే! పరమాత్ముఁడవు॥ రామ॥

కపటినిపాపిని కష్టచిత్తను నృపహంతను గావుననను, నపరాధము నీకాచరించితినిఁ నపనయించి కావు నను॥ రామ॥

వ. అనిన రాముండిట్లనియె:

తో: దైవకృతంబీసర్వం బని మది భావింపుము నాతల్లీ! వనవాసము గడపి సుఖముగా వచ్చెదను నే మళ్లీ ॥ రా॥ అసురజీవన మవలద్రోచి పరమాత్మధ్యానము బూనుదు; సుస్థిరపదవికిం జూపు మార్గమది; శోకమేటికింక మానుము॥ రా॥

వ. అని దైవసన్నిధాన విజ్ఞాపనంబుం గావించి యయోధ్య నుండి సీతాకాంతుని, గదలి వచ్చిన మార్గంబుననే శీఘ్రయానంబున సచివభటసహితంబుగా నయోధ్యం జేరి యందు ప్రాకార సింహాసనంబు నిలిపి తా నందుండ నొల్లక భరతుండు —

క. నందిగ్రామమున జేరియు
నందున్ సింహాసనమున నాపాదుకలం
బొందుగ నిలిపియు నిరతముం
జందనకుసుమములం బూజ సల్పుచు నుండెన్ —

తో. ఫలభోజనమును వసుధాశయనము బ్రహ్మచర్యమును గాగ, సలలితసుగుణములు సల్పుచు దివ్యాదినసహితముగ నెగడెను నేగ ॥ రా॥ పాదుకాజ్ఞచేం బాలన జేయుచు బహునాళ్లును వర్షములు గాదగు కాలము గణనము జేయుచు గడుపుచు నుండె దినములు ॥ రాము॥

గీ. అక్కడ రాముండు మదిలో
నిక్కముగాం దలంచ నిచట నిలిచిన జాగుల
ఇక్కడికి వచ్చుచుందురు
చక్కగ నక్కడికి నయిన జన దగు ననుచున్.

తో: అని తొలుబ్బరి నారాయణపిళ్లె రామాయణమును గాచిన కథను - ఘనముగం జెప్పెను గుణుల నయోధ్యకాండము దీనికథను సుధను॥ రామ॥

ఇది వినువారల కిహసౌఖ్యంబులు గొదువలేక చేకురును ముదమున దుదకును ముక్తి లభించును మోక్షగుండహరికృపను॥ రా॥ రామ! రామా! యనవే! శ్రీరామాయణకథ వినవే! గౌరీ!॥ రా॥

క. నాచేతనైన కొలందిని
జూచి రచించితిని. దీని; సుజనులు నెఱసుల్
దోఁచినయెడ దిద్దుదు రని
నా చిత్తములోన నమ్మినా ననయంబున్.

అయోధ్యాకాండము-హరికథ.

సంపూర్ణము.

శ్రీ రామచంద్ర గురు పరబ్రహ్మణేనమః

అవిఘ్నమస్తు.

శ్రీమోక్షగుండరామాయణము

హరికథ.

ఆరణ్యకాండము.

క. శ్రీరామగుణ కథామృత
సారము జవులూరఁ జెవుల సక్తతఁ గ్రోలం
గోరెడు భాగవతాళికి
వారక కావ్యములు కొంగుబంగార మగుఁగ.

వ. అంత శ్రీమద్రామమూర్తికిఁ జిత్రకూటాద్రియందున్న ఋషికాంతలు మంగళహారతులుపాడి రెట్లనిన—

సురట: ఆటతాళము.

మా రఘుకులజాత! మహిజాసమేత! జయమంగళం-శుభమంగళం
మారకోటి సుకుమారశరీరా! జయమంగళం శుభమంగళం॥
మానివ్యాఘ్రగోచర! మహితతేజ నీకు మంగళం శుభమంగళం॥
మానితకామక్రోధాదిఖండన జయమంగళం శుభమంగళం॥
మండలోజ్జ్వల మోక్షగుండరాఘవ! జయమంగళం, శుభమంగళం॥
మహినారాయణకవి మానసాధీన! జయమంగళం శుభమంగళం॥

వ. అనంతరము శ్రీరామలక్ష్మణు లచటి మునుల వీడ్కొ-కదలి యత్రిమహాముని యాశ్రమంబుఁ బ్రవేశించిరి. అమ్మహర్షి యెదుర్కొని తోడితెచ్చి పూజించె. సంతసించి రాముండిట్లనియె:

తో: వనయాత్రకు రావలసిన నెపమునసినుగనగలిగె మునీంద్రా!
అనయము నేను కృతార్థుడ నయితిని; నను బ్రోవు కృపాసాంద్రా! రా॥

వ. అనిన, నత్రిమహాముని యిట్లనియె:

కీర్తన: ఆదితాళము.

కరివరద కామితఫలదా! ప్రోవవే కరివరదా!॥

ధరను నీమాయలో దగులక మెలగగ దరమే యజహరసురల కైన॥ కరివర॥ నను బావనుని జేయగవచ్చిన నీ ననుమాటలు నా కద్భుతములు॥ కరివర॥ నారాయణకవినందిత! సంసారతారక! నే నికధన్యుడనో ॥కరివర॥ వసుధమోతుగుండవాస, దయానిధే, యసురుల బాధలు హరియింపుము॥ కరివర॥

వ. అంత ననసూయాదేవి సీతాదేవిని గని,—

తో: అన్నివిషయముల ననుసరింప దగు నధిపతిని బతివ్రతలు, గ్రన్నన నీ వటు గావించుటకయి కదలి వచ్చితివి మేలు॥రామ॥ చేడియ నీగతిఁ జెలగుచు దాఁ గొని యాడియు సమ్మానించెఁ; వాడని పూలునను, మాయని చీరెలు వరభూషలు నర్పించెఁ॥రా॥

వ. పిమ్మట రాముండు దండకావనమునకు మార్గముఁ జూప శిష్యులఁ బంపుమన నత్రియిట్లనియె:

క. లోకులకుఁ ద్రోవఁ జూపెడు
నీ కెవ్వరు త్రోవ జూప నేర్తురు వేడ్కన్
లోకానుసరణిచే నీ
వీకరణిం గోరితివి పరేశ! యనంతా!

వ. అటులనే బంపెద నని తనశిష్యులలోఁ గొందఱిని బంపె. వారి వెంబడి గదిలి,

రగడనుబోలిన కీర్తన.

దండకాటవికిని వారు దగజొచ్చిరి ధృతిని,
బెబ్బులు లెలుగులుఁ బొబ్బమెకంబులు,
గస్తురిమృగములు ఖడ్గశరభములు,
గండకఖగమ్ములు గొంఢమేనుగులు

సారంగసంఘంబులు గారెనుఁబోతులు,
సకలవిహంగాలియును, సామజవనంబులును,
సకల లరణ్యపు సకలజాలు సర్పాలు,
జెన్నులబోతులును జెలగుబోతులును,
కోతులగుంపులును గొండముచ్చులును,
దాసరిపాములు నాగసర నెల్లులు,
పెనుసివంగులును బొనుగుపిల్లులును
నుడుసులు కణుజులు నుడుతలు ముసుతలు
ఘూకాళిచయంబులు గాకులమూకలుఁ
మండలసర్పాగములు పులుగులగుంపులు,
భూతగణంబులు బేతాళంబులు,
బ్రహ్మరాక్షసులు పైపై నార్చుచు,
విరుగుచు జనులను విరుగొందించుచు॥ దండకా॥

వ. ఇట్లు దండకారణ్యంబుఁ జొచ్చి సౌమిత్రిసీతల వెనుకకుఁ బంపియొంటిగా నరణ్యంబునఁ బోవుచుండ,

తో: శూలము భుజమున, సొంపుగ దాల్చి కరాళవక్త్రమును దెఱచి, వాలాయముగా వచ్చె విరాధుఁడు వడి నార్చుచుఁ జేజెఱచి ॥రా॥

వ. ధనుర్లతల సీనాగమాలతోఁ గూడ గాఱడవిలో దూఱిదూఱి వచ్చెడు మీ రెవరు ? ఈ చరాచరంబులుగూడి వచ్చినను దూరంబున హరింపగల విరాధుండను. బ్రతుకఁ దలఁచిన సీతను విడిచి మీ రిరువుర కరుగుఁడు. అనిన రఘునృపుఁడు విరాధుని గనుంగొని,

చ. దశరథరాజసూనుఁడను, దానవ! నాది యయోధ్య; తండ్రిచే
విశదముగాఁగఁ బంపఁబడి వేగమ వచ్చితిఁ గానకున్; భవా
దృశములగు రాక్షసాళిని వధించుటయే పని నాకు; పత్ని యీ
శశిముఖి సీత; యీతఁ డనుజాతుఁడు లక్ష్మణుఁ; డేను రాముఁడన్.

వ. అనిన నతండు బెబ్బులింబోలు నాబొబ్బకు మునులుబ్బు చెడి తబ్బిబ్బయి బొటుకురు. మీ రన నెంత పంతంబుమీఱి యింతిం దలఁగా మీఁగొంతులు గోటికి రుధిరంబు గ్రోలుదురా! నరాధమా!

కమాచ్: ఆదితాళము.

నిలునిలు మోభూవరా ॥నిలు॥ బలిమిని నిను నే బట్టి వధింతును ॥నిలు॥బలము గలిగినన్ దలఁగక నీవునిలు॥నిలు॥ముప్పూరి నొకపరి గ్రొవ్వు సెడగ నే నవ్వుచు గైకొని నమలుదు నిక॥ నిలు॥ రాక్షసులకు నరభక్షణ మగు విధి; మోక్షగుండవిభుసాక్షిగ గదలక॥ నిలుమో॥

వ. అని ప్రగల్భంబు లాడుచు శూలంబుచే వైచి సీత నెత్తుకొని యాకాశంబున కెగిరిన,

తో: సరగున రాముఁడు శరములు వైచిన, సరకుగొనక పైకెగయు, బరువడి నొకఘనశరమున శూలము విఱుగగ రాముఁడు వ్రేయ॥రాము॥ అంతట సీతను నవని ద్రోయగను నాక్రందనమునరాఁగ, గాంతుకు రాముడు గరుడాస్త్రంబున గ్రక్కున దించెను బాఁగ॥ రా॥

వ. అప్పుడు,

గీ. ధరణిజంగొని, యర్ధచంద్రప్రయుక్తి
రాఘవుఁడుగూల్చె దైత్యు విరాధు వాని
ప్రాణతేజము దివ్యవిమాన మెక్కి-
చనుచు నిటు లనె రెండుహస్తములుమోడ్చి.

తో: విను రఘువర! నే విద్యాధరుడను! దూర్వాసుడు నన్నుగనలిశపించిన దనుజాకృతమై గడపితి నీక్రియ నేను॥ రామ॥ నీచే జచ్చితి; నిన్నునెఱింగితి; నీవు పరాత్పరు డగుదు; నీచకృత్యములు నేటికిబోయెను, నేను ముక్తి కిక జనుదు॥ రామ॥

వ. తదనంతరంబ శ్రీరామ-లక్ష్మణులు శరభంగముని యాశ్రమంబున కరిగిన నాతఁడెదు రేగి నమస్కరించి,—

కేదారగౌళ: అటతాళము.

స్వామి శ్రీరామ! రామచంద్ర నమో॥స్వామి శ్రీరామ॥రామ॥ నీసహితముగ నీమూర్తిని హృత్సుమంగాంచ దపమాచరింతును ॥స్వా॥ నే ధన్యుడ నయితి; నగడ తేరితి; నేటికి గోరికలు తీరె॥ స్వామి॥ మోక్షగుండ పురాఘృతక, నారాయణరక్ష, నీపాదములు నమ్మితి॥ స్వామి శ్రీరామచం॥

వ. అని కొనియాడి గంధ కుసుమాక్షతలుఁ గొని తెచ్చి పూజనం బొనరిచి, గందమూలఫలముల నొయ్యన నిచ్చిన నారగించి; రా వెనుకన దత్సమీప మునిబృందము లెల్లను రామచంద్రుగాం చను శరభంగమౌనియుటజమున్నను దాసేగుతూసాలమున్నన్.

తో. రాముడు సీతా లక్ష్మణయుతముగ నామునులకు మొక్క గను, నామోదంబున నందఱు రాముని నర్చించిరి భక్తిగను॥ రామ॥

వ. అప్పుడు.

సిం. కాఫి. ఆదితాళము.

తావకదాసులము రామ రామ! భావములను గొల్తుము! నన్ను వైకుంఠపదవు శ్రీదేవియు సీత యగు రామ॥ తావక॥

వరశంఖచక్రములు రామరామ! భరతశత్రుఘ్నులును; ధర లక్ష్మణుడే శేషుడు నగుచును లేసరిఁ బుట్టినవారు రామరామ॥ తావ॥

రాక్షసులను గూల్పను రామ, రక్షింప సాధులను, సీక్షితి గలిగితివి రామ, మోక్షగుండేసుడవని! రామ॥ తావ॥

వ. ఇట్లు పొగడి,

తో: తిమతిముని నాశ్రమములు సూడగ దనను రమ్మనుచు బిలువ, క్రమమదంబున జని కరికించను వారు పరమభక్తితో గొలువ॥ అచ్చటచ్చటను నస్థులు శిరములు నగపడ రాముం డనను; 'నిప్పు డెలుపు డివి మొక్కడి' వనగా - నెలమిని వారి ట్లనిరి॥ రామ॥

గీ. రక్కసులు రావణుని యాజ్ఞ నుక్కు మిగిలి
పరహితార్థుల నిరపాయకరుల మునుల
పలలముఁ మెక్కి పాఱవైవంగఁ బడిన
ప్రోవు లియ్యవి: పుత్త్ర లెమ్ములు మహాత్మ!
తాపసులరక్ష నీకు వ్రతమ్ముగాదె!
వ. అని వేడిన,

తో. సాధువులను గడుబాధచేయు నసురాధములను బోకుండ నీధర గూల్తును నిక వారలభయ మేమి మీకు లేకుండ॥ రామ॥

వ. అని శపథంబుగా రాముఁడు పలికిన, మునులందఱు డెందంబుల నానందంబు నొందుచు,

ఆర్యావృత్తము.

జయజయ తులసీదామా! జయజయ రవికులసుధాంబునిధి సోమా! జయజయ తారకనామా! జయజయ త్రిజగద్విభో! పరంధామా!

వ. ఇట్లు వారు పొగడుచుండఁ గ్రమంబున వారి యాశ్రమంబులన్నియు జూచుచు సుతీక్ష్ణాశ్రమంబుఁ జేరె. అందు.

తో: రామదివ్య మంత్రంబు జపించెడు నా మునివర్యుడు లేచిఁ రాముని కెదురుగ రయమున జని తా నేమముతోఁ దోడ్తెచ్చి॥ రా॥

ఆదితా: (గురుమహారాజ) వలె.

దశరథరామా! దశరథరామా! దైవలలామా!॥ దశరథ రామా॥ సరగున నీమంత్రజపమును సలుపగ దరమె! గౌరీతరుణికి నక్కగ॥ దశ॥ నీపదసేవయు నీసుదర్శనము నాప్రాప్తంబున నాకు లభించెను॥ దశ॥ అక్షయ సృష్టివిలక్షణ చిన్మయ! మోక్షగుండపురరక్ష పరాత్పర॥ దశ॥

వ. ఇటుల నుతించిన రామచంద్రుండు —

పంచచామరము.

సుతీక్ష్ణ నామమంత్రమున్ విశుద్ధితో జపించి హృ
ద్గతుండవైన నన్ను భక్తిఁ గాంచి గొల్చుచుండు వా!
నతిప్రమోద మయ్యె నాకు సద్గతి న్మోక్ష మిచ్చితిన్;
క్షితిన్ జనింప నింకమీఁద సిద్ధమో మునీశ్వరా!

వ. అని పలికి మఱియు,

తో: అరయగ మాగురు డగు నగస్త్యమునివరుని జూడ బోవలెను; బిఱబిఱ మా వెదువెంబడి ర మ్మని పిలిచికొనుచటు వెడలెను ||రామ||

వ. ఇట్లు పోవుచు,

క. సీతారాము లగస్త్య
భ్రాతృగృహాంగణము జేరి భక్తిని నాతం
డాతిథ్య మీయఁగొని సం
ప్రీతునిగాఁ జేసె నసిరి ప్రియమున నవలన్.

వ. ఇట్లు యగస్త్యాశ్రమంబు సమీపించి సుతీక్ష్ణమునిం గాంచి-

తో: మా గురునకు మా యాగమన వార్త సమీహితముగ నెఱిగింపన్, వేగము పొ మ్మనిన వెడలి సుతీక్ష్ణుఁడు దా గదిలెను రాముం డంపన్||

తో: ఆమహితాశ్రమమందు గురుఁడు శిష్యాళితన్నుఁ గూడన్ సామమునన్ శ్రీరామునిమహిమను శ్రావ్యముగాఁ బాడన్.

గీ. 'అనుఁగుఁదమ్ముఁడు నర్ధాంగి యనుగమింప
వచ్చె మిముఁ జూడనిదె రఘూద్వహుఁడుస్వామి'
యన్న నుపాంగి శిష్యసంపన్నుఁడగుచు
స్వాగత మిచ్చె నర్ఘ్యపాద్యముల గురుఁడు.

వ. ఇట్లు చని జానకీలక్ష్మణ యుతంబుగా రాముండు మ్రొక్కిన లేవ నెత్తి యాలింగనంబుఁ జేసికొని పర్ణశాలకు గొనివచ్చి పీఠం బిడి పూజించి ఫలహారంబులు వెట్టి అగస్త్యుడిట్లనియె:

బిలహరి: ఆదితాళము.

అత్యంతసంతోషము భవదాగమనంబు మా॥ కత్యంత॥ శ్రుత్యంతములచేత శోధించిచూచిన నిత్యానందమైననీదివ్యదర్శన॥ మత్యం॥ నీనామమంత్రానుష్ఠానతత్పరులకు మానుగ గోచర మా నీదుదర్శన। మత్యంత॥ మోతుకుగుండమందు మోహనరూపుతో సాక్షివై నిలిచిన సర్వజ్ఞ మీ రాక॥ యత్యంత॥

క. రాజస సాత్త్విక తామస
రాజితగుణములను గలిసి బ్రహ్మ హరి శివుల్
గాఁ జనియించియు జగముల
నోజను బుట్టించి పెంచి యుడుపుదు వనఘా.

తో: క్షీరాంభోనిధి తీరంబున సురలు జేరి యజాదులు వేడఁగన్, ఘోరరాక్షసులఁ గూల్ప దలచి యవతార మొందితివి నాడన్॥ రాము॥

క. అప్పటినుండియు దర్శన
మెప్పటి కగునో యటంచు నెదురారయుచున్
దప్పక యీ స్థలమున నే
నొప్పుగఁ దప మాచరించుచుందు ననంతా!

వ. నేటికిఁ బ్రత్యక్షం బైతివి నా మనోభీష్టంబు దీరె నేను కృతార్థుండ నైతి,

ఉత్సాహ వృత్తము.

గౌతమీతటంబునందుఁ గలుగు పంచవటికి నీ
సీతతోడ జేరు; మది వసింప మంచిదౌ నగున్
బ్రీతితో మునీంద్రు లందు పెక్కురుంద్రు రుచ్యవి
ఖ్యాతమౌ ఫలాదులచే నలరెదున్ సమృద్ధిగన్.

వ. అని చెప్పి యక్షయతూణీరబాణంబులును ఖడ్గంబులును మహేంద్రచాపంబును నిచ్చి వీడ్కొలిపిన నగస్త్యునకుఁ బునర్వందనంబులు సమర్పించి పంచవటికిఁ బోవుచున్న, నప్పుడు.—

తో : దారినను కొండనుబోలిన యాకారముతో గనబడిన। శూరుజటాయువుఁ జూచి । నమ్మదిని సోద్యమిది చెప్పవే॥ రా॥ తమ్ముఁడ ! లక్ష్మణా ! తెమ్మ ధనుర్బాణమ్ములు ద్రుంచెద వీని తెమ్మ, నవు డాలించి గృధ్రపతి, యమ్మయిఁబలికెను బూని॥ రామ॥

కాఫీ : ఏకతాళము.

రామనృప, జటాయు వనెడు నామము గలవాఁడ; నే భూమిపతికి దశరథునకుఁ బాలుపుగ సఖుఁడ॥ రామ॥ ఈ వనంబునందు నేను నిపుడు మెలఁగెద నో దేవ మీకు హితము నేను దెలుపఁ దొడఁగెద॥ రామ॥ పంచవటికి బోవుచున్నవారు మీరలు! మించిదనుజులప్పడపుడు మెలఁగు చుందురు॥ రామ॥ మోక్షగుండ దేవ, నిన్ను మోసపోదును! యాత్మకుమారి సరసి మేలు మందును॥ రామ॥

వ. కావున, నేను నధ్వాస్యుఁడఁగాను, మీ హితంబుఁ గోరువాఁడ ననుఁడు, మన్నించి యనంతరంబున—

మధురగతిరగడ — పల్లవి సహితము.

పంచవటికిఁ జనిరి వారు పంచవటికి జనిరి, కుంద కురంటక కోవిదారములు, జాదస తింగుక సాలవృక్షములు, మందారంబులు మామిడిగున్నలుఁ, బాగుగఁ జెలఁగెడు పొగడలుఁ బొన్నలు, మాలూరంబులు మాకందంబులు, దాళంబులు హింతాలచయంబులు, దాడింబంబులు గదంబవృక్షములు, నాణెములగు ఘననారికేళములు, కరక లుసిరికలుఁ గంటకఫలములు, గురువకములు న్యగ్రోధవృక్షములు, శ్రీగంధంబులుఁ జిరుబిల్వంబులు, బాగుగ జాతీఫలభూరుహములు, నౌదుంబరములు నశ్వత్థంబులు, మోదుగ లనఁటులు మొదలగు తరు

పులు, ఫల కిసలయ సుమ భరితము లగుచును, వెలయుచు నుండఁగ, వేగమె కనుచును, శుక పికరవములు సొంపుగ వినుచును, ప్రకటిత సీతా రామలక్ష్మణులు బంచవటికిఁ జనిరి॥

గీ. ఇటుల బంచవటికి నేగి, నిర్మలమైన
తావుఁ జూచి యచట దాశరథులు
పర్ణశాలఁ గట్టి బాగుగఁ బూజించి
యొసర నందుఁ జేరి రుత్సవమున.

వ. ఇట్లు పర్ణశాలయందు నివసించి మునుల సద్గోష్ఠితోఁ గాల క్షేపము చేయుచున్నంత—

సీ. అంతట లక్ష్మణుం డన్నకు వదినెకు
నుపచరించుచు నుండి, యొక్క నాఁడు
ఫలములుఁ దేఁ బోయి వనమున దిరుఁగుచో,
నురురుచుల్ దేలెడు నొక్క ఖడ్గ
మభిముఖమైరాఁగ నదిగొని యచ్చటి
వెదురుజొంపంబును జిదురుపలుగ
నటుకె; నాచోటఁ దన్మయుఁడగు ముని చచ్చె;
సౌమిత్రి యామునిచావుఁ జూచి

గీ. వెఱచి, మూర్ఛిల్లి తెప్పిరి వెతఁగుడుచుచు
నన్నకడకేగి నే బ్రహ్మహత్యఁజేసి
నాఁడ! గతి యేమి యని చరణముల వ్రాలి
వగవ నూరార్చి శ్రీరఘువర్యుఁ డనియె :

త్రో : అచటి మునులఁ గని, యయ్యా ! ఇది యెట్లని రాముఁడు ప్రశ్నింప । బ్రమరంబుగ వారలు స్వామీ ! భయపడకు డంచు వారింప॥ రామ॥

వ. శూర్పణఖమగని విద్యుజ్జిహ్వుఁడను వాని లంకకుఁ గాపుంచి రావణుఁడు దిగ్విజయార్థంబుగాఁ జనినవాఁడు—

గీ. అల్లలంకఁ దాన యపహరింపఁ దలంచి
మాయ నేర్వ నెటకొ పోయె నతఁడు!
రావణుఁడు వచ్చి భావమఱఁది మోస
మెఱిఁగి కనలి వెనుకఁ దఱలె వడిగ.

వ. పాతాళంబున నున్న యతనిఁ జేరి యనక్రవిక్రముండై—

తో: తప్పక యావనితల దునుమాడియు దనపురి జేరెను మఱల; జుప్పనాకతోఁ జెప్పి నీ యిష్టముచొప్పున బొ మ్మని యవల ॥ రాము॥

వ. శూర్పణఖ తనయుండు జంబుఁ డను వాఁడు దండ్రిపగదీర్పుటకయి సూర్యునిగూర్చి బహుకాలంబుఁ దపంబుఁ జేయుచున్న,—

గీ. తపమునకు మెచ్చి ఖడ్గమున్ దపనుఁడంపె;
తాను రాకయ నిముఁబంపెఁగాన నొల్ల
నంచుఁ గోపించి పొదదూఱి దనుజుఁ డుండె;
నదియ సౌమిత్రిచేఁ బడినట్టి కత్తి.

వ. ఇట్లలవడిన ఖడ్గముఁ బూని మీాతమ్ముఁడు—

తో. వెదురుజొంపమును జెదుముగ జంబునిను, విగతవదనుఁడై యొఱగె; నది గని ముని యని యదరుచు వచ్చెను ఇది మంచిది వెఁతిరిగె ॥రాము॥

తోహార: ఈవిధిగానే రావణానుజులజయించి బ్రోవు మ మ్మనిరి; తావకచిత్తము దయ యుంచ మని తాపసు లెల్లరు జనిరి॥ రాము॥

క. అంతట సీతారాముల
నెంతయుఁ బూజించి ఫలము లిచ్చు యథేచ్ఛన్;
సంతుష్టులఁ గావించుచు
సంతతమును గొల్చుచుండె సౌమిత్రితగన్.

వ. అప్పుడు చుప్పనాక యథాప్రకారము సుతునకు బోనపుటికి గొనివచ్చి ఖండితతనుం డయియున్న కొడుకుంగాంచి దుఃఖించి

యగ్నిసంస్కారంబుం జేసి సమీపస్థులయియున్న మునులను గాంచి క్రోధతామ్రాక్షియయి.

బేహాగ్: ఆదితాళము.

ఓహో పాపాత్ములారా! యిందు ద్రోహో మంచి దోహో॥ సాహసమున నింత ద్రోహము చేసినారయో॥ మారులేకయే నా కుమారు జంపినయట్టి వీరు డెవ్వడో వాని పేరు దెలుపుడు నాతో॥ నో॥ మోక్షగుండశౌరి యీక్షణమున వారిపక్షమైనను గాని శిక్ష జేయక మాన॥ నోహో॥

వ. అని కరాళించి పంటికి లభించిన శూర్పణఖ దెబ్బకుం దబ్బిబ్బునొంది జడదారులు వడవడ వడంకుచు,

ద్విపద. అనబోకు మమ్ముల నతివరో యొక్క
ముని కుమారుడు వచ్చి ముదమున వెనరు
జొంపంబు నఱకెడుచో నీసుతుండు
జంపంగ బడియె నాజడదారి పిదప
నాపర్ణశాలకు నరిగెను; నీవు
పోపోమ్ము వానిజంపుట కని పంపి
దీనికృతంబున దెగును రావణుండు
మానక గలుగును మనకు సౌఖ్యంబు
లని యుబ్బుచుండిరి యచటితాపసులు;
జనుదెంచె నాపర్ణశాలదగ్గఱకుం
జయ్యన నడుగులజాడవెంబడినిన
నయ్యసురాంగన నప్పుడుగాంచి,

క. నవ్వుచు రాముం డనియెను:
నివ్వనమున కేలవచ్చి? తెందుండువు నీ ?
వెవ్వరిదానవు? తెలుపుము
నివ్వెఱంగగు మాకు నేడు నినుం గన్నంతన్.

వ. అనినఁ జూప్పనాతి—

తో॥హా॥: రాక్షసరాజు లంకను నేలెను రావణు చెలియలి నగుదు; నీక్షణి నామేరు వినుము శూర్పణఖ; యెఱిగింపుము మీ రెవరు? రా॥

వ. అనియడిగిన రాముఁడు,—

కళ్యాణి: ఆదితాళము.

ఆకర్ణింపుము భామినీ॥ నిను॥ రాజకుమారుఁడను రాముఁడను నాపేరు సాకేత నగరము మాది॥ మాకు॥ సీతయును నాయనుకూలాంగన; సీతను తమ్ముఁడు నాడు॥ నాకు॥ ఈక్షితి దశరథుఁడు నేలెడు దండ్రి యగు మోక్షగుండపిభుసాక్షి ॥ ఆ॥

గీ. తండ్రియాజ్ఞఁ జేసి దండకవనములఁ
దిరుగ వచ్చినాము తెలియ నీవు;
నిన్ను మాఁగడను నేను వచ్చితి కేని
కతము వలసినన్ను గలిగియున్న !

వ. అని యడుగుటయు,

ఉ. రావణు నాజ్ఞఁ జేసియు నరణ్యమునన్ జరియింతు; నూనులన్
నీ వనమందుఁ దాపసులఁ జేరఁజూచిన మోహితాత్మనై
నావలవంత మానుదు; మట వచ్చిన వానిని నిచ్చదీరఁగా
భావజు కేళిలో బలిమిఁ బట్టి రమింతును; నెప్పుడున్న నే
వావిరి బట్టి ముంగుగా ముంచి చంపి; నా కొరకుండ రవ్వగున్.

కీం. కాఫి—అటతాళము.

మాఁగుకేళి దేలింపుమా మారకేళిరా నను ॥మారు॥ మారు బారి ద్రోయకుము కోరి నను మోహింపవే ॥మారు॥ వేడుకగ నీకు నారు నిను జూడఁగనుందు; నేను మోక్షగుండమారిలోడు నిను బాయ జాల॥ మారు॥

వ. అనిన శ్రీరాముం డిట్లనియె,—

తో: పరసతిఁ దల్లిగ భావింతును దుర్భరములు నీదుర్భాషల్ సరకున నాయనుజమ్మని లక్ష్మణు సరసకేఁగి గనుమాశల్! ॥రామ॥

అనవిని యా దనుజాంగన సౌమిత్రినిఁగని వలపుల దెలిపెన్ మనమున శ్రీరాముని భావమ్మనుగని యాతండిటు లనియెన్ ॥రామ॥

మత్తకోకిల-నేను వీరికి సేవకుండను నేఁడు నన్ను వరించినన్
జాన నీవును దాసి వౌదువు! చాల సిగ్గులుగల్గెడున్
గాన రాముఁడె నిన్ను నేలను గ్రక్కునన్ జను మన్న నా
దానవాంగన రాముఁ జేరి ముదమంబునన్ రతిగోరినన్.

క. ఇద్దఱితోఁ బడఁజాలను;
ముద్దియ లేనట్టివాఁడు ముదితరో యతఁడే
వ ద్దన్న నేమి! యాతని
యొద్దకె చను మన్నఁ గనలి యుగ్రరవమునన్.

తో: అచ్చటి కిచ్చటి కలయ ద్రిప్పుచును హాస్యము లాడెద రార చెచ్చెఱ నే నీ సీతను మ్రింగియు జెలగి నిన్ను దమితీఱ ॥రామ॥

తో: కూడుదు ననుచును గూయుచు గదిసిన కూళరక్కసిని జూచి పోడిమిచెడి యాభూమిజ వడకగ బొసగ లక్ష్మణుడు లేచి॥రామ॥

ఫరజు-ఆదితాళము.

కోరికను దీర్చెద - రారా వే చెలి॥ కో॥ నీరూపరేఖ నే గని నంత సారెకు మోహము మీఱె నే నీకు॥ కో॥ మది నే గందామని యంటిని గామిని విభవగ గల నటవే నీకు॥ కో॥ మోతుగుండహరి సాక్షిగ నీపని దీక్షగ నిప్పుడె తీర్చెదనే చెలి॥ కో॥

వ. అనిన విని కోపంబు విడిచి యానందంబున సౌమిత్రిని డగ్గఱిన రామునానతిఁ గయికొని లక్ష్మణుండు—

తో: కరమున ఖడ్గము బిఱబిఱ దాలిచి కదియ జేరి కడు నలుకన్, కఱకఱ నాసా కర్ణంబులుదెగ్గనఱికెనురక్తమ్ములుకన్॥రా॥

వ. ఇట్లు ముక్కు—చెవులుఁ దుదముట్ట గోసిన, రక్తంబేఱులై పాఱ, సిగ్గును దుఃఖంబును దనను ముంప శూర్పణఖ శీఘ్రయానంబున ఖరాసురుని యాస్థానంబునకుం జనిన, నవ్వికృతాకారంబుఁజూచి, ఖరాసురుఁడు——

క. నీ కీయవస్థ వచ్చుట
కే కారణ మమ్మ నాకు నెఱిఁగింపఁ దగున్;
శోకింపకు నే నిప్పుడె
లోకేశుల నైన క్షణములోన జయింతున్.

వ. అనిన, శూర్పణఖ యన్ననుగాంచి——

తో: రాముం డను నొక రాజకుమారుఁడు భీమబలుఁడు తమ్మునితోఁ భామామణితో వచ్చి గౌతమీసామీప్యంబున ధృతితో ॥రా॥ నెమ్మది నుండగ నే జని వలచిన సమ్మతి జూపక నేఁడు తమ్మునిచే కర్ణమ్ములు ముక్కు—ను దఱిగించెను నీవు మామా॥ రాము।

వ. అనిన, ఖరాసురుం డదరిపడి లేచి దూషణ త్రిశిరులు వెంట రాఁ జతుర్దశ సహస్రపరిమిత రాక్షసబలంబులఁ గూడుకొని కదలె. ఆ చప్పుడుప్పరంబు నిండి మెండుకొని దిగంతంబులు ప్రతిధ్వను లియ్యనది విని రాఘవుం డనుజుని జూచి,——

ఉ. రాక్షసకాంత పంపున దురంతకదానవు లొక్క—పెట్టునన్
లక్షకొలంది వత్తురదె లక్ష్మణ, చూచితె! నేను వారలన్
శిక్ష యొనర్తు నంతకును సీతను నొక్క—గుహాంతరాళముం
దీక్షణ ముంచి పోవు మిఁక నేగు మటంచును బంపి పిమ్మటన్.

వ. కోదండరాముం డఖండ ప్రచండ మార్తాండ సదృశకాండంబులు తండోపతండంబులుగాఁ గోదండంబున నంకించి యెదురు చూచుచున్నంతఁ దక్షిణంబున రాక్షసదళంబులు చుట్టుముట్టె,——

తో: కొట్టుడు తిట్టుడు పట్టుడు ముట్టుడు కోయుడు త్రోయుం డనుచు, నట్టహాసమున నసురులు తరు-శిల లంబులు వైచిరి తఱచు ॥రామ॥

వ. అప్పుడు,

తో. బాణపరంపర, బఱపి రాఘవుఁడు పటుతర సేనల నెల్ల, ప్రాణంబుల కెడబాపి నిముసమునఁ బరమమునులు రంజిల్ల ॥ రా॥

వ. అంత ఖరాసురుని యానతిఁ జిత్తంబునఁ గొని దూషణుండు భీషణంబుగాఁ జని,

కమాను: ఆదితాళము.

నీ వన నెంతరా ! నరాధమా నాకు॥ నీ వన॥ కావరమా తీవ రమా చేవ చెడ జ్రేవులు ప్రోవులుగా విదలించెద॥ నీ వన॥ మానవులా దానవుల బూని రణక్షోణిఁ జయింపగ మానుము మానుము ॥ నీవన॥ కండలును గుండెలును జెండెదను దండిగ। శ్రీమోతుకుండ విభుని యాన॥ నీ వన।

వ. అని ప్రగల్భంబు లాడి కొన్ని శరంబుల ముంచి మహాట్ట హాసంబుఁ జేసిన నవ్వి శ్రీరాముం డిట్లనియె:

తో: నీవారలగతి నీ వెఱిఁగియు నిటు నీ వేటికి జేరెదవు। చావు మూడి యిచ్చటికి వచ్చితివి గావున నిటు గూసెదవు॥ రామ॥

తో: మంచి దుండు మని మహనీయా స్త్రము మించి యు రంబును గాడ, నంచితముగ వేయంగ నవనిఁ బడి, యతఁడు నీల్గె నపు డాడ॥ రామ॥

క. పిమ్మటఁ ద్రిశిరుం డతి కో
పమ్మునఁ జనుదెంచి యోర బలవంతుఁడ వే !
రమ్మా నాయెదుటికి భీ
ర మ్మెల్లను గాంతు నని శరమ్ములు వైచెన్.

వ. నిర్వక్రపరాక్రమంబుగల శక్రద్వేషులు పెక్కండ్రు లెక్కకు మిక్కుటంబుగాఁ బిక్కటిల్లుచు నాచక్కికి వచ్చిన నొక్కొక్కరిని ముక్కలు ముక్కలుగా జెక్కి చిక్కువాపినాఁడ. ఎక్కడనో డాగి యుండి యిప్పు డొకండ విక్కడికి గ్రక్కున వచ్చితివి. తక్కక నీడొక్కఁజీల్చెద. నీకు ది క్కెవ్వఁడుండురా దానవా! ఇదివఱకు నా ప్రతాపముఁ గానవా!

తో: అని యొకఘనశరమును సంధించియు నతిభీకరమున వేయు మనకొని యాతనిమూఁపుశిరంబులు, దునిసి పడియె నాచాయ॥ రామ॥

వ. అంత ఖరాసురుండు కోపోద్దీపితుండై యెదిరించి వచ్చినఁ గాంచి, రాముఁడు——

పూరికల్యాణి: ఏకతాళము.

ఓరి దానవా, ఘోరక మానవా! చేర వచ్చినావా! యూరక జనవా! ॥ఓ॥ మున్ను నేఁడు, మున్నుగూరి నృత్యుడై యున్నవారి గన్న భ్రాతిపోక యేచు నన్ను దీరి చన్ను మీఁలకే మునికిని నన్ను జేరినన్ను జేరితివి॥ ఓరి॥ దండి మోత్కుగుండురక్షకుండనై యుండు కక్షు జంపు రాక్షసుల నిలజెంపు దీక్ష నొంపుదీక్ష వడసెను; నుంగు మోక్ష నిండ శిక్షయగు॥ ఓరిదాన॥

వ. అనిన ఖరాసురుం డిట్లనియె: దిట్టతనంబున లోకాధిపుండగు రావణు తోఁబుట్టువు మీఁద ముక్కు కోయుటకై వచ్చిన నట్టహాసంబున నట్టియపకారం బప్పుడు గట్టిగ నొనర్చితివి! కట్టా యిట్టిచెట్టవాని నెట్లు సహింపఁదగు. వెలుపగలు ముగిసిన సంయున బిగువుతప్పక జగడంబునకుఁ దగులు పడుము. నే మగవను గాను. నిన్నాగు రిగురఁ జేసెదఁ దులువా! నాయెదుట నిలువగలవా! అని పలికి కఱకుటమ్ములు పెక్కులు వైచిన, నోలయక రాముండు——

పంచచామరము.

కృథాభిమానమైన పల్కు విఱ్ఱవీఁగి పల్కఁగన్
బథంబుగాదు; నీవు మేటి బంటవైన నిల్వరా
మథింతు నీకు మర్మకుల్! గ్రగుంబునన్ రణోర్వినో
వధింతు నీశిరంబు నేడు వ్రయ్యవ్రయ్యలై పడన్!

వ. ఇట్లు పలికి యొక్క యమోఘాస్త్రంబు ధనువున సంధించి,

తో: ఆకర్ణాంతము లాఁగి విడువగను నది చని యాతని శిరము, బ్రాకటముగ నిలపైన గూల్చె సురవరులు మే లనఁగఁ గరను॥ రామ॥

వ. ఇట్లు ఖరాసురాది రాక్షసుల నిశ్శేషముగ వధించినపిమ్మట సీతాలక్ష్మణులు గుహాలోనుండి వచ్చి; నిహతులయిన రాక్షసుల గని యాశ్చర్యంబునొంది, రాముని కుపచరించి యిష్టగోష్ఠిగా నుండిరి.

తో: అంతశూర్పణఖ యాక్రందించుచు నపుడు లంకకును నటిగె; సంతోషంబున సభకు జేగి రాక్షసపతిపదముల కెఱగె॥ రామ॥

వ. అప్పుడు రావణుండు దాని వికృతాకారంబుఁ జూచి,

బేహాగ్ : ఆదితాళము

అపకార మెవ్వరు చేసిరమ్మ! వారిపేరు జెప్పుము విందు కొమ్మ! ఈతీరున దుఃఖపడకమ్మ! నారి వారిఁ బోరి చంపుదు॥ నప కార॥ ఆఖండలాదులు వచ్చినారా! మోతుగుండ హరి పంపినట్టి వారా! పొలసుదిండు వేరడ్డపడరైరా! తుండెములుగ జెండినేసెద॥ నపకార॥

వ. అనవుడు, చుప్పనాతి యిట్లనియె:

క. మునివేషధారి రాముం
డను రాజకుమారుఁ డొక్కఁ డటివయి దమ్ముం
డనుచరులై తనుఁగొలువఁగ
జనుదెంచెను బంచవటికి సరభసలీలన్.

క. ఆతని యిల్లాలగు నా
సీతాసతి చక్కదనముఁ జెప్పం దరమే!

భూతలమున నాకంబునఁ
బాతాళమునందునైనఁ బ్రతిలేరుసుమీ!

బేహాగ్: ఆదితాళము.

ఆ సుందరి యందమే యందమందు! జగమందు నెందుఁగాన నా పసందు॥ ఆ సుందరి॥ మాటలచే మరుని ఘోటి నేలు! నెఱసీటు గల్గు వాల్చూపులు మీలు! జిగితేటలలయిన చెక్కుటద్దములు! దాని తోటి పొందే చేయు వేనవేలు! మరుని ఘోటి నేలు; వాల్ చూపులు మీలు-, ఆచెక్కుటద్దములు పొందే చేయు వేనవేలు॥ ఆసుందరి॥ కొండ లాసిబ్బెపుజనులతీరు! వేదండము తిన్ననినడకపోరు! మోహముగుండ శ్రీనాథుని సతినిమీఱు! బ్రహ్మాండములో దానికి సరిలేరు! సిబ్బెపుజనులతీరు; తిన్ననినడకపోరు; శ్రీనాథుని సతి మీఱు నలదానికి సరిలేరు॥ ఆ॥

తో: దాని నీకుఁ దేఁ బూని నేను జనఁగానే, తమ్మునిచేత నా నాసాకర్ణములఁ గోయించెను। నే నెటు లుందును భ్రాతా॥ రా॥

వ అంతఁ జింతాక్రాంతురాలనయి చని ఖరాసురుని యుద్ధంబునకుఁ బంపిన ఖరదూషణత్రిశిరాది చతుర్దశ సహస్ర రాక్షసదళంబుల నొక్కండ విదళించె. వీర ననేల? జతుర్దశభువనము లెత్తివచ్చిన నమ్మహానీయునకు లక్ష్యమా! రావణా! లోకవిద్రావణా!

కేదారిగౌళ: ఆదితాళము.

నిశాటకులవర్యా! విను మికఁ॥ నిశాట॥ విశేషముగ నే వివరించెద విను॥ నిశాట॥ సీత లోకవిఖ్యాత రూపవతి; భూతలమున నీకే తగును, బ్రీతిగ నది యబ్బిన జాలును విను॥ నిశా॥ మోహముగుండ హరి పక్ష మేమొ కాని, రాక్షసవరులను శిక్షించె నీ క్షణమున నీ విద్ధి ధ్యేయుంగుము॥ నిశాట॥

వ. అనిన మంచిదని చెల్లెలి నూరార్చి యింటిలోని కనిపి రావణుం డారాత్రి కాలోచిత కృత్యంబులు దీర్చి శయనించి కంటఁ గూరుకు రామిఁ దన మనంబున.—

తో: రాము డెవ్వరో రాగ గారణం బేమి గౌత మీాదరికి ? ఆ మానవు డీయసురుల జంపుట కేమికార్యమాతనికి॥ రామ॥ మానవులకు నీ మహిమను గలుగ సామాన్యమె యోజింపగను దానవకుల విధ్వంసము హరి యవతార మెత్తె నేమోను॥ రామ॥

క. కావున నాతని చేతను
జావిక సిద్ధంబు నాకు: సరి యటు లయినన్
ఆ వైకుంఠం బలవడు;
నే వెరవునసైన దీని నెరుగంగఁ దగున్.

వ. అని నిశ్చయించి ప్రభాతంబున రథారోహణంబు సేసి మారీచుని గృహంబున కరిగె. అప్పు డతండు మునిఁ బోలి సమాధినిష్ఠుండయి పరాత్పరుని హృత్కమలంబునఁ గాంచుచు,

కీర్తన-రూపక తాళము.

పరమాత్మా ! పరమేశా ! పరమానందస్వరూపా॥ గురుతర సహస్రారస్థిత గురుగుయసురుచిరదీపా॥ పర॥ నీలాంతర్లీలా ముసిజాల సుహృత్తైలాసురలోలా శ్రీమోక్షగుండపాలా రవిఘాలావర ॥ పర॥

వ. ఇట్లు నిశ్చలతత్వంబున నీశ్వరారాధనంబుఁ జేయుచు మారీచుండు గన్నులు దెఱచి రావణుంజూచి సత్కరించి యిట్లనియె:

తోహర: ఏమిపనికి నీ విచటికి వచ్చితి వెఱిగింపుము దనుజేంద్రా! శ్రీమీఱఁగ నేఁ జేయ గల్గినను జేయుదు గరుణాసాంద్రా॥

సీ. అనవుఁడు రావణుం డనియె: 'నో మారీచ !
తరణివంశజుఁ డయోధ్యావిభుండు
నగు దశరథునకు నాత్మజుం డగు రాముఁ
డనుజుంను భార్యయు ననుసరించి

చనుదేరఁ: దం(డియాజ్ఞను వచ్చి యాపంచ
వటియందు నిలిచి తీవ్రంబుగాఁగ
ఖరముఖ్యులను జంపి కడువడి మనశూర్ప
ణఖ ముక్కు సెవులును నఱికివైచెఁ;

గీ. గాన నాతనిసతిని దేఁ బూనినాఁడ;
నీవు మాయామృగంబవై నేఁడు పోయి
రాముఁ గొనిపొమ్ము మిగులదూరమున కంత
సీతఁ గొనివచ్చి లంకకుఁ జేర్తు నేను.

వ. అనిన నప్పుడు మారీచుండు (దుళ్ళిపడి,—

శంకరాభరణము—ఆదితాళము.

అబ్బబ్బా! రామునిచేత దెబ్బ తిన్నవాడను! నిబ్బరము చాలదు మాయబ్బతోఁడు చాలును॥ అబ్బ॥ పిన్ననాఁడే వార్ధిబడ (వేసె బాణమునను! నన్నిప్పుడు బ్రతుకనిచ్చునా నామది మఱవను॥ అబ్బ॥ మోక్షగుండశౌరి యతడు మునిజన సమ్మతుడు! నీక్షితి నెగ్గాచరించి యెవరు (బతుక నేర్తురు॥ అబ్బ॥

తో: తర్వాతను నేదండకవనమున దగ నాతం డుండగను, బూర్వ వైరమున బులిరూపంబునఁ బోయి తగిలితినినేను॥ రా॥ తీవరమున నొకదివ్యశరంబును వైవ దప్పిపోగాను, జావు దప్పి నే సరగవచ్చి యిచ్చట మునినై యున్నాను॥ రా॥

క. రాముం డన, రత్నం బన,
రామామణి యన్నరవము రా జని యన్నన్,
రా మొదలను గలిగిన యా
నామంబులు విన్నఁ (గన్ననన్ భయపడుదున్.

వ. అదియునుంగాక నొక్కవిశేషంబు వివరించెద.

క. రాక్షసకులంబు నెల్లను
శిక్షింపఁగఁ బూని యతఁడు చెలఁగు నయోధ్యా

సుక్షేత్రంబునఁ బొడమిన
సాక్షాన్నారాయణుండు సర్వజ్ఞుఁ డగున్.

తో: కావున నాతనితో వైరంబుఁ జావొదవును మనకెల్ల! దేవదేవు డని తెలిసి భక్తితో సేవించుట కడుమెల్ల॥ రా॥

వ. అని పలికిన మారీచుని యాధైర్యవచనంబులు విని రావణాసురుం డిట్లనియె:

బేగడరాగము:ఆదితాళము.

భయపడ నిదేటికి వేఱుర॥ భయ॥ నమ్ముమీ నీవేళ నామాట మీఱకు॥ భయ॥ రాము డాపదంధానుడు చావైన నేమి వానిచే జచ్చితే ముక్తిగల్గును॥ భయ॥ నేను జయించితే వానియిల్లాలితో మానని సుఖములు మానుగ బొందుదును॥ భయ॥ మోక్షగుండరఘుమూర్తి నేవరించి యీక్షణమున నేను నిలసూతఁ దెత్తును॥ భయపడ॥

తో: పొమ్ము శీఘ్రమున బో సని యంటే పోరిగొంచాను నిన్ననగ, నెమ్మది హరిచే నీల్గుట మే లని సమ్మతించె దాఁ జనగ ॥రామ॥

వ. ఈపర్యాయము రామునిచేత నిశ్చయముగా మరణంబు గలుగునని తలంచి మారీచుండు రావణునిరథం బెక్కి యిరువురును మహావేగంబున బంచవటికి నరిగి రాముని పర్ణశాలను సమీపించిన నంత—

క. కాంచనవర్ణము, రజతస
మంచితమగు పొడలు, నీల మగునేత్రంబుల్,
మించుగ రత్నపుఁగొమ్ములు,
గాంచనమణి ఖురము లమరఁగా మృగమయ్యెన్.

వ. ఇట్లు మారీచుండు విచిత్రమైన యొకమాయలేడి యాకారంబు ధరించి పర్ణశాలచేరువను రాఁగా గాంచి రాముండు సీ·· కిట్లనియె:

గీ. క్షితితనయఁ దీసుకొనుటకై దశకంఠుఁ డిటకు
వచ్చెనిదె! నీవు నైజరూపమ్ము నగ్నిఁ
దాచి, కృత్రిమసీతవై తనరు మొక్క
వత్సరము; వాఁడు సమయుఁ దానవచ్చు నీవు.

వ. అని బోధించిన నల్లె యని యగ్నిప్రవేశం బొనర్చిన సమీపమున జరగు మాయామృగంబును జూచి మాయాసీత శ్రీరామున కిట్లనియె:

హిం॥ కాఫీ: ఆదితాళము.

రామ, యీ మృగమ్ము నిపుడు పట్టి తెమ్ము॥ శ్రీరామ॥ హేమాంగముఁ, వెల్లపొడల తోలు వింత గానున్నది॥ శ్రీరామ॥ ఈ దీని తోడఁగూడి యాడుకొన నెంతో కోర్కె; నీవు పట్టి తెచ్చి దయచూపెద నాకు నియ్యదగు వనవాసము ముగిసినంత, మన యయోధ్యఁ జేరినపుడు దాని వగ మామత్తలకుఁ గనుపఱిచి యానందింతు; ఎన్నడిట్టి మృగముఁ గన్నామె యీవనమందున! కన్నులకు బండువుగ నున్నది నాకుండ॥ శ్రీరామ॥

సం. ద్వి. అనుసీతవాక్యంబు లాలించి రాముఁ । డనుజుని జూచి యిట్లనియెఁ: 'దమ్ముఁడ, । దాని నే దెచ్చునంతకును నీ విచట । జానకి గాపాడు జాగ్రత్తగాను. । దానవమాయలఁ దగులకు' మనిన । 'మానుగా మృగమయి మారీచుఁ డలుక । తో వచ్చినటువలె దోఁచు చున్నయది । పోవల' దన్న నప్పుడు రాముఁ డనియె । 'మారీచుఁడైన, లక్ష్మణ, వానిమాయ దునుమాడి మాయించి, తత్తు నే జూపుదు । సీతకోరికను దీర్చెద నిస్సంశయముఁ । ఈ పల్కులంబు ల జెప్పి రాముఁడు । పోయి యారామ కమును బొంచిపట్టఁగ । బోయిన యదియు నద్భుతముగా నపుడు—

తో: చిక్కినట్లుగా జిక్కనట్లుగాఁ జేరువకును దాఁ జేరు । మఱుఁగునఁ బట్టఁగ వాలఁ బోయిన దూరము పట్టుచుఁ బోవు॥ రా॥

వ. ఇవ్విధంబున మోసంబు జేయుచుఁ జాలదూరంబు త్రిప్పిన నది రాక్షసమాయగా నిశ్చయించి రాముండు కోపోద్దీపితుండై—

తో: చాలఁగ బ్రహ్మాస్త్రంబున మాయలు దూలఁ వేయ నసురుండు, 'హాలక్ష్మణ!' యను నార్తారవమునఁ గూలె నవనిపై నతఁడు॥ రామ॥

వ. ఇట్లు మారీచుండు గూలిన నతని తేజంబు పరాత్పరుండయిన రాముని యందుఁ గలిసె. అంత నాధ్వని విని సీతాదేవి భయాకులిత చిత్తయై లక్ష్మణునిఁ జూచి,

హిం-తోడి: రూపకము.

పొమ్మా లక్ష్మణా! లే లెమ్మా లక్ష్మణా! నెమ్మది రాముండు పిలిచె నిన్నులక్ష్మణా!॥ పొమ్మా॥ ఏల పిలిచెనో! చిక్కు లేమి గలిగెనో! జాల మేల జేసెదవు చాలు లక్ష్మణా!॥ పొమ్మా॥ రాక్షసాధముల చేత రాపుకలిగెనో! మోక్షగుండ శౌరి కయిన మ్రొక్కు లక్ష్మణా ॥ పొమ్మా॥

వ. అను దీనాలాపంబులు విని లక్ష్మణుండు—

క. మారీచుఁడు మాయామృగ
ధారుండై వచ్చె నతని దఱుముచుఁ జని యా
శ్రీరాముఁడు చంపుటచేఁ
బేరెలుఁగున రాము నట్లు పిలిచెను నన్నున్.

తో: వాఁడు గాఁడు త్రిభువనములు పైఁబడి వచ్చిన భయమేమమ్మా! కూడముట్టియును గూల్చెడి గడియలో। కొదువ లుండునే యమ్మా॥ న న్నిచ్చట నుండ మనిచెప్పెఁ జనినను నాపయి గోపించు; నన్న యాజ్ఞకెదు రాడ జాల నత డతివేగమె యేతెంచు॥ రామ॥

వ. అటువెనుక సీతాదేవి యత్యంతసంతాప కోపంబులు వ్యాపింప మఱఁదిని గాంచి,

స్రగ్వి. రాముఁ డాలీలఁ జీరంగ నాలింపకే
తామసంబేల ఖేదంబునుం జెందవా!
రాముఁ డిచ్చోటికిం రాకయున్నంత నం
క్షేమ మం చీవు దక్షించుకోఁ జూతువా!

వ. దండకారణ్యంబుననుండఁగోదండరామునిబొమ్మని భూమండలంబుఁ దానొక్కండ నేల భరతుండు గాంక్షించె. రాముని క్షేమంబుఁ గామింపక నావిూఁది పేర్మిరూతిశయంబుచేత ఈమాడ్కి యుపేక్షించి నీ వున్నవాఁడవు. అన్నమేలు గన్నులఁ గనలేని మీయుద్ధతి సుద్ది బుద్ధికిఁ దద్దయుఁ దోఁచె; నీకేల యింతదుర్బుద్ధి! నాప్రతిజ్ఞ వినుము!

తో: గోదావరిలోఁ గూలి ప్రాణములు గోల్పోవుదుగానికను; నేదరుకున నే నీకు! భరతునకు నే దని యేడువగాను॥ రామ॥ చేతులతో దన చెవులుమూసికొని, చింతాక్రాంతుం డగుచు; 'నోతల్లీ! నేఁ బోయెద రాముం గుండెడి చోటికి ననుచు॥ రామ॥

క. వనదేవతలారా! యీ
జనకజఁ గాపాడరయ్య! చనియెద నింకం
నను దూలనాడె నీమెయుఁ!
గన నామెడఁ దప్పులేదు కంటిరిగాదే!

వ. అని యొప్పగించి దుఃఖించు మెల్ల మెల్లగా నడచుచు రామసహాయార్థంబుగాఁ జనియె: అంత నది తరుణంబుగా నెంచి యూపాప్రంతముల దాగియుండిన రావణుండు దండకమండలువులం ధరించి భిక్షుకవేషంబునఁ బర్ణశాలడగ్గరన నిలిచి యూర్ధ్వముని గా భావించి సీతాసలి పర్ణశాలదాఁటి వచ్చి మహావినయంబునఁ బూజించి,

తో: కందమూలఫలములు ఘనముగనిడి భక్షణజేయుడు మునివర్యా! అందముగా నాయధిపుడు వచ్చుడు నంతకుండు డోయార్యా॥ రా॥

వ. అనిన, భిక్షుకవేష ధారియిట్లనియె:

తో: ఎవ్వరు నీపతి యెటిగింపుము సతి యిదిరాక్షస సంవృతము; ఇవ్వనవాసం బేటికి గలిగెను నెవరు పంపి రన వినుము॥ రాను॥

కాఫీ: అటతాళము.

జానకి నాపేరు; జనకునికూతుర; మానుగ నయోధ్య మాపురి; శ్రీరాముడు నానాథుం డగు విభు; నామరది లక్ష్మణు డౌను; దశరథుడె యగును మామామ॥ జానకి॥ తండ్రి పంపగ నన్ను దమ్ముని తోడొక్కని దండకమునకు నాథవుం డరుదెంచెను దండిగ నొకపని యుండి పోయిరివార; లుందు డందాక మోకుగుండేశు దలంచుచు॥జా

వ. అనిన నతండు,

రావ-తోహర: లంకాధిపు డను, రావణుడను బౌలస్త్యసుతుడ; శూరుడను; బొంకముగా గొని పోదు నిన్ను మాపురికి వలచియున్నాను॥ రా॥

క. మునివేషధారియగు రా
ముని నీక విడనాడి నన్ను మోహింపుము; నీ
కనుకూలమైన సుఖములం
దనిపెద; వనవాసబాధ తలగును లలనా!

వ. అనువాక్యంబులు గర్ణశూలంబులయిన సీతయుల్లంబున భీతిల్లుచు.

కీర్తన: అటతాళము.

రణరంగశూరుడు రఘురాజకుల శేఖరుడు బ్రిణతార్తిభంజనుడగు రాము నెఱుగవు నీవు॥ రణ॥న న్ననరాని మాట లన్న నిక ఫలమేమి! నిన్ను నొక్క-బాణమున నేడు ధరగూల్చు జూడు॥ రణ॥ ఉండు మిసుమంత మోకుగుండవిభు డే తెంచు వేదండమశకము లనం దగును నిన్ను నతని॥ రణ॥

వ. అంతట—

తో॥ హర: రాక్షసాధిపుఁ డక్కట యమకుటాక్షేక్షణానముల ంచె; నాక్షణమున నా భూతివనమునఁ గల విరూపాకారమునుఁ గనఁబలికె॥ రా॥ ములు వింశతి, శిరములు పదియును, గాలమేఘసదృశంబు। గిరి లీన యాకృతితోడ భయంకరముగ బరగె గరంబు॥ రామ॥

వ. ఇట్లు తన నిజరూపంబు గనఁబఱిచి,

క. జనకజ మిట్టగు భీమమున
దనసఖమునకుఁ బ్రదక్షిణమ్ముగ నేగినయు బ
త్తిగని నత్తి దిక్కులు ప్పి సిడి
వినుసీతిని బలిమి నపుడు నేగమునతోఁ డిటె.

వ. అంత సీతారామునకు భయభ్రాంతస్వాంతయై చింతింపుచు నుగాత్రి,

కాంభోజిరాగము: ఆదితాళము.

రామా రామా! జగదభిరామా! శ్రీరఘురామా! నగధరరామా! రామా!॥ రా॥ రామా! నీ సన్నిధానమునందు నా యలుకది సన్నా ముగక జనా॥ రా॥

పాపాత్ముండగు దశకంఠుఁడు నన్ను పట్టి తెచ్చు వాని నను గాపాడుము॥ రా॥ రాక్షసు డీతఁడు పరాక్రమము జూపెనుఁ; శిక్షింపుము తగ రాక్షసుఁ డతనిని॥ రా॥

వ. ఇట్లు గోరు ఘోరపు మనస్సును...

గీ. అంత నా సీతారూపంబు లాలించి
పక్షిరాజు జటాయుపు మనమునఁ గని
సద్దుముగ వచ్చి యోరావణ రాక్షసా! భ
యంబు లేక మఱి ముండు విడిచి.

తో॥: లోకమాతయగు సీత సమలోకించి, చేకొని పోవఁగఁదగునా! పాకటముగఁ దత్పతి యుండిన సీతాపాలను గూల్చక విడునా! ॥ రా॥

వ. ఐన నమ్మహానీయుని సేవకుండగు నే నుండ, నీపుండరీకాక్షి కేమిభయము! మదీయతుండాగ్రమున నీకండలు తుంటెములు జేసి యెండ వేయుదు! గుండెగల దండిమగండ వైన నుండుమురా! రండా నిలువగ లవా! పాదండ వని రాక్షసుని నాక్షేపించి తత్క్షణంబునఁ దనపక్ష యుగ్మంబు విసరి పైకెగసి తుండంబునం బొడిచి,

తో: రథము దుల్చి, గుఱ్ఱముల గూల్చి, చూర్ణము గావించెను ధనువు, పృథుకోపంబున బిట్టుదాకి నొప్పించెను రావణుతనువు॥ రా॥

వ ఇట్లు విరథుండయి రావణుండు రోషానలంబు జాజ్వల్యమానంబుగా మండుచుండ,

తో: ఒక్కఖడ్గమున నొనర జటాయువు ఱెక్కలు గాళ్లను విఱుగ, గ్రుక్కినగ్రక్కున బక్కిఱేడు దా స్రుక్కిధరణిపైనొఱుగ॥ రా॥

క. మఱియొక రథమున సీతను
నురవడి నెక్కించుకొని మహోద్ధతి మింటం
బఱచుచు నుండగ మదిలోఁ
బురపురఁ బొక్కుచును వగచెఁ బొలఁతుక యంతన్.

సీత: హిందూస్తాని-రూపకతాళము.

ప్రాణనాథు డున్న ఏ డీపాటు పడునా! ప్రాణములతో వీని నవల బాఱ విచ్చునా!॥ ప్రాణ॥ జనకునిపుత్రినై దశరథుని కోడలనై యనయము కష్టము లొందనా యెఁ బుడమిపై॥ ప్రాణ॥ పతిని బాసి దనుజునకును పట్టుపడగను, బ్రతిలేక విధాత నుదుటవ్రాసెగాబోలును ॥ప్రాణ॥ శ్రీమోక్షగుండేశుడైన శ్రీరామునకు నామాట నెఱిగించెడి పుణ్యాత్ము లెవ్వరో! ॥ప్రాణనాథు॥

వ. శ్రీరామున కీపాటుబడి సూచించువఱకు నీజటాయువు జీవి తుండయి యుండుగాక యని మనోవీథి నుద్దేశించి, మఱియు;

సుమిత్రాకుమారా! హా మహామేరుధీరా!
...లలోకములలోనా దోస మన కట్టిమాట
...సులో జూడకన్న! నికను మన్నింపుమన్న॥
...లపించుచుండ రామలక్ష్మణులు వెంబడించి
చేత లంకాధిపుండు వాయువేగంబున వియ
...ంచుచుం బోవునెడ జానకి యధోముఖయై యుండు

...ము గిరిప్రదేశమ్మునం
...నాగురు కపీంద్రుల;
...యందు సొమ్ములు మూటం
...టి నట్టివైచె.

వార్త శ్రీరామున కెఱింగింపరా! యని సీతా
...రి యెనుటం బడవైచె; నంత—
...టి రయంబున లంకకు దనురేంద్రుండు చను
...గడిమి నశోకవనంబులోపలను నుంచెన్॥ రా॥
...జట లోనగు రాక్షసాంగనలం బెక్కండ్రం

సీతకు
...చి యెట్లుల నైనను నన్నున్
...సటు న
...నుడు మాటిమాటికిం దెలిపెన్.

...న నాజ్ఞాపించి రాక్షసుండు యథాపూర్వరీతిగా
...ం జేయుచుండె. ఇక్కడ శ్రీరాముండు—
...డును మాడి పర్ణశాలం జేర వచ్చుచుండగను,
...చురపడం దమ్మునిగని యిట్లనెను॥ రామ॥

శంకరాభరణము: ఆదితాళము.

సుందరి నొంటిగ నందుంచి యిచటికి నెందుకు వచ్చితి వెతిగింపు లక్ష్మణ॥ సుం॥ మనమిాద గన రూసి దనుజులు సరుదెంచి వనితను నేమేమి వంత నొందింతురో॥ సుంద॥ నీమోము వాడినదేమో చింతించెదవు శ్రీమోక్షగుండేశుఁ డేమికావించునో! ॥సుంద॥

వ. అనిన లక్ష్మణుండు విన్నఁబోయిన మొగంబుతో నన్నకు నమస్కరించి,

శా. మారీచుం డిలఁ గూలుకాలమున రామా నీవలెఁ నన్న దా
జీరెఁ, నీవని యెంచి తోడుపడఁగా సీతమ్మపొమ్మన్న నో
నారీ! రాక్షసమాయలంచుఁ దెలుపఁ నా మాట లాలింపకే
దూరెఁ మిక్కిలి; నెమ్మది న్విసుపునన్ దుఃఖించుచుఁ వచ్చితిఁ.

వ. అని తెలిపి యన్న పదంబులపయి వ్రాలి,

క. 'నా వలన దప్పులే దిఁక
నా వనదేవతలె సాక్షి; యన్నయ్యా! నీ
సేవకుఁడ నన్ను దయతోఁ
గావు' మనుచు దుఃఖపడఁగఁ గరుణాన్వితుఁడై.

వ. లక్ష్మణు నూరార్చి లేవనెత్తి దేహంబు నిమిరి,

తో: తరుణిమాటలకుఁ తొందర నొందుదుఁ దమ్ముడ నీవు రానేల! సరగున బోదము చాన చెంత నెవ్వరు లే రొక్కతే బాల ॥రామ॥

వ అని యోజించుచుఁ దమ్ముని దోడ్కొని శీఘ్రయానమ్మున వచ్చిపర్ణశాలఁ జేరి యరసిన నందు సీత లేకుండినఁ దల్లడించుచుమూర్ఛపోయి కొంతవడికిఁ దెలిసి దిక్కులు పాఱఁ జూచి శోకావేశంబున—

తోడి: ఆదితాళము.

ఇక నేమి చేయుదు! నిక నెందు జూతును! అకట విధి నాదు ప్రియునను బాపెను॥ నిక॥ ఎవరు వచ్చినారో! యెవరు గొంపోయిరో!

వివరించుచునట్టివార లెవరును గనరారు!॥ ఇక॥ భువి మోక్షగుండధవు
డనై యున్నను, నవిరళసుఖములు మరుభవింపగ బోనా! ॥ఇక నేమి॥

సీ. నినుఁ గూడి విహరింప వనవాస మాయాస
ముగ, దోఁచదాయెనే! ముద్దుగుమ్మ!
నినుఁ గూడి భుజియింప నవిఁ గందమూలముల్
షడ్రసోపేతమే సారసాక్షి!
నినుఁగూడి శయనింపఁ గను గుశాస్తరణంబు
హంసతూలిక పాన్పు యబ్జపాణి!
నినుఁగూడి వసియింప దినములు గడియలై
వడిఁ బర్వులిడిమనే ధన్యవాణి!

గీ. కంటగింపుమ మాయామృగంబు రీతి
వచ్చి మారీచుఁ డెడఁబాపె వనిత మనల!
నాదుతలవ్రాత యింతసేతకుఁ దెచ్చె!
నింక నొంటిగ నెటు చరియింతు నిచట!

వ. ఇట్లు దుఃఖించుచు సౌమిత్రిని గౌఁగిలించుకొని;

తేవారము: నమ్మి నావెంట వచ్చి నట్టడవిలోనఁ జొచ్చి
దమ్ముఁడా! యిచట లేను తరుణి గానంగరాదు! సొమ్మసిలె మేను చాల
శోకమార్పంగఁ జాలా! నెమ్మదిని దెలియనైతి నెలతుకను గోలుబడితి!

వ. రాముఁ డిటుల శోకించుచుండ లక్ష్మణుండును గొంతవడికిఁ
జింతించి పిమ్మట ధైర్యం బవలంబించి యిట్లనియె:

క. జగములు నీలో నుండును;
జగములలో నుందు వీవు; సర్వజ్ఞ! హరీ!
యగుచుండనయ్యుఁ బ్రకృతిని
దగులుటచే నొదవె శోకదైన్యాదు లొగిన్.

ల. తో: అజ్ఞానులవలె నడల నేల! మీయాగ్రహపని గాదు
యాజ్ఞోల్లంఘన మాచరించి యెవరాడు వాఁ డిలను లేడు॥ రామ॥

వ. ఇట్లు కొనియాడి యతండు పురంబునకుఁ జనియె. ఇక్కడ వీరు సీతాన్వేషణంబుఁ జేయుచు దక్షిణాభిముఖులయి పోవుచు,

రాముడు-యదుకులకాంభోజి: అటతాళము.

శ్రీకంఠువిల్లు నే నీకొఱకై విఱిచి చేకొంటిఁగదే! జానకీ॥ జా॥
ననుఁబాయజాలక నావెంట వచ్చిన నిను గోల్పోయితి జానకీ!॥ జాన॥
గొప్పయింట బుట్టి గొప్పయింటఁజొచ్చి తిప్ప లొందవెనె ! జానకీ ॥జా॥
ఆపద లనితోపవామెఁగూడ నీ వున్నంకు చేతను జానకీ॥ జాన॥
శ్రీమోక్షగుండశౌరిని నే నై యుండి నిన్నే మఱతితిని జానకీ॥ జాన॥

వ. ఇట్లు మాటిమాటికిఁ దలఁచుకొని దుఃఖించుచు ధైర్యంబు నొందుచుఁ బోవునెడ నొక్కచో వికృతాకారంబున వచ్చి తననుఁ గూడుమని లక్ష్మణుని వేఁడిన, నయోముఖికి నసిధారచేతఁ జుప్పనాతి కంటె గొప్పసౌఖ్యంబు లిచ్చి చనుచున్న, నొక్కచోట—

సీ. ఉదరంబు నోరును నొకటిగా నొప్పియుఁ
బాదములు శిరము జూపడఁగ లేక,
యోజనాయత మగు నురుబాహువులు గల్గి
యేది చిక్కిన దాని బోనీక దినుచు
నున్నకబంధుని యురుభుజమ్ముల మధ్య
రామలక్ష్మణులు దిరముగఁ జిక్క,
'యన్న, నే వీనికి నాహార మయ్యెద;
నీవు సీతను జూడఁ నేఁగు' మనుచుఁ,

గీ. దమ్ముఁ డన, రాఘవుఁడు విచారమ్ము నొంది,
ఖడ్గమున వానిదక్షిణఘనభుజంబు
ద్రెంచె; వామభుజంబు ఖండించె ననుజుఁ;
డంత నాతండు మీ రెవ్వ రనుచు నడుగ.

వ. రాముని యాజ్ఞచే లక్ష్మణుఁడు దన వృత్తాంతముఁ జెప్పి నీ వెవ్వ రని యడిగిన,

కబం-తో: నే గంధర్వుడ; సఖులము నీంద్రుల - నెటిగర్వంబున
క,। యోగియొకడు శపియించె నన్నునిటు నుగ్రకోపమున దనుక
॥ అసురుడ నై నే నమరవిభునిపయి నరిగిన నాతడు వడిగ, వెస
వజ్రము వ్రేసె నాశిరము విపులోదరమున నడగ॥ రామ॥

వ. అప్పటినుండి శిరఃపాదవిహీనుండనై దీర్ఘ బాహుమధ్యంబున
చరించుజంతువుల బిగఁబట్టి మ్రింగుచుఁ గబంధుం డన నిక్కడ
న్నాఁడ. మీవలన శాపముక్తి యగునని మున్ను మును లనుగ్రహిం
. నావికారశరీరంబు దహించి ననుఁ గడతేర్పుఁ డని వేడిన, వా
ంలజేసిరి. వాఁడు నిజప్రకృతిఁ బడసి గంధర్వుడయి పియన్మార్గంబున
చి యంజలి బద్ధుండయి,

తంగంమెట్టు: ఆదితాళము.

రాము ! రఘురాము! రవికులాంబుధిసోము! నీమహిమను దెలి
నే నెంతవాడను!॥ రామా॥ పంచభూతములకుఁ - బంచకోశములకు
చవర్ణములకుఁ బరుఁడవు గురుడవు॥ రామా॥ విశదముగను జతు
భువనము లసదృశముగ నీదివ్యదేహమునందు నిలిచె॥ రామా॥
.మోక్షగుండ వాస ! శ్రీధర చిద్విలాస ! భూమి నారాయణదాస,
ప ! శ్రీ శ్రీనివాస ! ॥ రామా॥

వ. ఇట్లు పొగడిన సంతోషించి శ్రీరాముం డిట్లనియె:

గీ. వినుము గంధర్వ, నీస్తోత్రమునకు నేను
సంతసించితి నీకలుషంబు దలఁగె;
దివ్యయోగంబు నొంది మదీయ దివ్య
ధామమును బొందు మిఁక శాశ్వతంబుగాను.

వ. అని యాజ్ఞాపించిన నానందించి రాముసకు రావణుని
త్తాంతం బాద్యంతంబుఁజెప్పి, శబరి యాశ్రమంబునకుఁ బొమ్మని
్రవ సూపి యతండుఁ బరమపదంబున కరిగె; ననంతరంబ——

తో: శబరియాశ్రమస్థలమునకును రామసౌమిత్రులు పోవగను, ప్రబలమోదమునఁ బరికించియు వారిరాక కుబ్బి యెదురుగను॥ రామ॥

క. చనుదెంచి వారిపాదము
లను భక్తిని గడిగి తజ్జలంబు శిరమునం
దనువుగ నిడుకొని, యాశ్రమ
మునకుం దోడ్తెచ్చి పీఠముల నిచ్చి తగన్.

వ. మధురపక్వఫలంబులు సమర్పించిన భుజించిరి. పిమ్మట శబరికరంబులు ముకుళించి,

శబరి భు॥ప్ర॥ పరంధామ మీదివ్యపాదాబ్జసేవా
పరత్వంబునన్ నిన్నుఁ బ్రార్థింప గంటిన్;
నిరాలంబ మీరూపు నేఁ డిందుఁ గంటిన్;
దురంతంబులౌ నాదుదోషంబు లారెన్.

వ. శ్రీమన్నారాయణుండు సాకేతంబున రాముఁడై పుట్టి దశ కంఠ కంఠలుంఠనంబుఁ జేయ బోవుచో నీయాశ్రమంబున కనుజయుక్తం బుగ వచ్చి నిన్నుఁ గృతార్థనుఁ జేయఁగలఁ డని మద్గురువరుండగు మతంగ మహామునీంద్రుండు చెప్పియున్నందున,

శ్లో: ఇక్కడఁ దపమొనరించుచు మీరాక కెదురుఁజూచు చున్నాను; గ్రక్కునఁ జనె బహుకల్పంబులు నేటి కక్కజమగుఁ గన్నాను॥ రా॥ నాసంకల్పము సిద్ధిబొందినది; నా కిమ్మిక సద్గతిని, దాస కోటులకు దాసురాలనే దక్కువ జాతిని సతిని॥ రామ॥

వ. నిన్నుఁ గొనియాడు సమర్థత నాకుఁ గలదా, రామా! యని పలికిన విని దయారసం బొలుక రామచంద్రుం డిట్లనియె:

జంఝూటి: ఆదితాళము.

నాభక్తి యొక్కటి చాలు శబరి॥ నాభ॥ ఏభోగంబులు నీడుగా నేరని ప్రాభవమున్నదము సులభంబుగఁ జేరఁగ॥ నాభ॥ జాతి నాస్థా

శ్రీమలింగాదుల రీతు లడుగ వలవ దేరికి నైనను సరి॥ నాభ॥ మోక్ష గుండమున ముదమున వెలిగే యక్షయతేజమును వెలయంగను గల యగ! ॥నాభ॥

గీ. యజ్ఞ దానముఖంబులౌనట్టికర్మ
లెన్ని చేసిన నాయందు తిన్ననయిన
భక్తిగుదురక శాశ్వతబ్రహ్మపదము
గడఁగి సుఖయింప శక్యంబుగాదు శబరి.

గీ. 'నీ వనాదినుండి నెలఁత నాపయి భక్తి
గలిగియుంటి గానఁ గలుగుముక్తి
సీతజాడ నాకుఁ జెప్పుము తెలిసిన
శబరి' యనుఁడు నామె సరగఁ బలికె.

ద్వి. నావల్ల వినఁ గోరినారంతె కాని। దేవ మీరెఱుఁగనిస్థితియేది గలదు?। రావణాసురుఁడు మీరమణి గొంపోయి। లావుచేఁ జేర్చెను లంకాపురంబు। భూవర, యిటకు దాపునను బంపాస।రోవరంబున్నది రూఢిగా, దానికడ ఋశ్యమూకాద్రిగలదు తద్గిరిని। గడిమిని వాలితో గలహించి వచ్చి। యున్నాఁడు సుగ్రీవుఁ డానర మీ రటకు। జన్న మీ తోడను సఖ్యంబుజేయు,। నతనిచేఁ గార్యంబు లన్నియు దీరు,। వెదకు లాడఁగ నేల? వెడలు డచ్చటికి;। చనుదును నేహుతాశనులోన జొచ్చి। ఘనకాయమును బాసి కాంతు మీపదవి। నని పల్కి వహ్నిని నటు రవుల్ గాలిపి। తనమది రామమంత్రమును జపించి॥

కమాచ్ః ఆదితాళము.

మానసమా! యటువలె! ॥మాన॥ అసదృశపరమానందము యుని॥ మానసమా॥ నిత్యనిరంజన నిర్వికార సత్ప్రత్యగభిన్నబ్రహ్మాంబువు॥ మా॥ పిండాండబ్రహ్మాండంబులలో నిండి వెలుగు మోక్షగుండ

హరిని॥ మా॥ ధారుణిఁ దాళ్ళూరి నారాయణకవి చారుమనోబ్జ విహరుని నిఁక॥ మాన॥

వ. అని పరంధాముని దారకనాముని షడ్వర్గవిరాముని శ్రీరాముని దనమానసంబున నిలిపికొని శబరి యగ్నిం బడి యవిద్యాకల్పితస్థూలకాయంబును దహింపఁజేసి—

క. శ్రీరాముని కృపచేతను
జారువిమానంబు నెక్కి శబరి మహాత్మల్
నేరుపునఁ బొందుపదమును
నారూఢిని బొందె నిర్మలాంతఃకరణన్.

తో. అనితాళ్ళూరి నారాయణకవి రామాయణమును హరికథను, అనుపమరీతి నరణ్యకాండమున్ వినిచె నొల్కఁగఁసుధను॥రామ॥

ఇది వినువారల కిహసౌఖ్యంబులు గొదువలేక చేకురును; మునముసఁ దుదకును ముక్తి లభించును మోక్షగుండ హరికృపను ॥రామ॥
రామా యనవే శ్రీరామాయణకథ వినవే గౌరి॥ రామ॥

క. నాచేతనైన కొలఁదిని
జూచి రచించితిని దీని సుజనులు నెఱుసుల్
దోఁచినయెడ దిద్దుదు రని
నాచిత్తములోన నమ్మినాఁడ వినీతిన్.

శ్రీ మోక్షగుండ రామాయణమునందలి అరణ్యకాండము

సంపూర్ణము.

శ్రీ రామచంద్ర గురు పరబ్రహ్మణేనమః.

అవిఘ్నమస్తు.

శ్రీమోక్షగుండరామాయణము

హరికథ.

కిష్కింధాకాండము.

క. శ్రీరాముఁ డనుజయుతి వే
సారక పంపాసరస్సు సరగునఁ గనఁగాఁ
గోరి యనుగుదెంచి దాని యు
దారమనోహరతఁ గాంచి తమ్మున కనియెన్:

బేహాగ్: ఆదితాళము.

పంపాసరోవరము గణింప నేరితరము! సొంపుగ దీని వీక్షింపఁగ, నిందుఁ గ్రీడింపఁ గోరఁగ నిలింప సుభాంగనలు॥ పం॥ ఇంపైన గాలిచే గుంపులై యీనీటి తుంపురులెల్లఁ బరంపరలుగ లేచెఁ॥ పం॥ తమ్ములు గలువలు మొల్లమ్ములు జక్రవాకమ్ములు గోయష్టికమ్ములు నలరారు॥ పం॥ అంచితకుక్కుట హంస కారండవ క్రౌంచనాదముల మించి రహించు నీ॥ పం॥ మోక్షగుండపురాధ్యక్షుండ నే నాకు నక్షిపర్వముగ వీక్షింపఁ గల్గెను॥ పం॥

తో: మానససరము గంగానదియును మఱి దీనికిసరి రావనుము; మానితముగఁ గ్రోశమాత్రవిస్తృతంబై నెగడెను గనుగొనుము॥

మత్తకోకిల. ఈసరోవర తీరవృక్షము లెంతొ! యందములై తగెన్;
ఆసతోఁ జిగురాకులందు శుకావళుల్ బ్రియంబుగాఁ
గూసెడున్; మధుమాసముల్ సమకూడ తేఁటులు ఝంకృతుల్
భాసురంబుగ జేయు నెమ్మది పండువై కనఁ బట్టెడున్.

వ. మనోహరంబయిన యీ సరోవరప్రాంతంబుల నిట్టి వసంత సమయంబున విహరింపుచు సీతాసతితోఁగూడి క్రీడించు భాగ్యంబు నా కెన్నటికి లభించును ? లక్ష్మణా ! అంతఃకరణాలంకృతశిక్షణా !

కాంభోజి: ఆదితాళము.

తరుణి నెన్నఁడు జూతురా ! మరుబారికోర్వదరమగాదేమి చేతురా! విరహము మీఱె; మేను బరవశ మొందెను; గనుల॥ దరు॥ ఒంటిగ నుండగ లేనురా ! లక్ష్మణనాకుఁ గంటఁ గూరుకు రానురా! తుంటవిల్తుఁడు దూపు లంట వేయఁగఁ బూనె॥ దరు॥ పాతకు డింత చేసెను! నానుదుటను విధాత యిటుల వ్రాసెను! ఖ్యాతిగ మోతుగుండనేత కెఱుక యగును ॥దరు॥

గీ. జానకిని బాసియొకక్షణమైన నింక
నేను బ్రాణంబులను నిల్ప లేను; నీవు
మరలియు నయోధ్యకేగు లక్ష్మణ కుటంమఁ
బలుకు నన్నకు ననుజుండు తెలిపెనిట్లు.

తో: ఇంతిని గొనిపోయిన వానిని వధియించి యాతనిసాధించి, యంతట సుఖముల నందవలెనుగాక యదియెల్లను విడిపించి॥ రా॥

వ. అవార్యశౌర్య ధుర్యులగు మీయంతవారికి నధైర్యంబు నొందగాదు. ముందు జరుగవలయు దానిని యోజింతము. మీకు దెలుపునంత వాఁడనా!యన్నా! యనిన, నలరి రాముండు తెలివొంది,

చ. పదపడి రామలక్ష్మణులు బాణధనుర్యుత పాణులై వియ
త్పదము స్పృశించు ఋశ్యగిరిపార్శ్వమునన్ ఘనశాంతి దాంతి సం
పదనలరారు యోగితతిభాతిఁ జరింపఁగ వేగఁ గాంచి నె
మ్మదిఁ గడుభీతినొంది హనుమంతునితో రవిసూనుఁ డిట్లనున్.

బేహాగ్: ఆదితాళము.

హనుమంత హరిసి బరికించుము॥ హను॥ ఎంతవింత, యంతరంగమున॥ హ॥ ధీరులుమానికుమారులవలె నేపీరు జటాధారకులై తిరుగు

న్నారు॥ హనుమంతా॥ నన్ను జయింప మాయన్న వీరలను బన్ను
గ బంపినటు లున్న దారోర ॥హను॥ మోక్షగుండవిభు సాక్షిగ
జుల లక్షణము లియుభయముల నొప్పారు గలిగియున్నారు॥ హ॥

న. తా నిష్కింధను నెక్కుటకు వీలులేక నను గూలఁ జేయు
ని వాలిఁ బంపఁగా వచ్చిన కపటవేషధారులుగా నున్నవారు; కా
న్నఁ దాపసులకు ధనుర్బాణములు ధరింపనేల! నీవు వటురూపంబునఁ
) వారియాయాలో కంబు విచారించిరమ్ము. అని సుగ్రీవుండు
)కిన మంచి దని తలంచుకొని—

తో. వటురూపంబున వాయుతనూజుఁడు వచ్చెను రాముని కడకు;
బవుగ వినయము మిగులను నటించుచు ముచ్చటలాడుచు ననె నపుడు॥ రా॥

క. మీ రెవ్వరు మీ యూరును
బేరును దెలుపంగవలయుఁ బ్రియమున మీ యా
కారంబులు నగు మొగములుఁ
గారుణ్యరసంబుఁ గన్నఁ గడు వెలిగెన్యో.

తో. మీరు ఇరువురు తిరుగఁగఁ గారణ మేమో! మిముఁ గన
రాదము హాయ్చ్చె । ధీరత సిభూభార మడఁప నవతార మెత్తినటు
చెర ॥ రాము॥

వ. అనిన శ్రీరాముఁడు హనుమంతున కిట్లనియె:

కాం. తో. అటతాళము.

అనఘ, మా దగతంబు దెలిపెద నవధరింపుము ప్రియమున: ని
లాధీశులము దశరథు తనయులము దలియు మనఘ॥ నన॥ అ
మ్ముల్లమాతలు లక్ష్మణుఁ డర నే నాఘుఁ డనను; గన్నతం డ్రియనుజ్ఞ
డకకాననులకు నచేనను॥ నన॥ కతగసి నాయింతి సీతను రాక్షసుఁడు
నిపోయెను! మోక్షగుం డేనునకు నాకుకగు మోసపుచ్చి పోయెను॥ అ॥

వ. అట్టి వానిని వెదకుచు నీప్రాంతములకు వచ్చినారము. నీసు శబ్దాన్వితవాగ్వైఖరి విన్న నీవువ్యాకరణ వేత్త వని తోఁచుచున్నది. నీవృత్తాంతముఁ గొంత మాచ్చటింపుము సచ్చరిత్రా! అనివలుకఁగా నాంజనేయుండు——

గీ. వాలి సుగ్రీవులనుపేరి వనచరేంద్రు
లన్నదమ్ములు కలహించి; రందు వాలి
దఱుము సుగ్రీవునకునిల్వ నిరవులేక
నలుగురాప్తులతోడ నీనగముఁ జేరె.

తో: అతనికి సఖుఁడను హనుమంతుడఁను ననిలనందనుఁడ నేను క్షితివర, మాసుగ్రీవుఁ డంప మీస్థితిఁ దెలియ వచ్చినాను॥ రా॥ అదటికి మీ రిపు డరుదెంచిన మీ కనుకూలముఁ జేసెదను; సుచరిత మీసతిచొప్పు దెలియుటకు, శోధించియు, నెఱిఁగెదను॥ రామ॥

క. అనివేడిన శ్రీరాఘవుఁ
డనుకూలము నొంది యటుల నౌఁగాక యనన్,
దనరూపముఁ జూపియు మూ
పున వారిని మోచికొనుచుఁ బోయెను గిరికిన్.

వ. ఇట్లు వారిని నెత్తికొని కొండపయిఁ జేర్చి యొకవృక్షంబు నీడను గూర్చుండఁబెట్టి సుగ్రీవుని జేరఁ బోయి,

ఖ్యాండుస్వరము. ఆదితాళము.

మిత్రకులపవిత్రులు; ధాత్రికెల్ల మిత్రులు; మిత్రజ, రామ సౌమిత్రులు పుణ్యచరిత్రులు దశరథపుత్రులు నగుదురు॥ మి॥ మీరు వారు కలసిన మేలుకలుగు దెలిసిన; వారికార్యములు మీరును మాపని వారును సమకూర్ప వచ్చును సత్యము॥ మి॥ దండకావనంబునఁ దరుణి బాసి రయమునఁ గొండలు వనములు గుహలును వెదకుచునుండి వచ్చిరి: మోతుగుండేశు లనవమ్ము॥ మిత్రి॥

వ. వారిచేతన నొక్కభూరుహచ్ఛాయ నున్నవారు. వారిం జూడుము. నిర్భయముగ రమ్ము. అని తోడితెచ్చి హనుమంతుం డొక్క కొమ్మవిఱిచి దాని సుగ్రీవునకు పీఠంబుగా వైచి కూర్చుండ జేసెన,

తో. అన్నయయాజ్ఞంగొని యల లక్ష్మణుం డాద్యంతమునుం దమ గతిని విన్నవింప సుగ్రీవుండు విన్నది వికలంబాందెను గతిని॥ రామ॥

గీ. రక్కసుం డొక్కరుండు దాంత రాశిసిద్ధ
రమణి నొక్కతెం గొనిచను సమయమున
మూటదబ్బుచుంబడె బుష్యమూక శిఖర
వింటవిమిగిలిన నగలుగా నిడుచుందోంచె.

ముఖారి: అటతాళము.

గానము: —

అనుజా! యేమందును! నిసొమ్ములు గనల నెటుఁగందు ॥అ॥

వనిత నన్నుడం బాయుంజాలక వచ్చునంతను గోలుపోయితి! వదనై గస్తింమగోలే నైతి విందలం బాందితినో॥ యను॥ ఆమాయా మృగము వెంటను మూలమాంగనుగద నిజము! భూమిజా శ్రీమోతుండనావిమి నైనబురాకృపాంబున కేమిసేతుము! భామ ననుం దానేమి గాతెనో! ఎంతవనరదనో!॥ యను॥

వ. అని యిట్లునంతంబుగాం జూపనొంగు సీతాకాంతునకు గార్మిళాకాంతుం డిట్లనియె:

గీ. ఇతనితో సఖ్యమొనరించి, యిటంచు మనమునం
గలిసి పగవాని సాధింప వలెనుగాక
యీవిధంబున శోకింప నేమి ఫలము!
మానవేశ్వర! ధైర్యంబుం బూను మింక.

వ. అనుచుండ సుగ్రీవుండు రామచంద్రున కిట్లనియె:

తో: శ్రీరామా నాచెలిమి జేసితే సీతను జెఱగొన్నట్టి యా రావణువధకై సహాయముగ నరుదెంతును జలపట్టి॥ రా॥

వ. అని పలికిన నంగుకు రాముండు నియ్యకొనియె; నంత—

తో: హనుమంతుం డగ్నిని జ్వలింపఁ జేసిన, రాఘవు డీనఁ జుండు ననలుసాక్షి మైత్రిని మెలగుద మని యనుకొని రచ్చట మొందు॥ రా॥

వ ఇట్లన్యోన్యంబు సఖులయియుండునటుల బాస చేసికొని యనంతరంబు సుఖోపవిష్టులయియున్నంత: సుగ్రీవుండు దమ యుదంతంబు రామునకుఁ దెలుప నారంభించి,

క. మాయావి యనెడి దనుజుఁడు
మాయన్నను యుద్ధమునకు మార్కొ మ్మనుచున్
గూయుచు వచ్చినఁ, గదనముఁ
జేయఁగ ననుఁ గూడిపోయి చెలఁగుచుఁ దాకెన్.

కీర్తన: ఆదితాళము.

ఉండు దానవా! పోకుండు దానవా! ॥ఉం॥ ఉండుము పోక! యోరి పరాకా! గుండెలుదాకాఁ గ్రుద్దెద గాక॥ ఉం॥ వ్రేటుదగులును! నీ వీపు పగులును! సాటిగ బోరఁజాలుదు వేర! కాటికిఁ జేరఁగాఁ జేతు రార! ॥ఉం॥ ఉబ్బుమానవు! నా దెబ్బగానవు! మబ్బెల్లవీడు! మాయావి నేడు! గొబ్బున గోడు గుడిపింతు జూఁడు॥ ఉం॥ భీమబలుఁ డసి విన వేమొ సుమ్మి నీవేమఱుగండ విదళింతునిండ శ్రీమోతుకుండ ధాముఁడు సూడ॥ ఉండు॥

వ. ఇట్లు బెదరించి యొకగ్రుద్దుగ్రుద్దిన నతఁడు బాఱిపోయి తన నివాసంబగు గుహఁజొచ్చె. అంత నాతని వెంటనంటి మాయన్నయు గుహలోఁ బ్రవేశించుచు మఱియెవరిని రాకుండఁ జేయునట్లు నన్ను గుహవాకిటఁ గావలియుంచి చనియె; ఆవెనుక.

చ. నెలయగునంత కేనచట నిల్చితి; బిమ్మట రక్తధార లే
ఱులగతిఁ బాఱ నంతట విరోధుల నార్పులు బిక్కటిల్లఁగా
నెలమిని వాలి యీల్గె నని యెంచి ధరాధర మొక్కటిఁ మహా
బలిమినిదెచ్చి యాగుహకు బైటను సడ్డను త్రోచి వచ్చితిఁ.

వ. ఇట్లు వచ్చి కిష్కింధఁజేరి,

గీ. వాలి చచ్చె ననెడు వార్తనేఁ దెలిపిన
బంధు లెల్లఁ జింత నొంది, పిదప
నన్ను రాజుఁజేయఁ గ్రన్ననఁ గిష్కింధ
నేలుచుంటి నాటి గోల నేను.

తో: అక్కడ వాలియు నామాయావిని నడిచియు గుహవాకి
టికి। దక్కకచేరియు దద్గిరి నవ్వలఁ దన్నివచ్చె వెలుపటికి॥ రా॥

వ. ఇట్లు గుహవెడలివచ్చి న న్నెంత పిలిచినఁ బలుకకున్న మహాగ్రహంబున గిష్కింధకుఁ వచ్చి రాజ్యపాలనంబుఁ జేయుచున్న నన్ను రోషతామ్రాక్షుండయి కాంచి,

తో: ఓరిదురాత్మక యోరీనీచుఁడా క్రూరుఁడవైతివి: నీవు!
కూరిమి నిచ్చట గూర్చున్నావా! కూడివచ్చెనీచావు॥ రామ॥ తమ్ముఁడ
వని నిను నమ్మి దానవునిఁ దఱుముచు గుహఁ జొరగానే, నిమ్మరక
టరాజ్య మేల వచ్చితివి! యిటులఁ జేయ మేలౌనే॥ రామ॥

వ. అని పలికి పిడికిట నొక్కపెట్టునఁ బొడిచిన సహింపలేక నేఁ బాఱిన వెంటనంటి యెల్లలోకంబులుదిప్పె. అంతనేను మరల వచ్చి యీ కొండ నెక్కితి; ఇందు——

తో: వాలికి శాపము వచ్చియున్నదీశైల మెక్కరాకుండ
బోలఁగ నందున బోయె మరల వాఁ బురికిదిరిగి రాకుండ॥ రామ॥

క. ఈ గతిని నగరుఁ జేరియు
బాగుగ నాసతిని దమను బలిమిని గొని తా

భోగించుచు ధర నేలుచు
బాగుగ నున్నాడుఁ సుమ్ము బరవసమలరన్.

వ. ఇది మదీయ వృత్తాంతం బన, విని రాఘవుండు—

దర్బారు: అటతాళము.

వాలిని గూలిచి - వానరరాజ్యము మేలుగ నీచేత నేలింతుఁ జూడుము॥ వా॥ వెనువెంట ముట్టి నిను వెళ్ళగొట్టి వనితను బట్టి వలది యున్నట్టి॥ వా॥ మోతుకుండపురాధ్యక్షుండ నానేను ద్రవ్యక్షుండ గూడిన-ఈ క్షణమందున॥ వాలి॥

వ. ఇది నిశ్చయంబోయి సుగ్రీవా యనవుడు, వానరేంద్రుం డిట్లనియె:

తో: వాలిబలము దుర్వారము దేవావళికిని శక్యము గాదు! లీలగాను గెల్చెద మని యనెదరు; చాల నమ్మకము లేదు॥ రా॥

వ. అతనియొక్క బలవిస్తారమును దెలిపెద వినుండు:

క. ముం దొకపరి మహిషాకృతి
దుందుభి యను రక్కసుండు దోర్బలమున సం
క్రందనజునిఁ జంపఁగ గి
ష్కింధకు జని పిలువ వాలి కినిసి వెలువడెన్.

వ. ఇట్లు చని కోపోద్దీపితుండయి వాలి వాని బిట్టుదాకిన నొం డొరులు—

తో: పదతాడనముల బాహుయుద్ధముల బలుపిడికిటిపోటులను। వదలక శతసంవత్సరములదాక వారు పోరి రావలను॥ రామ॥

గీ. అంత వాలి వాని నవలీలఁ బైకొని
క్రిందఁద్రోచి చంపి కేక లిడుచు
నతని శిరముఁ దన్న నది యూడి రక్తంబుఁ
జిలుక యోజనంబు చేరి వడియె.

తో: అది మతంగమునియాశ్రమ మగుటను, నారక్తము పైఁబడఁగ, నెటలోఁ గనలుచు, నిది వేసినవాఁ డెవఁడో వాఁడిఁకవడిగ॥ రా॥ ఈ గిరిమీఁదికి నెక్కిన నీల్గును నిది నిశ్చయ మని యనుచు, వేగమె శాపము వెట్టెను గావున నింద్రజునకుఁ దెలియును సూ॥ రా॥

వ అది కారణంబున వాలి యిమ్మహానగం బెక్కఁడు గావున నే నిం దుండి కాలఁబుఁ గడపుచున్నాఁడ.

క. దుందుభితలఁ జూపుదుఁ దా
నిందన్నదు రేనిమీఁదు నిక్కముగా వా
లిం దునుమఁ గలరటంచును
సందేహము మానియుండు సారసనేత్రా!

వ. అనుచు రాముని దోడ్కొని చని దుందుభికళేబరంబుఁ జూపించిన,

క. గిరిఁబోలిన శిరమును దన
చరణాంగుష్ఠమున రామచంద్రుఁడు చిమ్మన్
వెఱగున సుగ్రీవుఁడు గనఁ
బరువడి నదివోయి వడియెఁ బదియోజనముల్.

వ. అది పరికించి సుగ్రీవుండు రామచంద్రున కిట్లనియె.

హంసధ్వని– ఆదితాళము.

దినాధీశవంశోదయా! ఖరహరణ దయామయ! ॥దినా॥ మీ ధైర్యమును బలము నెలమిని గనుగొంటిని॥ దినా॥ వాలిదన్నిన పుడోలి రక్తమాంసాళిమిళిత మగుచు బరువై యున్నది సుమి॥ దినా॥ పౌలసటి శల్యావశిష్టముగా నిపు డలతల యెండినది కడు జలకన యగు గద॥ దినా॥ ఇలలో మోక్షపురీశ్వర తగ నీ బల మెక్కువ యనుచు నెటునలె మదిఁ దలతు! ॥దినా॥

వ. ఐన నింకొక్క పరీక్షయున్నది చూపించెదనని,

తో: ఏడుతాళ్ళపై నెగసి యెక్కి మఱి యేకాన్తిగ వాలి। కూడి యాకులను గోయుచు నుండును జూడుఁడు నాభూజాళి॥ రా॥

క. ఇది యొక్కశరంబున మీ
రవలీలను ద్రుంచివైచి నటులైనను నె
క్కుడుబలశాలి వటంచును
దవిలి మనమునందుఁ దలతు దశరథరామా!

వ. అన విని రాముండు చిరునవ్వొలయ నొక్క యమోఘాస్త్రంబు ధనువున సంధించి దృఢముష్టిని బిగించి గుఱిగా విడిచిన నబ్బాణంబుదాఁకి దశయోజనపర్యంతమున్న తాళంబులు చక్రాకృతిగా నలరినఁ గాంచి,

క. తన పాదాంగుష్ఠముచే
ననుజుని పాదములపైన నప్పుడు రుద్దం
గను తాళద్రుమములు పె
ల్లున విఱిగెను భానుజుడు విలోకింపంగన్.

వ. అని తెలిపిన విని తత్కారణంబే మని పార్వతీదేవి యడిగిన సర్వేశ్వరుం డిట్లనియె:

సురట: ఆదితాళము.

బాలికాతిలక! వివరించెద నీ వాలకింపుమా! నీ॥ వాల॥ చాలతాళఫల సప్తకమును-వాలిరాచె నోలి నొకగుహ! ॥ఓబాలికా॥ ఉరగ మొకటి యవి హరియింపఁగ గని సరగ గనలి తరువులుగ నుండు మని బరువడి నొక శాపము దానిడె సురవరునితనయుడు సుర॥ నోబా॥ అక్షయమున నాయహిపతి బలికెను మోక్షగుండరక్షకుని సాక్షి యావృక్షహంత యగు, వీరునిచే నీకు శిక్షయగు నని నీకు శిక్ష॥ యోబా॥

వ. కావున, నాశాపకారణంబునఁ దాళఫలంబు లేదును సర్పంబు పంయునఁ దరువు లయియుండె నది గుఱుతెఱింగి,

౩. ఆదిశేషునంశ నవనిఁ బుట్టుటఁజేసి
లక్ష్మణుని చరణతలంబుసోకఁ
దలఁగెనాగరాజు తాళద్రుమంబులు
నొఱగ నొక్కపెట్ట నుర్విమీఁద.

సుగ్రీవుఁడు: హిందు-కాఫీ; రూపకము.

విను, మనుకులాబ్ధిచంద్ర! యొక్కమనవి చేసేదా!॥ విను॥
ఁదపంబుచేయ మెచ్చుకొనుమ నప్పుడు కశ్యపునకు నొక్కమాల
ఁగెఁ బురవిదారుఁడు॥ విను॥ అది పురందరునకు నిచ్చె నామహా
డు; ముద మొదవ వాలికంఠమందునుంచె నాతఁడు॥ విను॥ వాలిని
వంగ నెంతవారివశ మగు గళమాలయున్న మోక్షగుండపాల
ఁగు॥ విను॥

వ. అని సుగ్రీవుండు నుడివిన రాముం డద్భుతమొంది సర్ప
ఁ గని,

ం. వాలిశాపంబునఁ దాళభూరుహముల
నిటుమోచు మంటివి యిన్నినాళ్ళు;
తాళద్రుమంబుల ధరఁ గూల్ప నాచేత
శాపమోచన మయ్యె; సర్పరాజ,
ప్రత్యుపకారంబుఁ బరువడిఁజేయుము
వాలిదాల్చినకంఠమాలఁ దెమ్మ
పొ మ్మన, శేషుండు పోయి యానిశియందు
వాలిని ద్రుంచెడుకాలమందు

ి. బాన్పుపైనున్న మాలిక పరగఁదెచ్చి
యినజునకు నిచ్చి రాముని కెఱుకపఱిచి
ఫణిపతి యథేచ్ఛముగఁ జనె; భానుజుండు
సంతసంబున రాముని సంస్తుతించె.

కళ్యాణి: ఆదితాళము.

మామ్ పాలయ భువనాధీశ్వరా॥ మామ్ పా॥

ఈలోకంబుల నేలుచునుండే। నీలీలలుఁ గన, నేర్తునా!॥మామ్॥ సుతహితదారాన్వితసంసృతిలో నతికింతువు జీవాళిని॥ మామ్॥ మాయా బద్ధుని జేయకు నను నారాయణకవిహృన్మందిరా! ॥మామ్॥ సాక్షి రూప! వరమోక్షగుండపురరక్షక సత్కరుణాకరా! ॥మామ్॥

గీ. మధురవాక్కులచేత రామాయటంచు
నిమిషమేనియుఁ దుదకు ధ్యానించువారు
బ్రహ్మహత్యాదిసర్వపాపములనుండి
ముక్తు లగుదురు రామ సంపూజ్యనామ !

వ. కాఁబట్టి ఇది మొదలు నన్ను నీపాదసేవకునిగాఁ జేర్చుకొని ధన్యునిఁ జేయవలయును మహాప్రభో ! ఆపద్బాంధవా ! యని బహు భంగులఁ బొగడిన మెచ్చి రామమూర్తి యిట్లనియె:

తో: కొట్టెద వాలిని! బట్టము నీ కిఁకఁ గట్టెద వానరవర్యా ! యట్టహాసమున నరిగిన యుద్ధమున కతని బిలువు పటుశౌర్యా !॥ రా॥

వ. అని పలికిన సుగ్రీవుండు శీఘ్రంబున రామ-లక్ష్మణయుతంబుగాఁ గిష్కింధనగరోపవనంబునకు వచ్చి వారి నొక్కవృక్షంబు చాటున నిలిపి, తానుబురద్వారంబుఁ జేరఁబోయి యాకసంబు బ్రద్దలగునటుల నుద్దండంబుగఁ బెద్దకేక పెట్టెనఁ దద్దయు నాలించి తమ్ముని మొఱుం గని తెలిసి, సింహనాదమ్ముఁ జేయుచు వెడలివచ్చె.

క. ఆక్షణమున సుగ్రీవుఁడు
వక్షస్థలమగులఁ బొడువ, వాలి యపుడు రూ
క్షేక్షణములఁ దనతమ్ముని
వీక్షించుచుఁ బొడిచె మరల వీరాంకుండై.

వ. ఇట్లన్యోన్యంబు సరాసరి బోరునెడ వృక్షంబు చాటున నుండి రాముండు—

తో: ఒకటేవిధముగ నున్నారిద్దఱు నకటా ! నాబాణంబు । లెవ్వని వధియించునో యని వేరియక యుండెను దనయంబు॥ రా॥

వ. అంత సుగ్రీవుండు నిరాశుండయి యెటులనో తప్పించుకొని శరీరమాద్యంతంబు గంపంబు నొంద మెల్ల మెల్లఁగా నడచుచు తిరిగి తిరిగి చూచుచు రామభద్రునిఁ జేరఁ వచ్చి యిట్లనియె:

జంఝూటి: అటతాళము.

ఎంతవాఁడవు రఘురామా! యింతమోసము జేయనేటికిరామా! యంతమా సద్గుణధామా! వంతి నొందింతు మీ వంటివారికిఁ దగునా ! ఇంత వాలిని వధియింపవైతివి॥ యెంత॥ రక్షింతు నని పంపి ఇటుల నుపేక్ష గుండెశ యుపేక్షింప మేల? శిక్షింపఁ దలచితివేల?యక్షయముగ వాలి కప్పగించుటకంటె సాక్షాత్తుగా నీవే చంపగ రాదా ! ॥ యెంత॥

వ. అనిన సుగ్రీవుని నిష్ఠురోక్తులు విని గాఢాలింగనము చేసి కన్నుల నీరునించి యాదరంబున నిట్లనియె:

సగ్విణి. ఆతఁడున్ నీవు నేకాకృతిం బోల్తు రా
రీతి భావించి గుర్తింపగా లేమిఁగం
జాతమిత్రాత్మజా సంశయగ్రస్తతన్
భీతిచే బాణమున్ వేయఁగా మానితిన్.

వ. అంతియేకాని వేరుగాదు, భానునందనా,

తో: సుమమాలిక గంఠమున ధరించియు సమయ మెఱిఁగి నీ సతిని! సమరంబున కీసారిబిలిచి పోరుము చూతువు నాధృతిని॥ రా॥

వ. ఇట్లు స్వామి యాజ్ఞాపించిన నొక పూమాల గళంబునఁ జిహ్నంబుగా ధరించి సుగ్రీవుండు గిష్కింధ సమీపించి మహాట్టహాసంబుఁ జేసిన, వాలియు—

తో॥ మఱల వచ్చె నీ తతి నీతని నే మార్కొని తెలుసుకొను చునుచుఁ । బరుగునబోయెడు వాలి కడ్డువడి పలికె తార వద్దనుచు॥ రా॥

హిందు. కాఫిరాగము: ఆదితాళము.

పోవద్దు ప్రాణేశ్వరా ! యనికి॥ పోవద్దు॥ ఈవఱకు నీతో నోడి, యితఁడు మరలి వచ్చినాఁడు॥ పోవద్దు॥ బలవంతు లెవ్వారలో దోడు పడియుందు రేధీరులో! యిలను మోత్కుగుండనగ రేశునిసాక్షిగ నీవు॥ పోవద్దు॥

వ. అప్పు డింద్రనందనుం డిట్లనుచున్నాడు:

క. పగతుం డాజికిఁ బిలువఁగ
మగువా పోవ ద్దనంగ మది కొప్పునె ! విం
తగ నతనికి బాసటయే
జగతిని న న్నెదురు ధైర్యశాలియెవండో !

వ. అనినఁ దార యిట్లనియె:

తో. అంగదుండు తెలుపంగ వింటినా సంగతి వివరించెదను। రంగుగ రఘుకులపుంగవులకుశ్రీరాములక్ష్మణులుదగను॥ రామ॥ తరుణి తోడ నీదండకాటవికి నరుదెంచిన రావణుఁడు। చెఱగొనిబిఱబిఱ సీతను లంకకుఁ జేర్చగ నారాఘవుఁడు॥ రామ॥

ఉ. తమ్మునితోడఁగూడి వనితన్ బరికించుచు వచ్చిఋశ్యమూ
కమ్మున భానుజున్ గలిసి గ్రక్కునఁ బాసలుసేసె నిన్ను యు
ద్ధమ్మున గూల్చి రాజ్యము హితమ్ముగ నాతని కిచ్చునట్లుగా:
నెమ్మది వింటి: దీని నెద నిల్కడగాఁ దలపోయు మిమ్మెయిన్.

వ. ఇది యసత్యం బయిన నీచేతఁ దఱుముబడిన వాని కింత శౌర్యంబు తనంతట గల్గునా! యోజింపుము వాలీ! బలవద్విద్విషా రణ్యకీలీ! యనంతధైర్యశాలీ !

గీ. యౌవరాజ్యంబు నినజున కీవయిచ్చి
సఖ్యమొనరించి రామలక్ష్మణులఁ గొలువు!
శుభము గలుగును; గులమును; సుతుని, నన్నుఁ
బ్రోవు మని పాదముల బ్రాలి లేవ కున్న.

వ. తిన్నగాఁ గరంబులఁ బట్టి లేవఁదీసి యాలింగనంబుఁ జేసి కొని తార నూరార్చుచు వాలి యిట్లనియె:

క. తెలియుము రాముండై రవి
కులమున హరి బుట్టె నజుఁడు గోరిన కతనన్,
బలవంతుఁడైన రావణు
బొలియింప, నయోధ్యయందుఁ బొలతిరో నిజమే.

వ ఐన నేమి! అమ్మహనీయుంను నిరపరాధిని నన్నేల దండించు తారా! నఖనిర్జితతారా!

సురట — అటతాళము.

రాము డనగ బరంధాముడు లోకాభిరాముడు భక్తకాముడు॥ రా॥ తప్పు లేకయు నన్ను దండన జేయునె! చెప్పకు మిక రొప్పకు॥ రా॥ నావారు వెఱవార లనుభేద మతనికున్నాదటే! యిది వాదటే! ॥రా॥ మోక్షమొసంగుదు హరికి మ్రొక్కుచు సుగ్రీవు ముట్టెద జావ గొట్టెద॥ రా॥

వ. ఇంతియే! కాని యెంతమాత్రము సుగ్రీవుని మన్నింపను, తోహర. అని తారను నోదార్చి వాలి యయ్యన యుద్ధమునకు నడచి। కనుగవ గెంపులు; గదురగ సుగ్రీవునివీక్షించుచు గదిసి॥ రా॥

శహాన — ఆదితాళము.

పోకురా పోకురా! సుగ్రీవా! యిక॥ పోకురా॥ భీకరముగని న్నుజంపి పీడ వదిలించెదను॥ పోకురా॥ లగ్గకెక్కినట్లు నిన్ను డగ్గరి నీ వోడిపోయి సిగ్గులేక నేడువచ్చి తగ్గక నెదిరించెదవు! మొగ్గలేక నిన్ను బట్టి మోక్షమొసంగుడ శౌరిచూడ నుగ్గునూచ జేతునీదు। పెగ్గపెట్టఁ గులఁ జేర॥ పోకురా॥

తో॰హర. అంతట నినజుం డతిరోషమ్మున నార్భటించుచును బోడువ! బంతను తో నావాలిముష్టిచే బలిమిని నెదప్తె నడవ॥ రామ॥

వ. ఇట్లిరువురు సమబలులయి నఖానఖి ముఖాముఖి బాహా బాహి బెనఁగు నెడ శ్రీరామచంద్రుండు——

తో॰. ఐంద్రచాపమున నస్త్రము దొడగియు నాకర్ణాంతము దిగిచి, చంద్రయశుడు రామచంద్రుడు విడువగ సరగున వాలిని గదిసి॥ రా॥

క. ఉరమున గాఁడిన నాతఁడు
నురువడి నిలఁగూలి మూర్ఛ నొంది పిదపఁ దె
ప్పిరిలి రవితనయ లక్ష్మణ
పరివృతుఁడయి యున్న రామభద్రుని గనియెన్.

రూపకము-భైరవి.

ఇదిమేరా! నానేర మేమున్నది రఘువీరా! ॥ యిది॥ యెదుటికి రాగను డాగియు నెద నాటఁగఁ గదుపోక్ర-టి యిదే ద్రేయగ॥ నిది॥ భానుజుడు బంధువుడు నే నీకును బగవాడనే! వానరమాంసము గోరు టయేనీతియెయరా నా నిక భూనాథుల॥ కిది॥ నాదాపును మోక్షగుండ నాథ, చేరి వివరించిన, నాదనుజుని బాధమ్ములతోఁ దన్నియు నీదే విని నేదేనా! ॥యిది॥

ద్విపద-అని వాలి యారీతి నాడు వాక్యములు । విని రాఘవుఁడు నవ్వి వేగనిట్లనియె: । భీతిగా వానరవీర యాలింపు । కూఁతురు మఱఁదలుఁ గోడలు భగిని । సరి యని యందురు శాస్త్రజ్ఞులదియు । గురి గాఁగ నీవు గ్రైకొనక కామమునఁ । దమ్ముని భార్యను దగగూడినావు; తమ్ముని బురివెళ్ళఁ, దఱిమితివీవు? । ఇన్నియధర్మము లెనసినీయందు। నున్నవిగాన నే నుర్విఁ గూల్చితిని; ।నీ యధర్మము నిన్ను నీరుగావించె;। భాయక మంచి సెబ్బరలు పాటించి । శిక్షించుననిగాదె క్షితిశలేశులకు!

పక్షపాతముల నేల బాధితునాకు! చాలింపు మని రామచంద్రుఁడు పలుక వాలి విజ్ఞానియై వైరంబు వదలి——

తోహర: ఆపన్నత నే నాడినమాటకుఁ గోపింపకు మోరామ! నీపదయుగ్మము నెఱనమ్మితి మన్నించి ప్రోవు గుణధామా॥ రామ॥

జంఝూటి - ఆటతాళము.

శ్రీరామా, నీ వాదినారాయణుడవు॥ శ్రీరామామణివై యీ - సీతాదేవి యవు॥ శ్రీరామ॥ అవతరించితి రావణాసులఁ జంప। దివిజుల మునుల మోదించి రక్షింప॥ శ్రీ॥ అవసానమందు నిన్నరయంగ గలిగె! నవిసె నాదుష్కృతములు; ప్రకృతి తలఁగె॥ శ్రీ॥ మోక్షకుండ వాస మునిజనోల్లాస అక్షయనారాయణకవితోష॥ శ్రీ॥

క. అంగదుఁడు బాలుఁ డగుగా
నం, గరుణింపంగవలయు; నాయన యిఁక నా
యంగము స్పృశించి నిర్మలు
నిం గా నొనరించి ముక్తి నేఁ డొసఁగు హరీ!

క. శరవేదనఁ బడఁజాలను
సరగున నది యూడఁదీయు సర్వజ్ఞ యనన్
గరమున హృదయము నంటియు
శర మూడఁగఁ బెఱికె రామచంద్రుఁడు కరుణన్.

తో: రాముఁకరస్పర్శమున బునీతుండై మహానీయులు గోరే। ధామమునకు గపితనువు విడిచి యాతారాపతి దాఁ జేరె॥ రామ॥

ఉ. అంతట వానరుల్ చని రయంబునఁ దారను గాంచి 'యమ్మ! నీ
కాంతునిఁ జంపె రాఘవుఁడు గావున, నంగదు రాజుఁ జేయ నా
వింతగ, నాల్గువాకిళుల వ్రేయగఁ బంపుము! సూర్యనందనుం
డింతకు రాకనుండె యని యేర్పడఁ బల్కిన నామె చింతతోన్.

వ. మూర్ఛిల్లి భూమిపైఁబడి కొంతవడికి లేచి హస్తంబులచే శిరోవక్షంబులు మోదుకొనుచు వనచరులం గనుంగొని.

తో: నానాథుఁడు లేనప్పుడు రాజ్యము నందనుండు నాకేల? మానక యిపుడే మగఁడువడిన కడఁ కేగు బోదు నీవేళా॥రామ॥

వ. అని తత్క్షణంబున లేచి రోదనంబు చేయుచు వాలిపడియున్న చోటికిఁ జేరి పదంబుల పయిఁబడి,—

తోడి: ఆదితాళము.

నాప్రాణనాథా! యిక నాకేది దిక్కు కటా! పాపిష్ఠివిధి మనల బాపె నే మందు నిల॥నాప్రా॥ నే నెంతఁజెప్పినను నీయది కెక్కదాయె! హీనపునోము నోచినా నేమొ పూర్వమున ॥నాప్రా॥ శతమఖసుతుఁడ వయి ప్రతిలేనిశూరుఁడవై క్షితి మానవునిచేత జెడ నాయెఁ గడపట॥ నాప్రా॥ శ్రీమోక్షగుండపురధాముఁడేఁ రాముఁ డని నే ముందేఁజెప్ప లేదా! నామాట వినవైతి ॥నాప్రాణ॥

వ. ఇట్లు విలపించుచుఁ దలయెత్తిన ధనుర్ధరుండయిన రాముండు దృష్టిగోచరుండయిన సిగ్గురంబుగా ననుచున్నది:

క. వాలినిఁ గూల్చిన కోలను
గూలిచి సురపురికి నతనిఁగూడఁగ నన్నున్
దోలుము: సుఖాంతు; వాలికి
నేలేని సుఖంబు సుఖమె నిక్కము రామా!

వ. పత్నీ వియోగదుఃఖంబున వేగించుచున్న నీ విట్టి మేలు చేసితివి. తత్ఫలంబు శీఘ్రంబ పొందఁగలవు. నన్నును నొక్క బాణంబునఁ గూలిచి వాలిచెంతకుఁ జేర్పుము రామా! అని సుగ్రీవునిఁ జూచి,

తో: శ్రీరామునితోఁ జెప్పుము; నన్నును - శిక్షింపింపుము; వెనుక। నాయుముతో సౌఖ్యము లొందుము; నాపోరు లేకుండును గనుక॥రామ॥

వ. అని యిట్లు దిక్కుందోపక విలపించు తారకు వివేకంబుఁ గలుగఁజేయఁ బూని శ్రీరాముఁడు—

క. నావిభుఁ డని విలపించెదు!
జీవుఁడొ! దేహంబొ! తెలుపు చెలి విభుఁ డనఁగా!
భావింప భూతధాతుమ
యావిర్భవమును జడమ్ము నగు దేహ మిలన్.

తో: జీవుఁ డాత్మమయుఁడై వినువిధమున నీవిశ్వము నంట కను।దా వెలయును శుద్ధంబుగ; దేనికి నీవు వగచెదవు తగను॥ రామ॥

వ. దేహంబు సప్తధాతుమయము; పంచభూతాత్మకము; జడ స్వభావము; దుఃఖరూపము:-నశించుచున్నది. జీవుఁ డన్ననో! నిరామ యుఁడు; నాత్మరూపుఁడు; లింగవిహీనుఁడు; నంతఃప్రకాశకుండు,- దేనిని నంటువాఁడు కాఁడు. ఈదేహజీవుల రెంటిలో నీభర్తయెవఁడు! నీవు చింతించుట దేనిని గూర్చి తెలుపుము కాంతా! నిర్మలస్వాంతా! యనిన తార కొంత మెఱుక గలిగి,

క. జీవుఁడు చిన్మయుఁ డాయెను;
దేవర, జడసంవృతంబు దేహం బాయెన్;
గావున సుఖదుఃఖంబులు
గేవలముగ దేని బొందుఁ గృపఁ దెలుపఁ గదే!

గీ. నన్నుఁ దెలుపు మనుచు, నాతండ్రి యడిగితి;
నేనుఁ దెలుపునంత దాననే! క
టాక్ష మునుంచి నిశ్చయంబు నిరూపించి
నా కనుగ్రహించి నన్నుఁ బ్రోవు.

వ. అనిన, దయార్ద్రచిత్తుండై రాముండు తారను వీక్షించి,

ఆరభి: ఆదితాళము.

తరుణి! దెలిపెదను వినుమా! నీప్రశ్నకు నే॥ తరుణీ॥ ధరణి జీవుఁ డేవఁటికు నహంకృతిఁ బొరయునో! యంతకుఁ దఱుగదు సంసృతి ॥ తరుణి॥

తాత్పర్యము : జీవుం డెంతకాలము దేహాభిమానములోఁ గూడి యుండునో యంతపర్యంతమును సంసారము తెగిపోదు తారా.

కీర్తన. విషయాసక్తిని విడువ జాలకయు తృష యగు సంసృతి మెలఁగును జీవుఁడు॥ తరుణీ॥

తాత్పర్యము: జీవుం డనాదిసంబంధముచేత విషయంబుల యం దాసక్తి విడువ లేక యసారమగు సంసారమందు నిశ్చయత్వబుద్ధితో మెలఁగుచుండును.

కీర్తన: అఖిలేంద్రియములు నభిమానించుచు సుఖ-దుఃఖంబులఁ జొక్కుచు నుండును ॥తరుణీ! తెలి॥

తాత్పర్యము: చతుర్ద (14) శేంద్రియములలోఁగలని పరమార్థముగా భోగించుచు నావ్యాపారముచేత రాఁబడిన సుఖదుఃఖములకుఁ దాను బాధ్యుఁడయి జీవుండు సంతోష-సంతాపము లనుభవించుచుండును.

కీర్తన: మానుగ జగదభిమానము వదలిన, దానె మోక్షగుండధవుఁడయి వెలయును॥ తరుణి॥

తాత్పర్యము: ఈ ప్రకారమున సంసారవ్యామోహితుండయి యుండు జీవుం డొకానొక కాలమునకు నీప్రపంచసుఖము లస్థిరములని సద్గురుకటాక్షమువలన దెలిసి, దేహేంద్రియములు దాఁ గాక మోక్షగుండ మను సుషుమ్నా నాడీ శిఖామధ్యమందుఁ గోటిసూర్యప్రభాభాసితుఁడయి ప్రకాశించు ముఖ్యబింబమైన పరమాత్మతోయం దైక్యంబు నొంది తానే పరమాత్ముఁడై ముక్తుఁ డగును.

సీ॰ తార! నాదెలిపినతత్వవిచారంబు
శుద్ధమనంబుతోఁ జూచికొనుము
దుఃఖంబులెల్లను దొలగును; సంసార
కర్మబంధము లెల్లఁ గ్రాగిపోవు;
నీపూర్వభవమున నిర్మలభక్తి నా
యందు నుంచితివి; నీ కందువలన
దర్శన మిచ్చి యథార్థంబుఁ గఱపితి;
నాస్వరూపంబు మానసమునందు

గీ. ధ్యాన మొనరింపుమా సంతతము మదుక్త
మానితజ్ఞాన బోధంబు మఱవకుండు!
బహుళభవబాధభయమును బాయఁజేసి
శాశ్వతబ్రహ్మపదవి నొసంగువాఁడ.

వ. అని రామునంశు బోధించిన తార శోకంబు మాని మహానంద భరితురాలయి శ్రీరాముని జగన్నాథునిఁగా భావించి కరంబులు మోడ్చి నుతింపఁ దొడంగె.

కమాచ్: రూపకము.

అంతు దెలియ నెంతదానను భువనాధిప నీ॥ యంతు॥ అంతర్బా హ్యములందున నంతంబుగ నలరెడు॥ నీ॥ యంతు॥హరసురాదు లరయ జాలరు; సనకాదిమౌని వరులున్నైన నెఱుఁగనేరరు; తరుణిని విద్యార హితను గుణు తెరుగను గుణహీనను॥ అంతు॥ మానితనారాయణార్చిత శ్రీమోక్షగుండశ్రీనివాస లోకవందితా! మానవ్యుఁ డని మది నెంచితిఁ గాని నిజము గనన్నైతిని॥ యంతు॥

వ. అని ఇట్లు స్తుతించిన సంతోషించి యాదరంబునఁ జూచె. అప్పుడు రామబోధితమయిన జ్ఞానవాక్యములను సుగ్రీవుండు విని నిర్మ లాంతఃకరణుండయి రాముని సమీపించినం గాంచి,

తో: అంగదుచే మీయన్నకు సంస్కారములు విధివంతముగ సాంగం బగునటు సలిపింపుము వెలయంగ నీవు శీఘ్రముగ॥ రాము॥

వ. అని యిట్లు రాముం డాజ్ఞ యిచ్చిన మంచిదని సుగ్రీవుండు వాలి కళేబరంబు నలంకరించి విమానంబుపై నుంచుకొని వానరుల చేత మోయించుకొని యంగద తారాసహితంబుగఁ జని యగ్ని సంస్కారాది కర్మంబులు సాంగముగా నెరవేర్చి స్నానంబుజేసి మరల రామసన్నిధానంబునకు వచ్చి నమస్కరించి,

తో: పాదసేవకుఁడ భటుడను నే మీ. సోదరుబోలినవాడన్ । ఏదిచేయు మనియెదరో చేయుద నెఱిగింపుము దయఁకోడఁ॥రా।

రాముడు:—

హంసధ్వనిరాగము: ఆదితాళము.

పోవోయీ యనుజా! త్వరగ గిష్కింధను నేలఁగ॥ పోవోయీ॥ నీవిరోధుని జావ నేసితి నేవి లేవు। విఘ్నము లదరక॥ పోవో॥ వాలి సుతునకు మేలు గలుగఁగఁ జాల యువరాజ్యంబును గట్టుము॥ పో॥ నాన లడగిన వానరులతో జానకిని గనఁగా నరు దెమ్మిఁక॥ పో॥ ఈమహాద్రిని ప్రేమ నుందుము; రాము మేము గ్రీష్మంబులకు॥పో॥ వృత్తు పర, సౌమిత్రి వచ్చును మోక్షగుండ రక్షకుఁ దలఁచుచు॥ పో॥

వ. అని పలికి సౌమిత్రిని గూడఁబంపిన వారిని గిష్కింధకుఁ జేర్చి యొక్కశుభలగ్నంబున సుగ్రీవునకు వానరరాజ్యాభిషేకం బొనర్చి, యంగదునకు యువరాజ్యంబుగట్టి వారిచే విశేషసత్కారంబులు వడసి లక్ష్మణుండు మరలి యన్నను జేరి నమస్కరించిన, రాముం డిట్లను చున్నాఁడు:

శహానరాగము: ఆదితాళము.

వానకాలు మునుకొనెను లక్ష్మణా, ఈనగమందు గుహాలో నిరవుగ నుందామా॥ వాన॥ ఎల్లెడలను వాన జల్లులు బిక్కటిల్లె మెల్లన గొండలపై మేఘము లావరించె॥ వాన॥ పగవారిపైనఁబోవు పని గా దీరెండు నెలలు; దగనిందు మోక్షగుండధవు గనుచుందు దాము॥ వాన॥

వ. ఇట్లిరువురు నాలోచించి మంచి యుదకములు మంచిఫలము లుగల యొక్కచో గుహయొక్కటియుండ వర్షబాధా నివృత్తికొఱకు నాగుహను శుభ్రముఁ జేసికొని మునులబోలి యందు నివసించి తత్త్వ విచారంబుఁ జేయుచుండిరి. అక్కడ సుగ్రీవుండు రుమాకాంతా తారలఁతో గలసి కామోపభోగంబుల మైమఱచియుండె నదిగని యాంజనేయుండు—

క. రాముసకుఁ జెప్పి వచ్చిన
దేమీ! యదిమఱచియుండు టేమీ! యిటునీ
వేమఱచియుండిన మనపను
నామహానీయునకు రాదె యాగ్రహ మినజా!

వ. వారికిఁ గోపంబువచ్చిన భరించునా రెవ్వరో! చూడు మని పవనజుండు పలుకఁ దెలివొంది సుగ్రీవుండు—

తో: సకలదిశలకును జనుదెంచిన తరుచరులను బిల్వఁగఁబంపు; మిక రాముని పని కేగుద మన్నియు నేర్పాటులు గావింపు॥ రా॥

వ. అని యుత్తరు విచ్చిన హనుమంతుండు సమాచార మంపి డెబ్బదిరెండు వేల వానరసైన్యమును బోగుచేయుచుండె. ఇక్కడ రాముండు—

నాటకురంజి: రూపకము.

సీతజాడ ప్రీతితోడ నాతో జెప్పువా రే రిల! పాతకుని చేత నెంత! బాధనొంది బడలినదోర! ॥సీత॥ నాతిని రక్షించుకొనఁగ జేతగాక పోయెనుర। యేతెఱంగునను వలపు ద్రోతు నెటుల సైతునుర ॥సీత॥ మోక్షగుండాధ్యక్షుతనయుఁ డిక్షుధనువు నెత్తెనుర! యక్షయకుసు, మాస్త్రములు వక్షమందు నాట నేసెనుర॥సీత॥

వ. నాయంగనను దొంగిలించిన దనుజపుంగవుని మీఁదికి మనము మాతంగంబుపయికిసింగంబు జొగున లంఘించు భంగిఁ గదిసి పొంగడంగఁ జేయంగవలెనని క్రోధం బంతరంగంబున నుప్పొంగుచున్నది. రంగు మీఱ నాజాడ నెఱుంగఁజేయుసంగడికాఁడు లేఁ డాయెఁ గదా! తమ్ముఁడా! సౌమిత్రి! కనుగొంటివిగదా! శతపత్రమిత్రపుత్రునిమైత్రి.

పంచచామరము.

స్వకార్యమైన మీఁద సూర్యసంభవుం డహంకృతిన్:
ఒకింత మైనఁ దొంగిచూడకున్న వాఁడు గంటివా!

యుఁకన్ సహింపరాదు వానియేపు రూపుమాపి వా!
లికిం బ్రియం బొనర్తు నేఁడు లీలతోడ లక్ష్మణా!

వ అనిన, లక్ష్మణుండు —

పంచచామరము.

భటుండనైన నేను వెంటఁ బాయకుండ నుండ మ
రటాధముణ్ జయింప మీరు రాగ నేల? పంపినం
దటన్ దటాన నేను బోయి తాఁకి వానిఁ గూల్చి మి
కటంబు గాఁ బురంబు నెల్లఁ గొల్లఁబెట్టి వచ్చెదన్.

వ. అనిన రాముం డలరి లక్ష్మణునిఁ గాంచి,

కేదార: రూపకము.

సోదర! పోగదరా! మోదముతో నాదని మర్యాదగ నీ వాదరముగ నాతని గను॥సోద॥ సునుసూదుగ నతనిన్ జనకసుతా మనమేలును మఱచినగతి గనబడినను దునుమాడుము॥సోద॥ అభయ మిడితి గానన్, ఉభయులకున్ శుభముగలుగ మోక్షపురప్రభువు కరుణ బడయఁగవలె॥సోద॥

తో: పోలఁగ సుగ్రీవునిర మ్మనియెను! చాల సతేఁడు రాకున్నన్ వాలినిఁ గూల్చిన బాణము గల దని వచింయించియు ర మ్మనినన్ ॥రా॥

క. కాలాగ్నిరుద్రుఁడో యనఁ
గేల ధనుశ్శరము లూని గపికంధకు స
ద్వేళఁ జని పురము వెలుపటఁ
జాల నిలిచి చేసె నపుడు జ్యానినదంబున్.

వ. అమ్మహాధ్వనికి విభ్రాంతులై కపిసైన్యంబులు కిచ కిచ ధ్వనులతోఁ జని చూచి లక్ష్మణునిగా నెఱింగి పోయి యంగదున కెఱింగించిన, నతండు సత్వరంబుగాఁ జని పాదంబులకు నమస్కరించి సౌమిత్రి ఇట్లనియె :

తో: నీపినతండ్రికిఁ గోపఘూర్ణితుఁడ - నేను వచ్చుటను పలికి!
ప్రాపుమీఱ నాపజ్జకుఁ దోడ్కొనిరమ్మన, నంగదుఁ డులికి॥ రామ॥

వ. వేగఁబునఁజని సుగ్రీవునిం గని యత్యంతరోషతామ్రాక్షుండై లక్ష్మణస్వామి వచ్చి తన సముఖంబున క్షణంబున నిన్నుఁ బిలుచుకొని రమ్మన్నాఁడు. వృక్షచరాధ్యక్షా! విపక్షకుంజరహర్యక్షా! యను పలుకులకు నులికిపడి సుగ్రీవుండు హనుమంతునిఁ గని.

తో: అంగదుండు నీవు గడువడి రఘుపుంగవుతమ్మునిఁజేరి!
పొంగుచు మ్రొక్కియుఁ బురములోనికిఁ జేర్పంగవలయునుమదిఁగోరి॥ రా॥

వ. అని పంపిన వారు చని లక్ష్మణుఁ గని నమస్కరించి దేవా! రాజభవనంబునకు దయసేయవలయు రాజకాంతలు తమదర్శనము కొఱకు వేచియున్నారు. సుగ్రీవుని యిష్టం బిది' యనుచు, వల్లె యని వచ్చునప్పుడు మధ్యకక్ష్యాంతరంబునఁ దార యెదుర్కొని మ్రొక్కి.

శ్రీరాగము : రూపకము.

రామానుజ! రక్షింపుము! మామిత్రుని మిత్రిసుతుని ॥రామ॥
మీమదిఁ గనిపించి యతఁడు క్షేమంబని చేయును గద! ॥రామా॥ వా
చరులకు వార్త బంపె; వత్తురు రేపో! మాపో! పనులన్నియు మోక్ష
గుండ ఘనునాజ్ఞను సమకూరును॥ రామా॥

వ. ఇట్లు పొగడిన హర్షించుచు సుగ్రీవుని భవనద్వారము సమీపించె. అప్పటికి రుమాకాంత చెంతనుండి లేచి రాకున్నఁ గోపిం లక్ష్మణుండు.—

తో: చాలఁగ నినజుఁడు స్వామిద్రోహుఁడు, సంపన్నసుదాం ధుండు, వాలిని గూల్చిన వరశర మెక్కడ బోలేదున్నది జుండు॥ రా॥

వ. అను లక్ష్మణుని ఘర్షణవాక్యంబులు విని కంపంబునొం దుచు నర్ఘ్యపాద్యంబులుగొని సుగ్రీవుండు సౌమిత్రి కెదురేగి పూజించి నమస్కరించి తోడ్కొని పోయి సింహాసనాసీనుం జేసి కరంబులు ముకుళించి —

క. వనచరసేనల నెల్లను
నొనఁగూర్చుచు నున్నవాఁడ; నొగి రా నున్నా
రనఘా! రాముని దర్శన
మున కేగుద మింక మనము మోదముతోడన్.

వ. అని లక్ష్మణున కనురాగంబుగాఁ బలికి యంగద హనుమంత సుషేణ నల నీల జాంబవంతాదులు వెంటరా సుగ్రీవుఁడు లక్ష్మణ సహితంబుగా రామదర్శనార్థమై మాల్యవంతంబున కరిగి రాముని పదంబులకు మ్రొక్కి.

కళ్యాణి—ఆదితాళము.

దండము రవికులచంద్రమా నీకు॥ దండ॥ కొండల వనముల నుండిన కోతులపిండును గూర్చుచు నుంటి॥ దండము॥ వానలు వెలిసిన వత్తుననుచును నే నుంటిని గరుణించు॥ దండము॥ తడసితి నని కోప పడకు మోక్షపురియొడఁ యడదాసుఁడ నేడు॥ దండము॥

వ. అను వినయోక్తులకు నలరి లేవ నెత్తి గాఢాలింగనంబుఁ జేసి గొని రాఘవుం డిట్లనియె:

గీ. నాకు దాసుఁడవును నాకార్యపరుఁడవు
ననుచు గాదె నిన్ను నెనసినాఁడ!
నిప్పటికిఁ బ్రయత్న మేమిచేసితివయ్యా!
తెలియఁ జెప్పు మనగఁ బలికె నతఁడు:

మధురగతిరగడ.

పల్లవి॥ వచ్చిరి మీ సేవకొఱకై । వనచరు లోదేవ! పవన సమీరుఁడు బనసుఁ డంగదుఁడుగవయుఁడునీలుఁడు,గంధమాదనుఁడు। సుముఖుఁడు గేసరిజ్యోతిర్ముఖుఁడును విముఖుఁడు దారుఁడు వినతుఁడు గజుఁడును నలఘుఁడు ద్వివిదుఁడు నాగవాక్షుఁడును । నలుఁడును బావక నయనుఁడు హరుఁడును । నంబురాశిసుతుఁ డంబరసుషేణుఁడు।

జాంబవంతుఁడును శతబలి శరభుఁడు । మైందుఁడు, మొదలగు మర్కట
వీరులు । సుందరవంతులు శూరులుయోధులు । తమతమ హితులును
దమ్ములుఁ దనయులుఁ । దమబంధువులును దమతమ మనుమలుఁ । దగ
వెంబడిరా ధరణి నిండఁగను । నగణిత సంఖ్యల నార్భటించుచును॥
వచ్చిరి॥

తో. వీర లేమి గావింపఁగవలెనో వివరింపుము రఘువర్యా !
సారెకు మీ యాజ్ఞానుసారముగ నలిపెద మందరధైర్యా! ॥ రామ॥

వ. అనిన, రాఘవుండు—

క. సీతను వెదుకఁగ వీరిని
బ్రీతిగఁ బంపించు మోకపిప్రవర!యనఁ
జేతంబున ముద మొందుచు
ఖ్యాతిగ నాతండు పంపెఁ గపిసైన్యములన్.

క. ప్రాచిఁ బ్రతీచి నుదీచిని
జూచుటకై వినతు నబ్ధిసుతుని సుషేణున్
ధీచతురిని శతబలి నటు
వేచనుఁ డని లక్షలక్ష వీరులతోడన్.

తో. గజుని గవాక్షుని గంధమాదనుని గవయు నంగదుని
దారు।విజయుని భల్లూకవిభుని మైందు నలు ద్వివిదునిబవనకుమారు॥ రా॥
కని మీరలు దక్షిణమున కేగుడు జనకజపోఁబడిఁజూడ, బనివడి నెలలో
పలను జూచి రావలయును తప్పిన నీడ॥ రా॥

వ. మిమ్ము మన్నించుటలేదు. రాముని సమక్షంబున శిక్షిఁ
తును బొం డని సెలవిచ్చిన,సుగ్రీవుని శాసనంబుల వనచరులు ప్రయా
ణంబులయి రామునకు నమస్కరించి,

ఖ్యాండు—ఆదితాళము.

పోదుమా మేము!పోదుమా మేము! మీదేవిని జూడనో రామ!
ద్వీపములెల్లను దిరిగి చూచెదము! దేశములన్ని ద్రిమ్మరి కాంతుముశ్రీప
మోక్షగుండపురీశ, భూపుత్రి జూడ నెప్పుడు నూరకరాము॥ పో॥

వ. అని ప్రయాణోన్ముఖు లగుచుండ నందఱులో హనుమంతుని స్వకార్య నిర్వాహక ప్రసిద్ధునిఁగా బుద్ధినెంచి యొద్దకుఁ బిలిచి ముద్దుటుంగర మిచ్చి రాముం డి ట్లనుచున్నాఁడు;

క. ఈయుంగరమును గొని చని,
వాయుజ, జనకజకు నిచ్చి, వచ్చును రాముం
డీయెడకు; యుద్ధయత్నము
జేయుచు నున్నాఁ డటంచుఁ జెప్పుము శుభముల్.

వ. నీకు మేలు గలుగుఁగాక! శీఘ్రంబున నడవుమన వాంజనేయుం డంజలిచేసి గంతులువైచుచు నంగుళ్యంబు శిరసావహించి యంగదాదులతోఁ గలసి దక్షిణదిశకుఁ బోవ నుద్యోగించి,

తో. భానుజునాజ్ఞను బటుతరవింధ్య ప్రాంతంబుల వెతకుచును వానరులుండఁగ వారియెదుట నొకదానవుఁ డగపడి యనెను॥ రామా॥

వ. మారీచుని కుమారుండ బౌరుషశాలిని. మీ రెవ్వరో కాని నావనంబున కేల దూఱివచ్చెదరు? మిమ్ము మ్రింగుదు నన, నంగదుం డాగ్రహించి పిడికిట నడిచిన నొక్కగుద్దునకే పెద్దనిద్దుర జెందె. అంతవారు వనంబునఁ దిరిగితిరిగి డస్సి దాహంబుఁగొని యెక్కడ నీరుగానక—

ఖీలురాగము. ఆదితాళము.

దాహ మాయె! నయ్యో! తాళగలమే యిఁక! దేహములు డస్సె! వైదేహి నెట్లుగాంచనగు॥ దాహ॥ నీరుఁ జూపు పుణ్యులేరు లేరుగా నిట! దారిదోపదాయెను! నోరు లెండిపోయెఁగటా!॥ దాహ॥ భూమి మోతు గుండ స్వామికార్యమునకుఁ బ్రేమ వచ్చినారము; విఘ్నములు గలుగ నేల॥ దాహ॥

వ. అని నీరువట్టుచేత మేనులు సుడివడ వచ్చుచు నని వింధ్య పర్వత తీరమం దొక బిలముఁ గని జలపక్షులు తిరుగుచున్నందున

నని యెంచి యంధకారమ్ముగ నుండు నాగుహాలోనికి
పోయిరి. అందు నాచీకటి విడిసి ప్రకాశమైన యొక
బడిన, సంతసుఁ జొచ్చి చిత్రంబుగాఁ గనుచు;

యం దీనగరం
రచియింపబడెనో! యిది యెవ్వరిదో!
తీనగరంబో!
గ నున్నయది దీనిపనితన మహాహా!

ని వర్ణించుచు నాపురంబులోఁ దిరుగుచుండ నొక్కచో
యం బయిన సౌధంబు గనఁబడిన నచ్చెరువంది—

కమాచ్: రూపకము.

మైన యీమేడ నిందుఁ గట్టినట్టి ఘను లెవరో! యెంతఁ
తనమును! ముందెవరుఁ బొందుగ నన వినము బలే!
కాంతి వేకులు, గందనంపుగోడలకు నిలిపిన సుందరంపు
పసంపు గనఁ విం దగు జూపులకు బలే!॥ యం॥
ంబర దివ్యమైనమూడువుల కీడగు మోతకుండ రక్ష
నీక్షితి నిం కెవ్వరి కెఱుగనగును బలే! ॥యంద॥

శ్చర్యపడుచు నామేడలోఁ బ్రవేశించియందు దపంబు
యొక్కకన్నియం గని మ్రొక్కి వారిలో హనుమంతుం

ఎవరమ్మా! నీ విచ్చట నొంటిగ నేల దపముఁ జేసెదవు?
యీభవనమెవ్వరిది? వివరింపుము సొంపొదవ॥ రామ॥

ఎన, నాతపస్విని యిట్లనియె.

మయుఁడను వా డీమందిరమును నిర్మాణము జేసియు
హేమున మాభిఖ్యతపణితో వెలయజేసికొనువిందు ॥ రా॥

వ. ఇట్లుండ దేవేంద్రుండు వచ్చి వానిం జంపి హేమను గొని పోయి యామె తండ్రియగు విశ్వకర్మకు నిచ్చె; వినుము—

క. హేమకుఁ జెలికత్తెను; నే
నేమంబున దపమొనర్తు నిరతం బిచటన్;
భూమండలిని స్వయంప్రభ
నామముగలదాన నిదియె నా తెఱఁగరయన్.

వ. మీరెవ్వ రిం దేల వచ్చితిరి? నావల్ల గాఁ దగిన ప్రయోజనంబే మనిన, హనుమంతుం డామె కిట్లనియె:

క. దశరథతనయులుఁ బాండుర
యశులును నగు రామలక్ష్మ ణాఖ్యు లడవికిన్
విశదంబుగ వచ్చినచో
దశకంఠుఁడు రాముతరుణిఁ దా గొనిపోవన్.

వ. సుగ్రీవుం డను వానరరాజుతో సఖ్యంబుఁ జేసిన, నతండుఁ దనబంటుల నగు మమ్ము సీతను వెదకుటకయి పంపె. దాహంబు గొని నీరు గానక యీబిలంబులో నయిన నుదకంబు దొరకునేమో యని వచ్చినాము. మాదాహంబు దీర్చి వెలుపటికిఁ బోవు త్రోవఁ జూపుము తల్లీ!

గీ. అనిన ఫలము నిచ్చి యాకలిదప్పులుఁ
బాయఁ జేసి, కనులు మూయఁజేసి
బిలము బయటఁజేర్చి ప్రియమున రాముని
జూడఁ బోయె నామె వేడు కలర.

వ. ఇట్లు చని రాముని సందర్శించి నమస్కరించి యిట్లని ప్రార్థించుచున్నది:

కీర్తన: ఆదితాళము.

రామ భూమిజామనఃకామా! సామజనుతనామా! రా॥ రామ॥
జగదభిరామ! దనుజవిరామ! నుతసుత్రామ! నిరతము! నామనోజ్ఞ

సీమ నీదు తారకనామ మేమూరక తపము వేసురుఁజేసితి ॥రామ॥ హ్రృన్నభంబున నిన్నుఁ జిన్మయు నెన్నగఁ గనుగొనకున్న సద్గతి సున్న యనుచు నెన్నఁశ్రుతు లని బుధు లన్నవిన్నఁ, గన్నతండ్రి, న న్నికఁ బ్రోవవే॥ రామ॥ మోక్షగుండాధ్యక్ష సజ్జనపక్ష సురమునిరక్షణను నకు రాక్షసులను శిక్షజేయుటకును నీ వీక్షితి మానుషదేహ మెత్తితి వోజయ॥ రామ॥

వ. అనిన,

క. మానిని, నీభక్తికి నే
మానసమున మెచ్చినాఁడ; మఱియేవరముల్
మానుగఁ గోరెదవో యను
మానము లేకుండ నడుగుమా! యని యుత్తుఁ.

వ. అనిన, నామె యి ట్లనుచున్నది:

తోహర: దాసురాలిపై దయఁగలిగి కృతార్థత జేయఁగ మది నెంచి, నీసుదర్శనము నేటి కిచ్చితివి నిశ్చల తపము ఫలించె॥ రాము॥

కమాచ్ రాగము: ఆదితాళము.

ఏవరంబు లేలనో దేవ రాఘవ యీవరంబు జాలు! మోక్ష మీవె రాఘవా! కేవలాత్మమయుఁడ వైన నీవు నీతమ్మునితో దేవితో నశాంతమును భావమందుఁ దోపవే ॥ఏవరంబు॥ ఈక్షితె నీమీఁద జన్మ మెత్తఁజాలవు గావున మోక్షగుండమందు నీసన్నిధియునఁ జేర్పవే! ॥ఏ॥

గీ. అనుచుఁ బ్రార్థింప సంతోషమంది రాముఁ
డనియె: 'యోగిని, బదరికావనమునందుఁ
జేరి నానామజపమును జేయుచుండు;
మాంత్య మం దైక్య మగుదు నా యందు నిజము.'

వ. అని కటాక్షించి నంతఁ దక్షిణంబున నామె బదరికావనం బున కరిగి యచట రామనామస్మరణంబు జేయుచుఁ గొంతకాలంబుండి

ప్రారబ్ధవిమోచనసమయంబున శరీరంబు దొఱఁగి స్వయంప్రభస్వయం ప్రభయుం దైన్యం బయ్యె. ఇక్కడ నంగదుఁడు దక్కిన మర్కటులతో ననుచున్నాఁడు:

వసంతరాగము: అటతాళము.

ఎందుఁ బోవుదము సీతను గన॥ నెందు॥ ఎందుఁ బోయిన గార్య మేమిలేదు; మన మందఱ మిచట మృతిబొందిన మేలగు॥ నెందు॥ అటుఁగాక నూరక నటుఁబోవగాను మర్కటరాజు దండించుఁ గటకటా! యికమీఁద॥ నెందు॥ గురుతరముగ మోతుగుండనివాసుని కరుణలేక గష్టకాలము వచ్చెను॥ ఎందు॥

వ. అనినఁ గొందఱు వానరు లిట్లనిరి:

క. సీత కనుపించ లేదని
పోతిమయేని సతఁడు చంపుఁ; బోవఁగ నేలా!
యాతరుణి యున్న బిలమున
ఖ్యాతిగ నివసింతి మదియు నతిగోప్య మగున్.

వ. స్వయంప్రభ యుండిన యాబిలంబుఁ బ్రవేశింప హరిహరాదులకైన నగోచరంబు గాన, నందు దాఁగియుందము. రం డని యత్నించుచున్న వనచరుల కాంజనేయుం డిట్లనియె:

తో: రాముం డనఁగా సామాన్యుండని మీ మనముల నెంచితిరో! కామజనకుఁ డగు; కమలజ జానకి; భూమిన యోధ్యాపురిలో॥ రా॥ అవతరించినా రమరులఁ బ్రోవను, నసురుల ద్రుంపను మనము భువి దదాజ్ఞ చేఁ బుట్టితి మమరుల పూర్ణాంశంబుల నిజము॥ రామ॥

వ. ఆయనకుఁ దోడుపడఁ బుట్టిన మన మిట్లు దాగవచ్చునా! అమ్మహనీయుని ప్రభావం బెఱుంగరా! మనకు వాలి మరణంబే సాక్షి.

కీర్తన—ఆదితాళము.

రామునివీరపరాక్రమ మెఱుక యీమూఁడికిని బలుకుట మేలా! యామేటికి భూమండలి నేమాత్ర మాటంక మేమున్నది॥ రాముని॥

కొండబిలములోన నుంటుటకాదు; బ్రహ్మాండములో నెం దుండినను దండిగ నాతండు గన కుండునా! శ్రీమోక్షగుండేశుఁడా॥ రాముని॥

వ. అనుహానీయుని కార్యంబు నెఱవేర్పకున్న మనకు నరకంబు దప్పదు. స్వామికార్యంబునందు మెలంగుచు దుర్ఘటమైనచో మరణించిన వైకుంఠ పదవి కలదు. ప్రాణములేల! దాపవలె రండని ధైర్యవచనంబు లాడిన, నందఱు లేచి క్రమముగా సీతఁబోబడి విచారించుకొనుచుఁ గొన్ని దినంబులకు దక్షిణసముద్రతీరంబున నున్న మహేంద్రాద్రికిఁ జేరి సముద్రంబును దిలకించి,

హిందూస్థానిభైరవి - అటతాళము.

ఇది దాటుటకు నిం దెవ్వరితర మగు నేమి తోపకయున్నది యంతులేదు॥ ముదమున మన మీ యుదధి దాటిగాదా చేరుదుము లంకను గనుడీ! యంతులేదు॥ ఇది॥ ఏమో సులభముగ నెంచి భానుజుఁడంప నేతెంచితి మిచటికి! శ్రీమోక్షగుండేశు భామిని సాధింప లేము! సాగర మరసిన నంతులేదు॥ యిది॥

వ. ఇట్లాలోచించి యధైర్యంబు నొంది నిర్విణ్ణులయియున్న వనచరులకు హనుమంతుం డిట్లనియె:

క. నెలదాఁటిన సుగ్రీవుఁడు
నెలకొని దండించు; మనము నెలలోపలనే
జలజాక్షి దొరకలే దని
మలయుచుఁ జని చెప్ప నతఁడు మన్నించుఁజుఁడీ !

వ. అనిన, నంగదుం డిట్లనియె:

గీ. తగినవారల నెల్లను దక్షిణమున
కంపియున్నాఁడు చేతగాదనుచు మనము
పలికి నంత నతఁడుగొట్టఁబంపు మనల
గాని మన్నింపఁ బోఁడు నిక్కంబు వినుఁడు.

వ. రాముని కార్యంబు నెఱవేర్తు నని పలికియున్నాఁడు. కాన మనమీఁదఁ గనికరము కలుగదు. వానిమనోధర్మంబుఁ జెప్పెదవినుఁడు.

తో. తనయన్నను జంపిన రామునకును దా సహాయపడునటుల| నని చని రాజ్యమదాంధత్వంబున నవియు మఱవడే యవల॥ రా॥

వ. లక్ష్మణుండు యుద్ధంబునకు వచ్చినప్పుడు గదా లేచి వచ్చి నాడు ! ఎంత కృతఘ్నుఁడో ! చూడుము మారుతీ !

తో: వాలిని జంపియు వాని రాజ్యమును వనితను గూడను కొనియు| నేలుచు నున్నాడిట్టి దురాత్మున కేమికరుణమది వెలయు॥ రా॥

వ. కాబట్టి నానిశ్చయము మీ రందఱు వినుఁడు.

బేహాగ్ - ఆదితాళము.

నేరాను నేరాను పోం డిఁక మీరు॥ నేరాను॥ నారీమణి జాడ గననేరక యూరక నటకు॥ నేరాను॥ పోయి వానిచేత శిక్షఁబొందు దానికంటె నిచటఁ బ్రాయోపవేశముచేతఁ బ్రాణము బాసినమేలు ! శ్రీయుతముగ మోతుగుండనాయకుని పాద మాన॥ నేరాను॥

వ. అప్పుడు యువరాజు మనోనిశ్చయంబున కందఱు మంచిదని యొక్కచో దర్భశయనంబు లేర్పఱుచుకొని వాని యందుఁ జేరి ప్రాయోపవిష్టులు గాఁదలంచి యున్నంత మహేంద్రగిరిగుహనుండి ఱెక్కలు లేని యొక్కగ్రద్ద వికృతాకారంబుగా వెడలి వచ్చి వారినిఁ జూచి,

సంపా: తో: నా కిర దొరకె యీనాఁటికి నిక గొన్నాళ్ళకు భీతిమెలేదు। చేకొని నే భక్షించెద ననియుదిషైకిరాఁగనామీఁద॥ రా॥

వ. వానరులు భీతచిత్తులగుచు,

వా: ద్వి. అక్కటా! దీనికి నాహారముగను
జిక్కెడటంచుబ్రాసెనో బ్రహ్మమనకు!

నిట్టి బలిష్ఠపు గ్రద్ద
...ం డైన నెటికి యున్నామె!
...ము గోరెడు మనకోర్కెఁ దీర్ప
...బైమిత్తి వచ్చెఁగానోపు!
బలవంతు లను పేరుఁగాంచి
లోఁబడఁ గా నామెఁ దుదకుఁ
...కులమును గడపట మనలఁ
...ం బిట్లు కాఁ బ్రచున్నయది;
...యిట్లు వగ చెడు నావానరులకు
ధైర్యము నొంది యంగదుం డపుడు.

శంకరాభరణము: ఆదితాళము.

...పు జెందఁగవలదు కపులార! యిక॥ వగ॥ తగజాలఁగఁ
...ల దని యాభగవంతుఁడె దీనిఁ బంపె మేలాయెనిక
...కార్యార్థమై రావణుతోఁ బోరి; భూమి జటాయువు
...యిక॥ వగపు॥ వినుఁడు మోక్షగుండ విభునికార్యములో
...న మంచిదికాదే! యిక॥ వగ॥

... ప్రస్తాపముగా జటాయువును బ్రశంసించిన నాలించి వనచరులఁ డగ్గరి యిట్లనియె:

...యువు తమ్ముఁడగునాకు; నాతని
నెట్లెరుంగుదురు? మీ రెవ్వరయ్య?
...లమునకు మద్భ్రాతృవార్తను వింటి;
ఘనసుదినంబు నిక్కంబు నేఁడు;
...ర, తన్మృతిహేతువుఁ జెప్పు డ
నంగఁ, జెప్పఁ దొడంగె నంగదుండు
...ద్ర దశరథవిభునిసూనులు రామ
లక్ష్మణు లనువారు లలనతోడ

గీ. దండకాటవులకు రాఁగ దశముఖుండు
వారి వంచించి కొనిపోయె వనిత నంత
దారిలోన జటాయువు దాకి పోరి
డస్సిరావణుచేత నడంగె నతఁడు.

వ. తర్వాత నవ్వార్తయెఱింగి రాముండు వచ్చి యతనిదహనంబుఁ జేసిన, నతఁడు కృతార్థుండయ్యె. పిమ్మట రాముండు సుగ్రీవునితో సఖ్యంబుఁజేసి వాలిని జంపి కపిరాజ్యంబు సుగ్రీవున కిచ్చిన నతండు రామునిభార్యయగు సీతాదేవిజాడఁ దీయుటకు వానరులమయిన మమ్ముఁ బంపిన వచ్చితిమి.

తో. ఎక్కడఁజూచిన నింతిజాడమా కెఱుకపడదు గావునను, జక్కగఁ లంకకుఁ జనవలె ననిమే మిక్కడఁ జేరి యుండగను॥ రా॥

వ. లంకయెక్కడ నున్నదియు నెఱుంగక, సముద్రంబు దాఁటు సమపాయంబు దొరకక, మరలిపోఁవు యధిపతిచే దండింపఁబడుట కంటె నిక్కడనే ప్రాయోపవిష్టులమై కాఁబోవుచున్నాము దయానిధీ మీరెఱిఁగియుండిన సీత పొలకువ సెలవియ్యవలయు నన, జటాయువు మరణవార్తవిని సంపాతి నెమ్మనంబున—

హిం॥ కాఫీ: ఆదితాళము.

సోదర! ని న్నికమీద ఁజూడరా యకటా ॥సోదరా॥ సోదుగా బ్రహ్మాత్రాత! పూర్వమందు మన మేకోదరులము కూడియుండి బాసితిమి హా!॥ సోదర॥ అక్కట స్వయంకృతమైన కర్మముచేత ఱెక్కలు గమిలి నే నిక్కడఁ జిక్కితి హా!॥ సోద॥ అహారహామును నిన్నను కొనుచుంటి నీ మహానీయులచే మరణవార్త వింటి॥ సోద॥ రాక్షసవిభునిచే రణమునఁ దెగితివి మోక్షగుండపతి ముఖ్యపదము గలిగె॥ సోదర॥

వ. ఇట్లు కొంతవడికు దుఃఖించి పిమ్మట ధైర్యంబు దెచ్చుకొని వానరులతో నిట్లనియె:

తో: అన్నదమ్ములము అరుణనందనుల మాజటాయువును నేను; నన్ను నీటిచెంతకు గొనిపోయిన స్నానము గావించెదను॥ రాము॥

వ. అనంతరము మీరు కోరిన సంగతులకుఁ బ్రత్యుత్తరముఁ జెప్పెదననవుఁడు మంచిదని వారందఱు అతని మోసికొనిపోయి సముద్రములోనికిఁ జేర్చిరి. సంపాతిస్నానంబుజేసి జటాయువునకు జలంబు విడిచి తీరంబుఁ జేరి,—

గీ. నూరుయోజనములదూరంబు వార్ధిలోఁ
బోవ లంక గలదు; రావణుండు
జనకసుత నశోక వనమందు నుంచి యు
న్నాఁడు; దూరదృష్టి నాకుఁ గలదు.

తో. కాన, నంతయును గనఁబడుచున్నది నేను బోవఁగా గలను। మానుగ రావణు మర్దించియు నే మానిని గొనిరా గలను॥ రా॥

వ. నాకు ఱెక్కలు లేనందునఁ గొంచెము చిక్కినాఁడ. మీరీ యుదధి దాఁటి సీతను వీక్షించి వచ్చుటకు సమర్థులరే కాని వ్యర్థులు గారు. పోయి రండు. రామునిచే రావణుఁడు దునియఁగలఁడు— అనిన, నంగదుం డిట్లనియె:

క. చక్కఁగఁ బక్షులకెల్లను
ఱెక్కలె యుండంగవలయు; ఱెక్కలు లేమిన్
జిక్కువడినట్టి కారణ
మక్కజముగఁ దెలుపవలయు నని యడుగుటయున్.

సంపాతి- కళ్యాణి-అటతాళము.

నాపూర్వవృత్తాంత మీపట్లఁదెలిపెద: నాపేరు సంపాతి నగచర వర్యా! యేపుచే నాతమ్ముఁడును నేను బౌరుషముచేఁ పైకెగసి, వినువీధికిని బారఁగను బోనుబోను రవిదాపుగలుగుటచేత ఱెక్కలు దగ్ధమై వింధ్యాద్రిఁ బడితి॥ నాపూర్వ॥ మోక్షగుండేశుని సాక్షిగ నేమూర్ఛ

మునిఁగి తెలివొందితి మూఁడునాళ్ళకును; పక్షములు లేనందువలనను నెగురంగఁజాలక నీక్షితిని దొర్లాడుకొనుచును బోయి వోయి కడుదీక్షతోఁ జంద్రముఁడునా ముని దివ్యమగు నాశ్రమముఁ జేరితి॥ నాపూర్వ॥

వ. అప్పు డమ్ముని వల్లభుండు నన్నుఁజూచి యిట్లనియె:

తో. ఎందుకు నీ కీవికృతాకారం బేర్పడెనో! సంపాతి! క్రిందట ని న్నెఱిఁగిన కతమున నడిగితిఁ దెలుప నరుణసూతి॥ రామ॥

వ. అని యడిగిన నమ్మునికి నాస్వయంకృతాపరాధం బంతయుఁ దెలిపి దుఃఖించుచు నిట్లంటి:

తో. అనఘా! యీవికృతాకారముతో మనియుండఁగ నేఁజాల॥ మునివర, యిక నీతనువును గాలిచి నను గడతేర్పు మీవేళ॥ రామ॥

వ. అనిశోకింప దయామయుండైన యమ్మునివరుం డిట్లనియె:

బేహాగ్: రూపకము.

ఏల జాలి నొందెదవు కాలగతికి! మానుము: చాల దుఃఖమునకు మేను మూల మగును దాళుము॥ యేల॥ కర్మము దేహంబునకుఁ గారణమని యెఱుఁగుము! కర్మ కహంకార మగును గారణము దెలియుము॥ ఏల॥ ఆయహంకారం బవిద్య; యందు వేగ గలిగెను బాయ కందు మోతుగుండప్రభువు చాయ నిలిచెను॥ యేల॥

గీ. ఇట్లు తోఁచినట్టి యీశ్వరచ్ఛాయను
జీవుఁ డనుచు బుధులు సెప్పుచుంద్రు;
దినదినం బతండు దేహాత్మబుద్ధిచే
సకలకర్మములను సలుపుచుండు.

వ. తనమూలంబు గుర్తెఱుంగక విషయాసక్తుండై పుణ్యాపాప కర్మంబు లనంతంబుగా నాచరించి, యూర్ధ్వాధోలోకంబులకు నెడ తెగక దిరుగుచు, నందుఁ బ్రాప్తించు సుఖదుఃఖంబులకు బద్ధుండయి యనుభవించుచుండు; నెట్లనిన—

క. క్రతువులు మొదలగు సత్క్రియ
లతిభక్తిని నాచరించి యంతంబున స
ద్గతి కరిగి యచట సౌఖ్యము
లతులితముగఁ బొంది పుణ్యుఁడఁగిన మీఁదన్.

తో. ఇందుమండలమునందు జేరి హిమబిందువుతో జతగలిసి। క్రిందనుబడి యీక్షితిపై వ్రీహ్యాదులయందుఁ జొచ్చికడు వెలసి॥ రామ॥

కీర్తన : ఆదితాళము.

అరుణసుతా తరువాతన్ అది యన్నముగా మారున్; బురుషుని గర్భము జేరున్; వరరేతంబై యలరున్; సతులున్ బతులున్ సురతంబునందుఁ గూడగా జారున్॥ అరు॥ ఋతురక్తముతో గలియన్ హితవుగ నొక దినమునకున్ క్షితి గలలనుపలెఁ బొలుచున్, ధృతి బంచాహ్నంబులకున్ దిరుగన్ సరగన్ మితమయిన బుద్బుదాకృతిని నిలుచున్॥ అరుణ॥ పదునైదవ దినమునకున్ మృదుమాంసపుఁబిండము గన్ ముదమునఁ బొదలుచు నిది యలరారున్; మోక్షపురీశునికరుణన్ దలఁపన్ బిదపన్ బదినాళ్ళ కంకురంబు బ్రభవించున్॥ అరుణ॥

సీ. మెడయును దలయును మెడవంపులును వెన్ను
నుదరంబుఁ గలుగును నొక్కనెలకు;
బాణిపాదంబులు పార్శ్వముల్ కటి జాను
వులు మాసయుగమున కెలమిఁ బొడము;
మూఁడవనెలయందు మొలచును దనుసంధు;
దలరు నాల్గవనెలయందు వ్రేళ్ళు;
ముక్కు వీనులు నేత్రములు గల్గు నైదవ
నెలను; జీవుం డందు నిలిచియుండు;

గీ. దంతపఙ్క్తి నఖంబులుఁ దగ జనించు;
నాభి గుదగుహ్యములకు రంధ్రంబు లాఱు

నెలల కేర్పడుఁ; దలవెంట్రుకలును రోమ
ములును నేడవనెలయందు మొలచు నవల.

వ. ఎనిమిదవమాసంబునకు సర్వావయవంబులు సంపూర్ణమగును. పిమ్మట మాతృభుక్తాన్నసారంబు నాభిసూత్రాల్పరంధ్రంబునఁ బరిగ్రహించి యభివృద్ధినొందుచు గర్భస్థజీవుఁడు జఠరానలతప్తుండయి స్వకృతకర్మంబును గుఱించి యిట్లని చింతించుచుండు:

కమాచ్: ఆదితాళము.

కడతేరే దెన్నఁడో! దరిఁజేరే దెన్నఁడో!॥ కడ॥ ఘోరమయిన యీకూపములోపలఁ జేరితి! వెడలఁగ దారి దొరకి॥ కడతేరే॥స్వకృతకర్మమున సకలయోనులం దకటా ! పుట్టుచు నడఁగుచుంటి;॥ గడతేరే॥ న్యాయముదప్పి ధనంబు గూర్చి నిజజాయాసుతుల కొసంగుచుంటి; ॥గడ తేరే॥ అస్థిరమగుదేహాదిప్రపంచము సుస్థిరముగ గని చొక్కుచుంటి॥ గడతేరే॥ మోతుగుండపతిముఖ్యచింతనాపేక్ష వదలి నే బ్రేలుచుంటి॥ గడతేరే॥

తో: కావున, నే నీగర్భనరకమున గడువడిఁ బడియున్నాను, దోవ దొరకి యిందుండి వెడలితే నావెనుక మఱవకయే॥ రామ॥

సర్వేశునిసంస్మరణఁ జేయుచును సంసారాంబుధిఁ బడక, నిర్వాణంబున కుర్విడి జని నే నిలిచియుందు నికఁ జెడక॥ రామ॥

వ. అని చింతించుచుండునంతలో నవమాసంబులు నిండి ప్రసవసమయంబు ప్రాప్తించిన—

గీ. భూరి దుర్గంధయుతమైన పుటికుండి
క్రింద సరగునఁ బసుసట్టి కిమిని విధమున
యోనియంత్రప్రపీడితుఁ డై న దేహ
మావిశోకఁ గూడి గ్రక్కున మహిని బడును.

వ. ఇట్లుదయించి మాయ గప్పుటచేఁ బూర్వజ్ఞానంబు మఱచి బాల్యాదిసుఖంబులు సర్వంబు గుడుచుచు, దేహమే నేనను భ్రమచే

జేకి వ్యర్థంబుగాఁ గాలంబుఁ బుచ్చుచుఁ, బలుమాఱుఁ బుట్టిచచ్చుచు గర్భనరకాద్యవస్థలు సారెసారెకు ననుభవించుచు నుండు. ఇట్టి దుఃఖ భాజనం బగు దేహంబు రాకుండఁ జేసికొనవలయునది. ఎట్టులనిన :—

శహాన : ఆదితాళము. (పురము నలం) వలె.

పుట్టుక లేనట్టివిధం బిట్టిది యెఱుఁగ దగదు; నే నీ పట్టునఁ దెలిపెద॥ పు॥ ఇట్టి దట్టి దింతింతని యన రానట్టి వాని బూర్ణముగను గాంచుటె॥ పు॥ శ్రీగురుని వేగ గని సాగిలి మ్రొక్కులిడి, యోగము తత్వరహస్యార్థము విని, యోగభోగాదులయందు విరాగచిత్తుఁడై యాత్మను దెలిసిన॥ బు॥ క్షీరంబున్ క్షీరమునన్, నీరము నీరమునన్, జేరుప, నొకటిగ జెలఁగిన విధమున వేరుగాక శ్రీమోక్షగుండ రఘువీరునితో దావెలయుఁ గలయుటే !॥ పుట్టుక॥

వ. ఈవిషయం బిట్లుండనిమ్ము. జరుగబోవు కార్యంబు వివరించెద.

క. పగవ బనిలేదు త్రేతా
యుగమున హరి రాముఁడై యయోధ్యను బుట్టున్
దగ నతఁ డడవులకును రాఁ
బగఁ గొని రావణుఁడు వానిపత్నిని గొనిపోన్.

గీ. అంత సుగ్రీవుతోఁ జేరి యతనిభటులఁ
గపులఁ బంపించు వెదుక నోఖగవరేణ్య!
తెరువు వారికిఁ జూపించి తేని నీకుఁ
బక్షములు వచ్చు; నిజ మని పల్కెటయును.

వ. అమ్మహానుభావునికి మ్రొక్కి మెల్లఁగా నిమ్మహేంద్రగిరి గహ్వరంబుఁ జేరి బహుకాలముండి వాసముఁ జేయుచు సంప్రాప్త భోజనుండనై మీరాక గోరుచున్నాఁడ. ఇందులకు దృష్టాంతముగ—

తో. ఇవిగో నాకును నెఱకలు వచ్చెను నిక నే నెగిరెదననుచు॥ దివికిని నెగిరి యు దివ్యవాక్యములు దెలిపెను వారినిగనుచు॥ రా॥

కీర్తన – ఆదితాళము.

వినుడిక వానరవిభులారా! వినిపించెద నోఘనులారా! ఘనముగ వారిధి గడచి లంకకును జని రాలేమని సంశయపడకుడు॥ విను॥ శ్రీమహీశాపతి నామము నిరతము బామరులైనను బఠియింప క్షేమంబుగ సంసృతిసాగరమును దాము దరించి కృతార్థులగుదురిల॥ విను॥ మోక్షగుండపతిముఖ్యభక్తులై యీక్షితిలో జరియించెడు మీ కక్షయబలులకు నంబుధి దాటుట లక్ష్యమె యవలీలగ దాటెదరు॥ విను॥

వ. అని తెలిపి సంపాతి యథేచ్ఛం జనియె. అంతవానరు లధైర్యంబు వదలి శతయోజనవిస్తీర్ణమయిన సముద్రంబు దాఁటి లంకకుఁ బోవ నిశ్చయించి యున్నంత నంగదుండు వానరులతో నిట్లనియె:

తో. ఎంతదూరమెవ రెట్లు పఱతురో! యెఱిఁగింపుఁడు నాతోడ! వింతగ మీజవవిధమును విని సంతోషింతును జూడ॥ రాము॥

వ. అనవిని గజ గవాక్ష గవయ శరభ గంధమాదన మైంద ద్వివిధ తారులు క్రమంబుగఁ బది యిరువది ముప్పది నలువది యేబది యఱువది డెబ్బది యెనుబదియామడల దూరముఁ బోఁ గలమనితమగమన జవంబు కొలఁదులఁ బలికిరి. అంత జాంబవంతుండు.

హిం. కాఫి – రూపకము.

అంగద వినుమూ! పొంగుచు నాబలము గనుము!॥ యంగ॥ చెంగున సప్తాంబుధు లెగురంగల బూర్వంబున నే॥ నంగ॥ తిరిగితి నిట్టు త్రివిక్రమ దేవునిచుట్టుదిరిగితి॥ ఇరువదియొకమాఱు గిరులు విరిగి కొచ్చె జరణంబులు॥ అంగ॥ అది మొదలుగను సలసితి ముదుసలిని నేను నదియయినను నిప్పటికి వోంబ। దామడ దాటంగ గలను॥ నంగద॥ ధారుణిలోన నారాయణకవినుసమున॥ ధారుణి॥ గూరిమి విహరించు మోక్షగుండవిభుని పాదమాన॥ యంగ॥

వ. అంత నలుండు తొంబదియేడామడదాట జవంబు దనకుగల
దని పలికె. అప్పు డంగదుండు——

క. శతయోజన మెగురుసమ
ర్థత నాకును గలదు; మరల రాలే నేమో
యతిసంశయంబు గలిగెడు
గతియే మని పలుక భల్లుకప్రభు వనియెన్.

క. నీవు యువరాజ వగుదువు
కావున, సుగ్రీవసమముగా దే మాకున్
సేవకులము మే ముండఁగ
నీ వేగఁగవలె నె! వలదు నిలువుము వత్సా!

వ. అని యిట్లువారు మథనచేయ నేమియుఁ జెప్పక యూరక
గూరుచుండె. ఆంజనేయుని దగ్గిరి జాంబవంతుం డిట్లనియె:

బేహాగ్: ఆదితాళము.

పవమాననందఁనుడవు నీవు; అసమానబలుడ వనఁ దగినావు:
అనుమాన మేటికి లేచి రావు? మౌన మూన నౌనా! లేలెమ్ము! చిన
నాఁడే ఫల మని భ్రమఁజెంది కమలబాంధవు మ్రింగఁబోయి కందినిల
నోడి యిలపైన బడి కుంది చూడఁ జూడ వాడి జెడవు॥ పవ॥ నీవం
శ్రీమోక్షగుండకాంతు కార్య మంత దీర్పగ నని వచింతు హానుమం
నీ చెంత మాకుప్పిగంతు లెంత ! వింత ! సంతసమున॥ బవమాన॥

వ. అనిన నుప్పొంగి బలివిధ్వంసనకాలంబున వామనమూ
వలెఁ బర్వతాకారుండయి మహాట్టహాసంబున బ్రహ్మాండంబు భేదిల్ల
సింహనాదంబుఁ జేసి హనుమంతుండు శ్రీరామకార్య ధురంధరుఁడయి
యిట్లనియె:

పంచచామరము.

హాళాహళిన్ ధరాత్మజాత నట్టె చూచి; రావణున్
గళత్రపుత్రబాంధవాదిగా వధింతుఁ! గానిచో

గళంబులందుఁ ద్రాడుగట్టి గట్టిగాను నీడ్చుచున్
జెలంగి లంకతోడ వానిఁ జేర్తు రాము ముందరన్.

తో: ఈలవణాంబుధి గాలువఁబోలియు- నే లంఘించెదఁజూడు!
ఆలంకాపురి నాద్యంతంబును గాల్చి వేసెద నేఁడు॥ రామ॥

పంచ. సురాది దైత్యవీరు లొక్క- చోప్పునన్ శతించినన్
హరాజముఖ్యులెల్ల వచ్చి యాజ్ఞచేయఁబూనినన్
జరాచరప్రపంచ మొక్క సారివచ్చి తాఁకినన్
ధరాత్మజాత జాడఁబట్టెదన్ శుభంబు విన్పెదన్.

వ. అనిన, మ నందంబున జాంబవంతుం డనియె:

క. నీ వంతచేయువాఁడవు
గావా ! నీ కడ్డమేది గలదు ధరిత్రిన్ !
వేవేగమె భూపుత్రిని
భావించియుఁ గాంచిరమ్ము పవనతనూజా !

వ. అనంతరము శ్రీరామచంద్రమహాప్రభువే సమస్త కార్యం బులు దీర్పఁగలఁడు. నీకు శుభంబగుఁగాక. పోయిరమ్మని జాంబవం తాదులు దీవింపఁ గైకొని లంకాపురప్రయాణోన్ముఖుఁడై—

క. అంతట, హనుమంతుఁడుఁ గడు
సంతోషముతో మహేంద్రశైలాగ్రముపైఁ
బంతమున నెక్కి- యిదియొక
గంతున దాఁటం గడంగెఁ గలశాంభోధిన్.

ఆశ్వాసాంత—తోహర.

అని తాళ్ళూరి నారాయణకవి రామాయణమును హరికథను,
ఘనముగఁ జెప్పెను గద! గిష్కింధా కాండము జిలుకును సుధను॥ రా॥

ఇది వినువారల కిహసౌఖ్యంబులు గొదవలేక చేకురును; మదమున నుడుకును ముక్తి లభించును మోతుకుగుండ హరికృపను॥ రామ॥

క. నాచేతనైన కొలఁదిని
జూచి రచించితిని దీని సుజనులు నేరముల్
దోఁచినయెడ దిద్దుదు రని
నాచిత్తములోన నమ్మినా ననయంబున్.

మోతుకుగుండరామాయణమునందలి కిష్కింధాకాండము

సంపూర్ణము.

శ్రీ రామచంద్ర గురు పరబ్రహ్మణేనమః.

అవిఘ్నమస్తు.

శ్రీమోక్షగుండరామాయణము

హరికథ.

సుందరకాండము.

క. శ్రీరాముని కార్యార్థము
మారుతి చనునపుడు తనకు మంగళ మగు న
ట్లారూఢిఁ దలఁచి మంగళ
హారతులను వాడె వేడ్క నారామునకున్.

కమాచ్: రూపకము.

స్వామి! సీతారామ మంగళం! నిటలాక్షవినుతనామ! దివ్య ధామ! మంగళం! నేమంబున నీనామము గామించితి నామనమున॥స్వా॥ భూతకోశాతీత! మంగళం! శ్రీమోక్షగుండ నేత! భక్తోపేత! మంగళం! ఖ్యాతిగ నారాయణకవిచేతోయుత! జ్యోతిర్మయ! ॥స్వామి॥

వ. ఇట్లు మంగళంబులుపాడి తనతండ్రికి నమస్కరించి, రాముని చరణారవిందంబులు హృదయారవిందంబున నిలిపికొని వానరులం గని యిట్లనియె:

ఉ. వానరులార, రాఘవుని బాణపరంపర సూటినేగు న
ట్లేను వియత్పథంబున యథేచ్ఛ సముద్రము దాఁటి పోయి, యా
జానకిఁ గాంచి మ్రొక్కి వడిస్వామిని జేరఁగవత్తు మీరలున్
బూనికతోడఁ జూడు డిఁకఁ బోయెద నేను కృతార్థుఁడఁ జూడీ!

గీ. ఏమహాత్ముని స్మరణసంస్మృతి మహాబ్ధి
దాఁటి భక్తులు పరమపదమ్ముఁ గాంతు,

రామహోత్మ్యని యాజ్ఞ నీయబ్ధిఁ బిల్ల
కాల్వవలెఁదాఁటి తత్కటాక్షమ్మ్యఁ గాంతు.

వ. అని పలికి తత్క్షణంబున హనుమంతుండు—

చ. అడుగులు నద్రిపై నిలిపి, యంగము గ్రుంగఁగఁజేసి, కన్బొమల్
గడువడి నెత్తి నిక్కనటు గర్ణయుగంబును లేపి, వార్ధినె
ల్లెడఁ గలయంగఁ జూచి. మెడఁ ఎత్తియు, దోకఁ గదల్చి,
నెమ్మదిన్
వడి చెడ నీక మారుతి జవంబున దాఁటె సముద్రమత్తఱిన్.

వ. ఇట్లు వియన్మార్గంబున వాయువేగంబున సముద్రంబు మీఁదుగఁ జనుచుండ దేవత లందఱు—

గీ. ఆంజనేయుని ధైర్యంబు నరయు వేడ్క
నురగులం గన్నతల్లియౌ సురసఁ గాంచి
పవనజున కడ్డపడి వానిబలముఁదెలిసి
రమ్మనీ వన్న, వికృత దేహమ్మతోడ.

తో: అడ్డముగాఁ జని, యహాహా! నే నిపు డాకలిగొని యున్నాను! గ్రుడ్డురీతిగా గుటుకున మ్రింగుమఁ గోరి నిను నే నను॥ రా॥

హనుమంతుఁడు—

హిం. తో: రూపకము.

అమ్మ! నేను రాముని కార్యమ్మునకును, బోవుచుంటి। గ్రమ్మర సీతమ్మ నరసి సమ్మకముగను నే తెంతు॥ నమ్మ॥ ధారుణి శ్రీ మోక్షగుండధాముని కీవార్త దెలిపి చేరవచ్చి నీకు నే నాహార మగుదుఁ దరలాక్షి॥ య॥

వ. అని వేడికొనిన సురస వినక—

కమాచ్: ఆదితాళము.

నీ మాట వినను; మోమోట మేలను మాటికి నీవీ బూటకములు నాతోటి పలికెదవు! పాటిగాదు॥ నీమాట॥ సామాన్యుల వలె జౌకగ జూచితి వేమో! చిక్కితి వికను విడువ॥ నీమాట॥ ఆకలిగొంటిని నారగించెదను గాక, వచ్చునందాక నిలువ॥ నీమాట॥ మోతుగుండపతిసాక్షిగ విను నిన్ను క్షణముననే భక్షించెద॥ నీమాట॥

వ. అని ఖండితంబుగఁ బలికిన,

సీ. వనితరో, నేను బోవలె వేగ నీనోరు
దెఱవుము తెఱవును పఱతుదూఁటి
అని శరీరం బొక్క-యామడ పెంచిన,
నైదామడలు విప్పె నదియు నోరు;
పదియామడలు పెంచెఁ బవనుజుఁ డంగంబు;
నిరువదియామడల్ దెఱచె నదియు;
ముప్పదిరెట్లుగా మొనయు నాతఁడు పెంచె;
నేబదియామడ లింతి దెఱచె;

గీ. నంత నంగుష్ఠమాత్రుఁడై యందు దూఁటి
వెలుపలికి వచ్చి నిలిచిన వెలఁది మెచ్చి,
వినుఁ బరీక్షింపదేవత లనుప వచ్చి
నాను నాపేరు సురస; మంగళమునీకు.

తో. రామునిదేవిని నయమున గనుఁగొని రాఁగల నీకుఁద్వర గాను। ఓమారుతి! నేఁ బోయెద నని యాభామిని వేగమె చనెను॥ రామ॥

వ. అంత హనుమంతుం డరుగుచున్నఁగని సముద్రుండు మైనాకునితో నిట్లనియె:

కీ.

జంఝూటి-ఆదితాళము.

మారుతి లంకాపురమునకు జేరఁబోవుచు నుండెనుగా; సారెను నీవేగి కడువిశ్రాంతిఁ జేయుము లె మ్మికను॥ మారుతి॥ సాగరముచే వృద్ధినొందిరి సగరులెల్లను గ్రిందటను; బాగుగ దత్కులజుఁ డగు రఘువరుని కార్యముఁ జేయఁగను॥ మారుతి॥ మోక్షగుండపురీశు కరుణా వీక్షణంబున జేరుము; ఈ క్షణంబున నీవు జేయుము దీక్షతో సత్కారము॥ మారుతి॥

వ. అని యిట్లు సముద్రుండు చెప్పిన మైనాకుండు నరాకృతితో బయికిఁ బెరిగి యాంజనేయునిం గని,

తో. వారధిపనుపున వచ్చినాఁడ నాపే రిదె మైనాకుండు। మారుతి, కొంచెము మార్గాయాసము దీర్చిపంతునిటనుండు॥ రాను॥

వ. సమస్తవస్తువులు ఫలములును దెచ్చినాఁడ. ఇవి గ్రహించి కొంచెము విశ్రమించి పోవలయు నని కోరిన, నతండు—

క. వారధి మధ్యను నిలువక
బారెద నని శపథమూని వచ్చితినట మా
వారలతో; నటుగావునఁ
గూరిమితో విశ్రమింపఁ గూడునె నాకున్?

వ. నీయిష్టప్రకారము వచ్చి నా హస్తమునుమాత్రము శిఖరంబున నుంచెద. హస్తస్పర్శముచేత సంతోషింపుము అని యట్లుచేసి యవతలఁబోవ దశయోజనంబుల వెడల్పు సహస్రయోజనముల నిడుపు గల సింహిక యను ఛాయాగ్రహంబు వచ్చి యాంజనేయుని మ్రింగు చుండె.

క. జంతువులు పైనఁ బోవఁగఁ
బంతంబున ఛాయ పట్టి భక్షించియు దా
నంతట వారిని మ్రింగున
దంతయు దా నెఱిఁగి మారుతాత్మజు డలుకన్.

తో: అకటా ! యిదియొక టడ్డము వచ్చెను నాశ్చర్యంబుగ ననుచు, బ్రకటితముగఁ గ్రిందికి జని దానిని బదమున దన్నెనుగనుచు.

చ. ఇటువలె దానిదన్ని మడియించి వియత్పథగామియై సను
త్కటబలుఁడౌచు దక్షిణపుదట్టుగ మళ్ళియు బోయి పోయి యం
తటను త్రికూటపర్వతము, దానిపయిన్ వెలుఁగొందు లంకయున్
దటుకునఁ గాంచె మారుతి ముదంబున జెందను పొంగుచుండగన్.

వ. ఇట్లు గాంచి పగటిపూట లంకాపురప్రవేశము జేయ గూడ దని సువేలాద్రిపై నివసించి, రాత్రికాలంబున నుత్తరద్వారంబున సూక్ష్మరూపుండై ప్రవేశింపఁబోయిన లంకిణి యడ్డము వచ్చి—

పూరికల్యాణి: ఆదితాళము.

నీ వెవ్వడవురా! నీపే ర దేరా! వేవేగఁ జేర నీవేళ రానుపోర! ॥నీవె॥ ననుగెల్చి లంకఁగన బొమ్ము బింకము నడంతు నింకబాలింతు గింక కుంక ॥నీవే॥ లంకిణి నేను; లంకగాచేను, బొంకముగా నిను బోసీను మానుమాను॥ నీవె॥ ధరమోతుకుండపురహరియండ జొరబో నీకుండ గొరుకుదు గండకండ॥నీవె॥

వ. అనిపలికి కాలితోఁ దన్ని పోనీక యాపినఁ బోడగునఁ బెటిగి గ్రుద్దెట్టుజేసి యాంజనేయుఁడు—

తో: వెడదవక్షమున నెడమపిడికిటను బొడిచిన రక్తము గ్రక్కి పుడమిమీదఁ బడి పొరలి లేచి యాపడతి పలికె దామొక్కి॥ రా॥

వ. ఓమహానుభావా! జగదేకవీరా ! నీకుజయ మగుగాక ! నీవు లంకలోనికిఁ బోవలసినది. పూర్వ మొకపరి బ్రహ్మ నాకు జెప్పినదియే మనఁగా; నింక నిరువది యెనిమిదవపర్యాయము త్రేతాయుగము వచ్చి నప్పుడు శ్రీమన్నారాయణుడు రాముఁ డన రఘుకులంబున బుట్ట గలఁడు. అతనిభార్యయగు సీతను రావణుడు దెచ్చి లంకలో నుంచు నప్పుడు రాముని ప్రేరణమున వెదకుచు నొక్కవనచరుండు రాత్రికాలం

బునవచ్చి నీచేత నాపఁబడి నిన్ను దండింపగలండు. నీ వెప్పుడు పరిభవము బొందునాటితో లంకయు, నందున్న రక్కసులును జిక్కువడి నశింతు రనియె. అదినిజం బయ్యె, వినుము—

తో: రావణు డుండెడు రమ్యసౌధనమున కావల గల దొక వనము; నావనమున ఘనమైన శింశుపం బనుచె ట్టున్నది కనుము ॥రా॥ అందు ఘోరదనుజాంగన లలజడి నొందింపగ దైన్యమున గుందుచు నాతరుమూలంబున సీత వందురు గనువేగమున॥రా॥

చ. జనకజవార్త రామునకుఁ జయ్యనఁ జెప్పి, పురం బొనర్ప నా
ఘను నిటుఁ దోడితెచ్చి దశకంఠుని గూలిచి లోకజాలముల్
మనుపుమటంచుఁ దెల్పు జనమాన్యునకుల్ రఘురామమూర్తికిన్
దనుజులు గ్రుంగి రంచుఁ గ్రమతల్ దలపోయుము వాయునందనా!

వ అని పలికి యతని వీడ్కొని రామధ్యానంబు సేయుచు లంకిణి యభేద్యంబు జనియె. అంత హనుమంతుండు సూక్ష్మతనుండయి లంకఁబ్రవేశించి

కేదార: రూపకము.

దీనిసొంపు గానగను అనిలింపులైన భ్రమపడరే! మానసంబులోన ముదమొదవెను! శ్రీనిధియై చెలగుచున్నది యపురా॥ దీని॥ మూడు లోకములయందు జూడ దీనిజోడు పురి కలదే! నాడెమైన మేడువులు జిత్రము! వేడుకతో వెలయుచు నున్నది యపురా॥ దీని ॥మోక్షగుండా ధ్యక్షునితోఁ గక్షగట్టి గాన, నీనగరము రాక్షసుండు దీక్షగను నేలుచు నీక్షితిపై నిక సుఖపడగాఁ జాలఁడు॥దీని॥

వ. ఇటువలె బురం బభివర్ణించుచు గూఢచారుండయి చని,

మధురగతిరగడ.

వెదకెఁ బవనసుతుఁడు! లంకను క్షితికుమారి నపుడు। వరరథశాలలు వైద్యశాలలును, హాదికరిశాలలు నస్త్రశాలలును,।వీరభటులుగల

విపులగేహములు । శూరులు నిలిచిన సుందరగృహములు । వీధులు
దిన్నెలు విపణిమార్గములు। సౌధంబులు రచ్చలు గోపురములు । దేవా
లయములు చెలియనిగొందులు, నావడులును సుస్థిరమగు సందులు
॥వె॥ వందిమాగధుల వాసస్థలములు। నందము లగుగాయకుల గృహం
బులు । వారకామినుల వరమందిరములు। బౌరాణికశుంభన్మందిరములు।
మంత్రివరుల నిర్మలతరవసతులు । తంత్రజ్ఞుల సుందర సద్మంబులు।
గడిసి సుమాలాకారులయిండ్లును । వదలక చని దైవజ్ఞులయిండ్లను॥ వె॥
కుంభశ్రవణునిగోష్ఠపు నెలవును । కుంభనికుంభుల గురువాసములును।
అతికాయుని దివ్యంబగు సౌధమును । బ్రతిలేని యకంపనుని సౌధమును
గంపనునగరును ఖరసుతుభవనము । దెంపునం జని యాత్రిశిరునిభవనము
నక్షయు నలువగు హర్మ్యతలమ్మును । నక్షయ మగుధూమ్రాక్షు
మందిరము । దూరి యింద్రజిత్తుని గేహంబును । దారుచుదేవాంతకు
గేహంబును । నామహోదరుని యతులమందిరము । నామహాంగు
డున్నట్టిమందిరము । సోరిది మహాపార్శ్వునివాసంబుచువరుసను
పార్శ్వుని వరనిలయంబును । గడమ పెక్కురాక్షసులసదనములు ।
అడరులేక దివ్యాంతఃపురములు॥ వెదకె బవనసుతుండు॥

వ. ఇట్లు వెదకి యొక్కడను గానక గ్రమంబున రావణుని దివ్య సౌధంబుజేరి, యందలి వనితనంబునకు నచ్చెరు వొందుచుం గావలి యున్న వారల బరిశీలించుచుం దిన్నని నడకలతో నంతఃపురంబుం జేరి యచ్చట;

తో. చెలగి రావణుండు—చేఅ దెచ్చిన యాస్త్రీలు వానితో
గలసి। పలువిధసుఖముల వడసియు నిద్రాపరవశు లగుచును॥ సోలసి॥

వ. కోకముసులు బిగించుకొనకయు, గంచుకంబులు మరల ధరింపకయు, విమానంబుమీందనే యొరిగి నిద్రించుచుండు వారలం గని యాశ్చర్యకలిత చిత్తుండయి హనుమంతుండు—

క. ఇట్టి నెఱజాణలుండియుఁ
గట్టా! దశకంధరుడు కాకుత్థ్సుసతిన్
నెట్టన జెఱవట్టెనుఁ దన
చెట్టతనంబునన తాన చెడిపోవుట కై.

వ. అని కొంత చింతించి,

తో. స్వామికార్యమును, సలుప వచ్చి జవ్వనుల విలాసము గంటి
రామునింతి వీరలలో వెదుగక రాదు కలుషమును గొంటి॥ రామ॥

వ. ఇం దుండఁ దగదని యెంచి యువతులఁ బోయి యొక్క రత్నవేదికపై బువ్వపానుపునఁ బవ్వళించి నిద్రపోవుచున్న రావణునిఁ గనుంగొని యతని యుభయపార్శ్వంబుల—

తో. ఆడియు బాడియు నడపముఁ గట్టియు నాలవట్టములు
వట్టి। వేడుకతోడుత వింజామరములు వీచుచు నిద్రలుపుట్టి॥ రామ॥

వ. దేవ గంధర్వ దైత్య కాంతలు వాఁడు నిండ్రించిన పిమ్మటఁ దమ చేతి సాధనంబులు కౌఁగిలించుకొని మయిమఱచి నిద్రించుచుండఁ జూచి రావణుని విభవంబున కద్భుతపడి తలయూచి యంతలో—

తో. అతని కౌఁగిటను నలరి రతులఁ బెల్లలసి సొలసి నిదురించు
రతిఁ బోలిన మండోదరిఁ గనుఁగొని కుతుకమందె పరికించు॥ రా॥

వ. సీతను గంటి నని యానందించి గంతులువైచి వాలాగ్రంబు జుంబించి కంబంబుల కెగబ్రాకి జాతివికారంబులం గొన్నింటి నగపఱచి యనంతరంబ,—

ఝంఝూటిః త్రిశ్రజాతి.

నే నెంతో మోసపోతి! నే నెంత వెఱ్ఱి నయితి! యీనిద్ర తరుణిని జూచిఁ జానకి యని తోఁచి భ్రమసికానక తలచితిని యా పతివ్రతాతిలక మన్య గవయ గోరునే! మది తప్పఁదలచెను॥ నే నె॥
కడుమోహమునుండ విభుని విడనాడి యా రావణుని కొడబడి యీరీతిని

బుడతనిజ మధు వాని చెడునా! తడబడి యెంచితిని, పరమమూఢుఁడ
బాపకర్మ మొడిఁగట్టితి! నేరమ్ము జేసితి॥ నేనెంత॥

వ. అనియిట్లు చింతించి యనంతరము మధుమాంసయుక్తఁ
బగు పానీయశాల లరయుచుండె నవి చెప్పిన విని శాంకరీదేవి శంకరుఁ
కిట్లనియె:

క. జానకి పతివ్రతగఁ దనమానసమున
నెఱిఁగి యుండి మందోదరినా
వానరుడు గాంచినప్పుడు దా
నేల భ్రమించె మదిని ధరణిజ యనుచుఁ.

వ. ఆ కారణంబేమో వివరంబుగ నాకు సెలవి మ్మని ప్రార్థిం
చిన, శర్వాణి కీశ్వరుం డిట్లనియె:

తో. సిరిరూపమువలె హరిచే నుందోదరిని నిర్మింపఁగబడియెఁ।
సిరియంశంబున, సీత యవతరించినది కాన సరిపడియెఁ॥ రామ॥

వ. అది యెటు లనిన రమాంశ సంభూత సీతగదా! మందోదరి
జన్మకథ వినుము.

గీ. ఘనగుణోపేత మాల్యవద్గర్భజాత,
ప్రణుతకాంతాసమేత రావణునిమాత
వీతపాతక దుఃఖంబు చేత జిత్త
మందుఁ బొగులుచుఁ దనయున కనియె నిట్లు:

కైకసి—

ధన్యాసి: ఆదితాళము.

ఓతనయా! విను మొకదుఃఖము నా కొనగూడెను నేడు!
ఆ తెఱఁగే నని యడిగెద వేమో! యీతరి నేవచించెద సర్వము॥ నో॥
శేషోచ్ఛ్వాసముచే నాలింగము చేరె రసాతలము, । శేషభూషణు భజిం
చుచు నుందును నేసతతం బదె నిలిచి పోయె నిక॥ నో॥ ఇమ్మహి

నుక; యట నుండను నే గనుక; నటుపయి నాగ్రహపడక; రమ్మి పొమ్మి త్రుటిలోన మోక్షగుండపతికృపను॥ కమనడిగను॥

వ. అని స్పష్టముగాఁ బలికిన సమ్మతించి లింగంబు విప్రునిచేతి కిచ్చి మూత్రనివృత్తికొఱకు రావణుం డావలఁ జని,

క. మూత్రము విడుచుట మఱియక
రాత్రించరుఁ డని రీతి రాఁకుండిన నా
ధాత్రీసురుండు లింగము
ధాత్రి నిడెఁ బశ్చిమాబ్ధితటమున నపుడున్.

వ. ఇట్లుంచి నారాయణుండు స్వీయలోకంబునకుఁ జనియె.

సీ. రావణుఁ డంత యథావిధి మూత్రవి
సర్జనఁ జేసి యచ్చటికి వచ్చి
విప్రుండు లేకున్న వెదకి లింగంబును
గదలింప నేమియు గదల కావు
చెవిబోలుగ ర్తంబు శిరమున నేర్పడ
గోకర్ణ మను పేరు ప్రాకటముగ
గలిగె నాస్థలమున; కలఁతఖిన్నమనస్కుఁ
డయి దశాననుఁడు నెయ్యమున బయలు

గీ. దేఱి పాతాళలోకంబుఁ జేరి, యచట
మయగృహంబున నున్నట్టి మగువఁ గాంచి
డెందమందున మెచ్చి యానంద మొంది
యతనితో నిట్లు పలెక్కె స్నేహంబు గదుర.

ముఖారి. ఆది (వలదటికి) దరు.

నను ! తనయ నిను నూ దయజూడుమయ! ॥ మయ ॥
యమైన సదన్వయజుండ రావణాహ్వయుండ లంకాధీశుండ, ప్రఖ్యా
యుతుడ॥ మయ॥ నాకు నీడగు వేలి నాక-మర్త్య-వరలోకములలో లేక

వ. కపటవిప్రుఁడు నవ్వుచు నిట్లు పలుకుచున్నాఁడు:

కీర్తన: రూపకతాళము. (ఎందుబోతివయ్యా) వలె.

మంచిచెడ్డ లెఱుఁగని నీవు గాంచవైతివి! రావణ॥ మంచి॥ వంచన గావించె నీకు డెంచవైతివి యేమాత్రము॥ మంచిచెడ్డ॥ శైలసుతను దాచెను: రసాతలమునను మయునియింట; బోలఁగ గపటంపు సతిని హేల నొసఁగెను నిను గొను మని॥ మంచి॥ దేవమర్త్యలోకములు నీ వెఱుంగుట గాంచెద వని తావడి బాతాళమందు దాచె నెఱుగుగ వంచనముగ॥ మంచి॥ ఈక్షణమున మయునియింటి కేగిజూడుము కనపడు సతి! మోక్షగుండ దేవుసాక్షి మోసపోకుము॥ దశకంధర॥

వ. అనిన నామాట నమ్మి రావణుడు తిరిగి కైలాసంబునకు వచ్చి,—

క. శంకరకపటంబున నీ
పంకజముఖి నాకు నిచ్చి పాతాళమునన్
శాంకరిని దాచితివి నే
గొంకక నట కేగి తెచ్చికొనెదను గనుమా!

వ. ఈకృత్రిమకాంతను నీవే కొను మని పార్వతీ! నిన్ను నా కర్పించి లింగముం గొని చనుచు ముందు వచ్చియున్న విప్రునితోఁ గలసి,

తో! అల్పశంక కే నరిగి వచ్చెదను నంతవఱకు లింగమును నిల్పుము నీకరనీరజమున నవనీసుర యని పలుకగను॥ రా॥

వ. బ్రాహ్మణుం డిట్లనియె:

కీర్తన. ఆదితాళము (వగపేటికి) వలె.

కడువడిగను రావలెను; గ్రక్కున నే జవవలెనుఁ దడ వయిన లింగమును ధరమీఁదను వైచెదను! వినుము చనుము; చెడిపోవుగాదె కార్య మావలను॥ కడు॥ ఘటికాద్వయము మఱచుక గనిపింతును నావె

సుక; యిట నుండను నే గనుక; నటుపయి నాగ్రహపడక; రమ్మ
పొమ్మ త్రుటిలోన మోక్షగుండపతికృపను॥ కమవడిగను॥

వ. అని స్పష్టముగాఁ బలికిన సమ్మతించి లింగంబు విప్రునిచేతి కిచ్చి మూత్రనివృత్తికొఱకు రావణుం డావలఁ జని,

క. మూత్రము విడుచుట ముగియక
రాత్రించరుఁ డనిరీతి రాకుండిన నా
ధాత్రీసురుండు లింగము
ధాత్రి నిడెఁ బశ్చిమాబ్ధితటమున నపుడున్.

వ. ఇట్లుంచి నారాయణుండు స్వీయలోకంబునకుఁ జనియె.

సీ. రావణుఁ డంత యథావిధి మూత్రవి
సర్జనజేసి యచ్చటికి వచ్చి
విప్రుండు లేకున్న వెదకి లింగంబును
గదలింప నేమియు గదల కావు
చెవిబోలుగర్తంబు శిరమున నేర్పడ
గోకర్ణ మనుపేరు ప్రాకటముగ
గలిగె నాస్థలమున; కలఁతఖిన్నమనస్కుఁ
డయి దశాననుఁడు నెయ్యమున బయలు

గీ. దేఱి పాతాళలోకంబుఁ జేరి, యచట
మయగృహంబున నున్నట్టి మగువఁ గాంచి
డెందమందున మెచ్చి యానంద మొంది
యతనితో నిట్లు పల్కె స్నేహంబు గదుర.

ముఖారి. ఆది (వలదచటికి) వలె.

మమ ! తనయ నిమను మయా దనుజాంమమయ! ॥ మయ ॥
నయమైన సదన్వయజుఁడ రావణాహ్వయుఁడ లంకాధీశుఁడ, ప్రఖ్యాతియుతుడ॥ మమ॥ నాకు నీడగు చెలి నాక-మర్త్య-వరలోకములో లేక

యె నిటువచ్చినాను॥ మయ॥ లక్షణమైన దీలగ్నమునందే మోతు గుండేశుకృపను ముదిత నీ కగును॥ మయ॥

వ. అని ప్రార్థించిన హరివంశుని సర్వము ముందే యెఱింగియున్న వాఁడు కావున, మయుండు మంచి దని కన్య నిచ్చి పెండ్లి చేసి,

తో. అరిభయంకరుం బహు సోకశక్తిని నరణంబుగ నర్పించి। తరుణిని దశకంధరుని వెంట దానవుఁగఁ బంపె మోదించి॥ రా॥

క. మందోదరమున నొప్పుట
మందోదరి యనుచు జనసమాజమునఁగ నా
సుందరి యొప్పెను రావణుఁ
డందంబుగఁ జేరె లంక కతిశయ దానర్.

గీ. ఇట్లు లంకఁ జేరి యింటఁ బ్రవేశించి,
తల్లికడకుఁ బోయి, దండ మొసఁగి,
యెల్లసంగతులను దెల్లంబుగాఁ దెల్ప,
నాలకించి యామె యాగ్రహించి.

వ. అంగజ విభంగునడిగి లింగంబుఁ దెమ్మని యెటుంగ జెప్పి పంప నాసంగతి భంగపఱిచి దొంగజాడలఁ జని యీ యంగనను దెచ్చి పరిసంగంబుఁ జేయ వచ్చితివి! బంగారువంటివంగడమున వెంగలివి పుట్టితివి. చేలా! నీ కీ యధైర్యంబేలా! అని తృణీకరించిన రావణుఁడు లజ్జించి,

తో: గోకర్ణమ్మునకు నరిగి పద్మజు గూర్చి తపము జేయగను। ఆకమలజు డత్యంతప్రేమఁ బ్రత్యక్షమైన మొ్రక్కుచును॥ రాము॥

పూర్వికల్యాణి: అటతాళము.

కంజోద్భవా! కావవే! ॥ కం ॥ అంజలి జేసి భక్తి రంజిల్లగఁ బ్రమొక్కెదను ॥కంజో॥ నాకుఁ ద్రిలోకవశీకరణైక బలాకృతిఁ గైకొనక లోకేశ్వర చేకూర్పుము ॥కంజో॥ పోలఁగ నేఁ జిరకాలము లంకను నేలగ నాకపురపాలసుత! వర మీయుము ॥కంజో॥

వ. అని వేఁడి వరంబులు వడసి వచ్చి దిగ్విజయంబుసేసి సర్వసుఖంబు లనుభవించుచుండె; నదికారణంబున—

క. వైదేహి యనుచు నామం
దోదరిఁ గని భ్రమసె దైవ మొనరిచె నిది; యా
మీఁద హనుమంతు శోకపని
మోదంబున జేసి చనియె మోసవిధముగన్.

వ. అది యేమి యనిన మయునకు బంధువుఁ డగు గయుఁ డను రాక్షసుండు బ్రహ్మను దపంబున మెప్పించి వరంబువడసి పరాక్రమవంతుఁ డయి వచ్చి.

క. రావణునను మతమున లం
కావరనగరంబునందుఁ గాపుర ముండెన్;
గావున నాతనివస్త్రము
పావని రావణునిశయ్యపైఁ బడవైచెన్.

శోహార: దశవదనుని వస్త్రము విభీషణుని తల్పముపైఁ దానుంచెన్। విశదంబుగ గపివీరుం డిది యొకవింతచేసి యరుదెంచెన్.

క. రావణునగళ్ళు మొదలుగ
దేవాగారంబుల్ గలయఁ దిరిగిన సీతా
దేవి కనఁబడమి నెనుకుచుఁ
బావని చని యశోకవనమున కపుడున్.

వ. లంకనంతటఁ దిరిగి యెందును గానక లంకిణి చెప్పిన గుర్తుప్రకార మశోకవనంబున కరిగి,

శా. నానాపక్షిమృగాకులంబు నవరత్నస్థాపితారామాల్యసో
పానభ్రాజితవాపికాయుక్త మనులపాదరమ్యంబు నా
నానూనద్రుమశోభితంబసురదైత్యస్త్రీసమాకర్ణము
ద్యానంబందున వాయుజుండు వెదకెన్ హర్షంబునన్ జానకిన్.

వ. ఇట్లు ప్రతివృక్షమూలంబున వెతకుచుం బోయి మణిమయ శతస్తంభసంభరితం బయిన భవనహర్మ్యంబును గని యాశ్చర్యంబు నొంది యచ్చటను సీతను గానక నెమ్మదిని సధైర్యంబు దోచి,

హిం. తోడి: చాపు తాళము.

సీతజాడ నాకు నెందుఁ జిక్కదాయెను! భూతలేంద్రు చెంత కెట్లు పోవువాడను॥ సీత॥ దానవేంద్రుమందిరంబులోన జూచితి; వాని పుత్రు లున్నయిండ్లు పూని చూచితి॥ సీత॥ సందుగొందులందు బోయి చాల జూచితి; బొందుగ వనంబునందుఁ బొంది చూచితి॥సీత॥ చక్కగ శ్రీమోక్షగుండస్వామిదేవిని ఎక్కడ గన్పింప దన్నియెడల గంటిని॥ సీత॥

తో: వనచరావళిని వదలి నన్ను శూరునిగా రాముఁడు మెచ్చె! జనకజపోబడి గన జాలుదు వీవనుచు నానవా లిచ్చె॥ రామ॥ కాన వచ్చితిని కార్యము దీర్చెదు వానిరీతి నే డిచట మానినిపోబడి గాన రాదు వేమఱు వెదకితి నేఁ డకటా ! ॥రామ॥

వ. లంకిణి చెప్పినవిధంబున నీయశోకవనంబున నెంత వెదకినను సీత యుండుతావు దొరక దయ్యె దైవమా !

ఖిల్ రాగము: అటతాళము.

ఇఁక నేమిచేయుదు నెక్కడలేదు! ఇక నెందు వెదకుదు నింతికన రాదు॥ ఇఁ॥ విసివిప్రాణములు విడిచెనో కాక, యసురుని చే దప్పి యుబ్బి విబడెనో॥ ఇఁ॥ తనమాట విన కున్న, దానవవిభుఁ డు ంనిమెనో ! దను జులు దినినారో కాక॥ ఇఁ॥ ఒరులకుఁగాన రాకుండ రావణుఁడు బరదేశ ములనుంపఁబంపెనో వీడు॥ ఇఁ॥ భూమిజ జూడక శ్రీమోక్షగుండ ధాముని కడ కెట్లు దగఁ జేరువాఁడ॥ ఇఁ॥

వ. నేను వృథాగ జని సీత దొరకలే దనిన భార్యావియోగ దుఃఖంబుచేఁ బొగిలి తత్క్షణంబున——

తో: చచ్చును రాముఁడు; జచ్చు లక్ష్మణుఁడు—సరగున నది విన్నంత జచ్చును భరతుఁడు శత్రుఘ్నుండును; జత్తురుబంధువు లంత॥ రామ॥ ఇనకులం బడఁగును; నిటువలె నది గని యినజుఁడు జచ్చును పిదప; వనచరు లందఱు వరుసగ జత్తురు వనితలే దనుచుఁ దెలుప॥ రా॥

వ. ఉభయకులంబులు వ్యర్థంబుగ నీరు జేయుటకంటె నే నచటికిఁ బోవుట కన్నను,

క. వానప్రస్థుని విధమునఁ
గానలకుం జేరి తపముఁ గావింతును; గా
దేని జలనిధిని దుముకుదుఁ
గాని యెటన్ వచ్చి జొచ్చి కడువడిఁ జత్తుర్.

వ. అంతేకాని ప్రాణంబుల పయి యాసవడి తిరిగి పోయి అంత మందిని జెరుపఁ దగ దని కొంతవడికిఁ జింతించి పిమ్మటఁ దనంతటఁ దాను ధైర్యంబు దెచ్చుకొని,

కమాచ్: రూపకము.

నే మానుదునా కనక నేమానుదునా॥ రాముసికగుణాసార ను నామీఁదను బ్రసరింపఁగ, నీముల్లోకంబులలో నెందుండినఁ బరికింపక॥ నే॥ స్పష్టంబుగ భూజాతను దృష్టికి జూపింపుడనుచు నష్టదిశాపతులను నే నల్లాడించెద నుగాక॥ నేమా॥ నమ్మరిసారెవిధంబున, నిమ్మహి కుల గిరియుతముగ దిమ్మదిరుగ గిరగిర మని త్రిప్పియు దిప్పలు పెట్టక॥ నేమా॥ నాలాపును మోక్షగుండనాథుఁడు విని చయ్యనగను నీలంకా పురిసురులతో లవణాంబుధి ముంపక ॥ నేమా॥

వ. ఏదోయొకవిధంబుగ సీతను గాంచి మఱిపోదునుగాని యుట్టింబోలె నూరకే పోదునా! యని నిశ్చయించి యతిలాఘవంబున నా మేడపై కెగిరి యవతల నిదానంబుగా నుపలక్షించిన నచ్చట.

తో॥ ఎండజొచ్చుటకు నెడములేక గడుమెండుగ నాకులు బలిసి దండిగ గుబురై యుండిన శింశుపతరుమూలంబును సోలసి॥ రా॥

క. దానవతరుణుల మధ్యను
దానును మలినాంబరంబు ధరియించి మదిన్
దీనత్వంబునరాము
ధ్యానము నొనరించుభూసుతన్ గనుఁగొనియెన్.

వ. ఇట్లు కనుఁగొని యావృక్షంబుపైకి నెగిరి యాకులనడుమ స్వల్పరూపంబునఁ గూర్చుండి చూచుచు,

కీర్తన. ఆదితాళము.

ఆనందం హృదయానందం! పరమానందం నిత్యానందం! జానకి గంటిని జయము చేకొంటిని నేనుగృతార్థుఁడ నిశ్చయముగను॥ఆనం॥సీత కుశలముగు శ్రీరామునితోఁ జెత మలరఁగను జెప్పుటకుఖ్యాతిగనాభాగ్యంబున గలిగెను! నాతప మెల్ల నీ నాఁడే ఫలించెను॥ ఆనం॥ వృక్షచరులు వే వేలుండఁగ వారి వీక్షింపకయ కటాక్షమున మోక్షకుండ పతిముద్రికనాకును దక్షత నిచ్చెను ధన్యుఁడ నైతిని॥ ఆనందం॥

వ. ఇట్లానందంబు నొంది జనకతనయతో భాషించుటకుఁ దరుణంబు వేచియున్నంత; రాముని యాజ్ఞచేత నొక్కవనచరుండు వచ్చి సూక్ష్మరూపంబున వృక్షాగ్రంబున నుండఁ జూచినట్లు రావణుండు గలఁ గని తత్క్షణంబున లేచి,

శ్లో: కొన్నికలలు నిక్కవ మగుచుండును; కొన్ని యబద్ధంబగును; నిన్నిటికిని నిది యెట్లు లగునో కనియెద నని తీవ్రంబునను ॥రా॥ రాక్షసాంగనలు రయమున గొలువఁగ రావణుఁడవనిజఁ గనను, దక్షుఁ డగుచు రా దశవదనంబులు దగ నిరువది భుజములును॥ రా॥

క. కాటుకకొండను బోలు ని
శాటుని గని వాయుతనయుఁ డాశ్చర్యమునన్
జాటగునటు లాకులగుమి
నాటునఁగనుచుండె నసుర మాయాచేష్టల్.

వ. అంత రావణుండు సీతను డగ్గరి భయంకరవాక్కులతో బెదరించుచు,

ఫరజు: ఆదితాళము.

నామాటను మీరకు నలినాక్షి యిక ॥నామా॥ వేమఱు గాన నసీమల దిరిగె। రాముఁడు లంకకు రాఁగలడా! యిక॥ నామా॥ మూఁడు లోకముల నోడక నాకెదు రాఘువాదు లేరు చూ ప నీవు ॥నా॥ దానవకులనేతను బలవంతుడ నైన నన్నుబో నాడకుము యిక ॥నామా॥ రమణి, మోక్షగుండరమణుని పై నిరతభ్రమనొందిన దాన ఫల మేమి ? యిక॥ నామా॥

వ. నిరంతరము నితాంతానంతశ్రీమంతుఁడనై దిగంతింబుల వంతనొందించి సాధించిన బలవంతుని నన్ను నావంతయైన మంతనంబు రంజింపక; యెంతయు డస్సిన యొక్కబక్కమానవుని పంబు నిరత భ్రాంతి నొందెదవు వంతమా ? ఇంతట నయిన నాయుదంతంబు విని కంతుకేళియందు నాయంతరంగంబును సంతసింపఁ జేయుము ! నీకేల యింతచింత !

తో: బాళిమీఱ దిక్పాలుర నెల్లను బంటులజేసెద నీకు; దాలిమితోఁ దత్కాంతలు బానిస తన మొనర్చెదరు నీకు॥ రామ॥ ఈ రాక్షసరాజ్య మిచ్చి నీకు నీయిష్టముచొప్పున నుంతు; దిరుగ బట్టపు దేవిగని న్నిడి మేరవిడుచు నేలింతు॥ రామ॥

వ. అని యానిర్భాగ్యుండు గర్భనిర్భేదనకరములగు దుర్భాష లాడిన దుర్భరం బనక నిర్భయంబున రత్నగర్భాగర్భకతృణంబు చేఁబూని వానిఁ దృణప్రాయంబుగ నెంచుచు నధోముఖియై ప్రత్యుత్తరం బిచ్చు చున్నది:

కళ్యాణి: అటతాళము.

ఓరిరావణ! యాడువారిముందర నిట్టిపౌరుషములు పలుక ఫల మేమి చూడు ! శూరుఁడవు నీ వయిన రామునితో నెదిరించి నన్ను

జేరితివా ! నీవు ధీరతతో ఘనము వినుము రఘువీరుఁ డేమఱకయున్న దొంగిలి పాఱివచ్చుట బాటుతనమా॥ యోరి॥ సాగరశయనుని సాగి రాకుండ నీసాగర మేమాత్ర మాగును వినుమా! వేగశర వహ్నులను సింకించు; లేకున్న నడ్డముగాఁగ సేతువు బెరయఁ గట్టించు; వచ్చుఁజొచ్చు నీభోగములు నీపురము నిన్నును బుత్రమిత్రులతోడఁ గూలుచు॥ నోరి॥ ధారుణిం దాఘ్నారి నారాయణాత్మ విహారుఁ డా మోక్షగుండాధీశ్వరుఁడు గోరితమ్మునితోడ నిరు గడిసి దల లన్ని యిలపైఁ గూల జేయునాఁడుగా తెలిసి। మొగ్గు తగ్గు గనువారికే నెఱుకౌను నిరువుర తారతమ్యము చెప్పనలెనా! యోరి—

గీ. అనిన జానకి పరుషవాక్యముల కలిగి
కనుల నిప్పుకలొలుక రాకాసిఱేఁడు
ఉఱిమిచూచుచు నామెపై కురవడించె
వాలుజళిపించి తనసతి వలదనంగ.

వ. మఱియు మందోదరి యిట్లనియె:

కీర్తన: ఆదితాళము.

ఇదేమిరా పరాక్రమము ! నిదానించి యోజింపుము॥ ఇదే॥ అదేమి యాఁడుదానిపైకి దూరిపోయె దౌ బళా! ఇదేమంచిదా నెమ్మదిఁ దెల్పేదఁ॥ ఇదేమి॥ సురాంగనాది రామలఁ వరించి పొందరాద యీ నరేందీవరాక్షిఁ జెరఁ బెట్టగా॥ నిదేమిరా॥ కరంబు మోక్షగుండ సత్పురీశ్వరుండు రాముఁడౌ పరాకా చిరాకా పరంబెంచవా॥ ఇదేమిరా॥

తో: అల్పభోగమునకై చెడ నేటికి నతివలు నీ కిక లేరా! తెల్పుము మఱి యొకతెతో నీకోరిక తీరదే మొ! యిదిమేరా!॥ రామా॥

వ. నీయందు బ్రియంబులేక విముఖురాలయియున్న యీపతివ్రతను బలాత్కారము చేయుట మర్యాద కాదు. పరాంగనాసంగమంబు పాపంబుగ నీ వెఱుఁగవా! నిన్నుఁ గామించియున్న మావల్ల నెల్ల

సౌఖ్యంబులు వెల్లంబుగఁ బొందరాదా? చాలదా? ప్రాణనాయకా, మానుము. స్త్రీహత్యచేయక ఇంటికి రమ్ము; నామాటఁ ద్రోయక.

వ. అనిన మందోదరి వాక్యంబు విని సీతను జంపుటుడిగి యుదు వది కన్నులనగ్నికణంబు లురుల నులిమి చూచి అయోముఖ హేమా స్యహరిజట త్రిజట మహోదర్యాది రాక్షసాంగనలఁ దక్షణంబున బిలిచి,

బేహాగ్: ఆదితాళము.

మీరు గంటిరా! వింటిరా! చెలులారా! కలకంఠిమాట యెంత కఠిన మౌరా! వెంటనంటి భయ నయములుమీఱ వాలుగంటిని దోడ్తెంచు సన్నుఁజేర॥ మీరు॥ ఇక రెండు నెలలు జెప్పినదుగాని విన కుండెనేని పిమ్మట దీనిఁ గోసి కండలు దినుడు పంచుకొని, మోక్ష గుండహరి యడ్డుపడిన గాని॥ మీ॥

క. రావణుఁ డసురాంగనలకు
నీవిధమున నాజ్ఞయిచ్చి యింటికి జనఁగా
నావెలఁదులు భీకరముగ
భూవరసుతఁ జేరి తెలుపఁ బూనిరి బుద్ధుల్.

పంచ:—అరణ్యమందు నిన్ను రావణాసురుండు డెచ్చుచో
దిరంబుగా నెఱుంగకున్న దీనమానవుండు నీ
వరుండు వానిమీఁద నింక వాంఛ మాని, రాక్షసే
శ్వరుఁ వరింపు మెల్లభోగ శాలి వాదు వంగనా!

వ. తమ్ముండను రాజ్యం బపహరింప ననదవౌలె నీమగండు వనం బులఁ గృశించుచున్నాఁడు. మా రావణుని ప్రతాపంబు వినుము.

హిం. శాక్: అటతాళము.

జగదేకవీరుఁడు పద్మజాతకులసంభవుఁడు నగజాపతి సేవకుఁడు; నవమన్మథసుందరుఁడు॥ జగదేక॥ మించి దిగ్విజయము గాంచి యన్ని

టిని సాధించి యీలంకను బాలించి గీర్తిగాంచినట్టి॥ జగదేక॥ ఎందు॥ జావులే కుండగ ముందె బ్రహ్మచేత వరమందినాఁడు, వీనిగూడు సుందరిదె వైభోగము॥ జగదేక॥ భూమిలోన మోక్షగుండధాముఁడగు రాము పయిఁ బ్రేమమాని రావణునిఁ గామింపుము కాంతామణి॥ జగ॥

తో: మామాటలు వింటే మంచిది నీకు మేము సేవచేసెదము। కోపులి వినకుంటే మతిసిలువునఁ గోయుచు భక్షించెదము॥ రా

వ. అని యిట్లు చుట్టుకొని బాధించుచున్న రాక్షసాంగనల నిర్లక్ష్యముగ వీక్షించి సీతాంగన దీనత్వంబున,—

హిం. కాఫీ; ఆదితాళము.

ఇంతపంత మేలనమ్మ యింతులార మానరమ్మ! చింతద్రోయ మేలటమ్మ! చెలగి కరుణజూడరమ్మ॥ యింత॥ బలము లేని మనుజుఁడైన బధిరుఁడైన నంధుఁడైన; తెలివి మాలినట్టిఁడయిన జెలువునివిడనాడనౌన ॥యింత॥ భూమిలోన మోక్షగుండధాముఁడయిన శ్రీకోదండరాముఁడే! విభుడనుచు నుండ; నామది వే రౌనె పొండ ॥యింత॥

వ. అని వేడుకొనిన దీనాలాపంబు లాలింపక భీకరంబుగ గేకలు వేయుచు,—

తో: చెప్పిన విన దీచేడెను నఱికియు నిప్పుడె రక్తము బీల్చి। చప్పరింతమా! సరసున గండలు చవిచూచెదమా! విల్చి॥ రా॥

ఇక గొన్నాళ్ళు ఘోరక బోధించుచు నిటులనె బెదరింతామా! యొకట రెంట గని యోర్పు గలిగి మన మొప్పునటుల జేయుదమా॥ రామా॥

వ. ఈ ప్రకారంబున మనఃక్షోభంబు జేయుచుండఁ ద్రిజట మాత్రి మది సహింపక వే యాక్రోశించి నిమరించి కలగని లేచి రాక్షసస్త్రీలను బిలిచి యనుచున్నది:

నవరోజు: ఆదితాళము.

కల గంటి నే నొక్క కలఁ గంటిని; కలలో ననేకములు గనుఁ
టిని॥ కల॥ రాముఁ డేనుగ నెక్కి రాఁ గఁటిని; సౌమిత్రి వచ్చిన
జాడఁ గంటిని॥ కల॥ లంకఁ జొచ్చి రావణుఁ గూల్పఁగ గంటిని;
ను విభీషణుఁ డేలఁగఁ గంటిని॥ కల॥ రావణునిపుత్రు లెల్లఁ జావఁ
ిని; వేవేగ దక్షిణదిశకు నేఁగఁ గంటిని॥ కల॥ భూమిజ నయోధ్యకు
పోవఁ గంటిని; శ్రీమోక్షగుండేశ్వరునిఁ జెలఁగఁ గంటిని॥ కల॥

వ. అని తనస్వప్నవృత్తాంతంబుఁ జెప్పిన నాలించి భీతచిత్తలై
స్సును వదలి యొక్కచో నందఱుఁ బడి నిదురించుచుండిరి. సీతా
విలాపంబున—

వ. ఏ రిట్లు క్రౌర్యంబు జూపుచున్నారు! దైవమా! దిక్కు
నాన నైతిని! ఈకష్టం బెటులభరింప నగును!

జంఝూటి: రూపకము.

అంత వానిభార్య నయ్యు నడలవలసెను! జంతతోడ నీరిచేతఁ
-వలసెను నే॥ నంత॥ తెల్లవార నన్నుబట్టి తిందు రందఱుఁ బిల్లి
ఁక చందమామ యె! భీతి నొంతురు॥ అంత॥ మోక్షగుండరాఘవుఁ
ేక్షజేసెను! రాక్షసుల బోనులోన రాటుపెట్టెను॥ అంత॥

క. అని శోకావేశంబున
గనుగవలను నీరువరదగాఁ గాఱఁగ నా
వనజాక్షి శింశుపాతరు
ఘనశాఖను జేతనూతగాఁ గొని లేచెన్.

వ. ఇట్లు లేచి నిలువంబడి దిక్కులు పరికించి చూచుచు,

వసంత - అటతాళము.

ఏరిసేతలకు బడజాలనే! ఏరిబాధలకు క్రూరరాక్షసులచేఁ
ఁలుబకన్నను, ఏరవనిసైనై భువి ఏమటమే లగు॥ ఏరి॥ వేవేగ

మెడకు నా వేణియురి వెట్టి యీవేళ విచ్చుట జీవము విడిచెద॥ వీరి॥
భూమి మోతుకుండధామునకుగాని యీమేను నిలిచిన నేమి పోయిన
నేమి॥ వీరి॥

వ. అని మరణంబునొంద నిశ్చయించి తనజడను గంఠంబునకు నురివెట్టుకొన నిశ్చయించి యుండిన, జానకి విపత్తును దీర్చుట కిదియ కదా తరుణం బని యెంచి మారుత్నందనుండు సీత వినునట్లు సూక్ష్మస్వరంబులతో ని ట్లనుచున్నాఁడు;

ద్వి॥ అవనీతిలక మయోధ్యాపురి నున్న। రవికులుం డగు దశరథరాజమణికి। వరరామలక్ష్మణ-భరత శత్రుఘ్న। సురుచిర నాములు సుతు లుదయించి;। రందు జ్యేష్ఠుండు రామాఖ్యుడు తమ్ము।డుందరుణి యునుదోడుగరాఁగ దండ్రి।పనుపున దండకావని కరుదేర । దనుజాధముం డగు దశవదనుండు । చని, రాము డట లేని సమయంబునందె। జనకజఁ గొనిపోవ జాడదీయుచును । అంజటాయువు సెప్ప ననుపు లెఱింగి । కలంతల బుశ్యమూకమ్మున విడిసి । వాలి సుగ్రీవులు వడి గలహింప । వాలిని జంపి తీవ్రమున సుగ్రీవుఁ । గపిరాజ్యమున కధికారిగాఁ జేయఁ । గపిపతియాజ్ఞచేఁ గదలి మర్కటులు । దిక్కుదిక్కులకు వైదేహిని జూడ । గ్రక్కునఁ బోయి రెక్కడికి నే నొకఁడ । శతయోజనమ్ములు సంద్రమ్ము దాఁటి। ప్రతిలేని లంకాపురంబును జొచ్చి। పురమెల్ల వెదకి గొబ్బున వనమందు। బరువడి నొకశింశుపామూలమునను । నురుదుఃఖకలితయై యున్న సీతమ్మ। నరసితి ధన్యుఁడనైతి నే ననిన.

వ. అవ్వాక్యంబులు శ్రవణానందంబులైనఁ దన యుద్యమంబు మాని చెట్టున కెగఁజూచి, యెవరుఁ గనబడనందున నెమ్మనంబున—

జంఝూటి: అటతాళము.

ఔరౌర యిదియెంతో వింత! కారణ మెఱుగను గానిసుమంత! లేరెవ్వ రితరు లీచెంత; వారక నాకాశవాణిపలికెను! లేక ఘోరరాక్ష

పలే! యిట్లూరక యనిరో! నే॥ డా॥రార॥ కలయేమో! చిత్తవిక లమో! కల యొక్కడిది! నిద్రగాన నిశ్చయమో! తెలివిలో భ్రమ రాదిదేమో! యిల నారాయణకవి నేలు మోక్షగుండ నిలయుని కెఱుకగు నిశ్చయ మెఱుగ నే॥ డా॥

వ. అని యిట్లు డోలాయమాన మానసయై యిట్లనియె.

క. శ్రవణానందముగా రా
ఘవుకథ వాక్రుచ్చినట్టి ఘను లెవ్వారో!
ప్రవిమలముగ దర్శన మిడి
వివరింపఁగ రాదె యెల్లవృత్తాంతంబుల్.

వ. అని మనోభావంబు వెల్లడిచేసిన నానందించి జిట్టెడు పొడుగుగల వానరాకృతితో హనుమంతుండు చెట్టు దిగి వచ్చి సీతాదేవియెదుట నంజలి బద్ధుండయి నిలిచిన జానకి భీతినొంది.

తో: వనచరరూపంబున దానవుఁ డెవ్వాడో! రావణు డనుపఁ జనుదెంచెను రాక్షసమాయ లటంచు మన దలచియు గనుగొనక॥ రా॥

వ. అధోముఖియై యూరకుండిన నాంజనేయుం డిట్లనియె:

కాఫి: అటతాళము.

వాయుతనూజుఁడ; వానరజన్ముఁడ; మాయలుగావివి; మానుము శంక॥ వా॥ ఖ్యాతిగ సుగ్రీవుదూతను సచివుఁడ; మాతరో! నే హనుమంతాభిఖ్యుఁడ॥ వా॥ దండిగ శ్రీమోక్ష గుండేశుడై కోదండ రామునకును దాసుఁడ నమ్ముము॥ వా॥

వ. అనిన, సీతాదేవి యనుచున్నది:

తో: మీరు వానరులు; వారు మానవులు; మీకును వారికి నెటుల । చేరువదొరకెనో! స్నేహముగలిగెనో! చెప్పుము తెలిసెడు నటుల॥ రా॥

వ. అనిన, హనుమంతుం డిట్లనియె:

సీ. నినుఁ బాసి వెదకుచు నీభర్త ఋశ్యమూ
కాద్రిచెంతకు రాఁగ నర్కసుతుఁడు
సుగ్రీవుఁ డనువాఁడు చూచి యచ్చెరువంది
చేరువకరుదెంచి చెలిమిచేయ,
వానిభార్యను గొన్నవాలిని వధియించి
కిష్కింధ నిచ్చె సుగ్రీవునకును;
నతఁడు ప్రత్యుపకృతి నాచరింపఁగఁ బూని
నినుజూడ బంపించె వనచరులను;

గీ. వారిలో నన్నుఁ బిలిచి నీవల్లభుండు
గుఱుతుగానిచ్చె ముద్దుటుంగరముఁ దీని;
నీయునికి నారయుచు జడనిధిదరించి,
వచ్చి ని న్నిందుఁ గంటి మద్భాగ్యవశత.

వ. అని చెప్పి మఱియు,

కీర్తన. ఆదితాళము.

రాముముద్రిక గొనుము ! రామముద్రిక రామనామాక్షరము లున్న రమ్యముద్రిక॥ రాము॥ నిన్నెసంగెడునాడు నీదుజనకుడు పన్నగ నల్లునకు నిచ్చిన భద్రిముద్రిక॥ రాము॥ భానుతనయుడు మము బంపునప్పుడు నానవాలు రాము డిచ్చినట్టిముద్రిక॥ రా॥ అక్షయంబుగ గడు నన్ర్ఘమైతగ మోక్షగుండదేవు వ్రేల మురియు ముద్రిక॥ రాము ముద్రిక॥

వ. అని యర్పించిన, నయ్యంగుళీయకమును గైకొని కన్నుల నద్దికొని యానందబాష్పములు రాల ని ట్లనుచున్నది:

తో. ప్రాణదాన మొనరించితి వన్నాపవన నందనా! నాకు దీననైన నేనేయుపకారముఁ బూనిసేతు నీకు?॥ రా॥

తో: బుద్ధిమంతుఁడవు, పుణ్యపురుషుఁడవు, శుద్ధమనస్కుఁడవనఘా! యుద్ధచరిత! నాయుడుమ తెల్ల నీ విపుడు గంటిగద సరగ॥ రా॥

హిం. తోడి: ఆదితాళము.

మారుతీ! శ్రీరామునకు నామారుగా వచియింపుమా! చేరిదనుజులు బాధచేయ గృశించె నని వచియింపుమా॥ మా॥ రెండు నెలలగు నంతకును మని యుండు నని యెఱిగింపుమా! మోడిరక్కసి మూకచే దినగండ మని వచియింపుమా! ॥మా॥ జాగువలదని పలుకుమా! వేవేగ ర మ్మని తెలుపుమా! బాగుగా నీరావణుని వైభోగమును వినిపింపుమా॥ మా॥ రాక్షసేంద్రుని తలలు ధరఁ బడ రాల్చుమని వాక్రుచ్చుమా! మోక్షగుండపురీశ నీకుచు మ్రొక్కె నని ప్రకటింపుమా॥ మారుతీ॥

గీ. నేర్చినేరమి నెగ్గులునిన్ను బలికి
యనుభవించితి తత్ఫలం; బదియు మఱచి
యన్నతోఁ గూడి వచ్చినన్నాదరింపు
మనుచు నాముద్దుమఱదితో ననుముమత్స!

వ అని కడువినయంబున నుడివిన బుడమికుమారి నుడువుల కలరి యాంజనేయుండు—

కేగడ: చాపు.

సంశయింపకు స్వాంతములో నీవు॥సంశ॥ వింశతిబాహుని విక్రమ మదియెంత॥ సంశ॥ ని న్నగ్గలాడుటఁ విన్నా నే నప్పుడె; తన్నఁబూని వెనుతగ్గితి; సైచితి॥ సంశ॥ ముల్లోకములకుఁ దల్లి వౌ నిఁక దెచ్చు టెల్లప్పు డీలంక యేలంగనుట కేన ॥సంశ॥ శ్రీమోక్షగుండ శ్రీరాముని లక్ష్మణు వామాక్షి, తోడ్తెచ్చి వానిఁ జంపించెద॥ సం॥

తో: పుత్రపౌత్రహితముఖ్యులతో దెగుమొఱకుడు రావణుఁడు! ధాత్రి నయోధ్యకు ధవుడును నీవును ద్వరగో జేరుదు రనుడు ॥రా॥

సీత- తో: మంచిది రాముడు మతి లక్ష్మణుడును మర్కట సైన్య ములెల్ల। నెంచక వారధి నెటులదాటగల రెఱిగింపుము విలసిల్ల॥ రా॥

వ. అనిన,

హ-క. రాముని సైన్యయుతంబుగ
నామూపున మోసికొని ఘనంబుగ నుదధిన్
భామిని, యవలీల గ నే
ధీమతి దాటింపఁ గలను దివిజులు మెచ్చన్.

వ. ఇంకను గార్యంబులెల్లను స్వల్పకాలంబున నెఱవేర్పఁ బడును. ముద్దుటుంగర మిచ్చితిఁగదా! మరల రాముని కొసంగుట కొక్క యానవాలిమ్ము తల్లీ! భక్తజన కల్పవల్లీ!

క. అని పలికిన ముదమందుచుఁ
దనజడలో నిమిడియున్న తలమానికమున్
హనుమంతుని యంజలినిడి
జనకజ వెండియును బలికె శంకాన్వితయై.

వ. అనంతబలసంపన్నులగు రాక్షసుల నింత స్వల్పశరీరంబుగల మీ రెట్లు జయింతురు? అదియొకగొప్ప సంశయం బనిన, జనక నందనతోఁ బవమాననందనుం డిట్లనియె:

తో. పూర్వరూపమున బొడగట్టెదనో! పౌలతీ, కనుగొనుము నుచు। బర్వతాకృతిగఁ బావని పెరిగిన బరికించి భయంపడుచు॥ రామ॥

వ. జానకమ్మ కనులుమూసికొనిన నతం డెప్పటివలె సూక్ష్మ రూపంబున నుండె. అప్పుడు కనులు దెఱచి.

కళ్యాణి: రూపకము.

పవనతనయ, రాము జేర బయనమగుమిక వివరంబుగ నావార్తను వినిపింపుము దయతోడను॥ పవన॥ నీజవంబు వింటి; నేడు నీబలంబు గంటి; ఆజికి జాలిన మేటివి యవురా సరి యతివేగమె॥ పవన॥ మోక

గుండపతికి నీవు ముఖ్యభటుండవైతి; వీక్షణమున మాణిక్యము హృదయేశున కర్పింపుము॥ బవన॥

వ. ఇదిగాక యింకొక సమాచారంబు చెప్పెదవినుము.

సీ. శ్రీరాముఁడును నేను జిత్రకూటాద్రియం
దుండఁగ వంచించి యొక్కకాకి
నన్నంట, నలిగి తృణం బొండు వైచిన,
బ్రహ్మాస్త్రమై వెంటఁ బడి జగత్ర
యంబు ద్రిప్పిన, శరణం బెందుఁ గానక
కావుకావు మటంచుఁ గాకిసురల
వచ్చియుఁ దనప్రాపుఁ జొచ్చిన, దయగల్గి
యొకకన్ను నస్త్రంబునకు నొసంగు

గీ. మనుచు రక్షించె; నట్టి దయాంబురాశి
రావణుం డిట్టి క్రూరకార్యం బొనర్ప!
నూరకుండుట కిపుడు నానేర మేమొ!
చాలవినిపింపవయ్య వాతూలతనయ!

వ. అనిన హనుమంతుం డిట్లనియె:

క. అమ్మా యిఁక ద్వరలోఁ గా
ర్యమ్ములు సకలంబు దీర్తు నాకలిఁ గొంటిన్
నెమ్మది నీవనమందు ఫ
లమ్ములు దిని పోవఁగా సెలవు నా కిడుమా.

వ. అనిన మంచి దటులఁజేసి త్వరగఁ బొమ్మన వల్లె యని జానకికి వందనా బొనర్చి కదలి తాను వచ్చి పోవుట రావణున కెఱుక పఱుచువాఁడై —

తో: ఆయశోకవనమందు సీతయున్నట్టి చెట్టు దక్కఁగను । బొయక యన్నియు వాయుతనూజుఁడు. పడఁద్రోసెను చక్కఁగను॥ రామ॥

వ. ఇట్లు చుట్టుముట్టి వనం బంతయుఁ బెకలించి యార్చి పేర్చి యెదిరించిన వనపాలకుల నెనిమిదివేల మందిని యొక్కపెట్టునఁ గూల్చిన, రాక్షసస్త్రీలు నివ్వెరగంది సీతను గనుంగొని,

కమాచ్: ఆదితాళము.

అతఁ డెవరో! జానకీ! ॥యత॥ వివిధవృక్షముల, విఱిచి వేయు॥ నత॥ వనచరునిరూపము! గేసరిప్రతాపము! ఉరుబలవీరుల నుక్కడంచె॥ నత॥ నినుఁ గాంచి పలికెను; యిటనుండిపోయెను। యెంచ పోతుగుండేశుని చెలి॥యతఁడెవరో॥

వ. అనిన నామె యిట్లనియె:

తో. శోకముచేతను స్రుక్కుచుంటి నిట నా కేటు తెలియును నదియు। బ్రాకటముగ మీరాక్షసమాయలు మీకే తెలియగ వలయు॥ రా॥

వ. అని పలికిన వారు భయంబును బొందుచుఁ ద్వరగాఁ జని రావణుఁ గని మ్రొక్కి యిట్లనుచున్నారు:

కీర్తన: ఆదితాళము.

మీరు గృహము జేరిన మీద నచట జరిగిన కారుబారు లిప్పుడు గరుణఁ జిత్తగింపుడు॥ మీరు॥ కోతి-యొకటి వచ్చెను; సీతతో భాషించెను; భీతి మేను బెంచెను; బిట్టువనము దున్రించెను॥ మీరు॥ రాక్షసులను గూల్చెను; రమ్యహర్మ్య మెక్కెను; పోతుగుండహరి కిని మ్రొక్కుచుఁ దోఁచెను॥ మీరు॥

వ. అని పలికిన రావణుండు మహాశ్చర్యకోపంబులు పెనఁగొన, నెనుబదివేల రాక్షసదళంబులబలవంతులఁ బంపె. వారు చనిరి. అంతలో సూర్యోదయం బగుటయు,

సీ. పంక్తికంఠుఁడు దనపర్యంకమున నున్న
కటిబంధనము గని, గయునిదిగను

గుర్తించి, తనపత్నిఁ గూడినాఁ డని యెంచి
ఖడ్గంబు గొని చంపఁ గవిసినంత
స్త్రీహత్యవల దని చెలులు నివారింప
నుడిగి యాగయునింటి కుఱువడించి
దీనిచే స్మృతి విధి వానికి లిఖియించెఁ
గాన నిద్రితుని ఖడ్గమునఁ దునిమె;

గీ. సంతఁ దన పాన్పుపైనున్న యంబరంబుఁ
గని విభీషణుఁ డన్నదిగాఁ నెఱింగి
సరమను వధింపఁ జంద్రహాసంబుఁ బూనె;
వలదు స్త్రీహత్య యని స్త్రీలు దెలుప మానె.

వ అది మొదలు రావణుని సాంగత్యంబువదలి యెట కేనియుఁ బోవ సంకల్పించుచుండె. ఇక్కడ రావణప్రేరితరాక్షసదళంబులు చనుదెంచి.

తో: తోరణకంబము తుది గూర్చుండిన మారుతిపై బాణములు। సారెకు బఱపిన, సరకుగొనకదా సరగ జేసె శకలములు॥రా॥

వ. ఇట్లు శకలంబులు జేసి వారిపయికి గప్పించి దుమికి క్షణమాత్రములో నాదటను ముష్టిఘట్టనలచే మ్రందించిన, హతశేషులచే నవ్వార్త తెలిసి యచ్చెరువొంది రావణుఁడు వక్రనాసుఁడు బింగళాక్షుఁడు దీర్ఘజిహ్వుఁడు నశ్మవక్షుఁడు, శార్దూలముఖుఁడు నను పేరులు గల యైదుగురు సేనాధిపతులఁ బంపిన; వారు చని.

తో: కేకలువేయుచు మూకలుగట్టి శరాళిఁ దీవ్రగతి వేయ । భీకరముగ గపివీరుఁడు బెదరక, తోకతోడఁ బాడిసేయ ॥రామ॥

వ. వారును బోక చుట్టుకొనినఁ దోరణస్తంభముచేత నొక్కొక్కని మోది చక్కడిన, నది తెలిసి దశకంఠుఁడు రక్తరోమ శతజిహ్వ రుధిరలోచన స్తనితహస్త శూలదంష్ట్ర దుర్ముఖ వ్యాఘ్రముకబళులను నేడుగురు బలశాలురఁ బంపె. వారుం జని—

కీర్తన: ఆదితాళము.

ఎక్కడికోతివి-యెటికి గింపు నీడొక్క చించెదము నై
మిక్కిలి నీమెఱ-మెచ్చులుసూపక॥ యెక్కడి॥ తొక్కిన త్రొ
ముక్కున నోటఁగ్రక్కున నెత్తురు-గ్రక్కెదవు॥ యె॥ కండలు
గుండెలు చీలిచి వండి తిందుము, వచ్చిడిగ॥ యె॥ మోతుగ
రక్షించినను రాక్షసులను జేరఁగ దరమా॥ యెక్కడి॥

వ. ఇట్లు ప్రగల్భంబు లాడుచు బాణపరంపరల ముంచి
మంతుం డట్టహాసంబున.

తో: ఉరగంబులపై కురికెడు గరుడునికరణిని బైఁబడ ద
రథహయముల నురుముచేసియమ పురి జేరఁగ వారి నూకి॥ రా

వ. భుజాస్ఫాలనంబు జేసి నిలిచిన, నదివిని ప్రహస్తు
డనంత ప్రతాపనిర్జితాంశుమాలి యగు జంబుమాలి రావణ
వెడలి వచ్చి "వేదండతుండనిభం బగు నుద్దండభుజాదండంబున
డంబుననుండిన కొండల నైనఁ బిండిపిండిగఁ జేయఁజాలిన దండి
నగు నాదండకుఁ బుండరీకాక్షుండైన రా నోపఁడు. నీకండ లో
కయిన జాలవే! మంచి దుండుము! భండనంబున నీగుండెలు
దండధరుని యండకు బంపెద నుండీ! నామాట బహుఖా
యనిన, విని యాంజనేయుండు- "ఖండేందుమౌళి కోదండంబుఁ
చేసిన కోదండపాణిభటుండ! చండాంశు సుతునిసచివుండ!
నేయుండ! భండనభీముండ! గుండెగల శూరుండ వయిన నిందు వే
రారా రండా! ఇప్పుడే! మోయింతు నీముండ! చేసెద మరల వ
కుండ!" ననిన,

తో: జంబుమాలి రోషంబున బటుబాణంబుల పైఁబ
ంబు జెడక సాలంబుచేత ఖండంబు జేసికడుజేవ॥ రామ॥

వ. పయి బడఁదుమికి రథరథ్యంబులఁ జూర్ణంబు జేసిన,

తో: అడిదముఁ బలకయు నతఁడుఁ బూని పైనడరిన నంతటి లోన। బిడికిటఁ బొడిచిన బీరముచెడి వడిఁ బడియె నాతఁ డిలపైన॥రా॥

వ. ఇట్లు జంబుమాలి యీలిగిన, నావార్త విని చింతించి రావణుండు విరూపాక్ష భాసకర్ణ దీర్ఘజిహ్వ ప్రఘునాదయులను పంచసేనాగ్ర నాయకుల ననికిఁ బంపిన, వారు ప్రతాపం బిసుమడింపఁ జని,

ఖ్యాండు: ఏకతాళము.

మావనంబు బీకవైవ నీ వెవండవు? పోవా! లేవా! యీవిధిన్ జావఁగన్ దేవుఁడు నుదుటన్ దిరముగ వ్రాసెన్ గావునఁ దెగువన్॥మా॥ తేరారారా! చేరగన్ బోరఁగన్ శూరుఁడ వైనన్। ఘోరశరములున్ పారెకు వెడలెన్॥ మావనంబు॥ చుట్టుముట్టు పట్టఁగన్ గట్టిగన్ నెట్టి లాగఁగన్, జుట్టును లెవరు తట్టున బాపన్॥ మావనంబు॥ మోక్షగుండాధ్యక్షుని పక్షమై రాక్షసులపయి దక్షుఁడ వగుచున్ దండు వెడలితో ॥ మావనంబు॥

వ. అనిన నాంజనేయుండు తగ్గుమొగ్గు తెలియక నెగ్గులాడుచు నాదగ్గరఁ జేరిన రక్కసులు నుగ్గునూచముయిరి. మీరు సిగ్గులేక పెగ్గెలు దీయుచు నగ్గలంబుగఁ జుట్టుముట్టితిరి. ఇప్పట్టున మీపొట్టలు పగులఁ గొట్టి తట్టునఁ బొర్దుపట్టి పట్టణంబునకు నెట్టకున్న నేజెట్టినా! వట్టిదిగా ద ట్టెట్టుఁబోక దిట్టంబుగ నిలువుడు రాక్షసాధములారా! అని పలికి,

తో: వారిపైన గడువడిఁ బడ దుమికియు వారిబాణములు గొనక। దోరణకంబముతో నొక్కొక్కని దునుమగఁడఁగె నటు వెనుక॥ రామ॥

వ. ఇంతయువిని రావణుం డక్షకుమారునింజూచి,

తో: వనచర మొక్కటి వచ్చి చొచ్చియున వనమెల్లను పెకలించి। దనుజుల జంపెను! దగఁ జని గూల్పుము తడవుసేయుకు కెదిరించి॥ రామ॥

వ. అనిన మంచి దని యక్షకుమారుఁడు బహుసైన్యయుతం బుగ రథారూఢుండయి నడచి తోరణ స్తంభంబుపయి ప్రళయార్కుని పగిదినున్న హనుమంతునిఁ గని,

పంచచా॥ దురంబునందు నెంతవానితోడనైన బోరి బల్ । పరాక్రమంబుఁ జూపునట్టి పంక్తికంఠు పుత్రుఁడన్ ! బరాకుమాని యుండు నిల్వు పాఱిపోకు! వచ్చె నా । శరంబు లక్ష్యంబుగా! వశంబు గాదు చూడుమా !

వ. అని పెక్కుమ్రొ లొక్కుమ్మడివైచిన,

హ. పంచచామరము.

పరేశుఁడైన రాముదేవిఁ బట్టితెచ్చినట్టియా । దురాత్మునట్టె తుంచుతెంపు తోడవచ్చినాడ నీ। శిరంబు దుంచి నేడు విందుసేతు భూతపాళికిన్ । దరంబుగాదు నన్నువీఁక దాఁకి మళ్ళి పోవఁగన్.

వ. అని పలికి పైకి లంఘించి యతండు వైచిన బాణంబులు చూర్ణంబుజేసి,

తో. హుంకరించి వానియురమున రాముని కింకరుండు పొడు వగను । బింకము చెడి విలవిల దన్నుకొనుచు విడిచెరు దనప్రాణ మును॥ రా॥

వ పిమ్మటఁ గాలఁ జేత మట్టి యతనిసైన్యమును బిఱుకు మార్చిన నక్కుమారుని మరణవార్త హతశేషులవలన విని రావ ణుండు నిర్విణ్ణుండయి.

పున్నాగవరాళి: ఆదితాళము.

ననుఁ బాసి పోయితే ! నిను గోలుపోయితిన్! అక్షతనయ! ॥నను॥వనచరు డెవ్వఁడో! చనుదెంచెమృత్యువై । యక్షతనయ ! ॥నను॥ బలశాలి వనుచును, బరికించి చూతును అక్షతనయ ! ॥నను॥ శ్రీ మోతుగుండశ్రీరాముఁడు పంపెనో యక్షతనయ ! ॥నను॥

వ. ఇట్లు విలపించు తండ్రికి నింద్రజిత్తు మ్రొక్కి యిట్లనియె:

క. సీతనయునిచావునకై
యీతీరున దుఃఖపడిన నిది మే లగునా!
నాతండ్రీ సెల విచ్చిన
నాతని నేఁబట్టి తెత్తు నరనిముసమునన్.

వ. అనిన ధైర్యంబునొంది,

తో: సురపతిఁ గెలిచిన-జోదువు నీ వతి శూరుఁడ వగుదువు కాన। సరగున నావనచరుని బట్టి నాసన్నిధి కిఁక దెమ్మనిన॥ రాము॥

వ. ప్రళయకాలాభీలజాజ్వల్యమానమహానలంబు చందంబున మండిపడుచు దండిభటు లనేకులు గొలువ రథారూఢుండై చని తోరణ స్తంభాగ్రంబున నుండిన మారుతిఁ గని కోపాటోపంబున—

కీర్తన: ఆదితాళము.

ఉం డుండు ముండుము రా! కోతివాఁడ! ॥యుండు॥ ఉం డుండు బహురణపాండిత్య మున్నట్లు మెండుగ దిరిగేవు! తుండెములుగఁ జేతు॥ నుం॥ శ్రీమోక్షగుండేశుని సతతము సేవించువాడ వని నామదికిని దోచె! న న్నెదిరించుము! నే మేఘనాథుడ! నీజిడ్డు వదలింతు॥ నుం డుండు॥

వ. అని పలికిన హనుమంతుండు—

తో. రామునిదూతను; రాక్షస వినరా-భూమిజ పొడగన వచ్చి! వేమఱు నిచ్చట విహరించితి నావిక్రమంబు గనఁబఱచి॥ రా॥

వ. ఇదివఱకు వచ్చిన మీవారలలో నినుఁ గలిపెద రా రమ్మనుచు, మేఘనాథుం డతని శరీరంబుపై బాణవర్షంబు గురిపించిన, లక్ష్యపెట్టక దక్షిణంబునఁ గ్రిందికి వచ్చి తనలావు మెఱయ—

తో: అతనిరథంబును నవనిఁగూల్చి మఱి యశ్వములను మడియించి। ధృతితో భటుల వధించిన మఱియొక తేరు నెక్కి యెదిరించి॥

బ్రహ్మాస్త్రంబును బరువడిపై చియు బవనతనయు బంధించి । బ్రహ్మా
దులు విభ్రమపడ రావణబ్రహ్మ చెంగటికి మించి॥ రా॥

వ. అనేక విధంబులఁ గొట్టుచుఁ దిట్టుచు బాధించుచు
దోడ్కొని వచ్చి రావణుని యెదుట నిలిపిరి. బ్రహ్మచే మున్ను
వరముఁ గొనియున్న హనుమంతుని బ్రహ్మాస్త్ర మేమియు బాధింప
దయ్యె. అప్పుడు రావణుని యాజ్ఞచేఁ బ్రహస్తుం డిట్లనియె:

దర్బారు: అటతాళము.

ఎవ్వరివాడవుర! యెఱిగింపు రాజుతోడ! నివ్వేళ కెందు కొఱ
కేతెంచినావుర॥ యెవ్వరి॥ వన మెల్ల జెరుకగ దనుజుల దునుమఁగ
బనియేమి నిక్కముగ బలుకు నీవే రేమిర॥ యెవ్వరి॥ వెఱవక ఈ లంక
పురినిఁ జొచ్చుటకును హరిహరులకు నైన నలవిగా దంచెఱుఁగవ।
యెవ్వరి॥ ధారుణి మోక్షగుండధాముడో! శంకరుడో! సారసగర్భు
డేనో! సరగున బంపినది॥ యెవ్వరివాఁడవుర॥

వ. అని యడిగిన నాంజనేయుండు రావణుని దిక్కు నభిముఖుఁ
డయి యిట్లనియె:

క. ఓరీరావణ! వినరా!
యీరేడు జగంబులెల్ల నేలెడు శ్రీమ
న్నారాయణాంశభవుఁ డగు
శ్రీరఘురామునకు నేను భృత్యుఁడ సుమ్మా.

గీ. జనకనందన నెమకుచు వనుల వెంట
నలజడుల రామలక్ష్మణు లరుగుదెంచి
ఋశ్యమూకాద్రిఁ జేరి సుగ్రీవు జెలిమి
గనిరి; నన్నంపిరటకు జానకిని గాంచ.

తో: దశదిక్కులను ధరణీనందనుఁడు దటిమొనుగపి సైన్యముల
విశదంబుగ నేవెడలి జానకిని వెదకుచు సత్వము మిగుల॥ రామ॥

వ. సముద్రంబునొక్క కాలువంబోలె దాఁటి నీనగరంబుఁ బ్రవేశించి వెదకుచు నశోకవనంబుఁజొచ్చి, శింశుపావృక్షంబుక్రిందఁ గూర్చుండిన—

తో: సీతను గని రాము క్షేమము జెప్పితిఁ బ్రీతిగ నుంగర మిచ్చి; । భీతినేగకయ-నా తెఱఁగంతయు వివరింపఁగలోఁదలచి॥ రామ॥

గీ. వనము గ్రుంచి, వేగ వనపాలకులఁ జంపి
నీదు సేననెల్ల నీరు చేసి
పరగనింద్రజిత్తు బ్రహ్మాస్త్రమునకును
జిక్కి నీదుకడకుఁ జేరినాఁడ.

తో: చావను బ్రహ్మాస్త్రంబుచేత నటుగావున జిక్కితినేను;। భావింతువో నను బాధపెట్టఁగా రావణ, వాయుసుతుండ॥ రామ॥

కాఫీరాగము: అటతాళము.

దానవ, రామప్రతాపము నీమదిగానవు నీ వటుగావున ద్రుళ్ళెదు ! నే నెఱిగించెద ! నిన్నుజయించిన । వానిని వాలిని వధియించె జూడుము॥ దానవ॥ ఖండేందుధరుని కోదండము విఱచెను; దండిగ భృగురాముదర్ప మడంచెను; ఖండించెఁగఱకఱ ఖరముఖులను మోక్ష గుండ విభుని పయిఁ గ్రూరము మానవు॥ దానవ॥

ఉ. ఉత్తమ భూసురుండవయి యుత్తరదిక్పతి సోదరుండవై
చిత్తజవైరిబంటవయి, చిత్తము సత్యము సత్వసద్గుణా
యత్తముఁ జేయలేక యనయంబునఁ దామసివై చరింతు వు
ద్వృత్తిని మించి; యింతయవివేక పరత్వమె పంక్తికంధరా!

కీర్తన: ఏకతాళము.

మాయానిర్మిత మగును గాయము నపాయం బగు ధాతుమయముహేయము॥ నిజ॥ వనితలున్ దనయులున్, దనువులున్, ధనములున్ దనవి యనుచు గనును జీవుఁడు॥ నిజ॥ జలమందుఁ గలుగు

బుగ్గలరీతిన్ బ్రీతిన్ దోఁచి యడగును॥ నిజ॥ ఎన్నెన్నితనువులు న్నెత్తి యుంటిమో! యిక నెన్నితనువు లిల నెన్నఁగ దిన్నఁగ బన నెత్తుదుమో!॥ నిజ॥ లేకుండు నుండు లేకుండు। బ్రాకటకామ దిక గను॥ నిజ॥ కలలో ననేకదేహచయము గానుపించుచున్, ఆలోన్నే బోనోయదృశ్యము లౌనటుగా నెంచుచు॥ నిజ॥ ధరమోక్షగుండవ రాధ్యక్షుఁ డీతనువులున్ సాక్షియైదీక్షతోడఁగఁ గనుగొనున్॥ నిజమా॥

తో: ఆకాశమువలె నంతట నిండిన యచలుఁడు పరమాత్మ బాకృతతనువుల బటుజీవుం డనఁ బరగి సూక్ష్మముగ నుండు॥ రామ

గీ. అట్టిజీవాత్ముఁడీ శరీరాభిమాన
మునను, దేహంబె! యాత్మగా బుద్ధి నెంచి
తనర సంసారవార్ధిలో మునిగియాత్మ
కర్మఫల భోక్తయై యైహికమునఁ గడపు.

వ. ఇట్లుండి కాలాంతరంబున—.

తో: తను వింకొకటి దాను ధరించును దృణజలూకవ బోలి। కనుఁగొన నెన్నఁటికిని నాద్యంతము గనఁబడకుండును బాళి॥

వ. కాఁబట్టి వివేకవంతుఁడు నిత్యానిత్యవస్తువుల విచార యనిత్యంబులయం దాసఁబోసి, నిత్యుఁడయిన యాత్మ నెఱింగి యా యందుఁ గలిసినగదా జన్మరాహిత్యంబు! రావణా! యట్టి యా స్వరూపుఁ డీరాముఁడని కనరాదా!

కీర్తన: ఆదితాళము.

పురాణపురుషుఁ డవ్యయుండు రాముఁడు, మానిమానసాబ్జసంగ్ధాముఁడు, తానే తానై తనరు నాతఁడు ॥పురా॥ అనంతనానురూప లు, నీయంతయై సంతతంబు జేసి తాను నంతర్యామియై, శాంతి దా వంతుం డయి తగు॥ పురా॥ అజాండకోట్లయందు దా నఖండ చండకిరణురీతి మోక్షగుండనిలయుఁడై, దండి నిండి యుండు నచలు పురాణపురు॥

వ. అట్టిపురాణపురుషుఁడు దుష్టనిగ్రహ శిష్టపరిపాలన కొఱకుఁ బ్రతియుగంబున నేదేనొక రూపంబున నవతరించుఁ గాన, నట్టియవ తారమూర్తి యీరాముం డని తెలియుము!

గీ. ఇంతటను నయిన యమ్మాల్యవంతమందు
రామలక్ష్మణు లున్నారు; రాక్షసేంద్ర,
సీతఁ గొనిపోయి యిచ్చి తత్సేవ జేసి
కులము నెల్లను రక్షించుకొని తరింపు.

వ. అటు లొనర్పక గర్వించితేని వినుము—

హిం. కాఫీ: అటతాళము.

భండనభీముం డగుకోదండపాణి యేతెంచును! నిండుధైర్య ముతోడ నీపురి ముట్టడించు॥ భండన॥ ధాటిగ నాకన్నను మేటు లయ గుకపిసేన కోటానకోటులు దను గొల్చుచు వెంటరాఁగ॥ భండన॥ ఖాండి తనుగను మోక్షగుండపతి సీతలలఁ జెం: లాడుగాదా నీకుఁ జెప్పెఱను దెలిసెడిని॥ భండన॥

వ అని ఖండితంబుగఁ బలికిన వానరేంద్రుని వాక్యంబులు విని కోపోద్దీపిత మానసుండయి కన్నులయందు నిప్పు లుప్పతిల్ల బ్రహస్తాది మంత్రులఁ దిక్కు జూచి,

తో: వింటిరె మీరలు వీనిప్రతాపము వీనిప్రగల్భము లెల్ల॥ నొంటిగ నుండియు నోడక నాకెదు రొడ్డి కూసెడిని చెల్ల! । దిక్కుల గెలిచితి; దిక్పాలురునను, దేఱిచూడ వెఱచెదరు; చక్కగ మనుజుని శరణుఁజొచ్చు మని సరిగా వీఁ డిటు వదరు ॥ రామ॥

వ కాఁబట్టి వీనిని గట్టిగాఁ బట్టి పొట్టకొవ్వుఁ గరగించి దిట్టత నంబున పట్టివేయుఁడు. మంత్రులారా! సమస్తకార్య స్వతంత్రు లారా! అనిన వా రందునకు సన్నద్ధు లగుచుండ బుద్ధిశాలియగు విభీ షణుం డన్నసన్నిధికి వచ్చి నమస్కరించి యిట్లనియె:

నవరోజు: ఆదితాళము.

సరిగా దీపని రావణా॥ నీకు సరిగా దీపని॥ సరగున దు దరుణుల బాలుర ధరణీసురలను జంప॥ సరి॥ దూతలు దమ నేతల యనుమతిఁదొడరి చేయుదురుగాదే॥ సరి॥ ఊరక విడు కొప్పకున్న నొక తీరుగ దండనఁ జేయు॥సరి॥ గుండెగలుగు శూ రైన మోతుగుండ విభునిపై కేగు॥ సరి॥

వ. ఇట్లు బోధించిన విభీషణుని వాక్యముల కామోదించి మంతునిజఁపుమనిచెప్పిన తలంపును వదలి మంత్రులకు మరలనిట్లు

తో: వానరులకు లాంగూలమె మూలము గాన వీనితోఁక। నూనెగుడ్డలను మానుగ జుట్టియుఁ బూని కాల్చి విడు డనెను ॥ర

వ. ఇట్లు కఠినంబుగ నాజ్ఞ యిచ్చె. రావణుని శాసనంబున సులు చెలరేగి యాంజనేయుని బాశబద్ధునిజేసి యింటింటఁగల గుడ్డ యుం దెచ్చి నూనెతోఁ దడిపి తోఁకకు జుట్టి నిప్పంటించి వాద లతోఁగూడఁ నపహాస్యంబుఁ జేయు ను,

తో: దనుజులనదంటిఁ దటిమియు గటచిన వనచరకీటక మి మనచే దొటకెను మర్దింపుం డని మట్టుముఁ గొట్టుచుఁబగతో॥

వ. పురవీథులెల్లఁ గలయఁ ద్రిప్పి పశ్చిమ ద్వారంబుక జేర్చి, నింతలోఁ గొందఱు రాక్షసాంగన లావార్త యెఱింగి సీతవగచుచు,

హిం. తోడి: అటతాళము.

ఎంతకష్టము వచ్చెను! నేమిచేయఁగ వచ్చును! ఎంత యని పింతును! జంత మెటువలె దోఁతును॥ ఎం॥ మాయవాది దైవ మాకునీవు సహాయము జేయ నోరువ డాయెను! జిక్కలే కలిగిం ॥ఎంత॥ సాక్షియైన నారాయణ శర్మను రక్షించిన మోతుగ దేవుని ముఖ్యభక్తుఁడ వయిన నీ! కెంతకష్టము॥

వ. అని కొంత చింతించి యనంతరంబు ధైర్యంబున నగ్నిని గూర్చి నమస్కరించి,

క. అనిశము నిజనాథుని పద
వనజమ్ముల నాత్మఁ బూజ బఱుపుదు నేనిన్
అనలుఁడు శీతలతం బా
వని నంటక కనికరించి భద్రమొసఁగుతన్.

వ. అని నియతిమై యగ్నిని బ్రార్థింప, నమ్మహాపతివ్రత వాక్కుల కలరి జాతవేదసుండు శీతలభావమున నాంజనేయుని బాధింప కుండె. ఇక్కడ హనుమంతుండు——

తో: ఔరా నన్నీ యగ్ని దహింపమి కారయఁ గారణమేమో। శ్రీరఘునాథ్వహుఁడు నాయెడ జిలికెను కారుణ్యామృతరసమో! ॥ రా॥

వ. పతివ్రతాశిరోమణి యగు సీతాదేవి యమోఘాశీస్సు గా నుండ నచ్చు. సీతారాములకు నమస్కరించి బ్రహ్మమంత్రంబు పఠించు చిన మాత్రంబున బ్రహ్మాస్త్రంబు వదలిపోయె. ఇంతలో నినుండ స్తమించు టయు,

గీ. పర్వతాకారముగ వాయు పట్టి పెరిగి
చుట్టుముట్టిన దనుజుల నుగ్గుసేసి
క్షణములోపల నాకాశమునకు నెగిరి
పఙ్క్తికంఠుని మేడపైఁ బరగ దుమికె.

తో: అతని నగళ్ళను జతికిల ద్రోయుచు, హనుమ అనల మంటించె;। హుతవహుండు పురినెల్ల కడలఁ దనయుగ్రాకృతిఁ బఱపించె॥ రామ॥

వ. ఇట్లంజనాపుత్రుండు విజృంభించి వాలంబు పెంచి లంకా నగరంబు, విభీషణగృహంబు దక్కఁ, నలుమూలలఁ గాల్చె. పలాయన మగుటకు శక్తి చాలని స్త్రీ బాల వృద్ధాదులు దేహంబులు గాలుచుండ నొకరి నొకరు కౌఁగిలించుకొని,

శంకరాభరణము: ఆదితాళము.

అయ్యయో! చూడరే! యెంతయన్యాయము గూడెనో! చయ్యన రావణునకు జావే మైన మూడెనో! ॥అయ్య॥ పరకాంతను బతివ్రతను జెఱఁబట్టి తా దెచ్చెను! బురముగాలె! దత్ఫలముఁ బొందు వేళవచ్చెను॥ అయ్య॥ సుతు లన్నదమ్ములు హితులు బతులు సతుల నను చును వెతకికొనఁగ వ్యవధి లేదు! బ్రతుకు దూర మాయెను ॥అయ్య॥ మోతుగుండ రాఘవునిపైఁ గక్షకట్టకుండిన, రాక్షసవరుల కాపురము లకు జేటొదవునా! ॥ అయ్య॥

వ. ఇట్లు పురజనుల నెల్లఁ జీకాకుపడఁజేసి సముద్రంబునందు వాలంబుఁ జల్లార్చుకొని హేమవర్ణంబుగ నలరారు లంకానగరభూమిని గని హనుమంతుం డాశ్చర్యంబు నొందె నని చెప్పిన శివునకు భవాని యిట్లనియె:

తో: హేమవర్ణముగ నేటికి లంకాభూమి యలరె విన నెనరు। స్వామి, తెలుపుమన హైమవతికి శశిశేఖరుఁ డనె నిటు లోలయ.

క. ఉరగుల కమృతముఁ దెచ్చుట
కరుగుచు గరుడుండుఁ గడు క్షుధాతురుఁడై శ్రీ
హరిసి గని మ్రొక్కి యాఁకలి
దొరఁగు తెఱం గడుగ నాయధోక్షజుఁ డనియెన్.

శహాన: ఆదితాళము. (వనమునుజూడంగ) వలె.

విను వినతాపుత్ర! నీకు విస్తరించి తెల్పెదన్: మునుకరి మకరము లెనసి పోరఁగరి నను వేడగ మకరిని నేదునిమితి॥ విను॥ కరీంద్రు డపు డాశరీరమును వేదొరంగి శాపము దీరగన్ దిరంబుగాఁ జనె; ధరిత్రి నవి యొక సరోవరముకడ జాల నున్నయవి॥ విను॥ ఘనంబుగను దత్కళేబరంబులు దినంగ నాకలి దీఱును; చనంగ నగు మోతుగుండపతియాజ్ఞ నచ్చటికి నీక్షణంబులో నిక॥ విను॥

వ. ఇట్లు తెలిపిన హరి యనుమతి వడసి తార్క్ష్యుండు తత్క్షణంబున నాపుణ్య సరోవరంబుకడకుఁ జేరిన.

క. గజ- నక్రకళేబరముల
భుజియింపగ వచ్చియున్న భూ్రిభంగుని ద
ద్గజనక్రంబులఁ గైకొని
భుజగారివియత్పథానఁ బోయె యథేచ్ఛన్.

వ. భూ్రభంగ నామగృధ్రపతి గరినుకరములను రెండుపాద ములఁ దగిలించుకొని భక్షించుటకు విశాలస్థలం బరయుచుఁ జని క్షీరసముద్రతీరంబున నున్న సహస్రయోజన పరిమితిగల జంబూ వృక్ష శాఖమీఁదఁ గూర్చుండిన,

తో: గరుడుని భారము కడుదుస్సహమై తరుశాఖ తునుంగగను। ధరఁ బడకుండఁగ దానిముక్కునను దగ గొని నెమ్మనమునను॥ రామ॥

హిం. తోడి. అటతాళము.

ఏమితోఁప దెందుబోయెద! నిది మెచ్చఁ బారవైచెద॥ నేమి॥ దీని భూమిపై నుంచిన భూతకోటులకు వేమరుఁ గీ డౌదవు॥ యేమి॥ అందు మునీంద్రులు యెందఱో గలరు॥ యేమి॥ బొందుగ వారి తపోభంగ మైన నేమందురో! శపియింతురో! ॥ యేమి॥ ఆకలినిల్ప లేక హరి దెల్ప వీనిఁజేకొనిపోయి భుజింపగ బోయిన నీకొమ్మ విఱిగె నయ్యో! ॥ యేమి॥ శ్రీమార్తాండస్వామి నాయందు లే దేమొకో! యాపద లేతెంచె! బాపగ నెవ్వరగపడరు॥ యేమి॥

వ. అని యిట్లు ఖేదపడుచుఁ బోయి యొక్కచోఁ దపంబు చేయుచున్న కశ్యపమహర్షినిఁ గని వినయంబున నిట్లనియె:

మ. జనకా! యీతరుశాఖ యెం దిడుదు? నీజంతుత్రయం బెచ్చటన్
దిని నేఁబోదు ననంగసర్వముఁ దపోదృష్టిన్విలోకించి యా
యన 'వత్సా! విను, నూఱుయోజనము లీయంభోధి లంఘించినన్
గను పట్టు నిర్జన ప్రదేశ మగు లంకాద్వీప మం దొప్పఁగన్.

వ. వీనిని భక్షించి యీకొమ్మయం దుంచి పొమ్మని దీ
పంపిన వేగంబున నచ్చటి కేతెంచి.

ద్విపద॥ ఆజంతువుల దిని యస్థి చయంబు। రాజితముగ మూ
రాసులు చేసి। యామీఁదఁ దరుశాఖ నమరంగ నిలిపి। ధీమం
వైనతేయుండు చనియె,। నది త్రికూటాచల మున నలరారె; । బ
యందుఁ దపం బొనరించు,। వాలఖిల్యాదు లర్వదివేలఋషు
పోలంగ దపములు పూర్ణమై ముక్తి। పొందిరి యంత జాబూఫల
మందు ఘనీభవమై పాచిపట్టి। యుండె నాపై బురంబొందు నిర్మి
యుండిరి రాక్షసు లొగి గాపురముగ;। హనుమంతుఁ డడి కాల
రాళ్ళు కఱగి। కనఁబడె నాభూమి కనకమయముగ.

వ. అంతట హనుమంతుండు మరల సీతమ్మ సన్నిధి
యిట్లనియె:

తో: తల్లి నేను వనమెల్లను బెఱికితి; దగులబెట్టితిని పురి
అల్లాడించితి నసురుల; సెల విమ్మరిగెద నే నిత్తఱిని॥ రాము॥

వ. నీభర్తను సుగ్రీవాది వనచరయుతంబుగాఁ దోడి
నీయిడుములు నివారింపఁజేసెదము. ధైర్యంబున నుండు మని చె
సీత యిట్లనియె:

తో: రాము వార్త కర్ణామృతముగ నీచే మారుతి! నే వింటి
మీదను। నే నిక్కడ వగపున నెటుల గడపుదును నొంటి॥ రాము॥

వ. అనిన హనుమంతుం డిట్లనియె:

తో. నిను నాభుజమున నెక్కజేసికొని వనధిదాటి శీఘ్రము
దినకరాన్వయుని రాముఁజేర్తు రమ్మనుచు పలికె నెయ్యమున॥ రా

బ్యాండుస్వరము : ఆదితాళము.

మారుతీ! యీరీతి ధీరతఁ జేయఁగ శూరుఁడ వగుదువు సు
గవు! నీరావణు శ్రీరాముడు జేరి వధించు నిక నెన్నడు॥ మా॥ శ్రీమే

గుండ పురీశుని కీర్తి యీభూమిని స్థిరముగ బొదలగవలదా ఆమా
న్యుని సౌమిత్రిని శ్రీమీఱ దోడ్తెమ్ము శీఘ్రముగ॥ మారు॥

వ. రాముఁ డవతరించి రావణవధ చేసినాఁ డను యశస్సుభూమి యందు స్థిరముగ నుండవలయును గాన, నీవు త్వరగాఁ జని వారధి దాఁటి రామలక్ష్మణు లిటకువచ్చు సన్నాహంబులు జేయుము.

తో: ఈముద్రిక శ్రీరామచంద్రునకుఁ బ్రేమ మలర నిమ్మనుచు
భూమిజ యిడి యిక బొమ్మన మారుత పుత్రు డామె వీడ్కొనుచు॥
రామ॥

వ. వేగంబున వెడలి సువేలాద్రిపయి కెక్కి యావలిదరికి నెగురఁబోవు నంత,

క. హనుమంతుఁడు లంకాపుర
మున జరిపిననటన సర్వమునుబ్రాసిముదం
బున రామున కిమ్మని పా
వనిచేతికి నిచ్చె బ్రహ్మ పరమప్రీతిన్.

వ. ఆకమ్మగైకొని యానందించి బ్రహ్మసెలవుఁ బొంది మారుతి కుప్పించి యెగసి యుదధి మీఁద వచ్చుచుండ ముప్పదియామడల దూరంబుననుండి వినంబడెడు ధ్వని విని యీగట్టున నున్న యంగదాదు లుప్పొంగుచు,

తో: కృతకార్యుండై కేసరిపుత్రుడు క్షేమంబుగ వచ్చెడిని॥
ధృతితో నటుగా దేని యింతధ్వని దేనివలన గలిగెడిని॥ రామ॥

వ. అని నిశ్చయించు చుండిరి. అంతలో నాంజనేయుండు స్వకృత కార్యనిర్వాహకప్రభావంబున భావంబునఁ గించిద్గర్వసమావేశుండై వారిని లక్షింపక వేగంబునఁ గొంతదూర ముత్తరదిశకుఁ జని,యందుఁ దపంబొనర్చు మునివరేణ్యుని పురోభాగంబున ధరాతలం బదర దుమికి నమస్కరించి యనుచున్నాఁడు;

కేదార: రూపకతాళము.

మునివరేణ్య వినుమా, ననుఁ గృపార్ద్రదృష్టిని గనుమా॥ వ
జన కాత్మజయిక్క-వజ'డను నే గని చనుదెంచితి॥ ముని॥ ఆహా దా
బాపగ జాలను॥ ముని॥ నీరంబుకై గ్రోలంగనై జారుజలాశయ
చేరువునుండిన జూపుము॥ ము॥ ఆలస్యము వలదు! చాలాశ్రమపడ
బాలింపగ దగుదు! నేలాగున జనుదు! యేలవే దయాలవాల॥
శ్రీమీాఅకై మోక్షపురస్వామిని గన నే జనవలె॥ మునివరేణ్యా॥

వ. అని వేడిన నమ్మౌని మౌన మూనినవాని వలె సరో
మున్న దిక్కు-తర్జనితోఁజూపిన నెటింగి, యుంగరమును గమ్మ
మణియు నచ్చటనుంచి దాహంబుదీర్చుకొని వచ్చులోపల—

గీ. ఒక్క-కపివచ్చి రాముని యుంగరంబు
మునికమండలువందుంచి చనియె నంత
నాంజనేయుండు గ్రమ్మఱ నరుగుదెంచి
యంగుళీయక మెందున్న దనుచునడుగ.

వ. మునీందుఁ డిండు భ్రూసంజ్ఞచేఁ గమండలువుఁ జూపె.

తో: అందు గన్నరా మాంగుళీయకము అగణితముగ గనబ
నిందలి ముద్రిక లెవరివి నాయది యం దున్నది యిమ్మనిన॥ రా॥

వ. మునీంద్రుడు చిఱునగవు గదుర నిట్లనియె:

బిలహరి:రూపకము. (ఘూరపా)వలె.

వినుము దెల్పెదను వనచరోత్తమ! సర్వంబును॥వినుము॥ ఇం
మును పెంతమందియో! వింతగ హనుమంతులు సీత నెంతయుఁ
యేతెంచుచు నా చెంత జేరుదురు॥ వినుము॥ అచ్చట సీత యి
ముద్ర యిచ్చట నుంప, నిం కొకకపి మచ్చిక నీకమండలువున హె
తా వైచెను॥ వినుము॥ దీక్షతో నీవు దెచ్చియుంచిన మోక్షగుం
ముద్రిక యేదో వీక్షించి దాని వేగ గైకొను వృక్షచరాగ్రణి॥ ॥విను

వ. అని తెలిపిన నాశ్చర్యంబుతో నాంజనేయుండు—

చ. 'మునివర, సీతనాకిడిన ముద్రికయెక్కడఁ బారవైచి రా
మునికడ కెట్లు బో నగును మోదముతో? వివరింపు' మన్న, నో
వనచర, యీకమండలు వవశ్యము శోధనజేసి నీవు దె
చ్చిన మొహరుంగరమ్ముఁ దగఁ జేకొని రాముని జేరఁ బొవ్వుమా!

వ. అనిన మంచి దని హనుమంతుం డంజలితోఁ గమండలువు నందున్న యుంగరంబు వెలుపలికి తీయుట కారంభించిన నంతము లేకుండ వచ్చుచుండె; నప్పుడు—

తో; అన్నిటె నరసిన నందు రామనామాక్షరసహితము లగుచు। నున్న గనుంగొని యన్ని యందులో నుంచి యి ట్లనుచు దలచు॥ రామ॥

కానడః చాపుతాళము.

ఎందఱో రాకో! ముందు నావంటివా॥ రెంద॥ సందియామువీరెందమునకు॥ మున్నెందఱొ॥ ఎందఱో హనుమంతు లేతెంచి యుండగ నిందులో నా దేటిగణన యగు॥ నెంద॥ నేనిదేదురభిమానముతో నుంటిఁగాని స్వతంత్రాధికారము లే దొర॥ యెం॥ మోక్షగుండేశుని ముద్రిక లెన్నగ నక్షయ మగుటయె సాక్షియౌ నీవర॥ కెంద॥

వ. అనియాలోచించి గర్వంబు సర్వంబు విడిచి మునికి నమస్కరించి వీడ్కొని శిరోరత్న లేఖనముల మాత్రము గొని.

గీ. తత్క్షణంబున నచటికి దక్షిణమునఁ
గలమహేంద్రగిరి ప్రాంతముల వసించి
ఆతురతఁదన రాకకు నరయుచున్న
యంగదాదుల కడకు నెయ్యమునఁ జనియె.

వ అ ట్లరుదెంచిన యాంజనేయున కెదురుగఁ జని యంగదాదులు గాఢాలింగనంబుఁ జేసికొని సుఖాసీనుం జేసి,

జంఝూటి: ఆదితాళము.

వాయుజా పోయినకార్యము కాయో! పండో! కడు దెల్పుము॥ వా॥ చేయుగ నీచేతగాని దీ యవని నేదికలదు! సాయక వంతుఁడవు॥ వా॥ ధారుణీతనయను గనుగొని జేరి మిగుల భాషితివా? నీవు॥ వా॥ శూరతను జూపితివా? కోఁకతో మోతుగుండ శ్రీ ముని జేరరమ్ము॥ వాయు॥

వ. అని యడుగుడు,

తో: కాంచితి సీతను; భ్రమించితి వనము; భాషించితి రావణుతో మించితి లంక దహించితి నిట కరు దెంచితి రాముని జూడ॥ రా॥

వ. అని యాదటుఁ గలసి రామదర్శనార్థముఁ జనువాఁ యుత్సాహంబుతోఁ గదిలిపోయి కొండొక దూరంబుననున్న సుగ్రీ మధువనంబునకుఁ జేరిన నప్పుడు,

తో: ఆఁకలిదప్పులు నడగ ఫలంబులు నారగించి తేనియ జేకొని పానము జేతుము సెల విచ్చి నని యువ్వనచరులు॥ రా॥

క. అంగద హనుమంతుల నడు
గంగావారియ్యకొంచుచుఁ గానిమ్మనుడుఁ
బొంగుచు వనమున వానర
పుంగవు లటుచొచ్చి కొల్లపుచ్చిరి కడిమిన్.

వ. ఇట్లు ఫలంబులు తిని తేనెలు దాగివి కొమ్మలువిఱచి కులమునింగి యిచ్ఛావిహారంబుగ వానరులు వర్తింప వనపాలుఁడగు ముఖుండు కోపోద్దీపితుండయి,

తో. ఎవ్వరియాజ్ఞను నివ్వనవాటిక-నిపుడు జొచ్చితిరి మీ కొవ్వుసెడఁగ నేఁ గొట్టిన నడ్డం బెవ్వ రనుచు బలుమారు॥ రా

వ. వారిని మర్దించిన, వారు పోయి మనవిచేయ, హనుమ దాడులు దధిముఖుని గుండె లవియునట్లు నులిమిన, భయపడి వ వాపోవుచు సుగ్రీవునిఁ జేరి నమస్కరించి,

ఫీల్ రాగము: ఆదితాళము.

కపికులనాథా! కపికులనాథా! కృప జూడుము నను గపికుల నాథా॥ కపి॥ అంగదుండును హనుమంతుండును పొంగుచు గొల్ల పుచ్చిరివనము॥ కపి॥ వద్దని నేను వారినినాగ, గ్రుద్దిరినన్ను గ్రుడ్లెల్ల గాను॥ కపి॥ శ్రీమోక్షగుండ ధామునియాన నే మీకు దెలుప నే తెంచినాను॥ కపి॥

వ. అనిన, నతండు మహానందభరితుండయి శ్రీరామునిడగ్గఱి,

స్రగ్విణి: జానకిన్ గాంచియున్ సంతసం బందుచున్। వానరుల్ గ్రమ్మఱన్ వచ్చునట్లున్నదా!। కానిచో నేళ్లికాకాననం బందునెం। తేని వర్తింతురే ధీరులై దేవరా!

వ. సీతజాడ దొరకకుండిన దీనులై వత్తురు గాని ధీరులై వత్తురా! మధువనం బంతయు నిర్మూలంబు చేయుదురా! దాశరథీ! సత్కృపాశరధీ! యనిన రాముం డట్లైన వారినిఁ ద్వరగాఁ బిలుపింపు మనుడు, దధిముఖునిగాంచి సుగ్రీవుం డిట్లనియె:

తో. రామునికార్యధురంధరులై చని శ్రమపడి వచ్చిరి కాన!। నే మన గూడదు. ఇక జని వారల నిటకు దోడి తెమ్మనిరి॥ రామ॥

వ. అతివేగంబునం దధిముఖుం డరిగి హనుమదాదులకు మ్రొక్కి సుగ్రీవునాజ్ఞ దెలుప నందఱుఁ గదలి మహానందంబున బోయి సుగ్రీవ లక్ష్మణయుతంబుగ నున్న శ్రీరామప్రభువునకు సాష్టాంగనమస్కారముచేసి వారియనుమతంబున నందఱు నాసీనులైరి. అప్పుడు రాఘవుండు వారలం గని,

క. మీరేగినకార్యము నెఱ
వేరినదా! యనుచు రామవిభు డడుగుటయున్
ఊరకయుండిరి యందఱు;
మారుతి యిట్లనుచుఁ బలికె మనమలరంగన్:

కేదార: ఏకతాళము.

కాంచి వచ్చితిఁ గనులారా॥ గాంచి॥ మించి సంపాతి గించి పాప వార్ధి లంఘించి, లంకశోధించివివరించి భావించి సేవి కాంచి॥ భూరిమలినాంబరధారన్ మోటుగుండవిహారున్ బొగడేటి శరీరన్ సువిచారన్ గతధీరన్ శ్రీమీఱన్॥ గాంచి।

వ. అని విన్నవించిన శ్రీరామమూర్తి యాదరంబునఁ 7 యిట్లనియె:

తో: ఎటువలె బోయితి! వెటుల గంటివి! యెటువలె భాఁ తివి!। కుటిలాలక నీకెఱిఁగించిన ముచ్చటలు దెల్పు హితమతివి॥ ర

వ. అని యడిగిన నాంజనేయమూర్తి యిట్లనియె:

గీ. స్వామి, మీయాజ్ఞ దలఁదాల్చి జనినమేము
ఘనుఁడు సంపాతి తెలుప మార్గంబుదెలిసి
వరుస నూ రామడలుగల వార్ధి నీదు
దయను వనచరు లరయఁగ దాఁటినాఁడ.

వ. ఇటుల దాఁటి రాత్రికాలంబున లంకఁ బ్రవేశించి ర కుంభ కర్ణాదియోధుల గృహంబులెల్ల నరసి మీదేవిని గానక ం కారామంబులోనికిఁ జని పరిశీలించిన నొకశింశుపావృక్షంబు క్రింద-

తో: దీనాననయై దివ్యముగా రామ! ధ్యానం బొనరించుచ దానవకాంతలు దనజుట్టును జలమూని నిలువ నొప్పుచును॥ రామ

వ. ఉండగాఁ గాంచి సీతగా నెఱింగి తదీయవృక్షంబ సూక్ష్మరూపంబున నిలిచి తలివేచి,

తో: తమకథ యాద్యంతము నుడివిన విని, ప్రమదంబున జేరి। క్రమమున నాతయు గర్ణానందముగా వచింపు మన జేరి॥ ర

వ. మీకును మాకును గలిగిన సాంగత్యవివరంబును మీవ బంపఁబడి నేఁ జనుటయు లోఁచుగా సర్వంబుఁ దెలిపి తము ముద్దు గర మిచ్చిన,

క. కనులను బలుమఱు నద్దుచుఁ
దనతలమానికము నిచ్చి తగఁ బొమ్మనుచుౕ
నను బంపించెను మీతో
ననుమనె నొకకొన్నిమాట లాశ్రితవరదా!

జంఝూటి: అటతాళము.

పదినెల లాయెను బతిబాసి యనెను; మదిలోన నిక దనను మఱవ వద్దనెను॥ పది॥ రెండు నెలలకు రాకుండిన నికను ఖండించు సీదశగళు డని యనెను॥ పది॥ క్రూరులపాల్ చేసి యూరకుండినను వీరధర్మముగాదు వినిపింపు మనెను॥ పది॥ రాక్షసులను జంపి రక్షింపు మనెను; మోక్షగుండేశ్వర, మ్రొక్కితినననెను॥ పది॥

తో: కడువడితో నను గాకము జీరినఁ గర మలిగెనుగద మునుపు। ఎడబాపెను నను నీరక్కసుపై నేల గినియ వని తెలుపు ॥రా॥ ఆలక్ష్మణుతో నను మనియెను బర్ణ శాలచెంతఁ దా ననిన। బాలవాక్యములు భావింపక దనుఁ బాలింపగ వేగమున॥ రామ॥

వ. అన్నతోఁ గలిసి వచ్చి పుత్రుమిత్రాదులతోఁ గూడ దశకంఠుని నలిమి తనచెఱబాపు మన్నది. సుగ్రీవునితో దన కష్టంబు దెలిపి చాల యడిగితి నని చెప్పుమన్నది. యంత నామెచే దీవన లంది సెలవుఁ బొంది,

క. నే వచ్చి పోవుసంగతి
రావణునకుఁ దెలుపఁ గోరి రయమున వనముౕ
వేవేగమె పెకలించియు
దేవారుల గొందఱను వధించితి నలుకౕ.

వ. అంత రావణుం డింద్రజిత్తుచేత నన్నుఁబట్టి తెప్పించి యడిగిన నాసంగతి యంతయు స్పష్టముగఁ జెప్పిన విని యలిగి నావాలంబునకు నూనెగుడ్డలు జుట్టించి కాలిపించిన వాలంబుఁబెంచి లంకాపుర మ్మంతయుఁ గాల్చివేసి సముద్రములో ముంచి తోక చల్లార్చుకొని,

తో: వారిధి దాఁటియు వానరులను గూడివచ్చితి మీసన్నిధికి। వారక యిదియే వార్త యనుచు నానవాలిచ్చిన గొని యులికి॥ రామ॥

వ. సుగ్రీవునిఁ గని రామచంద్రుం డిట్లనియె:

కాంభోజి: అటతాళము.

ఈమానికమ్మునే నెటులను వీక్షింతు? నేమిచేయుదు భానుజా! కామించి మాపెండ్లి కాలంబునందు మామామకూతున కిచ్చె మంగళప్రదముగ॥ నీమానికము॥ అప్పటినుండి తనకొప్పులో ధరియించె; నిప్పటి కిటుబంపెను! యెప్పుడో మోతుకుండేశుడ నా నే నాయొప్పుల కుప్పను దప్పకగాంతునో!॥ ఈమానికమ్ము॥

వ. అని వగచుచుండ,

క. వగవ బనిలేదు రాఘవ
మిగిలినకార్యమున కింక మేకొనియనిలోఁ
బగతురను జంపి చెఱవా
పగ దగు మీదేవికదియ ప్రకృతంబగుటన్.

వ. అని సుగ్రీవుండు దెలిపిన దుఃఖంబు విడిచి ధైర్యంబుఁ బూని యాంజనేయుని గాఢాలింగనంబు జేసికొని,

తో: శతయోజనవిస్తారం బగునాసాగర మెటు దాటితివి?। అతిధైర్యంబున నాలంకాపుర మరసి యెటుల వచ్చితివి॥ రా॥

వ. అనిన హనుమంతుండు—

గీ. శాఖపైనుండి మఱియొక శాఖపయికి
నెగురుశాఖామృగంబుల కెంతశక్తి!
తలప నిరుమారు లాసముద్రంబుదాఁటి
వచ్చుటెల్లను నీప్రభావంబుగాదె!

వ. అనిన రాముండు—

తో: అంతమంది యోధానుయోధులా యసురులు గనుగొన హెచ్చు। చింతింపక గాల్చిచివి లంక యిది యెంతధైర్య మనవచ్చు॥ రా॥

వ. అనిన దానికి నాంజనేయుండు—

తో: జానకి నిశ్వాసంబున నీకోపానలమున నాలంక । కానగ ముందే కాలిపోయె; నేఁ గాల్ప గలనె యకలంక॥ రామ॥

వ. అను వాక్యంబులకు శ్రీరాముండు పరమానంద భరితాంతఃకరణుండై,

గీ. ఎంత కార్యంబు జేసితి విద్ధచరిత!
పరమబంధుఁడ వగుదువు పరఁగ మాకు!
నరయ మత్ప్రద మిచ్చెద! నంతకంటె
నన్య మేమున్నదయ్య నీ కనుచుఁ బలికె.

వ. అంత హనుమంతుండు నయ వినయ భయంబులుఁ దోఁపఁ శ్రీరామచంద్రునకు సాష్టాంగనమస్కారంబు లొనరించి యంజలిబద్ధుండై యనుచున్నాఁడు—

శహన: ఆదితాళము.

రామా భానువంశజలనిధిసోమ! శుభామలకామా ॥ రా॥ హైమవతీజపితదివ్యనామ! నుతామరక్షేమదా! ॥ రా॥ నేమది దెలియగ నేరక దనుజవిరామ, యొక్క యపరాధ మొనర్చితి॥ రామా॥ జనకజ నీ కిమ్మని యిచ్చిన పావనముద్రిక యొకమునితా గైకొన॥ రా॥ అమ్మని యెవ్వరో! క్రిమ్మటియియ్యక పొమ్మని బంపెను బొసగ మోక్షపుర॥ రా॥

వ. అని పలికిన వాక్యంబులు విని రాఘవుండు నవ్వుచునిట్లనియె,

తో: నే నేముని నై నిలిచితి నక్కడ నీగర్వం బుడుపఁగను వానరవర, యెవ్వరిపనిగా దది; మానుము సంశయ మికను॥ రా॥ ఇదిగో జానకి, యిచ్చిన యుంగర మిపుడు వేలిల దాల్చితిని, ముదమున గనుమన ముద్రిక గనుగొని మదిలో గర్వము మాని॥ రామ॥

వ. శ్రీరాముండు సాక్షాన్నారాయణుం డని యాత్మ నెంచి హనుమంతుం డిట్లని పొగడుచున్నాడు:

కీరవాణి : రూపకము.

తపనకులజ! దాశరథీ యపరాధిని గాపాడు॥ తపన॥ అపరిమితానుపమ వచోనిపుణ దీనపాలక॥ తపన॥ నిగమజాలమైనను నీ నిజము దెలియదనుచు విబుధు లగుణునిగా దలపోసి యఖిలమునను గాంతురు నే నగచకుండ మూఢుండ దెలియగ నేర్తునె! మోటుగుండనగరనిలయ నారాయణనామశర్మవినుత రామ॥ తపన కులజ॥

వ. అని యనేక విధంబులం బొగడిన శ్రీరామచంద్రమహాప్రభుడానందవార్ధి నోలలాడి హనుమంతునియందు పరిపూర్ణ వాత్సల్యనుంచె.

ఆశ్వాసాంతము: తోడి.

అని తాళ్ళూరి నారాయణకవి రామాయణమును హరికథను। ఘనముగం జెప్పెను గద యిది సుందరకాండము చిలుకును సుధను॥ రా॥ ఇది వినువారల కిహసౌఖ్యంబులు గొదవ లేక చేకురును। ముద మున దుదకును ముక్తి లభించును మోటుగుండహరికృపను॥ రామా॥ రామా॥

క. నా చేతనైనకొలందిని
జూచి రచించితిని దీని సుజనులు నెఱసుల్
దోంచినయెడ దిద్దు రని
నాచిత్తములోన నమ్మినా నన యంబున్.

మోటుగుండరామాయణహరికథ యందు సుందరకాండము

సంపూర్ణము.

శ్రీ రామచంద్ర గురు పరబ్రహ్మణేనమః
అవిఘ్నమస్తు.

మోక్షగుండరామాయణము

హరికథ.

యుద్ధకాండము.

రామమూర్తియటుల న
ారకృపారసము చిలుకఁ బలికినపలుకుల్
యుండై వాయుకుఁ
మారుఁడు వొగడంగఁ దొడగె మన మలరంగన్.

తోడి: రూపకము.

ారి కోరి భజియింతు సారసాక్ష! సేవింతు! మారకోటిమంగళ
ర! తారహార! మేరుధీర!॥శౌరికోరి॥ మోక్షగుండఖేల! పృథు
ము చేల! ప్రతిపక్షమదవిఫాల! నిటలాక్షవినుతశీల! గుణజాలా!
ా! బుధరక్షక! నారాయణకవిపక్ష! వరకటాక్ష! సమదరాక్షస
క్షశిక్షదీక్ష మోక్షదక్ష ॥శౌరి॥

ని కొనియాడిన రాముఁడు
ననమున నలరారి యపుడు మారుతి వినఁగా
ాఁజూని గనుఁగొని పలికెను
నఘా యిఁకఁజేయనలయునది యెటు లొకో!

వారిధి మన మెటువలెను దాటుదుము! క్రూరరాక్ష
ారి నెటుల జంపుదుమో! మన మెటు భూసుత గం
॥ శౌరా॥

తో: తారకలను సికతంబును వర్షపుధారలనైన గణింపఁ
గాని కపివీరులసేనల దీటనుమా లెక్కింప॥ రామ॥

క. పదులును నూర్లును వేలును
బదివేలును లక్ష కోటి పదికోటులు న
ర్బుదములు న్యర్బుదములుగా
గొదువలు లేకుండ వెడలెఁ గోతుల గుంపుల్.

తో: చెట్లులనుండియు గుట్టలనుండియుగట్లులనుండియుఁ
పుట్టబగలి నట్లట్టహాసమునఁ బొదలుచుఁ జేరెను బ్రబలి॥ రామ॥

వ. ఇట్లు వానరసేనలు నేల నింగియు దిశలను బట్ట
నసంఖ్యాకంబుగాఁ గిచకిచధ్వనులచే దిగంతరాళంబు భేదిల్లఁజే
వచ్చిన, సంతసించి యుద్ధయాత్రకు సాగఁ దోలు మని సేలున
పించి, రాముండు హనుమంతుని, లక్ష్మణుం డంగదుని నెక్కి
వుండు దోడరాఁ, బ్రవాహం బుప్పొంగి పాటినట్లు గతిపయ ప్ర
ణంబుల వచ్చి సముద్రతీరం బగు మహేంద్రాద్రికిఁ జేరి రాముఁ
చున్నాఁడు:

కళ్యాణి:రూపకతాళము.

వనధి దాటి లంకఁ జేర వశమె మనకును! హనుమంతుం
బోయెనో! మనమున కాశ్చర్యం బగు॥ వనధి॥ నింగి ముట్టి
తరంగంబులు నురుగులు రంగుగ వెంబడి వెంబడిఁ బొంగుచు నేతె
॥వనధి॥ భీకర మకరములు, జలుచర గురుమీనములు ప్రాకటముగ
డపుడు పైకిని బొడగట్టి మునుగు॥ వనధి॥ ఎంతదూర మరయ
కంతులేదు తెలియ! సంతతమును మోతుగుండకాంతుఁడ
యుండిన॥ వనధి॥

వ. అని శ్రీరాముండు డోలాయమానమానసుం డగు
లక్ష్మణుండు——

క. శ్రీరామ, నీను సేవా
పారీణులె దాఁటుదుంద్రు భవసాగరమున్;
ఊరక బలికెదుగా కీ
వారధి యన నెంత నీకు వశముగు టరుదే!

వ. అని పలుకుచుండ నింతలో సూర్యాస్తమయమైన సైన్యం బులెల్ల నియామకస్థలంబుల విడిసిరి. రామ లక్ష్మణ సుగ్రీవులు గాలోచిత కృత్యంబులు దీర్చి యొక్కచో శయనించి జానకిని దలంచుకొని, రాముఁడు——

తోడిరాగము: అటతాళము.

ఎన్నఁడు గాంతునో నిన్నిఁక జానకి! కన్నులకు బాడగట్టును వక్కట!॥ యె॥ ఒంటిగ నుండఁగ నోపనినీ కిటువంటి విపద్దశ వచ్చెనె భామిని॥! యె॥ బాపురె! మనలను బాపినకూరుని నాపగ దీఁకగ రూపడగింపనె!॥ నె॥ మోక్షగుండపు రాధ్యక్షుఁడనయ్యును రాక్షసమాయకు భ్రమపడిపోయితి॥ నెన్నఁడు॥

వ. ఇటుల విలపించుచున్న రామచంద్రున కుపచరించుచు లక్ష్మణ సుగ్రీవు లిటు లనుచున్నారు.

శా. నిత్యానందమయుండ వై తనరు నీనేర్పుల్ విమర్శింపఁగా
సత్యాధీశునకైన దీఱ దనుచో, సర్వేశ, మే మెంత! నీ
వత్యంతంబును దుఃఖ మొందెదవు జాయాభ్రాంతి లీలార్థమె?
శుత్ర్యంతంబున వెల్గు నీచెయువులున్ జోద్యంబు లో నీశ్వరా!

వ. లోకవిడంబనార్థము అవతరించినాఁడవు గాన, లోకానుగుణముగ నటించుచున్నాఁడవు. నిదురింపు మన్నా రని పలికి యందఱు నిదురించిరి. అంతనుదయం బయిన నిక్కడ లంకలో రావణాసురుండు గొలువుకూటంబు జేరి మంత్రుల నందఱ రావించి యిట్లనుచున్నాఁడుః

గీ. మంత్రులార, వినుఁడు మర్కటం బొక్కటి
లంకిణిని జయించి, లంకఁ జొచ్చి,

వనము బెటికి వైచి, వైదేహి బొడగాంచి,
పురముఁ గాల్చి దనుజవరులఁ ద్రుంచె;
తో: మనచే జిక్కియు నుతి నొచకుఁడై వనధి దాటి వేగను
జనియె: రామలక్ష్మణులఁ గపుల జయ్యనఁ దేఁటఁగ మోదమున ॥౮

వ చనుదెంచి సముద్రతీరంబున విడిసినట్లు చారులవలన వింటి నెటులనైన రాముండు వారధి దాటి రాకమానఁడు. దీని కేది సముపాయంబు యోజించి తెలుపుఁ డని పలికిన మంత్రు లుద్దండంబు బొబ్బలిడుచు నిటు లనుచున్నారు.

కేదార: ఆదితాళము.

ఏల యిట్టులడలుచుండెదవు రాక్షసరాజ! ॥ యేల॥ చాల దిక్పాలుర నవలీల గెలిచి నట్టిబలశాలివి శాత్రవగణానకీలివి నీవు! బే రీతిబలుక కింకఁజాలు మనుష్యు బంపిన నీవేళఁబోయి పగతుర గీలాభీ మొనరింతుము॥ యేల॥ ఖండితముగను మోతుగుండ శ్రీకోదండపా దండఁజేరి దండికోతిపిండుతో గూడఁ జెండి పంచుకొని మేమువం కడుపునిండ దిని, నిండువేడ్కతోడ నత్తు ముంతుము నీ డెందమునే నేల॥

వ. అని మంత్రులు పలుకు నంతలో నింద్రజిత్తు ప్రహస్త శ మాయ మహాకాయ అతికాయ మకరాక్ష యూపాక్ష విరూపాక్ష ధు మ్రాక్ష శోణితాక్ష ఖడ్గరోమ వృశ్చికరోమ సర్పరోమ కంపనఅకంప కుంభ నికుంభ మహోదర అగ్ని కోపన దుర్ముఖ దేవాంతక విద్యు హ్వాదిరాక్షసవీరు లప్రయబలశౌర్యధైర్యంబు లవార్యంబు లగుచుం సింహనాదభుజాస్ఫాలనంబులు చేయుచు రావణబ్రహ్మ కనుచున్నార

చేహాగ 1 ఆదితాళము.

ఇక మానుము మానుము నీ పిచింత! యీమానవులు వానర లన నెంత! మనము చూచి చూడకుండ విడువ నాఁడు వాఁడు లేచి

తప్పించుక పోయినాడు! మే మేచి వెంబడిఁ బడినేఁడు వారిపీచ మడం చివచ్ఛేదము చూడు॥ మిక॥ పటుశౌర్యవిక్రమధారు లనుచు,నని వార్య శస్త్రాస్త్రనిపుణు లనుచు, గన కాహార్యసమధైర్యపరు లనుచు, నసుర వర్య, మా ప్రతాపములు గనుము॥ నింక॥ పెద్దకొండలు బిండిచేయుదుము! ఆఖండలాదుల దోలెదము! కపితండముల నుగ్గుజేయుదుము! మోక్షగుండహారిని బట్టి కూల్చెదము॥ ఇకమా॥

వ. ఇంతలోఁ గుంభకర్ణుం డాదినంబున నిద్ర లేచియుండి యన్న దర్శనంబునకు విభీషణయుతంబుగా వచ్చిన. గారవించి వారికి దగిన పీఠంబుల నివసింప ననుజ్ఞయిచ్చి, రావణుండు కుంభకర్ణున కిట్లనియె:

క. తమ్ముఁడ, నీ వెఱుఁగవు; చి
త్ర మ్మగు నొకవార్త గలదు; రాము డనంగా
నిమ్మహిఁ గల డొకభూపతి
సమ్మదమున వానిభార్య జానకి యనఁ గన్.

వ. దండకావనంబున వా రిద్దఱుండఁగా నతని నేమఱఁజేసి యా సీతను దెచ్చి, కూడ యత్నించుచున్న నొప్పనందున రాక్షస స్త్రీలఁ గావలిపెట్టి,

తో: మనయశోకవనమున నుంచిన,రాముని ప్రేరణమున మొన్న। వనచరుఁ డొకడు వచ్చి చూచి పురమును దహించి తాజన్న॥ రా॥

వ. వాఁడు జాడఁ జూపింపగా ననేకవానరులఁ గూడి రామలక్ష్మణులు వచ్చి సముద్రంబున కవ్వల విడిసి యున్నారు. దీనికేది యోజన యున, నవ్వి కుంభకర్ణుండు—

జంఝూటి: అటతాళము.

రఘురాముని సామాన్యనరు డని రావణా యనకు ఓ రావణా యనకు! నిర్లక్ష్యముగ గనకు॥ రఘురాముని॥ గోపించఁడే యతడా యె; లక్ష్మిసుందరియే సీతా శ్రీసుందరియే సీతా వరసుగుణవిఖ్యాతా॥ రఘు

రాముని॥ ఆఘనునిసతి జెఱబట్టుటచే రాక్షసులు చెడి రనుకో! రాక్షసులు చెడి రనుకో! ధరమనుటలే దనుకో॥ రఘు॥ శ్రీమోక్షగుండ ష్ట రీశ్వరునితోఁ గతు యేటికి! బ్రతికతు యేటికి! సరిగాను మాటికి॥ రఘు రాముని॥

వ. అని కుంభకర్ణుం డనునంతలో మహాపార్శ్వుం డను రాక్షసుండు రావణునితో నిటు లనుచున్నాఁడు:

క. సీతను గూడుటకై నీ
వీతీరున భీతినొంద నేలా! బలిమిన్
బ్రీతిగఁ బట్టి రమించిన
నాతెఱవ మ తేమిచేయు నయ్యా! యనఁగన్.

వ. అమ్మాటకు మనంబున నానందంబునొంది మహాపార్శ్వునిఁ జూచి యించుకంత దీనత్వంబుదోఁత రావణుఁ డిట్లనుచున్నాఁడు.

జంఝూటి: అటతాళము.

వినరా మహాపార్శ్వ, విశదముగాను! మును బ్రహ్మసభ కేను బోవు చుండగను॥ వి॥ పుంజికస్థల యను పువ్వుబోణిని రంజింప బలిమిమై రమి యించితిని॥ వినర॥ అది విని మోక్షగుండాగ్రీశసుతుడు నెదలోఁ గినిసి శపియించె నాయజుఁడు॥ విన॥

వ. ఇది మొదలగు మది నొప్పని మదవతుల గదిమి మదనక దనంబునఁ బొదలించితి వేని నీ పదితలలు పదిపదులతునియలై పుడమిం బడుగాక యని వనజభవుండు శపించె గాన, మునుపటివలె విచ్చలవిడి మచ్చకంటుల జోలికి బోజాలరా! యనునంతలో సుగుణ భూషణుండగు విభీషణుండు మృదుభాషణంబుల నన్నకు సభిముఖుండై యిట్లనుచున్నాఁడు.

హిందూస్థాని తోడి: అటతాళము.

అన్న! నే నొనరించు విన్నప మాదరింపుము రావణా! తిన్నఁగా నీమంత్రివర్యులుఁ దెలుప నేరరు రావణా!॥ అన్న॥ సీతను దెచ్చుట

నాశనహేతు వనుకో రావణా! నీతిమాలి జరించుటే కడుపాతకంబగు రావణా!॥ అన్న॥ రాక్షసులను నమ్మి మది గర్వంబు నొందకు రావణా! మోక్షగుండాధీశు నెదిరి పోరాహరింతురె! రావణా!॥ యన్న॥

వ. అని నుడువు విభీషణుని దూషణ వాక్యంబులకు రోషించి భీషణంబుగా నవలోకించి యశనిపాతసదృశంబు లగు పరుషవాక్యులతో నింద్రజిత్తు గద్దించి కొలువుకూటంబు దద్దరిల్లునట్టుగా నిట్లనియె:

అఠాణ: ఆదితాళము.

నన్నుఁ జేలగ గంటివా! నన్ను - గన్నతండ్రిని యంటివా! నీవు ॥నన్ను॥ పిన్నబ్బ యని యూరకున్నను గాని లేకున్న నోరుతునే నీ వన్న మాటలకు॥ న॥ గిరి జగడము జేయఁ గోరి యే తెంచి సభవారిముందర యేమో దూరి తెలిపేవు నీవు॥ నన్ను॥ భీమబలమున సుత్రామాదులను గెలిచి యీమహి నింద్రజిత్తు నామము దాల్చినట్టి॥ నన్ను॥ మోక్షగుండేశ్వరుని పక్షముగాను నిలిచి రాక్షసవీరుల నుపేక్షగా నాడెదవు॥ నన్ను॥

తో: వంచుదు నాదిక్పాలకులను! దొర్లించుదునా కులగిరుల! దంచుదునా దిగ్గంతుల బట్టి కలంచుదునా యంబుధుల ॥ రా॥ కొట్టుదునా యడుకోటులురాలఁగ! మట్టుదునా యురగులను! బట్టుదునా శశిభాను బింబముల ! నెట్టుదునా ప్రమథులను॥ రా॥

వ. ఏ రందఱు వినఁగ నాముందర రఘునందనుని వందిబృందంబులచదంబున నభినందించెదవుఁ : తొందరపడకు. కపి సందోహంబులఁ జిందరవందరఁ జేసి యమ్మనుజుల ద్రుంచి మాతండ్రిడెందంబు నానందంబు నొందింపకున్న నే నింద్రజిత్తునా ! విభీషణా ! అపృచ్ఛసంభాషణా ! యనిన పలుకులు ములుకులవలెఁ జెవిసోకిన నులికిపడి కనుకొలకులు గెంపులొలుక నలుకతో విభీషణుండు—

కళ్యాణి: అటతాళము.

రణభీషణుఁడైనరాముని విక్రమ మణుమాత్రమును నెఱుఁగ కాఁడెద విటుల; ననిమిషేంద్రు జయించునటుగాదు దహనాంతకాసుర వనప పవనుల గెల్చినటుగాదు! ధనదేశులను బైకొని సదా బెదరించినటుగాదు! నీకెఱుకలేదు! దనుజులను బొలియింపఁగా నావనజనాభుడు రఘుకులంబున జననమొందెను రాముఁడనఁగా; మనుజమాత్రునిగా దలంతువా!॥ రణ॥ పుడమి నా రావణుకడుపు జెడ బుట్టితివి! కొడుకవు గా వీవు! కులనాశకుడవు! చెడుగుపనులకుఁ జెడ్డవయినావు! నీకూతలకు లోబడను దశకంధరుఁడు జెడిపోవు! శ్రీ మోక్షగుండ యొడయుఁ డెక్కువ యనుకొనఁగలేవు! మీకిక జావు తడవుజరుగదు! గపులగూడియు వెడలి రాముఁడు లంక జొచ్చియు గడియలోపల మృత్యువాతను బడగజేయక యూరకుండడు॥ రణ॥

వ. ఇట్లు పలుకుచున్నంత రావణుండు నితాంత కుపితస్వాంతుండయి దిగంతంబులు ఘూర్ణిల్ల నిట్లనియె:

క. మానవులను వానరులను
బూనికతోఁ బెద్దజేసి పొగడెద విచటన్!
మానవభోజను లగుసీ
దానవులను సరకుగొనవు తగునా నీకున్!

ఉ. రాముఁడు దైవ మంచును దిరంబుగఁ బల్కెదు! దైవమైన దా
భూమిజఁ గూడి కానలకుఁ బోకువచ్చునె! నేను వేగమే
ధీమతి నేగి సీతగొనితే నెదిరించి జయింప కుండునే!
నీమదిఁ గానలేక మము నిందగొనర్తువుగా విభీషణా!

తో: దాక్షిణ్యంబున దమ్ముఁడవని యీతప్పును గాచితిగాని, కత్తిగట్టి పరపక్షము లాడిన శిక్షింతును దయ నూని ॥రావ॥

వ. అనిన విభీషణుండు—

తో: ఈరాక్షసకుల మెందుకు జెఱుతువు ? ఏలనీవు జెడియెదవు ? శ్రీరామునకును సీత నిచ్చి రక్షింపు మనుము బ్రతికెదవు॥ రా॥

ఫరజురాగము: ఆదితాళము.

రామాయణి ని మ్మాల రామునకు సిరిక॥ రామా॥ నా మాటలు వినినను బ్రతికెదవు ! నీ మతమును మానిన మేలు సుమి॥ రామా॥ రాముడు నీదు శిరంబులు వడిగా భూమిని గూల్చక ముందుగను నీవు ॥ రామా॥ తరుచరు లంబుధి దాటి వచ్చి యీపురమును జెఱుపక ముందుగను నీవు॥ రామా॥ పుడమి మోక్షగుండ, యొడయునితమ్ముని కడుకోపాగ్నులు వెడలక ముందే ॥రామా॥

వ. ఇట్లు నొక్కి చెప్పిన రాక్షసరాజు కోపోద్దీపితుండై దిక్తటంబు లటునిటుఁ జలింపఁ, బెటబెటఁ బండ్లుదీటుచుఁ గుంభినీ తలం బద్రువఁ, గుంభీంద్రుండు మ్రొగ్గ నంభోనిధు లింకఁ, గుంభినీధరంబులు సెదర విజృంభించి యిది యొకవిలయకాలంబో ! యని సభాసదులు భయభ్రాంతస్వాంతు లగుచుండ దిగ్గన గద్దియడిగ్గ నుఱికి వేగంబ కరవాలంబు జళిపించుచు భీషణంబుగా విభీషణుమ్రేయఁ బోయి, మాని, వక్షస్థలంబు పయి నొక్కతన్ను దన్నిన వజ్రనిహతం బగు గిరింబోలె నేలంబడిలేచిన తమ్మునిఁ జూచి.

ఫీల్: ఆదితాళము.

పోరా! పోరా! యిక లేచి పోరా! చాలును పోరా! ఛీ యటు ॥పోరా॥ పోరా! యిక మాపురిలో నుండక, పోరుమాని కాపురము లేచి ॥పో॥ పట్టుగ రాముడు జుట్టమైన నీపట్టున జని మొఱవెట్టుకొనగ లేచి ॥పో॥ తమ్ముడ వని నిను నమ్మ దగదు చిత్తమ్మున దెలిసితి! దాయాదివి లేచి॥ పోరా॥ మోక్షగుండకమలాక్షుని నిన్నును శిక్షింపక నేనీక్షితి విడువను॥ పోరా॥

వ. అని ఖండితముగాఁ బలికినవిభీషణుండు రోషించియనలుం
నలుడు, హరుఁడు, సంపాతి యనునలుగురు సచివులతోడఁ బ్రయ
ణాంబయి కాకుత్స్థుని కొలువునకుఁ జనుఁ వాఁడయి,

తో: నీకు హితమ్మును నే నెఱిగించినఁ గైకొనవైతివి నేఁడు
తాకి వచ్చినంతటనైనను జిత్తమున దలంతువునాడు॥ రాము॥ ఇదివర
నిను విడువ దలచి నే నేమో నిలిచితి గాని। యిదిగో పోమె
నినకులేశు సేవించుటకయి మది బూని॥ రాము॥

వ అని తత్క్షణంబు లేచి తను తల్లి మందిరంబునకుఁ జ
నమస్కరించి యిట్లనుచున్నాఁడు:

క. అమ్మా రామునితో స
ఖ్యమ్మున మను మనుచుఁ బఙ్క్తికంఠునితో నే
నెమ్మది బోధించినఁగో
పమ్మున నాయెడదఁ దన్ని పరిభవపఱిచెన్!

వ. ఈసురాత్మునిఁ గనుచు నే నిం దుండజాల కరుణాశరధి
యగు దాశరథినుఖుఁగుఁ జేరెద. సెల విమ్మ మాతా! త్రైలోక్య
విఖ్యాతా! యనిన గైకసి చింతాక్రాంతయయి కొంతవడికి వివేకంబు
నొంది యిట్లనియె:

ఖ్యాండుస్వరము: ఆదితాళము.

పోయిరా విభీషణా! యికఁ బొమ్ము సుగుణభూషణా! హాయిగ
శ్రీరామభద్రుని కృపను దీర్ఘాయురారోగ్య మహైశ్వర్యములు గల్గు
॥పో॥ నిన్ను జేరదీయును; శరణన్నవారి గాచును; మున్ను నీతండ్రిచే
విన్నా: నయోధ్యలో వెన్నుడు రాముఁడై వెలయు నటంచును
॥ బోయిరా॥ మోతుగుండవాసుఁడై మునిముఖ్యహృదయ భాసుడై
రాక్షసులను గూల్చి, రావణు వధియించి, యీక్షితి లంక నిన్నేలించు
నిజముగ॥ బోయి॥

వ. ఇట్లు దీవించి పంపిన నామె సెలవుగైకొని, మంత్రులు దానును బ్రయాణంబయి,

తో: రావణదనుజుని ప్రాణపంచకం బీవిధి జను నన్నటులు। వేవేగంబున నెగిరి వియత్తలవీధిని బోయిరి యటుల॥ రామ॥

క. అంబుధిని దాటి వారలు
నంబరపదమునను రాఁగ, నది గనిగపిసై
న్యంబులు భానుజునకు దెలు
పం బరికించియును రాము భద్రున కనియెన్.

కమాచ్: ఆదితాళము.

వచ్చేవారెవ్వరో! పరికింపుము రామ!॥ వచ్చే॥ హెచ్చుగను జెచ్చెరను నిచ్చటికి విచ్చలవిడిగా ముచ్చట లాడుచు॥ వచ్చే॥ దనుజ పతి యనుమతిచే మనపయికిఁ జనుదెంచు నరాశనవరులేనో!॥ వచ్చే॥ మోక్షగుండాధ్యక్ష, మము నీక్షణమే దీక్షతో బంపిన శిక్షయొన ర్తుము॥ వచ్చే॥

వ. ఇట్లు వీ రాలోచించుచుండ దివినుండి విభీషణుండు—

తో: రావణు ననుజుండ దావకభక్తుండ నేవిభీషణాఖ్యుండను। దేవరవారికి దేవి నియ్యుమని తెలిపిన విననని దాను॥ రామ॥

గీ. నన్ను నుగ్రదృష్టి గన్నననారసి
తన్నుఁ గొలువులోన దానవేశు!
డంత నతని విడిచి యాప్తమంత్రులఁ గూడి
వచ్చినాఁడ నీదు ప్రాపుఁగోరి.

కేదార: రూపకతాళము.

దేవ దేవ! సేవకుండఁ గావు మింక నన్ను! గరుణాకర నీవు దప్పరక్షకులు లే రిక; భావములో భావింపకుమా వేఱుగ॥ దేవ॥అక్ష యనారాయణదా సాఖ్యమనః కంజవరసదనా! మోక్షగుండవాస! శశివదనా! రాక్షసు డని శిక్షింపకు రక్షింపుము॥ దేవ॥

వ. అని పలికిన వాక్యంబులకు రాముం డాలోచించుచు సుగ్రీవుండు గ్రమ్మఱ నిట్లనియె:

తో: అసురులమాయల కంతులేదు మీ దెసను వ చున్నాడు। పసమీఱగ గాపాడ దగున చంపగ దగునా! ం నపుడు॥ రా॥

క. శరణన్న పగతునయినన్
ఖరకరకుల సంభవులకు గాచుటయ వ్రతం
బరియగు రావణు తమ్ముని
నరయుదు సౌమిత్రి బోలె ననుజప్రేమన్.

వ. అట్లయిన వీఁడు వంచించునని భయపడును వేమ సుగ్రీవా !

తో: క్షణమాత్రంబున జగము సృజింపఁగ బెనుప నడప నొ తనరు కర్తనగు నను జెనకఁగ నెటుదనుజుల కగు రేపి?॥ రా॥

సం. వ. అనుచుండ, నాంజనేయుం డిట్లనియె:

ముఖారి: ఆదితాళము—(వలదచ.) వలె.

తగదు వీనిపై నలుగు శ్రీరామచంద్ర॥ తగదు॥ పగవానిఁ పగ వల; దీతఁడు సుగుణాఢ్యుఁడు ఘనుడు దగునీతిపరుడు॥ తగదు॥ తను జూపిన దోష మనుచు జ్యేష్ఠభ్రాతకు దెలిపె నాడు;విడిపించినా ॥తగదు॥ మనపక్షము నగుమాటలు బోధించు మనుజాశనపతితో వక ధృతితో॥ తగదు॥ మోతుకుండేశ్వర, మోసము రా దిక దీక్ష నభయ మిడుము॥ తగదు॥

వ. అని తెలిపిన హనుమంతుని పలుకుల కలరి జలజా కులుఁడు జలజాప్తనందనున కిట్లనియె:

తో: అభయం బిచ్చెద నావిభీషణుని నరసితోడి తే మ్మనఘా సభయుల నెల్లను సమ్మానించుట ప్రభువులపని షా మ్మనగా॥ రా॥

వ. వల్లె యని సుగ్రీవుండు పంపు కేగిరి విభీషణుని మంత్రి యుక్తంబుగా గొనివచ్చి రామునిం జేర్చి నంతఁ దత్పాదారవిందంబుల శిరంబు మోపి సాగిలిపడి,

బిలహరి: ఆదితాళము.

శరణు దివాకరకులజా! చరణవినిర్జిత వరజలజ! ॥శరణు॥ ఇతరము నే నెఱుగనయ! గతి నీ వనుచును గనినాను॥ శరణు॥ అక్షర, నాకభయ మిడి మోక్షగుండాధిప, బ్రోవు వడి॥ శరణు॥ శ్రీయుత నారాయణదాసా యతహృదయ విహార సదా॥ శర॥

భుజంగప్రయాతము: నమోనంతరూపా! కనచ్చక్రదీపా! నమో వేదపాదాసు నాబానుమోదా! ।నమోలోకనాథా! ఘనజ్ఞానబోధా!॥ నమోభూతరక్షా! సనందాదిపక్షా!

కీర్తన: ఆదితాళము.

నీమయ మంతయు రామా! రామా! యేమిలేదు గద రామా! రామా!॥ నీ॥ సోమసూర్యులును, సురలు దిక్పతులు, భూమిముఖాఖిల భూతచయములు॥ నీ॥ మునులును బుధులు, ద్రిమూర్తులు గ్రహములు, దనుజ- మనుజ- మృగతరు విహగములు॥ నీ॥ నిగమాగమములు నిఖిల విద్యలును నగములు వార్ధులు నదులును నిధులు॥ నీ॥ మోక్షగుండమున సాక్షిగ వెలసిన యక్షర, నారాయణకవివినుతా॥ నీ॥

వ. అని పొగడిన యానందించి శ్రీరామమూర్తి కృపారసం బొలుక నిట్లనియె:

తో: దానవ నీప్రార్థనను మెచ్చితి గాన, నీకుమదిలోను । దేని గోరి నను దాని నిచ్చెదను దెలుపు మనఁగ నతఁ డనెను॥ రా!

క. నీవరరూపము గంటిని
గావున నావంటి శుచియు ఘనుఁడు ను ధన్యుం
డీవిశ్వంబునఁ గలఁడే!
యీవే నీధ్యానమును వివేకము ముక్తిన్.

కాంభోజి: అటతాళము (నిన్నునమ్మి.) వలె.

కోర నేర వేఱు కోరికలు మది; జేరి నీదు సేవ జేయుభ దప్పు॥ గోర॥ ఘోరదు, ర్వారని స్సారసంసారాబ్ధి దాటి మునింగెడు వారి సాంగత్యము॥ గోర॥ నారాయణశర్మాధారా, మోక్షగుండ గార, నీదుకొల్వొకన్న నన్య మేమి॥ కోర॥

వ. అని వేఁడిన రాముండు సంతసించి,

ఉ. నన్నుభజంచుభక్తుల మనంబులనే విహరింతు సీతతో,
నెన్నిక నీకు భక్తునకు నిచ్చితిఁ గోమ్మభయంబు నింక నీ
యన్నను బిల్కుమార్చి నినునాదృతి లంకకు రాజు జేయుదున్!
సన్నుతిఁగన్న భానుకులజన్ముల ఖ్యాతికి వన్నె వెట్టుదున్.

వ. అని తెలిపి హనుమంతుని చేత నిసుకతో లంకాపురిని నిర్మింపఁజేసి యందు విభీషణుని గూర్చుండఁబెట్టి లక్ష్మణునివలన సముద్రోదకంబులు దెప్పించి యతని కభిషేకంబుఁ జేసి,

కీర్తన: త్రిశ్రజాతి. (సంతతంబున) వలె.

ఓవిభీషణా! యోవరభూషణా॥ యో॥ నీవు మనుము చిరంజీవగుచు నిక నావచనమ్మున॥ నో॥ ఎందాక రవితారకేందులు నుందురో యందాక లంకారాజ్యం బేలుచుండుదు॥ వో॥ ఎందాక నాకథ యియుర్వి నుండునో యందాక లంకారాజ్యం బేలుచుండుదు। వో॥ మోక్షగుండేశుని ముఖ్యభక్తుడవగు చక్షయలంకారాజ్యం బేలుచుండుదు॥ వో

వ. ఇట్లు విభీషణునకుఁ బట్టంబుఁగట్టి దీవన లిచ్చిన పిమ్మట సుగ్రీవుండు విభీషణునితో—

తో: రాముడు నీకును రాజ్యమొసగె గద! రావణవధకును నీవు। స్వామిపనికి బాసటయయి నిలువగ వలె ననగను సుగ్రీవు॥ రా॥

వ. కనుంగొని విభీషణుం డిట్లనుచున్నాఁడు:

కీర్తన: రూపకము.

అందఱికిని దొడ్డగు నానందమయునకు నింపొందగ దొడ్డదగ శక్తియున్నదె మనకు!॥ నందఱి॥ మీ సమానముగను నేను మెలగ నేర్తును రామదాసుడనై, యెపుడుసేవ దవిలి సేతును॥ అందఱికి॥ ప్రీతిగను మోక్షగుండవిభునిపనులలో నేను జేశనైన రీతి దిరిగి జేతు నవనిలో ॥ నంద॥

వ. అని యిట్లు చెప్పుకొనుచుండునంతలో రావణుని పనుపున శుకుండను చారుండు వచ్చి యాకాశవీథిని నిలిచి యందఱు వినుచుండ సుగ్రీవున కిట్లనియె:

తో: రావణు డెఱుకపఱుపు మను వాక్యము లీవిధముగు వినుమినజా! వేవేగమె! కపివీరుడవైనరుసేవింగ నేల యనుజా॥ రామ॥ నన్ను జేరుమా, యన్నివిధంబుల మన్నన జేసెద నేను; గ్రన్నన నీలంకకుఁ జనుదేఱుము కపిసైన్యంబులతోను॥ రామ॥

వ అని తనమాఱుగాఁ బలుకుచున్నాఁడను నంతలో వనచరులు జుట్టుకొని యొక్కతన్ను తన్నిన, దూతను పరాభవించుట నీతిగా దని రాముం డుడిపె. అంత వాఁడు మరల సుగ్రీవునితో రాఁజున కేమి చెప్పుదు ననవుడు,

కీర్తన: ఆదితాళము.

అన్న వాలి నాకు; నతడు మొన్న రాముచేఁ జచ్చె । నన్నఁ నే ననెడుమాట యధమ ! మానరా! ॥యన్న॥ లంకకు రమ్మని య లంకముగఁ గోరినావు; లంక కేగుదెంచువిధము లలిని వినుమురా॥ మోక్షగుండవిభుని మోసపుచ్చినావు కాన నిన్ను శిక్ష జేయ రాఁ గూడి చేర వత్తురా॥ యన్న॥

వ. అని చెప్పుము పోరా! రాక్షసాధమా! యని పలికిన, వాఁడు చావుతప్పించుకొని లంకకేగులోపల శార్దూలుం డను రక్కసు

వలనఁ గపిసైన్యంబుల బలంబును రాముని ప్రతాపంబును విని కొలుఁ
చాలించి రావణుం డంతిపురి కరిగె. ఇక్కడ రాముండు సముద్రుని
గదిసి,—

పూరికళ్యాణి:—రూపకము.

దారి యొసగరాదా! వారినాథ! నెనరులేద! ॥దారి॥ ప
జగత్కంటకు డగు క్రూరుని దశకంఠుద్రుంచి ధారుణిభారంబు బా
గోరితి; లంకకు జేరగ॥ దారి॥ సకలపుణ్యవాహినులును బ్రకటంబు
నేలోపల నొకటిగ జేరగగైకొని యకలంకుడ వగుదు! నాకు॥ దా
వెలయఁగ నారాయణకవివినుతు డయిన మోతుగుండనిలయునకుఁ
గూంతు నిచ్చి చెలగిన శాంతాత్మ నాకు॥ దారి॥

వ. ఇటువలె రాముం డెంత ప్రార్థించినను సముద్రుండు మిన
కుండిన నాగ్రహించి,—

తో: విను, లక్ష్మణ, వీఁ డెంతదురాత్ముఁడో! విశ్వసింప డెం
యును! ఘనముగ నిప్పుడె గ్రాగించెద గనుగొను నాప్రతాపముఁ
॥రా॥

వ. అని పలికి తమ్ముని చేనున్న విల్లమ్ములు చేకొని బ్రహ
స్త్రంబు సంధించి,—

పంచచామరము.

అహో సముద్ర! కొంచె మైన నాదరంబు లేక నీ
వహంకరించి యున్నవాఁడ! వైన నేమి! యుండు నా
మహోగ్రకాండవహ్నిచేత మారణంబు చేసెదన్!
సహింపు మంతె చాలు ధైర్యశాలి వైన నిచ్చుటన్.

వ. అని యస్త్రంబు విడువ నుద్యోగించిన, నతనికోపాగ్ని
జగంబులు గడగడ వడంకె. హద్దుదాఁటి సాగరోదకంబులు యో
మాత్రంబింకె. తిమితిమింగిలములు జంకె. అయ్యవసరంబున,—

క. రత్నాకరుండు రవికుల
రత్నమునకు బహుమతులుగ రమణీయములౌ
రత్నంబులు గైకొనుచు బ్ర
యత్నంబున వచ్చె దివ్యమగు నాకృతితోన్.

వ. ఇట్లరుదెంచి యాశరధి దాశరథికి నమస్కరించి యుపాయనంబులు సమర్పించి,

హంసధ్వని: ఆదితాళము.

కళ్యాణగుణగణమ్ నమామి॥ కళ్యా। కమలదళాంచితఘనమృదు చరణమ్ కల్మషహరమ్ కరుణాభరణమ్॥ కళ్యా॥ కటితటరంజితకాంచనచేలమ్ । కుటిలమదాసురకోటి విఫాలమ్॥ కళ్యా॥ మోక్షగుండసత్పురవిభు మఖిలాధ్యక్షమ్ నారాయణకవిరక్షమ్॥ కళ్యా॥

వ. ఈపగిది బ్రార్థించిన శాంతుండయి సీతాకాంతుండు సరిత్కాంతున కిట్లనియె:

తో: నే దొడిగిన యీనిశితసాయకం బేదిక్కునకు వైచెదను । పోదు వృథా పాథోధినాథ! తెల్పుము, నా, నత డిట్లనెను॥ రామ॥ ఉత్తరదిక్కున నున్న కిరాతుల నుక్కడంచు రఘువీరా । పొత్తుగలిగి యెప్పుడు నను బాధింపుచు నుందురు రణశూరా!॥ రామ॥

వ. అన, మంచి దని, సముద్రుని బాధింపుచున్న యాభీరమండలంబుపయి నమ్మహనీయాస్త్రంబుఁ బ్రయోగించిన, నది వారిని దునిమి పోదిఁ జేరె. పిమ్మట సముద్రుండు——

జంఝూటి: ఆదితాళము.

వారధిఁ గట్టగ నీకపివీరుల బంపవె యోరఘుకులవర ॥వారధి॥ ఓరుపుతో నేరుపుతో భూరుహభూధరములు జేరుతు రపారముగ ॥వారధి॥ దీనికి విశ్వకర్మవరసూను డయిన నలు డౌను సమర్థు డీనికి భూనుతమై మానితమై కానవచ్చు, మోక్షగుండశ్రీన వానితోఁ గలిసి॥

వ. ఈనలుండు చేతముట్టి వైచిన నెంతభారమగు వస్తువైన నీటిమీఁదఁ దేలును. చిన్ననాఁడు గణ్వమహాముమునివలన నితఁడ వరంబువడసియున్నాఁడు కాఁబట్టి యతని సేతువు గట్టుపనికినియమింపుఁడు. తక్కిన కపు లందఱుఁ బర్వతాదులు దెచ్చియిత్తురు.

క. ఈతెఱఁగున వినిపించిన
సీతాపతి యలరి నలునిచే నీటిపయిన్
సేతువుఁ గట్టింపఁగ దాఁ
జేతంబునఁ దలఁచి యిటులఁ జెప్పె నతనికిన్.

వ. ఇట్లు నియమించి నవపాషాణంబులన్ నవగ్రహములఁ బజించి యచ్చటఁ దనపేర లింగస్థాపనంబుఁ జేయఁదలంచి హనుమంతుకిట్లనియె:

కాపడ: ఆదితాళము. (నజరబిర) వలె.

పవనతనయ! యిక లెమ్మా! జవమున గాశికి జని రమా పవన॥ లింగద్వయమును దెమ్మా! శివలింగము మంగళకరముగ వ కిమ్మా నీవు॥ పవన॥ తడవులేదు లగ్నమ్ము! ఇక దడ వడిగా రావ సుమ్ము నీవు॥ పవన॥ చాలభక్తితోడ నుండు నీవు జాల నిన్నేలుమో గుండేశుండు నీవు॥ పవన॥

వ. అనిదెలిపిన రామాజ్ఞ శిరసావహించి వాతూలసుతుం ప్రయాణంబయి,

క. ఆకాశమార్గమునఁ దీ
వ్రాకారతఁబరువువాఱె వారాణసికిన్;
శ్రీకంఠుని విశ్వేశునిఁ
బ్రాకటముగనభినుతించెఁ బ్రవిమలభక్తిన్.

వ. ఇట్లు పొగడిన సంతసించి యాంజనేయునికిఁ బ్రత్యక్షంబై యతని యభిమతం బెఱింగి రెండులింగంబు లిచ్చి నే నిట్లంటి:

క. మును కుంభసంభవునకి
చ్చిన నావాక్యమును దీర్ప శ్రీరామునిద
ర్శనమునకిదె దక్షిణదిశ
కనిలసుతా, వత్తుఁ బదప్రియంబున నింకన్.

వ. అనిన, హనుమంతుం డిట్లనియె:

తో: మును పిచ్చితివే మని వాగ్దానము మునివర్యున కని యడుగన్, హనుమంతుని కిట్లని యాకథయాద్యంతము దెలిపితి వడిగన్ ॥రా॥

కీర్తన: ఆదితాళము. (వర పేటిక!) వలె.

విను, కడచిన వృత్తాంతమును దెలిపెద హనుమంత! మును, వింధ్యనగము చెంతకును నారదు డత్యంతవీణా గానమునమున్నడో మ జేరఁగా నంత॥ విను॥ అమ్మునిచంద్రుని గాంచి, యద్రీశుఁడు మోహించి, సమ్మతి సమ్మానించి, సాష్టాంగము లర్పించి! యెంచి మించి నెమ్మో మునందు బాణి జోడించి ॥విను॥ మోక్షపురీశునికరుణన్, మునివర, నీవరుదేలన్ ఈక్షితి బాపము లారెన్; ఇదె శుభములు జేకూరెన్ మీ రీ దారి లక్షించి వచ్చు టేల ననుజేరన్? ॥విను॥

వ. అని వింధ్యాద్రి ప్రశంసించిన,

క. నిట్టూర్పు విడిచె నారదుఁ;
డట్టియెడన్ గారణం బహా యేమొకొ?—
గట్టులయెకిమీ డనఁ జూ
పట్టితి నే నవనియందుఁ బరికింపంగన్.

వింధ్యుండు

శహానః ఏకతాళము. (కామినిసామినివలె.)

ఏధరణీధర మీడగు నా కీధారుణి॥ నేధర॥ సాధువరా మీపద సాక్షిగ నే నాడెద॥ నేధర॥ అల్లశర్వాణీతన యాత్మజయగుట శివుఁ డల్లుడై రంజిల్లుటను శీతాద్రి కొంచెము బేర్కొ—నంబడె॥ నేధర॥ మేరు

గిరి స్వర్ణమయమై రంజిలు నని దేవాగార మని ప్రఖ్యాతి నొందెను; గాని నాతో సాటి యగునే॥ ఏధర॥ కొండలెన్నియొ లెక్కకుండె; నవి యేల! మోతుగుండపతి కృప నిండ, నే నొక్కండ దండిమగండఁ జూడవే॥ యేధర॥

సీ. ఉదయధరాధర ముదయాశ్రితంబు; మం
దేహాద్రి దేహసందోహ మరయ;
నిషధాద్రి నోషధీ నిచయంబులే నవ్వె;
నస్తమితప్రభ లస్తగిరిని;
నీలకాంతులఁ బొల్చు నీలమహీధ్రంబు;
మందాకినీసహితంబు మంధరంబు;
మలయాచలంబున వెలయుఁ బాములగుంపు;
రైవతకాద్రి నిర్ధనము గాదె!

గీ. కూటమాత్రంబు లగును త్రికూట హేమ
కూటములు భారమును మోయ నోటువడును
సహ్య కిష్కింధ; క్రౌంచాది శైలపతుల
కన్న నేబోల్తు మేటినై యార్యవినుత.

వ. ఇట్లు దుర్వారగర్వంబున నప్పర్వతంబు పలికిన నసహింపమి నారదుండు మనంబున—

తో. శిఖరదర్శనముచే మోక్షంబిడు శ్రీశైలాఖ్యము వెలయ,। నఖిలగిరుల నితఁ డవమానించుట యాశ్చర్యం బగు దలియ॥ రా॥

వ. అని యెంచి యతని గర్వంబు బాపునంతనే—

కానడ: రూపకము.

ఏది నీసాటిశైల మీజగంబున! నేఁగాన॥ నేది॥ ఆదిత్య ముఖ గ్రహము లాశ్రయింత్రు దను నటంచు మోహంబుం జెనగను ముఖ్యంబుగ నిక్క గాన॥ యేది॥ విన్యాసిద నవుఁ బోలను వింధ్య

శైల మని యెప్పుడు! ని న్నవమానించుచుండ నిట్టూ ర్పందుకె విడి చితి॥ నేడి॥ మావంటివారికేల మదియందున నుండనిమ్ము! పోవలె శ్రీమోక్షగుండ దేవుని సేవింపగాను॥ నేడిసీ॥

వ. అని యిట్లుపలికి కలహాశనుండు యథేచ్ఛం జనియె. అంత వింధ్యధరాధరంబు——

శా. ఔరా! మేరుధరాధరంబు గడు గర్వాయత్త చిత్తంబుతో
నీరీతిఁ ననుఁ దూలనాడె నట! కాని మ్మెంతదో తప్పితా
పారాధింగని సంతసింతునెద! సూర్యాదిగ్రహాళుల్ తనుఁ
జేరఁ వచ్చు ట దెట్టు లొక్క-యనుచుఁ జిత్రింబుగా నత్తఱిఁ.

వ. అని నిశ్చయించి తనశరీరంబు రెండువేల యిన్నూట రెండు యోజనంబుల పొడవుఁ బెంచి సూర్యసంచార మార్గంబు నిరోధించిన నది యొక విలయకాలంబై,

తో. పూర్వోత్తరములఁ బొల్చువారికెప్పుడుసంతాపముగలిగె। పర్వనదిలఁ బండగ దక్షిణ- పశ్చిమస్థులకు గలిగె॥ రామ॥

వ. ఇ ట్లొప్పిన సమస్తయజ్ఞాది క్రియలభావం బయిన దేవేం ద్రాది దేవతలు బ్రహ్మసహితంబుగా వారాణసికి వచ్చి న న్నిట్లు ప్రార్థించిరి.

ఫీల్ రాగము: ఆదితాళము (కాముడని)వలె.

దేవదేవ రావె! నీవదిక్క-కావవె! కేవలాంధకారమైయీవిధంబు దోచె నిదే॥ దేవ॥ కాల మెఱుంగలేని కారణంబుతో జనపాళి సర్వ కర్మలు నోలి మానియుండి రిల॥ దే॥ హవ్యములు లేక మే మకట! యెట్లు నిల్తుమో యవ్యయ! శ్రీమోక్షగుండాధినాథ మ మ్మేలవే! ॥ దేవదేవ॥

వ. అని బహుభంగుల ప్రార్థించిన దయామయహృదయుండనై వింధ్యాద్రికి గురువగు నగస్త్యమహామునిని వీక్షించి యిట్లంటి.

క. లోకోపకారమునకై
యోకుంభజ! దక్షిణాశ కరుగవలె జని నీ
వాకుధరేంద్రుని గర్వముఁ
బోకార్పుము కాశి నుండఁ బోలదు నీకున్.

వ. అనిన వాక్యంబులు విని దుఃఖాక్రాంతుఁ డగుచు నగస్త్యుం డిట్లనియె.

హిందు. కాఫీ: ఆదితాళము. (ఈవిపరీత)వలె.

కాశిని బాసి విశ్వేశా! పోవ్వనగునా!॥ కాశిని॥ ఓశివా! నీదుకడ నుండక నాదక్షిణాశకు బోవ గావ్యానె నా కికఁ॥ గాశిని॥ ఇమ్మహాస్థలమున నెమ్మెను బాసిన గ్రమ్మఱ జన్మము గలుగ దనుచు గదా!॥ కాశిని॥ ఖండితంబుగ బలుకఁ గారణ మేమిరా! మోక్షగుండ నాయక చెంత నుండ దగనే శివా!॥ కాశిని॥

వ. అని వగచుచుండిన నగస్త్యునను నే నిట్లంటి:

క. ఈవారాణసి, నీగం
గా వాహినితటము, ఢుంఢిగణపతిపదముల్
దేవివిశాలాక్షిన్ నను
బోవిడువం జాలకిటులఁ బొగులుదు వనఘా!

గీ. పొమ్ముపొమ్మల్ల వింధ్యాద్రిపాడ వడంచి
దక్షిణధ్రువమున సేతుతటమునందు
నిలుము! శ్రీరాము పూజమన్నింప వత్తు;
దర్శనమ్మిత్తు నీ కగస్త్యా! మునీంద్ర.

వ. అని యొడంబఱిచిన, మంచి దని యగస్త్యముని లోపాముద్రాయుతంబుగాఁ గాశిం బాసి దక్షిణాభిముఖుండై వింధ్యగిరి సమీపించి వచ్చిన,

క. ఇనమండలపర్యంతం
బును బెరిఁగిన వింధ్యశిఖరి మునివర్యుని రా

కనిరీతిఁ బెంచి మొగరొ్కనె
మానసమున భయభక్తులొందవ నుతిశిఖరువ్వంగడై.

వ. ఇట్లు క్రుంగినరూపంబుతో నమస్కరించి వింధ్యుం డిట్లనియె,

కల్యాణి:అద్రితాళము. (మనవినిచె) వలె.

శరణు కృపాజలధీ! గురువర! ॥శరణు॥ ధరణిని తమసందర్శనమున నే ధన్యుడనైనాను! గురువర ॥ శర॥ మావంశము జన్మము గేహంబును బావన మాయె నహా! గురు॥ శర॥ యేమికోరి మీ రేతెంచితిరో స్వామీ! వచియింపు! గురువర ! ॥శర॥ మోక్షగుండరాముని పదాబ్జముల సాక్షిగ నవరింతు ! గురువర ! ॥శర॥

వ. అనిన వింధ్యగిరికి మునివర్యుం డిట్లనియె:

క. ఈనాసతితో దక్షిణ
కోణమునకుఁ బయన మయితి; గురుతరభక్తిన్
మానితుఁడ వగుట, నుండుమ
ఆనతి మామరలివచ్చునంతకు వింధ్యా!

వ. అదిమొదలు గర్వంబు లేక వింధ్యుండు గుజురూపంబుననుండి పంద్రెం డేండ్ల కొకపర్యాయము మునిరాకఁ గోరి నిక్కి చూచుచు, రాకుండిన యథాస్థితినుండుచుఁ, గాలంబు జరుపుచుండె,

తో: అప్పటినుండి నిరాటంకంబుగ నర్కుడు విహరింపగను। ఎప్పటివలె నైమిత్తికముల జనులెలమి కేళిలి వర్తింపగను॥రాము॥

వ. అట్లు లోకోపద్రవంబుఁ బాపి కుంభసంభవుండు దండకావనంబున నిలిచి నారాక నిరీక్షించుచుఁ దపంబుఁ జేయుచుండె గావున,

హుసేని:ఆదితాళము (ఈరాజా) వలె.

నే నేతేరెదను, నీ వరిగిన వెనువెంబడిగను॥ నేనే॥ మావర్యుని మాటదీర్పగ జానకీశు మానకజూడగ॥ నేనే॥ లింగములు ౘ

పుంగవునకు జెలంగ మంగళంబుగనొసఁగుము॥ నే నే॥ మోక్షగుండాధ్యక్షు నకు ప్రత్యక్షమై నిరీక్షింపగ నిక ! నేనే।

వ. అని చెప్పి వీడ్కొలిపిన, నాంజనేయుండు లింగంబులు గొని వాయువేగంబునఁ గించిద్గర్వ సమావృతుండయి వచ్చుచుండె. అది యెఱిఁగి రాఘవుండు సుగ్రీవునిఁ జూచి,

తో: వాయుసుతుడు రాడాయె ముహూర్తము వోయెను నటుల గావునను। ఈయెడ దడయక నిసుకలింగమును నెలమిఁబ్రతిష్ఠించెదను.

వ. అని సర్వవానరులుఁ గనుచుండ మునులసమక్షంబున సైకత మయలింగంబును బ్రతిష్ఠఁజేసి,

తో: తనకౌస్తుభమును దలచి వచ్చెను దపనకోటిభావమున; మనుకులుండు గని మన మలరగ నమ్మణిని దాల్చె గ్రీవమున॥ రామ॥

వ. ఇట్లు మణిని ధరించి తన్మహిమచేఁ గల్పింపఁబడిన ధేనుధన వస్త్రాభరణాన్నదానంబులచే సభ్యులఁ దృప్తులం జేసి పంపిన, వారు స్వాశ్రమంబులకుఁ బోవునెడ మార్గమధ్యంబున—

తో: మారుతి యెదురై వారిని గని యెవ్వారివలనబూజితులై। వారలు మీరన నపుడ తెలిపిరా పాటులు ముదమున మేదినీసురులు నతులై। ॥రామ॥

క. రామేశ్వరమ్మునన్ రఘు
రాముఁడు లింగప్రతిష్ఠ రహిఁ జేయుచు ను
ద్దామమాడిక సత్కృతులచే
ధీమతి వీడ్కొలుప వచ్చితిమి కపివర్యా!

వ. అనిన విని కోపావిష్టుండయి రాముని యెదుట భూమిపయి బదద్వయచిహ్నంబు లేర్పడ దుమికి యాంజనేయుం డిట్లనుచున్నాఁడు.

కమాచ్: రూపకము. (చేటాదరు)దరు.

నన్నెఱుగ వహో! రామ! ॥నన్ను॥ మొన్న లంక కేగి దనుజ ముఖ్యుల నేసరకుగొనక యెన్నగ సీతావార్త సమున్నతమతి నెఱి

గించిన ॥న॥ వ్యర్థంబుగఁ గాశి కేగి వచ్చితి లింగము గైకొని సార్థక మే మయ్యె వృథా శ్రమబడితిని రఘునందన॥ న॥ ఒక్కటినీకై తెచ్చితి, నొక్కటి నాకొఱకు దెచ్చి; తెక్కడఁబడ వైతు జెప్పు మివి మోక్షపురాధీశ్వర॥ న న్నిఱుగ॥

గీ. ఇంత త్వరపడువాఁడవి ట్లేల నన్ను
దిప్పితివి కష్టతమదూరదేశమునకుఁ!
జెలగి యీరీతిహాస్యంబుఁ జేయుటకునొ!
దొరల మాటల కెదురు లేదో తలంప!

వ. అని నిష్ఠురంబుగా మాట్లాడిన పవనతనయునకు రవికులభవుం డిట్లనియె:

మత్తకోకిల.

నీవు పల్కినపల్కులెల్లను నిశ్చయంబగుఁ గావునన్
బావనీ! యిదిమత్ప్రతిష్ఠితభవ్యలింగము; దీని నీ
లావుమై దలఁగించి నీవు చెలంగి తెచ్చిన లింగమున్
ధీవరుల్ మదిలోనమెచ్చఁ బ్రతిష్ఠచేయుము క్రమ్మఱన్.

వ. అని నయంబున వాక్రుచ్చిన సమ్మతించి యమ్మారుతి లేచి పోయి,

తో: లింగంబును గదలింపగ బోయిన లేశము గదలక యున్నన్ ॥ లాంగూలము మెల్లగను జుట్టి తనలావున లాగుచు నున్నన్ ॥రా॥ వాలము మూలమువఱకు దునిగి సరివారుగనగ నాలోన ॥ నేల బోరగిలఁదూలి మూర్ఛితుండై లేవక పడియున్న॥ రాము॥

వ. వానరులు హాహాకారంబులు చేయుచు మూఁగి సేదదీర్చి లేపిన, గొంతవడికి లేచి దురభిమానంబు వదలి శ్రీరామభద్రునిఁ బరబ్రహ్మంబుగా భావించి, సాష్టాంగనమస్కారంబు లనేకంబు లర్పించి కొనియాడు చున్నాడు:

పూరికల్యాణి: ఏకతాళము. (జానకీపతి)వలె.

మైథిలీవరా! మన్నింపుదేవరా!॥ మై॥ సాధుజనాధార! సత్యవాక్యసార!॥ మైథిలి॥ మందిప్రోడ వంచు వేడలేక భ్రమించినాఁడ। నెంతోడకను నను గొంచెకాఁ డటంచు వీఁడ కిక గరుణించిజూడ మించ జూడఁ దగు॥ మైథిలీ॥ పిన్నగొప్ప లన్న చొప్పడచి నాయున్నతస్థ దెన్న జెప్పఁ బోలదు! నిన్నుదప్ప నన్య నెప్పటికి నేనన్న సెప్ప నన్ను నొప్పఁదగు॥ మైథిలీ॥ మోక్షగుండరక్షకుండ; వఖిలాధ్యక్షుకుండ; వతి రుండ వనుచును దీక్షమెండపేక్షయుండ, నిడితి బరీక్షనిండ! లక్షదండములు॥ మైథిలీవరా॥

వ. అని యనేకవిధంబులఁ బ్రార్థించిన, నానందించి దయాకలితహృదయుండై రాముండు——

గీ. 'వినుము నీ వేగి తెచ్చిన విశ్వనాథ
లింగమును నిల్పు రామేశ లింగమునకు
నుత్తరంబున' నన్న, నట్లొప్ప నిలుపఁ
గాంచిసంతసమునఁగి రాఘవుఁడు పలికె.

హిందూ కాఫీ: ఆదితాళము. (వందనం చేతు) వలె.

చెప్పెదన్ బవనాత్మజా! యిప్పటినుండియు జరుగు నిచ్చటి యేర్పాటులు॥ చె॥ ముందు నీలింగమునకు పూజింపక, నాలింగము నిందు బూజించినపూజలెల్ల నిష్ఫలంబులు॥ చెప్పెదన్॥ నాకు వచ్చినట్టిలింగమీకోవెల యందుండును గాక! కాలాంతరమున గావింతుఁ దత్ప్రతిష్ఠ॥ చెప్పెదన్॥ ఛిన్నపుచ్ఛగుప్తపాదచిహ్నమున నీవిగ్రహ మెన్నటికి జెడక యుండ నిమ్ము జనులు సూడగ॥ చెప్పెదన్॥

వ. అని యానతిచ్చిన నటులనే తెగినతోఁకయు గుప్తపాదంబులు గలిగిన హనుమద్విగ్రహమును నిజాంశచే నిర్మించి హనుమంతుం డందు నిలిపినఁ గాంచి,

పూరికల్యాణి: ఏకతాళము. (జానకీపతి)వలె.

మైథిలీవరా! మన్నింపుదేవర!॥ మై॥ సాధుజనాధార ! సత్యవాక్యసార!॥ మైథిలి॥ మందిప్రోడ వంచు వేడలేక భ్రమించినాఁడ। నెం తోడకను నను గొంచెకాఁ డటంచు వీడ కిక గరుణించిజూడ మించ జూడఁ దగు॥ మైథిలీ॥ పిన్నగొప్ప లన్న చొప్పడచి నాయున్నత ప్ర దెన్న జెప్పఁ బోలదు! నిన్నుదప్ప నన్య నెప్పటికి నేనన్న సెప్ప నన్నొప్పఁదగు॥ మైథిలీ॥ మోతుగుండరక్షకుండ; వఖిలాధ్యక్షుకుండ; వశి రుండ వనుమను దీక్షమెండపేక్షయుండ, నిడితి బరీక్షనిండ! లక్షదం ములు॥ మైథిలీవరా॥

వ. అని యనేకవిధంబులఁ బ్రార్థించిన, నానందించి దయాకలిత హృదయుండై రాముండు——

గీ. 'వినుము నీ వేగి తెచ్చిన విశ్వనాథ
లింగమును నిల్పు రామేశ లింగమునకు
నుత్తరంబున' నన్న, నట్లొప్ప నిలుపఁ
గాంచిసంతసమందిరి రాఘవుఁడు వలికె.

హిందూ కాఫీ: ఆదితాళము. (వందనం చతు) వలె.

చెప్పెదన్ బవనాత్మజా! యిప్పటినుండియు జరుగు నిచ్చటి యేర్పాటులు॥ చె॥ ముందు నీలింగమునకు పూజింపక,నాలింగము నిండు బూజించినపూజలెల్ల నిష్ఫలంబులు॥ చెప్పెదన్॥ నాకు వచ్చినట్టిలింగ మీకోవెల యందుండును గాక! కాలాంతరమున గావింతుఁ దత్ప్రతిష్ఠ॥ చెప్పెదన్॥ ఛిన్నపుచ్ఛగుప్తపాదచిహ్నమున నీవిగ్రహ మెన్నటికి జెడక యుండ నిమ్ము జనులు సూడగ॥ చెప్పెదన్॥

వ. అని యానతిచ్చిన నటులనే తెగినతోఁకయు గుప్తపాదంబులు గలిగిన హనుమద్విగ్రహమును నిజాంశచే నిర్మించి హనుమంతుం డందు నిలిపినఁ గాంచి,

క. లోకభయంకరముగ నిపు
డేకాకృతి లింగ మొకటి యేర్పడె నీనిన్
బోకార్చి శుభము జేయుము
శ్రీకంఠా యనఁగఁ గరుణచే నే నంతన్.

వ. త్రిశూలంబులచే నామహాలింగమును పండ్రెండుభాగములుగా ఖండించిననవి జ్యోతిర్మయంబులై ఓంకారేశ సోమనాథ త్ర్యంబక మల్లికార్జున నాగేశ వైద్యనాథ విశ్వనాథ కేదారేశ మహాకాళేశ భీమేశ ఘుసృణేశ గంధమాదన- నామంబులు లింగంబులైయొప్పె నంత-

కమాచ్: ఆదితాళము. (ఇటురమ్మౌ) వలె.

రఘువర్యా! వినుము తెల్పెద ఆర్యాప్రియు డని యంతట నమ్మునివర్యులు నాసిజవార్తఁ దెలిసి ॥రఘువర్యా॥ క్రమ్మఱలింగము గలుగు ననుచు శాపమ్మురు ద్రిప్పిరి భక్తిచేత॥ రఘువర్యా॥ అప్పుడు మోక్షపురాధిపలింగము నెప్పటివలె నే యేర్పడెనో॥ రఘువర్యా॥

సీ. గంధమాదన మను కడపటిలింగంబు
కనకాద్రికీశాన్యమున రహించి
ప్రళయానిలముచేతఁబడి ప్రవాహముపెంట
దక్షిణాంబుధిఁ జేరి దరిని నిలిచె;
రామ, నీగూర్చిన రామేశ్వరస్వామి
నీశాన్యమున గల దిదిగొ చూడు
మింతపర్యంతంబు నెవ్వ రెఱుంగరు;
దీనియుం దలరు; మత్తేజ మింక

గీ. రామలింగేశు నంచుగరంబుజేర్చి
యుందువసియుంచు జనులు రామేశ్వరము నెపూజసేయుదు రిది మొదల్ పూజ్యమనుచుఁ;
బడియు రెండవ లింగమై పరఁగు నిదియె.

తో: కలశజునకు వాగ్దత్తము జేసితిఁ గావున, గాశిని విడిచి। యెలమిని వచ్చితి నిందువసించెద నీలింగంబున వెలసి॥ రామ॥

వ. ఈస్థల మునకు వచ్చి సుస్నాయుం బగు నీ తేజో లింగంబు నర్చించు వాఁడు బ్రహ్మహత్యాది మహాపాప విముక్తుండు కాఁగలఁడు. రామా, నీవును నిమ్మహాస్థలమునకు వరంబు లియ్యవలసిన దని శివుండు దెలిపిన శ్రీరాముం డిట్లనుచున్నాఁడు.

కీర్తన: రూపకము. (మంగళ మగు) వరాళి.

విను శంకర, విను శంకర, వివరించెద నెంచి! మనుజులు చయ్యన నిచ్చట మజ్జన మొనరించి ॥విను॥ సంకల్పము సలిపి యిచటి సైకతమును గొనియు బొంకంబుగ బుద్ధినిండఁ బూరించుక జనియు॥ వి॥ శ్రీయుత కాశీస్థలమును సేవించి యిమ్ముందు నాయిసుకఁ బ్రయాగనుంచి యక్కరండమును॥విను॥ గంగాంబువు గైకొని యీలింగమునకు జేరి, యంగంబున నభిషేకము నటు జేసియు వారి॥ విను॥ భారంబురు వారి ధిలోఁ బడవిడిచిన నంత వారుందురు మోక్షగుండవరవాసుని చెంత ॥విను॥

వ. ఇదియునుంగాక.

క. ఆయనువున సంకల్పము
 జేయక రామేశ్వరంబుఁ జేరదుగంగా
 తోయంబది యొకకతమునఁ
 బాయక చేరినను బూర్వభవకృతము యగుఁగా.

వ. ఇది నిశ్చయం బనుచు రామచంద్రుండు వలికె. అచటి కగస్త్యముని యేతెంచి శివరాఘవులకుఁ బ్రణామంబులాచరించి.

తో: కటాక్షమున నీకాశీశుని నేఁడు గంటి రఘురామా!। నా కొఱంత లేనంటికిఁ దీఱెను. నాకేశ్వరనుత నామా! ॥ రామ॥

వ. అని పొగడి శ్రీరామ-శంకరులచే ననుజ్ఞాతుండై యగస్త్యేశ్వర మనుపేర నొకలింగంబునురామేశ్వరలింగంబున కాగ్నేయదిక్కున

స్థాపించి యందుఁ బురాతనముగ నున్న గంధమాదనలింగంబునుదర్శించి సేవించి వారినీడ్కొని యగస్త్యుండు నిజాశ్రమంబున కరిగెఁ; అంత —

కం. నలుఁడును రామాజ్ఞను దన
దలమోచియు వార్ధిగట్టఁ దలపడి కపు లి;
చ్చలు దెచ్చెడు కొండలు వి
చ్చలవిడి చే నంది గర్వసక్తుండగుచున్.

వ. కట్టుచున్న వైఖరిజూచి శ్రీరామచంద్రుండిటు దనమునంబున.

తో. తన కొక్కని కీపని నియమించితి నని గర్వంబున వీఁడు। వనచరావళుల నిర్లక్ష్యముగాఁగని మెలంగుచున్నాఁడు॥ రాము॥

వ. కావున దానినుడుపఁ దగు నని యెంచి,

చ. ఒకశిల నీట నిల్పి, మఱియొక్కటి దెచ్చెడు నంతఁ గోన వి
చిక లటుఁ ద్రోవఁగాఁ దొలగు జేతికి జిక్కక; యవ్యవస్థచేఁ
గకవికలొంది యానలుఁడు గర్వము సర్వము దక్కి, రాముచెం
తకుఁ జని తత్పదంబులకు దండము వెట్టి వినీతి నిట్లనున్ ;

బిలహరి: రూపకము. (ఏమిసేతుం) వలె.

ఏమికారణమో! కామించి కట్టఁ బ్రేమతోఁ గట్ట, స్వామి, నియమించితి॥ రే॥ శిల లిందు వేయ నలల ద్రాకు నటునిటు బోవ నలవియే కట్టుట॥ కేమి॥ వార్ధి మోసమున వ్యర్థపుచ్చగ నర్థి నెంచెనో! నిర్ధారణ దోపద॥ దేమి॥ తామసింపకయ శ్రీమోక్షగుండరామ! యుపాయ మేమైన సెల వొసగు మి॥ దేమికారణమో॥

వ. అని ప్రార్థించిన సంతసించి జానకీపతి యిట్లనియె:

తో. రామనామమును రాతిరాతికిని వ్రాయుచు నతికించినను। క్షేమంబుగ నవి, చెదరకుండునటు చేయు ననుచు చెప్పగను॥ రా॥

వ. నలుండు రామధ్యాననిష్ఠాగరిష్ఠుండయి తదాజ్ఞాప్రకార ముండె. అంగద హనుమంత నీల సుషేణ మైంద ద్వివిధ శరభ శతబలి

తార గజగవయ గవాక్ష గంధమాదన దధిముఖ జాంబవంతాదులు లగ్గల కెక్కినట్లు చెలఁగేగి,

రగడ.

వారిధి గట్టగను బూనిరి వానరు లందఱును
వింధ్యపర్వతము వేదాచలమును,
గంధమాదనము గరుడాచలమును,
గాంచనశైలము కైలాసంబును
క్రౌంచాచలమును, రైవతకంబును,
శ్రీగిరివరమును సింహాచలమును,
నాగోవర్ధన మస్తాచలమును,
వరుణపర్వతము నాహిమవంతము,
మరగశైలమును నుదయపర్వతము,
మలయపర్వతము మాల్యవంతమును,
వలరుచున్న ద్రోణాద్రి యంజనము,
హేమకూటము మహేంద్రశైలమును,
సామజశైలము సహ్యాభూధరము,
మందరశైలము మాల్యశైలమును,
సుందరమగు నా శోభన నగమును,
చిత్రకూటమును క్షీరశైలమును,
చిత్రపునీలక్షితిధరవరమును,
మొదలగు పర్వతముల కేతెంచియు,
వెదకిశిఖరములు వేఁబెకలించియు,
గొని వచ్చిరి కపికోటులు కొందఱుఁ;
గొని వచ్చిరి మ్రాకులు మఱి కొందఱు;
గొందఱు మూపులఁ గొందఱు శిరములఁ,
గొందఱు భుజములఁ గొందఱు కరముల

నెత్తుక నెగురుచు నెలమిని దెచ్చిరి;
మొత్తము లగుచును మ్రోయుచు వచ్చిరి
చేరువ దిరిగియు, జెచ్చెర దెచ్చిరి,
దూరమునకు జని తొలగక దెచ్చిరి
వంతులు లేకయు వడిగా దెచ్చిరి;
గంతులు వైచుచు గ్రక్కున దెచ్చిరి;
యిటువలె తెచ్చిన యిన్నికొండలును,
నిటువలె దెచ్చిన యిన్నిమ్రాకులును,
జేరి నలుండును జేతులనందుక,
శ్రీరామునినుతిఁ జేయుచు దడయక,
బారావారముపైని పసందుగఁ,
గూరిచి కట్టెఁగఁ గూర్మిని బొందుగ,
నాపనితనమ్ము నారసి మెల్లగఁ,
జూపరు లిదె మెచ్చుచు రంజిల్లఁగ
వారిధిగట్టగను బూనిరి వానరు లందఱును.

సీ. మొదటిదినంబునఁ బదునాలుగామడ,
లిరువదియామడ మఱుదినంబు;
నిరువదియొక్కటి యొసఁగమూఁడవనాఁడు,
పిదపదినం బిరువదియు రెండు,
పంచాహ్నమున నిరువదిమూడు,-నిటువలె
శతయోజనంబులు చాపునందు,
దశమాంశము వెడల్పుఁ దగియుండ సేతువు
గట్టె నలుండు లాఘవము మెఱయ;

గీ. సంత రాఘవుఁ డూర్మిళాకాంత రావ
ణాను జార్కజ వాయుసుతాంగదాదు
లనుసరింపుచు రాగ హర్షాబ్ధిఁ దేలి
గట్టుపై సంచరించెడు కాలమందు.

లో: ఉడుత యొకటి చిన్నన నేతెంచి మహోదధిలోపల మునిగి తడియారకమును బొడిఇసుకను దాఁబడిపొర్లాడియు జెలగి॥ రా॥ కట్ట పయికి జని గ్రక్కున రాల్చియుఁ గ్రమ్మఱ నటుల నె సలుప। నట్టికాంచి సీతాపతి యారవిపట్టిలోడ నది దెలుప॥ రామ॥

క. ఇంత బలవంతులకు నిది
యెంతయు దుస్తరము కార్య మిట్లుండగనీ
జంతువు స్వల్పం బయ్యును
జింతింపగ భక్తిచేతఁ జేయుచు నుండెన్.

వ. అంతియేకాని యీమహాకార్యంబున నిది చేయుసహాయం బెంత! దేవరవారియం దింతభక్తి దీనికిఁ గలుగుట జన్మాంతర సుకృతంబుగాదా! శ్రీరామభద్రా! అనంతదయాసముద్రా! యని కొనియాడిన రాముఁ డలరి, సుగ్రీవా! దాని నిందుఁ గొని రమ్మనుఁడు,

గీ. భానునందనుఁ డరుదెంచి దానిఁదెచ్చి
రాముసన్నిధినుంప హర్షమున నతఁడు
మూఁడువ్రేళుల దానివీఁపునను నిమిరె;
రమ్యముగను త్రిరేఖ లేర్పడియె నంత.

వ. చందన మందార పనసామ్రాదిదివ్యతరుశోభితం బగు నొక్క వనమధ్యంబున విడిసియుండు సల్లాపంబుచ్చి విస్మిత శ్రీరాముండు—

క. మునివేషమ్మున సమర
మ్మునకరుగుట యొప్పదని సముద్రుఁడు, మణిహా
రనికర మంబరములు నిడ
ఘనముగ నవి దాల్చి వెడలెఁ గదనంబునకున్.

కాంభోజి: రూపకము. (భూమిపాలనము) వలె.

దండు వెడలె లంకపయి కోదండరాముడు సానుజుడై॥దండు॥ నిండిదెబ్బది రెండువెల్లువల దండికపులు దండముఁలై తనుగొల్వగ

॥దండు॥ భటులచటులార్భటులకు దిక్తటము లదరగ దశవదనుని పుట భేదనమున ననేక కుటిలభయోత్కటవిపరీతములు గలుగ॥ దండు॥ శరణు మోక్షగుండనిలయ శరణురాఘవా! జయజయయని సురకిన్నర వరు లంబర చరులై సుసుభగితంబుగ వర్ణింప॥ దండు॥

వ. ఇట్లు సేతువుమీఁదుగాఁ నడిచి మనుకులుండు సువేలాద్రిఁకిఁ జేరి సైన్యంబుల నక్కడ విడియించె.

తో: అంతట గపుల మహారావములు దిగంతంబులు భేదించెన్; బంతితలలదొర బాగుగ విని తన మంత్రులతో యోజించెన్॥ రామ॥ కట్టా! రాముడు గపికోటులతో ముట్టడించె మనపురము! । నెట్టుల జేయుద మిక ననుచుండగ నింతలోన వేగిరము॥ రామ॥

వ. రావణునితల్లి కైకసి తనతండ్రియగు మాల్యవంతునితోఁ గూడి రావణుని కొలువుకూటంబునకు వచ్చి వానిచే సత్కరింపబడి యుచితాసనంబునఁ గూర్చుండి యిటు లనుచున్నది.

జంఝూటి: త్రిశజాతి.

నామాట మీఱవద్దు । నాపట్టియనుచు బుద్ధు లీమాడ్కి-దెలుపగాను నిదె వచ్చియున్నాను మానుు! నీమేలు గోరెదను ॥నామాట॥ రామునిదేవిఁ దెచ్చి కామించి చెఱలోనుంచి, సామాన్యు లనుచు నెంచి. సాధింపగను దలచినావు నెమ్మదియోజించి॥ నామాట॥ రాముడు మోక్షగుండ శ్రీమాధవుడు గాడా! భూమిజ కమలగాదా! ామేమియు నెఱుక లేదా! వాదా! భామను విడ రాదా!॥ నామాట॥

క. సీదాడికోర్వఁ జాలక
యాదేవత లాశ్రయింప, నభయకరం బా
శ్రీదయితుఁ డొసఁగి, నరుఁడై
మేదిని జన్మించె నిన్ను మృతినొందింపన్.

వ. జగదీశుని యానతిచే దేవతాంశంబులఁ గపిసైన్యంబులు గలిగెగాక ఇంత బలపరాక్రమంబులు గల కోఁతుల నెన్నఁడయినఁ గంటివా! కుమారా!

తో: మనుజు డనుచు నీమది నిర్లక్ష్యముగను భావింపకు వినుము। నిను గెల్చిన వాలినిజంపిన శూరునిగా నెఱఁగనుఁగోనుము॥ రా॥

వ. ఆమేటి సామర్థ్యంబునకన్న నీమగంటిమే యెక్కుడయిన నామనుజుని భామినినిఁ దెచ్చుటకు నెపిరింది పోఁగూడదా! యేమఱించి తెచ్చుట భయపడికాదా! పుత్రా! దేవతామిత్రా! రాక్షసకుల పవిత్రా!

తో: ఏటికి జెడియెద వికనయినను నామాటను ద్రోయకు నేడు। తాటకహరునకుఁ దరుణి నొసంగుము దనుజను బ్రోచును జూడు.

వ. ఆదయానిధి శరణాగతులఁ గాపాడు బిరుదుగలవాడు కాన నీయందసూయనొందక జేరఁదీయు. అతని సేవకన్న శుభావహంబు లొండు లేవు: పొమ్మనుడు, నవ్వి యతం డిట్లనియె:

కమాచ్: రూపకము.

మాటాడకుమా నాతో॥ మాటా॥ హాటకచేలుడు రాముం డయ్యెను సేవింపు మనుచు మాటికి బోధించెదు నీమాత్రము నే నెఱుఁగనే మో!॥ మాటా॥ హేయంబగు నీతనువున నాయన నర్చింపజాల; బాయకయని జేసి యొడలువాసి పరమునందు గొలుతు ॥మాట॥ ధారుణిలో మోక్షగుండ శ్రీరాముని నీపిన్నకుమారునితో జేరి కొలిచి మనియుండుము చిరకాలము॥ మాటాడ॥

వ. దిగ్విజయుండనయి బహుకాలం బిహలోకసౌఖ్యంబు లనుభవించితి. ఒకరికివెఱచి శరణుజొచ్చి యెఱుఁగఁ దురంబున నతని బొరిగొన లేకున్న నాశరీరంబు దొఱఁగి పరంబు గాంచెద. స్థిరంబుగ ధరాతలంబు విభీషణుని చేత నేలింపుము. తల్లీ! మఱల నాతో తెలుపకు.

తో: అనవుడు; విధికృత మనుభవింపు మని చనెగైకశితన యిచ్చెన్, మనుమని గని యమ్మాల్యవంతు డిట్లని బోధింపగ జొచ్చెన్.

రా॥ సామాన్యునిగా రాముని గని తద్భామిని జేరబట్టితివి! నేముముగల రజనీచరకులమును ఏరుచేయ బూనితివి॥ రామ॥

క. నారాయణుండే రాముండగు;
శ్రీరమణియె సీతయగు; ధరిత్రినివారల్
కారణజన్ములు; నిర్జర
వైరులఁదునుముటయ వారి వ్రతమువమారా!

కీర్తన: ఏకతాళము.

నిర్నిమిత్తవైర మేల నీకు రావణా! దుర్నిమిత్తములు జాల దోచె రావణా! ॥ నిర్ని॥ సామజాళిసత్వములు సమసె రావణా! హరోమధూమములు గ్రుంగె నేమొ రావణా! ॥నిర్ని॥ గుంపులైవరళ్ళుగవిసి కూసె రావణా! సొంపుపెంపు లడగె రాక్షసులకు రావణా! ॥నిర్నిమి॥ నేడిమి నెత్తురులు గురిసె వేగ రావణా! జూడ నుల్కలెల్ల రాలఁ జొచ్చె రావణా ॥నిర్ని॥ మోతుకుండశౌరిమీద ముట్టిరావణా! రాక్షసులు జెడుదురు దిరంబు రావణా ॥నిర్ని॥

గీ. 'సీత నర్పించి రాముని సేవజేసి
లంకఁ బాలింపు మెల్లకాలంబుఁ జెలఁగి,'
యనిన నమ్మాల్యవంతున కాగ్రహించి
పటుభయంకర మూర్తియై పలికెనిట్లు:

కీర్తన: ఆదితాళము.

మాతామహు డని నిన్ను మర్యాదగ జూచుచుండ నీతిమాలి మాటలాడేవు॥ ఓమాల్యవంత॥ భీతి దెల్పి బెదరించేవు! హీనమానవుని సేవకేను పోవుదు నె కులస్థానపౌరుషముల నెంచవు॥ ఓమాల్యవంత॥ కానిపోని వెల్ల నెంచేవు! నన్ను జంప మోతుకుండనాథుఁ డవతరించి

శరణన్న నెటులఁ జంపకుండును॥ ఓమాల్యవంత॥ ఉన్న కర్మ మెటుల మానును॥

వ. కాంబోవునది కాక మానదు. క్షణభంగుర దేహమును శాశ్వతముగా నమ్మి కానిపోనిపనులకు నే నేల చొత్తు! పలు పలుకులుడుగు తాతా! దానవకుల ప్రదాతా! అనుచుండ.

క. దానవపతి యానతిచే
భానుజుకడ కేగి శుకుఁడు పరువడి మగుడన్
దా నరుగుదెంచి మొ్రక్కి-ద
శాననుతో నిటులఁ బలికె నతిమోదమునన్.

తో: విను రావణ నేఁ జనిన విభీషణుఁ డనువుగ దెలుపుటచేత। నను జంపగ వానరులు జతనపడ మనుకులుండు దయచేత॥ రామ॥ దూతను జంపినదోష మెంచు న న్నాతఁడె విడిపింపఁగను భీతిలేక నే నేతెంచితి గడు నీతితోడ నిను గనను॥ రామ॥

వ. అనంతసత్వసంపన్నులగు కపిసైన్యంబులచే వారిధి గట్టించి దాని మీఁదుగా వచ్చి సువేలాద్రిమీఁద రాముండు సేనాపరివృతుండై యున్నవాఁ డనిన, నాశ్చర్యపడి రావణుండు—

క. శుకుఁడును సచివులు గొలువగ
నొకప్రాసాదాగ్ర మెక్కి యురువడిఁ గని యో!
శుక! నీ వెఱుఁగుదువు గదా!
ప్రకటంబుగఁ దెలుపుశత్రుబలములవరుసన్.

రావణ-శుకసంవాదము : కీర్తన.

॥రా॥ మేలైనచూపుల మిఱుమిట్లుగొలుపు నానీలాంగు డెవరుశుకా!
॥శు॥ ఆలలితాంగుఁడే యసురేంద్ర! రామభూపాలు డగును దేవరా!
॥రా॥ పొందుగా నాతని ముందర నిలిచిన మగు రెవ్వరోయి శుకా!
॥శు॥ విందుగ విను రవినందన లక్ష్మణ విభీషణులు దేవరా!

॥రా॥ మోతుకుండేశుని మొనలను పేర్కొని ముందమున జూపు శుకా!
॥శు॥ అక్షయమైనట్టి యవి యెన్నదరమె బ్రహ్మాదులకును దేవరా!

వ. అయిన నే నెఱింగినమట్టుకుఁ బ్రధానకపుల వివరించెద రావణా!

గీ. లక్ష మర్కటు లెపుడుఁ జెలంగి గొలువ
ఘనపుళిందానదీతీరమున వసించి
యుండు మేటిబలుండు నీలుం డతండె
సవితృసుతుదళవాయి నిర్జరవిరోధి.

తో: వేయికోట్లకపివీరులు గొలువగ వేగనంతు డనువాడు। పాయకయుద్ధము చేయయత్నపరుఁడై యున్నాఁ డదే చూడు ॥రా॥

క. గురుతరవింధ్య సుదర్శన
గిరులకు నాథుండు ఘనుఁడు గిరీశసఖుం
డురురణకౌతుకవిపులో
గ్రరణసమారంభుడఁతఁడు రంభుఁడు గను మా!॥

హిం॰ కాఫి: ఆదితాళము. (రాను నంపిన) వలె.

వాఁడే కను మంగదుఁడు। వాలినందను డల్లవాఁడే॥ పిడు వాలి కన్న మొనగాడు! పనివాడు గద॥ వాఁడే॥ ఏకాదశశతపద్మప్రకట మర్కటు లతిభీకరముగను గొల్వఁ ద్రొక్క గదలించుచున్న॥ వాఁడే॥ తానొక్కఁడే మోతుకుండధాముకార్యము దీర్చువానివలె నుత్సాహము బూనియుప్పొంగుచున్న॥ వాఁడే॥

చ. ఘనముగఁ జందనాద్రికిని గొంతుఁ డనం దగి వేయికోట్లపై
నెనుబదిలక్షసంఖ్యగల యెల్లకపుల్ దను నాశ్రయింపఁగాఁ
దనరి, ఖరారియానతిని దా దఁగ గట్టెను నిన్న సేతువున్:
కనుగొను మాతఁడే నలుఁ డఖండబలుండు! సురారిశేఖరా!

తో. నలువదిలక్షల నాల్గువేల వానరులు గొల్వగాఁ దెలపు। బలమును జూపుచు బరగెను శరభుం డలవాఁడే పరికింపు॥ రామ॥

క. కుముదుని శాత్రవమానస
కుముదుని దశకోటి ప్లవగ గురుసరసరః
కుముదుని రాఘవకార్య
ప్రముదుని సంకోచనాద్రి పతినిం గనుమా!

తో: కోరి యెపుడు బదికోట్లమర్కటులు గొలుచుచుండగా నెగడు! । పారియాత్రగిరిభర్త యగును నాపనసుని గను మల్లతఁడు॥రా॥

గీ. కోటిభల్లూకవర్యులుఁ గొలుచుచుండ
దమ్ముఁ డగుధూమ్రుఁ డత్యంత ధైర్యశాలి
తనకుఁ దోడ్పడ మనదిక్కు గనుచునుండు
జాంబవంతుని జూడు రాక్షసవరేణ్య!

క. డెబ్బది డెబ్బది లక్షల
నిబ్బరపుంగపులుగొలువ నేర్పరులై తా
ముబ్బెదు కోట్రిధనగనయుల
నబ్బా కనుఁగొంటె! రాక్షసాధిప వారిన్!

వ. పాటియు నింద్రజాల గజ గంధమాదన గవాక్ష శతబలి మైంద ద్వివిద సుషేణ దధిముఖ సుముఖ విముఖులు లోనుగాఁగ కపీంద్రు లనంతబలసమన్వితులగు మర్కటబలంబు లసంఖ్యాకంబుగాఁ గొలువ యుద్ధసన్నద్ధులయి కాలు ద్రివ్వుచున్నారు. చూడుము నిశాచరేంద్ర!

కేదారః ఆదితాళము. (కోరియుం) వలె.

చూడు! మారుతనిఁ । దనుజేశా! చూడుమారుతనిఁ । నాడు లంక జొచ్చినాడు నగరము గాల్చినాడు! యెడదక దిరిగినాడు! చనినాడు మొనగాడుగద నేడు॥ చూడు॥ మేరుభూధరసమధీరుఁ మారుతవర కుమారుఁ సారపిశంగాకారుఁ రణశూరుఁ మణిహారుఁ గపివీరుఁ ॥జూడు॥ మోక్షగుండ పురాధ్యక్షుఁ దీక్షతో గొలుచుదక్షుఁ యక్షగజహార్యక్షుఁ బృథువక్షుఁ రిపుశిక్షుఁ ఫలభక్షుఁ॥ జూడు॥

సీ. వేయుకో ట్లొకసంఖ్య వెలయఁగ నవిలక్ష
కోట్లు మహాసంఖ్య కొమరుమిగుల
నవిలక్షయగుబృంద; మవిలక్షయగు పద్మ
మవిమహాపద్మాఖ్య యగును లక్ష
యవి లక్షయగు ఖర్వ; మవిలక్షయగు మహా
ఖర్వ; మవియు లక్ష కడుసముద్ర
మవిలక్షయయిన మహాసముద్రం బగు
నవిలక్షయగు మహాదాఖ్యయవియు

గీ. నూఱులక్షలు గలవు భానుజునిముఖ్య
సేనకడమవి చెప్పఁగాఁ జేతగాదు;
ఇట్టిసేనలఁ గూడుచు నినకులుండు
లంకపయి దండు వెడలె నిశ్శంకతోడ.

వ. ఇంకొక విధంబు వినుము.

సీ. పదివేలకోట్ల ప్లవంగము లొకగంతు;
గంతులు సాహస్రగణనము గమి;
యాగమికోటి కోట్లగు నొకమొత్తంబు;
శతకోట్ల మొత్తంబు జగతి పీడు;
వెలయ లక్షక్షోణి పీడులైనను సాదు;
సాదుద్వి సప్తాకసంఖ్య మూక;
శతకోటిమూకలు సంగడినాఁ జెల్లు;
నవియును నూఱుకోట్లగును దట్ట;

గీ. దట్ట లొకయూఱు గూడినఁ దగును వెల్వ
నిండివెల్వలు డెబ్బదిరెండు గొల్వ
రామచంద్రుండు సీతోడ రణ మొనర్ప
నరుగుదెంచి సువేలాద్రి యందు విడిసె.

చో॥ కాపురుష నాతనిఁ గదిసి ఘోర శక్యముగా దో యసు రేంద్రా! నాపదనఖముల నఱికి నీవే ఘనమంబుగ మనెను జితేంద్రా! ॥ రా॥

క. జగములెఱుఁగ దశ్రీదంష్ట్రుల
నగఁగ దనునాతమంతి నలుగ న్యాయం బగునా!
జగతీశనుతు నంసగియుఁ
దగ రాముని శరణుఁ బొందు దయ మన్నించున్.

జంఝూటి: అటతాళము.

దేహాభిమానము నకు శ్లాఘ్యము! మనమున నింక నేమటికి యుండవలెను॥ దే॥ మలమూత్రముల కొంప, మలినయుతంబు, మజ్జాస్థి శోణితమాంసపూరితంబు॥ దే॥ మఱి యిట్టి దేహాభిమాన మేమిటికి! మఱచి నిన్ను వేఁడఁగ నేను మునుపే యిప్పటికి॥ దే॥ ధర మోక్షగుండేను దరి జేరి నేనిపుడు బంధములు విడిచి భ్రమను ద్రుంచెను॥ దే॥

వ. అని సుగ్రీవాంగదుఁడు బోధించినఁ గుపితస్వాంతుండయి చుఱ చుఱఁ జూచుచు,

చో॥ సుగ్రీవాదులు, వానరుఁడు నిను నిటుఁ గోరి నేను పంపగను। వారికి శాస్త్రము పలికెదవా యిపుడు బలికెద నగును॥ రామ॥ నిన్నిప్పుడు మన్నించిన మిగుల నెమ్మది దలచియును। గ్రన్నన నీ ప్రాణములు దీయక మాన వదలిపెను నేను॥ రామ॥

వ. అని పలుకుచు వానరులు నొంచుచు. పూర్వంబున శుకుండను మహీసురుండు ఋషివరుల పత్నుల నిటుఁ బూర్వగీర్వాణుల గర్వంబు నణంచుటకు సంకల్పించి యజ్ఞ క్రతువుల చేయుచున్నంత—

చో॥ వజ్రదంష్ట్రుండను వజ్రదంష్ట్రుం డనువాఁడు మోసగింపగను। విప్రులపిశాచ మాంసము నటి వేఁడియుండు ముదమునను॥ రామ॥

వ. కుంభసంభవుండు సనుదెంచి యన్నం బడిగి స్నానంబున కరిగిన రాక్షసుం డగస్త్యుని రూపంబున వచ్చి,

మ త్తకోకిల-'మేఁకమాంసము బెట్టు నాకును మేదినీసుర' యన్న, నోఁ
గాక నా శుకభార్యరూపము గ్రక్కునన్ ధరియించియున్
బాక మొప్పఁగఁ జేసి యమ్ముని వచ్చినంతనె పెట్టె దా
జోఁకతో నరమాంస మన్నముసూపశాకపదార్థముల్.

వ. భుజించి శుకునిపైఁ గనలి యయోగ్యం బగు నరమాంసంబు నాకుఁ బెట్టించితివి! నీవు రాక్షసుండవు క మ్మని శపించిన, నతండు నేను నిరపరాధి నని వేఁడె. దివ్యదృష్టిచేత నది రాక్షసకృత్యం బని తెలిసి,

సురటః ఆదితాళము.

సరే సరే నిను శపించితిని నిరపరాధి వనుకోక. మదిలోఁ బరం బెఱుగ లేక॥ మదీయవాక్యము వృథాపోదు; నెమ్మదిన్ దెలిసి కొమ్మ! ఇదితప్ప దంచు ననుకొమ్మ॥

సురారిరూపము ధరించి దశకంధరున్ గొలుచుచుండు; మిఁక ముందరన్ మేలు గూడు। ధరన్ మోతుగుండరాఘవుని సోదరాన్విత౦బుగను గాంచిన హరించు శాపమును॥

ఉ. వానరసేనఁ గూడిరఘువర్యుఁడు తమ్మునితోడ లంకపై
దా నరుదెంచినప్పు సముద్రారత వారినిఁ జూచి వచ్చి యా
దానవ భర్తకున్ దెలిపి తత్త్వవిచారము బోధచేసినన్
మానెడు శాపమంచుఁ గరుణన్ గలశోద్భవుఁ డానతిచ్చినన్.

వ. ఆప్రకార మాచరించి శుకుండు శాపవిముక్తుండై చనియెఁ బార్వతీ! యంత రావణుం డెప్పటిచోటఁ గొలువు దీరియుండె. అక్కడ రాముండును లంక చతుర్ద్వారంబులఁ గపులు ముట్టడించునట్లు చేసి యుద్ధమునకు ముందొక్క బుద్ధిమంతుని సంధికిం బంపినట్లు బా గని యెంచి నీతికుశలుండగు నంగదుని గని యందఱు విన నిట్లనియె:

క. అంగద, రయమున రావణు
చెంగటికిం బోయి భీతిచెందక నీ వు

పొంగుచును గొన్నిగొన్ని ప్ర
సంగంబులు జేసి రమ్ము సత్వరయుక్తిన్.

హిం. కాఫీ: అటతాళము.

ఇనకులుండగు రాముడిదె దండెత్తినాడను మంగదా! నిను సుతామాత్యాళితోడను దునుము గలడను మంగదా! ॥ ఇనకు॥

ధాతచేఁ గొన్నట్టివరములు దప్పెనను మోయంగదా! సీత నిచ్చియు శరణుజొచ్చిన జెఱుపురాదను మంగదా!॥ ఇనకు॥

పోరి తఱుమగ దేవమానులు గారటంచను మంగదా! గార వించి విభీషణునకుఁ గట్టె లంకను మంగదా!॥ ఇనకు॥

మోక్షకుండపురీశుతోఁ బ్రతికక్ష వద్దనుమంగదా! దీక్షతోఁ గార్యాంతమున జింతింప వద్దను మంగదా॥ ఇనకు॥

అంగదుని రాయబారము.

వ. ఇట్లు తెల్పిన నంగదుఁ డత్యానందభరితుండయి శ్రీరామునకు నమస్కరించి సుగ్రీవాదుల యనుమతంబు వడసి పర్వతాకారుండై లంకఁ బ్రవేశించి పురశృంగారంబు దిలకించుచుఁ బోయిపోయి రావణుని గొలువుకూటంబుఁ జేరినఁ గాంచి.

క. ఎవ్వరివాడవు వానర?
యెవ్వరు పంపంగ వచ్చి తిప్పుడు నీ? విం
దెవ్వరితోఁ బనియున్నది?
యెవ్వరు నీతల్లిదండ్రులెఱిఁగింపుడు తగన్.

వ. అనిన, నంత డిట్లనియె:

కళ్యాణి: రూపకము.

వినర రావణా! రఘువీరుఁ డంపినట్టి భటుడను నే॥ వినర॥ నినుఁ జలంబుమీఱ వాలమున నను గట్టి వార్ధులందు ఘనత ముంచినట్టి వాలి కిని సుతుండ నాడు; । నంగదుడను॥ వినర॥ గట్టిగా నినున్ జయించి

నట్టికార్త వీర్యజంపినట్టి పరశురాము గెల్చినట్టి మేటిశూరు డగు రఘుపతి॥ వినర॥ మోక్షగుండ దేవునాజ్ఞ దీక్షనీతో మాటలాడ రాక్షసుండ వచ్చినాడ రాజసంబుతోడ దెలుపుదు నిక ॥వినర॥

వ. అని పలికిన విని రావణుఁడు దురాగ్రహుండై యిట్లనియె:

చ. మును పొక కోఁతిఁ వచ్చి తనముచ్చట లెల్లను జూపి తానున
మ్మనుకులదూత నంచు హనుమంతుఁడ నంచు వచించి మేనుదం
డన మొనరింప సిగ్గుపడి నాటికి బోయెను; నేఁడు నీవు రా
మునకును దూతనంచు ఘనముగ్ దలపోయుచు వచ్చితో బళీ!

క. ఆకోఁతికి శుభమే! గద!
నీకథ లేవియొ వచింపు నేర్పుగ నిచటన్
మేకొని దూతలఁ జంపఁగ
రాకునికిన్ బ్రేలెదరు పరాకున మీరల్.

వ. అనిన నవ్వి యంగదుం డిట్లనియె:

తో: రావణునకు నోడి రయమున వచ్చితి వీ వని కపులందఱును। నావనచరు నపహాస్యము జేయఁగ నతఁడు చనిమోదందరను॥ రా॥ వానిని నన్నును భానువంశజుని సేనలలో నినజుండు। హీనబలుల మని యెంచి యిట్టిపను లైనఁ జేయుడనుచుండు॥

వ. కాఁబట్టి వచ్చుచున్నాము. తక్కిన విషయము నీ కేల! వచ్చిన ముచ్చట యుచ్చరించెదఁ జెచ్చెర వినరా! రావణా!

తోడి: ఆదితాళము.

ఓరి రావణ! చూడుమురా! ప్రియమున నాలింపర॥ యోరి॥
లోకంబులకును దల్లి జనకసుత నీకు దల్లిగా దటర దురాత్మక! ప్రాకటముగ నీకులము జెఱచుటకు చేకొని వచ్చియు జెఱఁబెట్టితివట ॥రోరి॥
నీదు పుత్రమిత్రాది బలంబులు నీల్గకముందే యెఱుకగలిగి యమ్మోదినిసుతనిడి మోక్షగుండపతి పాదపద్మముల బ్రాపున జేరుము!॥ ఓరి॥

తో. బలవద్వైరము బాగుగాదు చలపాదితనంబును మానుl అలవిభీషణునివలెనే రాముని నాశ్రయింపు మే లౌనుll రామll విను నాబుద్ధిని; వినకుండిన నీవు మనుట యబద్ధము ధరనుl అనుఁగు జెలులఁ జుట్టాలఁ జూచికొను బుణము బాయునందరనుll

వ. శ్రీరాముని కోపాగ్నికి నెదురులేదు. నిర్భయంబున నుండకు రా దౌర్భాగ్యా! కార్యాంతమునఁ జింతించి ప్రయోజనము లేదు. అని నుడివిన, నంగదునిపయి నలిగి రావణుం డిట్లనియె:

కీర్తన: అటతాళము. (కలియుగ) వరు.

త్రిజగద్భయంకరు డని, తెలియ వేమిర నన్నుll త్రిజగll
నిజముగ నిర్భయముగ నిలిచి మాట్లాడెదవుll త్రిజగll
కైలాస మగలించితి! దిక్పాలకుల జయించితి!
పాలించితి బహుకాల మెదు రేమి లేకll త్రిజగll
వేధోదత్తవరమున సాధించితి లోకములు!
బాధించితి మునుల; నరాధము లెంతటివారుll త్రిజగll
జౌను సీతం బ్రీపగ నైన దలంపక నీవు
వానిఁ గూడినావు! నిను నే నటుల జేయుదు నే!ll త్రిజగll
అంగదా, నాముందర బొంగి మోక్షుగుండరఘు
పుంగవుని భట్టువలెఁ బొగడెదవు సిగ్గుమాలిll త్రిజగl

క. పగవాఁడు దండువెడలిన
జగడమునకు దీడుకొనుట చదురగు; నిటులన్
జగతీశులెల్ల నవ్వఁగ
మగఁటిమిచెడ సంధిసేత మగతనమగునే.

తో: నగుబాటనియెన్నక నాతమ్ముఁడు నాకునలిగి యటు బోయిl బెగడున రాముని శరణుజొచ్చెఁ నీతగవుచాలుఁబోవోయి!ll రాll

అంగద-రావణసంవాదము.

సురటః అటతాళము.

అం- రామప్రతాపము రాక్షస యిసుమంత నీమది దెలియ వే మది॥
రా- రాముసామర్థ్యము నాముందు వర్ణింపరాకుము పలుక బోకుము॥
అం-వేడుకతో చిన్ననాఁడె తాటకఁ జంపినాఁడురా! వినవ బోడురా॥
రా-అడుదానిని జంపినట్టిశూరత్వము బాడకు యిచట నేడకు॥
అం-నీ వెత్తలేనట్టి నిటలాక్షువిల్లుద్రుంచె నేర్పుగ కడునోర్పుగ॥
రా-ఆవిల్లు మోపెట్టు టదియెంత! ప్రాతది యౌనుగా విరిగిపోవుగా॥
అం-పరశురామునిబాహుబల మడగించిన బంటురా! యేల కంటురా॥
రా-ధరణీసురుని ద్రుంచుదర్పము జెప్పకు! తాళురా యికఁ జాలురా॥
అం.మోతుకుండేశుఁడే ముదమున నిను జంపఁ బుట్టెను బడగొట్టును!॥
రా-ఈక్షితి నెటులైన మోక్షము దప్పదిం కేటికి దెలుప మాటికి॥

క. బలవంతుడైన వాలికిఁ
గలిగిన నీయంతవాఁడు కడునీచముగా
బలహీను లయిన నరులను
గొలువఁగ ఫల మేదిరోరి కులనాపకుఁడా!

తో: వైరి దప్పనెవ్వారు దొరలు భువి లేరా! కొలువొనరింప। నేరవు రాముని నేను విడిచి యికఁ రారా నను సేవింప ॥రామ॥ వచ్చిన నీకును వానరరాజ్యం బిచ్చెద వారినిఁ గెలిచి; ఇచ్చుగ సుఖమ్మగ నిరువుర ముందము; ఎఱిఁగించితి దయఁదలఁచి॥ రామ॥

వ. అనిన, నంగదుండు——

కీర్తనః అటతాళము, (రామకృ) వరె.

చాలుర చాలుర చాలుర రావణ! మేలుగ నీ యనుకూలము నాకిక ॥చా॥ కాలము దీఱెను గావున నీ విటు ప్రేలెద వి ప్పవి, పినుకొనక; ॥చాలుర॥ తల్లియుఁ దండ్రియు దాతయు దైవము నెల్లరు

శ్రీరఘువల్లభుఁడే యగు॥ జా॥ మోక్షగుండేశునిచే క్షణమందున రాక్షస చెడెదవురా ముమ్మాటికి! ॥జాలుర॥

వ. అనిన రావణుండు కోపోద్దీపితమానసుండయి రాక్షసులం గని యీపరపక్షపాతి నీక్షణంబున బట్టి కట్టుండని యాన తిచ్చినవారు జెలరేగి మూఁగిన దనలావు గనఁబఱుచుటకయి యంగదుండు జిక్కి పిమ్మట——

తో॥ ఆకాశంబున కప్పుడె యెగసియు నటు నిటు విదలింపగను, వేఁగూలిరి పదివేలరాక్షసులు విగతాసువులై ధరను॥ రా॥

గీ. రావణుని కొల్వుచవిక వేరమునఁగూలఁ
దన్ను నది శిథిలంబయి ధరణిఁగూలె;
నలిగి దశకంఠుఁ డంపగా నసురవరులు
నరి మురిగి వాని ముట్టి మట్టాడఁ దొడఁగ.

వ. వారి నందఱిని గ్రమ్మఱఁ జనుమందిరమునకుఁ జేర్చి వేగంబున రామచంద్రునిం జేరి నమస్కరించి యిట్లనియె:

బేహాగ్ రాగము: ఆదితాళము.

రఘువంశశేఖరా! రణరంగభీకరా! యఘుదూర! శ్రీకరా! యమితకృపాకరా!॥ ర॥ మీయాజ్ఞనెఱవేర్పఁ బోయితి; నాతడు వేయేల సంధి కియకొనననెను॥ర॥ చావఁగఁ దెంపుగావించి సొంపు జేనయు జెడడు; చెప్పినవినడు॥ ర॥ శ్రీమోక్షగుండధామ కోదండరామాయతండు రాజికి రాడు॥ రాము॥

వ. అంత సువేలవిభుదలలందు యుద్ధసన్నాహంబు చుఱుకుగ సాగుచుండె. అక్కడ రాక్షసభటులు రావణుని జూచి,

ఉ. దేవ! పరాకు! వానరుఁడు తేఁకువ దానవసేనఁ దూఁటె తాఁ
బోవఁగ మిన్నకుండితివి; పొమ్మని మాకు ననుజ్ఞ యిచ్చినన్
లావు జవంబు మీఱఁ గపులన్ మనుపఁశ్యలఁ గూల్చి వత్తుమో
రావణ! పంపు మంచు వివరంబుగఁ బల్కిన నాతఁ డంతటన్——

వ. తన వైభవంబు రామునకు, గనఁబఱుపఁదలఁచి దివ్యవస్త్రాభరణంబులు ధరించి సమస్తపరిచారకు లుపచరింప రాక్షస గణపరివృతుండై చని యుత్తరగోపురంబందుఁ గొలువుదీరినఁ గాంచి విభీషణుని వల్లన రావణుఁగా నెఱిఁగి రాముండు వాని గర్వం బడంచువాఁడై.

త॥ అనుజునిచే విల్లందిన దానియందు దర్ధచంద్రబాణమ్ము। ఘనముగ దొడిగియు గడఁగి విడువ నది చని కిరీటదశకమ్ము॥ రా॥ క్షితిఁగూల్చియు బోదిఁ జేర, రావణుఁడు, సిగ్గుబొంది కడుసోలి। యతివేగంబున నాత్మభవనమున కప్పుడె చనె ధృతిదూలి॥ రామ॥

వ. ఇట్లంటికిఁ బోయి రావణుండు మరలఁ గొలువుఁదీరి రాక్షసులంగని రాముని బలంబులు నాల్గుద్వారంబులఁ గవిసి పురంబుఁ బ్రవేశించుచున్నవి కాఁబట్టి, యీక్షణంబున—

పూరికళ్యాణి : ఏకతాళము - (అమితోగ)వలె.

అసురేంద్రులారా ! యాజికి మీర లతి శౌర్యమొప్ప నడుగుడింపారఁ జేర॥ నసు॥ అరులను ముట్టి, యురికినబట్టి, ధరఁ బడగొట్టి, నుఱుముడు మట్టి మట్టి॥ యసు॥ పగవారిమీఁక భయమేమిలేక దగ వచ్చెఁగాక తలమనో గాక పీక॥యసు॥ ధర మోక్షగుండ వరునికోదండ హరుని రాకుండ నాగుడు కొండ పొండ॥ యసు॥

వ. అని పురిగొలిపిన నవక్రపరాక్రమంబులు మీఱ వీరావేశంబునఁ గ్రూరరాక్షసులు లెక్కకు మిక్కటంబుగా సమరసన్నాహకుతూహలులయి భేరీభాంకారరవంబులుఁ, గరులఘీంకారంబులు, ధనుష్టంకారంబులు దిగంతంబులు ప్రతిధ్వనులీయఁ గదలి భుజాస్ఫాలనంబులు చేయుచు,

—♦ యుద్ధారంభము. ♦—

త॥ నాలుగువాకిండ్లను మూఁగిన యానగచరసేనల దగిలి, ఛాలుగ యుద్ధము, సలుపగ బూనిరి సమరశూరులై మిగిలి॥ రా॥

వ. మేఘనాథుఁ డంగదుని, బ్రజంఘుఁడు సంపాతిని, అతికాయుండు వినతరంభులను, మహోదరుఁడు సుషేణుని, మకరాక్షుండు జాంబవంతుని, విద్యుజ్జిహ్వుండు శతబలిని, విక్రమధనుండు గజుని, గుంభుండు ధూమ్రుని, దేవాంతకుండు గవాక్షుని, సారణుండు ఋషభుని, త్రిశిరుండు శరభుని, నరాంతకుండు పనసుని, అకంపనుండు గుముదుని, ధూమ్రాక్షుండు గేసరిని, మహాపార్శ్వుండు గంధమాదనుని, కంపనుండు నలుని, జంబుమాలి హనుమంతుని, మిత్రఘ్నుఁడు విభీషణుని, ప్రహస్తుండు సుగ్రీవుని, వజ్రముష్టి మైందుని, అశనిప్రభుండు ద్వివిదుని, నికుంభుండు నీలుని, విరూపాక్షుండు లక్ష్మణుని, సుప్తఘ్న-రశ్మికేతువులు, యజ్ఞ-కోపాగ్నికేతువులు నలుగురు శ్రీరాముని,మఱియు ననేక వానరయోధులతోఁ ననేక దానవదళంబులు దలపడి ప్రథమ యుద్ధంబున శరవర్షంబులు గురిపించుచుఁ, దరుశైలపాషాణాదులు వైచికొనుచుఁ ముష్టియుద్ధంబులకుఁ జొచ్చుచు, ముసల ముద్గర ప్రాస పరశు భిండివాల తోమరంబులచే నడిచికొనుచు సంకులయుద్ధంబునకుఁ దగుల్పడిరి. ఘోర ఘోరం బయ్యె! నప్పుడు——

తో: రాముని భటుల పరాక్రమమున కల రావణాసైన్యము లాఁగి। యేమాత్రము సహింపగజాలక భూమిని గూలిరిలోఁగి॥ రా॥ కొందఱుదగ్గిరి; కొందఱు జచ్చిరి; కొందఱు భయపడి చనిరి; కొందఱు సందుల గొందుల దూఱిరి; కొంద ఱెదురలే మనిరి॥ రా॥

వ. తన బలంబులు నశించి పరబలంబులకు జయము గలుగుటఁ గాంచి యింద్రజిత్తు యుద్ధంబు మాని నసనశాల కరగి హోమంబు జేసి యజ్ఞేశ్వరునివలన దివ్యరథ-రథ్యంబులును దివ్యాస్త్రకవచ-కిరీటాదులును గ్రహించి యుద్ధమునకు వెడలె. ఇక్కడ రాక్షసకాంతలు——

జంఝూటి : త్రిశజాతి.

ఇఁక నేమిచేయుదమమ్మ! ఇది యేమికాలమమ్మ! యీ పోరు మానరైరి! యిలమీఁద మనవారి బ్రతుకు లేమో నిజము లేదు!

ఎవరు దెలిపిన నెంతమాత్ర మెఱుగ నొల్లడే! యెంతమూర్ఖుఁడే!॥ఇ॥ చలపాదిదశకంఠుడు గెలువగ దలచినాడు! అలమోక్షగుండవిభుని బల విక్రమముఁ గానఁడు! అకటా! కులనాశకుడు వీడు నిలుపరైరిగా! జల జమిత్రుఁ డస్తమించిన గాని మానరు॥ ఇ॥

వ. ఇట్లు చింతించుచునంతలో నస్తమించి చీఁకట్లు గ్రమ్మిన నింద్ర జిత్తు మేఘంబుల చాటున నిలిచి మాయాయుద్ధంబుఁ జేయుచునొరుల కగపడకుండనున్న నతనిఁ గనుఁగొని యుద్ధంబుజేయ వానరులు సమ ర్థులుగారైరి.

గీ. వానరుల నెల్లఁ బటుబాణవర్షమునను
ముంచి నాగపాశముల బంధించె నపుడు
రాములక్ష్మణులను బరాక్రమము మెఱయ
నింద్రజిత్తు మహాగ్రహం బినుమడింప.

వ. శరీరంబు ధరించినపుడు హరిహరాదులకయినఁ బురాకృతం బనుభవింపక పోవునా! ముందు బలిని బంధించిన కారణంబునరాముండు నాగపాశబద్ధుండయ్యె. అంత నింద్రజిత్తు తన విజయంబుఁ దండ్రి కెఱిం గించిన సంతసించి రావణుండు త్రిజటను బిలిపించి,

కీర్తన: త్రిశజాతి-(వనమును) వలె.

సమరము జూపు రమణీ! కమలాక్షీ! సీతకు నేఁడు ॥సమర॥ క్రమముగఁ గపులు రాక్షసానీకము జేయు ॥సమరము॥ ఒడబడదామె దరుణి గడువేడ్క నాతోడఁ గూడ! నొడబడ! వడినాగపాశబద్ధుడై శ్రీరాముఁడున్న ॥సమ॥ ధర మోక్షగుండవిభుడు దనుజుల గెల్వలేడు! ధరనో విరిబోణీ యాసవిడు మంచు బోధింపుము ॥సమరము॥

వ. అంతట,

గీ. త్రిజట లోనగు రాక్షసస్త్రీలు సీత
నొక్క పుష్పక మెక్కించి యుక్కు మెఱసి

సంగరస్థలిఁ జేర్చి ప్లవంగవిభులు
రామలక్ష్మణులను జూప రమణి గాంచి.

వ. కాంచి జానకీదేవి ఇట్లు వగచుచున్నది.

ముఖారి: ఆదితాళము.

నీకు బ్రహ్మ యిటుల వ్రాసెనేమో! శోకము నిలుపఁజాలను రాఘవ! ॥నీకు॥ ప్రాకటశల్పము - పాప మని యెంచకుమ! నీకుబంధక మాయెను! రాఘవ! ॥నీకు బ్ర॥ వెలయఁగ గాన్మకవిద్య యేమాయె! దైత్యులకు లోబడవలసెను! రాఘవ! ॥నీకు॥ దనుజులఁ బోరిగొని నను వెలిబాపెద ననియుంటి నది తప్పెను! రాఘవ! ॥నీకు॥ అంత మెవరు మోక్షగుండనాయక! నే నకటా దురదృష్టురాలను! రాఘవ ॥నీకు బ్రహ్మ॥

వ. అని బహుభంగుల విలపించు సీతను గాంచి త్రిజట యిట్లనియె:

చ. భయపడ నేల నీపతికిఁ బ్రాణభయం బిసుమంత లేదు; ని
శ్చయముగ రాక్షసాధములఁ జంపఁగఁ బుట్టినమేటి యెవ్వ రెం
తయు, జనకంగఁ బాల్పడరు! దానవమాయలుమాపి నిన్ను నీ
ప్రియుఁ డనురక్తిఁ గౌఁగిట భరించెడి; నైపుము తల్లి! మేలగున్.

వ. ప్రాణంబులు వాసిన వనచరు లింత చింతదక్కియుందురా! కర్మసంచిత మిట్లుండి కొంచెము చిక్కువడిరి! కాని వెఱవవలదు. అని సీత నశోకవనమునకుఁ జేర్చె. నిక్కడ రాముండు కొంతవడికు గన్నులు దెఱచి పాశబద్ధుఁ డయియున్న తమ్ముని విగతజీవునిఁగా నెంచి.

అసావేరి: అటతాళము.

కొమ్మను సాధించుకొన వచ్చె సుగ్రీవ! తమ్ముని గోల్పోవల సెఁగా! నే నిచట సమ్మతి నాసేవ సలుపుచు జనుదెంచె! సౌమిత్రి గుణ మెన్నఁజాలా యీవేళ॥కొమ్మను॥ తల్లి సుమిత్ర నాతనయు డేడని

యడుగ నల్లన నాడు కేతువింక! నెలుఁగంగను! నల్లనెటాక్షుగుండవల్లభు నాజ్ఞను నల్లమనుచుఁ ద్రోయుచు వారు ధర లేరు॥కొమ్మను॥

తో: లక్షణయుతులు దశరథ లక్ష్మణుబోలు నమరస్థిరము ముండఁగ జాల!! నీతిగుణమ్మున విద్యానిపుణుని ఇహమును నోడింగని మేల॥రా॥

వ. అనంతరము రాముండు మిమ్ము బాధింపఁ గాక, నంగద యుతంబుగా నీవు కిష్కింధకుఁ జనుము సుగ్రీవా! యనుసంతతో—

తో: వనచరయూథము వగవ నిఖిలమును దయతోఁ గమ్మన రాంచి। అని మొన మార్గాన్ని వెనుకనుఁ దగ్గరయును వృథాగ్రనుటుకొంచి॥రా॥

వ. ఇది యుద్ధకాలంబుగాని శోకకాలంబుగాదు. అపజయ జయంబులు దైవాధీనంబులు కావున! మేము నాశింపక నేఁడే యుద్ధంబునకు వచ్చియున్నారము. అనిన్పుడు, హనుమంతుఁడు—

తో: ఔను మిత్రా! నీ వన్నమాట సత్యమ్ము రామలక్ష్మణుల। బూని యేమఱక బ్రోవుము; నే జని పోరాడుదును రాక్షసుల॥రా॥

వ. రాక్షసక్షయంబు సేసి యుద్ధమునాఁడే నిశితబాణంబునఁదెచ్చి రామునకు ఇచ్చెద. అటుగావని ప్రాణంబులు దానవుల కరఁజేసి లక్ష్మణుని వెంటఁ బోయెద ననుచుండె, నుషేణుండు—

క. వెఱవకుడు నాగపాశము
నురలఁగ ద్రోణాద్రియందు నున్నవి మందుల్!
గరువలిసుతు నంపుము వే
గిరమున నవి దెచ్చు మనకుఁ గీడు దొలంగున్.

వ. అను మంత నింతలో విహంగపతి యగుచు నారాయణధ్యానంబు జేయుచు నారదమౌని వచ్చె. ఎటులనిన—

హంసధ్వని: ఆదితాళము.

కోదండధృతకరమ్ భజమాము ॥కో॥ వేదవేద్యము విరాధహామ్
శ్రీకో॥ వాగీశహృత్పుండరీకసదనము వరశోభాంకితసన్నిభమ్మృదువదనమ్

యోగిపాలనమ్ భోగిశాయినమ్ నాగపోషణమ్ నతజనావనమ్॥ కో॥ ధారాధరశ్యామలగాత్రమ్ నారాయణకవివినుత చరిత్రమ్ సారస నేత్రమ్ సజ్జనమిత్రమ్ ధరాస్త్రీత్రామ్ దితిసుతజైత్రమ్॥ కోదండ॥ పక్షీంద్ర గమనమ్ సురపాలనమ్। మోక్షగుండసత్పురవర ఖేలమ్ అక్షరశీలమ్ ఆశ్రితజాలమ్ అనుపమఫాలమ్ అబ్జాలోలమ్॥ కోదండ॥

ద్విపద: అని యిట్లు చనుదెంచి యానారదుండు
మనుకులపతికి నమస్కృతిఁ జేసి,
దేవర వారికి దెలియనిదేది!
రావణు జంపు కారణమున ధరణి
నరుఁడవై పుట్టిన నారాయణుఁడవు
కర మర్థి సజ్ఞానికరణి బల్కెదవు!
లోకులచిక్కులలోఁ జిక్కుబాపు
నీకు జిక్కులు గల్గునే యేటిమాట!
అదె చూడ నీయవయవములయందు
పదునాల్గు భువనముల్ ప్రబలియున్నయవి!
సర్వంబునీవె నిశ్చయ మగుసుమ్ము!
పూర్వపువాహనంబును స్మరింపు
వైనతేయుఁడు దాను వచ్చినంతటనె
యీనాగపాశం బు లెల్లను వదలు
నటుచేయు మని చతురాస్య నందనుఁడు
పటుమతి దీవించి పాటెరు దివికిఁ
బిమ్మట రాముండు వెనుకటిరూపు
నెమ్మదిఁదలపోసి నిక్కమూహించి,—

తో: గరుడుని దలచిన క్షణమాత్రములో నరుదెంచియు వాఁ లను। స్థిరముగ బంధించిన యురగంబులఁ దఱిమి వాఁడె మేరలను॥ రా

క. అంతట వానరు లెల్లను
సంతసమున మేను మఱచి చారులవలనన్
వింతగవిని దశకంఠుఁడు
పంతంబున ధూమ్రనయనుఁ బంపెఁ గలనికిన్.

వ. రాక్షసభటులు లక్షోపలక్షలు గొలువ ధూమ్రాక్షుండు తత్క్షణంబున రావణానుజ్ఞచే యుద్ధంబునకు వెడలి.

ధూమ్రాక్షయుద్ధము.

తో: పటపటార్భటులదిక్కటములు బెటిలి పడగ నరదంబుఁ। దటుకునఁ బఱపుచు బటహాభేరిరతమ్మట మృదంగరావంబు। రా॥

వ. చెవులు బీటలువాఱ మ్రోయుచుండ రణభూమికిఁ జేరి వానరులఁబొదివి,

కీర్తన: ఆదితాళము. (మాతావ) వలె.

మానవుల గూడి మీరు మమ్ము గెలువ వచ్చినారు! కానిలే చూతము రండిక॥ ఓకోతులారా!॥ మానుగ నాపైకి లెండికఁ, గొండలు నడవులు దిరిగి పండ్లుకాయలను దిని యుండినట్టి పనులు గావివి। ఓకోతులారా॥ గుండెపగులు యుద్ధభూమిది॥ మోతుకుండదేవుడైన ముట్టడింపఁగలడె మమ్ము! రాక్షసు లనుచు దెలియరో! ఓకోతులారా! యిాక్షితిగూలుట గానరో.

వ. అని పలికి శరపరంపరలు పఱపినఁ, దరుచరులు సరకుగొనక దరుగిరులచే వానిని విరిగింపుచు పీచు వారుఁ బాపుచుండిరి. అంత హనుమంతుండు ధూమ్రాక్షుని గదిసి శంకరధనుష్టంకార మొనర్చినఁ, బంకజాప్తకులుని కింకరులగు మావంకకు నిశ్శంకుఁడ వయి వచ్చి పెంకెతనంపు ఱంకెలేల? బింకంబు మాని లంకకుఁ జేరుము. వంకరటింకరమాటలాడిన నీతల పెంకులు పెంకులు చేయుదునురా కుంక! యోరోరి! నీ కింతమంకా! అనియొక్క మొత్తు మొత్తినఁ దత్తరంబు నొందక—

తో: గదచే మోదిన జెదరక మారుతి కరమున నొకగిరి బూని। గదిసి వైవ రాక్షసుని మస్తకము పిదిలి కూలె ధరపైని॥ రా॥

వ. అంతకుముందే వానిభటులు వానరులచేతఁ జచ్చిరి. హతశేషులవల్లన నీవార్త విని రావణుం డకంపనుని బంపిన,

అకంపనయుద్ధము.

తో: విలయకాలుఁడో! యితఁ డని వానరవీరులు గనుచుండ గను। బలముల గూడుక పరతెంచె నకంపనుడు రణము చేయగను॥ రా॥ వచ్చిననాతని భటవర్గంబులు చచ్చి పడగ వానరులు। చెచ్చెర మోదుక వచ్చియు వైచిరి హెచ్చుగ దరువులు గిరులు॥ రా॥

క. ఉప్పరవీధికి నెగియుచు
నప్పు డకంపనునిపయికి హనుమంతుఁడు దాఁ
గుప్పించి దుమికి పోడిగా
గుప్పున రథరథ్యములను గూలిచి పలికెన్.

వ. నిలింపులగుంపులు గుంపులుగాఁ దఱిమినట్టి తెంపుఁ జూపింప అంపులు చేయుచును వచ్చితివి. నీసొంపు వదలించి నిన్నుఁ జంపి దక్షిణంపుసామి కొంపఁ జేరఁ బంపనా! నీయింప దెంపనా! యోరి యకంపనా! యని యొక్కకొండతో మోదిన, గుండె పగిలి యంతంబు గూలె. ఆ సంగతి యెఱింగి దశముఖుఁడు—

మహాకాయుని యుద్ధము.

క. తనతనయు మహాకాయుని
నని కేగు మటంచుఁ బంప, నాతఁడు రోషా
ననుఁ డగుచు భటులు మంత్రులుఁ
దనవెంబడిఁ గొలిచి రా నుదగ్రత వెడలెన్.

వ. ఇట్లు వెడలి మహాకాయుని మంత్రులగు రుధిరాశన వజ్రనాభ కాలదంష్ట్ర కాలకల్ప పావక శతమాయి ధూమ్ర దుర్ధరులను

వారు క్రమంబున బృథు పనస మేఘపుష్ప గవాక్ష ఋషభ గజ క్రోధన శతబలి తారులం బొదివి,—

తో: శరవర్షంబులు గురిపించుచు భీకరముగ సమరము జేయ। నరిమురి నవి లక్ష్యము జేయక తరుచరులు గిరులు గొని వేˆయ॥రా॥

వ. రాక్షస మంత్రులు బీరంబులు సెడి యిలం గూలిరి. తక్కిన భటులు వానరసేనల నెదిరించి హతులయిరి. అది గని మహాకాయుని తమ్ముడు మహానాథుం డట్టహాసంబుం జేసిన, వానిదెబ్బలకు వానరులు భీతిల్లిరి, అప్పుడు నంగదుం డెదిరించి,

కమాచ్: రూపకము. (పేటాడడు.)వలె.

వడి జూపకుమా నీదు వడి॥ వడిఁజూపకు మల్లదె మీవారలగతి జూచుచుండి మిడుతలు బావకునిమీద నడచినగతి నరుదెంచితి॥ వడి॥ శిక్షింపగనూ మీచేగా దికను; మోక్షగుండదేవు కృపావీక్షణమున సంతత రణదక్షుల మగుదుము; బోరగ రాక్షస, నీ వెంతర! నీ॥ వడి॥

వ. అని పలికి భీకరముగు నొకమార్గిఁకు చేకొని యొక్క దెబ్బ దీసినం గేకవేసి యతండు కూలె. అంత మహాకాయుండు దమ్ముని చావుం గని రోషానల జాజ్వల్యమాన మానసుండయి కపిసేనపయి రథమును బఱపె.

పంచచామరము.

అరణ్యభూములందుం గాయ లాకు లారగించుచున్
జరించువానరుల్ నరుల్ ప్రశస్తవీరు లట్లు దీ
టరంబుగా రణంబుం జేయ వచ్చినారు మేలునా
శరాళికోర్చి యుండు డంతె చాలు మొత్తు మిమ్ములన్.

వ. అనినం వానరులు—

ఉత్సాహ.

మిట్టిపడ్డ సోదరుండు మృత్యువాతం జిక్కెండే!
వట్టిపొట్ట క్రొవ్వుమాట వాంగ వీరధర్మమా!

గట్టివాఁడ వయిన నిలువు కదన రంగమందు నిన్
మట్టిసేతు మొక్కసారి మర్మములఁ గలంచుచున్.

వ. అనిన వాఁడు మహాగ్రహ సమగ్ర విగ్రహుండయి పెక్కుమ్మ్రలు ప్రయోగించె. కొంచెము సేపోర్చియు సైరింపలేని వానరుల నిలువరించి యంగదుం డొక్కగ్రుద్దు గుద్ది,—

కీర్తన: ఆదితాళము - (నీ వను) వలె.

నిను మడియించెద నిలువుము! ఘనముగ నావడిఁ గనుము కనుము॥ నిను॥ దనుజుడ మీతండ్రినిమాజనకుడు మును వార్ధులలో ముంచెను గదరా॥ నిను॥ అటువలె నావాలాగ్రంబున ని న్నిటు బంధించెద నిలపయి మోది॥ నిను॥ మోతుగుండపతి ముఖ్యభటుల మని। లక్షింపక యేలర చెడిపోవ॥ నిను॥

వ. అనిన దానవుం డాగ్రహించి గదతోఁ బొడిచిన గదాయుద్ధంబునఁ గొంతవడిఁదమలాఘవంబులు సూపి యాతటఁ బోక మల్లయుద్ధంబునకుఁ జొచ్చి పెనంగుచు దానవుం డెన్నిమాయలు సేసినను లోఁబడక వాలినందనుండు—

తో: కడుబెట్టిదముగఁ బిడికిటఁ బెడతల నడిచినమాత్రమె యపుడు।దడయక దల బద్దలుగా బగిలినఁ బడియెను నారక్కసుఁడు॥ రా॥

వ. అనంతరము వానరులు జయజయశబ్దంబుల నంగదు నగ్గించి రామునిఁ జేరి నమస్కరించిరి. రాముండు గౌగిలించుకొని దీవించె. అంత హతశేషులవల్ల విని కొడుకుల మరణమునకు రావణుండు గొంత చింతించి ధైర్యంబుబూనియేగినపిదపఁ బ్రహస్తుని బిలిపించి యిట్లనియె;

కీర్తన:ఆటతాళము.

రామునిసేనల రణమున నెదిరించి రార్తైరి మనవారలు! యేమి యోజించెద! నికమీద యుద్ధమున కేతెంచె దేశూరులు॥ కలన నీవును నేనుఘట కర్ణుడును దక్క నిలిచేవా రెవరూ సఖా! నెలకొని తమ్ముడు

నిద్ర లేవడాయె! నీవు నే నున్నామిక॥ దీక్షతో నీ వేగు డెంచెదవో! నే నేతెంతునో! తెలుపు మిక మోతుగుండేశుని మొనలతో బోనీక శిక్షించి వత్తామిదె.!

—♦ ప్రహస్తునియుద్ధము.

వ. అనిన నతం డిట్లనియె:

శా. నే నేతెంచి విరోధియూధముల భంజింతుఙ్ విచారింపఁగా;
దైనన్ నే నొకనీతిఁ దెల్పెదను నీ వాలింపు మే తాత! వి
చ్చో నాజానకి నిచ్చితేని గరుణించుఙ్ రాముఁ డ! ట్లొప్పదే
నా, నాతం డది కాక పో నన్మనఁ బ్రయాణంబై ప్రహస్తుండొగిఙ్.

వ. ప్రచండవేగంబున వేదండ తురంగ తండంబులతోఁ గదలి కోదండంబునఁ గాండంబు లఖండంబుగాఁ దాల్చి సముద్దండ దండధరుం డునుంబోలె భండనమండలంబుఁ జొచ్చి కపిదండుల బెండువడఁజేయు చుండ నీదండియుగం డెవ్వం డని కోదండరాముం డడుగ విభీషణుం డిట్లనియె:

తో: రావణుమాతులుఁ డీవచ్చెడివాడు! రామ! ప్రహస్తుం డితడే!। వావిరి దద్భటవర్గమునకు దళవాయి యగును నీఘనుఁడే॥రా॥

వ. అని తెలుపుచుండ నతండు వానరసేనలను మారొత్తని తన మంత్రులు భటులు మృతినొందుటఁ గాంచి యలిగి యందఱపైని గ్రమంబున బాణంబులు పఱపి పేర్చియార్చుచు,

ప ం చ చా మ ర ము.

ఆహా !రణంబులందు శాత్రవాళి దాకి పోరుచో
సహింపలేని పిన్నవారిఁ జంపి పెంపుఁ జూపుచుఙ్
అహంకరించియున్నవార లట్లుగాదు శూరుఁడౌ
ప్రహస్తుఁ డీతఁ డడ్డగించి పాటిపోక నిల్వుడీ.

వ. అనిన సత్యాగ్రహంబున నీలుం డెదిరించి యిట్లనియె:

పంచచామరము.

అరే ప్రహస్త! నిన్ను నీవె యాత్మ మెచ్చుకొంచు భీ
కరంబుగాఁ గరంబు నీప్రగల్భ జాల మాపు! నీ
తరంబుగాదు! రమ్ము నీప్రతాపమెల్ల నొంచి సు
స్థిరంబుగా యమాంతికంబుఁ జేర్తు నోర్తు నేఁ డిటన్.

వ. అనవుడు వాఁడు వాఁడిగల బాణంబులు ప్రయోగించె. వానిఁ
జేసి కొని.

తో: నీలుడు రక్కసు నెత్తిన బడ నొక శైల మెత్తి వేయగను। కేడు ధరపంబు గూలెను సేయుదు మే లని సురలెన్నగను॥ రాము॥ అది రావణుఁడదద్భుతపడి తనమదిలో వగచి యు దెలిసి। కదనమునకు నేఁ మానవుల మద మడగించెదఁ గడిసి॥ రాము॥

వ. అని సర్వాభరణభూషితుండయి ప్రయాణం బగుచుండ
సోదరి కొలువుకూటంబునకు వచ్చిభర్తకు నమస్కరించియిట్లనియె

జంఝూటి: త్రిశజాతి. (ఎవ్వాడుకాని) వలె.

నీ కింతపంత మేల నో కాంత! రఘువరుఁ జాల శ్రీకాంతు కోటి వేల; యేకాంతమున మేల జానకీకాంత జెరబట్టుట! ఇటుల నా యకులు వెళ్ళి రక్కసా! భూమిపై నికు నిల్వ జాలగా ॥నీకింత॥ పంచి చనినవారు నొకరైన దిరిగి రారు! ఇక బోయి బ్రతుకువార లెవ్వరును, లేరు! చెప్పుటకు భయపడుచుంటిను! మనసు వికల నొందింపబోకుము; తిన్నగా యోజించి చూడుము॥ నీకింత॥ ధర కుగుండవిభుడు నరు డెన్నటికి గాఁడు; పరమాత్ముఁ డనుచు జూడు? కొజ నిడి వేడు నీవు శర ణన్న రక్షించును. జెడినతరువాత బాగౌనె ఱును! ఇప్పుడే శోక మార్పుము॥ నీకింత॥

వ. అని బహుభంగులఁ బ్రార్థించిన వినక కోపించిరావణుండు.

గీ. కోఁతులను గూడి వచ్చిన రోతనరుని
గొలువఁగాఁబోయ్యెద పొమ్మని పలుకు టెంత
పలుచదన మగు! నా నేర్పు దెలిసియు నిటు
పరుల నామ్రోల గణియించి పలికె దహహా!

చ. సురలను గెల్చినట్టి రణశూరుని నన్ బెదరింప నేల! నా
నరుల విభీషణున్ దరణినందను మర్కటులన్ జయింపఁ జెరన్
వెఱువకు! గెల్వ లేని యెడ వీరరణాంబునఁ బోరి చచ్చి యా
పరమపదంబుఁ జూఱఁగొని భవ్యయశంబు గడింతు భామినీ!

వ. అనిన, నతని నిశ్చయంబు బెట్టొంగి విధికృతంబని యెంచి, అంతః పురమున కేఁగుచుఁ దోడిసఖులతో నిట్లనుచున్నది.

హిం. తోడి: అటతాళము.

ఏ మని పలుకుదు! నెవ్వరి వేడుదు! కామిని! చెడిపోవు కాలము వచ్చెను॥ నే॥ సామజగామిని, నైపుణ్యజాలంబు తోలి బాముల నోచిన నోము ఫలంబున॥ కేను॥ తగ మోతుగుండధాముని తోడఁ బగ బూని నాడు బ్రతుకగ నౌనటే!

వ. అంత రావణుండు యుద్ధసన్నద్ధుండయి,-

రావణప్రథమయుద్ధము.

క. పదితలలఁ గిరీటంబులు
పొదలగ శస్త్రాస్త్రసమితి పొందుగఁ దనయు
ర్వదికరములందుఁ దాలిచి
యుదయార్క ప్రభల వెలుఁగు నొకరథ మెక్కెన్.

వ. ఇటుల నెక్కి- చతురంగబలసమన్వితుండయి చనుచుండెను,

తో: కరిబృంహితములు గురగ ఘోషములు నరదంబుల రావములు। మురజపటహాభీకర కాహళరవములు సద్భటరావములు॥ రా॥ కలిసి దిగంతంబులు భేదించి యుఁ గనులభవాండము వగిలి। చెలగ రణస్థలిఁ జేరి రావణుఁడు నిలిచెను ధైర్యము మిగిలి॥ రా॥

వ. అతని విభవంబుఁ గని యాశ్చర్యంబున నితఁడెవ్వఁ డని యడిగిన విభీషణుండు రాముని కిట్లనియె:

హిం–కాఫీ: రూపకతాళము. (ఇంతిరో విన) వలె.

రావణుఁ డతఁడే! రాఘవ! మాయన్నయయిన॥ రావ॥ దేవతలను బాధించుచు దిగ్విజయము గావించిన॥ రావ॥ పాతకుఁ డతఁడు; నీతి యింతయుఁ గలేఁడు; ఖ్యాతిగ మి మ్మేమరించి సీతను చెఱబెట్టినట్టి॥ రావ॥ ఈక్షితి నీని శిక్షించిన వెనుకను గాని మోక్షగుండవాస లోకములకు మేలుగలుగదయ్య॥ రావ॥

వ. అని తెలుపుచుండునంతలో రావణుండు వానరసైన్యంబుల పయిఁ దీక్ష్ణబాణంబులు నెడపక వేసి చిందరవందర చేయుచుండ, సుగ్రీవుండు రోషించి,

క. ఒకకొండ యెత్తివైచినఁ
బ్రకటితముగ దాని నతఁడు బాణంబులచేఁ
శకలములుచేసి మఱి వే
ఱొకశరమున నినజు మూర్ఛ నొందఁగ జేసెన్.

వ. అది గని హనుమంతుండు రోషతామ్రాక్షుండయి రథంబుపయికి లంఘించి,

పంచచామరము.

ధరాకుమారిఁ జూచి క్రూరదానవాళిఁ ద్రుంచినీ
పురంబుగాల్చి నిన్నుఁ జంపఁ బూని నాఁడుమానితిన్
శిరంబులెల్లఁ డుల్ల నేఁడు చేతు బ్రహ్మదత్తమౌ
వరంబులెల్ల నీదినంబె వాఁగుపాలు గావలెన్.

వ. అని బెదరించి పటుతరముష్టిచే వక్షంబున నొక్కపెట్టునఁ బొడిచిన రథంబుపయి మూర్ఛిల్లి వెంటనే తెప్పిరిల్లి చుఱచుఱఁ జూచుచు,

తో: కడువడి మెచ్చితి గదరా బలవంతుఁడ వని దశముఖుం
డడవఁ। బెడిదంబగు తన పిడికిటిపోటునఁ బడి యెను మూర్ఛిలి దిగువ॥ రా॥

వ. హనుమంతుండు మూర్ఛఁబొందిన రావణుండును నీలునిమీఁదికి రథంబుఁ బో నిచ్చి,

పంచచామరము.

తటాన నన్ను దాకి పోర దర్పకారి వైన మ
ర్కటాధమా! తరంబుగాదు రమ్ము పాటవంబు కసి
పటుత్వ మెల్ల గాంచి రామభద్రుఁ జేరఁ బోయి ది
క్కటంబు లార్వ నేఁడు మత్ప్రతాపఁ మెల్ల జూపెదన్.

వ. అనిన,

తో: నీలుడు కోపాన్వితుఁడై యొకనుస శైలశృంగమును
వేయఁ। బోలఁగ నా దశముఖుఁడు నడుమ నే వ్రాలియుఁ జేసెఁ బలుముక్కలుగా నయ.

వ. పెల్లార్చి నీలుండు రావణురథంబుపయి కెగిరి మకుటంబులు
జెదరునట్లొంచి ఛత్రచామరంబులు చూర్ణంబుఁ జేసి హారంబులు దెగఁదీసి
రథంబు విఱుఁగునట్లు గదిలించి, యనేక విధంబుల భంగపఱచఁ గోపించి,

తో: అనలబాణమున నాతని వైచిన నదియగిలిన మాత్రమున।
మునుకొని నీలుఁడు మూర్ఛిల్లుటఁ గని కనలి లక్ష్మణుండును కలన॥ రా॥

లక్ష్మణ-రావణ సంవాదము పాట: రూపకము.

ల॥ నన్ను గెలిచి పోవరా! దానవకులాధమా! పన్నుగ నా బాహు
బలము బరగఁ జూడుమా॥ నన్ను॥

రావ॥ చిన్నవాఁడ వెదుర లేవు వీర మేలరా! అన్న మఱుఁగు
జేరుము నీ కంతె చాలురా॥ చిన్నవాఁడ॥

ల॥ వాడిగలుగు బాణములు వచ్చె నిలువుమా! వెనుదీసి పోక
నిబ్బరముగ నుండ శక్యమా॥ నన్ను గెలిచి॥

రావ॥ నేఁడు మోతుకుండవిభుఁడు చూడ జూపెదన్ వాడిచేసి
బాణవహ్ని ముంచి వేసెదన్ ॥చిన్నవాఁడ'' ॥

వ. అనినఁ, గోపోద్దీపితుండయి లక్ష్మణుండు నిలువరింప నశక్యం బులగు బాణంబులు రావణుపయి వైచిన, నతడు వెఱఁగంది బ్రహ్మద త్తం బయిన యొక్క బాణం బెక్కువెట్టి.

తో: ఉరము దాకునటు గురిగా వైచిన నరిగి తగుల లక్ష్మ ణుఁడు। సొరిగి లేచి బిరబిర రావణు విలు నఱికి భయదమై నెగడు॥ రా॥ మూడమ్ములు దశముఖుని వక్షమున గాడ నేయ మూర్ఛిల్లి। వాఁడు దెలిసి తీవ్రంబగు శక్తిని వైచె లక్ష్మణుని మళ్ళి ॥రా॥

గీ. శక్తిదాకి మూర్ఛ సౌమిత్రి మునిఁగిన
నెత్తఁబూని దనుజుఁ డెత్తలేక
యద్భుతంబు నొంది యట నున్న హనుమంతుఁ
డంతమూర్ఛ దెలసి యాగ్రహించి.

తో: వచ్చి రావణుని వక్షము పగులగ వడిగాఁ గుద్దుటవల్ల। జెచ్చెఱ నటుమూర్ఛిల్లి పడియె సుర లచ్చెరు వందిరి మెల్ల॥ రా॥

వ. ఆంజనేయుండు రామభక్తుండు గాన జులుకనగా లక్ష్మణు నెత్తుకొని పోయి రామునిముందటఁ బెట్టె రాముని తేజః ప్రభావము నకుఁ బరాజితమై శక్తి దొలంగె. లక్ష్మణుఁడు మూర్ఛదేఱె మఱియు;

క. రావణుఁడు మూర్ఛదెలిసియు
వేవేగము కపులపైకి వెడలఁగ, వారల్
చేవచెడి యురకఁ గని సీ
తావిభుఁ డదలించి పలికె దశముఖుతోడన్.

రామ-రావణుల ప్రథమయుద్ధము.

రామ- కీర్తన: ఆదితాళము. (భీకరగతి.) దరు.

ఓరోరి రారా కోరికదీర దీరుగ నినుబోర నేరుపుమీఱగ నే టికి సమకూరె, బోరున ముట్టి ధీరతబట్టి సారెకు గొట్టి చంపుదు జలప ట్టి॥ యో॥ భండననిపుణ కోదండాదిదీక్షు పండితుం డను, మోక్షగుండ

విభుండను, దండిగ నీతలల్ ఖండింతు; నసురుల దండింతు, గండలు జెండింతు; రణభూమి నిండింతు రక్తము॥ ఓరోరి॥

వ. అనుచున్న సమయంబున హనుమంతుండు గరంబులు ముకుళించి,

తో॥ రాఘవ! దనుజుడు రథము నెక్కియు రణ మొనరింపను రాగ। లాఘవమున గాల్నడ నుండుట పోలదు న న్నెక్కుము వేగ॥ రా॥

వ. అనిన హనుమంతునిపై నెక్కి రామ-రావణులు గోపాటోపంబునఁ బరస్పరబాణప్రయోగంబులఁ దమ నేర్పులు గనఁబఱుచు చున్నంత,

తో॥ ఒక్కబాణమున రక్కసువిల్లు బుటుక్కున విఱువగ నతడు ॥ దక్కక మఱియొకధనువున శరసంధానము జేసియునపుడు॥ రా॥ లటుకున ననిలజు నిటలము దాకగ దద్దయు వైచిన గాంచి । చటులాగ్రహమున జానకీశు డొకశరమును నడి సంధించి॥ రా॥

వ. రావణు కోదండంబు ఖండించి రథంబు నుగ్గుసేసి రథ్యంబులఁ జంపి సారథిని గూర్చి,

తో॥ అనువుజూచి శరమను సంధింపగ నతనిమకుటములు విఱిగి । తునిఁగి కిరీట స్థగితమణులు ధరఁదొరగిన నాతఁడు గలఁగి॥ రా॥

వ. అప్పుడు రామచంద్రుం డనుచున్నాఁడు:

క. రావణ, నీ విక నింటికిఁ
బోవుము! వానరులతోడఁ బోరి బడలియు
న్నావటు గావునఁ, జంపక
వే విడిచితి నన్ను, నతఁడు విన్నఁదనమునన్.

వ. పాదచారియై వానరులు నవ్వుచుండఁ దలలు వంచుకొని గరుడునిచే విడువఁబడిన యురగేంద్రుని పగిది లంకలోనికిఁజని కొలువు కూటంబుఁజేరి ఖేదమందుచు రాక్షసుల కిట్లనుచున్నాఁడు:

హిం. తోడి. రూపకము.

ఏమిచేయుదు నకటా! యెటులనోర్తును రాముని వశముగాదు! తలఁపగ॥ యేమి॥ వన్నెగాంచితి బాహుభవమున మించితి! నన్ను నెదురలేరు త్రిభువనములు వెదకిన॥ నేమి॥ నాదుశౌర్యము నేఁడు నాదుధైర్యము మేదిని బడిపోయె దెలుపరాదు నిక్కము॥ ఏమి॥ ఒక్క నరునిచే నయ్యో! చిక్కగవలసె! నెక్కుడినరుడు మోక్షగుండాధీశుడు! దెలిసె!॥ నేమి॥

వ. బలవంతులయిన ప్రహస్తాదులు మడిసిరి! ఇంక నామానవుల నెదిరించువా రెవ్వరు? కుంభకర్ణుండు తొమ్మిది దినంబులనాఁడు లేచి నాతోఁ గొంత ప్రసంగించి మరల నిదురించినాఁడు. మీ రతని లేపు కొని రండు! నాతమ్ముండుగాని వారల జయింపను పొందుఅనవుడు,

తో: కుంభపుగూళ్ళను గుసుమగంధములు గొనిరాక్షసు లరుదెంచి। కుంభశ్రవణుఁడు గూరికియుండిన గుహాలోన బ్రవేశించి॥ రా॥

వ. గంధపుష్పాక్షతలచే నతనిఁ బూజించి ధూపదీపంబు లిచ్చి, తాము గొనిపోయిన వరాహమహిషాది మాంసంబులును షడ్రసోపేతాన్నంబును రాసులుగాఁ బోసి, యింద్రాదుల నెల్లఁ బాలియించుచున్నట్టు గలకని కలవరించుచు మహత్తరమైన యుచ్ఛ్వాసనిశ్వాసంబులతో భయంకరాకారుఁడై పడియున్న నతనిగాంచి, యక్కటా! యింతబలవంతున కిట్టి నిద్రావస్థచే మునుంగవలసినట్టు విధాత లిఖించెగదా! ఎంతయన్యాయ మని దూఱుచు జయజయశబ్దంబుల నగ్గించుచు నంద ఱొక్కపెట్టున జగంబులు దల్లడిల్లునంత ధ్వనులు గలుగ నఱచుచు,—

కీర్తన: ఆదితాళము—(ఓరామరామ) వలె.

లే లెమ్ముకుంభకర్ణ లెమ్ముదేవరా! నిద్ర॥ లేలె॥ ఆలమ్ములో నమరాళి దిక్కులఁ దోలి కలఁచియు। సోలించునంతటిమేటిశూరవరుడవు॥ లే॥ అన్న రావణుఁడు బిలువు మన్నవచ్చినాము; లేచి పన్నగ

నాస్థానమునకు బదుము దేవరా! ॥లే॥ మోక్షగుండస్వామి పురము ముట్ట డించియున్నవాడు! దక్షుండవై పోయి వానిఁ దఱుము దేవరా!॥ లేలెమ్ము॥

వ. అని వేఁడిన మిన్నకుండి,

తో: సారమైన నిస్సాణపటహములు భేరులు గడు వాయించి। చారుతరం బగు శంఖంబులును దుతూర లెలమి బూరించి॥ రా॥

వ. నిద్దుర లేవకుండినఁ బట్టిస భిండివాల గదా ముసల ముద్గరాదులు గొని యందఱు మూఁగి యొక్కపరి విసరి వ్రేయుచుఁ, బదివేల కుంతములచేతఁ బఱులకు బట్టించి పొడుచుచు, గొప్పకొండ లనేకములఁ దెచ్చి వైచుచు, మీఁది కెక్కి సత్వంబు మెఱయఁ గాళ్ళతోఁ ద్రొక్కుచు, వేధించియు మేలుకొలుపలేక, పిమ్మట—

తో: సింహనాదములు సేసి బిట్టుగాఁ జెవులు పగులగా నఱచి। సింహగజాదులచేఁ ద్రొక్కించియు జిందఱవందఱ బఱచి॥ రా॥

వ. కోలాహలంబు గావించిన నాధ్వనికి లంకగగ్గోలు పడెను. వానరు లందఱు దివిని భయభ్రాంతచిత్తులై యుండిరి. అప్పటికిని లేవకుండిన—

తో: కొందఱు గర్ణములందు దూఱి చని గూబలఁ బండ్లను గఱచి। కొందఱు గరములఁ గురులు పట్టి లాగుచు గాల్ సేతులు విఱచి॥ రా॥

వ. అమితముగా బాధించిన నెట్టకేలకు గొంచెము కదలి యావులించిన మహాగ్నికణంబు లపరిమితంబుగా వాగ్ద్వారంబున వెడలె. నది గని రక్కసు లొక్కరితో నొక్క రెక్కరణి సనుకొనిరి.

కమాచ్: ఆదితాళము.

చాలింపఁబోకుడు సారించి లేపుడు॥

మించి మనము బొర్లించి లేపి కదలించుటచే నావులించినాడు॥ చాలింప॥ క్రమ్మఱ నిద్దుర గ్రమ్మిన లేపఁ దరముగాదు కార్యమ్ము

చెడుచు॥ జాలింప॥ ఈతని లేపక యేగితేని నునయాతుధానపతి చేత మాట॥ చాలింప॥ కదనంబున నీఘనుఁడు మోతుపురసదను నెదురఁ గలఁ డిది నిక్కము॥ చాలింప॥

వ. అని చెప్పుకొనుచు నలసటలేక యినుపమోకులు దెచ్చి కీళ్ళు కీళ్ళు విఱిచికట్టి,

క. నేయిఘటంబుల తైలముఁ
బోయక దొరలంగఁ గాచి పటుకారులచే
నాయతబలులై పట్టుక
పోయియుఁ జెవిగూబలందుఁ బోసిరి సరగన్.

వ. ఇనుపగడ్డపారలు దెగఁ గాల్చి ముక్కురంధ్రంబులం జొప్పించిరి. ఢణంఢణధ్వనులతో ననేక భేరులు వాయించిరి. కల్లోలంబు గావించిరి. అతండు శేషాహిసమానోగ్రకరంబులు సాచి సీలిగి వికృతంబుగా నోరుదెఱచి యావులించి,

క. ఈనిద్ర యేల రాముని
నే నెదిరించినను దీర్ఘనిద్రాసుఖమున్
దానుభవింపఁ దలఁచె
మో నా, సన్వాఁడు నిదుర ముదమున లేచెన్.

వ. ఇట్లు లేచి కూర్చొని ప్రళయకాలాగ్నితో సమముగా నేత్రంబులయందుఁ గెంపుగదుర నిట్టూర్పులు విడుచుచు దానవులఁ గాంచి,

కీర్తన: ఆదితాళము-(ఏదిరాదారి) వలె.

ఎవరు లేపిరి! న న్నెవరు లేపిరి! దివిజపివగుల దిక్కులువాఁగల, చెవిగూబలగల రవములు మిగుల॥ నెవరు॥ మున్ననే లేచి మాఱున్నను జూచి, మన్నన వడసి మఱినిద్రమురిసి పన్నుగ నచ్చి పండితి సొలసి॥ యెవరు॥ ఏమికార్యము మీకెంతధైర్యము! శ్రీమోతుపురస్వామితో వైరమేమాయెఁ జీర నేటికి? వైర॥ ఎవరు॥

వ. అనిన రాక్షసు లకుంఠితరణోత్కంఠ రిపుగజ లుంఠనాద్యు కంఠీరవుండగు దశకంఠుండు దోడుకొని రమ్మన లేపితిమి. కుంభకర్ణా! అనంత ధైర్యసంపూర్ణా! యనిన, మంచి దని యాహ్లాద కాంతితోఁ బాఱఁ జూచిన నాక్షణంబున—

క. ఎనుమన్నూరజముల మఱి
యెనుబది మహిషములఁ నింక నిరువది యొకరన్
మనుజులను వేవరాహము
లను నాలుగువేల శశములను వేర్వేఱన్.

వ. ఖండించి పాకముఁజేసి తెచ్చి రాసులుగాఁ బోసిరి. అమ్మాంసంబుఁ గడుపాఱం దిని రెండువేలకుండల మద్యంబుఁ బానంబు జేసి,

తో: పటపట దిక్కులు బగులునట్లుగా పండ్లుగీటి తీవ్రమున, దిటవుగ జుట్టున దీర్ఘశ్మశ్రులు, దిద్దివికృతరూపమున॥ రా॥

వ. వెడలివచ్చి రావణుని కొలువుకూటంబుఁ జేరె. రావణుఁడును సంతోషించి హేమపీఠంబునఁ గూర్చుండ నియమించి యిట్లనియె:

హిం. కాఫి: రూపకము. (శివశివ వినుమా) వలె.

సోదర, వినుమా మేదిని శ్రీరాముఁ డను రాజు గలఁడు॥ సోదర॥ సోదర మర్కటయుతముగ మోదంబున మననగరము ముట్టడి వేసె నతఁడును॥ సోదర॥ వారల నెదిరి, వారక మనవారలు బహుమంది చెడిరి! వారల॥ లేదు సోర నీవు దక్క! శూరు లెవరు మోత్కుండ శ్రీరాముని నెదిరింపగ॥ సోదర॥

వ. కాఁబట్టి నిన్ను లేపఁ గొట్టించితి. యుద్ధయాత్రకు వెడలుము. అనుడు నవ్వి యతం డిట్లనియె:

ఉ. నారదమౌని తెల్ప విని నాఁడ రమాపతి రాముఁడై ధరా
భారముఁ బాప సూర్యకులపావనుఁడై యుదయించు నంచు నా
తీరునఁ బట్టియుండ నగు! దేవమయుం డతనిన్ భరించు నా
శౌరి! జగత్త్రయంబున జయింపఁగ నాతర మౌనె యగ్రజా!

తో: మనచేఁ గాఁగల పనిగా దిది; నీవు మనవలె నని తలఁచి నను। జనకజ నిచ్చియు శరణుజొచ్చు రాముని కన గనలుచు ననెను॥ రా॥

కానడ: రూపకము.

పోరా యీరోతకూత లేర చాలురా! విన నొల్లర!॥ పో॥ ఆరాముఁ డబ్జనాభుఁడైన నేమి! మర్కటులు సురారులైన నేమి! వారు శూరులే! సెబాసు మనకన్నను॥ బోరా। యుద్ధం బొనరింపఁగ సన్నద్ధుడవై పోక నాకు బుద్ధులు గఱపెద వెంతటి బుద్ధిశాలి వంచు నన వచ్చును॥ బో॥ ఈలాగునఁ బగరబొగడి బేలరీతి లోఁబడెదవు। నీలావు గణింపలేవు; నిద్రపోతు కేటి రణరంగము!॥ పో॥ రాము డిల మోక్షు గుండ ధాము డనుచు నే నెఱుగనె నీమాత్రము! వానిచే హతుండనైన ముక్తి యలవడదే!॥ పోరా యీ॥

వ. అనిన విని యన్న మనోనిశ్చయంబు నెఱింగి యిది గోచనుచుచున్నా నని ప్రళయకాలాభీలవిజృంభిత మహాంభోధరంబు చందంబున కుంభకర్ణుండు గర్జించుచు యుద్ధసన్నద్ధుండై,

కుంభకర్ణుని యుద్ధము.

క. శూలి త్రిశూలముకన్నను
మే లగుశూలంబుఁ గేల మెఱయగ గీలా
భీలముగా నార్చుచు రణకేళికిఁ
జా వెడలె నపుడు క్షితి యదరంగన్.

తో: లెక్కకు మీరిన రక్కసు లెల్లను నుక్కున నెక్కొని రాగా। జక్కగ బటునిస్సాణ పటహావిస్తారరవంబులు మ్రోగ॥ రా॥ వెడలగ బిసుగులు బడె నుడుగణములు బుడమిని జలజల రాలెన్। కడువడి నిప్పులజడి గురిసెను దిక్కరులు భయంపడి పోలెన్॥ రాము॥

వ ఇటువలెఁ ద్రిజగద్భయంకరాకారుండై యుద్ధభూమిఁ జొచ్చి వానర సైన్యంబుపైకి నడచు కుంభకర్ణుని వికృతాకృతికి నివ్వెఱఁగంది రాముఁడు విభీషణునితో—

క. దేవారి కేమిగావలె
నావచ్చెడి శూరుడెవ్వ? డాశ్చర్యకరం
బౌ వాని రూపుగాంచిన
వేవేగమె తెలుపు మన విభీషణుం డనియెన్.

జంఝూటి అటతాళము.

రణరంగశూరుఁడు కుంభకర్ణుఁడు, రామ, యీరాఘనుఁడు; రఘు రామ, యీరాఘనుఁడు; అలరావణానుజుఁడు॥ రణ॥ జనియించినప్పుడె దేవతలను జయించితోలెను జయించి మర్దింపబూనెను॥ రణరంగ॥ అది గాంచి నిద్రమునుంగునటు శపియించె పద్మజుఁడు; శపియించె పద్మజుఁడు; నిద్రించునితండు॥ రణ॥ శ్రీమొత్తుగుంటపురీశ, యీసుర కీక్షితిని వీని, నీ వీక్షితిని వీని, బాలించుచు దయామూలి॥ రణ॥

వ. రావణునికిగల బలంబులలో ముఖ్యుఁ డితఁ డొక్కఁడే! ఇతఁడు నశించిన వానిబలంబగ్రాశంబు వేగి నట్లగు. నిద్రాసక్తుఁడు లేనిచో వీనిదాడికి లోకంబులు భరించునా! జగత్రాతా! మౌని హృదంతర్యామీ!

వ. అనుచుండ,

క. రాక్షసమూకలు వడిగా
వృక్షచరుల ముట్టడించి భీకరవృత్తిన్
లక్షింపుచు శిక్షింపుచుఁ
భక్షింపుచు వెక్కసముల బాధించి రొగిన్.

వ. అప్పుడు వనచరులు తమ ప్రతాపంబులు వెల్లివిరియ భుజాస్ఫాలనంబులు చేయుచు.

తో: కొండలు దరువులు గొనితెచ్చియు నాకుమ్మర రాక్షసుల నొడిచి। వెండియుఁ బునుకలు బెండులుగాఁ దమ పిడికిటిపోటుల బొడిచి ॥రాము॥

వ. మహాద్భుతంబుగాఁ బెనంగుచుండ నప్పటిసమరంబు దేవతలకు గూడఁ దేరిచూడరాని దయ్యె. అప్పుడు—

తో: కూలెను నేతలు, సోలెను రౌతులు, వ్రాలెను గజయూథములు। దూలెను వీరులు, దొరలెను శూరులు, దునిసెను రథరథ్యములు॥ రా॥

వ. ఈ రీతి రభసంబయినఁ దదీయశోణిత మేదో మాంస మజ్జంబులు దృప్తిగా నారగించి భూత ప్రేత పిశాచ కాక ఘూక చయంబులు విజృంభిగుచుండె. అంతఁ గుంభకర్ణుండు వానరులపంయికిఁ గదిసి,

కీర్తన: ఆదితాళము.

నన్నోర్చి నన్నోర్చి నిలువుఁడీ! మీరు నన్నోర్చి॥ నిన్నమొన్న రక్కసుల నిక్క తొక్కినట్లుగాదు॥ నన్నోర్చి॥ అంభోజసంభవదత్త శుంభద్వరబలముచే విజృంభించి జంభారిముఖులదంభము సంరంభముడిపికుంభిని బేరొక్కన్నయట్టి కుంభకర్ణుడను నేను॥ నన్నోర్చి॥ అక్షీణ బలదర్పితరణదక్షుఁడౌ రాక్షసనస్య లక్ష్యయముగఁ గొల్వ మిమ్ము శిక్షింపగ వచ్చినాఁడ! మోక్షగుండస్వామికి మీరిక్షితి సేవకులైన॥ నన్నోర్చి॥

వ. అనిన, నప్పుడు వానరులు రోషానలనయనులయి.

తో: పటుసత్వంబునఁ బాతివృక్షములు పర్వతములుగొని తెచ్చి కుటిలుండగు నలకుంభకర్ణుపయి దటుకున వైచిరి హెచ్చి। రా శూలముచేతను సోలయక యాతఁడు జూర్ణముగా నొనరించి, । కేలన గదగొని కీశవర్యులను గీటడంప లంఘించి॥ రా॥

క. కోటానకోటి వానర
కోటుల గదచేత మోది కూలిచి పిదపన్
నోట గబళించి కొందఱ
వాటంబుగ మ్రింగె దనుజవల్లభుఁ డలుకన్.

వ. ఇట్లు విజృంభించి మ్రింగుచుఁ బెల్లార్చుచుండె. వాని నాసా కర్ణరంధ్రంబులనుండియు నోటినుండియు మ్రింగఁబడిన వానరులు వెడలి వచ్చిరి. కూలిన వానరులును మూర్ఛదేఱి కవిసిరి. అప్పుడు హనుమంతుడు,

తో. ఒక మహాద్రిఁగొని యురువడి వచ్చి మహోగ్రంబుగ వేయ గను। ప్రకటితముగ నది పైఁదాకిన నిలబడి తెప్పిరిలి సొంపుగను॥ రా॥

వ. కోలాహలంబుగా గాలానలానేక కీలాభీలంబు చేసి, తాళిమిని దానవపాళిని నవలీల దూలించి, వాలంబు వ్రేలాడించుచుఁ జేరి లెదవు చాలుచాలు! నీగావును నీలాఘవంబును గాలదండాభమగు నాశూలంబుచే నేల పాలు చేసెద రారా వానరవీరా! యని శూలంబున మోదిన నాతాఁకునకు హనుమంతుడు మూర్ఛిల్లె. పిమ్మట నీల ద్వివిద శరభ గజ గవాక్షాదిప్లవంగపుంగవుల శూలంబు వ్రేసి కసిమసంగుచున్న, సుగ్రీవుండు పైకొని,

బ్యాండుస్వరము: ఏకతాళము.

నిను వధింతు దానవా! యిక నిలువు నిలువు దానవా! యిన సుతుండ దానవా! నన్నెదుర లేవు దానవా! మును వాలి మీాయన్న నోంచెగదా! నిను బట్టి నేనిపుడు విడలించుదర॥ నిను॥ శిక్షచేతు దానవా! నీ సిగ్గుదీతు దానవా! ఈక్షణమున దానవా! నీవింటి కేగు దానవా! మోతుకుండేశుని దయచేతను నీతల భూతాళి కెర జేతును॥ నిను వధింతు దానవా!॥

వ. అనినఁ, గుంభకర్ణుండు,—

పంచచామరము.

పరాక్రమంబుఁ జూపునట్టి బల్లిదుల్ ప్రగల్భముల్
దురాత్మ, నీబలెన్ వచింత్రె! దుష్టచిత్త, వాగకే
పరారిగమ్మ! జీవనమ్ము పైఁ బ్రియమ్ము గల్గినన్!
పురారినో మురారినో మొగానసిల్వఁ గెల్చెదన్,

వ. అనిన నాగ్రహించి సుగ్రీవుండు—

గీ. పెద్దకొండ యొకఁటి పెకలించుకొని వచ్చి
యెత్తి వైచె దనుజు నెత్తిమీఁద
నదియు వానివక్షమటు దాఁకి చూర్ణమై
రాలె; నంత నలిగి రాక్షసుండు—

తో: శూలము గొని చుఱచుఱఁ జూచుచు సుగ్రీవుని వ్రేయ గను। జాల మంట లుజ్వలముగఁ గక్కుచుజను దెఱఁగఁగనితగను॥ రా॥

తో: హనుమంతుఁడు నడుమనె దానిని వ్రయ్యలుగా ద్రుంచిన గనలి। దనుజుఁడు మలయాద్రిని గొని సుగ్రీవునిపై వ్రేసిన దవిలి॥ రా॥

వ. ఆదెబ్బకు సొమ్మసిల్లి సుగ్రీవుండు మూర్ఛ మునింగినఁ గని, కుంభకర్ణుండు రావణునకుఁ గనఁబఱుచుటకు లంకలోనికిం గొని పోవు చుండ విడిపించుటకు నోపక వానరులు హాహారవంబులు చేయుచుండిరి. అంత సుగ్రీవుండు మూర్ఛ దెలిసి వాని యకృత్యమునకుఁ గోపించి,

గీ. పైకి నెగఁ బ్రాకి జీకాకు పఱచి ముక్కుఁ
జెవులు దెగఁ బీఁకి రక్తంబుఁ జిల్క నోడ్చి
వికృతరూపుని గావింప, పీఁక నాతఁ
డర్కజునిబట్టి నేలపై నట్టివైచె.

వ. అప్పుడు సుగ్రీవుండు క్రిందఁ బడక లాఘవంబున రామచం ద్రుని కడకు నుఱికె. పిమ్మట గుంభకర్ణుండు—

ఫీలురాగము—అటతాళము.

అకటా! నేటికి నింత యాపద లాదవె। వికృతాకారముతోడ వెలయగ వలసె॥ న॥ చెలియలిగతి నాకు సిద్ధించె నౌరా! తలఁపఁ బురా కృతము తప్పిపో దౌరా॥ య॥ ఈరూపమున నన్నుఁ జేరగఁ జాల! బోరికి గ్రమ్మఱఁ బోదు నీవేళ॥ నక॥ వెలయ మోక్షగుండవిభునితోఁ బోరి తలఁగక దాఁ జెడఁ దలఁచెనా కారి॥

వ. ఇట్లు పరిభవపడి కుంభకర్ణుండు లంకలోనికిఁ బోనొల్లక యకాలమహాగ్ని చందంబున మండిపడుచు రణరంగంబునకు వచ్చి దెబ్బకుఁ దబ్బిబ్బు నొందుచున్న వనచరులఁ జుట్టుకొని,

తో: కొందఱ బట్టుక గుంభిని మోదెను! గొందఱ నదుఁ దోసెన్! గొందఱ నూకెను గుధరంబులపైఁ!-గొందఱ బైకెగవైచె,

గొందఱ దిక్కులకును బడ మీటెను గొందఱ లంకకు రేఁ!! తుదముడుకొప్పగఁ గొందఱమ్రింగెనువింతపొందుగాఁగొసరెః

వ ఇట్లు భయంకరంబుగా శంక లేక పోరుచున్నంత.

క. కూతలు గూసెదుకపులును,
భీతిని బరతెంచు కపులు, భిన్నాంగులు నై
రోతపడు కపులు దనుజుని
వాతను బడుకపులు నై విపద్దశఁగలఁగెన్.

తో: తగ్గెను నినజుఁడు; దగ్గె నంగదుఁడు, దగ్గె గవాక్షుఁడ గజుడు, దగ్గెను నీలుడు దగ్గెను, శరభుడుదగ్గెను ధూమ్రుడు,నలుడు॥ ర

వ. తక్కిన జాంబవదాదులు భయపడి యురుకుచుండ లక్ష ణుం డేదిరి,—

తో: కుంభకర్ణుపైఁ గొన్నిబాణములు గోపముతోడను బఱవ సంభృతధీరుఁడు సరకుగొనక దాఁ జనుచుండగఁ బురికొలుప॥ రా॥

వ. వానరులు వాని పయికి నగణితంబుగా నెగఁబ్రాకి

తో: తోకల జుట్టియుఁ గేకల వెట్టియు, దోలువట్టి నఖములన బీకుచు సంధులు బిగియఁబట్టుచును బీడింపక జులుకగను॥ రా॥

వ. వారి నందఱను విదళించిన మేఘమండలమునుండి చుక్కల రాలినట్లు గ్రిందరాలిరి. ఇట్లు నలుపు కుంభకర్ణుని పరాక్రమమునకు నమ్భుతం బంది,

క. రాముఁడు నిర్జితభార్గవ
రాముఁడు సద్గుణగుణాభిరాముఁడు నుత
సుత్రాముఁడుఁ దాటకగర్వ వి
రాముఁడు దా నెదిరె నపుడు రాక్షసుని పయిన్.

వ. ఇటువలెఁ గదిసి రాముండు ధనుష్టంకారంబు జేసిన, నాధ్వనికి జతుర్దశభువనంబులు గడగడ వడంకె. అప్పుడు విభీషణుండు రామునకు ముందుగా నడచి కుంభకర్ణుని ముందర గదాధరుండయి నిలిచినఁ గాంచి నవ్వుచు,—

కాఫి: అటతాళము. (నాయనయీ) వలె.

ఓరి విభీషణ, యుక్తమె యాగదా! పో రొనరింపగఁ జేరినవాడవు॥ ఓ॥ అన్నదమ్ముల మని యెన్నగ బోలదు ని; న్నేలు వానికి న్నెప్పుగ నుండుము ॥ ఓ॥ చాలగ ని న్నిటు జంపిన లంకను నేలువా రేరాచరికనీవుగాక ॥ యో॥ రాక్షసరాజ్యము రయమున నిచ్చును॥ ఓ॥

వ అనిన; విభీషణుండు కుంభకర్ణునకు మ్రొక్కి—;

తో: రామునితో వైరము వల దని నే రావణునకుఁ జెప్పినను
నామాటలను మనంబున నొప్పక నను దన్నియుఁ బొమ్మనెను॥ రా॥
కావున, రాముని కరుణకుఁబాత్రుడ నై వచ్చితి నే ననుచు,
నేవలముగ దుఃఖించుచుఁ దలగియునావల బోయెను గనుచు॥ రా॥

వ. అప్పుడు రాముండు లక్ష్మణ సహితంబుగాఁ గుంభకర్ణుని సమీపించి యిట్లనియె.

సురటి: ఆదితాళము.

దురంబునను నను భరింపగను నీతరంబుగా దోరా! ఇక గుర్తెఱింగి యిటు బోరా! సరోజసంభవు వరంబులెల్లను దొలంగు గను గొనరా! ఇదె నా శరాగ్నిగాల్చునురా॥ దురం॥ త్రిమూర్తులును నీకు మేలుగా నడ్డమైన విడిచెదనా! నీవిక్రమంబు గనుగొననా॥ దురం॥

జగంబునను మోక్షగుండపతి నెపురగన్ ఎవరికైన బాణములఁగూడి పోనగునా !

ఉ. అంతట వాఁడు రౌద్రరస మావహించెన్ బ్రిథ మానసానకా
లాంతకుఁబోలె మండిపడి యార్చుచుఁ బేర్చును బంప్లుగేటుమన్
గంతులు వైచి మర్కటుల గంపము నొందించుచుఁ బాఱఁజేసితాఁ
బంతముమీఱ రామనరపాలునితో ననియెన్ జలంబునన్.

కీర్తన: అటతాళము (మైత్రైన) వలె.

మాయలు పన్నిన మాయించి చంపగ। మారీచు గాను సుమా! పాయక బాహులు భంజించి కూల్చఁగ బాహుడ గాను సుమా॥

పోలగ విల్లిచ్చి భువి భంగపడ భృగుపుత్రుడ గాను సుమా వాలాయముగ నొకకోలను గూల్చగ వాలిని గాను సుమా॥ రాక్షసేశ్వరుడ! రావణానుజుడ! రణవిక్రముడను సుమా! మోక్షగుండేశ్వర, ముల్లోకముల యందు మొనగాడ నౌదు సుమా!

సీ. ఘనమైన కటకు రక్కసుల పలుకులు గాని
సనకాదియోగి సంస్తవము గాదు,
పటహాత్మ్నటభేరి భాంకారములు గాని,
నారదమాన గానంబు గాదు;
ఆర్చుచుఁ జనుదెంచు నసురయోధులు గాని;
యర్చింప వచ్చు భక్తాళి గాదు;
కఠినతరం బగు కదనరంగము గాని,
కరమొప్పు క్షీరసాగరము గాదు;

గీ అచట సుఖమును మేలు నీకిచటఁ గలదె!
యెందుకు జనించితివి భూమియందు నీవు?
వెఱ్ఱి బ్రహ్మయు నిగ్రహింపు వేడగాని?
యయిన నను దాకి బ్రతికి పొమ్మంతె చాలు.

వ. అని పలికినఁ గోదండరాముండు కోపాన్వితుండయి యనేక సహస్రకాండంబు లఖండంబులుగాఁ గోదండంబున నెక్కు-పెట్టి వేసిన నవి తప్పించుకొని,

తో: గదఁ ద్రిప్పుచుఁ భీకరముగ రా గను గని వాయవ్యాస్త్రమున।
గదతోఁ గూడఁ గరమునుదునిమెను గాకుత్స్థుఁడు బీరమున॥ రా॥
కడమ చేత రాక్షసుఁడు వృక్షమును గైకొని మీఁదికి రాఁగా
దడయక నింద్రాస్త్రమ్మున రాముఁడు దానినిఁదుంచెను వేగ॥ రా॥

వ. రెండుహస్తంబులు దెగి క్రిందఁ బడిన, వానిక్రిందఁబడి కొందఱు వానరులు మడిసిరి. అనంతరంబ కుంభకర్ణుఁడు వికృతంబుగా నోరుఁ దెఱచుకొని,

కీర్తన: రూపకము. (మంగళముగు) వలె.

నిను మ్రింగెద నిను మ్రింగెద నిను మ్రింగెదఁ గనుమా! యినవంశజ యిఁక నిల్వక యెందైనను జనుమ॥ నిను॥ నాబాహుల నఱుకంగనె నేఁ బోదునె కనుమా నీబంటుల దాకియు నిను నేనోర్తును నిలుమా॥ నిను॥ నరభోజనులకు వానర నరు లడ్డమె కనుమా! ధరణిని శ్రీమోక్షగుండ పురరాఘవ! నిలుమా॥ నిను॥

వ. ముక్కు- చెవులును జేతులును దెగెనను సిగ్గులేక వికారంబుగా నోరుఁ దెఱచుకొని పయికిఁ గదిసిన రాముం డలుక రెట్టింప,

తో: అగణితబలుఁడై యర్ధచంద్రశరయుగము వింట సంధించి। తగ బిగించి తత్పదయుగ్మంబును దెగ ఖండించెను మించి॥ రా॥

క. కరచరణంబులు దెగినను
ధరపై దొర్లాడుకొనుచు దైత్యుఁడు కవియన్
శరజాలంబులు నోటను
జొర నైచెను రాఘవుండు సురలు నుతింపన్.

వ. సింహనాదంబుఁ జేయుటకు వీలులేక వికారముగాఁ గేకలు వేయుచు వేడిచూపులఁ జూచుచున్న దానవునివక్షంబున గుఱిఁగాంచి,

తో: ఇంద్రాస్త్రము సంధించి వేయ నది యేగి యురము భేదించి। సాంద్రంబున భూస్థలిలో దూరెను సరగ రాముఁ డవలించి॥రా॥

అంతకశర మత్యంతవేగమున నపుడు వేయ బెల్లడరి। పంతము తోఁగుంభశ్రవణునిశిర మెంతయు ద్రుంచెను దొడరి॥రా॥

వ. ఇట్లు శ్రీరామ కర నిర్ముక్తదివ్యాస్త్రంబుచేఁ గుంభకర్ణుని తలదెగి లంకలో సగంబును సముద్రములో సగంబును బడియె. గోపుర ప్రాకారాదులు చూర్ణంబులయ్యె. దానిక్రిందఁబడి పదికోట్ల వనచరులు మృతినొందిరి; జలచరంబులు ప్రగ్గె. కులగిరులు ప్రొగ్గె. దేవతలానందించి రాముని నభినందించుచు బుష్పవృష్టిఁ గురియించిరి. అనంతరంబు హతశేషులు కుంభకర్ణుని మరణవృత్తాంతంబుఁ జెప్పిన రావణాసురుండు మూర్ఛపోయి కొంతవడికి లేచి విలపింపఁ దొడంగె.

ఖిలురాగము: అటతాళము.

అకటా! కుంభకర్ణ యని ద్రెళ్ళినావా! యిక గెలు పేది! నాకేదిర త్రోవ॥యక॥ కులిశధారకునైనఁ గూలనిమేను యిల నరునేటున నిటుగూలెనోనె!॥ య॥ మనవిభీషణునిమాట గైకొనక నినుగోలు పోయితి నీబుద్ధి వినక॥యక॥ నీబలమును నమ్మి నేఁడింతపనికి నేఁబూనితి నిక నేర్పేది యనికి॥ నక॥ మోతుగుండేశుని ముదమున నెదుర నీక్షితి నాపని యింతే యాఁగదర॥యక॥

వ. కుంభకర్ణునిగూర్చి రావణుం డీలీల విలపించుచుండ, నతని కుమారులగు నతికాయ దేవాంతక నరాంతక త్రిశిరులును దమ్ములగు మహోదర మహాపార్శ్వులును, రావణునితో ననుచున్నారు.

క. మీ రేల చింత నొందఁగ!
నో రావణ, యుమ్మబెంపు! మురువడిఁ గపులన్
శ్రీరామ-లక్ష్మణులఁ గని
దీటుగ వధియించి జయముఁదెత్తుము వేఁకన్.

వ. కాలము దీఱినప్పు డెంతవారయినఁ జావకుందురా! యుద్ధకాలంబున దుఃఖించుచుండిన జయము కలుగునా! లెమ్ము లెమ్ము మమ్ముఁ బ్రయాణమ్ము జేసి పంపు మనవుడు, రావణుండును ధైర్యంబు నొంది,

అతికాయాదులయుద్ధము.

రావణుని వచనము:—

తోహా: మిం కడ్డంబే లోకత్రయమున! భీకరశస్త్రాస్త్రములు! చేకొని యుద్ధముఁ జేయగఁ బొమ్మనఁ, జెలఁగి జోదు మొత్తములు॥ రామ॥

వ. అనంతంబులుగా నేల యీనినట్లు కదలిరాఁ గాంచనరథంబు లెక్కి ధనుర్బాణధరులయి భేరీభాంకారంబులు భూనభోంతరాళంబులు నిండ వెడలి యుద్ధభూమిఁ జేరి ముట్టడించిరి.

తో: కపులును డీకొని కరములఁ బొడుచుచుఁ గాళ్ళఁ గట్టిలన్ దన్నుచును! విపులశైలములు వృక్షచయమ్ములు విఱిచి తెచ్చి వ్రేయుచును॥ తురగంబులచేఁ దురగంబుల రథకరులచేత రథకరుల,! స్థిరముగనసురులచే నసురుల మోదిరి పొడిమై ధర నురుల॥ రా॥

వ. మర్కటులు మాఱులేక వైరులహతంబు సేయుచుండ రాక్షసదళంబులు బెండువడి యుఱుకుచుండ నిలువరించి నరాంతకుండు వనచరులపయి ననేక బాణంబులు వైచి తనలావుఁ జూపుచుఁ జఱి యంగదుని దాఁకి యిట్లనుచున్నాఁడు:

కమాచ్: రూపకము.

ఇంత గర్వ మేల నిల్వరా ప్లవగాధమ! నీ॥ కింతగర్వ॥ అంతకని భుఁడను నేను; నరాంతకుఁడను. మంతనమున॥ నింత॥ దిక్కులు నేఁదిరి! నానురా! మానవులఁ బట్టి చక్కడంచి మట్టినానురా! డొక్కఁదరఁగ దొ్రెక్కద! నే, మొక్కద నీకది కెక్కవ్వరు! ॥ ఇంత॥ శిక్ష జేతు నొక్క

వేృటునఁ బరుగెత్తు మిప్పుడు మోతుగుండవిభుని చాటుకు! అక్షయరణ దక్షుల మగు రాక్షసులకు రా కెదురుగ॥ నిం॥

వ. అనిన, నంగదుండు జానకీజానిమానతిచే నేను వచ్చి మీనాయనతో భాషించి నానిపుణత్వంబు మెఱయ ఖరసూనుఁడు లోనగు దానవుల వేన వేలం జంపి మేనుఘాదల మానవేశునకడకుఁ బూనికతో వచ్చితి. ఆనాఁడు నీయానన మయినఁ గానరాదయ్యె! డక్కకనె నుంటివిధా! యీవేళ వచ్చితివా! నిన్ను జంపక విడుతునా!

వ. అనిన వాఁ డలిగి,

తో. గదఁ జేకొని యంగదుని వ్రేయఁగాఁ గదిసి యురమ్మును దాఁచి,। యది విరిగిన గని యసురుఁడు బిడికిట నడిచిన మూర్ఛిలి లేచి॥ రా॥ఒక్క గుద్దుతా గ్రుద్దిన గ్రక్కున నొరిగెను నాతని వాజి। జక్కఁగ నింకొకసారి గ్రుద్దగను రక్కసుఁ డీల్గెనుఁ నాజి॥ రాను॥

వ. అంత నరాంతకుని చావుగని కినిసి, మహోదర-దేవాంతక-త్రిశిరు లొక్కసారి యంగదునిపయికి నడచి యనేకశిలీముఖంబుల నొప్పించుచుండిరి. అతండును వేనుదీయక పర్వతవృక్షాదులచే మోఁదుచుండె. ఇంతలో నీలుండును హనుమంతుఁడును నంగదునకు దోడుపడిరి. అప్పు డయ్యెరువెగలవారును గదిసి,

పంచచామరము.

అరే దురాత్ములార! మీర లాహనంబుఁ జేయఁగా
బిరాన వచ్చినారె! మీదుబింకముల్ గలంచిన
త్వరంబుగా శిరంబు లూడఁ దన్ని శార్ఙ్గదేవతా
పురంబుఁ జేర్తు మింకఁ బాఱిపోక యిందు నిల్వఁడీ!

వ. అనినఁ గోపించి దేవాంతకుండు హనుమంతుని దూఱుచు,

తో. పరిఘ ద్రిప్పుచును బైకిదుముకఁ గని పవనజుఁ డలిగియు హెచ్చి। శిరమ్మును బిడికిట జిత్తుక భానువఁగా తిత్తివెఁగూలెను జచ్చి॥ రా॥

వ. అది గని మహోదరుం డొక్కమదగజము నెక్కి నీలుని జేరి యుద్ధములలో సమర్థుల మని యుద్ధరిత్రిని సిద్ధంబుగఁ బ్రసిద్ధిని గన్న మాపంయుకి నాటోపంబుఁ జూప వచ్చెదను. సెబాసు కోపాగ్ని దీపింపగ నీప్రాట నీరూపుమాపి మాపెద్దబుణంబుఁ బాపెద పోపోరా నీలా! నీముఖంబుఁ జూడఁ జాల! దుర్గుణజాలా! యని యనేక బాణంబులు వైచిన సరకుగొనక నీలుండు —

తో: గిరి నెకొని యంబరమున కెగిరియు గుఱిగా వైచినఁ దగిలి
కరియును రాక్షసవరుఁడు నొక్కపరి ధరఁ గూలిరి తల పగిలి॥ రా॥

వ. పిమ్మటఁ ద్రిశిరుండు హనుమంతుని పయికి దుమికి,

త్రిశిర - హనుమత్సంవాదము.

కమాచ్; ఆదితాళము. (అతిడేవరే) దరు.

త్రి॥ తెలిగకురా వానరా॥ త॥ ప్రకటితముగ నాబాణాగ్నికి॥ దల॥ హ॥ ప్రేలకురా దానవా! త్రి॥ ఒకత్రోపుకు నీ యుక్కడంతు॥ ప్రేల॥ త్రి॥ మించితివా వానరా! హ॥ నీ మదము సెదర మోదెద గదతో॥ దలఁగ॥ హ॥ గెల్చెదవా దానవా॥ త్రి॥ ఇదిగో మోతు పురీశునాన॥ ప్రేలకురా॥

క. అనిదముఁ గొని త్రిశిరుఁడు పై
కడరిన, హనుమంతుఁ డతని యసిదంబును తా
నొడిసి కొని దానిచేతనె
యడిచిన నసువులు చచ్చి యవనిం బడియెన్.

వ. అంతట మహాపార్శ్వుం డుగ్రుండై హనుమంతుని బైకొని

భుజంగ ప్రయాతము.

మహాపార్శ్వుఁడన్ నన్ను మార్కొన్న వారల్
మహిన్ లేరు; నీవెంత! మర్దింతు రారా!
ప్రహస్తాదులన్ బట్టి భంజించినట్లా!
దహింతున్ భవద్గర్వ దర్పంబు లెల్లన్.

వ. అని పలుకుచుండ, ఋషభుం డొక్క-వృక్షంబు రాక్షసునిమీఁ
వైచె. వాఁడు దాని సరకు గొనక,

తో: తనగద చేతను దనుజు డు ప్రవేసిన, దప్పించుక ఋషభుండ
గినిసి తనదు పిడికిట బొడిచిన గిజగిజ దన్నుక దనుజుండు॥ రావ
చచ్చిన నాతనిచావు జూచి రోషంబున నతికాయుండు! వచ్చెను వాన
వర్యులఁ జంపెద వడిగా నని ధీరుండు॥ రామ॥

అతికాయయుద్ధము.

వ. సహస్రసూర్యప్రభాభాసమగు రథ మెక్కి- మహాటోః
బున వచ్చు నతికాయునిం గని కుంభకర్ణుండు పునర్జీవితుఁడయి వచ
చున్నాఁడేమో ! యని వనచరులు భయభ్రాంతులయి యుండఁ గ
రాముండు వీఁడెవ్వ డని యడుగ విభీషణుండు—

గీ. ధాన్యమాలియందు దశకంధరుఁడు గన్న
సుతుఁడు వీఁడు; యుద్ధశూరుఁ డరయ;
నతిబలాఢ్యుఁ డయ్య! యతికాయు డనువాఁడు!
వీనిఁ జంప దగును వేగముననె.

వ. అని తెలుపుచుండె నప్పుడు—

క. హనుమంతుండు లోనగున
వ్వనచరు లవనీరుహములు వసుధాధరముల్
గొని యెదిరించిన నవ్వుచు
దనుజుండిటు బల్కె- మిగుల దర్పోద్ధతుఁడై.

పీల్ రాగము: ఆదితాళము. (తల్లిభ)పలె.

ఏడీ యేడీ! రఘువరు డేడీ! కపులార యేడీ! కనబడ డేడీ! !
యేడీ! వాడిశరంబున వారిరాశి గర్వంబును బాపియు బంధించిన ;
డేడీ॥ సురరిపుతనయుఁడు జులుకఁగఁగట్టిన యురగపాశముల నూడ
కొన్నవాఁ డేడీ॥ ఘటకర్ణుని నొకగడియలోన దిక్తటములు చెదర!

ఖండించినవా॥ జేడీ॥ రావణు నిక జూర్ణంబుజేతు నని లావున లంకకుఁ దా వచ్చినవా॥ జేడీ॥ మానుగ నాతని పైనగాని నామానితశరములు మరి వేయగ రాముఁ॥ జేడీ॥ దక్షుఁడనై యాతని తమ్మునితో శిక్షజేతు నలమోక్షగుండవిభుఁ॥ జేడీ॥

వ. అని గర్వంబునఁ బలికిన యతికాయునిపైఁ గోపించి,

తో. కపులుగిరులు వృక్షంబులుగొని యతికాయునిపైఁ వేయగను। నపుడు వాఁడు దివ్యాంబరమాలచే నవియు(దుంచి నేర్పు గను॥ రా॥ గురుతరాస్త్రములఁ గుమారుఁడు గోనగు కోతుల బిట్టుగ నైచి। స్థిరముగమూర్ఛలఁ జేసి రాఘవునిఁ జేరి సవ్వమను జూచి॥ రా॥

వ. ఇట్లనుచున్నాఁడు;

సీ. నీ వెంతవాఁడవో! నే నెన్నఁ దెలుఁగను
నింతవాఁడవని సిన్నెఱుగ రెవరు!
దిక్పాలకులలోనఁ దెలియఁ గానఁగ రావు
మానాభిమానముల్ మహిని లేవు!
జాతివర్ణాశ్రమాచారనీతులు లేవు;
గుణహీనుఁడవు నిల్వఁ గొంప లేదు;
భువిలోన నొంటిగాఁ బోదలుచుండెదు నీకు
గపికోటిసైన్యంబు గలిగె నిపుడు;

గీ. దిక్కు-లేనట్టి నీకును దిక్కు-గాఁగ
నినజుఁ డేర్పడె నాతోడ నెదుర లేవు;
వనములందును గొండల మునులయాశ్ర
మముల వర్తింపు; కాదేని మఱియు వినుము.

మధ్యమావతి : ఆదితాళము.

విడిచేనా రఘురాము! నిన్ను॥ విడి॥ వెడదమీనమై జడనిధి జొచ్చిక, గడుఁ గమఠంబైఁ గట్టుమోచినను, వడి సూకరమై పుడమి

దూఁటినను, వడిగ వెదకెదఁ గాని॥ విడిచేనా!॥ పందిరికంబమునందు బట్టినను, విందుగ పటువై భిక్షమెత్తినను బొందుగ రాజుల ముందజేసినను నందే కనుగొందుఁ గాని॥ విడిచే॥ రాక్షసవరులతోఁ గక్షకట్టుకొని ఈ క్షితిఁ బోరఁగ నేతెంచితి నిటు మోక్షగుండసత్పురవల్లభ నిను దీక్ష సాధింతుఁ గాని ॥ విడిచేనా॥

తో: అని జేయఁగ రమ్మని యతికాయుం డగ్రజు జీరఁగఁ గాంచి। విని లక్ష్మణుఁ డతివేగ గనని యిట్లని పలికెను నదలించి॥ రా॥

క. ఓరీ రాక్షస! రాముని
తో రణ మొనరించుసంత దోర్బలుఁడవెనీ
శూరత్వంబును గాంచెద
రా రా నేనుండ రాము రమ్మనవలెనా!

వ. అని యుద్దండంబుగా నిలిచి గుణధ్వని చేసిన, వాఁడు దురాగ్రహవిగ్రహుండయి యొక్క క్రూరాస్త్రంబు వింట సంధించి లక్ష్మణుని దిక్కు నభిముఖుండయి,

కీర్తన: ఆదితాళము,-(తంగిరిమెట్టు) వలె.

నీవు బాలుఁడవునిలువఁగ జాలవు పోవోయి పో రుషిగి లక్ష్మణా! నావాక్యములువిని మీాయన్న రాముఁడు, మేదిని హిమగిరి, యీాయమ రాద్రి దక్క, యితరులు నాయంబులకు నోర్తురా! ॥నీవు॥ మోక్షగుండేశుని నీక్షణమున బట్టి, శిక్షింతు నీ కేలను లక్ష్మణా! వీక్షించుచును నిల్వుము॥ నీ॥

వ. అని తూలనాడిన సౌమిత్రి యిట్లనియె:

తో: దురహంకారముతో బలికిన లేదుర క్రియ! శూరుఁడ వయినఁ । సుర లరయఁగ నీశరలాఘవమును జూపింపర నాపైనన్॥ రా॥

వ. అని పలికిన నతికాయుం డంతకాకారుం డయి యత్యంత వేగంబునఁ బ్రయోగించియున్న పటుసాయకంబు వైచిన లక్ష్మణుం డర్ధచంద్రబాణంబునఁ ద్రుంచి,

తో: ఆగ్నేయాస్త్రము నసురుని వేసిన, నాతఁడు సౌరాస్త్రమున! భగ్నం బయి యిలఁ బడఁగా నేసియు, బదపడి లక్ష్మణుతోన॥ రా॥ ఐషీకబాణం బదిగో వచ్చెను! నాగెదనా, సౌమిత్రి! భాషింపక నిక్కఁ బాటిపొమ్ము నినుఁ బడఁగూల్చును నీధాత్రి॥ రా॥

వ. దోషాచరులపయి ద్వేషించి మానుషవేషంబున దూషించుచు వచ్చితివి. నీరోషంబునకు నీషన్మాత్రంబు వెఱవ! ఐషిక బాణంబున నీభీషణంబు బాపెద! సౌమిత్రీ ఇది నిన్నుఁ గూల్చును! ధాత్రి నని వైచిన గోపించి,

తో: ఐంద్రబాణమున నది పొడిజేసెద! నార్భాటముఁ జాలించు! సాంద్రబలుఁడవై శౌర్యంబున నీశరవిద్యను జూపించు॥ రా॥

వ. ముష్కరమ్మగు నైంద్రాస్త్రమ్మున నీయమ్ము వమ్ము జేసెద! మమ్ము బెదరించు సామర్థ్యమ్ము నీకుఁ గలదా? రమ్ము నీతల దిమ్ము నీదినమ్మునఁ బాపెద నతికాయా! అని వాని బాణంబుద్రుంచిన నతండు మరల,—

తో: యామ్యాస్త్రంబును నదరకవైచితి నాప్పుము నిదిగో వచ్చె! సౌమ్యంబను మనుసరగునఁ జూడకు! చంపును నీయెదఁ జొచ్చె॥ రా॥

వ. పాత్రతాపాత్రతనెఱుఁగక శాత్రవుల పయి క్షాత్రంబుఁ జూపెదు నీగాత్రంబు ధరిత్రి గూల్పఁజాలు యామ్యాస్త్రంబు వైచితి. సైరింపుము క్షత్రియాధమా! యసురయోధులతో వాదమా!

వ. అనిన, లక్ష్మణుండు,—

తో: వచ్చెను జూడర వాయువ్యాస్త్రము; వడిగల యామ్యాస్త్రమును! జెచ్చెర నీక్షితి జీలిచి వేయును జేయుము మఱి యుద్ధమును॥ రా॥

వ. వాయవ్యాస్త్రమున నీయామ్యసాయకముఁ బాయఁ జేసెద! నీకడనున్న యస్త్రంబుల నన్నిటిని వైవుము రా. మాయకాఁడా! నీ

యు త్తమాంగంబు వీడఁ జేసెదఁ జూడరా! అనియాబాణముఁ ద్రె మఱికొన్ని దివ్యాస్త్రంబులు లక్ష్మణుండు బ్రయోగించిన, నది కవచంబును భేదింపఁజాలకఁ జూర్ణంబులయిన, సౌమిత్రి యచ్చె నొందుచున్న నామర్మంబు దెలుప గోరి వాయుదేవుండు వచ్చి:

గీ. వజ్రకవచంబుఁ గొన్నాఁడు బ్రహ్మవలన
శరములెవ్వియు భేదింపఁ జాలవయ్య!
కడఁగి, బ్రహ్మాస్త్ర మేసినఁ గాని తెగఁడు!
చేయు మట్లన మోదించి శీఘ్రముగను.

కీర్తన: రూపకము. (ప్రథమోగ్ర) వలె.

విపులా గ్రహో గ్రోదగ్రుఁడై బ్రహ్మాస్త్రము దొడిగి నః నిగ్రహమున వైచె నగ్రజునడిగి ॥విపు॥ దశదిక్కు లుక్కుం గ్రుక్కి మిక్కిలి సోలెనే! సుర లక్కజంబు నొందఁ జుక్కల రాలెనే!॥విపు॥ కులపర్వతంబు లెల్లడుల్లె! వార్ధులు నిండెనే! లిష నుర్వి వెల్లగిల్లె! నరుకఁడు గ్రుంకెనే॥ విపు॥ బ్రహ్మాండ మెల్ల వడిమె నద్భుతముగను! మోతుగుండ శ్రీకోదండపాణి కరుణ్రి గను॥ ॥విపు॥

వ. ఇట్లు బ్రయోగించిన బ్రహ్మాస్త్రంబును దప్పింః టకయు,

తో: పరిఘయు శూలముఁ బటుశక్తియు గద నరగ గించినను, । నరకుగొనక యది చని కిరీటయుతశిరమును ద్రెం జనెను॥ రా॥

వ. ఈలీల బ్రహ్మాస్త్రం బతికాయుని వధించి పోవ దేవ తలు లక్ష్మణుని గొనియాడిరి. లక్ష్మణుం డన్నను జేరి నమస్క రించి దీవించి కౌఁగిలించుకొనియె. అనంతరంబ.—

రు దశముఖునకు
డు లోనుగాఁగ నార్వురచావుల్
చుఁ జని తెలిపిన,
యు మూర్ఛనొంది తెప్పిరి వగచెఁ.

కీర్తన: ఏకతాళము. (నలరాజ) వలె.

యేమిరా! గతి యేది చూపరా! బ్రతుక జాల॥నతి॥
ప, చిరకాలముందువు; నీ వను కొంటి॥ నతి॥ భయ
జయమెట్లుగల్గును! దిక్కు-లేదు॥ అతికా॥ కడు
పె మనలను! బలుకవేమి॥ అతికా॥ అలమోతు
నితో వైర మింత చేసె॥ నతి॥

నయుఁ ద్రుంచిన
ష్ముని వధించు రణశూరుఁడు లేఁ
విధికృతంబున
గ వారుగెల్చుటికఁ సంశయమే!
ముని పటుశూరత్వమునకు మేరలేదు తలపోయఁ।
తురు వోయెడు వారిగాన ననిఁ జేయ॥ శా॥

బహువిధచింతాకాంతుడయియున్న తండ్రిని జేరి
దజిత్తు పలుకుచున్నాఁడు:

జంఝూటి: త్రిశ్రజాతి.—(నామాట) వలె.

శంకింపగ నీ కేల శోకింపగ! మానుగ నని సల్పగ!
జనక, పూనుము ధృతి బాగ॥ నే నుండ॥ వానరు
వు లనగ నెంత! నే నరుదెంచినంత। నిలుతురే యిసు
నెదు బహువింత॥ నే నుండ॥ నను దేరిచూడ లేడు!
లేడు! ఘనమోహగుండవిభుడు గావున జని నేడు
నీతోడు॥ నేను॥

వ. అని ధైర్యంబు దెలిపి యతని యనుమతి వడసి వేగంబున నింద్రజిత్తు ప్రయాణంబై,—

ఇంద్రజిత్తు రెండవ యుద్ధము.

క. చతురంగబలము లత్య
ద్భుతవిక్రమ మొప్పఁ గొలిచి తోడ నరుదేరన్
బ్రతిపక్ష భయావహముగ
నతులితరణభేరి మొఱయ నని మొనఁ జొచ్చెన్.

వ. ఇట్లు చొచ్చి,

గీ. అగ్నిహోత్రుని బ్రార్థించి యతనివలనఁ
గాంచి బ్రహ్మాస్త్ర-రథ-ధనుః కవచములను,
నభమునం డాఁగి యతఁడు వానరుల నెల్ల
నడపఁగొని వాఱముంచెఁ బెల్లంపవాన.

గీ. అలబలము సేసి చెట్టుగట్టులు పెకల్చి
ఇంద్రజిత్తును మొత్తఁ బైకెగచి యెగచి,
వాఁ డదృశ్యుండుగాఁ జూచి వానరపతి
విసివి పుడమికిఁ దిగి వాని వెదక గడఁగె.

క. అన్నా! బ్రహ్మాస్త్రంబున
నిన్నీచుని ద్రుంచివైతు నిమ్మానతి నా
కన్నను, నొక్కని కొఱకయి
పన్నగ లోకములఁ జెఱుపఁ బాడియె యనుజా!

వ. బ్రహ్మాస్త్రంబు వాఁడు కనబడకుండిన లోకంబుల భస్మంబు జేయు నొక్కని కొఱకయి లోకము నేల బాధింతువు? మాను మని యతని యుద్యోగంబు నివారించె; నంత,

గీ. ఇంద్రజిత్తు కపుల నినకులజాతుల
బ్రహ్మశరముచేతఁ బరఁగ మూర్ఛ

నొందజేసి లంక కొయ్యనఁ జేరెను;
నరుఁడ స్తమించె; నంతమీఁద.

వ. వనచరులకు రామలక్ష్మణులకుఁ గలిగిన విపత్తును గుఱించి విభీషణుండుఁ గొంతయోజించి యిట్లనుచున్నాఁడు:

తో: బ్రహ్మవరముచేఁ బ్రబలి దనుజుఁ డిటు వాఁడిజూప రాఘవుడు బ్రహ్మాస్త్రంబును బహుమానించుట భవ్యమంచు నాఘుచుడు॥ రా॥

వ. ఊరకున్నాఁడు. కాని-చో నీనీచునికి లోఁబడునా! యనిన హనుమంతుండు బ్రహ్మాస్త్రమునఁ జెడకుండ వరము గొనియున్నాఁడు. గాన మూర్ఛ నొకుండుటచే లేచి విభీషణునితోఁ గలసి కొఱవులు చేకొని రణమందుఁ గూలిన వారినిఁ గని వగచుచు,

వసంత – అటతాళము.

ఇంతవారికిని నీవెత గలిగె॥ నింత॥ పంతముతో జని పటుసత్త్వవంతులై యెంతెంతపనులైన జింతింపకను జేయు॥ నింత॥ శూరులైన నవతారములైనను బ్రారబ్ధకర్మాను-భవము దప్పి చనునె॥ ఇంత మోక్షగుండమందు ముదమున వెలసిన సాక్షాన్నారాయణస్వామి యీ రాముడు॥ ఇంతవారి॥

వ. వీరికి గలుగు నాపదదీర్చు నుపాయంబు మనకు దోపలేద జాంబవంతుం డున్న దెలుపఁగలఁడు; చూతము రమ్మని యొక్కచో నంపశయ్యమీఁద జీవచ్ఛవముగాఁ బడియున్న యాతనిఁగాంచి,

తో. బ్రతికియుందువా భల్లుకోత్తమ, పలుకగలవె మాతోడ ధృతిమీఱఁగ గుర్తించినావె మముఁ దెలుపుమనగ వగతోడ॥ ఎలుగుబట్టి నిన్నిప్పు డెఱింగితి నింతెకాని నాకనుల । నలుగుఁ నాటుట నవశంబైయిటు నవనిఁ బడితివని మొనల!॥

వ. రామలక్ష్మణులు వానరులు నేటికిట్టులెరి. అయిన హనుమంతుఁడు జీవములతో నున్నాఁడే! యనవుఁడు, హనుమంతుఁడు నమస్కరించి.

తో: నే హనుమంతుడ నీదయచేతను నెమ్మది మనియున్నాడ। సాహసమున నే సలుపఁ దగినపని నూహదెల్పు ధృతి తోడ॥ రా॥

వ. జాంబవంతుండు కౌఁగిలించుకొని యిట్లనుచున్నాఁడు:

శంకరాభరణము: ఆదితాళము-(ఔనానుమీ) వలె.

హనుమంత, నీవుదక్క వనచరులకు దిక్కు గనుగొన నెవ్వారు గల రింక బ్రతికింప॥హను॥ పాలసముద్రము కూలము దాటిన మేలుగ నటు ద్రోణశైల మున్నది యందు॥ హను॥ సంజీవవిశల్యసంధానసౌవర్ణ మంజులకరణులు మనకుఁ బ్రాప్తించెడి॥ హను॥ అవి దెచ్చి యీవానరావళి కిచ్చిన భువి మోతుగుండరాఘవుప్రేమ బ్రదుకుదురు॥ హను॥

వ. ఇట్లు చెప్పి ద్రోణాద్రికి మార్గంబు సెప్పిన నుప్పొంగి కుప్పించి సముద్రంబుఁ దాటి శీఘ్రయానంబున క్షీరాద్రి కవల నున్న ద్రోణాద్రిఁజేరి అందు విమర్శించినఁ, గామరూపులయిన యా యోషధులు గానరావయ్యె. అంత నా పర్వతంబు పెటికి నెత్తిన బెట్టుకొని వాయువేగంబున వచ్చుచుండిన,—

గీ. ఆమహౌషధీ సమాగత పరిమళ
కలన వానరాళి తెలివినొంది
చచ్చియున్న రాక్షసవారిముల(బట్టి
యబ్ధి బడఁగ వైచె నతిముదమున.

వ. అంతలో హనుమంతుండు మందులకొండఁ దెచ్చి వానరుల నడుమ నుంచె అప్పుడు సంధానకరణివల్ల విఱిగిన యవయవము లతుకుకొనియె. విశల్యకరణివల్ల శరీరమునవాఁటిన యస్త్రంబు లూడిపోయెను. సౌవర్ణకరణిచే శరీరములు సువర్ణకాంతి వంతములయ్యె. సంజీవకరణిచే శోషించిన ప్రాణములకు స్ఫుటంబు గలిగె. ఇట్లు వానరుల బ్రతికించి యాంజనేయుఁడు,

తో: సరగ రామలక్ష్మణులకు మ్రొక్కిన సంతసించి దీవించి ।
యురువడి గిరి మున్నున్నచోటనె యుంచి రమ్మనఁగ మించి॥ రా॥

వ. ద్రోణాద్రి యెప్పటిచోట నుంచి వచ్చె. అంత సూర్యోదయంబాయె. అప్పుడు సుగ్రీవుండు రాఘవునను మతంబునఁ గపులను గని,

కాఫిరాగము: ఏకతాళము. (ఈశరాసనంబ సా) వలె.

రావణుఁడు గడఁగిరాఁడు రణముసేయఁగా లాఁపుమీద లగ్గ లెక్కి లంక గాల్పుఁడు॥ రావ॥ అడ్డమైన దానవుల నపుడె ద్రుంపుఁడు; చెడ్డకార్యము మతి జింత మానుఁడు॥ రావ॥ అటుల చేయు కూరకున్న నాజ్ఞగొందును; నిటుల మోక్షగుండవిభుఁడె యిపుడు దెల్పెను॥ రావ॥

వ. అని ఖండితంబుగా సుగ్రీవుండు పలికిన వానరులు మంచిదని సాయంకాలమువఱకు వేచియుండి, రాత్రి గాఁగానే కొఱువులు సేకొని లంక కరిగి ప్రతిగృహంబును గాల్చి మసిచేసి,

తో: బాలుర వృద్ధుల బట్టి మంటలోపల బడగా వైచుచును ।
జాలగ నడ్డము జనుదెంచిన రాక్షసుల బట్టి త్రుంచుచును॥ రామ॥

వ. బహుఘోరకృత్యంబుల జేసి వచ్చి రణభూమి బ్రవేశించిరి. అంత రావణుండు కోపించి,

—♦ కుంభ-నికుంభాదుల యుద్ధము ♦—

తో: కుంభ-నికుంభుల ఘోరవిక్రములఁ గుంభకర్ణుకొడుకులను
గంభీరముగాఁ గదనమునకు దశకంఠుఁడు బొమ్మని యనెను॥ రామ॥

వ. మఱియు శోణితాక్ష యూపాక్ష కంపన ప్రజంఘులను గూడఁ బంపిన నీయోధులుఁ గదలి రణస్థలిఁ జేరి,

దానవ-వానరసంవాదము.

కీర్తన: ఆదితాళము. (మాళవ) వలె.

దా-ముదమున మాబలము మీదుమదికి దెలియకయున్నమ్మ ।
నెదురు వచ్చినారె! మంచిది! వానరులార! గుదిమి పట్టెదము నిల్వుడి॥

వా-వదరుచు మీవలె ముందు వచ్చిన వా రొక్కరయిన సదనములకు మరలఁ జేరిరే! దానవులారా! కదనమునఁ బావకుండిరే!

దా-మీ రివలె గాదు; మేము వేసగొన్న శూరులము! లేరు మము గెలుచు ధీరులు! వానరులార! దూరముగఁ బొండు మీగలు!

వా-ధారుణిని మీనాక్షిగుండశ్రీరాముఁడు మానవుఁడు మీ దూపులు నీరు జేతుము! దానవులారా! మృత్యువాత బడఁగఁ జేతుము!

వ. అని సింహనాదంబుఁ జేసి యార్చి పేర్చి రాక్షసుల లక్ష్యపెట్టక విజృంభించి క్షణమాత్రంబున సంగదుండు కంపనుని, మైందుండు ప్రజంఘ-యూపాక్షులను,- ద్వివిదుండు శోణితాక్షుని, సుగ్రీవుండు కుంభుని, హనుమంతుండు నికుంభుని సంహరించిరి. అవ్వార్తవిని రావణుండు మకరాక్షుని బొమ్మన వాఁ డుగ్రుఁడయి,

మకరాక్షయుద్ధము.

తో: ఒక్కరథమ్మును నెక్కి యుక్కుగలగక్కును యుద్ధతిటాంప, నక్కజముగ మకరాక్షుఁడు వెడలెను నాజికి సిద్ధపడె॥ రా॥

వ. ఖరాసురుని కొడుకగు మకరాక్షుండు యుద్ధభూమిఁ జేరి మిన్నుమన్నదగుల సింహనాద భుజాస్ఫాలనంబులు జేసి యెదిరించిన, వానరుల నొప్పించుచు రామమూర్తి సమీపంబునను జని,

కీర్తన : త్రిశ్రజాతి - (దనమూను)వరి.

రణమును జేయు మిపుడు రఘురాము! నాతోడ గదిసి॥రణ॥క్షణములో నిన్ను సమయించి లంకకు బోదు॥రణ॥ ఖరసూనుడను గనుము! వరమకరాక్షుడ వినుము॥ ఖర॥ పరగ మాతండ్రి పగదీర్ప నేటికి గలిగె ॥రణ॥ కరవాలమున నయిన, గద నైన, విలుబూనియైన॥ గర॥ వరమీనాక్షిగుండవాసుడ, యేలీల నయిన॥ రణమును॥

వ. అనిన, రాముండు గోపంబుదీపింప,——

తో: దబ్బరగాదుర దైత్యాధమ నాదెబ్బ తగిలినంతటను।
నిబ్బర మెడలియు దబ్బిబ్బున నీయబ్బకడకు జనవలెను॥ రా॥

వ. అనిన,

క. మకరాక్షుఁ డరిగి పలు నా
యకములు మైఁ గాడ నేయ, నవి నఱుకనె త
ప్పక దునిమి వాని రథ-ర
థ్య కేతు చాపములఁ ద్రుంచె దాశరథి తగన్.

వ. అప్పుడు,

క. విరథుండయి శూలము గొని
వెఱవక దనుజుండు ద్రేయ, వేగమె దానిన్
విఱుగంగఁ జేయ, నాతఁడు
కలఁగక పిడికిటను బొడువఁగా నేతేఱన్.

తో. అనలాస్త్రంబున నతనియురమ్మున నారాముఁడు ద్రేయగను,। నని మొన నమ్మకరాక్షుఁడు ద్రెళ్ళెను నమరులెల్లఁ జెలగగను॥ రా॥

వ. అంత, సూర్యోదయం బాయె. మకరాక్షుని మరణవార్త రావణుండు విని దుఃఖరోషంబులు పెనఁగొని తన్నలయింప, నింద్రజిత్తుని బిలిచి యిట్లనియె.

కేదారగౌళ : ఆదితాళము.

కుమారకా! వినరా! అయ్యో! విమర్శగను నే వివరించెదనో॥
కు॥ అతికాయుడు మొదలైనవీరు లుద్ధతి గూలిరి యుద్ధములోన! గతి నీవేయిఁక! గదనము జేయఁగ॥ కుమా॥ సురలను దఱిమిన జోదువు నీ కినరుల గెలుచు టెంతటిపనియరా. దురమునందు నీతో సరిగలరా॥ కుమా॥ మోసగుండ రాముని లక్ష్మణుని లక్షింపుచు గ, ల్వగనీవు ఈక్షణమునరథ, మెక్కి-కదలుము॥ కుమారకా॥

ఇంద్రజిత్తు మూడవసారి యుద్ధము.

వ. అని వీడ్కొలిపిన నత్యుగ్రమూర్తియై లేచి కాంచనరథారూఢుండయి,

క. అరదము లరువదికోట్లును,
గరులును బదుమూఁడుకోట్లు, కదునడిగల మేల్
దురగములు నూఱుకోట్లును
వరభటు లగణితముగాఁగ వచ్చుచు నుండన్.

వ. ఒక్కకోటి చతుర్దంతదంతావళములు, నాలుగుకోట్ల నిలుక వన్నెగల గుఱ్ఱములును గూడ బలిసి యేతేఱ, నిస్సాణాది బహువిధ వాద్యంబులు - మ్రోయ నుత్తరద్వారంబున వెడలి యుద్ధభూమిఁ బ్రవేశించి,

గీ. రథము డిగ్గి చుట్టు రాక్షసదళములఁ
గాపువెట్టి కాటికాఱు నిచ్చు
దెచ్చి వేదియొకటి దీర్పించి యందుంచి
జ్వలను నింధనముల వెలుఁగఁజేసె.

వ. సమంత్రణ పూర్వకంబుగా హోమంబుఁ జేసి ఆ యగ్ని నుండి.

అగాణా : ఆదితాళము.

కృత్తి.యవతరించెను; బెద్దసత్తి యవతరించెను। కృత్తియు నిడు పెద్దసత్తి లోకములకు మిత్తి యనగ మోర మెత్తి యార్భటించు చు॥ కృ॥ చాలభయదమౌ కపాలపాత్రయు, నస్థిమాలలు భీకరకరాల కేశము లలర॥ కృ॥ మోతుగుండేశునిపైఁ గడు గట్టినయట్టి రాక్షసవరునకు ప్రత్యక్షమై పనులు సేయ॥ కృ॥

వ. ఇట్లు ప్రసన్నయయిు కృత్తియిు ప్రజత్తుఁగాంచి,

తో: పంపుమునన్నే పనికైనను నా సొంపు పెంపుజూపెదను। సొంపు గనుచును రంపులు చేయగఁ జూచిసంతసింపుదును.

వ. ఆకృత్తినడిగి దివ్యశస్త్రాస్త్రరథరథ్యంబులు గయికొని కృత్తి సహితంబుగా నంబరంబున కెగిరి, కృత్తిమహత్తుచే నెవరికిం గానరాకుండ నదృశ్యుండయి,

తో: ఉగ్రబాణముల నురువడి వానరయోధుల పయిఁ బఱపుచును। నాగ్రహమునఁ జెల్లాచ్చుచు మెలఁగెనునంబరమండలమునను॥ రా॥

వ. పిమ్మటవానిసైన్యంబులుదిరిగిలంకలోనికి జనియె. అక్కడ,

తో: గజుఁడు గవాక్షుఁడు గంధమాదనుడువిజయుఁడు లోనగు కపులు గజిబిజి నొందుచు గదియుచు వైచిరి కడగి గిరులు వృక్షములు॥ రా॥

మంగటు: ఆదితాళము.

శిలీముఖంబులు వలీముఖులపయి చలంబు మెయినేసెన్! వారలఁ బలాయనుల జేసెన్॥ శిలీ॥ పటుత్వ మొప్పగఁ బదికోటుల మర్కటోత్తముల గూల్చెన్! బలముత్కటంబుగాఁ బోల్చెన్॥ శిలీ॥ అనంతరము నెమ్మనంబులను భయమునన్ వడంకుచునణంగి చూచుచు నుండన్॥ మొఱో యటంచును మోక్షుగుండపతి మఱుంగునకు జనిరి; మ మ్మొద్ధరింపు మని యనఁగా॥ శిలీ॥

వ. అప్పుడు లక్ష్మణుం డన్నకు నమస్కరించి,

ఉ. రామ, యిదేమి చూచెదవు! రావణి మర్కటసేన ద్రుంపఁగా!
నే మన కూరకున్న మన నిచ్చునె! కార్యము తప్పివచ్చెడున్!
భీమబలంబుతో నతని బట్టుగఁ దాఁకి శరాగ్నిఁ గాల్చెదన్
వేమరు నాజ్ఞ యిమ్మనుచు వేడినఁ దమ్ముని గాంచి యిట్లనెన్:

తో: వినుమిదె లక్ష్మణ! వీ డసాధ్యుడగు వనజభవుని వరము నను। ఘనముగఁ బ్రబలియుఁ గనబడకయు మగతనముఁ జూపు దురమునను॥

వ. కాఁబట్టి వీనిమీఁద బాణంబులు వైచిన నాయమ్ములు చెడి పోవును గాని నిలువవు. వైరింపుము. అనుచుండ నగ్నిహోత్రుండునచ్చి,

తో: కనదాగ్నేయం బనుమంత్రంబును మనుకుల, జపియించు చును। ఘనబాణం బొక్కటి వేసిన దనుజుని బాయును కృత్తియును॥ రా॥

వ. అప్పుడు వాఁడగుప్తుఁ డని చెప్పి యగ్నిభట్టారకుం డదృశ్యుం డయిన, రాముండు శీఘ్రంబున,—

గీ. అగ్నిమంత్రంబు జపియించి యమ్ము వైవఁ
గృత్తి యెడవాసిపోయె పెంద త్తెఱ మునఁ
దిన్నఁగా మేఘనాథుండు దిగి పుడమికి
దశదిశలు వ్రయ్య సింహనాదమ్ము సేసె.

తో: వానరు లప్పుడు!వడిగా దరువులువసుధాధరములుగొనుచు। వానిపైన బడవైచి రొక్కపరి బంధుర వైరము కొఱలి॥ రా॥ రాముఁడు నూఱుశరంబులు మఱి యూరాముని తమ్ముఁడు మూఁడు। భీమశరంబులు వేయగ; నన్నిటిఁ బిండిజేసి యనె వాఁడు॥ రా॥

పూరికళ్యాణి: ఏకతాళము.

ఎదిరింపలేరు! ఇఁకజాలు పోరు! అదలింపరారు! అంతటివారు గారు॥ మెది॥ అనిమిషులను అనిఁ గెల్చినాను! నను గెల్వఁబూను నరు డెంతమాత్రుఁ డౌను॥ ఎ॥ బలవద్విరోధ మిల జేటుగాదా! తెలియఁగ లేదా! తలగఁగ రాద వాద॥ యె॥ మురిసేరు కాండములు మోతుగుండ వరు దూఱుచుండ బఱపెద నుండ కుండ॥ నె॥

వ. అని పలికి చండకాండంబు లెక్కుపెట్టి స్వాతీగతశుక్రుండు వర్షించిన చందంబునఁ గపిప్రవరులపై నెడములేక ప్రయోగించి నొప్పించి లక్ష్మణుని విల్లు విఱిచి రామున కభిముఖుండయి యను చున్నాఁడు:

క. నీకున్ సాయము వచ్చిన
యీకపులను గెల్చినాఁడ! నిఁక నన్నేటులన్
దాఁకి జయింతువు! తొలఁగుము
నా కడ్డము గలదె త్రిభువనంబులలోనన్.

వ. అని పలికి మఱియు ననేక సాయకంబు లందఱపై వైచుచుఁ దాను గెలిచిన ట్లూహించి వేగంబున లంక కరిగి యావార్త దండ్రికిఁ దెల్పిన, సంతోషించి, రావణుండు,—

కీర్తన: త్రిశ్రజాతి-(ఇంతైన) వలె.

నీవంటికొడుకుండఁగ నీవారెపగ దీర్పగ నీవేళ కొనగూడెగా! ఇక వెండియు జను వడిగ॥ ననిలో నీవిక్రమము నరగ తీవిగుల్కగ; దేవపాళి బెదరి చూడఁగఁ జూపి రమ్మిక॥ నీవంటి॥ శ్రీమోక్షగుండ విభుని రాముని లక్ష్మణుని నామర్కటులను దాఁకి యందున్న సోదరుని మొనసి మోమోటమిని మాని తామసంబునఁ దలలు ద్రుంచివేసి రమ్మిక సీత యబ్బును ॥ నీ॥

వ. అనిన, దండ్రిని వీడ్కొని మహోత్సాహంబునఁ బురోహిత యుతంబుగా రణభూమిఁ జేరి యొక్కహోమంబుఁ జేసి నగ్నిదేవుని సహాయంబువలన నాలుగుగుఱ్ఱములతో రథమును నమోఘాస్త్రంబులుఁ గైకొని.

ఇంద్రజిత్తునాల్గవయుద్ధము.

క. రథ మెక్కి యాతఁ డంబర
పథమునకును నెగిరి కానఁబడక యె కపులన్
వధియించుచు సాయకముల
వ్యథ నొందఁగఁ జేయుచున్ భయంకరుఁ డగుచున్.

వ. దక్షిణదిక్కునకువచ్చి యిట్లనుచున్నాఁడు:

కీర్తన: ఆదితాళము (నీ వనువా) వలె.

రణ మొనరింపుము రామా రామా! రయమున గూర్చెద రమ్మా! ॥రామా॥ అణుమాత్రంబుగ నసురుల ద్రుంచి సరణశూరుఁడవుగా రామా రామా! ॥రణ మొ॥ కోఁతుల బలగముఁ గూడి వచ్చితివి యాతుధాన కుల మలరెను రామా! ॥రణ॥ పోతుగుండవరా! ముఖ్యంబుగ నీవీక్షితి నన్ను జయింపుము రామా! ॥రణ॥

వ. అని మఱియు,

తో: పడమటిదిక్కునఁ బలికెను: మీ రెక్కడ బోదురు దిక్కెవ్వరు! కడివలెఁ జిక్కితి రెడపక మిము జక్కడఁతు! లేనినా కేదురు ॥రా॥

వ. అని కొన్ని బాణంబులు వైచి యింతలో —

తో: ఉత్తరదిక్కున కుఱికి పలికె: మిమ్మొక్కడంచి మీదటను, ఉత్తది యనకుఁ డయోధ్యకుఁ జని మీ కున్నవారిఁ జంపెదను॥ రా॥

వ. అని కొన్ని శరంబులు పఱపి వారి నేమఱించి తూర్పు దిక్కున కరిగి,

తో: మదిని విభీషణుమాటలు నమ్మియు మఱియేటికిఁ జెడి యెదరు? పొదలుచు మీ రిప్పుడె యెటకయినను బోయిన మనియుండెదరు॥ రా॥

వ. ఈ ప్రకారంబుగఁ జతుర్దిక్కులయందుఁ దిరిగి ప్రగల్భంబు లాడుచు నదృశ్యంబుగా బహుబాణంబులు ప్రయోగించి వానరుల నశింపఁ జేయుచుండినఁ గాంచి, కోపించి లక్ష్మణుండు రాముని కిట్లనియె.

కేదార: రూపకము. (పాట) వలె.

వీని పైనిఁ గోపము రాని హేతు వేమొ! రఘుకులవర॥ వీని వాన రాళి నెల్లఁ బొలియింపఁగ దీనతతో నీ నామము నే దలతురు॥ వీని॥ మేనులు దాఁపక వీరు నీనిమిత్త మింత పనిచేయఁగ, దానవుని వాత

దగఁ ద్రోయఁగ నౌనె యిది మానవపతులకు ధర్మమె॥ పీ॥ దండిగ మధ్యాదినచండకిరణురీతి వడిఁ జూపుదు నుంకు॥ పీని॥ మోక్షకుండాధిప, కండలుగాఁ జెండఁగ నాకు సెలవొసఁగుము॥ పీని॥

వ. అనిన శ్రీరాముం డిట్లనియె.

చ. కనఁ బడకుండ యుద్ధమును గ్రక్కున వీఁ డొనరింప, వీనికై
కినిసిన లోకముల్ చెడవె! గీష్పతిరుద్రబిడౌజులైన నీ
తనిఁ జెనకంగఁ జాల! రటుఁ దాఁ గొనినాఁడు వరంబు బ్రహ్మచేఁ!
గనుక సహించినాఁడ; నిఁక గాతునె కాలము మూఁడి వచ్చెడిన్.

తో: నేనల్గినయెడ వీనిప్రతాపము నిరుగఁ జేయుద వినుమా! మానుగ హరబ్రహ్మలు గాచిన నైన విమతునే కనుమా॥ రా॥

వ. అని పలికిన రామునకుఁ గలిగినయనుగ్రహంబు వాఁ డెఱిఁగి యుద్ధంబుఁ జేయఁ జాలక లంకలోనికిఁ జని తండ్రి కిట్లనియె:

క. కట్టల్కఁ తోడ నేఁ జని
మట్టితిఁ గపికోటినెల్ల మనుకులవరులన్
ధట్టించి మానములు గొని
నెట్టనఁ జనుదెంచినాఁడ నీ కెఱిఁగింపన్.

వ. అని యధికప్రసంగంబుఁ జేసిన యింద్రజిత్తుపై రావణుండు కోపించి, —

జంఝూటి: అటతాళము.

ఇది యేమిటిపోక! యిది యేమిరాక! యదరి యేతెంచి యిట్లాడెదుగాక॥ యి॥ పగవారి నెదిరి చంపఁగఁ జేతగాక, మగఁటిమిని జెప్పెదవు! మఱిసిగ్గులేక॥ యి॥ దిక్కుల జయించి తిరిగియీదినము వక్కక నరులకు డాఁగుటే ఘనము॥ యిది॥ మోక్షగుండేను దమ్ముని కోడ బట్టి శిక్షింప కిక నన్నుఁ జేరకు పట్టి॥ యి॥

వ. అనిన మంచి దని వాఁడు సీతవంటి యాకృతిగల నాతి నొక్కతెను దన మాయచేత నిర్మించి రథంబుపయిన నుంచుకొని పడమటి దెసను వచ్చుచుండె; అప్పుడు—

ఇంద్రజిత్తు పంచమయుద్ధము.

క. ఏతట్టు వచ్చునో యని
నాతని దశదిక్కులందు నరయుచుఁ గపుల్
భీతాత్ములగుచు నుండఁగ
నాతఁడె వానరతతియు నద్రిశిఖరముల్—

వ. నెత్తిన మోచుకొని పడమటిదిక్కునకుఁ బోవుచు.

తో: అరదముపై మాయాసీతను గని 'యసురా! పాపాత్ముండా! ధరణిజ దెచ్చెను దానేమి చేయునో! తగువిధి కృత మగునుమందు|| రా||

వ. 'దైవమా! యిట్టిదీనదశఁ జూడఁ గలిగె! అయ్యో! నీని నేమి చేయును! నెటుల నోర్తు' నని కపికోటులఁ గూర్చుకొని యట్టహాసంబునఁ బయికడరె హనుమంతునితో నింద్రజిత్తు పలుకుచున్నాఁడు:

తో: ఏటికి వచ్చెద సేనలతో? నిదిగో! సీతను గనరా! ధాటిగ నీసతి తల దరిగెద ముమ్మాటికి నిజ మిక జనరా! ||రా||

వ. ఈసీతకొఱకే కదా మీ రింత శ్రమించుట. మీ శ్రమ నివారించితిఁ బోరా! వాయుకుమారా! అనిన, నాంజనేయుం డిట్లనియె:

తో: దనుజుండ వయినను ధరణి విశ్రవసు సూనుండ వగు నీకు దగునా! ముట్టుకొని సీతను ముందలబట్టుక కొనకొని యీడువ నగునా!|| రామ||

వ. అని పలుకుచుండ వాఁ డత్యుగ్రకర్మమునకుఁ బోఁబడి,

క. మాయాసీతను బట్టుక
కో యని యార్చినను వినక, కోపము గదురన్
ఆయెడఁ గరవాలంబునఁ
బాయకఁ దలదఱిగి యాతఁడు పలికెఁ గడిమిన్:

కీర్తన: రూపకము. (పేటాడు) వరె.

ఇంకేటికిరా రణము॥ ఇం॥ పంకజగంధిని సీతను బట్టుక గరవాలంబున శోకింపక దలఁదుర్చించితి! బింకంబులు బొంకంబులు॥ నింకే॥ ఈ జానకికొఱకే కద యాజికి మీ రేతెంచుట! మీజాడలు నామందభాగాఁ జాలవు రాఁజాలవు॥ ఇంకే॥ ఈసంగతి మోక్షగుండవాసునితో నెఱిఁగించియు, నాస లుడిగి పొంగుడిన రోషంబున మోసం బగు ॥ నింకేటికి॥

ద్విపద: వాఁడిట్లు పలికిన వాయుసుతుండు
సోడిమి చెడి దుఃఖపూరితుం డగుచు
'వనచరులార, దైవము దప్పెదీసె!
మనయుద్యమం బేది మఱిసాగదయ్యె!
నేమఱియుండకుఁ డీతని మీరు!
రామున కీవార్త రయమునఁ జెప్పి
యమ్మహానీయుని యాజ్ఞానుసరణి
నెమ్మదితో వర్తునే' డంచుఁ గదిలి
పోవ; నాతఁ డపు డుప్పొంగుచు దనుజ
నాయకసుతుఁడు మనంబునఁ దలఁచె.

క. 'ఇక్కడ హనుమంతుఁడు లేఁ;
డొక్కండును జెఱుప లేఁడు హోమము నొసరన్
గ్రక్కున' ననుచు నికుంభిళ
దిక్కున కరుదెంచి యతఁడు దృఢనిశ్చయుఁడై.

తో: కల్లు పాలు రక్తంబు దేనె యుంగాయలు గంధసుమములు। బల్లులు పిల్లులు పాములు మొదలగు బహుమృగాళిమాంసములు॥ రా॥

వ. అమితంబుగా దెప్పించి కాత్యాయనీదేవిని నిలిపి పైవస్తువులచే మంత్రపూర్వకంబుగా నగ్నియందు హోమంబుఁ జేసి తనువు చుండె. ఇక్కడ హనుమంతుండు శోకాతురుం డగుచు వచ్చి రాఘవునకు నమస్కరించి యిట్లనుచున్నాఁడు.

ఫీల్ రాగము: ఆదితాళము. (గురుమహా)వలె.

మనుకులవర్యా మనుకులవర్యా! మన కార్యము చెడె॥ మనుకు॥ రామ! మీ రామను రావణి దెచ్చియుఁ గోమలిశిరమును గోసినాడ కట! ॥మనుకు॥ ఒప్పుగ నందఱ ముండియు సీతను దప్పింపఁగ శక్తత లే దాయెను॥మ॥ తక్కక నీనిన దాఁకఁగాపాడియు నక్క కిచ్చిన చందం బుగ నాయెను॥ మ॥ పోతుగుండాధిప, ముందుగ మీకును నీక్షణ మున దెల్ప నేతెంచితిని॥ మనుకుల॥

వ. అనిన హనుమంతుని పలుకులు ములుకులై చెవిసోఁకిన నిశ్చేష్టితుండై రాముఁడు,—

క. జనకజను మదిని దలఁచుచుఁ
బెనుగాలిని నేలఁ గూలు వృక్షము రీతిన్
ఇనకులుఁడు మూర్ఛనొందినఁ
గని వగచిరి చుట్టునున్న కపిపుంగవులున్.

వ. అప్పుడు—

శ్లో: కన్నీ రేలుగఁ గారఁగ లక్ష్మణుఁ డన్నకడకుఁ డా నరిగి। పన్నగ నూరులపయిఁ జేర్చుకొని మన్నుగుడిచి మది గరగి॥ రా॥

ముఖారి: ఆదితాళము.

అకటా! రఘువీరా! జానకి కింత యెడలవలసె నౌరా॥ ప్రకటముగ దశకంఠుఁ గూల్పఁగ రాజ్యమును విడనాడి వచ్చితి! మొకటి మన మెంచినను దైవం బొకటి నెంచెను! విధికృతంబగు॥ నకటా॥ రణశూరుఁ డగు నీవు గలిగియు ధరాకుమారికి జాఙ్మ క్షణముల్వోపలఁ వచ్చె నీశోక మున కెయ్యదిమేర! సుర రక్షణమునకు జనియించితిమి పోతుపుర నాథ యదెట్లు జేసెద॥ మకటా॥

శ్లో: జానకిమరణము సైపజాల! నేశరవహ్నుల ముంచెదను। దానవులను! లంకానగరంబును దగ్ధము గావించెదను॥ రా॥

వ. అని లక్ష్మణుండు శోకించుచుఁ బలుకు పలుకులు విని విభీష ణుం డిట్లనియె:

శో: ఎక్కడిమాటలు ఇంద్రజిత్తు దానిక్కడ కపటముచేత గ్రక్కున సీతను గల్పించియు నఱికి చక్కాడెను గసిచేత॥ రా॥

వ. ఇందులకు వగవవలదు నేను రామునకు సీత నిమ్మని చెప్పిన వినని రావణుండు కొఱకు సీతను జంపఁ బోయినఁ జంప నిచ్చునా! అమ్మహాపతివ్రత చచ్చిన లోకంబులు నిలిచి యుండునా! నేను నిజముం గాంచి వచ్చెద నని యంతలో రాముండు మూర్ఛఁ దేఱియున్న,—

గీ. రామునాజ్ఞను గైకొని భ్రమర మగుచు
రావణోద్యానవనము, జేరంగఁ బోయి
శింశుపామ్ర క్రింద నున్నట్టి సీతఁ గాంచి
మరలి యేతెంచి తెలిపె దాశరథులకును.

వ. ఇట్లు సీతాదేవి క్షేమవార్త రామలక్ష్మణులకుఁ దెలిపి విభీష ణుం డిట్లను చున్నాఁడు:

శో: రామ నికుంభిళ హోమము జేసి శరంబులు రథమును బడయ। దా మది యెంచియు దరుచరు లది యెంతయు జెఱుతురో యని తెలియ॥ రా॥

వ. ఇంద్రజిత్తు కపటంబున నిదియొక సందడిచేసి యందఱు నిర్విణ్ణులయి యుండ, నెమ్మదిగా నికుంభిళకుఁ బోయి హోమంబుఁ జేయు చున్నాఁడు.

క. హోమము సాంగంబయ్యెనను
నా మేటిని గెలువలేరు హరిహయు లయినన్;
ధీమతితోఁ గపియుతముగ
సౌమిత్రిని బంపు మతనిఁ జంపుటకొఱకై.

వ. పదునాలుగు సంవత్సరములు నిద్రాహారములు వర్జించిన వానిచేఁ జచ్చునట్లతనికి వర మున్నది. అట్టివ్రతము మన లక్ష్మణుం డాచరించియున్నవాఁడు గావున, వానిం జంపుడు. వాఁడు మడిసిన రావణుఁడును జచ్చినట్లుగాఁ దలఁపుఁడనిన, రాముం డాశ్చర్యచిత్తుండై లక్ష్మణునిఁ జూచి॥

జంఝూటి: త్రిశ్రజాతి (ఎవ్వాఁడు) ఏతి.

సౌమిత్రి, యికను లెమ్మన్న! సమరము జేయ బొమ్మన్న! ఆ మేఘనాథుగమ్మన్న! అమ్ముల బడ ద్రుమ్మన్న! గెలిచి క్షేమముగను జేరుము! వాని హోమము విఘ్నము జేయుము! ఆజిలో మోమోట ముడుగుము! సా॥ మది మోక్షగుండవిభుని మఱవక తలంచుకొని పదజయ మయ్యెడిని! భల్లూకవల్లభుని వేగఁ బవమానవరపుత్రుని వెంటఁ బలిమిగా గొల్చి రమ్మని ప్రీతితో ధనురస్త్రములఁ బూని॥ సౌమిత్రి॥

వ. అని యిట్లు తెలిపి, సముద్రుం డిచ్చిన వజ్రకవచంబును ఖడ్గంబును ధనుర్బాణంబులును ఇచ్చి దీవించి పంపిన, సౌమిత్రి రామునకు నమస్కరించి జాంబవంతుండు కోట్లకొలఁది భల్లూకంబులతోడ వెడలి విభీషణయుతంబుగా హనుమంతుని నారోహించి యిరుపంకల కపిసేనలు బలిసి యేతేరఁ గదిలి,

తో: ముప్పదియోజనములదూరంబున నొప్పు నికుంభిళ కేగి,। గొప్పబలంబులు గోట్లర్బుదములు గూడి చుట్టినను మూఁగి॥ రామ॥

వ. సందడిలేక నిస్తరంగసముద్రంబుఁబోలె నలరుచున్న మేఘనాథుని సేనలం గాంచి లక్ష్మణుఁ డాశ్చర్యంబు నొందె. అప్పుడు విభీషణుండు,—

గౌళబంగాళ: అటతాళము.

చూడుమా సేనల రామానుజ! చూ॥ ఏడఁ జూచిన గాని మొదము సందు లేదు॥ చూడు॥ సేనల ద్రుంచినఁ గాని లేవఁడు వాఁడు॥ చూ॥ హోమవిఘ్నము జేయ నురుబలముల జంపు॥ చూడు॥ బాణ

పరంపరఁ బఱపి చంపుచు వా॥ జూడు॥ మోహనగుండేశుని ముద్దుల తమ్ముఁడ॥ చూడు॥

వ. అనిన, లక్ష్మణుండు రాక్షసదళంబుల రూక్షేక్షణంబుల వీక్షించి బ్రహ్మాండ మదరునట్లు జ్యానినదంబుఁ జేసి శరవర్షంబులు గురి పించుచుండె,

తో: రాక్షససేనలు నాక్షణమున నారామసోదరుని గదిసి। యక్షీణంబుగ నలజడి బెట్టిరి యంబులు బెక్కులు వేసి॥ రామ॥

వ. అది గని మహోగ్రసాహసవ్యగ్రులై,

క. భల్లూకవరులు మర్కట
వల్లభులును గిరులు దరులు వడి వైచుచు రం
జిల్లఁగ రాక్షససేనల
నెల్లను భంజింపుచుండి రెంతయు దెగువన్.

వ. లక్ష్మణుండును బాణప్రయోగంబుల ననేకుల మడియింపు చుండ దదీయాటోపంబునకు సైరింపనోపక రక్కసు లుక్కుచెడి హాహాకారంబు చేయు నింద్రజిత్తు మఱుఁగునకు జని బహువిధంబుల మొఱ పెట్టుకొనిరి. అప్పుడు—

ఇన్నూటపదియాహుతులు వేల్వవలసియుండె. అందు నూట తొమ్మిది మాత్రమే వేల్వఁబడియె. ఇంతలో—

క. దనుజులు హాహారవములఁ
దనమఱుఁగునఁ జేరుటయును, దరుచరులెల్లన్
వెనుకొని తఱుముటయుంగని
పనివడి సవనంబుమాని పటురోషమునన్.

గీ. కేలనుండిన యాహుతుల్ నేలవైచి
రథముపై నెక్కి చాపశరంబు లూని
దండధరుఁడునుబోలె నుద్దండు డగుచు
శరసహస్రమునించె వానరులమేన

వ. ఇట్లతండు వానరుల నొప్పించుచుండ, విభీషణుండు లక్ష్మణునిం జూచి యిట్లనియె:

కాంభోజి. అటతాళము (నిన్ను నమ్మి)వలె.

దానవునిచేత గాన వచ్చెగదా! వానరుల గెల్చి వచ్చును గ్రమ్మఱి॥దాన॥ మానుగ నాముక్తినూను క్రింద హోమ మానందముగ జేయ బూనును సత్యము॥దా॥ హోమము సాంగమైన, నామేటి గెల్వ సుత్రామాదు లయినను దా మోహం జాలరు॥దా॥ వంచిగ శ్రీ మోక్ష గుండేశు సోదర, చెండుము వా డింకం జేరకమునుపే!॥ దాన॥

వ. అనియిట్లు ప్రేరేప లక్ష్మణుం డతివేగంబున వానరులం గనిను సంగు నింద్రజిత్తునకు నభిముఖుండై చని యంభోధరసమానగంభీర వాక్యంబుల నిట్లనియె:

తో: మాయలు చేసిన నుతి క్రియ లేనుర మగవాండవు నీ వయినం! నా యెదుటికి దిన్నంగ జేరియుం గదనము చేయుమురా! రాన॥ రా॥ ఆలములో వీరాదలుం జూడగ, ననురాధను, నినుగూల్చి కాలుని ప్రోలికిం దోలి గొంగు జయశీలత నేం బొల్చ ॥రా॥

వ. అనిన వాం డదరిపడి యిట్లనుచున్నాడు;

కళ్యాణి: రూపకము.

అంతవాండవా! నాయంతవాని తోడ నని సలిపెదు! ॥నంత॥ అంతకాభుండంచు నన్నుం గాంతు రాశాకాంతులు వింతగా! నిసుంత లేవు పంతగించి వచ్చి బెదరించెదు॥నంత॥ మున్ను నాగపాశముల నిన్ను గట్టి వచ్చితిగా! నన్ను నింతలోనే మఱచినావ మానవుండ నను మారోరాను ॥నంత॥ మోక్షగుండవాసుని తమ్ముండ నయిన నేను నిన్ను క్షణమ్ము శిక్షజేతు రాక్షసాళిపైని నడిపించెదు॥ నంత॥

వ. అని రోషకషాయితాక్షుండయి విభీషణుని గని యిట్లనియె:

తో: పిన్నతండ్రి వని నినుం జూడం దగ; దన్నిట రోసితి వీవు;। పన్నుగ శత్రులపంచ గామకోని త్రిన్నగం బడియున్నావు॥ రా॥

ధర్మహీన, మానుర్మార్గంబులు శాత్రవులకు బ్రమరించితివి! దుర్మతి స్వకుల ద్రోహము జేయగ గూర్చితోడఁ దలచితివి॥ రా॥

వ. ఎంత నీచుండయినను ఎంతమాట వచ్చినను బాంధవుల విడనాడి పగవారి శరణు జొచ్చువారు గలరా! నీసహాయంబు చేతనే రావణుండు దేవతల గెలిచెనా! ఇప్పుడు నీవు తలఁగిన మాకు లోపమా! యని తూలనాడినఁ గలుషించి విభీషణుం డనుచున్నాఁడు.

దర్బారు: (పీరిసం) దశె.

మీమేలు చాల్ చాలు! నాఁకుందర బలుకకు నిలు॥ మీమేలు॥
నామాటలు వినరైతిరి! యీమాడ్కిని మీమూర్ఖతమె మిముఁజెఱచెను
నో రన్న దనుచు జాల దూఱకు దుశ్చారిత్రులఁ గూరిమిబంధువులై
నను సారజ్ఞులు దూరముగా దొలగం దగు॥ మీ॥ నీతండ్రియును నీవునీతి
లేని నీవారలు, ఘాతుక, విను మోతుగుండ నేతచేత భూతలమునఁ
బొలియఁ గలరు॥ మీమేలు॥

వ. అని విభీషణుండు పలికిన, నతండు ప్రళయకాల రుద్రుని భంగి రౌద్రాకారుండయి హనుమంతునిపయి నెక్కివచ్చుచున్న లక్ష్మణుని దిక్కుఁ దనరథంబు బో నిచ్చి పలుకుచున్నాఁడు:

పంచచామరము.

వనాంతరంబులందు నుండి వంటకంబుఁ గాన కే
యనాదృతిం గృశించినా వహో నరాధమా!
ఘనాంగులన్ మమున్ జయింపఁగాఁ దరంబెఁ యానదీ
ఆ నాజిమాని లేచి పొమ్ము రాముఁ జేర నుర్విడిన్.

వ. అటుల పోక నెదిరించితివేని వినుము.

తో: పటువిశిఖంబుల పాలుజేసి నినుఁ బడఁగొట్టుదు భూస్థలిని।
గటకటబడి రాఘవుఁడు బడిన నినుఁ గనునటు జేతును లలిని॥ రా॥

వ. అనిన లక్ష్మణుం డిట్లనియె:

పంచచామరము.

అలంప నిర్జరాళిఁ దోలినట్లుఁ గాదు నిల్చిదో
ర్బలంబు జూపు నిన్ను నీవె ప్రస్తుతించు కొంటచే
ఫలంబులేదు! నాదుబాణపఙ్క్తి కోర్చి నిల్చినన్
బలాబలంబు లెల్లఁగానవచ్చుఁ జూచు వారికిన్.

వ. అనిన వాఁడు రోషించి,—

ఇంద్రజిత్తు-లక్ష్మణ సంవాదము.

ఇంద్రజిత్తు-జంఝూటి : రూపకము.

వచ్చెను నా బాణములవాడి జూడుమా! ॥వచ్చె॥ చచ్చెర నీఱొమ్మవియగఁ గ్రుచ్చును లోఁజొచ్చును నుఱుమువ్వలుగా విచ్చలుగను॥ వచ్చె॥

వ. అని పెక్కుసాయకమ్ములెక్కుపెట్టి పుంఖానుపుంఖంబుగా లక్ష్మణుని ముంచి యార్చిన, నతండు లక్ష్యపెట్టక,—

లక్ష్మణ-జంఝూటి : రూపకము.

మ్రుచ్చిలి యీవఱకు బోతి మూఁడుసారులు! వచ్చితి వీసారి! మిడుత జిచ్చునఁబడి చచ్చెడుగతిఁ జచ్చెద విపు డిచ్చటనే॥ మ్రుచ్చి॥

వ. అని పలికి యాశరంబులు తననిశితసాయకమ్ములచే రూపుమాపిన, వాఁడు క్రూరనారాచంబులు దొడిగి,

ఇంద్రజిత్తు-జంఝూటి : రూపకము.

వక్షము లక్షించినాను వ్రయ్యలయ్యెడుఁజుమీ! ఈక్షితి బ్రతుకంగ దరమె యక్షయరణదక్షునిగా! నీక్షణమున వీక్షింపుము॥వచ్చెను॥

వ. లక్ష్మణుని యురంబు గుఱిజూచి వైచిన నవి నుసినుసివైచి సౌమిత్రి కోపోద్రేకంబున భయంకరముగు నొక్క బాణంబుఁ గార్ముకంబున నెక్కుపెట్టి,—

జంఝూటి-రూపకము.

మోతుగుండదేవునికటాక్ష మున్నను దీక్షతో నీబాణమునఁ బరీక్షగ నోరాక్షస! ప్రత్యక్షంబుగ శిక్షించెద॥ మ్రుచ్చిలి యీ॥

వ. అని యాకర్ణాంతముఁ దిగిచివైచిన, నాయేటునకు రాక్షసుండు మూర్ఛిల్లి మరలలేచి యెదిరించె. గా లూన నియ్యకుండ లక్ష్మణుండు బాణంబులు వేయుచుండె. అపుడు దానవుఁడు దనమనంబున—

తో: అబ్బా! దేవతలందఱుఁ గెల్చితి నాయాసము లే దాయె! । గొబ్బున నరుచే గూలుకాల మొనఁ గూడెనే మొ వడిబోయె ॥ రాము॥

వ. పరాక్రమవంతులగు దానవు లందఱు వీరిచేత నుడిసిరి. నేను బ్రదికి ప్రయోజనమేమి ? శరీరము దాఁపక యుద్ధంబుఁ జేయుద నని యెంచి భూకంపంబు గలుగఁగ సింహనాదంబుఁ జేసి,

తో: పిన్నతండ్రిపైఁ గొన్ని బాణములు, భీకరముగ లక్ష్మణుని । గొన్ని బాణములు, గురుతుగ వాయుజుఁ గొన్ని బాణములు విడిచి॥ రా॥

వ. నొప్పించిన, రోషించి విభీషణుండు——

తో: విల్లు గుణధ్వని వేగచేసి పటువిశిఖంబులు సంధించి । కొల్లగ నగ్రజుకొడుకుమేనిపైఁ గోపంబున దా ముంచి॥ రాము॥

వ. మఱియు ననేక మార్గణంబులు రాక్షసానీకంబుపై వైచి బాధింపుచు వానరసేనలం గాంచి విభీషణుం డిట్లనియె:

బేహాగ్-ఆదితాళము : (పోనియ్య) వలె.

మీరు తగ్గక తగ్గక గ్రమ్ముడు! ॥మీరు దగ్గ॥ నిగ్గుగ బగవారి మూఁక మొగ్గ వచ్చె లగ్గలెక్క—॥ త॥ దీక్ష లక్ష్మణునిచేత నీక్షణమె చంపించెద; । రాక్షసమూఁకల మీరు శిక్షింపుడు; పిమ్మటను మోక్షగుండవాసునిచే రక్షోవిభు డీల్గినట్టె॥ తగ్గక॥

వ. అని కవియించిన, మహారోషాయత్తచిత్తులై జాంబవంతాది వీరులు పర్వత వృక్షాదులచే మోదుచు,

అర్ధకందము: వ్రేటుకు వ్రేటుకు రాక్షస

కోటులఁ బెక్కండ్ర నవనిఁ గూల్చిరి కడిమిన్.

వ. ఇంతలో హనుమంతుండు లక్ష్మణుని దించి రాక్షసులపైఁబడి

అర్ధకందము: వాటుకు వాటుకు నొక్కొక

మా టసురుల బెక్కుమంది మహిపయిఁ గూల్చెన్.

వ. ఇట్లుపోరు ఘోరం బయిన సహింపలేక ఇంద్రజిత్తు ప్రతాపం బిగురొత్త విభీషణుండు లోనగువీరులపయి దారుణాస్త్రంబులు వేయుచుండఁ గని లక్ష్మణుండు గోపించి యాంజనేయు నెక్కి యొక్క యర్ధచంద్ర బాణంబున—

తో: సారథిఁగూల్చిన సారథికము రాక్షసుఁడు దానసల్పు నను బోరొనరింపఁ గపులు గొందఱు వాని తేరు హయులఁ గూల్చగను ॥రా

వ. విరథుం డయ్యు వాఁడు నడిచెడి సింహనాదంబుసేసి,

తో: అడరుచు నాగ్నేయాస్త్రము వింటను దొడిగి విభీషణు నేయ।నడుమవరుణబాణమున లక్ష్మణుఁడునలిపె తుంపులుగఁ జేయు॥రా॥

వ. రాక్షసుండు లక్ష్మణునకు నభిముఖుం డయ్యె. నప్పుడు—

భైరవి. అటతాళము (సమాలాంశి) దరు.

వారు బ్రయోగసంహారములతో బోర, బోరు ఘోరం బాయెను శూరుఁడు రావణసుతుఁడు మోక్షగుండేశుని ప్రియసోదరుఁడు చూడఁ జూడ॥ వా॥ ఘననాగశరము రావణి వేసెయు, సౌమిత్రి గరుడాస్త్రమున ద్రుంచెను. ధనదాస్త్రము వాఁ డుద్ధతి వ్రేయు. లక్ష్మణుఁడును యామ్యమున ద్రుంచెను. చూడ జూడ॥ వారు॥ అరసి వాయవ్యాస్త్ర మత డేయ, సౌమిత్రి యైంద్రాస్త్రమునఁ ద్రుంచెను. సురవైరి గంధర్వశర మేయ రామానుజుఁడు రౌద్రమున ద్రుంచెను. చూడఁ జూడ॥ వారు॥

వ. ఇట్లుఁ గొంతవడుకుఁ బోరిన పిమ్మట లక్ష్మణుం డింక వీనిఁ బరిమార్చుట కర్తవ్యం బని యెంచి దిశాభాగంబులు వగులఁ గార్ముకజ్యానినాదం బొనర్చి యుగ్రదృష్టిచేత నింద్రజిత్తును వీక్షించి,

ఇంద్రజిత్తు మరణము.

తో: ఇంద్రాస్త్రంబును వింట దొడిగి రామచంద్రుఁడు ధార్మికుఁడైన। నింద్రాదుల కిది హితమైనను నాయిలసుత పతిహితమైన ॥ రా॥

ఈయస్త్రము జని యింద్రజిత్తుతల యిలఁ గూల్చును గా కనుచు। నా యెడ నాకర్ణాంతము దిగిచి రయంబున వేయ గనలుచు॥ రా॥ ప్రళయ కాలపు శ్వాసరుగతి దాఁ బ్రబలుచు నదియే తెంచెన్। వలగొని మణి కుండలయుతముగ రావణిమస్తకమును ద్రుంచెన్॥ రా॥

వ. అప్పుడు—

క. తుంబురులు పాడి; రచ్చర
లంబరమున నిలిచి వేడ్కనాడిరి; సుమవ
ర్షంబులు గురిపించిరి మో
దంబున లక్ష్మణునిపైనిఁ దగనిర్జరులున్.

వ. ఇంద్రజిత్తు మరణంబు గాంచి లక్ష్మణుండు శంఖంబుపూరించి సింహనాదంబుఁ జేసె. అప్పుడు విభీషణుండు లక్ష్మణుని గౌగిలించుకొని యగ్గించె. వానరులు జయజయశబ్దంబులఁ బొగడిరి. తరువాత రాముఁ డున్నయెడ కందఱుఁ జేరి మ్రొక్కిరి. ఇంద్రజిత్తుమరణవార్తకు రాముండు సంతోషించుచు,—

కీర్తన: ఆదితాళము.

భయముడంగెను మనకు జయమెసంగెను! రయమున నాయింద్ర జిత్తు రణమున దెగెను॥ భయ॥ కొడుకు లీల్గిరి; హితులు గూలిపోయిరి కడకు రావణుండు వచ్చుఁ గదనమునకును॥ భయ॥ దీక్ష; బూనెద వాని శిక్షఁ జేసెద! మోక్షగుండమందు వెలసి మోద మందెద॥ భయ॥

వ. అని బహుభంగులఁ దమ్ముని శ్లాఘించె. అనంతరంబ—

ద్వి. ఇంద్రజిత్తిటువలె నిలఁగూలుటయును
దంద్ర నొందుచు లేచి దానవభటులు
దరుచరుల్ దమ్మునుదగ్రులై దఱుమ
బరువడి నఱుకుచు బలహీను లగుచుఁ
గొందఱు పాఱిరి కొండలపయికి;
గొందఱు దూఱిరి గుహలలోపలికి;

గొందలు వసథిలోఁ గొబ్బునఁ బడిరి;
గొందలు లంక గ్రక్కునఁ బ్రవేశించి
వదనంబులను దీనభావంబు దోఁపఁ
బదముల గడుఁదొట్రుపాటు జనింప
రావణుకొలువు జేరఁగ వచ్చి మ్రొక్కి
దేవఁ పరాకు! తా దిగ్విజయంబు
చేసిన మనయింద్రజిత్తు యుద్ధంబు
చేసి రామానుజు చేతను గూలె
నని తెల్ప; నాలించి యధికశోకమున
మునిఁగి కొండొకసేపు మూర్ఛిల్లి తెలిసి,—

—హిం-తోడి: అటతాళము-(దేహీశ) వత.

హా కుమార! గుణాకరా! యోర! హా కదనపటుభీకరా! నాక దిక్కెవరురా! యీశోక మాపఁగఁ జాలరా॥ హా॥ గరుడఖేచర కిన్నరాసుల సురగణంబుల గెలిచిన వరబలం బేమాయెనో! యొకనర నిచేఁ బడుటాయెనా॥ హా॥ మోతుగుండపురీశుని వెనుముట్టి చంపుద వనుకొనీ యాతురంబున బంపితి నది యంత పోయెను జెడితిని॥ హా॥

తేవారము. కొడుకులనందఱఁ బాసి కడకు నే నిన్నుఁజూచి
యొడలఁ బ్రాణములు నిలిపియుంటి! నిపుడీవు బోలిసి!
తిడుములకు నేను లోఁగి! తికను బ్రతికేమి సాగి!
చెడెను నాకీర్తి యెల్ల! జిక్కితిని నరులవల్ల!

తో: నాకు నీవు పరలోకకృత్యములు నాయన, చేయఁగవలయు నీకాలంబున విపరీతంబుగ నీకుఁ జేయగావలయు ॥ రా॥

వ. ఇట్టి కాలవిపర్యాసమున కేమి చేయుదురా! కుమారా సుకుమారా! యని బహుభంగుల వగచి యెట్టకేలకు ధైర్యంబునొంది క్రోధాగ్ని మానసంబున అవులుకొని వృద్ధిపొంద,

తో: అటు నిటుఁ జూచుచు నగ్నికణంబులు బొటబొటఁ గన్నుల రాలఁ। బటపటఁబటపటపండ్లు గీటుచుఁ బలికె మంత్రులకుఁ జాల॥ రా॥ మున్ను బ్రహ్మవరమున నేఁ గొన్న మహోన్నతధనురస్త్రములఁ బన్నుగఁ దెండిక బవరమునకుఁ జని పరిమార్తును శత్రువుల॥ రా॥

వ. అని పలికి బ్రహ్మాండంబుఁ బగుల భుజాస్ఫాలనంబుచేసి,

తో: నాతమ్ముల బాంధవుల భటుల మఱి నాతనయుల రాముండు। సీతకొఱకుగద చీల్చెను, నేఁ జని సీతను జంపెద నుండు॥ రా॥

వ. అని కరవాలంబుఁ గొని కోలాహలంబుగా నార్చుచుఁ ద్రిపురంబులు గాల్పం బోవు ప్రళయకాలరుద్రునివలెఁ దీవ్రతమై నశోకవనంబుఁ జేరె; తన్నుఁ జంపఁ బైకొనివచ్చు రావణుని తెంపుఁ గని కంపంబు నొందుచు సీత విలపించుచున్నది.

హిందూస్థానిరాగము : అటతాళము-(ప్రాణనాథు నెటు) వలె.

ఏని చేతఁ జావు నాకు విధి లిఖించె నేమొకో! పాణియందుఁ గత్తిఁ బూని పయికి వచ్చె నేలొకో॥ఏని॥ ఇంద్రజిత్తు చావువలసి యీసు చేతనూ, ఇంద్రవైరి నన్నుఁ జంప నిపుడు వచ్చె నేమొకో॥ఏని॥ మోతుగుండేశుని జయించి మోద మందుచు నీక్షణంబు నన్నుఁ జంప నిటకు వచ్చె నేమొకో॥ ఏని॥

వ. అని విలపించి రామమూర్తిని తనహృదయారవిందంబున నిలిపికొని మూర్ఛిల్లి ధరణిజ ధరణిపయి నొఱఁగె. అప్పు డతని రౌద్రరసంబును గని సుపార్శ్వుం డనువాఁడు హితంబుఁ దెలుపఁగోరి,

క. నీపైకి నెత్తి వచ్చిన
యాపగతురఁ జంపు టర్హ మగు; నదిగాకీ
పాపమునకు నొడిగట్టకు!
మాపడఁతినిఁ జంపుటుచితమే దనుజేశా!

వ. బ్రహ్మవంశభవుండవయి నీతి విడిచి స్త్రీహత్య చేయ న తంబేనా! చేత నయిన రామలక్ష్మణులఁ జంపు పొమ్మన, నియ్యకొ తిరిగివచ్చి యాస్థానంబుఁ జేరి కొలువు దీరి,

తో: తనయునిశౌర్యము తన్మృతివిధమును దనవారికిఁ జె చును। మనమున శోకసముద్రుండై యాదనుజు డుండె నంతటను॥౧

వ. ఇంద్రజిత్తు మరణసమాచార మంతఃపురకాంతలు చి తోడఁ జెప్పుకొనుచుండ విని యతనిభార్య సులోచన లోచనంబ నీరుగార మూర్ఛనొంది చెలులు బోధింపఁ గొంతవడికిఁ దెలిసి నాథు గూర్చి—

ముఖారి : ఆదితాళము.

నాకు నీకు ఋణము తీఱెఁగ దాప్రాకటముగ నేఁటితోఁ బ్రాణే నాకనివాసుల నాకుల మేపిన లోకభీకరుఁడ వయ్యయ్యో ప్రాణే ఎప్పటికి నాతోఁ జెప్పి పోవుదు! నేఁడు చెప్పక పోతి వయ్యయ్యో ॥ప్రాణేశ॥ కొఱకులఁ గాకుల కొల్లజేసియు నీవువిడిచి పోతివయ్యయ్యో ॥ప్రాణేశ॥నాకు॥ ఈతీతి మోతుకుగుండేశుఁడు మానసపై నిటు దయతా నయ్యయ్యో! ప్రాణేశ॥నాకు॥

క. ఉరగేశుఁడు మజ్జనకుఁడు
సరగున న న్నిచ్చి పెండ్లి సలిపెడివేళన్
వరరత్న మొకటి ప్రాణే
శ్వర నా కిడి యిట్లు పలికె వాత్సల్యమునన్.

తో: జయకాంక్షను నీప్రియుఁ డసి కేగెడుసమయంబునఁ ద యుంచు। నయముగ నీరత్నమును నివాళించియుఁ బంపుము జం మొందు॥ మఱువకు మనుచును మఱి నీతో ననె దూరమున కేగె వేళ। స్థిరముగ భార్యకుఁ జెప్పి పొమ్మనుచు జెప్పియుండె నావేళ॥౨

వ. మామామమాటలు మఱచితివే! నాతోఁ జెప్పిపోంద నిట్టి మరణంబు సంభవించునా! మనోనాయకా! అనిదుఃఖించి పిమ్మట దనతనయులఁ జూచి యిట్లనెను:

సులోచనాసహగమనము.

ముఖారి: అటతాళము.

ఏల యీలీల వగవఁ దనయులారా! ॥ యేల॥ ఏల వగచి ఫల మేమిరా! కాలము గడవ । నెంతవారికి జాలును దనయులారా!॥ ఏల॥ భీతి నొందకుఁడు! విభీషణు డున్నాఁడు! ప్రీతితో మన్నించును దనయులారా॥ యేల॥ ఘనమోక్షగుండేశుకరుణచే నే సహగమనము జేయుదును తనయులారా॥ యేల॥

వ. అని యూరార్చి విన్నదనంబుతో దశకంఠుని యాస్థానంబు జేరి పతివియోగదుఃఖమునఁ గన్నీరు మున్నీరుగాఁ గార వగచి మామతో నిట్లనియె:

తేవారము: పతివియోగంబు గలిగె! బ్రతికియుం కేమిఫలము!
బతిని వెన్నంటి చనుట పరమధర్మంబు గానఁ
బతిశరీరంబు మామా! పరగ దెప్పించి యిమ్మా!
సతులు మెచ్చంగ వేగ సహగమన మేనొనర్తు.

వ. అనిన, సతండు దుఃఖాక్రాంతుండై—

తో: ఆహవమునఁ బడినట్టి నీమగని యడిగినవా రిచ్చెదరా! ఆహా నాచే నది గా దనఁగా నామె వలికె మదిచెదర॥ రా॥

హిందూస్థాని తోడి: అటతాళము.

ఎక్కడికాలము గ్రక్కున వచ్చెను అక్కట! నామది కద్భుత మాయెనః॥ ఎ॥ గాలిని బట్టిన కీలినిముట్టిన కైలాస మెత్తిన నీలావు దూలెను॥ వె॥ సురపతి గెల్చిన శూరున కిప్పుడు నరులకు వానరవరులకు లోఁగుట॥ కె॥ మోక్షగుండేశుని మోక్రిలకు నే నేగి దీక్షతో నావిభు దెచ్చుకొనెద నిక॥ నెక్క॥

వ. అని నిశ్చయించి మామకు నమస్కరించి యతనిసమ్మతంబున—

చ. అరదము నెక్కి తోడిచెలు లందఱు నమ్రత నుతింపుచుండఁగా
బరువడి దీనభావమున భండనభూమినిఁ జేరి తేరు తీ
వరమున డిగ్గి కాల్నడను వచ్చి విస్రస్తశోకనార్తి వా
నరు లరుదంది చూడ, రఘునందను జేరి నమస్కరించు నున్.

వ. సులోచన కరకమలంబులు మోడ్చించి వినుతింపుచున్నది.

శంకరాభరణము: రూపకము.

రామ! కదనభీమా! జయ॥ రామ॥ ప్రేమతో నామసంబు
నందుఁ గొలుతు॥ రా॥ సామనుత, స్మరారిహిత, సుదారహిత॥ రామ॥
కామనిభామలకాయా, సామజసన్నుత, భార్గవరామగర్వభంగ, పూర్ణ
సోమదివ్యవదనా, తామసాదిగుణవర్జిత, భూమిజావర, మోతుగుండ
ధామ, శుభద, నారాయణనామకవిస్తుత, సుందర॥ రామ॥

వ. అని నుతించిన, రాము నానతి సుగ్రీవుం డత్తరుణిం గాంచి,

తో: ఎవ్వరిదానవమ్మా! యెవరు తండ్రి నీ కిటకు వచ్చితి
విపుడు? ఎవ్వఁడు నీపతి? యెఱిఁగింపుము మా; కవ్వధమున, ననె నప్పుడు
॥ రా॥ వెలయ సులోచన; నింద్రజిత్తు నావిభుఁ డగు; శేషుని సుతను;
నలరఁగ రావణు ననుఁగుఁగోడలను నని రామునితో ననెను॥ రా॥

క. రామ, దయాకర పటురణ
భీముం డగు నాపెనిమిటిఁ బృథివి నిగూల్పం
గా మంచి దగునె! యకటా!
ఈమెయి వైధవ్యమెటు సహింతును దేవా!

పున్నాగవరాళి: ఏకతాళము.

రఘురామచంద్రమా! యఘహారి! బ్రోవుమా!॥ మ్రొక్కెదను॥
పతిభిక్ష బెట్టుమా! వెతలెల్ల బాపుమా! పరమపురుష! ॥ ర॥ నీప్రాపు
జొచ్చితి గాపాడ వేడితి దీనురాల॥ ర॥ విడనాడఁ బోకుము చెడఁజూడ
బోకుము మోతుగుండ॥ రఘురామ॥

వ. అని ప్రార్థించిన రాముండు పరమదయాపరమూర్తిగాన, కరుణించి మేఘనాథుని బ్రతికింప నెంచె; అది యూహించి హనుమంతుం డిట్లనియె:

తో: ఏమి రామ నీవెఱుంగని యున్నదె! హేమగర్భవరములను। నీమదిలో మానింప దగదె యన, నెలంతకు రాముం డనెను॥ రా॥

క. భామిని, యిం కొక భవమున
నీమగండును, నీవుం గలిసి నిత్యసుఖంబుల్
ప్రేమాను భోగపరతం
గామించి మదీయపదముం గాంతురు పిదపన్.

వ. అని పలికిన నానందించి యామె యిట్లనియె:

తో: దీనదయాపర, దేవదేవ, యట్లైనను నాపతిమేను। బూనిక నిప్పింపుము నేం జేతును మానుగ సహగమనమును॥ రా॥

వ. అనునంతలో సుగ్రీవుండు నీవు పతివ్రతవేని నీపతితోం గొంత ముచ్చటింపు మనియె. ఆమె మంచి దని రణమధ్యమందుం బడియున్న పతి శరీరంబుంజూచి దుఃఖించి,

తో: పతియె దైవ మని, ప్రతిదినమును నే వ్రతముగ సలుపుదు నేని। క్షితిపంబు నాపతిజీవసహితుండై చెలిమింబలికెడునుబూని ॥రా॥

వ. అనిన, ఇంద్రజిత్తు గనులు విచ్చి చూచి యందఱు విన సులోచన కిట్లనియె:

హిం. తోడి: ఆదితాళము. (కరిరాజ)వలె.

ననబోణిం వగపగను బనిలేను పోగదే! నను దాకి పోరువాండు నహి జగమునం జూడు॥ మన॥ ఆతండు శేషుండగు నీతండ్రి యగును గాన నాతోడ గెల్చినాండు; నాతిరో, యిచట నేండు॥ ననబో॥ వడిగను మోక్షగుండవరపుత్రు నానతి గడువగ శక్యమె! కాలము దీఱెను ॥ ననబోణి॥

వ. ఇట్లు పలికి యింద్రజిత్తు కనులుమూసి పలుకకున్న దుఃఖించి లేచి వచ్చి రాముని కెఱిగిన సంతసించి రాముండానతియ్య నంగదుం

డింద్రజిత్తు కళేబరంబు సులోచనకుఁ దెచ్చి యిచ్చె. దాని నామె మీఁద నుంచుకొని రాముని వీడ్కొని కదిలి,

త్రో: కాంచనాంగి లంకాపురికిని వేగంబున నపు డరుదెంచి యుంచఁ దగినతావున బతిదేహము నుంచి భటులఁ గాపుంచి॥ రా॥

ఉ. మామను జేరి మొక్కి- రణమధ్యముఁ జేరఁగ వేగఁ బోయి శ్రీ
రాముని నాశ్రయించి సుకరంబుగ భర్తృకళేబరంబు దా
ధీమతిఁ దెచ్చుకొన్న కథ తెల్లముగా వివరించి నేఁడు నే
నామగ డేగుత్రోవను జనన్ దయనాకు ననుజ్ఞ యిమ్మనన్.

వ. రావణుండు మిగులఁ జింతాక్రాంతుండై కోడలి ధైర్య స
ణంబులకు నద్భుతంబంది కొండొకకాలంబునకు నిట్లనియె:

క. భామిని నీ వెఱుఁగనిపని
యేమున్నది! దుఃఖవార్ధి నీఁగను నాకున్
ఏమియును దోఁప దాయెను
నీమదిలో దోఁచునట్లు నెఱపుము సాధ్వి!

వ. అనిన, నతనివీడ్కొని స్వగృహంబున కరిగి చింతాక్రాంతయై
తన తనయులం గుఱిచ్చి లేవ నెత్తి శిరంబు మూర్కొని యిట్ల
చున్నది:

పీలురాగము: అటతాళము.

నాముద్దుసుతులారా! నాయన్నలారా! భామిని నా
బుట్టితి రౌర॥ నా॥ మీముద్దు జూడ నే నోముగ నైతి! నేనువిధిక
మెఱుఁగకపోతి॥ నా॥ మహిమీఁద నుండ ధర్మముగాదు; నేను స
గమనముచేతు క్షణమాత్రమునను॥ నా॥ ఇందుండఁ దగదీర లిప్పు
డెందు! ముందుగఁ బాతాళమునకుఁ జనుండు॥ నా॥ వాసి మోతుకుగు
వాసునిదయను శేషునియింటను జేరిన సుఖము॥ నా॥

వ. ఇట్లు కుమారులను శేషునియింటికిఁ బంపి సులోచన యి
విషయములయందు విరక్తిఁ జెంది,

ఉ. తానును భర్తదేహ సహితంబుగ స్నాన మొనర్చి దివ్య భూ
షానికరంబుఁ దాల్చి నిజసంసృతి బంధమెడల్చి పుష్పవై
మానికరత్నమంచకుఁ దన మన్మథునుంచి వధూవరాళికిం
దానములిచ్చి యాజని యుదగ్దిశయందున నిల్పియంతటన్.

తో: చితిపైఁ బ్రాణేశ్వరుఁ జేర్పించియుఁ జిఱునగవొలయఁగఁ
జేరి। పతితో సహగమనం బొనర్చి నచ్యుతపదంబు నెదఁగోరి॥ రామ॥

వ. అంత దానవు లనలంబు రవులు కొలిపి యుద్ధకుఁ జనిరి.
తదనంతరంబ—

తో: సతియుం బతియున్ సంతోషముతో సౌర విమానము
నెక్కి। యతులితముగ సద్గతికిఁ జేరి సౌఖ్యంబుగ నుండిరి చొక్కి॥ రామ॥

మూలబలయుద్ధము.

ద్విపద: అప్పుడు రావణుం డధికరోషమునఁ
గుప్పలై నిప్పుకల్ గురియ నేత్రముల
మూలబలంబుల మొనఁగట్టి యుఱికి
యాలంబునకు నేగి యగచరాధముల
రాములక్ష్మణులను రయమునఁ జంపి
మీమీ ప్రతాపముల్ మేవడిఁజూపి
వేగంబ రండిక వెడలిపొం డనిన
త్యాగశీలత దెచ్చి దానవభటులు
పరిఘనకేళికిఁ బ్రాభవం బొప్ప నుఱికి
రథములు తురగవారణములు భటులు
లెక్కకుమీఱి బల్మిని కేక లిడుచు
దిక్కులు పగుల విద్విషకోటి నొగుల
సింహనాదంబులు సేయుచు వెడలి
రంహాసంరంభులై రణమునఁ జొచ్చి,—

క. కేకల గొట్టుచుఁ గోతుల
మూఁకలు నాకట్టి మట్టి మొనసిపగతురన్
లోకంబులుఁ గంపింపఁగఁ
జీకాకుగ నంపవానచే ముంచి రొగిన్.

తో: అప్పుడు వానరు లధికాగ్రహమున నద్రులు మోడ్కుఁ
గొనుచు। గుప్పలుగా ధరఁగూలునట్లుగా గ్రుమ్మిరిఁటి యసురులగనుచు

వ. ఇట్లిరువాఁగువారును ఘోరమంబుచే పెల్లురేఁగి విజయకపోర
చుండిరి. అప్పుడు వానరబలంబులు రాక్షసబలంబుల లక్ష్యపెట్టక,

తో: కరులను డోలిన గరులచేతనే గరుల మోది చంపుచును
తురగంబులపైఁ దోల వానిచేఁ దురగంబుల మోదుచును॥ రామ
పటుతర రథములు బఱప వానిచేఁ బటురథములు గూల్చుచును
భటులుగదిసినను భటులచేతనే భటుల మోది చంపుచును॥ రామ
కాలఁ గొందఱిని, గేలఁ గొందఱిని, వాలంబుల గొందఱిని గూలిచి
పొదవిరి కో యని దనుజాలు గోత లిడఁగ సత్తులు॥ రా॥

వ. ఇట్టి భయంకరరణంబునఁ బెక్కండ్రు రక్కసులు నోర్చి వాన
రులు పేర్చి యార్చుచుండిన నారభసంబు గని సహింపక,

రగడ. మూలబలము లడరి కోఁతులమూఁకపయినఁ బడిరి
వికృతగాత్రులును, వికృతనేత్రులును,
వికృతహాసులును, వికృతనాసులును,
వికృతవక్త్రులును, వికృతకర్ణులును,
వికృతపాదులును వికృతనాదులును,
వికృతపుఁగరులును వికృతాధరులును,
॥మూ॥ కరపత్రంబులు, క్రకచముసలములు,
గరవాలంబులు, గదలు చక్రములు,
పరిఘలు శూలలు, ప్రాస పట్టిసలు,

పరశు-ముద్గరలు, బటుతోమరములు,
మొదలగు నాయుధములు గడు బూనుచు,
పదరక బెదరక నని వెనుదీయక,
మూ॥ కడువడి జగములు గడగడ వడకగ,
సుడివడి జలజలఁ జుక్కలు రాలఁగ,
జలనిధు లింకగఁ గులగిరు లదరఁగ,
గలవరమున దిగ్గజములు బెదరఁగ,
బలువడి శేషుఁడు ఫణములు ముడువఁగ,
బలుమఱు గ్రహములుఁ బథములు దప్పగఁ,
మూలబలము లడరి కోఁతుల మూకపయిఁ బడిరి.

వ. ఇట్లు గ్రమ్ముకొని నిలుపోవనీక వానరులఁ జెల్లాచెదరు చేసిన వారిదాడికి భయభ్రాంతులై వానరులుఁ దరులు గిరులుఁ గ్రిందవైచి తమలోఁ దా మి ట్లనుకొనిరి:

కీర్తన, చాపుతాళము: (సీతారామ) వలె.

రాముఁడేలా! యినజుఁడేలా! యుద్ధమేల! జాలును! ఆలమును మాని పోవు టదియె పోలును॥ రాము॥ కడుపు, నిండఁగాయపండ్లాకులు గొండవనముల దండిగ దినుచుండక దఱిలి రా నేల॥ రాము॥ పెంకెరాక్షసుల నీక్షణమె శిక్షసేయగ మోక్షగుండాధ్యక్షు డిది యేమో కనడాయెగా॥ రాము॥

వ. ఇప్పుడు వీరిచేత జావ నేల నూపిరి యుండిన నుప్పమ్మకొని బ్రదుకుదుము రం డని, సేతువుమీఁదుగాఁ బోవు కపుల నడ్డగించి నీల - హనుమంతాంగదులు మరలించిన వచ్చి; భయభ్రాంతచిత్తులై రాముని మఱుంగునకుఁ జనిరి. దయారసంబునఁ గని రాముండు,

తో: దానవు లడరఁగ వానరు లలరఁగ ధనువు గుణధ్వనిఁ జేసి। భానుదీప్తశరవర్షం బసురులపయిఁ గురిపించెను డాసి॥ రా॥ దనుజులు

పోవఁగదారి గాన కనురణములోన దిరుగుచును। వెనుకొని రాముఁడు విశిఖంబులు పడి వ్రేయ దాఁకి కూలుచును॥ రామ॥

వ. ఉండుట గని రాముండు మఱియు,

క. చరణంబులు వదనంబులు
గరములు శిరములును వ్రేళ్ళు గాత్రంబులు న
త్తురు లురులఁగఁ దెగనేసిన
ధరఁ ద్రెల్లిరి పెక్కుమంది దానవవీరుల్.

వ. అంత మిగిలిన రక్కసులు భయభ్రాంతులయి.

తో. అదిగో రాముం డదిగో వ్రేసెను! యిదిగో రాముఁడు వ్రేసె। నదిగో వ్రేసెను నిదిగో వ్రేసెను! యదెపాసెను నిదె డాసె॥ రా॥

వ. అని తిరిగి తిరిగి చూచుచుఁ బాఱుచుండఁగా రాముండలుక రెట్టింప,

తో: నెమ్మిఁ దొడిగి సమ్మోహనాస్త్రమును నేర్పుమెఱయ వడి విడువఁగను। దమ్మిఁ దా మెఱుఁగక దనుజులు భ్రమపడి తబ్బిబ్బుగఁ దిరుగఁగను॥రా॥ ఒక్క రాముఁడే పెక్కురాములయి యెక్కడఁ జూచినఁ దోఁచె; । అక్కజముగఁ గన, సంతొరామమయంబై వైరుల నేచె॥ రామ॥

వ. ఇట్లాజిమధ్యంబున ననంతరూపులుగా దోఁచి రాముండు గసిమసంగిన నెక్కడివా రక్కడనే సొలసిరి. చావఁగాఁ జిక్కినవారు తప్పించుకొని లంకలోని కరిగిరి.

క. పదివేలుగరులు, హయము లిరు
పదివేలును, భటులు నొక్కపద్మంబు, రథముల్
బదిపసులు గూలెనేనియుఁ
బదపడి యొకయట్ట లేచి పరువడి నాడున్.

ఉ. అట్టులు నూటుకోట్లుగసియాడిన మస్తక మొండు నార్చుచున్
దట్టనలేచుఁ గోటి యవి తప్పక లేచిన రామువింటికిన్
గట్టినగంట మ్రోగ్రఁ బదునాలుగుగంటలు నర్ధయామమున్
గట్టిగ మ్రోగె నార దశకంఠుని మూలబలంబు గూలఁగన్.

వ. ఇట్లు కోదండ దీక్షాగురుండగు రాముండు దేవతల కభేద్యంబయిన రావణుమూలబలంబుల భేదించి సుగ్రీవ- విభీషణుల దిక్కుఁజూచి యిట్లనియె:

కీర్తన: ఆదితాళము-(కనలి) వలె.

ఇలలోఁ గలబాణముల కిది మేటిగా అలగాధినందనుఁడు చెలిమి నా కిచ్చినాడు; బలమైన కలహానునఁ బఱప మే లానుగా॥ యిల॥
రిపులను బ్రేయ, నుపశాంతి జేయఁ; ద్రిపురారి నేను దక్కఁ దెలియ రన్యులు నిక్క; మిపుఁ డెంత నిపుణత్వ మిది జూపెఁ గంటిరే॥ యిల॥
సమ్మోహన మను శర మిది యౌను; అమ్మౌక్షగుండపతి నైన నా యనుమతి సమ్మోహితులఁ జేసె నిమ్మూలబలమును॥ యిల॥

వ. అనిన, వారు సంతోషించి శ్రీరాముని గీర్తించిరి. అపుడు విభీషణుండు——

తో: దేవతలను ద్రోలిదేవతలను భేదింపలేని సైన్యమును।
దేవదేవ సాధించితి! ఇక దెగు రావణుండు రణమునను॥ రా॥

వ. అని పొగడుచుండె. అనంతరము మూలబలంబు డుల్లిన వార్త విని రావణుండు,——

క. కోపాగ్నిజ్వాలలుగడు
దీపింపఁగ, గొలువు సెదర, దీక్ష బలంబుం
జూపుచు యుద్ధోన్మత్త వి
రూపాక్షాదులకు ననియె రోషముతోడన్:

బేహాగ్ : ఆదితాళము-(పోనియ్య) వలె.

పోదము పోదమురం డిక మనము బోదము॥ పొందమునఁ గపి నృపుల ముట్టడించి చంపఁగను। బోదము॥ అక్షయరణదక్షుల యూపాక్ష

శోణితాక్ష మకరాక్ష దవ ధూమ్రాక్షముఖ రాక్షస యోధుల బట్టి శిక్ష జేసి వెలయుచున్న మోతుగుండ నిలయు పంయుకి॥ బోదము॥

రావణుని రెండవసారి యుద్ధము.

వ. అని వారిని గూడుకొని రథారూఢుండై యుత్తర ద్వారంబునం జని, యుద్ధభూమికిం జేరినపిమ్మట ముంగు విరూపాక్ష యుద్ధోన్మత్త సుపార్శ్వులు బహురాక్షసానీకంబులతో నార్భటించుచు వానరానీకంబులపయికిం దొడరి, —

తో: పరిఘ ఖడ్గ గద పరశు కుంత తోమర ముసలాదుల చేత। నతిమతిమోదుచు నార్భటించుచు వానరు లతికోపము చేత॥ రా॥ క్షితిజాతంబులు క్షితిధరంబులును శిరముల పైకొని తెచ్చి। ధృతితో వైచుచు దేవారుల బాధింపం దొడంగి రటు హెచ్చి॥ రాము॥

వ. ఇట్లు క్షణమాత్రంబున సుగ్రీవాది వానర యోధులు విరూపాక్షాద్యసుర యోధులం బిలుకుమార్చిన, నది గని రావణుండు కోపోద్దీపితుండయి సారథికి నిట్లనియె:

కీర్తన : ఆదితాళము—(మాతాహ) వలె.

రామలక్ష్మణులపయికి రథమును బోనిమ్ము నేను! భీమశరము వెడద గ్రుచ్చెద! సారథి; వినర బిలుకుమార్చి మరలి వచ్చెద॥ రా॥ వారుగాలినంత మీద వానరులు చెట్టపాట్లై పారిపోదు రింక దప్పదు। సారథీ; వినర! వీరితిప్పు లిపుడె చెప్పెదు॥ రా॥ రాక్షసాధ్యక్షుల నెల్ల శిక్ష జేసి యుప్పొంగెను! మోతుగుండేశుల నుట్టును! సారథి, వినరా! యీ క్షితిని బడగొట్టుదు॥ రా॥

వ. అని పలికి తేరుం బరపించి గుణధ్వని జేసి యెనపయి నెదిరించిన కపిపుంగవులం బరికించి,

తో: అవలీలగ సాయకవృష్టిని ఆప్లవగనల్లభుల ముంచి। దివిభువి యదరగ దినకరకులు పైం దేరు వేగం బరపించి॥ రా॥

వ. రావణుండుం దనయుద్ధదండంబు జూపుచుఁ గోదండపాణితో భండనం బొనర్ప నెదిరిన యడ్డంబుదాటి లక్ష్మణుండు—

క. కొన్ని శరంబులు వైచిన
నన్నియుఁ దనబాణనిహతి నడరించియుఁ దాఁ
గొన్ని శరంబుల నాతనిఁ
బన్నుగఁ జిక్కంగఁజేసి పఙ్క్తిగళుండున్.

వ. రామునిపైకి నెదిరిన రావణుండును నెదిరించి,

తో: రామలక్ష్మణులు రయమున నుభయులు రణరంగం బునదగిలి। భీమబలంబులఁ బెనఁగ జొచ్చి రుద్దామప్రజ్ఞలను మిగిలి॥ కరలాఘవమున శరలాఘవమున సరిసమానముగఁ బెనగ। సురలెల్లను నంబరమున నిలిచియుఁ జూచుచుండి రది సరగ॥ రా॥

కీర్తన: అటతాళము.(మేలైన) వలె.

రౌద్రబాణంబును రావణుఁడేయగ రయమున బైకిరాఁగ, రౌద్ర బాణముచేత రాముఁడు దానిఁ బరాస్తం బొనర్చె వేగ॥ రా॥ ఘనతమిస్ర బాణమున దశకంఠుఁడు గడుఁజీకటులు సేయగ గనుఁగొని రాముఁడు, గరముగ్రమగు బాణగణములచేఁ బాపెగా॥ రా॥ అక్షయబలుఁడగు నసురవల్లభుఁడు నహిశరముఁ బ్రేయగా, మోక్షగుండేను దొప్పుగఁ బెక్కుశరముల దీక్షతోఁ ద్రుంచెఁదగ॥ రా॥

తో: అసురసాయక మసురుడు ప్రేయుగ నదియు నుష్ట్ర శార్దూల। కేసరి కిటి కరి గృధ్రోరగసముభాసురముఖముల జాల॥ రా॥

వ. బహుసాయకంబులంబు కవిసిన రాముం డలుకరెట్టింపఁ దన విలువిద్యాప్రౌఢిమచేఁ బటాపంచలు చేసి,

తో: దహనాస్త్రము భూధవుఁ డేయ, రవి గ్రహతటిదుల్కల భాతి బహుబాణములంబు పయికిరాగ, వే భంజించె సురారాతి॥ రా॥

తో: మయదత్తంబగు మాయాశరమును మతిమయు రావణుఁడు బఱపు,। రయమున గాంధర్వం బను శరమున రాముఁడు దానిని జెఱుప॥ రా॥

వ. ఇట్లలతివోక యిరువురుఁ బోరు నవసరంబున లక్ష్మణుం డిట్లఁ జొచ్చి.

తో: ఏడమ్ముల దను జేశుని పడగయు విల్లును సారథి నడచి
పాడిగల్గుశర పంచక మాతని వక్షము నొవ్వఁగ విడిచి॥ రా॥

వ. సింహానాదంబు జేసిన నంతలో విభీషణుండు——

తో: తురగంబుల దుత్తునియలు సేసిన, విరథుండైన రావణుఁడు॥
ధరణికి దుమికియుఁ దగశక్తిని గొని తమ్మునిపై చదురాగ్రహుఁడు॥ రా॥

గీ. నడుమ దాని లక్ష్మణస్వామి మూడమ్ము
లేసి తుంచెదాన వేశుఁ డంత
మయునిచేతఁ గొన్న మహితశక్తి విభీష
ణాఖ్యుమీఁదవైన నడగుటయును.

తో: రాము నితమ్ముఁడు రావణుతమ్ముని గయమును వెనుకకుఁ
దోసి। తా ముందఱ బంతమున నిలువ, నగి దశకంఠుడనె డాసి॥ రా॥

కీర్తన: అటతాళము. (భాశాబం) వరె.

ఓర్చియుండు మిక వచ్చెను శక్తి॥ యో॥ కార్చిచ్చువలె మంట
గ్రక్కుచు వచ్చెను॥ యో॥ విభీషణుని నీవు వెనుక నుంచు కొంటి॥ నో॥
మయునిచే గొన్నట్టి మహాసియశక్తిది॥ యో॥ ఉరగేంద్రనిభమైన
యుగ్రంపుశక్తిది॥ యో॥ మోటుగుండేశుఁడు ముదమున మెచ్చెను॥ నో॥

లక్ష్మణుని మూర్ఛ.

తో: ఘనముగ నది చిటుగంటలచప్పుడు గణగణ యని మొఱ
యగను। వనధులు గలఁగఁగ వడిగఁ గులాద్రులు వడఁకగ దిశలార్వ
గను॥। రా॥ పిడుగులు రాలఁగఁ బుడమి జలింపగ నుడు పంక్తులు జెదర
గనుఁ గడువడిఁ జని లక్ష్మణునివక్షమున గాడిన ధరపంయిఁబడెను॥ రాము॥

వ. కాలావసానసమయంబునఁ బెంపుదక్కిన కులమహామేరు
వుచందంబున రావణప్రయుక్తశక్తిచే లక్ష్మణుం డిలఁ బడియున్నఁ
గాంచి, శోకవ్యాకులితచిత్తుండయ్యెను,

క. సౌమిత్రియురము గాఁడియు
భూమికి డిగియున్న శక్తిఁ బుచ్చఁగఁగపులుఁ
దా మోపరైరి యొకరును;
రాముఁడును బెఱికెఁ గడఁక బరాక్రమ మొదవన్.

వ. ఇట్లు పెఱికివైచి సుగ్రీవ హనుమంతాది కపులను గాంచి రాముం డిట్లనియె:

కాపి: అటతాళము.

ఈదశకంఠుని నే గనుటకై గాదె జనించుట, కష్టము లొందుట, మేదినిపుత్రి వియోగము నైచుట, గాదిలితమ్మునిఁగడకుగో ల్పోవుట॥ ఈ॥ చాలపరాక్రమశాలిని వాలిని గూలిచి యాకపికోట్లను గూడుట, యాలవణాంబుధి నటువలె గట్టుట, పోలగ మోక్షగుండ పురపతి నగు నాకు॥ ఈద॥

తో: శౌర్యముఁ జూపెడు సమయముగా దిది కార్యముజెడ వగ చు మను। ధైర్యము దూలెడు తఱిగా దిక నా తమ్ముని గాపాడుచును॥ రా॥

వ. మీరేనుఱక యుండు డింకఁ దెలిపెద.

కీర్తన: త్రిశజాతి. (వనమును)వలె.

ప్రతిన దప్పను వినుడు ప్రతిలేదు కపులార నేఁడు॥ ప్రతిన॥ క్షితి బజ్జ కనుబ్రిసుకుతోఁ జో సీను నేడు॥ ప్రతి॥ సురవైరి పోక నిల్చి బరిదెగి పోటనజాలఁ॥ సుర॥ యురుపురి కెంపు నెఱుఁగుదురు చూడఁగల వారు॥ ప్రతి॥ ధరణి దూలిన విడువఁ దగ వార్ధిఁజొచ్చిన విడువ ॥ధర॥ సురలచాటునఁ జొఱఁబోఱ దాగిన విడువ ॥ప్రతిన॥ తరణివంశజుఁడ నేని, దశరథతనయుఁడ నేని, నరమోక్షగుండ వాసుఁడ నైతినేని ॥ప్రతిన॥

వ. అని ప్రతిజ్ఞగాఁ బలికి కెనులఁ గెంపు లొలుక ధనుష్టంకారంబుఁ జేసి రావణాదిక్కున కభిముఖుండై తండోపతండంబులుగాఁ గాండంబులు పఱపి

క. ప్రతిపాయకంబు లేయుచు
నతులితగతిఁ గొంతవడకు నసురేశ్వరుఁ డు
ద్ధతి బోటి రామబాణ
క్షతుఁడయి సమరంబుమాని చయ్యన బాసెన్.

వ. సింగంబును గని మాతంగంబు పరుఁగు పాటుభంగి రాముని చే భంగపడి యసురపుంగవుండు సంగరరంగంబుమాని ప్లవంగవిభులుం దలుమ లంకఁ జొచ్చి యంతఃపురికిఁ జేరి మందోదరితో నిట్లనియె:

హిం. తోడి: అటతాళము.

రాముని విక్రమము, రమణిరో నిర్వక్రము! ఏమి జెప్పుదు భామి నీ! యెటుల గెలుతును గామినీ! ॥రాముని॥ నామదిని భావించిన రామ రూపమే తోచును! లేమరో యెం దున్నది రామమయముగ నున్నది॥ రా॥ మోతుగుండేశ్వరుని ముట్టడింపఁగఁ జాలను! త్ర్యక్షుని సేవింతును! దప్పక జయ మొందును ॥రాముని॥

వ. అని పలికిన తత్క్షణంబున,

క. మానుగ సాత్త్వికవృత్తిని
బూనిశివాలయముఁ జేరి పూజించి మదిన్
ధ్యానముఁ జేయుచునుండిన
దానవపతిజేరి పలికెఁ దన్సతి నెగుబన్.

తో: ఇదివఱ కందఱ నెదిరి జయించిచితి వెవ లేరెన్వరు నీకు; దుద కిటు మగటిమి దూలి పలుకు టేటి తోచిన యూరను యున బోకు ॥రామ॥

కల్యాణి ఆదితాళము.

నీకింత భయమునే లేటికి నీకు పంతము విడి భయపడువాఁడవు? పరకాంత నపుడు దేనేటికి? తేనేటికి? తే నేటికి? ॥నీ కింత॥ తాతయు దమ్ములు దల్లియు నేనును నీతిదెలుప వినకూడదావిఁన ॥నీ కిం॥ పుత్రులు మిత్రులు బొలిసినపిమ్మట శత్రులకును లొంగవచ్చునా ॥లొం॥ ఈరీతి

శూరుఁడ వేని మోహకుండేశుని నెదురుము చాలును ॥అంతెచాలు॥సీ॥

వ. అని తూలనాడిన సిగ్గునఁ దలలు వంచుకొని కొంతవడికి భార్యదిక్కుఁ జూచి నిట్టూర్పుఁ బుచ్చుచు నిటు లనుచున్నాఁడు:

శ్లో: అలివేణిరో! నీ వన్నది నిజమే! యయిన రామునకు వెఱవ! జెలగి హోమమును జేసి పోయి నేఁ గెలిచెదఁ బొ మ్మికఁ తెఱవ॥ రాను॥——

వ. అని యిట్లు ధైర్యంబుగఁ బలికి మండోదరిని బంపి తానును హోమంబుఁ జాలించి గృహంబున కరిగి శయనించె- ని క్కడ రాముండును,

క. నెత్తుటఁ దోఁగినతనువున
నొత్తిగిలంబడిన తమ్ము నురువడి గని తా
జిత్తంబు గరఁగి కన్నుల
నత్తఱి బాష్పములు దొరగ హా యని యేడ్చెన్.

ఫీల్ రాగము: అట తాళము.

అయ్యో నాతమ్ముఁడ! యయ్యో! లక్ష్మణ! చయ్యన నను బాసి చనినావదివికి ॥న॥ అడవుల మాతోడ నిడుములు గుడిచి కడకు దైత్యునిచేతఁ బడితివి యిచట ॥న॥ కావలె నన్నరాఁ గల దట్టిభార్య నీవంటితమ్ముని నే నెందుఁ దెత్తు నయ్యో ॥అ॥ పలుమాఱు నే నింత పలవించి పిలువ నెలుగెత్తి యో యన వేమిరా యనుజా! ॥అ॥ ఎల మిని మోహకుండేశుఁడె నినుచుఁ బలుకుచు సేవలు సలుపుదు నాకు ॥నయ్యో॥

తేవారము. నాకు యుద్ధం బి కేల! నాకు రాజ్యం బి కేల!
నాకు జయ మింక నేల! నాకు నీసీత యేల!
నాకు నీసౌఖ్యమేల! నాకు బ్రాణంబు లేల!
నాకు నీతోడిదైవంలోక మే యగును జాల.

తో: నాతోఁ గూడి వనంబులకును దిన్నగ వచ్చితి వీ వపుడు। నీతోఁ గూడా నేను దినంబున కేతెంచెద మఱి యిపుడు॥రా॥ ఇంతె కాని ని న్నెడ బాసియు నే నెంతయు నుండఁగఁ జాల । బంతంబున నిఁకఁ బ్రత్యర్థులపైఁ బడి చంపుట నా కేల॥ రా॥

వ. అని యనేకవిధంబుల సౌమిత్రిసుగుణంబులు దలఁచుకొని శోకించుచున్న రామచంద్రునిఁ జేరఁబోయి సుషేణుండు ధైర్యవచనంబు లాడుచు నిట్లనియె:

కల్యాణి : రూపకము.

శోక మేలనయ్యా ! వినుమ, నీకు మేలుగాదు మాను; ప్రాకటముగ నీతనికిఁ బ్రాణభయము లే దికను॥శోక॥ మేనునఁ బ్రాణముఁ బాసిన వాననమున గళ లున్నె! మానుగ నిందీవరములమాడ్కి గనులు శెన్నొందు నె॥ శోక॥ అందము లై యరచేతుల గందామరలటు లున్నె! తొందరేల! మోక్షగుండమందిర నీడెందంబున॥ శోక॥

వ. అని పలికి రాముని శోకం బాపి హనుమంతునిఁ జూచి సుషేణుం డిట్లనియె:

క. మును జాంబవంతు ముఖమున
వినియుంటివి మూలికలను వివరింపంగా,
హనుమంత, ద్రోణగిరి ద
క్షిణపుశిఖరంబునందుఁ గెలితెదురు సులభ.

వ. అందు విశల్యకరణి, సౌవర్ణ్యకరణి, సంధానకరణి, సంజీవకరణి, యను నాలుగౌషధలతలు గలవు. వానిని వెదకి తీసికొని వత్తు వేని ఈలక్ష్మణుని ప్రాణంబులు మరలింపవచ్చును, లేకున్న నొండు నదుపాయంబు లేదు,

కేదారగౌళ: చాపుతాళము. (కోరియుం) వలె.

పోయి రమ్మిక హనుమంతి॥ పోయి॥ వాయునందన లేవవోయి వేగమునఁ బోయి వోయి ముందులుగొనిరా వోయి తేవోయీ యీ

పోయీ కాపోయీ॥ పో॥ మించి దోర్దండాదిని శోధించి గంధర్వుల జయించి, రాక్షసులను దుర్గించి సాధించి, లక్షించి, కుప్పించి॥ పో॥ చండకిరణుఁడు పొడువకుండ రావణు మోక్షగుండరఘుపతి గనుచుండ ప్రొద్దుండ నేదండ నిలకుండ॥ పో॥

వ. ఇక్కడికి నాలుగులక్షల యిరువదివేల యెన్నూట పదియోజనంబులదూర మున్నది. ప్రొద్దువొడిచిన నౌషధములుఁ బనిసేయఁ జాలవు. క్షీరాబ్ధిని దాఁటి జవంబునఁ జేరు మనిన, హనుమంతుం డొడఁబడియె. అప్పుడు రాముండు—

క. ఈతమ్మునిఁ బ్రతికించియు
భూతలమున నీవు కీర్తిఁ బొందుము వత్సా!
సీతకుఁ గూడఁగ నలువురు
నాతమ్ము లటంచు వాయునందన తలఁతుఁన్.

వ. అనిన, విజృంభించి మహానందంబున నాంజనేయుండు డిట్లను చున్నాఁడు:

శంకరాభరణము: ఏకతాళము. (అమ్మయ్య) వలె.

నావంటిబంటుండ, నీ వేల వెరగంద! వేవేగ మందులు వెతకి నే దెచ్చెద॥ నా॥ ఆయేడుదీవుల కావల నుండిన, నాయద్రి నేగెద నంతలోనె దెత్తు॥ నా॥ ఆమిత్రి నదలించి యవనిపై బొలియించి సౌమిత్రి ప్రాణపంచకము మరలింతు॥ నా॥ ఈలోకమునగాదు యేలోకమున నున్న నాలక్ష్మణుని దెచ్చి యర్పింపనా నీకు!॥ నా॥ మోక్షగుండేశ్వర, మ్రొక్కెద దీవించి యాజ్ఞ మే పంపు మేతెంతుఁ దడయక॥ నా॥

వ. అని మ్రొక్కి దీవనలంది సుగ్రీ వాంగద జాంబవంత విభీషణుల వీడ్కొని పర్వతాగ్రంబు నెక్కి లంకాపురగోపురంబుఁ గూలు నట్లుఁ గుప్పించి యెగసి వియన్మార్గంబున నదీనద పర్వతారణ్య పురంబులఁ బరికించుచుఁ బోవుచుండె. ఇక్కడ—

క. వేఁగులవారలు తెలుపఁగ
వేగంబున రావణుండు విని విహ్వలుఁడై
భోగీంద్రుపగిదిఁ గసలుచు
నేగెను నా కాలనేమి యింటికి వేగన్.

వ. ఇట్లు వచ్చినరావణుని సత్కరించి కాలనేమి యిట్లనుచున్నాఁడు.

తో: యేమిపనికి నాయింటికి వచ్చితివి నిశివేళననఁగా। నే మఱు తెలిపెద విను మొకపని, కాలనేమి, సేయవలయునుగా॥ రామ॥

క. అదియేమి యన్న, నుడివెద
ముదమున నచ్ఛక్తి మూర్ఛ మునిగినయనుజుఁ
బ్రతికించుకొనుట కనువౌ
సహాయం బెంచి రామచంద్రుం డాత్రన్—

క. సంజీవకరణి కొఱకై
యంజనిపుత్రకునిఁ బంప నతఁ డేఁగె నడిన్
భంజింపుము నీవడ్డము
గాఁ జని యటు చేయఁ జేసగాకుండినచోన్.

వ. మాయోపాయంబుచేత వాని ప్రయాణంబు సాగకుండ నయినఁ జేయుము. ద్రోణగిరి సమీపంబున నొక్క సరోవరమున్నది. దానియం దొక్క మకరియున్నది.

తో: అది దేవాదులనైనను మ్రింగును సగపఱుఁడనఁగాఁ నెంత! । వదలక యచటికి, వాయుజుఁ డేగుపగిది చేయు మిది వింత॥ రా॥

వ. వేగంబునఁబొమ్మన, విని కాలనేమి యిట్లనుచున్నాఁడు:

శంకరాభరణము : ఆదితాళము — (మేలైన)గతి.

మాయామృగాకృతి మారీచుఁ డేగియు మాయమైపోఁడె మును గోయని మూర్చునుఁ! కుంభకర్ణాదులు కూలరె చూడు మును! లంక

సీతమ్మఁ జేలగ గట్టి సీతమ్మనింక రామునకు నిడి। శంకరుఁగూర్చి నిశ్చయముగ దపమును సలుపు మేలు గలిగెడి! అదికానిచోఁ బోయి యలమోక్షగుండేశు నెదిరించి వడిఁ బోరుము కదనరంగమునందు ! గడతేరి వైకుంఠ పదమునకును జేరుము॥ మా॥

వ. అంతేకాని యీ మాయలవల్లఁ బ్రయోజనం బేమనఁ, గోపించి దైత్యేశ్వరుఁడు చంద్రహాసంబునఁ గాలనేమి తల తెగ నేయఁ బోయిన, నది యెఱింగి,

తో: ఇదిగో పోయెద నేటికిఁ గనలెద, వింటికి జను మని పలికి। తుది యిది యనుకొని తూణఁంబున వాతూలసుతునిపై నలిగి॥ రా॥

వ కపటముని వేషంబున ననేకశిష్యగణసహితుండయి మనోవేగంబున ద్రోణాద్రిసమీపమందున్న దివ్యవృక్షసహితంబయిన యొక్క-వనంబుఁ జేరి యాశ్రమం బేర్పఱుచుకొని,

తో: మునివలెఁ గన్నులు మూయుచు గొణుగుచు బూసలు ద్రిప్పుచునుండ, । ననిలజుఁ డంబరమున బోవుచు నది గని యాశ్చర్యము నిండ॥ రా॥

స్రగ్విణి.

ముందు ద్రోణాద్రికిన్ బోవునా డీవనం
బిందులే దింతలో నెట్టులన్ వచ్చెనో!
దారి నే దప్పితిన్! తందరన్ వచ్చుచోనిన్!
వింధుగా నీమునిన్ వేఁడి యోజించెదన్!

వ. అని యెంచి తత్క్షణంబునఁ గ్రిందికిఁ జనుదెంచి మునికి నమస్కరించి యిట్లనుచున్నాఁడు:

తో: రాముని కార్యార్థంబుగ జనియెద; నే మారుతతనయుఁడను;। ఓమునివర నాకొదవెను దాహము ! ఉదకము జూపుము తగను॥ రా॥

వ. అనిన, నక్కపట మునీంద్రుం డిట్లనియె:

కం. మా వనమునఁగల ఫలములు
నీవలసినవి యారగింపు; నీర్వట్టపఁగన్
ద్రావు కమండలు జలములు;
పావని, నీయుద్యమం బవశ్యము సాగున్.

వ. మా కాగతానాగతములు దెలియును; చెప్పెద వినుము.

కీర్తన : అటతాళము - (శంకరశం)కలె.

వేమఱు దెలిపెద వినవోయీ! నామాటలు గ్రహియింపుమనోయీ! రాముని భామిని రావణాసురుఁడు సేమంబుగఁ గొని యేగెను లంకకు॥ వే॥ అది గని రాముం- డలిగి కపులతోఁ గదలి వచ్చి లంకకుఁ జేరిఁ పోరలుచు రావణు పుత్రమిత్రులను జదిపిన, నాదశవదనుఁడు గినుకను॥ వే॥ మోక్షపురవరాధ్యక్షుని యనుజుని దీక్షమీఱ శక్తినివైచి, యీక్షితి గూల్చిన, నిపుడు ద్రోణగిరి కట్టయోషధులకై వచ్చితి విటు॥ వేమ॥

క. రాముఁడు లోకహితార్థము
గా మహి జన్మించినాఁడు గాన, సహాయం
బేమును జేయుట ధర్మ్మ;
బోమారుతి! మంత్రతతుల నుపదేశింతున్.

వ. అమ్మహామంత్రపునశ్చరణంబున సమస్తకార్యసిద్ధులౌదవు. ఇదియునుంగాక——

తో॥ సంజీవనిముఖసకలౌషధములు సమృద్ధి మానసమందు; నాంజనేయ, సేనకుఁడు వోడిచిన నవి తెచ్చిచ్చెద వినుము॥ రామ॥

వ. నామంత్రసామర్థ్యంబునఁ గనుఱెప్పవేయునంతలో లంకకుఁ జేరఁగలవు. లక్ష్మణునకు బాధలేకుండు ననిన, హనుమంతుం డిట్లనియె.

తో॥ అక్కడ లక్ష్మణు డట్టులుండ నా కిక్కడఁ దడయుట తగదు ;। అక్కఱలేదు ఫలాదులు ; జలమును, జిక్కిన దారియు జనుదు॥ రా॥

వ. మీ కమండలోదకమ్ములు నాదాహంబు దీఱునన్ని లేవు. కొలనుగాని, నదిగాని యుండినఁ దెలుపుఁడు. త్రావి పోయెద. అనినఁ గాలనేమి—

తో: ఉన్నది చేరువ నొకకొల; నచటికి జన్న నుదకములు గలవు;
పన్నుగ శిష్యులఁ బంపెద వెంబడి బకుము చూపెదరు నెలవు॥రా॥

వ. ఇట్లు పలికి తన శిష్యులఁగూడ నిచ్చి పంపిన, హనుమంతుండు జని, కలహంస కారండవ చక్రవాక బక పక్షితతులచే నొప్పి కమలకహ్లారసహితంబయి మీన మకర కర్కట జలూక గ్రాహసమన్వితంబయి యలరారు సరోవరంబు మనోహరంబుగాఁ గనుపట్టె. అందు దిగి యుదకంబులు గ్రోలుచుండ, నప్పుడు—

తో: ఒక్కమకరి తనయుగ్రపుకోరల నొడిసి కాలు నమలగను।
జక్కగ రౌద్రరసం బొలుకగ దిగఁద్రొక్కె పండ్లు తెమలగను॥ రా॥

వ. ఇట్లు పండ్లూడఁ దన్నిన, బోక యది మహారోషంబున నాంజనేయుని మ్రింగఁ దలపడిన, తన మనంబున—

కీర్తన : ఏకతాళము—(కాలికి) వరె.

అక్కటా! శ్రీరామకార్య మట్టె నిల్చెను! చిక్కినాడ నిచట మొసలి చిక్కబట్టెను॥ న॥ ప్రాణలేదు! చత్తునేమొ దైవమా యిక! ద్రోణశైలమెట్లుఁ దెత్తు! ద్రోవతోఁపదు!॥ అ॥ నన్నునమ్మి మోతు గుండనాథు పంపెను! బన్నుగా నక్రంబుమధ్యపట్టి జంపెను॥నక్కడా॥

వ. ఈవిధంబున డోలాయమాన మానసుండయియున్న హనుమంతుని మకరి మ్రింగినఁ, దిన్నఁగా గడుపులోఁ బ్రవేశించి,

తో. దానికడుపు బ్రద్దలు జేసియు బవమానసుతుడు వెలిరాగ
మానుగ నది సురమానినియగుచు విమాన మెక్కి పయికేగ॥ రా॥

వ. ఆంజనేయు డాశ్చర్యకలితచిత్తుడయి వియత్తలంబున నున్న యమ్మత్తకాశిని గనుంగొని, ఇంతకుముం దనంతబలాక్రాంతనక్రంబవై

పంతంబున నన్ను వంత నొందించితివి! ఇంతలో దేవకాంతవంటు యంత రిక్షమున కెగిరితివి. వింతగానున్నది! నీకథ సవిస్తరం బెఱింగింపుము, అనిన, నాపె యిట్లనియె:

కేదార : రూపకము—(సాటి) దరు.

నేను ధాన్యమాలి యనుదానను; గంధర్వశశివదనను॥ నే॥
గానమభవుచెంత జేయఁగ సమ్మానించి-తా నిచ్చె విమానంబును॥ నే॥
ఈవిమాన మెక్కి- నిత్య మీకొలంకుఁ జేరి క్రీడించుచు బోవ నొక్క-
నాఁడు, శాండిల్యుఁడు భావమునఁ గేవలముగ దా నలచెను॥ నేను॥
కోరి మోతుగుండవిభుని కొఱకుకేళిఁ గూడు మనివేడిన, 'నే రజస్వల
నైతి; మూడహములు దీఱినను గూరిమితో గూడు' మంటి॥ నేను॥
ఉ. అంతట గంధమాదనమునందు మునీంద్రుని యింటనుండఁగా
నెంతయు రావణుండు విజయోన్నతు గ్రుమ్మఱుచుండి నాటిసా
యంతననుండఁ దా విడిచి యచ్చట బోడెసు నన్నుఁ జేరి యా
కంతునికేళి గూడు మనఁగా నను ముట్టఁగరాదు పొమ్మనన్.

తో. వినక నన్నుఁ బైకొని రమియించిన దనుజుండు దశకంఠుండు।
ఘనముగ గలిగినఁ, గైకొని లంకకుఁ జనియెను దశకంఠుండు॥ రాము॥

గీ. స్నాన మాడినంత జని మౌనితో ననుఁ
గూడు మన్న, నతఁడు గోపగించి
నాకు మాట యిచ్చి నాయింటిలోనుండి
యన్యుఁగూడినావె హరిణనయన

తో: కావున నిను నేఁ గలయ ; మకరివై నీవీకొలకున నిలుము।
పోవును జెడి నినుఁ బొందినయాతఁడు పుత్రమిత్రులతో నిజము॥ రా॥

వ. అని శాపం బిచ్చిన, నేను భయపడి శాండిల్యమహాముని పాదంబులకు నమస్కరించి శాపంబు బాపు మని బహుభంగులఁ బ్రార్థించితి. ఆతఁడు గరుణించి,

తో. 'కొంతకాలమున కా రఘురామునిఁ గొలిచి వచ్చుఁ బవనజుఁడు। చింతిల కాతనిచే శాపము చనుజెలి' యనె మునితల్లజుఁడు॥ రా॥

వ. అంత నాముని గంగాయాత్రకుఁ జనియె. నే నీకొలనిలో మకరినయి పడియుండి బహుకాలంబయ్యె,

జంఝూటి : అటతాళము—(పాలింపరా) వలె.

నేఁటికి శాపము దీఱె! బోఁటినై యిచ్చగఁ బోవఁజేకూరె! మాటికిజిక్కులు బారె! బాటిగ దాపసి బలికినవిధమున నీటికివచ్చిన నిను బట్టగానే నే నిను॥ నేటికి॥ మోక్షగుండేశునిపనికి దీక్షతో నీ వరుదెంచితి విప్పటికి! రక్షించితివి నన్నింతటికి! వృక్షచరాధీశ, వెడలుము ద్రోణాద్రి! కక్షయముగ దారి యదియయగు వినుము దారియది ॥ నేటికి॥

తో: నిను గొలనుకు బొమ్మని పంచిన యాతని మునియని నమ్మకుము । నినుఁ జాప వశానునుఁ డంపగ వచ్చిన దానవుఁ డని కనుము॥ రా॥

వ. ఆకపటాత్ముని శీఘ్రంబున రూపుమాపి ద్రోణాద్రికి బోవు ని తెరువుఁ జూపి దీవించి హనుమంతుని వీడ్కొని ధాన్యమాలి దివికరిగె. అంత, హనుమంతుండు గాలనేమి యున్నకడకు శీఘ్రంబున వచ్చి నిలిచిన,

క. కపటాత్ముఁ డతఁడు గదలక
జపతత్పరుఁ డయినవాని చందము దోఁపన్
దప మొనరించుచుఁ బిమ్మట
నిపుణతతోఁ గనులుదెఱచి నేర్పున బలికెన్.

గీ. ఎంతసేపాయె నీ వేగి! యింత తడవ
యేమి చేయుచు నుంటివి యెఱుఁగ బలుకు!
మఱియు నుపదేశ మొనరింతు మంత్రములను
దెలియ గురుపూజ సేయమైనఁ గలదె తెమ్ము.

వ. అనిన, నాంజనేయుండు కుపితుండయి,

తో: ఇదిగో! దక్షిణ యిచ్చెద గురువర ముదమున గైకొమ్మనుచు। వదలక బిడికిట నక్షము బొడిచిన, వాఁడు పక్షియై తఱచు॥ రా॥ కవిసిన నెఱకలు గమనడి విఱచిన గంభీరవహ్నై తగుల। దివిరి బిట్టు తలఁ దెగఁ బొడిచిన నా దేహము మాఱియు మరల॥ రా॥

వ. సుగ్రీవుని రూపుధరించి యెదుట నిలిచి యిట్లనుచున్నాఁడు:

పూరికళ్యాణి: ఝంపతాళము.

ఇది యేమి నీవు యిచటనే యున్నావు ! మదిదెలియ లేవు! మరలియు నచటికి రావు॥ ఇది॥ మనలక్ష్మణుఁడు మఱిలేచినాడు! మన కేల జూడు మందులు గిందులు నేడు ॥ ఇ॥ మందులకొండ మహిమోతుగండ మందిదు నుండ, నెందుకు నో వాతాత్మజ ॥ ఇది॥

వ. అని పలికిన సుగ్రీవుఁ డని భ్రమచెందియు మరల గాఁ డని నిశ్చయించి కోపంబు నిగుడ విజృంభించి,

తో: బెట్టిద మగుతన పిడికిటిపోటుల భీమం బగుపదహాతుల। పట్టి వాని క్షణమాత్రంబున యమునికిఁ జేర్చె బహులగతుల॥ రామ॥

వ. ఇట్లు గాలనేమిని జంపి హనుమంతుఁడు వేగంబున ద్రోణగిరి కరిగి యెంతపరిశీలించినను మందులు దొరకకున్న నిట్లనియె:

తేవారము: రాముఁ డౌషధములకును రయమునను బంపినాఁడు:

నో మహీధరము! నేను నేమమున వచ్చినాను;
ఆమహామహునిపనికి సరకొఱలు చేయవలదు;
క్షేమముగ మందిచ్చి శీఘ్రంబున బంపు మెచ్చి.

వ. అనిన, నగంబు వినకున్నఁ గోపించి,

తో: రాలకు గడుదయ రమ్మన వచ్చున ! చాలును నీతోఁ జెలిమి! కేలఁ బట్టి యవలీలగ నే బెఱికెదను సుమ్మీ నాబలిమి॥ రా॥

వ. అని కోపాగ్నులడర విజృంభించి, వాల మంకించి, దశయోజన విస్తీర్ణంబును బంచదశయోజనోన్నతంబును నగు పర్వతం బెల్లగించి, నెత్తినఁ బెట్టికొని పోవ నుద్యుక్తుం డయిన, నా యోషధుల గాపాడుచుండు చిత్రసేనాది గంధర్వులు బహుమూఁడు కోట్లనుండి పైబడిపోనీయక యెదిరిరి.

తో: వాలపాశమున వారిని జుట్టియు వడిగా గిరగిర ద్రిప్పి వాలాయంబుగ వార్ధినిబడగా వైచె గొందఱిని గుప్పి॥ రా॥ కొందఱి నేలనుగూలిచె నలుకను గొందఱి నొవ్వగఁ జేసె; గొందఱు బిమ్మటఁ గోపముడిగి గిరిఁ గొనిపొమ్మనగా సైచె॥

వ. గంధర్వుల నిటుల జయించి ధరాధరంబు నెత్తినఁ బెట్టుకొని మారుతి వచ్చుచుండె. ఇక్కడ నందిగ్రామంబున నానిశీథమున భరతునకుఁ గొన్ని దుస్స్వప్నంబులుఁ దోఁచిన, లేచి మోము వెలవెలఁబాఱ దిక్కులు సూచుచు,

హిం. తోడి: రూపకము.

ఆహా దైవమా! మమ్మాదరింపుమా! దేహము గంపించెనేమో! దిగులు దోఁచెను॥ ఆహా॥ రామలక్ష్మణులడవిలో మెలంగుచు నేమియైరో! భూమిజాత యెటుల నున్నదో॥ ఆహా॥ దుర్నిమిత్తము లిపుడు దోఁచె! సత్యము కర్ణగోచరంబుఁ జేయుఘనులు గలుగరు॥ఆహా॥ దీక్షతో వారిగడువు దీఱవచ్చెను! మోక్షగుండవిభుని జూచుపుణ్య మెప్పుడో॥ ఆహా॥

వ. అని విలపించుచు వేదపారగులగు బ్రాహ్మణులఁ బిలిపించి హోమాదిశాంతులు చేయించి దానంబు లిచ్చె. ఇంతలో—

తో: హనుమంతుఁడు బాలార్కుని విధమున నంబరవీథినివచ్చి। ఘనముగ నందిగ్రామమ్మున భరతుని గని తలఁచెను మెచ్చి॥ రా॥

క. రామునివలె నున్నాఁడితఁ
డేమో నిశిని నిటకు నేటికి వచ్చెన్!

సౌమిత్రి మృతుండైనను
భూమిజ నటు విడిచి రాఁగఁ బోలును సుమ్మా!

వ. అయినఁ బాతకు బోయి యడుగుదునా వలదా యని కొంతఁ జింతించి యంతలోఁ దనమనంబున నిట్లని తలంచు:

హిం—కాఫీ : అటతాళము.

రణనిపుణుం డగు రాముఁడు వచ్చునె! యేఁబుద్ధిచేత నిట్లను కొంటి నకటా! ॥రణ॥ ప్రాణములతో రావణు విడిచి క్షోణిజ సుమిత్రాసూనుల విడిచి॥ రణ॥ మోతుకుగుండాధిపు ప్రముఖ్యటు లుండఁగ వీక్షించి బ్రమసితి వెఱ్ఱితనంబున॥ రణ॥

వ. తనబుద్ధిభ్రమణమునకుఁ దానె నిందించుకొనుచు వియన్మార్గంబున వచ్చుచుండఁ గని భరతుఁడు—

తో: నే మనస్వప్నము నేఁడుగాంచి మదిఁ ఖేదము నొందుచుండగను। ఈదుర్గ్రహ మిటు లేటికి వచ్చెనో! యిపుడే చంపఁగఁ దగును॥ రా॥

వ. అని కోపాటోపంబున శరచాపంబులఁ గేలధరించి లేచిన భరతునకు నాకాశవాణి యిట్లనెను:

తో: మీకార్యంబులు మేకొని చేసెడి మీబంధుం డితఁడగును; ప్రాకటముగ గోపము జేయకు మన, భరతుఁ డూరకుండగను॥ రా॥

వ. హనుమంతుఁ డంత శీఘ్రయానంబున దక్షిణాంభోనిధి సమీపంబునకు వచ్చిన, రావణుపనుపున మాల్యవంతుండుఁ బదివేల కోట్లరాక్షసులతోఁ గూడ దారి నడ్డగించి,

కీర్తన : అటతాళము – (రామక్రియ)లె.

పోకుర పోకుర పోకుర వానర నీకును నాయువు నేటితో దీరెను॥ పో॥ ఒక్కరిద్దఱని నేనెంచుట గాదిది! పెక్కురచేతను జిక్కితి వెక్కడ॥ పో॥ మమ్మునెరంగను మాటలే! యాకుధరమ్ముల వైచి యురమ్ము దురమ్మున॥ పో॥ మోతుకుగుండేశుని మహాపుత్రమ్మున కిక్షితి ప్రాణము లియ్యఁగఁ బోదువు॥ పోకుర॥

వ. అని భుజబలదర్పితులయి తాఁకి పరశు తోమర ప్రాసపరిఘాదులచే నడంచిన నరకుఁగొనక శైలంబు నెత్తిన దృఢముగా నిలుపుకొని,

తో: కొందఱ వ్రేసెను; గొందఱ ద్రోసెను; గొందఱఁ జఱచుచుఱ. జూచెన్! గొందఱఁ దోఁకను గ్రుమ్మి చంపె; మఱి గొందఱఁ గాళ్ళను దాచెన్॥

వ. ఇట్లు తనవారందఱు మడిసిన మాల్యవంతుండు గనిసి యాంజనేయుని కిట్లనియె:

క. వననిధిమధ్యంబున నను
వినతాత్మజు నెక్కి వచ్చి విష్ణుఁడు పూర్వం
బున దాఁకి మోడిపోయెను
నిను నోర్చుట యెంత నాకు! నిలువర యనిలోన్.

వ. అని ఖడ్గంబుచేత మోదిన హనుమంతుని వక్షంబుదాఁకి విఱిఁగె; అప్పుడు హనుమంతుండు నొచ్చి,

తో: 'ముదిమివాఁడ వని వదలిన మానక గదిసితి! మంచిది! యనుచు । జిదుమక వాలముచేఁ జుట్టియు వానిఁ జరజర ద్రిప్పుచు నగుచు॥ రా॥

వ. వనధిలోఁ బడవయిచిన వాఁడు తిన్నగా నా మార్గంబునఁ బాతాళవివరంబుఁ జొచ్చె. హతశేషులు దిక్కులకుం బాఱిరి. అంత హనుమంతుండు సముద్రంబుఁ దాఁటి వచ్చుచున్న నాదీప్తిగని ప్రభాతంబు గావచ్చె నని శంకించి యిక్కడరాముండు విలపింపఁ దొడంగె

ముఖారి : ఆదితాళము.

తోడునీడ వనుచు నుంటి నయో! నేడదియెల్ల దీఱెను సోదర! ॥తోడు॥ చూడగ మారుతి రాడు మందులుఁ గొని! వేడివెలుఁగు పొడిచెను! సోదర॥ తోడు॥ భామసుమిత్రకు భరతశత్రుఘ్నుల కేనని

తెలుపువాఁడను॥ సో॥ అడవులలోపల నాలి గోల్పోయితినని నిను గోల్పోయితి ! సోదర॥ తోడు॥ ఈక్షితి మోక్షగుండేశ్వర, నీసేవ యెపుడు జేసెద నంహువు ॥సోదర॥

తో: దేనికి నే జింతింపను ! మఱియొకదానికి జింతించెదను!। మానుగ నను మఁగవానిగ నెంచెరు దానవానుజుం డెదను॥ రా॥ తనవారల నందఱిని విడిచి నాదాపు జేరినా డితఁడు!। నిను లంకకు రాజును జేసెద నని నే నంటిని గద యపుడు ॥రా॥

వ. సూర్యోదయంబు గావచ్చె! ఇంక నాతమ్ముఁడు జీవింపఁడు! పిమ్మట నాప్రాణంబులు నిలువవు. నే నితనితోఁ గూడ దినంబున కరగినచో విభీషణున కిచ్చిన యభయహస్తంబు దీర్చువా రెవ్వరు దైవమా!

తో: శరణార్థుల రక్షణ జేసెద నను బిరుదు పోయె నే డకట! తరణివంశజులు ధర్మచరితులను దారి దొలఁగ నేఁ డిచట॥ రా॥

వ. కాఁబట్టి యీవిభీషణుని నయోధ్యకుఁ గొనిపోయి భరతునకు నొప్పగించి యొక్క యుపకారంబుఁ గట్టుకొమ్ము సుగ్రీవా!

తో: నేఁ జెప్పితి నని నేఁడు భరతునికి నీవు చెప్పి యీతనికి। నోజను గట్టు మయోధ్యను దొలఁగకు నే జడియకు మీపనికి॥ రామ॥

వ. పిమ్మట నీవును గపిసైన్యంబులతోఁ గలిసి కిష్కింధఁ జేరుము. నాతమ్మునితోడ నేను బోయెద ననుజా! సుగ్రీవా! అని దైన్యంబున వగచుచుండిన రాముని గని వగపుఁ జెందుచు సుగ్రీవుం డిట్లనియె.

శుద్ధకాంభోజి : ఆదితాళము.

వగవ వలదు దేవరా! యజ్ఞనిరీతి॥ వగవ॥ తెగువ కార్యములందు దిగులు జెందఁగ నగునా॥వగవ॥ ధైర్యమే సర్వసాధన మని తెలుపుచుందు రార్యులు; వైరిసూదన, సూర్యుఁడు వచ్చువేళ చూడఁగ లేదీక్రీల॥ వగవ వలదుదేవరా॥ మూఁడవజాము మీఱఁగ శ్రీమోక్షగుండతేజ ! మారుతి సేరఁగ వేడుకతోడనచ్చు విమలౌషధములుఁ దెచ్చు॥ వగవ॥

వ. అని ధైర్యవచనంబు లాడుచున్నను దేఱక రాముండు గ్రమ్మఱ ని ట్లనుచున్నాడు:

తేవారము. తమ్ముఁడా! తండ్రి నన్ను దండకాటవుల కంపెఁ
బో మ్మనెనె నిన్నుఁ గూడఁ! బూర్ణమగుభక్తితోడఁ
గ్రమ్మఱించినను విడకఁ గదలి వచ్చితివిగాక!
నమ్మదిని మోసపోతి! నిన్ను నే గోలుపోతి!

తో. సన్నన్నా యని యెన్నడుబిలుతువో! యెన్నడు విందునో చెవుల!! ఇన్నాఁగ నాకును సేవలు జేయఁగ నెన్నడు గందునో గనుల॥

యదుకులకాంభోజి. అటతాళము:

సీతను జెఱఁగొన్న యాతుధానుల ద్రుంచి వేతు నందువు తమ్ముఁడా!॥ నిద్ర గన్నులుఁగని నీకు నేటికి దీర్ఘనిద్రవచ్చెనె! తమ్ముఁడా! ॥సీత॥ కాఱడవుల నన్నుఁ గాపాడి విడిచితి: ఘోరాజిలోఁ దమ్ముఁడా! మోటుగుండెవ్వగ, ముందుగ రిపుల దున్మెద నందువుర తమ్ముఁడా!॥సీ॥

వ. అని యిట్లు మితిమీఱినదుఃఖంబుచే వగచి రాముండు మూర్ఛిల్లిన వనచరులు దేర్చిరి. ఇంతలో హనుమంతుండు సమీపించె. అదిసూర్యోదయ మని కపులు తహతహపడిరి. రాముఁడు గన్నులుఁ దెఱచి చూచి,

తో: పగవారికి దోడ్పడుగద సూర్యుఁడు! తెగువతోడ బాడి చెడిని!! తగవా యితనికి దనకులజులపయి దయజూపక వచ్చెడిని॥రామ॥

వ. అయిన నేమి! యీచండకిరణుని మత్కోదండచండకాండంబుల పాలుసేసెదఁ జూడుం డని కనుకొలుకులఁ గోపాగ్ని కణంబులు పొటపొటరాల—

తో: బ్రహ్మాండంబులు బ్రద్దలు జేసెద బ్రళయకాలశివుభంగి। బ్రహ్మాది దిశాపతులు వెఱచి గంపంబునొంద నుప్పొంగి॥ రామ॥ కోదండము చేకొని రౌద్రాస్త్రము గురుతుగ సంధింపగను! నా దాశరథికి నని యె ఋక్షపతి యతివినయము దోఁపఁగను॥ రా॥

నవరోజు: ఆదితాళము.

పగఁ గొన నేటికి రాఘవా! నీకు ॥బగ॥ జగములు నీశరసంధానమునకుఁ దగ వడవడవడకెను గాదె। ॥పగ॥ హనుమంతుఁడు ద్రోణాద్రిని దెచ్చెడు! గనుగొను మర్కటుఁడు గాఁడు! ॥పగ॥ ఓషధీదీధితులొప్పఁగ నెమ్మదిఁ బూషుం డనుకోనేల ॥బగ॥ మోతుకుండవర, యీక్షణమున గపిముఖ్యుల నెదురుగఁ బంపు॥ పగ॥

వ. అని యిట్లు చెప్పుచున్నంతలో—

క. హనుమంతుఁడు ద్రోణాద్రిని
గొని వచ్చియు మ్రోలనుంచి కూరిమితోడన్
జననాథుఁ జేరి మ్రొక్కియు
వినయంబున నిట్లు పలికె విశదము గాఁగన్.

తో: పోవునప్పుడును పోయి వచ్చుతఱిఁ ద్రోవను బహువిఘ్నములగు।దా వచ్చుటచేఁ దడసితి దప్పు గాచికొనుఁడు దండములు॥ రా॥

వ. అని పలికిన రాముండానందంబున నిట్లనియె.

క. నీకేటి తప్పు లున్నవి!
కాకుత్థ్సకులాభివృద్ధి గలిగెను నీచే;
నీకార్య మెవ రొనర్తురు!
నాకూరిమిహితుఁడ వీవు నగచరవర్యా!

వ. అని కొనియాడె. అంత సుగ్రీవుండు సుషేణునిఁ జూచి,

గీ. ఇంక జాగేల కపులు నీ విన్నగంబు
నెక్కి, దివ్యౌషధంబుల నెత్తి తెచ్చి
లక్ష్మణుని కిచ్చి ప్రాణము ల్వడయఁ జేయు
మనఁగ, నాతఁడు కపులతో నద్రి నెక్కి.

వ. కలయఁ దిరుగుచు నా యాస్థల విశేషంబు లగచరులకుఁ దెలుపుచు శీఘ్రంబున సుషేణుండు—

తో. స్వచ్ఛౌషధములు దెచ్చి లక్ష్మణున కిచ్చి ప్రయోగింపగను। తచ్ఛక్తిని సత్తితిని బాణములు దసరనచ్చెఁ గ్రమ్మఱను॥ రామ॥
అప్పుడు పాదములందుఁ గొలువంగ నాలక్ష్మణుఁ డలు లేచి। తప్పక రాముని డగ్గరి మ్రొక్కఁ దమ్ముని గరములు సాచి॥ రా॥

వ. లేవనెత్తి యాలింగనము జేసికొని కన్నుల నానంద బాష్పంబులు దొరంగ చెంతనున్న హనుమంతునకు శ్రీరాముం డిట్లనియె:

కీర్తన: ఆదితాళము—(గౌళ) వరె.

పావనమూర్తివి పరమబంధుఁడవు, పావని తమ్ముని బ్రతికించి
కేవలసుకృతము గీర్తియు గంటివి ; నే వెలసితి ధర నీచెలిమిఁ॥ పావన॥
పాయక నీవలెఁ బరహితకార్యము జేయగ నొరులకు జేతగాదు ; నీయుపకృతికిని నే బ్రత్యుపకృతి జేయుట కేదియు క్షితి లేదు॥ పావ॥
మోక్షపురవరాధ్యక్షుని కరుణా। పేక్ష గలుగఁగఁ వెలసెదవు; ఈక్షితి నాపద లేవియు లేక సురక్షితముగ నికఁ బ్రబలెదవు॥ పావ॥

వ అని శ్లాఘించి యప్పర్వతం బెప్పటివోటఁ బెట్టి రమ్మని చెప్పి పంపిన పవమాననందనుండు తత్క్షణంబునఁ గొనిపోవుచుండ జలధిమధ్యంబున రాక్షసులుచూచి పోయి చెప్పిన, రావణుండు గోపించి శంకుకర్ణ నాస్తికర్ణ స్థూలజంఘ మహానాద మహావక్త్ర చతుర్వక్త్ర ముఖరాక్షసులఁ బంపిన వారు గదా ముసలాది సాధనంబులతో నడ్డగించి యిట్లనుచున్నారు :

తో: ఎక్కడికేగెద వీకొండను గొని ! యీవార్ధిని బడవేయు।
చిక్కితి నటువలెఁ జేయకున్న నినుఁ జీల్తుము యుద్ధము చేయు॥ రా॥

వ. అని బహువిధంబుల ముసరి నొప్పించినఁ గోపించి యుగ్రాకారుండై,—

తో: కాల దన్నుచును, కేల గ్రుద్దుచును, వాలముతో విసరుచును। వేలసంఖ్యలగు వీరరాక్షసుల నేల గూల్చి నవ్వుచును॥ రా॥

వ. కొండ గోనిపోయి మెప్పటితావున నుంచి వచ్చి రాముని నమస్కరించి పోయివచ్చిన తన సంగతియు రెండుసారులును దనకుఁ గలిగిన యాటంకములు విన్నవించె. పిమ్మట వానరు లందఱు లంకలోనికి జని సింహనాదంబులు చేసిరి. అంత సూర్యోదయంబాయె. అప్పుడు, రాముండు లక్ష్మణున కిట్లనియె :

తో: అనుజ, నాదుభాగ్యంబున జేసియు నిను గ్రమ్మఱఁ బడసితిని। యనిలజుఁ డను ఘనమైన నావచే నాపదబ్ధి గడచితిని॥ రామ॥

వ. అనిన, లక్ష్మణుండిట్లనియె :

హిం. భైరవి : అటతాళము, (నమిలాం) వలె.

ఇక నేటికి జాల మినకులతిలక ! మీరేల యోజింపగను॥రామ॥ ఇ॥ సకలము దెలిసిన స్వామి, మీకుఁ దెల్పుటకును శక్తుఁడ నాదునే॥ రామ॥ ఇ॥ మనుజావతార మెత్తిన కారణంబును మదియోజింపఁదగును॥ ముని దండకవనమునుల కిడిన యభయమును దీర్పగాఁదగును॥ రామ॥ రామ॥ ఇ॥ ఆకీశాబ్ధికడ నమునలతోడ మీ రన్న మాట దీర్పుము ; మోతుగుండేశ్వర, దీక్షతో నీవేళ రాక్షసేశ్వరు దున్రింపుము॥ రామ॥ ఇ॥

మైరావణుని కథ.

వ. ఇట్లు పలికిన లక్ష్మణుని వాక్యంబులకు రాముఁడు సమ్మతించియుండె. ఇక్కడ రావణుఁడుఁ జారులవల్ల నావార్తవిని నివ్వెఱగంది సభాసదుల కిట్లనియె :

క. మూలబలంబు నశించెను
మూలంబుగ నింద్రజిత్తు మొదలగు శూరుల్
గూలిరి ! చిక్కితి నొక్కఁడ !
నేలీల జయింప నగును నిసరులు నింక౯.

వ. మయదత్తంబగు మదీయామోఘశక్తిచేత లక్ష్మణుని బడవైచిన సంజీవని సహాయముచే బునర్జీవితుని జేసికొనిరి. నాచేయు యత్నంబులు విఫలం బగుచున్నవి. మంత్రులారా!

తో: ఐరావణు డన, మైరావణు డన, నారసాతలమునందు! ధీరులు గలరు మదీయాబంధువులు వారి బాసిటగొందు॥ రా॥

వ. వారు సహాయపడిన రామలక్ష్మణుల నిరాటంకముగా జయింపవచ్చు నని యోజించి తగినదూత నేర్పఱచి,

కమాచ్: ఏకతాళము. (గంగా)వలె.

మైరావణా! మావార్త మఱి వినదగు ॥మైరావణా॥ ధాగుణిని రాముం డనంగను దగునొక మనుజుడు ॥మైరావణా॥ భూనివాని చెలి దెచ్చితిని॥ మైరా॥ కపుల గలసి సాగరము దాటి లంకకు జేరిరి ॥మైరా॥ నాకన్న సుతుల, నాకున్నహితుల, జేకొన్నధృతుల, బోకార్చి యతుల భీకరగతులను బీరము లాడుచు బెదరక నిలిచిరి ॥మైరా॥ బెదరించి ఎదిరినిం, జించి, విదలించి, యెకురించుధీరు లిం దెవరు లేరు ॥మైరా॥ వైరుల గెలువగ వశముగాదు! ముదమార మోక్షపుర శ్రీరామునితోం బోరాడగదే శూరాగ్రేసర! చేరి తోడుపడి పోరం గెల్చికడ తేఱంజేయు ॥మైరా॥

వ. అని సమాచారంబు వ్రాసి యాపత్రికనిచ్చి దూత నొకనిం బాతాళలంక కనిపిన వాండు జని మైరావణ యైరావణులం గని నమస్కరించి యుత్తరం బిచ్చె. వారు దానిం జదువుకొని యాశ్చర్యంబు నొంది ప్రత్యుత్తరం బిట్లని యిచ్చిరి:

క. శ్రీరామలక్ష్మణుల నే
నీ రాతిరిబట్టి తెచ్చి యిచ్చెద బలిదు
ర్వారంబుగం గామాక్షికి;
నో రావణ వెఱపుమానియుండుము కడిమిన్.

వ. అని వార్తవ్రాసి పంపినఁ జూచుకొని యానందించి రావణుం డుండె. ఇక్కడ విభీషణాదులు.

కం. సౌమిత్రి మూర్ఛ వోయిన
రామునిచేఁ గొట్టబడియు రావణుఁ డెగసెన్!
ఏమో క్రమ్మఱ రాఁడే
దేమాయకుఁ జొచ్చినాఁడొ యనుచుఁ గపివరుల్!

వ. అయిన, నేటిరాత్రి జాగరూకులమై యుండఁ దగు నని యెంచి,

తో: హనుమంతుఁడు తోఁకను నాకాశమునకు కోటగాఁ గట్టి యువకులవర్యుల వనచరులను సంతసపరచి తాను గనుపెట్టి ॥రా॥

వ. జాగరూకుఁడై యుండి విభీషణుండును జుట్టు తిరుగుచుండె. అక్కడ నపరరాత్రియందు రావణుండును దనపానుపు పయిఁ గూర్చుండి యోజించుచుండె. వాని భార్యయగు మాతంగి యిట్లనుచున్నది.

కీర్తన: ఏకతాళము. (సవితం) పలె.

ఏమి యోజనా! యెవ్వని దోఁచెనా! ॥ఏమి॥ స్వామి! సురతముల సరససుఖములను దనిసితి రిది ॥ఏమి॥ అర్ధరాత్రి నిద్దుర మాని మీరొద్దిక యోజింప నేటి నుల్లారి ॥ఏమి॥ ప్రాణపదంబైన భార్యకు నెఱిఁగింపరాని రహస్యము గలిగి యున్నదేమి ॥ఏమి॥ మోటుగుండేశుని సాక్షిగ సంకల్పమాత్రమున చెల్పుఁ డేల సందేహమి ॥ఏమి॥

వ. అని వేఁడిన భార్యను రావణుం డిట్లనియె:

సీ. రామచంద్రుఁ డను రాజభార్యయు దాను
దండకావనములం దుండె నొకట;
దశకంఠుఁ డేగి యాతని మోసపుచ్చి తత్
దీయభార్యను వేగఁ దెచ్చి లంకఁ

జేర్చి; సంతతంబు గపిసేనతోఁ దమ్మునితోఁ గూడి రాముండు సాగరమును
గట్టి లంకకు ముట్టి ముట్టి తదామాత్య
పుత్రమిత్రుల నెల్లఁ బొలియఁ జేయు

గీ. నొక్కరుఁడు చిక్కి రావణుండు చుక్క దక్కి
నన్ను బాసటగాఁ గోరెఁ జెన్ను లరసి
మాయ సంధించి రామ లక్ష్మణులఁ దెచ్చి
కాళికాంబకు బలియిత్తుఁ గంజనయన.

వ. అనిన, విని యమ్మానినీరత్నం బిట్లనియె:

కమాచ్: ఆదితాళము. (త్రైశ్రే)వర.

ఇది యేమిపయనము! హృదయేశా మానుము ॥ఇది॥ రాముం డన నారాయణుండు దద్భామ సీత సిరి ధర బుట్టెను॥ ఇదియే॥ దనుజ కులాంతకుఁ డని తెలియక యాతని బట్టుకొని చెడ దశకంధరు!ఁడిది ॥యే॥ తనను గట్టుటకు దార్లను దాని చేకొని వచ్చినరీతిని నున్నది: ఇది ॥యే॥ముందుగ జని నీవు మోహసుందరఘునందను మనపురి కిందే నేలని ॥దేమి॥

వ. అని ప్రార్థించిన సతిందు వినక భార్యకిట్లనియె.

క. కాంతా! శ్రీరాములకే
నాటికి నే వెఱవ: నతఁడు నన్నెదిరించే
పాటి బలిష్ఠుఁడు గాఁడిం
కేటికి వగచెదవు! పోయి యిపుడే తెత్తుఁ.

వ. అని పిరసాహసంబున లేచి తత్క్షణమే లంకాపురమున యుద్ధభూమిఁ జేరి విభీషణవేషంబున హనుమంతునితోఁ గొంత ముచ్చటించి పిమ్మట హనుమద్వాలనిర్మితమగు కోటలోఁ జొచ్చి.

తో: అచ్చట నాగశిలయందుఁ బండి యున్నట్టి రామలక్ష్మణుల। ముచ్చిలి శిలతో మోసుక నిద్రల మునిఁగియున్న యాఘనుల॥ రా॥

వ. కైకొని బయటవచ్చి యాంజనేయునితో మాటలాడి యతి వేగంబున రసాతలంబున నున్న తనమందిరంబున నాశిల యుంచె. తద నంతరంబ,

తో: మరల విభీషణుఁ డరుగుదెంచి, 'హనుమంత, హెచ్చరిక!' యనఁగ । ద్వరలోఁ గ్రమ్మఱ వచ్చితి వే మన దనుజుఁడు లోఁ జని కనఁగ॥ రా॥

వ. రామలక్ష్మణులు లేకున్న సుగ్రీవాదికపులను లేపి యాద ఱుగలసి వెలుపలికి వచ్చి హనుమంతునిఁ జూచి హాహాకారంబులు చేయుచు—

వసంత : అటతాళము - (మేఁ లేదు)వరె.

లేరు లే రకటా! మనసామి॥ లేరు॥ లే రెవ్వరును బవ్వళిం చిన-చోటికి రా రనుకొంటిమి! రామలక్ష్మణులు॥ లేరు॥ మనము మేలుఁ కువగానె కనుపెట్టియుంటిమి, మనలు మాయమునుంచి కొనిపోయె నెవ్వఁడో॥ లేరు॥ అడుగులజాడవెంబడి నీవు జనిన నిప్పుడే దాపులో గనుపడగలరు! దొరలు॥ లేరు॥ రాక్షసేశ్వరుఁడు రావణాసురుఁడు మోతుగుండేశుని మోసమువుచ్చెనో పు!॥ లేరు॥

వ. కాబట్టి త్వరగా నీవు చని జయముఁ బొంది మనప్రభువుల గొనిరావలసినది యని హెచ్చరికచేసె సుగ్రీవ జాంబవంతాదులు ప్రేరేపఁ దత్క్షణంబున—

క. హనుమంతుం డుత్సాహము
దనరఁగ నాజాడవెంట దక్షిణదిశకున్
జనియె; నికుంభిళకును జ
య్యన జేరియు నచట నిలిచి యారయుచుండెన్.

వ. అంత నక్కడ గర్భిణిగానుండిన కపోతపక్షి పురుషపక్షి కిట్లనియె:

తో: నరమాంసము దిన నాకుఁ గోర్కెయున్నది; దెచ్చిమ్మని యడుగ। బురుషపక్షి యప్పుడు ముదమున దనపొలంతి కిట్లనియె వడిగ॥ రా॥

గీ. నగముకే శిబిరమ్ము మోసమునఁ జొచ్చి
గాఢసుప్తుల రామ-లక్ష్మణులఁ గాంచి
తత్క్షణము చేర్చె నిజ రసాతలగృహమ్ము;
దేవికిం బలివెట్టు మైరావణుండు
అతివ, నీ కబ్బు రేపు మాంసాశనమ్ము.

వ. అనిన కపోత వాక్యంబులు విని యలరి హనుమంతుండు రసాతలమునకుఁ బోవ యత్నించి యుదకమున దిగఁ బోవఁ దత్పాల కుండగు మకరధ్వజుం డిట్లనియె:

సంవాదము - కీర్తన : అటతాళము - (మేలయిన)వరె.

మ-ఏమిర పోయెద! వెక్కడ మాయునికి! యెవ్వరి వాఁడవుర?
హ-రామునిదూతను; లంకాపురమునుంచి రా నాయె నిటు బోదురా!
మ-ఇక్కడ నీకిపు డెవ్వరిశోఁబని యెఱిగింపుము నాతోడను.
హ-రక్కసితేనిని మైరావణుఁ గనుగొనఁ జక్కఁగఁ బోయెదను.
మ-వానితో నేపసి వచ్చెను వెనుకొన వానర తెలుపుముర.
హ-మానుగ మారాము మాయచేఁ గొనిపోయె గాన వెనుకబోదును.
మ-శ్రీమోక్షగుండేశు, సేవించుమాతండ్రి క్షేమమె వాయుజుండు?
హ-ఆమారుతికి భార్య యవనిలో లేదు; నీ వాత్మజుఁ డెట్లయితివి?

వ. అనిన మకరధ్వజుం డిట్లనుచున్నాఁడు:

ద్విపద: ధరణిజకై రఘూద్వహునాజ్ఞఁ బూని
కలువలి కొడుకు లంకకుఁ బోయినపుడు
మొనసి యాలంక నిప్పుల పాలొర్చి
వననిధిలోఁ దనవాలముఁ దడిపి,

మున్నీటి జలములఁ బుక్కిలించుమియ్య,
నన్నీట నతని కఫాంశమ్ముఁ బడియెఁ;
బడినంత దాని సాహసా నొక్క మకరి;
కడువడి సద్ది వేఁకటిదాల్చి తుదకుఁ
బ్రసవించెనను; మకరధ్వజాహ్వయుఁడ;
మైరావణుని బంటు; మకరాలయంబు
ద్వారంబుఁగాతు నెవ్వరిఁ జొరనీక.

వ. అనిన సంతోషించి ఆంజనేయుం డిట్లనియె.

కళ్యాణి : ఆదితాళము – (మనవిని)వలె.

నేనే ననుకోరా హనుమంతుఁడ॥ నేనే॥ మానసమున ననుమానము వల దిఁక; మకరధ్వజ, కనరా హనుమంతుఁడ॥ నే॥ ఘనముగ నీ చెప్పిన చొప్పున నే మును పొసగించితిరా హనుమంతుఁడ॥ నే॥ నా కొమరుఁడ వైనను మంచిది! యిఁక నాకు దెఱవుజూపు॥ హనుమం॥ నే॥ మోతుగుండ రాముని గొనిపోయిన రాక్షసుఁగనఁ బోను॥ హనుమం॥ నే॥

వ. అని తెలిపిన సంతసించి మకరధ్వజుండు దండ్రికి నమస్కరించి యిట్లనుచున్నాఁడు.

తో: జనకా! మైరావణుఁడు రామలక్ష్మణుల నిటులఁ గొనిపోయెఁ। దననగరంబునను జేర్చెను వారిని దేవికి బలివేయఁగ॥ రామ॥

వ. సంకల్పించియున్నాఁడు. కాఁబట్టి యీమార్గంబున, సూక్ష్మరూపంబున నీ వేగి కామాక్షీదేవ్యాలయంబునఁ జేరుము సర్వంబును దెలియఁ గల దని తెరువుసూపిన,

క. త్రిసరేణుమాత్రుఁడై సం
తసమున నాదారి దాఁటి త్వరగాఁ జని వా
యుసుతుండు చేరెఁ గామా
క్షీసదన మసదృశవివేక శేముషి దనరన్.

వ. ఇట్లు కామాక్ష్యంబ దేవాలయంబునఁ గవాటంబు బిగించి ధైర్యంబునసుండె. ఇక్కడ మైరావణుండు దనసతితో నిట్లనుచున్నాఁడు.

తో: భామా! వద్దని పలికితివిగదా! రామలక్ష్మణుల జూడు! కామాక్షికి బలిగావించెద నాసామర్థ్యము గను నేఁడు॥ రామ॥

వ. అనిపలికి కోపించిన నామె కటకటంబడుచు నడ్డముగావచ్చి యిట్లనుచున్నది.

కీర్తన - ఆదితాళము. (ఆహాబాల) వలె.

ఈయన్యాయము మీటులఁ జేయ నేల దోచెను! పాయక నాచేయు మనవి గ్రోయ నేలను ॥ ఈ॥ నీ కేమైన నపకారము నెగడఁజేసిరే! చేకొని దండింప నీచేఁ జిక్కువారలే!॥ ఈ॥ రావణునిరీతిగను నీవు జెడగ నీవగ వీరిని దెచ్చినావు వెసఁటి॥ ఈ॥ జీవితేశ, మోక్షగుండ దేవుఁడనుచు భావమున నెంచి విడుము! బ్రతుకు నిలుచు॥ ఈ॥

వ. అని మిక్కిలిగాఁ బ్రార్థించిన నామాట నిరాకరించి యనేకరాక్షసనశ్రంబులు సాయుధంబులయి కొలువ, మైరావణునితోఁ గూడి శ్రీరామలక్ష్మణు లున్న శిలమెత్తుకొని కామాక్షిగుడిసన్నిధికి వచ్చి నిలిచి,—

తో: రామలక్ష్మణుల రయమున బలియిడఁ గామాక్షి! జగదంబ! మేము దెచ్చితిమి; యకొని వీరిని మ్రింగి కావు మమ్మంబ! ॥ రా॥

వ. అనువాక్యంబులు విని హనుమంతుండు దేవి పలికినట్లుగా నిట్లని పలికెను.

క. దేవాలయంబులోపల
రావల దావలనె యుండి రాక్షసులారా
యేవత్సరాలు నిల్పుము
సేవయుఁ గిటికిలగుండఁ జేయుఁడు భక్తిన్.

కీర్తన : ఏకతాళము. రామచంద్రమ)వలె.

రాక్షసేంద్రులారా మనోరంజనంబుజేయు డికను! అక్షయజలములు నస్నమాంసములు దీక్ష సేయుడు గవాక్షంబులనే॥ రా॥ రామ

లక్ష్మణులకా సుమముల నేమంబునను బూజించి ధనుర్ధరులై మెలఁగుచుండఁగ నయంబున వెం డిటు॥ రాక్షసే॥ ద్వారముకా సగముకా దెఱచియు, వారు మోక్షపురవరు లయినను నను వేరఁ ద్రోసి తుష్టినిఁ జేయఁగ దగు॥ రా॥

వ. అనంతరము కవాటంబు మూసికొని మీరు దూరంబున నుండుఁడు. సమస్తకార్యంబులుఁ జక్కఁబడు నని చెప్పిన వారు హర్షించి తత్క్షణంబున—

క. పూజాద్రవ్యంబులు గొని
పూజించి చతుర్విధాన్నమ్ములు రాసులుగా
నోజ గవాక్షంబులనే
యాజగదీశ్వరికి నిడిరి యసురవరేణ్యుల్.

తో: అతులితపంచామృతకలశంబులు సర్పించిరి గొనికకోటి। యతిశయమధురఫలాంచితపేటిక లర్పించిరి గొనికకోటి॥ రా॥

వ. ఇట్లు వచ్చిన నవియన్నియు నాంజనేయుండు క్షణమాత్రంబున భక్షించి తిరిగి యిట్లనుచున్నాఁడు:

తో: ఏమి కొసంగుట ఈ గ్రాసంబులు! యేమి తృప్తి యగు మాకు! । మామది యలరఁగ సుఖిసలుపుట ధర్మము గాదే యిక మీకు!॥ రా॥

వ. అనిన నాశ్చర్యకలితచిత్తులై దానవపుంగవులు భటులం గాంచి,—

పూరికల్యాణి: ఆదితాళము. (అమితో౧౧) దరు.

భటులార రండి! బరువడి పోండి! దృటిలోన వండి దేవికి దిండి దెండి॥ భటు॥ ఆలస్యమైన నలుగు బిరాన నేలలైన సివతె గానదానఁ ।భ॥ మనయిండ్ల యందు గని యున్న దంతు గొని రండి యిందు! దిన తృప్తిజెందు ముందు॥ భటు॥ పోలుపుగ మోక్షపుర రామలక్ష్మణుల వని రాక్షసుల బోరము నేకదీక్ష॥ భటు॥

వ. అని వేగంబునఁ దఱిమిన, రాక్షసదూతలు మహాట్టహాసంబునఁ జని రాజగృహము మొదలు ప్రతిగేహంబును బరిశోధించి,

తో: ముగిలిన వస్తువు తెగబెట్టిన యవి మెతుకుమిగులకుండ।
దగిలి వదకి కొందరగాఁ గొని చని దనుజేశుఁను గనుమండ॥ రా॥

వ. కొండలపోడవు రాసులుగాఁ బోసిన భోజనపదార్థంబులు సొరణగఁద్దగుండ దేవికి రాక్షసు లర్పించుచుండిరి. హనుమంతుండు మెక్కుచుండె. ఇక్కడ నగరంబునఁ బ్రతిగృహంబునఁ గలకల ధ్వనులు మెండయ్యె. అందుఁ గొందఱు నారీరత్నంబు లగుమిడై ఇట్లనుకొనిరి:

హిం. కాఫీ అటతాళము. (ఏలాగుతా.) వలె.

ఈయోగడంబున కేం తని వగతునె నేఁడీ॥ యాగ॥ నేఱుపాల్ పెరుగులఁ బోయమని బాధించిరి॥ నేఁడీ యాగ॥ తట్టు పతిరసములు జుట్టాలపిగనుదు చేసి యుట్టిమీఁద దాచి పీరిపోట్టన బెట్టితిగదె॥ నేఁడీ యాగ॥ అమ్మిసమర్తకు జేసి చిమ్మిలియుండలనెల్ల దొమ్మిజేసి ఎత్తుకొని అమ్మ పరువెత్తినారు॥ నేఁడీ॥ తెల్లవాఱునేప్పు చిన్నిపిల్ల కొక్క మెతుకైన గల్గగాను లేకుండఁగ గొల్లపెట్టి రిల్లు సొచ్చి॥ నేఁడీ॥ పెండ్లి కని జేసినట్టి పిండ్లు మాపిల్లవాండ్ర కండ్ల బడకుండ దాచి పీండ్ల కర్పించితిసి॥ నేఁడీ॥ ఈ పగిది మనగిములు దోచించిన పాపాత్ముల రూపు మాప మోక్షగుండ శ్రీపతిని వేడరమ్మ॥ నేఁడీ యాగ॥

వ. అని వివిధంబులుగా నాక్రందింపుచుండిరి. అంతట హనుమంతుఁడు రాక్షసదత్తపదార్థంబులఁ గడుపార భుజించి సంతుష్టుఁడై దనుజుల కిట్లనియె:

తో: భక్ష్యభోజ్యములు గుక్కినిండ నే భక్షించితి నింకఁ జాలు।
భక్షించెద రామలక్ష్మణులను లోపలికి పంపు డిదిమేలు॥ రాను॥

వ. అనిన, వా రానందించి,

తో: శరచాపంబులు ధరియించిన రామచంద్ర-లక్ష్మణుల లేపి।
సరగున సుమభూషణభూషితులుగఁ జలిపి లోపలికిఁ బంపి॥ రా॥

వ. తలుపు బిగించిరి. అంత హనుమంతుండు నమస్కరించిన, రామ-లక్ష్మణులు లాలింగనంబు జేసికొనిరి. ఆమీఁద దలుపు దీసికొని వెలుపలికి వచ్చి గుణధ్వనిచేసిన,

శ్లో: దిక్కులనుమ్రోసెఁ బ్రతిధ్వని లోపలను దిగ్దంతులు భయపడెను। జుక్కలు రాలెను; శేషాహులగుంపులుఁ బక్కన బగిలెను దగను॥ రా॥

వ. ఆధ్వని కదలి సేనలు భయభ్రాంతములయి యురుకుచుండ, మైరావణుండు వారల కిట్లనియె:

కన్నడరాగము: రూపకము. (ఒరియేమి) వలె.

పొ॥ నేల సేనలార భయపడ॥ నే॥ అవలీలచాల మట్టి రణకేళియందుఁ జోకార్పరె॥ నే॥ సుమజాలసులకు మనకు సమశీలులనఁగ నెంత! రణశీలంబు జూపి యెదిరించి మొంది ప్రోదిరె॥ నే॥ పరిపంథులను వధించి మనబంధునైనమట్టి దశకంధరునకుఁ బ్రీతి శుభమొంద నేఁడు గావింపరె॥ నే॥ ధగమోక్షగుణమ్ము వడి శిక్షచేయ లేని మనరాక్షసత్వ మేల దృఢదీక్షబట్టి పోరాడరె॥ నే॥

వ. అని వారిని బురికొల్పిన నసమ్మసర్వరిపుయి నిసతిసాయకమ్ములు గ్రుమ్మిన, నమ్మేటబయలు నెదురీయక.

క. ఒక్కొక్కశరము దనువున
నెక్కిడి తెగ నిండ దిగిచి యెడ దగులగఁ దా
గ్రక్కున సందఱ నైచుమ
నొక్కమ్మడి గ్రుంచె నసుర యోధుల నెల్లన్.

వ. ఇట్లు క్షణంబులో వారిని నుఱుమాడించినఁ గని, మైరావణుండు మేఘవల్లభ ఘటకసంచర్మిగ ఖరముఖ సింహముఖ సర్పముఖ కర్కోటకముఖ మండముఖాది ప్రధానుల యుద్ధంబునకుఁ బురికొలుప, వారు సింహనాద భుజాస్ఫాలనంబులుఁ జేయుచు ననేక కోట్ల రాక్షసదళంబులతో వచ్చి తాకి,

కీర్తన: రూపకము (జనకనామ) వరుస.

భళిరె మాతోడ కలిసి పోరాడ గలరె మాప్రోడ! గడువడి జూడ బలువైన బాణములు బలిపమీ ప్రాణములు నిలువన్ గలవే కాయంబులలో! నిలలో శూరులె॥ భళిరె॥ ఆరావణాసురు డవనిజనే తెచ్చె; మైరావణుం డన్న నాటి మిమ్మే తెచ్చె; నీ రసాతలము జేరితి రిటనుండి మీ రేరీతిన్ మహికిన్ జేరన్ నేరుతురింకన్॥ భళిరె॥ మాయలు నేర్చిన మాతోడ డీకొన మీ యబ్బతరమా నె మిమ్ము విడుతుమా! కో యని శ్రీమోహనగుండేశ, రణములోఁ గూరుచు జేయుచు డాయుచు ద్రోయుచు బాయుచు దరమే॥ భళిరె॥

వ. అని ప్రసంగంబులు జేయుచున్న దానవమంత్రులను గద్దించి మరున్నందనుం డుద్దండంబుగా సడ్డంబు వచ్చి,

తో: శ్రీరామునితోఁ బోరు శక్తిగలవారా! దానవులారా మారాడక మీనోరులు మూసుక మరలిరండు ననుఁ జేర॥ రా॥ ఒక్క ప్రొక్కుకే యుక్కడఁగి మీ దుర్వాని గూలఁగఁ జేసి। యిక్కడనే దేవికిఁ బలి యిచ్చెద మక్కువమీరఁగఁ గోసి॥ రా॥

వ. అనిన, వారిలోవారు నవ్వుకొనుచు నిట్లనుచున్నారు:

పీలు రాగము: ఆదితాళము—(తల్లి) వరుస.

అబ్బా యబ్బా కోతిగదబ్బా! పైబడు నబ్బా! తిను నిపుడబ్బా॥ దెబ్బలిపలేఁ బెడ బొబ్బలిడుచు నా దెబ్బఁ జూడుమని గొబ్బున వచ్చెగ॥ దబ్బా॥ కోఁతితోడ మార్కొని పోరాడఁగ యాతుధానులకు జేతనౌనె పదా॥ దబ్బా॥ తీయనిఫలములు గాయలు బెట్టుదు! పాయక నిది మనపైకి రానుపదా॥ ద॥ ఘనమోహనపురీశుని దన వెనుకను నునుచుక మనపై దురువడి వచ్చెగ॥ దబ్బా॥

వ. అని యుపహాస్యంబులాడుచు లెక్కపెట్టక ముసల ముద్గర ప్రాస త్రిశూల భిండివాలాది సాధనంబులు పైఁ బఱపి సింహనాదంబు జేసిన యాంజనేయుం డుప్పొంగి,

ఉ. కొందఱిఁ బాదఘట్టనలఁ, గొందఱి వాలముఁ జుట్టి మోదుటన్,
గొందఱి ముష్టిఘాతములఁ, గొందఱి జానులతోడఁ గుమ్మటన్,
గొందఱి దంతపాటనలఁ గో యని కూయుచు నుండువారలన్,
మ్రందగఁ జేసె నొక్కక్షణ మాత్రమునన్ హనుమంతుఁడయ్యెడన్.

వ. ఇట్లు హనుమంతుని చేతఁ దన మంత్రులు సేనాధిపతులు సైన్యంబులు నశించిన నలిగి మైరావణుం డైరావణ సహితంబుగా సహస్రతురంగ విరాజిత దివ్యకనకస్యందనం బెక్కి వచ్చి నారి సారించి మారుతి కిట్లనియె :

కమాచ్ : ఏకతాళము—(రామాభూ) వలె.

రారా ! మాపయిన్ బోరఁగ నేరా శూరుండ వయిన॥ రారా॥ వారు వీరనక మేరు పెంపులేక మారుతి మారితి వారీతి గాటింపఁగను॥ రారా॥ తోఁక ద్రిప్పుచును, సేక వెట్టుచును, డీకొని చేకొని పైకొని పోకార్చితివి ॥ రా॥ మోతుగుండధవుముఖ్యభక్తుఁడవు ! వీక్షింతు శిక్షింతు భక్షింతు వృక్షాటవర॥ రా॥

వ. అని దట్టించి పలికి కొన్ని బాణంబులు వైచిన నవి రాముండు నడుమనే త్రుంచి యిట్లనియె :

క. నన్నుఁ గదా కొనితెచ్చితి !
విన్నఁగ చరుపయిని శరము వేయఁగ నేలా !
నన్నే వ్రేయుము మార్కొని !
వన్నెయు వాసియును దెలియ వచ్చును బిదపన్.

వ. అనిన వాఁడు రోషించి నిశితాస్త్రంబులు గణనాతీతంబుగా బ్రయోగించిన రాముం డవి తన శరంబులచే వారించి యొక్కయమోఘాస్త్రంబు వింట సంధించి విడిచిన,

తో: అది చని యాతని రథరథ్యంబులు నవసిఁబడఁగఁ వడిఁద్రోసె!
కలక మఱియొక కదుపును వ్రేయఁగ వారి ప్రాణములు దీసె॥ రా॥

వ. ఇట్లు ప్రాణంబులువాసి యవనింబడి యంతలోఁ బునర్జీవితులై కదిసి,

కీర్తన: ఆదితాళము—(ఏదిరా) వలె.

మమ్ము గెలుతురా! సమరమ్ముఁ జేతురా॥ అమ్ముల ముంచి, రొమ్ముఁ గలించి, మిమ్ముల ద్రుంచి, ద్రింగుదు మెంచి॥ మమ్ము॥ తుక్కు దైత్యులఁ బడఁ గ్రుక్కినట్టుల మక్కువయించి, మ మ్మెదిరించి, త్రొక్క దలంచి, సిక్కేరు మించి॥ మమ్ము॥ మోక్షపురవర, యిక శిక్షయగు ధర రాక్షసులందు లక్ష్యము లేదు; యీక్షణమందు నిలగూల్తు మిందు॥ మమ్ము॥

వ. అని చెప్పుచుఁ గొన్ని మార్గణంబులు వైచిన రాముండు లక్ష్మణునితో.

క. మృతులై వీరు పునర్జీ
వితులయి మనమీఁది కిపుడు వెడలెద రిదియ
ద్భుతముగ నున్నది సోదర
బ్రతుకున కేదయిన మందుఁ బడయుఁగ బోలున్.

వ. ఐనఁ జూత మని యెంచి,

తో: పటుసాయక మొక్కటి యెక్కిడి తప్పక లక్షించియు వ్రేయ। కుటిలరాక్షసులు గూలి లేచి యప్పటివలె దనుపయిఁడాయ॥ రా॥

వ. రాముం డాశ్చర్యపడి మగుడ యుద్ధంబునఁ దగులువడియె. ఇట్లు నూఱుపర్యాయములు విసువులేక రాముండు హతంబు చేసినను పునర్జీవితులై వచ్చుచుండిరి. ఇదిగని యా రహస్యం బెఱుఁగఁ గోరి,

తో: హనుమంతుండు పత్తనమునకై జని యందొక నాతినిగాంచి। వినయంబున నామెను లాలింపుచు దనముచ్చట వివరించి॥ రా॥

వ. ఇట్లని యడుగుచున్నాఁడు:

కమాచ్: ఆదితాళము-(ఇటురమ్మా) వలె.

ఏ మమ్మా కుటిలకుంతలా! అమ్మైరావణ మైరావణుల నమ్ముల గూల్చిన నపుడు లేతురే॥మమ్మా॥ మృతులగువారు బ్రతుకుట గలదే! క్షితిలో మా కద్భుత మగు నిదియే॥ మమ్మా॥ వారు మగుడ లేవక యుండుటకుఁ గారణ మెఱిగినఁ జేరి తెలుపుమా॥ యమ్మా॥ పోతు గుండరాముండు నీకోరిక యీక్షణమున నెఱవేర్పఁగల డదే॥మ॥

వ. అని యడిగిన నామె సంతసించి యిట్లనుచున్నది:

సీ. నాగకన్యను నేను; నన్ను భోగించుట
కై రావణుఁడు దెచ్చె నయ్య యిటకు !
మైరావణుండును మారుకేళినిగూడ
వచ్చునిత్యంబును వలపుగదుర;
వానితోఁ గూడిన వీనికి గోపంబు;
వీనితోఁ గూడిన వానికలుక;
ఇద్దఱితోఁ గూడి యేనుఁ గృశించితి
జవసత్వములు బోయెఁ జాలు! వీండ్రు
జచ్చిపోవుట నాకును సమ్మతంబె !
యైన శ్రీరామచంద్రుఁ డహర్నిశంబు
నన్నుఁ గూడుట కొప్పిన, నగచరేంద్ర,
వాండ్ర గుట్టు దెల్పుదును నవశ్యముగను.

వ. అనిన, నాంజనేయుండు,—

తో: రాముని కడు, భారంబుచేతఁదగ-నీమంచమువిఱుఁగకయ। భామిని యుండిన భ్రాంతిదీఱనిదుఁ బరగఁ గూడు దప్పకయ॥రా॥

వ. ఇందుకు సందియంబు లేకఁ దెలుపు మని యడిగిన నామె యిట్లనెః:

శహానరాగము : ఏకతాళము-(ఎంతని నే) వలె.

హనుమంతా, గుణవంతా, వినుపించెద నంత! మైరావణుమర్మంబును॥హ॥ మునుపు దుమ్మెదల ముంటఁ గ్రుచ్చుచుండినఁ గని బాలకు

లను పీ రుడిపిరి॥ హను॥ భ్రమరంబుల్ తమచావుల్ బాపినవారిఁ గని సమరంబున మీాకుఁ జా వొందవినతఁతెరి॥ భ్రమ॥ అమృతంబును గాయములఁ దెచ్చి యిడె మిముఁ బ్రతికింతుము మే మని యనె నవి॥ హనుమంతా॥ అదిమొదలున్ మొదబొదలఁ యాపట్పదములు వదలకయున్నవి వారిపడకలను; అది వెదకియు వానిని జదుప మోక్షపురసదనుని చేతను జచ్చెద రసురులు॥ హనుమంతా॥

వ. అని తెలిపిన నానందించి హనుమంతుండుఁ దత్క్షణంబున వారినిద్రాస్థానంబునకుఁ జని పానుపు నాశ్రయించియున్న తుమ్మెదలను గాంచి,

గీ. కోటికోటాను సంఖ్యలఁ గూడియున్న
తుమ్మెదల నెల్లఁ బట్టి వాతూలసుతుఁడు
పరగ మర్దించుచుండిన భయమునొంది
యొక్క తుమ్మెద యతనికి మ్రొక్కి పలికె.

కీర్తన: ఆదితాళము-(కనలి) వలె.

శరణు తరుచరవర, నన్నుఁ బ్రోవవే! బరువడి మమ్ముఁ జంపు పనిమాని కరుణింపు వెఱచి నీమఱుఁగునఁ జొరితిని గావవే॥శరణు॥ అమృతమువల్ల నసురుల నెల్ల నమృతుల జేయుచుంటి; మది యిఁకఁ జేయమంటి; నమరారు లడఁగెరు; సుకుమార శుభము॥శరణు॥ వర మోక్షగుండ వాసుఁడు నిశితశరములు వేయ వారుఁ జత్తురు; లేవబోరు; మఱిమీారు ధర జేరుదురు ధీరు లగుచు॥శరణు॥

వ. అని బహువిధంబులఁ బ్రార్థించిన నాభ్రమరంబును గటాక్షించి చంపు టుడిగి హనుమంతుం డిట్లనియె:

తో: భ్రమరమ ! నీయిష్టము చొప్పున నిను సమయింపక విడుతుఁ । గ్రమమునఁ బ్రత్యుపకార మొకటి చేయుము లేకున్నను నడతు॥ రా॥

వ. అది యేది యనిన వినుము.

క. ఐరావణభోగాంగన
యారూఢిని బవ్వళించు నామంచంబున్
జేరి యది తొలిచివేయుము
వారణభక్షితకపిత్థఫలభంగి నన్.

వ. అతుమ్మెద తమజాతి జంతువుల ననంతంబుగాఁ దోడితెచ్చి నాగకన్యయొక్క మంచమును క్షణమాత్రములోఁ దొలిచి తొఱ్ఱఁజేసి యథేచ్ఛాం జనియె. పిమ్మట హనుమంతుఁడు రాముని౯ జేరె. అంతలో-

తో: రాముఁడు దివ్యశరం బొక్కటి బీరంబున నెక్కిడి వైవ| నామైరావణ-మైరావణు లటు హతులయి-పడి రా దిగువ॥ రా॥

వ. అంత జయజయ శబ్దంబుల దేవతలు రాముని నగ్గించిరి. పిదప హనుమంతునితో స్వామి యిట్లనియె:

తో: ఈరాజ్యంబును నెవరికిఁగట్టుద మెవ రయిననునున్నారా॥ మారుతి! యెఱిఁగిన మఱి రప్పింపుము వారి కిత్తు నింపారా॥ రా॥

వ. అనిన, హనుమంతుండు—

హంసధ్వని : ఆదితాళము - (సదాపే)పలె.

భజే రామచంద్రప్రభో, యవధారు జగద్విభో॥ భజే॥ శూరుఁడు భక్తుఁ డొకఁడు సుగుణుఁడు గల డిచ్చట॥భజే॥ వాఁ డెవఁడన్నను నాఁడు లంక కే నోడక జనినపుడు నొక చిత్రము జరిగెను॥ భజే॥ లంకఁ గాల్చి వాలముఁ జల్లార్పఁగఁ లవణాబ్ధికిఁ జేరి యం దుమిసితిఁ గళ్ళెను ॥భ॥ మకరము మ్రింగిన నది గర్భంబై మకరధ్వజుఁ డనఁగ నొకఁ డుద్భవ మయ్యెను॥ భ॥ మైరావణుకడఁ జేరె నాతఁ; డిడు; మీరాజ్య మతనికిఁ వరమోతుపురీశ్వర॥ భ॥

వ. అని వేడిన సమ్మతించి మకరధ్వజునిఁ బిలిపించి యతనికి రసాతల లంకారాజ్యం బిచ్చి యభిషేకంబు జేయించె: తర్వాత హనుమంతుం డనుచున్నాఁడు:

తో॥ ఐరావణుభోగాంగనగల దాయముతో నే నపు డడుగ। ...రికిఁగల యానవస్మరణంబులు వాకుర్చెను దావడిగా॥ రా॥ చెప్పె ప్పుడా మెప్పుగ దనతోఁ జెలఁగి నీవు గూడఁగను। దప్పక గోరినఁ దగ ందును నే నొప్పితి నోకపరతుగను॥ రా॥

వ. అదియేది యనిన, దేవరవారిభారంబుచే నామె యుంచంబు బుగక భరించినయెడలఁ గూడున ట్లొప్పించినాఁడ గాన, నాయొడం డిక ప్రకార మామె నింటికి బోయి రావలె మహాప్రభో అని ప్రార్థించిన సమ్మతించి,

గీ. నాగకన్య గృహంబున కేఁగి యామె
చేత సత్కృతుఁడై తనచేతఁ దక్క-
రంబు స్పృశియించి మెక్కి మంచంబుపైకి
నడిపటుకుక్కన విటిగె మోయంగలేక.

వ. అప్పుడు రాముఁడు మద్భారంబునకు నీయుంచం బోగవలే నయ్యె; నింక నిన్నుఁ గలయుట లేదు. అని లేచిన, నాగకన్య రాము నకు నమస్కరించి చేతులు జోడించి యిట్లనియె:

కీ॥ ఏకతాళము—(పగమేశ్వరా) వలె.

రఘునాయకా! శుభదాయకా! నిను బాయలేనిఁక! నన్నుఁ ద్రోయ ధర్మమా! నేఁ జేయుకర్మమా! వృథాయెగా మదీప్సితం బహా తలంపుమా॥ రఘు॥ రతికేళిగోరితి; బ్రతిమాలి జేరితి; మొరాలకింపవై తివి! విరాళి ద్రోచితి॥ రఘు॥ నీచాత్మ లంటిన పాపాత్మ గావున, మహాత్మ యంటఁ గూడ దంచు నాత్మ దోచెనా॥ రఘు॥ పరిశుద్ధ జేయుమా! నన్నుద్ధరింపుమా! జగద్ధితా! శ్రీమోక్షగుండకాంత పోవుమా!॥

వ. అని యనేకవిధంబులఁ బ్రార్థించినఁ గరుణాకలితహృదయు డయి రాముండు—

గీ. తొయ్యలీ, యేకపత్నీవ్రతుండ నగుట,
నంటనిను; నీవు భవాంతరమున
నవనిసురునింటఁబుట్టి, కన్యాకుమారి
పేరఁ బెరుగుచుఁదపముఁ గావింతువేని,
జాంబవంతుని బిడ్డవై జననముగుదు
ద్వాపరమ్మునఁ గృష్ణావతారమందు
ప్రేయసిగ నిన్ను నే స్వీకరింతు!
నగుము! తపమ్ముసేసి కృతార్థవగుము.

వ. అని రాఘవుఁడు లేచి అమెను వీడ్కొని లంకాప్రయాణో న్ముఖుండయి హనుమంతున కిట్లనియె:

తో: రావణాసురుని లంకాపురమార్గము దుర్గము నటుగాన। నేవిధమున మన మేగవలయునో యెఱుఁగుదు వే నీ వనిన॥ రా॥

వ. ఆంజనేయుం డిట్లనియె:

కేదార: రూపకము. (ఆడుదమా) వలె.

శ్రీరఘుకులతిలకా మీ రపుడున్ దీఱని నిద్దుర నుండుట గారణముగ దారెఱుఁగరు॥శ్రీరఘు॥ నేనెఱుఁగుదు గానన్, యానమునైఁ యానిమిషములో నచటికి మానుగ మిము మఱి సేర్తును॥ శ్రీ॥ మన మకరధ్వజునిఁ ఘనముగ బూయనుజుఁ డెక్క, ననునీ వెక్కననిపుడే కొనిపోదుము॥ శ్రీ॥ ఈక్షణమున నరిగి రాక్షసులఁ వీక్షింతువు శిక్షింతువు మోక్షపురాధ్యక్ష లెమ్ము॥ శ్రీరఘు॥

వ. అని పలికిన నానందించిరి. హనుమంతుఁడు రాముని, మకరధ్వజుండు లక్ష్మణుని, మూపుల నెక్కించుకొని వచ్చిన మార్గంబుననే క్షణకాలంబులో లంకానగరంబుఁ జేర్చిరి. మకరధ్వజుండు స్వరాజ్యభారనిర్వహణంబు కొఱకుఁ జనియె; నంత—

క. శ్రీరామలక్ష్మణులఁ గని
యారవినందన-విభీషణాదు లమందా

పారమహానందంబునఁ
దేఱి విశేషముగ సన్నుతించిరి భక్తిన్.

వ. రాముండును వారిని మిగుల సమ్మానించి యిట్లనియె:

కమాచ్: ఆదితాళము. (కరుణాల)వలె.

వినినారే మీరు! వినినారెమీరే! ఘనులైనవారు నన్నుఁ జేరినారు! కొనిపోయినారు॥ విని॥ మైరావణుండు మటుమాయకాఁడు! ఐరావణుండు నతివిక్రముండు ॥విని॥ మాశోడఁబోరి మమ్ముఁజంపఁ గోరియేతెంచి తమపురి కెత్తుకొని చనిరి ॥విని॥ ఘన మోక్షగుండమున నిల్చియుండ నొనగూడె నండ హనుమంతు డుండ ॥విని॥

వ. లేకున్న దుర్గమమైన పాతాళలంకనుండి యాదుర్మార్గుల నిగ్రహించి క్రమ్మఱ రాఁగలుగుదుమా! అని నాగకన్యావృత్తాంతము మొదలు యావద్వృత్తాంతములు వివరించె. వారందఱు రామునిఁగొనియాడి హనుమంతుని శ్లాఘించిరి: అప్పుడు హనుమంతుండు—

తో. అసురులఁ బ్రోవఁగ నసురుల ద్రుంపఁగ నవతరించితిరి స్వామీ।తమ కేవ రఢము దాకిన విడుతురె! దాసుఁడు సేసినదేమి॥ రా॥

వ. ఆరావణద్వయమును సంహరించిన రీతిగానే యిఁక నీరావణాసురుని రూపుమాపి లోకంబు నుద్ధరింపుము! మహాప్రభో!

క. మైరావణు నైరావణు
శ్రీరాముఁడు చంపి సురలఁ రేగెనని సమా
చారము చారులు దెలిపిన
నారావణుఁ డరిగె శుక్రునారాధింపన్.

వ. దీనాననుం డగుచు రావణుండు కులాచార్యుండగు శుక్రుని చెంతఁ జేరి నమస్కరించి యనుచున్నాఁడు:

తో: ఒకదుఃఖము నా కొదవెను మునివర ప్రకటంబుగ రఘువరుచే। సకలబాంధవులు సచివులుఁ బుత్రులసమసిరి బలహీనతచే॥ రా॥

క. కావున నాకు జయం బిం
కేవిధమునఁ గలుగుఁ జెప్పవే గురువర్యా!
నావుఁడు శుక్రాచార్యుఁడు
రావణు వీక్షించి కనికరంబునఁ బలికెన్.

జంఝూటి: ఆదితాళము.

హోమముఁ జేయఁగ నీ విపు డోమనుజాశన యురువడిఁ బూనుము నియమముతో క్షేమముతో నే మంత్రము లుపదేశింతు సామగ్రులన్నియుఁ గూర్చి ॥హో॥ దివ్యమౌ రథరథ్యంబులుదివ్యచాపమును దృఢసాయకములు సవ్యముగా సాఁగినను; హవ్యవాహనుఁడు మెచ్చి భవ్యముగ నిచ్చు నీకు ॥హో॥ అంతట నిన్నెదిరించెడు నంతవారు జగమం దెవ రుండరు; పంతమున బవరమునఁ గ్రుంతువు శ్రీమోక్షగుండకాంతుని లక్ష్మణుఁ గపుల ॥హో॥

వ. అని తెలిపి హోమమంత్రంబు లుపదేశించి చేయవలయు విధులు తెలిపి శుక్రుండు పోవ్మన రావణుఁడు త్వరగా వచ్చి లంకాద్వారంబులు దిట్టంబుగా మూయించి,

తో: పాతాళంబును బరువడి బోలిన లోఁతుగల్గు మందిరము యాతుధానపతి యటు నిర్మించియు నందు జేరెఁ దాఁ గరము ॥రా॥

వ. ఇట్లు జేరి గుహాద్వారంబున కొక్కరాయి యడ్డంబు వేయించి లోపల నిష్ఠాగరిష్ఠుండైన వేదోక్తవిధిగా ననలుఁ బ్రతిష్ఠించి మధు మాంసాజ్యాది ద్రవ్యములు చేకొని వ్రేల్చుచుండె. నాధూమంబు దివినిండిన గని విభీషణుండు రాముని జూచి,

తో: స్వామి రావణుఁడు హోమముజేసెడు వ్యోమవీధి నాలీల| ధూమము లేచెను! దురమునవాని నెదుర్కొన లేరఁట పోల॥రా॥

వ. కాఁబట్టి యది సాంగంబుగాకముందే వానరులచేత హోమంబుఁ జెఱిపింపు మన రాముండు మంచి దని యాజ్ఞవెట్టిన,

క. పదికోట్ల వానరులు స
మ్మోదమున నటులంకఁజేరి మూసిన తలుపుల్
బదములను బగులఁదన్నియు
వదలక లోపలికి నేగి వారనియలుకన్.

తో. తురగశాలలను దూఱి కూల్చి రౌతులను గుఱ్ఱములఁ బొడిచి। కరిశాలలకును నరిగి మావటులఁ గరులను తుణమునవడఁచి ॥ రా॥

వ. ఇట్లు కపులు లంకాపురంబునఁ దిరిగి బహుభంగుల భంగ పఱుచుచు వెదకుచున్న రావణుని పోఁబడి దొరకకున్న విభీషణుని భార్య సరమ హస్తసంజ్ఞచేఁ జూపినఁ దత్ప్రదేశంబెఱిఁగి యంగదుండు,

తో: గుహాకడ్డముగాఁ గూడియున్న శిలఁ గూల దన్నేఁ జూర్ణ ముగ। బహువేగంబున వానరాళి లోపలఁ జొచ్చిరి మొత్తముగ ॥రా॥

వ. ఇట్లు గుహలోఁ బ్రవేశించి కన్నులు మూసికొని హోమంబు వ్రేల్చుచున్న రావణుఁగని యంగదుని యనుమతిని వానరులుఁ జెలఁ రేఁగిరి.

చేగడ: ఏకతాళము.

చెఱిచివేసిరి చెలఁగి హోమమును॥ జెఱిచి॥ తరుచరు లందఱు దానవేంద్రు మ్రొట్టి॥ చెఱిచి॥ రావణాసురుఁడు రయమున వ్రేల్వఁగ నావేళఁ జేకొన్న యాహుతులను లాఁగి॥ చెఱిచి॥ హోమగుండమున నున్న యజ్ఞేశుని దానుసమున వేతే తలగించి చల్లార్చి॥ చెఱిచి॥ ధర మోత్తగుండేసు దాసులు రావణుఁ గరముల గ్రుద్దుచుఁ గాళ్ళతోఁ దన్నుచు॥ జెఱిచి॥

వ. బహుప్రయత్నంబులు సేసినను వాఁడు జలింపక నిష్ఠాగరి ష్ఠుఁడైయున్న నంగదుం డప్పుడు,

తో: మందోదరి వరమందిరమునకుఁ బురందరుమనుమండేగి। తొందర నొందుచు సుందరి వగవగ ముందలఁ బట్టుక లాఁగి॥ రా॥

వ. రాక్షసస్త్రీ లందఱుం బెల్లుగా నేడ్చుచు మొఱపెట్టుకొనినను జోనీక మహాట్టహాసంబున గుహాలోపలి కీడిచికొనిపోయి రావణుని ముందరం జేర్చి యిట్లనుచున్నాఁడు:

గీ. రాముసతిఁ జెఱబట్టిన రాతువుగద!
రావణా, తెచ్చితిని నీదు రాణివాస
మిదిగో! విడిపించుకొనుము నీయేపుఁజూపి!
మఱుఁగు దఱుగులఁ దాఁగుట మగతనంబె!

వ. అని తూలనాడి పలుకుచు మందోదరిని విడువక వేధించుచున్న నామె భర్తను నాలింగనంబుఁ జేసికొని,

తోడిరాగము: ఆదితాళము.

దనుజేంద్ర, దిక్కు లేనిదాన నే నైతిని! వనచరుఁ డీడువఁగ వ్రాసె నానుదుట బ్రహ్మ॥ దను॥ నాకూర్మిసుతుఁ డుండిన నాకింత వెత గల్గునా! నాకేశవైరి, మనల లోకులు నవ్వ నాయె॥ దనుజేంద్ర॥ చిచ్చొడి గట్టుకొన్న చెన్నున సీత నిటు దెచ్చిన పాప మురకదీఱునె వేధింపక॥ దను॥ శ్రీమోతుకుండదేవు చేతను నోడి నీవు హోమము జేసి గెల్వఁగా మించి వచ్చినావా॥ దనుజేంద్ర॥

తో: మాయలు మంత్రము లాయగ్రజుతోఁ బోవెను సాగవుచాలు!! నీయుపాయములు నిలిపి రణంబును జేయఁ బొమ్ము కడుమేలు॥ రా॥

క. ఈహోమ మేల యిఁకఁ జనిఁ
యాహవమున రాముసాయకాగ్నులకును బూ
ర్ణాహుతి వగు; మధవా వై
దేహి నొసఁగి శరణుఁజొరుము దినకరకులునిన్.

వ. అని కఠోరంబుగాఁ బలికిన విని దశాననుండు రోషదందహ్యమాన మానసుండయి దీర్ఘనిశ్వాసంబులు వెడలఁ గన్నులుదెఱచి

భార్య పడిన బరిభవంబు జూచి చేతియాహుతులుఁ గ్రిందివైచి ఖడ్గంబు బూని,

తో: అట్టహాసమున నంగదుహస్తము నదరంటఁగ వ్రేయఁగను। దట్టున మందోదరిని విడిచి యాతఁడు మూర్ఛిలి యిలఁబడెను॥ రా॥

వ. అంత హనుమంతుండు కోపాగ్నులొలుక లేచి,

తో: కులిశనిభం బగు బలుముష్టిని పదితలలు నొవ్వఁ బొడువఁ గను,। అలిగి వాఁడు బయి కడరు నంతలోఁ, నంగదుండు దెలిసియును॥ రావణు తలలదరఁగ బొడువఁగ బీరమున వాఁడు ఖడ్గమున। నావా యుజ మఱి యంగదు గదతో నపుడు మోఁదె రోషమున॥ రా॥

వ. నల నీల గజ శతబలి మైంద ద్వివిద గవాక్ష గంధమాద నాదుల బరిఘ ముస లాంకుశ శక్తి ముద్గర తోమర గదా కుంతాది సాధనంబులఁ బొడువ, వారును రోషతామ్రాక్షులయి కాళ్లఁదన్ని, బిడికిళ్లఁ బొడిచి, పండ్లతోఁ గఱచి, గోళ్ళతో బఱికి వాలంబుతో విసరి వ్రేసి వానిని నొప్పించి వేగంబున రామునిఁ జేరి యీవార్త దెలిపిరి. అంత—

క. భార్యకు నని దశకంఠుఁడు
శౌర్యంబున నేను బోయి సమరములోనన్
సూర్యకులులఁ బ్లవగేంద్రులఁ
గ్రౌర్యము బుటమార్చివత్తుఁ గమలదళాక్షీ!

వ. అట్లుకాని నాఁడు—

తో: రామునిచే రణరంగహతుఁడనైన రమణి మోక్షముం గందు। బాములఁబడుట స్వభావము పాపికి వలదుమానుమీకుందు!॥ రామ॥

వ. సీతను బారిగొని నీ వగ్నిప్రవేశంబుచేయు మనిన, మందోదరి యిట్లనియె:

జంఝూటి: త్రిశజాతి.

బల వద్విరోధ మేల? పంబడి పోవ మేల? బాలిసిరి పుత్రు లెల్లఁ! బాలిసిరి హితులెల్లఁ! గల్ల గెలు పొందు టేక జెల్ల॥ బలవద్వి॥ శ్రీమోతుకుండవిభుఁడు శ్రీపతి యగును జూడు! మా మేటిడోడ సూడు వేములు గడుగీడు మూడు! నామాట విను నేఁడు॥ బల॥

వ. నిన్ను వధించునిమిత్తమై యిప్పుడు దశరథసుతుఁడయి యయోధ్యయందు శ్రీరాముం డన నవతరించె. ఇది నిశ్చయంబు; కాదేని త్రిలోకవాసుల నొక్కపెట్టున మార్కొనఁ జాలినయింద్రజిత్తు లోనగు శూరుల జయింపఁగలుగునా! నీకును జయింపరాదు. వినుము—

తోడిరాగము: ఆదితాళము-(ధరణు)వలె.

శ్రీరామునితో సరివా రెవ్వరు ధర॥ శ్రీ॥ దోరెను దాటకి; దోర్లెవిరాధుఁడు; మారీచుండును మ్రగ్గిస్రగ్గెధర॥ శ్రీ॥ ఖరదూషణు లే గతిఁ బట్టిరో! సోదరిపరిభవమును బరికింపు ధర॥ శ్రీ॥ అతికాయుఁడు మొదలైనకుమారుల గతి యేమైనది! కనుపడదా! ధర॥ శ్రీ॥ ఎవరిని బెట్టుక యేగెద వని కిఁక నవని మోతుకుండాధిపుపై ధర॥ శ్రీ॥

వ. ఈ సారిపోయిన నీకు మరణంబు దప్పదు జరామరణంబులు లేకుండ మాతండ్రి నాకు వరం బిచ్చెను గాన, నేను సహగమనంబుఁ జేయ ననువుగాదు. వ్యర్థముగాఁ బగఁ బూని చచ్చుటకంటె—

తో: మనవిభీషణుని మర్యాదగ రమ్మని నీరాజ్యము గట్టు॥ చనువున సీత నొసంగి రాఘవుని శరణు జొరుము; చేపట్టు॥ రా॥

వ. అనుమానీయుని కొలువుచేయుటకంటె పరం బేదిగలదు. నిరుపాధికశాశ్వతమై కుంతసామ్రాజ్యం బేల వచ్చునని బోధించిన, భామినికి రావణుఁ డిట్లనియె:

క. నాకొడుకు లెల్లఁ గూలిరి!
నా కిరాజ్యం బి కేల? నగరంబేలా?
రాకొమరు శరణుఁ జొచ్చిన
నాకస్థులు నన్నుఁజూచి నవ్వరె చెలియా!

వ. కాఁబట్టి నేను సీత నిచ్చిశరణుఁ జొచ్చుటలేదు. యుద్ధంబుఁ జేసి గెలిచెద. గెలుపు లేకున్న రామునిచేఁ జచ్చిముక్తిని బడసెద. నీవు జింతింపకుము! తలఁగు మని రావణుండు యుద్ధసన్నద్ధుఁడై, —

రావణుని మూఁడవయుద్ధము.

తో: ఇరువది కన్నుల నురుకోపాగ్ను లనేకకణములై రాల। చరణ ఘట్టనను ధరణి యదుర దిక్కరులు బెదరి కడు సోల॥ రా॥

వ. ప్రస్థాన భేరి వేయించి సకలాభరణభూషితుండై కోటిధ్వజఘంటికాసంభరిత దివ్యస్యందనారూఢుండై బరశు ముద్గర ప్రాస భిండివాల గదా పరిఘాది సాధనంబులు ధరియించి యసంఖ్యాత రాక్షస దళంబులు నేల యీనిన ట్లుభయపార్శ్వంబుల నడవఁగదిలి రణభూమిఁ బ్రవేశించె. అయ్యవసరంబున —

తో: భూమిధ్రంబులు భూమీరుహములు బూని వానరులు దెచ్చి। తామసమున నాదానవసేనల తలలు వగులఁగా వైచి॥ రా॥

వ. గద్దించి మిన్ను బ్రద్ద లగునట్లు కేకలు వేయుచున్న వానరుల పయికిఁ గదిసి, ఖడ్గరోమ సర్పరోమ వృశ్చికరోమాగ్నివర్ణులను రాక్షసులు నలుగురు భీకరంబుగా నూరొత్తి,

కమాచ్ రాగము : రూపకము.

ఎందుఁ బోక నిందు నిల్వుడీ! ముందర రిపుసందోహములం దోలిన చందముగా॥ ఎందు॥ పొందుగ నామందర మీపందెంబులు పనికిరావు! చిందర వందరఁ జేసి పురందరముఖులందఱుఁ గన, బ్రమందింతుము నిందింతుము॥ఎందు॥ మోక్షగుండపతితోడను రాక్షసులు గెల్చుటకై యీక్షణమున వచ్చినార! రూక్షాక్షుల వీక్షింతుము శిక్షింతుము భక్షింతుము॥ ఎందు॥

వ. అని పలికి కసిమసఁగి బాధించుచుండిన, నాంజనేయుండు ఖడ్గరోముని, నంగదుండు సర్పరోముని, నీలుండు వృశ్చికరోమునిం దాఁకి,

తో: కడుభయంకరముగా యుద్ధంబును గావించి యనంతరము। వడిఁ జెడఁ జేసి ధ్రువంబుగ దనుజుల మడియించిరి తీవరము॥ రా॥

వ. తదనంతరము పంద్రెండుమూర్తు లేకీభవించిన మార్తాండు భంగి మండిపడుచు నగ్నివర్ణుండు నిజశరీరజనితాగ్నికణంబులచే వానరాటవుల దహించి మట్టూపుచుండినఁ గోపించి రాముఁడు——

తో: వరుణబాణమును వడిసంధించిన వాడిమిడిగి దానవుఁడు, ధరణినిఁ గూలెను; దానిఁ గనుంగొని తామసమున రావణుఁడు॥ రా॥ దశవదనస్థితదంతఘట్టనముఁ దగ సలిపినమాత్రమున। దశదిశలు ప్రతిధ్వను లిచ్చె వసుంధర గంపించె భయమున॥ రామ॥

వ. ఇట్లు తన ప్రతాపంబు జూపి సింహనాదంబుఁ జేయుచు, రామున కభిముఖంబుగాఁ దనరథంబును బఱపించి రావణుం డిట్లను చున్నాఁడు.

సావ—కీర్తన: రూపకము—(వేటాడు) వలె.

నాసరి యెవరు పోర॥ నాసరి॥ నాసరివా రెవ్వరు విను: నాకమర్త్య పాతాళము లీసున నే విహరించితి; వేసరక యవీక్షించితి॥ నాసరి॥ గరుడోరగ విద్యాధర గంధర్వాప్సర చారణ సుర గుహ్యకయక్ష నిశాచర కిన్నరవరులందును॥ నాసరి॥ కైలాసాచలమెత్తితి! శూలిని నే మెప్పించితి! పాలించితి లంకను బహుకాలం బజవరబలమున। నాసరి॥ మానవమాత్రుఁడ వీ వసమానబలుని న న్నెదురఁగ బూనుదువే! మోక్షగుండపురవల్లభ! వివరించిన॥ నాసరి॥

వ. అనిన, వానియవలక్షణ ప్రసంగంబునకు రాముం డేవగించి నవ్వుచు నిట్లనియె:

క. నేవినియే! యుంటిని మును
నావాలినిఁ గార్తవీర్యు నాహవమందుబలు
నీ వెదిరినట్టివిధమును
రావణ, చెప్పంగ వలెనె! రమ్మిఁక ననికిన్.

వ. అనినమాటలకు రావణుండత్యంతరోషసంభరితస్వాంతుండయి,

తో॥ భానుపంక్తికి జను స్వర్భానునిగతి భానుకులుని పయి కడ రి। దానవనాథుఁ డుదగ్రబాణములు దలగఁక వైచెను దోడరి॥ రా॥ అందుకుఁ బ్రతిసాయకములు శ్రీరఘునందనుఁ డటు వేయఁగను। జిందర వందరఁ జేయుచు దనుజుఁడుఁ జెలఁగుచు బైకొనఁ దగును॥ రా॥

వ. అప్పుడు దేవసారథిని మాతలినిఁ జూచి ఇంద్రుఁ డిట్లనియె:

హిం- కాఫి- రూపకము- (శివశివవి) వలె.

మాతలి! గనుమా! సీతాపతి యాతుధానపతిపోరుట॥ మాతలి॥ భూతలమున రాము డుండ, నాతఁడు రథమం దుండుట, నీతిగాదు నిశ్చయముగ॥ మాతలి॥ వినుమా యదనుస మన మలరఁగ మనరథ మును గొనిచనుమా! మనకులుఁడగు మోక్షగుండ ఘనుఁ డల్లదె మనకొఱకై దనుజేంద్రుని దాఁకి పోరె॥ మాతలి॥

వ. అని తెలిపిన, మంచి దని యతండు దివ్యరథం బాయత్తంబు చేసికొని వాయువేగంబున్మించు తురంగంబులఁ బూన్చి, శీఘ్రంబున భూస్థలికి వచ్చి రాముఁజేరి రథంబు దిగ నమస్కరించి యిట్లనియె:

తో॥ దేవరథం బిది దేవర, మీకై దేవేంద్రుఁడు బంపఁగను। దీవరమున నేఁ దెచ్చితి నిప్పుడె దీని నెక్కుడింపుగను॥ రా॥

వ. దానవాధముండు రథస్థుఁడై యుండ దేవరవారు దిగువ నుండ ధర్మంబుగాదు. నేసారథినయ్యెద. దయచేసి యీరథం బెక్కి యా దుర్మార్గునిఁ దెగటార్చి లోకంబు లుద్ధరింపుము. దేవా! మహానుభావా! అని వేడిన, శ్రీరాముండు —

తో॥ అలవిభీషణుని ననుమతిఁగైకొని వలఁగొని యారథ మెక్కె। జెలగుచు నుదయాచలమెక్కిన రవివలె నేకడుఁ బెంపెక్కెన్.

వ. ఇట్లు దేవేంద్ర ప్రేరిత రథంబుపై శ్రీరాముం డెక్కి యుద్ధారంభ కుతూహలచేతస్కుండయి వింటనారిసారించిన నారవంబు

నకు జగంబులు గంపంబునొందె. అంత రామ-రావణ సంగ్రామరంగంబు దిలకించు తలంపున దేవ గంధర్వ కిన్నరాప్సరఃపన్నగ చారణ విద్యాధర కింపురుషయక్షగణంబులు విమానారూఢులై విలోకించుచుండిరి. అయ్యవసరంబున-

క. కరియును గిరియును, వరకే
సరియును గేసరియు, జలధి జలధియు, మఱియున్
గిరియును గిరియును, దాఁకిన
కరణి నసదుగాక పోరఁ గడఁగిరి బలిమిన్.

కీర్తన: రూపకము. (వినుడిభూప) వలె.

రామ- రావణుల రణము భీమమై వేమఱుజూపట్టె! విభ్రాంతి నట్టె తామసములను నిద్దఱు సమబలముల నేమఱి జయకాంక్షలతో నెసఁగెన్ నిలువకఁ బెనఁగెన్ ||రా||

రాక్షసాస్త్రము రావణుఁడు వేయు, రాముని నది రయమునఁ గదియ, నక్షయ మగు వైష్ణవాస్త్రముచే దానిఁ దత్క్షణమందున్ ద్రుంచెన్; దశరథ తనయుఁడు మించెన్ ||రాము|| అంతవాఁ డురగాస్త్రము దొడిగి పంతమున నేయ, బహువడి గదియ, వింతగ శ్రీరఘువీరుఁడు గరుఁడాస్త్ర మెంతయు నెక్కుడి వేసి వధించెన్, బీరమడంచెన్ ||రామరా|| కరిముఖాస్త్ర మాసురుఁడు సంధించి కర మొప్ప వేయఁగా నది గదియ, వరమోక్షగుండనివాసుఁడు రాముఁడు నరసింహశరంబును దాఁ బఱపెన్, దానిని జిదిపెన్ ||రామరావణుల||

వ. కల్పాంత సమయమహాగ్నిచందంబున మంటలు మండుచు భయంకరాకారంబుగాఁ దనరు శూలంబుఁ గేల ధరించి గిరగిరఁద్రిప్పి రాముని జుఱ జుఱఁ జూచుచు,

తో: శూలము వైచిత్రిఁ జూడుము వచ్చెను గాలాగ్నులు గ్రక్కుచును । యాలములో నీయనుజుని నిన్నును నేలను గూలుతు నికను ||రా||

వ. అని పలికి శూలంబు వేసి సింహనాదంబు సేసె. అంత నా శూలం బగ్నికీలలఁ జిమ్ముచుఁ బైకి వచ్చుటం గాంచి రాఘవుం డఖండ రణపాండిత్యంబు మెఱయ,

శ్లో: పాకశాసనుఁడు బఱపిన శక్తిని భీకరముగ వేయగను
బ్రాకటముగఁ జని పటుశూలంబును బ్రద్దలు సేసెను దగను ॥రా॥

వ. అప్పుడు రావణుండు గనులయందు విస్ఫులింగంబులు రాల వింశతిభుజంబులుఁ జఱచుచు మహోగ్రసాయకంబులు పెక్కులు వైచి సారథిని హయంబుల నొప్పించి కేతనంబు ఖండించి మఱికొన్ని బాణంబులు రామునిపయి వైచిన వాని ధనుర్విద్యాసామర్థ్యంబునకు రాముం డచ్చెరు వొందుచుండ, నింతలో నగస్త్యమహాముని వచ్చె. ఎట్లనిన,-

సురటరాగము: ఆదితాళము.

భజామి శ్రీరామమ్ మనసా భజామిరామ్ భణ్డన భీమమ్ ॥
భజామి ॥ నిజదాసమనోమ్బుజవనధామమ్ సుజనజపిత భాసురనామమ్
అజరుద్రార్చిత మసురవిరామమ్ ॥భజా॥ అక్షయ మమలమనాద్యమ్
నారాయణకవిరక్షమ్ యతిపక్షమ్ మోక్షకుణ్డసత్పర వరదక్షమ్॥భజామి॥

వ. ఇట్లరుదెంచి యగస్త్యుండు శ్రీరామునిఁ గాంచి యిట్లను చున్నాఁడు.

క. విజయార్థియైన మనుజుఁడు
నిజముగ నాదిత్యహృదయ నిర్మల మంత్రం
బు జపించి యని యొనర్చిన
సుజనావన జయముగల్గుసూ ! నిక్కముగన్.

శ్లో: కావున నీ వటు గావించినయెడ, రావణుఁ డని మొనఁ దెగును; ఆవల కార్యము లన్నిదీఱు భువనావళికిని మే లగును ॥రామ

వ. అని పలికి శ్రీరామమూర్తికి సౌరమంత్రం బుపదేశించి తదనుష్ఠానవిధానంబు లెల్ల బోధించికుంభజుండు మఱచ్చెంజనియె. అంత

తో: ఆయగస్త్యముని యుపదేశంబున వరమంత్రరాజమును।
బాయక మదిని జపంబుఁజేసి రామభద్రుఁ డొందె దేజమును॥రా॥

వ. అంత రాముం డత్యంతపరితాపంబునఁ బ్రళయకాలాభీల జాజ్వల్యమానమహానలంబు చందంబున వేఁడి చూపుచుఁ బ్రచండ మార్తాండమండలమయూఖకాండోపమకాండమ్ము లఖండమ్ముగా బఱపినఁ, బ్రతివేయ నోపక నిర్విణ్ణుండయి యున్న రావణుఁ గాంచి రాముం డిట్లనియె:

బేహాగ్ : ఆదితాళము - (పోనియ్యి)వలె.

చూపుము చూపుము నీవడి । యింకఁ జూపుము! ఓపికతో ఘోరరణనైపుణిగలవాఁడ వయినఁ॥ జూపు॥ బాపురే నీపురాకృత పాపము నాదృష్టిపథము దాపున జేరిచె నిన్నుఁ బాపము! వేవేగ మత్పరితాపము గోపము నీదురూపము మాపెదఁగాక॥ చూపు॥ బెంకువడి చేష్టలుడిగి యుండనేల? గుండెగల మగండ వయిన, రమ్ము తీవ్రకాండములు పఱపి తలపండు దుల్చుకున్న మోతుగుండవాసుఁడను గాను॥ జూపుము॥

తో: వారిని వీరిని వడిగెల్చితి నని వదరుచునుంటివి గదరా!।
యూరక నిటు నిట్టూర్పులు బుచ్చుచు నుండ నేల బైకొనరా॥ రా॥

క. మము డాగురించి సీతను
బ్రమదంబునఁ దెచ్చినట్టి పందెంబులుని
త్యము బచరించిన ఫలమే!
సమయం బిది! చూపు నీదు శౌర్యము నాపై.

శంకరాభరణము : చాపుతాళము - (మేలైన)వలె.

ఉండు నీకండలుఁ జెండి భూతములకుఁ బండుగఁ జేసెదను! నండగఁ! దిరిమూర్తు లడ్డమగుచునిలిచిన నైన విడువను నిను॥ఉం॥ ఆయజు మెప్పించి యధికమౌ బలమును నాయువుఁ బడసినావు! మాయావిధం

బులు మఱి నేర్చి దిక్కులు మూర్కొని గెలిచినావు॥ ఉ॥ రమ్మ మోక్ష గుండ రనుండ నగు నేను రణమున నిను ద్రుంతును! సమ్మతిగాకున్న జనకజ దెచ్చి శరణుజొరుము గాతును॥ ఉ॥

వ. యుద్ధంబుఁ జేసి జయించుట యొండె, చచ్చుటయొండె కాక, యిట్లలతింబోలె నిర్విణ్ణుఁడ వయియుండుట రణధర్మంబా! ప్రాణంబుల పయి యాసయున్న త్వరగా సీతను దెచ్చి నా కిచ్చి శరణుజొచ్చుము. రక్షింతు. అని పలికినవాక్యము లగ్నిసమంబులై తనను గాల్చిన మహా గ్రహంబునొంది పదఘట్టనంబుఁ జేసి యాతుఁ గఱచుచు రావణుఁ డిట్లనియె;

కీర్తన : ఆదితాళము – (మాతామహు)వలె.

బలహీనుల రాక్షసులఁ బట్టి కొందఱను ద్రుంచి గెలిచితి నను కో బోకుము! ఓరామచంద్ర, తెలిసి వచ్చి నన్నుఁ దాకుము॥ బల॥ లావున గంధర్వ యక్ష దేవతాదిక్పాలకుల చేత జెడఁగొట్టినాఁడను; ఓరామచంద్ర నీ వనఁగ నెంత నాకును॥ బల॥ మోక్షగుండ వాస, సీత మ్మని నిన్నుఁజంపిగాని దీక్షతో లంకకుఁ జేరను; ఓరామచంద్ర, యీ, క్షితిఁ గూల్పక మానను॥ బల॥

వ. అని పలికి దిగంతంబు లల్లాడునట్లు పెల్లున నార్చి పెక్కుసా యకమ్ముల రఘురాముని బొదివిన రాముండుఁ గోపించి,

పంచచామరము.

సురాదులన్ జయించినట్టి చొప్పుగాదు నిన్ను నీ
ధరిత్రిఁ గూల్పఁ బుట్టినాఁడ; ధాత యిచ్చి నట్టి యా
వరంబులెల్ల నీ రొనర్తు వచ్చె నాదుబాణముల్!
భరించి నిల్వ పాటి పోక, పఙ్క్తికంఠ, మెచ్చెదన్.

వ. అని పలికి, తాటకమథనకాలమందు విశ్వామిత్రుం డిచ్చిన సాయకంబులు దలంచి పుంఖానుపుంఖంబులుఁగా బ్రయోగించిన నిలుప రింపలేక రావణుండు మూర్ఛిల్లినఁ గని,

తో: వారక సుర లంబరమున నవ్వుచు సారెకు హేళనసేయన్।
సారథి రథమును సమరభూమికిని దూరముగాఁ గొనిపోయెన్॥ రామ॥

వ. అంత గొంతవడికి రావణుండు మూర్ఛదేఱి సారథిం గని యిట్లనియె:

తో: 'ఓరీ! రాముం డురువడి నవ్వఁగ సారయశము కొఱవడఁగా।
తేరుదూరముగఁ దెత్తురె!' యనవుఁడు, తెలిపె సారథి వినయముగా॥ రా॥

క. రథి సంకటంబుఁ గని సా
రథి రథము మరల్చు టెల్ల రణధర్మం; బా
విధ మనుసరించితిని; న
న్నధిపా, రిపు పక్షపాతి ననితలపకుమా!

వ. అనిన, వాని వివేకంబునకు మెచ్చి, మరల రథంబును రాము నిపైఁ బఱపించి, త్రిలోకకంటకుండు విశేష భయంకరంబుగ—

ఆరభిరాగము : ఆదితాళము – (కొలువైయున్నాడే) వలె.

విడిచెన్ బాణములు! శ్రీరామునిపయి॥విడిచెన్॥కడుకోపాగ్నులు
వెడలిజగంబుల కుడుకు బుట్టింపఁగఁ జిడుముడిపాటుతో॥ విడిచెన్॥
ప్రధనరంగమున బలము గణియించి వివిధంబు లయినపృథుశరములు ధనువున సంధించి, యాకర్ణాంతం బధికబలంబున నల్లెబిగియించి పేరుగ్గడించి, రథ హయ సారథులను గుఱిగాంచి, రౌద్రము మించి॥విడి॥
శివిని దిశలఁ బ్రతిధ్వను లీన, నంతకుఁడో యనఁ, దావెలసియుఁ గోదండము ద్రెవ్వ, శ్రీమోతుకుండదేవుని దేహము గడువడి నొవ్వఁ, దనసారథియు 'రావణ సై' యని రయమున దువ్వఁ, బగవారు గ్రువ్వ విడిచెన్!

వ. ఇట్లు విజృంభించి రావణుండు బాణవృష్టిని ముంచిన, రాముం డతిరోష కషాయితాత్ముండయి,

తో: ఇంద్రుని పంపినవింట సాయకములెక్కు-వెట్టి వ్రేయుచును।
నింద్రవైరియే పెల్ల నడఁచె నాయినకులుండు డాయుచును॥ రా॥

వ. వీరరసావేశంబు వెల్లివిరియ రావణుం డిట్లనియె:

పంచచామరము.

పరాక్రమంబుఁ జూపునంత బంటువా! నిలింపులక్ష
దారంబులందుఁ దోలినట్టి దోర్బలుండ రావణా
సుపుండ సన్నిభుంగ వేమొహూపి చెప్పినాఁడ నీ
తరంబుగాదు యుద్ధమందుఁ బాఁకలేవు మూడుహా!

వ. అని పలికి,

తో: కరవాలంబులు గదలు జక్రములుఁ బరిఘలు ప్రాసాదులును| వరశక్తులు రావణుఁడు వైరంగా వచ్చెజవపుమోత్రలును॥ రా॥

రామ-రావణసంవాదము.

జంఝూటి: రూపకము.

రామ-అర్ధచంద్రబాణ మిదో వ్యర్థముగాదు! సార్థకముగుఁగాక నిన్నుఁ జంపకపోదు॥ అర్థ।

వ. అని ప్రయోగించిన యర్ధచంద్రబాణంబు జని రావణుని రథకేతు విలఁ గూలిచె. (అంత రావణుఁడు గనలి.)

రావ-పార్థివేశ, నాదుబాణపఙ్క్తిఁ కోర్వుమా! స్పర్థమాని యెచటి కఙులన సరగబాటుమా! ॥ పార్థి॥

వ. అని పలికి కొన్ని ఘోరనారాచంబుల రథరథ్యసారథులపై వైచిన, నవి ప్రయోజనంబులు గాకపోయె నప్పుడు.

రామ-రాక్ష సేంద్ర! వట్టితూలురజ్జులేలరా! కక్షమాని శరణుజొరుము కాతుఁ గరుణతో! రాక్ష॥

రావ-మోక్షగుండ నగరవాస కక్షతోడను ఈక్షితిపై నిన్నుఁ గూల్ప కేను పిడను॥ మోక్షగుండ।

వ. అని పలికి రావణుం డుద్దండకాండంబు లఖండంబుగాఁ బఱపినఁ జూచువారికి నద్భుతంబుగాఁ దోఁచె. అంత రాముం డలుకరెట్టింపఁ బ్రళయకాలారుద్రనిభంగి పొంగి యానీచుని దెగటార్చువాఁడై.—

తో: నిశితసాయకము నేర్పున నటుసంధించి వేడ్క గురిగాంచి। దశకంఠంబులఁ దద్వింశతిహస్తములు ద్రుంచె మోదించి॥ రా॥

క. శరచాపముసల ముద్గర
కరవాలచయంబు లమరఁ గా నటు వింశ
త్కరములు కిరీటయుతముగ
శిరములు పది మొలిచె నగుడఁ జిత్రముగాఁగన్.

వ. అప్పుడు రాముం డద్భుత వీరరసంబులు బెల్లుబ్బ పాఱ శర సంధానంబుఁజేసి మరలఁ గర-శిరంబుల ద్రుంచె. అవి క్రమ్మఱ మొలిచె. అంతట రాముండు గోపించి నిలుపోపనీక,

తో: కరములు శిరములు గనుఁడీ ప్రభయంకరముగ నగణితము గను। అఱిముఱి ద్రుంచిన నవి యెప్పటివలె మరల మొలుచుచుండ గను॥ రా॥

వ. రావణుని తెగిన కరశిరంబులు మెండుగా భూనభోమధ్య భాగంబు నిండె. అప్పుడు—

తో: రామబాణహతి రాలుతలలు బీరము విడనలయవు చెడవు। వేమరు వాడవు విన్నవోవు కడువిలపింపవు వెతపడవు॥ రా॥

వ. ఇట్లు శరపరంపరలు పఱపి రాముండు గరశిరంబులు దెగ ద్రేయుటయు, నవి క్రమ్మఱ మొలచుటయు, నేర్పరింపరాక చూపరుల చూపులు మిఱుమిట్లు గొలుపుచుండ, రామ-రావణయుద్ధంబునకు రామరావణయుద్ధంబే సమంబుకాని యన్యంబు సరిపోల దని దేవతలు ఆనందించిరి. రాముండు రణంబు నిలిపి తనమనంబున—

గీ. ఏ డహోరాత్రములు వీనితోడఁ గదిసి
యుద్ధ మొనరించినాఁడఁ బ్రసిద్ధముగను
జావఁడే యుక్తి చేతను! జేవఁ జెడఁడు!
తలలు ద్రుంచినఁ గ్రమ్మఱ మొలచునకట!

కీర్తన : రూపకము—(కాలికి) వలె.

ఈతనిఖండించుమార్గ మేది తోఁపదు! యీతఁడెంతశూరుఁడో యిఁకేమి చేయుదు॥ సీతని॥ చేతులు ఖండంబులుగఁ, జేసి రోసితిఁ! గోతగా శిరంబు లెల్లఁ గోసి రోసితి॥ సీతని॥ ఈసుతో మర్మంబులెల్ల నేసి రోసితి! గాసినొంద బాణపఙ్క్తి లేసి రోసితి॥ సీతని॥ మోక్షగుండ నేత నయ్యు రాక్షసేంద్రుని కక్షగట్టి తుంప జేతఁగాకయుంటిని॥ ఈతని॥

వ. అనితలపోయుచుండినరాఘవేంద్రునిఁగనివిభీషణుండిట్లనియె:

తో : నలినగర్భువరబలమున సీతని నాభియందు నమృతంబు। గలదు కుండలా కారంబుగ నది పోలియకున్న నిక్కంబు॥ రా॥

క. రావణుఁడు బోలియకుండును
గావున, దన్నాభియందుఁ గలయమృతంబున్
బావకశరమున నేయుము
తీవరమున నతఁడు జిక్కి తెగుఁ దత్క్షణమున్.

శహాన : ఆదితాళము—(తలపైని) వలె.

మనుకులాంబుధిసోమ, రణరంగభీమ, పావనసురవినుతనామ, రామరామ, దనుజగర్వవిరామ, అనలాస్త్రమున నాభి। యమృతంబు నింకించి వెనుక నాతని కరములు। రామ రామ! దునుము వాని శిరములు॥ మను॥ పదపడి నూటతొమ్మిదిమాఱు లారీతిఁ జిదిమి వేసిన మీఁదను రామరామ। యుదయింపకయమానును॥ పిదప మోక్షగుండసదన, నీచే దశ। వదనుఁడు ధరగూలును రామరామ! ఇది వాని మర్మమగును॥ మనుకులాంబుధి॥

వ. అని తెలిపిన రాముండు దేఁటి విభీషణుని వినయవిజ్ఞాన విశ్వాసభక్తిభావంబులకు నాత్మ మెచ్చి విల్లు సారించి,

తో : అడరుచు నాగ్నేయాస్త్రము వింటను దొడగి లాగి విడువగను। గడువడి నాభినిఁగలయమృతంబునుగాగ్రించెను వేగడవఁగను॥

రా॥ పిదప నూటతొంబ్బది సారులుగా జిదిమెను గర శిరము
తదనంతర మొకతలయు రెండు హస్తములుఁ దక్క నన్నియున్

వ. మరల మొలవకుండ నిలిచి పోయె. తెగిన తల
కాళు రక్తంబుచేఁ దడిసి రక్తసిక్త శరీరుండయి రావణుం డు
అరుణుని యరుణచ్ఛాయచే నావరింపఁబడిన యస్తాద్రిపయిఁ
భానుబింబంబురీతి రావణదేహంబుమీద యొంటితలయొప్పె.
రావణుండు రోషభీషణుండయి విభీషణుని జూచి యిట్లనియె:

నాటకురంజి : రూపకము—(సీతజాడ) వలె.

ఓరి ద్రోహి! యోరి పాపి! యోరి నీచాత్మక! యేరా
క్రూరకర్మములు సేయ ధాయణి బుట్టితివిర॥ యో॥ కోరి పగ
మఱుఁగుఁ జేరి కొల్చుచుంటి వధము! యేరికెఱుక లేనికుర్మ
జేయ నిది ఘనము॥ యో॥ మంచిది శ్రీమోతుకుండ! మా
వెంట నిను దుంచివేతు రణములోన దోర్బలమునఁ గనుము
నోరీ॥

వ. అని నిష్ఠురంబులాడి భయంకరాకారంబగు శక్తిని విక్షే
పయి వైచిన, నదియుఁ గాలాగ్ని చందంబున మంటలు గ్రి
వచ్చుచున్నఁ గని రాఘవుండు,—

తో: నడుమనె బహుబాణముల నేసి తానడకెను
రాముండు।గడువడి నదిగని కనలుననాగ్చుచు గదిసెను దశకంఠుం

వ. అన్ని శరశిరంబులుగల లావెల్ల రెండుకరంబులు
శిరంబునందు నిండి తనరారఁ బ్రళయగాల విజృంభిత విలయకా
నుంబోలె మండిపడుచు రామునిపైఁ గవిసి,

క. శరములఁ బ్రాసంబుల ము
ద్గరముల ముసలములఁ గదల ఖడ్గంబులఁ దో
మరముల శక్తులఁ బరిఘుల
నుఱుముచు వ్రేయుచును బొడుచు చొప్పుగ నడరెఁ

వ. ఇట్లడరి రామ-లక్ష్మణ-విభీషణులను దోఁకమూఁకలను బహువిధంబులఁ గాఱించుచు ససాధ్యుండయియున్న రావణుని యాటోపంబునకు భయపడి మాతలి రామున కిట్లనియె:

కాఫి: ఏకతాళము—(ఈశరాసనం బసా) వలె.

ఇంతసేపు వీని నిల్ప నేల రాఘవా! పంతమునఁ జంపివేయ వలదె రాఘవా!॥ ఇంత॥ మొలచునేమొ మగుడ వీనితలలు రాఘవా! చలమున నీవంతలోనె చంపు రాఘవా॥ ఇంత॥ ఈకిరాతకుండు డెగిన నింక రాఘవా, లోకములకు మేలు గలుగు గాక రాఘవా॥ ఇంత॥ చెందుము బ్రహ్మాస్త్ర మేసి చెలగు రాఘవా! యుండఁదగడు వీడు మోక్షగుండ రాఘవా!॥

వ. అని మాతలి పలికిన జగదభిరాముండగు రాముండు శస్త్రాస్త్ర విద్యావిశారదుండు కావునఁ బ్రహ్మాస్త్రంబు సంధించుట కిదియ సమయంబని తలఁచి గాధేయ సవనసంరక్షణకాలంబున నతం డిచ్చిన యక్షయ బ్రహ్మాస్త్రంబును దలంచి తదావాహనంబుఁ జేసికొని మంత్రపూర్వకంబుగా వింటను సంధించి ప్రత్యాలీఢ పాదుండయి నిలిచి నిండార దిగిచి విడచె. అది చని,

సురటరాగము: ఆదితాళము.

స్ఫుటంబుగను బెటపెటార్భటుల దిక్తటంబు లార్వగను దన యుత్కటంబు జూపుచును ॥స్ఫు॥ కులాచలంబులు జలింప జలధులు గలంగి కడు పోలఁగ దహనస్ఫులింగములు రాలఁగ ॥స్ఫు॥ మహోల్కలొదవఁగ గ్రహంబు లురులఁగ విహాయసము వగులన్ బెల్లుగ మహీతలం బగలన్ ॥స్ఫు॥ జగత్కంటకునిఁ దెగించు మని సురలగణ్యముగ వేడన్ (శ్రీ) మోక్షగుండపతి సూడన్ ॥స్ఫు॥

తో: రావణ దనుజుని ప్రాణంబులు గొని రయమున భూమికిఁ జొచ్చి। శ్రీవెలయఁగ రంజిల్లి రాము పొదిఁ జేరెను గ్రమ్మఱ వచ్చి ॥రా॥

వ. ఈ ప్రకారంబున శ్రీరామకర నిర్ముక్తామోఘ బ్రహ్మాస్త్రంబు ఇంద్ర యమ వరుణ కుబేరాదులకైన భేదింపరాని రావణుని మర్మంబులు భేదించి ప్రాణంబు లాహుతివేసికొని నీకూతుఁ జెఱగొన్న వానిఁ జంపినా నని భూదేవికి చెప్పబోవుచున్నదో యనునట్లు భూమిం దూఱి మరలిరాముని తూణీరంబు జొచ్చె. ఇట్లు కులిశధారాహతిం గూలుకులశైలంబుం బోలె రావణుని దేహంబు భూమిపయిఁ బడిన మాత్రంబున,

తో: క్రుంగె దిక్కరులు గ్రుంగె గూర్మపతి గ్రుంగె భుజంగ విభుండు! గ్రుంగెఁ జరాచరకోట్లతోడ నీకుంభిని యెల్లను మెండు॥ రా॥

కీర్తన: ఏకతాళము (ముకుగు) వలె.

రావణుండు రణములో ధరాతలింబడ దేవతూర్యరవము లలరె దెసలఁ బనువడ బోరున ॥రా॥ అసదుగాక రాముమీఁద నాటరంబున గుసుమవర్షములు సురలు గురిసి రింపున ॥రావ॥ తెలివినొంది దిక్కులెల్లఁ జెలఁగుచుండెను! మలయవాయువీచెను బరిమళము నిండను ॥రా॥ దీక్షతోఁ త్రైలోక్యవాసు లక్షయముగను మోక్షగుండవాసు నకును మొ్రక్కిలిడఁగ॥రా॥

వ. అంత శ్రీరాముండు విల్లెక్కుడించి సౌమిత్రిచేతి కిచ్చి దేహపరిశ్రాంతికొఱకు నొక్కచో విశ్రమించె. అప్పుడు రణభూమిని పడి యున్న రావణుని కళేబరంబుఁ గని విభీషణుండు డగ్గరి చింతాక్రాంతుడగుచు,

తో: ఆహవముల దేవారులకును భయ మావహింపఁగాఁజేసి। బాహుశాలివగు నీవు ఘూకముల పాలైతివిగా రోసి ॥రా॥ కుసుమతల్పమునఁ గూర్కి బండునీ కోమల మగు దేహంబు। అసువులెడలి యీ మసనపు టాలను నడలి బడితె నిక్కంబు ॥ రా॥

క. నవరత్న స్థగితంబై
రవికోటిసముప్రభా విరాజిత మగుచున్

శవణించు దశకిరీటము
లవనీతలమందు బడఁగ నాయె నయారే!

ముఖారిః ఆటతాళము (అయ్యామీ) వలె.

అన్నా విన వైతి వన్నా! నాహితములు ॥అన్నా విన వైతివి॥ యెన్నో విధముల నే విన్న వించుచునుండిన నాహితములు ॥ అన్నా॥ సీతను దెచ్చుట చేటుతప్పదని సీతోను వివరించిన నాహితములు ॥అన్నా॥ వలదు రామునితోడ వైరమనుచు మును పలుమారు బోధించిన నా హితములు ॥అన్నా॥ నీమనోగర్వంబు నీకిట్టిగతిఁ దెచ్చె! నే మని శోకింతును! నాహితములు ॥అ॥ మోక్షగుండేసుఁడు సాక్షా ద్విష్ణుం డగు వీక్షింపు మని తెల్పిన నా హితములు ॥అన్నా॥

వ. ఇట్లు విభీషణుండు శోకించుచుండ హతశేషరాక్షసులవలన నీవార్త దెలిసి మందోదరి మొదలగు దనుజకాంతలు శోకావేశంబు వెల్లివిరియ వేగంబునఁ బానుపుపయినుండి దుమికి,

తో: అడుగులుఁ దడబడ హారములూడఁగ నడుములు వడి నసి యాడ। జడ లూడి శిరోజములు మూపుపయిఁ బడి యట్టు నిటు వ్రేలాడ ॥రా॥

వ. కరమ్ముల జోమ్ముమోదుకొనుచు నేడ్పుల రవంబులు నింగి ముట్ట లంకాపురంబు వెడలి శకలంబులయిన రథంబులును, భిన్నంబు లయిపడిన మదదంతావళంబులును, దెగిపడిన తురంగంబులును, జూర్ణంబులయిన గదా ముసల ముద్గర ప్రాసాద్యాయుధచయంబులును, తెగినచేతులును, నొగిలిన మూతులును, ఖండంబులయిన శిరంబులును, దునకలయిన పదంబులును, దుండెంబులయిన మాంసపిండంబులును, గలిగి తోలఁగఁ ద్రోయ రాకుండ భూత బేతాళ ప్రేత పిశాచ శాకినీ ఢాకినీ కాక ఘూక శ్వాన జంబుకాదులు, రక్త మాంస మేదో మజ్జాదుల నిండార యారగించి తృప్తిబొంది, రాము నగ్గించుచు నృత్యంబా

ర్పుచుండ భయావహంబై యున్న రణరంగంబుఁ జొచ్చి, క్రమంబున రావణుం డున్నదెసకుఁ జేరి, నిశ్చేష్టితుండై యిలఁగూలిన జీవితేశ్వరుని పయిబడి, మందోదరి—

ఫీల్: అటతాళము.

హా రాక్షసేశ్వర! హా జీవితేశా! హా రణాలంకార! హా వీరవర్యా!॥హా॥ గడగడ నినుఁ జూచి వడకు దిశాపతు లుడువీధి నుబ్బుచు నున్నారు నేఁడు॥ హా॥ కట్టా! యుద్ధములకుఁ గాలుద్రవ్వేడు నీకిట్టిదుర్దశ వచ్చె నేమందు విధిని॥ హా॥ అతులితభోగము లందించి యిపుడు వెతల పాలుజేసి విడిచి పోయితివా॥ హా॥ మోతుగుండేశుని ముట్టడింపకుము; కక్ష వద్దని తెల్పఁగా లేదా నేను॥ హా॥

తో: నరుడు గాఁడు శ్రీధరుఁడు రాము డని, నయముగఁ దెలిపిన వినక। దురమున నాతనితోఁ బోరియు నీ ధరణి డుల్లితివిగాక॥ రా॥

వ. సురల కయిన దేఱిచూడరాని లంకకు హనుమంతుం డొక్కఁడు ప్రవేశించి, జనకజను గాంచి, వనంబు వెఱికి, లంకఁ గాలిచి చనుచున్న నేమిచేయ నేరక పోయితివే! యంతట నైనఁ దెలియవైతివి గదా! ప్రాణేశ్వరా!

క. ఖరదూషణాదిరాక్షస
వరులను ఖండించినట్టి వార్త దెలిసి నే
వెఱతు నది మొదలుగా మది
వెఱవక ధరఁ గూలి తీవు విక్రమధుర్యా!

వ. పతివ్రతాశిరోమణియగు సీతను చెఱఁ దెచ్చిన పాపంబు నిన్నింతచేసె. చేసినకర్మ మనుభవింపక నెంతవారి కయినఁ దప్పునా! మనోహరా!

ముఖారి: ఆదితాళము—(నేమముం) వలె.

దిక్కులేనిదాన నైతిని హా! యెక్కడఁ బోదు నింకను! రావణ!॥ అక్కడ పుత్రకు లందఱు దెళ్ళిరి! గ్రక్కున నీవు బడితివి! రావణ!॥

మయుఁడను నాఁడనుకొనుము, మగడవు నీ వని మది గర్వమొందుచుంటిని ! రావణా! ॥ మృత్యువునకు నీవు మృత్యువై యుండి, యిపుడు మృత్యువు వాతఁ బడితివి ! రావణా! ॥ ధారుణి మోక్షగుండధాముని పైనఁ గొన్న వైర మూలమునఁ దప్పెను! రావణా! ॥

శో: అనుచునిట్లు వగచువిభీషణున కతులసౌఖ్యములు గలిగె !! వనితా పాపాత్మునిచే దానవసీమ నిట్లవని దైన్యంగాఁ గలిగె॥ రా॥

వ. "నీ కామాంధకారంబు నీకన్నులం గప్పె ! నిన్ను గట్టుటకుఁ దాపురించిన సీతను నీవు తెచ్చితివే ! కాని కుల దాక్షిణ్యమునకు గుణగణాభిరాములు సీత నాతోఁ సరిబోలునా ! ప్రాణనాయకా," యని బహువిధంబుల విలపించుచున్న నీ పదంబులవ్రాలి కన్నీరు మున్నీరుగాఁ గార్చుచు విభీషణుండు —

కీం. తోడి : రూపకము.

రాముని మాట, కాలకర్మమీమని వేఱు దుఃఖింతు నింక వెలసె ధైర్యము॥ రా॥ ఎన్నిగతులను జెప్పి, నెఱుఁగ వాయెను! నన్ను గాఱులాడి సభలోఁ దన్నుచుంటివి॥ రాముని॥ దండిపిరుఁడై రణోద్దండశూరుడై యుండు నేఁడు నేలఁ గూలె మోక్షగుండదీప్తిచే॥ రాముని॥

వ. అని బహువిధంబుల దుఃఖించుచున్న విభీషణునకు రాముం డిట్లనియె:

శో: వలదు విభీషణా, నీకు వృథా దుఃఖము! వనితలశోకము మాన్పు! విలపించుటచేఁ ఫల మేమున్నది తలఁపున ధైర్యము బూనుము॥ రా॥

వ. రావణుండు సామాన్యుండు గాఁడు. సురాసురుల కజేయుండై సమస్తసుఖంబులు బహుకాలం బనుభవించె. కొదవ యేమి! శస్త్రహతుండగుట స్వర్గంబుగానుండునా! యతండు కృతార్థుండు! గాన ధైర్యం బవలంబించి యులిసి కుమారులాదిగా నశించిరి గాన నీవే యగ్నిసంస్కారాది విధులాచరింపుమన విభీషణుండదరిపడి యిట్లనుచున్నాఁడు.

తో: ఈ కష్టాత్ముం డెక్కడికి యగ్రజుఁ డెక్కడికి నమ్మకడనేను! ఈకలుషాత్ముని కేటి విధులు! వీనిఁ దాఁకిన దోషా బహుళ॥రా।

వ. మీభార్యను జెఱదెచ్చిన దుర్మార్గునకు సంస్కారంబు గావలెనా! కంకగృధ్రాదులు బీఁకి భక్షించుటయే సంస్కార మనిన, రాముడునవ్వి యిట్లనియె,

తో: పూర్వవైరములు బొలిసిన పిమ్మటఁ బూన దగదు; రణమందు నుర్విని గూలుట నొప్పి ననఘుఁడై యొనరజేయు విధు లిందు॥

వ. అని యాజ్ఞాపించినఁ జిత్త మని లేచి విభీషణుండు వనితల నూరడించి, యగ్రజాదుల కగ్ని సంస్కారంబులుసేసి, స్నానం బాడి, తిలోదకంబులు విడిచి శుద్ధుండై వచ్చె. అంత రాముండు లక్ష్మణున కిట్లనియె:

కీర్తన: ఏకతాళము. (రామమంత్ర) వలె.

వినుము సోదరా! నీవుఁ జనుము సోదరా! మనవిభీషణునకు లంకఁగట్టు సోదరా! ॥ విను॥ అన్న తెఱమిన, నితఁడు నన్నుఁ జేరినఁ, బన్నుగ శరణంబొసంగియున్న విధమున॥ విను॥ సరసుఁ డగుటను మన శరణు జొరుటను, ధర మోక్షగుండదేవు కరుణ గలిగెను॥ వినుము॥

వ. అని రాముం డనుజ్ఞ యిచ్చిన మంచి దని లక్ష్మణుండు విభీషణునిఁ దోడ్కొని లంకకుఁజని వనచరులచేత సముద్రోదకంబు దెప్పించి శుభకాలంబున,

విభీషణు బట్టాభిషేకము.

తో: వారిమంత్రులును వారిబంధులును వారిపురోహితవరులు। జేరి చూడ నభిషేకము జేయించెను విభీషణున కపుడు॥ రా॥

వ. ఇట్లభిషేకము జేయించి, సింహాసనాసీనుం జేసిలక్ష్మణుండు,

క. శ్రీరఘురాముని చరితము
సారసహిత కైరవాప్తసమ్యగ్గతులీ

ధారుణి వఱలెడు నంతకు
వారక నేలుము వుగాతఁ బౌరహితముగా.

వ. అని దీవింప విభీషణుం డమందానందకందళితహృదయార విందుండై లక్ష్మణునకు సభవారికి నమస్కరించి, దివ్యాంబరాభర ణాదులు మంగళ ద్రవ్యపురస్సరంబుగాఁ గొని లక్ష్మణుని వెంటవచ్చి రామునిం జేరి సమర్పించి నమస్కరించె—

తో: అవి మాతలి కిడి యటుపిదొ్ఁకలిపిన, నారాముని యను మతిచే। దివమున కేఁగెను- తేరిఁదోలుకొని యే తెంచెనతఁడుసమ్మతిచే॥ రా॥

వ. పిమ్మట రాముఁడు హనుమంతునిఁ గాంచి యిట్లనియె.

బేహాగ్ : అటతాళము (రాజ రంగేలి) వలె.

లంకకు నేఁ తెంచుమూ కేసరిపుత్ర ! ॥లం॥ శంకలు దీఱె జానకి నెమ్మది; సంకటములు దీర్పఁగఁ గేసరిపుత్ర! ॥లం॥ మనవిజయంబు జనకతనూజకు వినిపించి ముదము జేయఁ గేసరి! ॥లంక॥ ఇప్పటిరాజగు విభీషణునకుఁ జెప్పి వాని యనుమతిఁ గేసరిపుత్ర! ॥లంక॥ శ్రీమోక్ష గుండ స్వామి కార్యంబుఁ జేయుభక్తుఁడ వీ వగు గేసరిపుత్ర! ॥లంక॥

వ. అని పలికిన రాముని పిదొ్ఁకని హనుమంతుండు వేగంబున నశోకవనంబున కరిగి జానకీదేవిని గని నమస్కరించి,

తో: తల్లి! నీమనోధవుఁడు రాఘవుండు దశకంఠుని దునుమాడె। నెల్లకష్టములు దుల్లె నేటితో నీప్సితములు జేకూరె॥ రా॥

వ. రాముని విజయప్రభావంబు నీకుఁ జెప్ప వచ్చితి. ఏమియాజ్ఞ? యనవుఁడు నామె యానందబాష్పంబులు రాల నిట్లనియె:

క. జగదీశ్వరు డగు రాముఁడు
మగఁడై యుండంగ, సుగుణమాన్యులు మీరల్
దగినట్టిభక్తులై యుం
డఁగ లోపము గలదె పవననందన నాకున్!

వ. ఆపన్నివారక మగు నిట్టిమేలువార్త నా కెఱింగించినందు నకు నేనే వచ్చి నీ ఋణంబుఁ దీర్చుకొందు నాంజనేయా! రామకార్య సహాయా!

వ. అనిన, నతండిట్లనియె.

గీ. అమ్మ! మీకృపకలిమియ యంతె! చాలుఁ
గడమవస్తువు లిచ్చినఁ గార్యమేమి?
యనిన దీవించి పలికె నా యన్న! రాముఁ
జూతు నట్లుగఁ జేయుము శుభము లొదవ.

వ. అనిన, మంచి దని మహానందభరితుఁడయి పునఃపునరభివంద నంబు లాచరించి కదలి వచ్చి రామునకు సర్వంబు నెఱింగించిన రాముండు విభీషణు నవలోకించి,

బేహాగ్ : ఆదితాళము.

దనుజాధినాయక, తడవిఁకఁ జేయక జనకజఁ బాయక కొనిర మ్మెడపక॥ దను॥ వడి జలకమార్చి వలువలు దాల్చి శోడవులుదీర్చి తో డ్తెమ్ము దేర్చి॥ దను॥ తగ మోక్షగుండనగ రేశ్వరుండ నగునాడు దండ కతిభక్తినిండ॥ దను॥

వ. అని యనుజ్ఞ యిచ్చిన సంతసించి హనుమంతయుతంబుగా విభీషణుండు సని జనకజాతకు——

తో: సరమ మొదలు రాక్షసకాంతలచే జలకములార్పించి,। సురుచిరదివ్యాంబరభూషణములు సరగునఁ గైసేయించి॥ రా॥

క. బంగరు పల్లకిలో సీ
తాంగన నెక్కించుకొని మహాగోప్యముగాఁ
గంగంచుకంబు గప్పి త
రంగించు ముదంబుగొలుప రామునికడకుఁ.

వ. ఇట్లు రామునకుఁ గొంతదూరమునఁ బల్లకియుండఁగానే వాన రు లత్యంతకుతూహలంబున సీతాన్వేషణంబు చేయుంగోరి చుట్టుకొని

బెత్తముచే మోఁది యందఱిని తఱుముచుండిరి. అది గని రాముండు విభీషణున కిట్లనియె,

శంకరాభరణం : ఆదితాళం - (తాపసేం)వల.

వలదు నిలుపు విభీషణ, వానరులం దఱుముంగ ఫలమేమి? మనవారిమీఁద బంటుతనముఁ జూపఁగ॥ వలదు॥ ధారుణీసుతనుజూడఁ గోరి చేరినారుగ! వారిలోప మేమున్నది నేరములు గొనఁగ॥ వలదు॥ అల్లమోక్షగుండవిభుఁడ నైన నాయిల్లాలిని దల్లిగా భావించి చూడ దాపుఁ జేరి రోలిస॥ వలదు॥

వ. వివాహమున, రణరంగమున, మహోత్సవమున, దుఃఖసమయమున రాణివాసం బక్కఱలేదు. ఇది రణరంగమై యుండి పతినైన నేను సమీపమం దున్నప్పుడు లోపంబు లేదు. కాన సీతను శిబికనుండి దించి యందఱుఁ జూచుచుండఁ గాలినడకతో నాసన్నిధికి వచ్చునట్లు చేయు మన, నతం[illegible]ని యామెకుఁ దెలిపిన సిబికలోనుండి దిగి,

తో: నలిననయన కాల్నడకఁ దోడఁ దిన్నగఁ రాముని జేరఁగను। చెలి యగ్నిని దాఁచిన నిజరూపము చేకొను మని తెలుపఁగను॥ రా॥

వ. లక్ష్మణునిఁ గని రాముని కపవాదము లేకుండునట్లు వహ్ని యందు జొచ్చి వచ్చెద. జితిఁబేర్చి యగ్ని రవులుకొలుపు మనిన, లక్ష్మణుం డట్లఁ జేసె. అంత—

ఉ. రాముని నెమ్మదిన్ నిలిపి రాక్షసకాంతలు వానరుల్ సుర
స్తోమములెల్లఁ జోద్యముగఁ జూడ ధరామరదేవపాళికిన్
వేసరు మ్రొక్కి పావకుని వేఁడి హుతాశన, రామునిన్ సదా
నామదిఁ గొల్చుదాన నగునన్ త్రిజగంబులవారు జూడ న
న్నీ మెయిఁ బ్రోతుగాక యని యేర్పడ జొచ్చెను నగ్నిగర్భమున్.

అ. ఇట్లగ్నిం బ్రవేశించిన, నందఱు నద్భుతం బందిరి. అంతఁ గమలాసన గౌరీశ్వర దిక్పాలకాదులు విమానారూఢులయి వచ్చిజయ

జయశబ్దంబుల రాముని గొనియాడిరి. రక్తమాల్యాంబరాభరణ భూషితయగు సీత స్వాంకతలంబున వెలయ నగ్నిహోత్రుండుం బ్రసన్నుండయి రామున కిట్లనియె,

కీర్తన : ఆదితాళము - (నీవను)వలె.

జయజయ రఘురామ! జయజయ రామ! జయజయ శాంకరీ జపవరనామ! ॥ జయ॥ నియతురాల మన్నింపఁగఁ దగునీ ప్రియురాలిని గొను రయమున రామ॥ జయ॥ మును నాలో దాచిననిజరూపముఁగొనివచ్చితి గైకొను మిదె రామ॥ జయ॥ దంభం బగు ప్రతిబింబ ముడఁగె నిజబింబం బిదిగో నిజంబుగ రామ॥ జయ॥ తవిలి చతుర్దశ భువనము లేలితివి వరమోక్షగుండాధిప రామ॥ జయ॥

వ. అని యప్పగించి సీతను రాముని యంకతలంబున వసింపఁ జేసె. అప్పుడు శంకరుండు రామున కిట్లనియె:

తో: శ్రీరామా! శ్రీమీఱ నయోధ్యకుఁ జేరిరాజ్యమును జేయు కోరినకార్యము కొనసాగెను నిఁక గొదవలేదు దయచేయు ॥రా॥

వ. అనునంతలో విమానారూఢుండయి స్వర్గంబునుండి దశరథుండు వచ్చినఁ, గాంచి సీతారామలక్ష్మణులు మ్రొక్కిరి. వారిని దీవించి యాలింగనంబు జేసికొని దశరథుం డిట్లనియె:

తో: నినునమ్మినవారిని సంసారాబ్ధిని దరింపఁ జేయుదువు। తనయ, యయోధ్యకుఁ జని రాజ్యముగొని తగఁ బాలింపుమునీవు॥రా॥

వ. వంశాభివృద్ధియగు నని దీవించి వీడ్కొనియె. అంత రాముం డింద్రునిఁ జూచి,—

తో! నాకృతముగఁ బడి-నా రగణితముగ నగచరు లో సురవీరా !। చేకొని వారి సజీవులఁ జేయుము చిలికి యమృతధారా॥రా॥

వ. అనిన, నతం డమృతంబుఁ దెప్పించి పోసి మృతులయిన వానరుల జీవింపఁ జేసె. అప్పుడు విభీషణుండు రామునకు నమస్కరించి యిట్లనియె:

గీ. అంగనయు లక్ష్మణుండు మీరు నతిముదమున
మంగళస్నాన మొనరించి మాల్యగంధ
భూషణాంబరములఁ దాల్చి పోవు టొప్పు
భక్తుఁడను ద్రోయవలదు నా ప్రార్థనంబు.

వ. అనిన, రాముండు.—

కీర్తన: అటతాళము—(వినుఁ డిది) వలె.

వరసుకుమారులు సరసులు దమ్ములుఁ బోరి జటావల్కలములఁ బరిహరించి, సరగున నందుండ మఱియు నేనిచ్చట సరియగు నా మలంకరణముఁ జేయఁగ॥ వర॥ గన మోక్షగుండేశు కరుణ విభీషణా! వనచరులకు నిదె సలుపు సత్కృతులు; మనమున సంతోషమగ్నుఁడ గాదును; అనుమాన ముంపకు! మాటుఁ జేయఁగాఁ దగు॥ వరసు॥

వ. అని రాముండు నియమించిన మంచిదని విభీషణుఁడు,—

తో: నవరత్నాభరణములు వస్త్రములు నవిరళముగఁ దెప్పించి।
విజాదుల కలరాక్షసవర్యుఁడు ప్రమదమెసఁగ నర్పించి॥ రాము॥

వ. అనంతరంబు విమానంబుఁ దెప్పించి నిలిపిన, రాముడు సీతాలక్ష్మణయుతంబుగా నారోహించి యందరిని గాంచి యిట్లనియె,

జంఝూటి: అటతాళము—(ఒకదివ్య) వలె.

పోయి వచ్చెద మేము పుణ్యాత్ములారా! మాయయోధ్యకుఁ ధీర మర్యాదమీఱ!॥ కపులను దోడ్కొని కదలి సుగ్రీవా! యిపుడే కిష్కింధకు నేగు మీత్రోవా॥ బో॥ దేవతలను గూడి, దేవతావర్య! యీవేళ దివమున కేగు గుణధుర్య!॥ పో॥ రాక్షసేశ్వర! లంకా రాజ్యంబు నేలు మోక్షగుండేశునకు మ్రొక్కుచుఁ జాలు॥ పోయి॥

వ. అని పలికిన, రాముని గనుంగొని, విభీషణాద్యసురులును సుగ్రీవాది వనచరులు నిట్లనుచున్నారు:

తో: మేమయోధ్యకును మీతోఁ గూఁడ మిత్రకులజ!
వచ్చెదము! క్షేమంబుగ మీకుఁ జేసెడిపట్టాభిషేకోత్సవ మరసెదము॥ రా॥

వ. భరత శత్రుఘ్నులను, కౌసల్యాదిమాతలను, చూచి వత్తుము ; దయానిధీ ! నిరాకరింపవలదు. వచ్చుట కంగీకరింపవలయు నని వేఁడిన, సమ్మతించె. అందుమీఁద,—

తో : వానరు లందఱు దానవు లందఱు మానితపుష్పక మెక్కి। మానవనాథుని యానతిచేఁదము మనికి కరిగి రాచక్కి॥ రా॥

వ. ఇట్లు కదలి వియన్మార్గంబున పుష్పకంబుఁ బఱపి, దృష్టి గోచరంబులగు విషయంబులు రాముండు సీత కెఱిఁగించుచుఁ బోయి సేతువుఁ జేరవచ్చి,

మధ్యమావతి : రూపకము.

సేతుబంధనంబు జూడు ప్రీతితోడ, సీత, నేఁడు ! ఖ్యాతిగఁ గపి నిర్మిత మిది ! పాతకంబులెల్ల వీఁడు॥ సేతుబం॥ రామేశ్వరుఁడనులింగము నే మును స్థాపించి తిందు ! భామ, సేతుదర్శనంబుఁ గామించిన యామనుజుం డీమహి జనియింపఁబోఁడు॥ సేతు॥ ఇందుఁ బితృతర్పణంబు విడుచువారుఁ బితృయుతము గం దగ శ్రీమోటుగుండ మందిరు కరుణను ముక్తినిఁ బొందుదు రానందంబుగ॥ సేతు॥

వ. ఇట్లు సేతుమహాత్మ్యంబు సీతకుఁ జెప్పి, యనంతరము, విమానంబు నడపించుచు శీఘ్రంబునఁ గిష్కింధా సమీపంబునకు వచ్చిరి. అంత, రాముని యాజ్ఞానుసారంబుగా,—

తో : తారాముఖకాంతలు వేగంబునఁ దరలివచ్చి జానకిని। సారెకుఁ గనుగొని సలిపిరి సకలోప చారమ్ములు నెమ్మదిని॥ రా॥

వ. పిమ్మట వారితోఁగూడ విమానం బెక్కించుకొని క్రమంబున బంచవటి దండకావనంబులు గడచి శరభం గాగస్త్య సుతీక్ష్ణాత్రి వాల్మీక్యాద్యాశ్రమంబులు గనుచు బదునాలుగు సంవత్సరములు పూర్తి యయిన పంచమీదివసంబున భరద్వాజాశ్రమంబుఁజేరి యాతనిచే సత్కరింపఁబడి రాముం డిట్లనుచున్నాఁడు :

తో. భరతునకును గడపటిశత్రుఘ్ననకును భద్రంబే మునివర్యా!
'ముగ రాజ్యముఁ జేయుచుఁ దల్లుల సేవింతురె యోయార్యా!॥ రా॥

వ. అనిన మునివర్యుం డిట్లనియె:

తో: మీరాకను మదిఁ గోరుచు జడలును నారచీరెలు ధరించి।
•రుణిభారము దనుపాదుకలం దారోపించి సహించి॥ రా॥

వ. నందిగ్రామంబున సుఖంబుగ నున్నారు. రావణాది రాక్షస
'ననంబులు గాల్చి సుఖంబుగ మీవచ్చినవార్త యుష్మత్కటాక్షంబున
ెగిన దివ్యజ్ఞానంబున నెఱుంగుదు. రామా! త్రిలోకాభిరామా!

కీర్తన : ఆదితాళము - (ఓ రామ)వలె.

ఓదేవదేవ! నిన్ను యోగు లందఱు నాదిమధ్యాంతరహితుఁ
మచుఁ గందురు! ఆదివిష్ణుఁడవు నీవె! శ్రీదేవి జానకిదేవి! యాదిశేషు
•లక్ష్మణుఁ డగుచు సత్యము॥ఓదేవ॥ నీమాయచేఁ ద్రిగుణములు నెగడి
సృష్టిస్థితిలయోద్దామక్రియలుఁ జేయుచుందు దగులవు నిన్ను॥ ఓదేవ॥
జ్ఞులకు వేరై యుందు! వరయ మోక్షగుండమును విజ్ఞులకు దోచి
•ల వెలుఁగుచుందువు ॥ ఓదేవ॥ నారాయణశర్మవినుత నాయింట
నాఁడు నిలిచి నన్ను ధన్యు జేయ గదవే! నతజనావన! ॥ఓదేవ॥

వ. అని వేఁడిన సమ్మతించి యందు వసించి హనుమంతుం
ంచి రాముం డిట్లనియె:

తో: గంగాతటమునఁ గల దొకనగరము శృంగిబేరమున; నందు।
ంగుగఁ జెంచులరాజు గుహుండను ప్రాజ్ఞభక్తుఁ డింపొందు॥ రామ॥

వ. అతనితో మదాగమనవార్త యెఱింగింపుము. పిమ్మట,
యోధ్యకుఁ గ్రోశమాత్రదూరంబున నందిగ్రామము గలదు. అందు—

క. భరతుం డున్నాఁడు; డాతని
సరసకుఁ జని జనకజాత సౌమిత్రులతో
నరుదెంచె రాముఁ డని స
త్వరముగ మత్కుశలవార్త పలుకుము వేఁగన్.

వ. ఆతండు మునిఁబోలె జటావల్కలధారుండయి నావలెనే యున్నాఁడు. రయంబునఁ బోయి ర మ్మన, నుప్పొంగి మనుష్యాకారంబున బయలుదేరి హాయునందనుండు వాయువేగంబునఁ జని.

తో: గుహుని గనుంగొని కుశలంబుగ నినకులుఁడు వచ్చుచున్నాఁడు। సహసీతాలక్ష్మణుఁడై; యెదురుగఁ జనికాంచుము నీవునేఁడు॥

వ. అని పలికిన, నతం డానందభరితుండై కాచుకొని యుండె. అంత హనుమంతుండు నందిగ్రామంబుఁ జేరి,

గీ. పాదుకలయందుఁ దనరాజ్యభార మునిచి
జడలు ధరియించి శత్రుఘ్నసహితముగను
రాముఁ డేమాయెనో యింక రా డటంచు
నెంచుచున్నట్టి భరతునిఁ గాంచి పలికె:

కీర్తన : ఆదితాళము – (శంకరసం)వలె.

రామునిదూతను రాజవరా, స్వామి కార్యరత, సత్యధరా! క్షేమంబున శ్రీరాముఁడు లక్ష్మణ-భూమిజయుతముగఁబొలుపుగ వచ్చెను ॥రా॥ రావణుండు దనదేవినిఁ జెరగొనఁగా వానినిఁ దగ ఖండించి వే వైదేహిని విడిపించుక సుగ్రీవాదులతోఁ దా వచ్చెను విను॥ రా॥ రాముండిపుడు భరద్వాజాశ్రమభూమి నిల్చె నను బుత్తెంచె; భూమీవర, సొంపుగను మోక్షపురధాముని కెదురుగఁ ద్వరగా నేగుము॥ రా॥

వ. అను పలుకులు విని భరతుండు హర్షసముద్రంబున నోలలాడి మైమఱచి కొంతసేపుండి పిమ్మట లేచి, హనుమంతుని కౌఁగిలించుకొని యానందాశ్రుకణంబులచే నభిషిక్తునిఁ జేసి యిట్లనియె:

తో: ననుఁదేర్చితి విటు నాప్రియాగ్రజుని ఘనశుభవార్తను దెలిపి!। మనుజుడవోఁ సురమాన్యుఁడవో నామది నెఱుఁగనుగుఱినిల్పి॥

క. వరలక్షధేనువులు, శత
పురములు సకలాభరణసుభూషిత లగు సుం
దరకన్యలఁ బదియార్వుర
గురుభక్తిని నిచ్చినాఁడఁ గొను నీకొఱకున్.

వ. అని ప్రశంసించి శత్రుఘ్నునితో నిట్లనియె:

హిం-కాఫీ : ఆదితాళము.

పోదాము ర మ్మనుజా మనము॥పో॥ మోదమున మోక్షగుండ కండపాణికి నెదురుగ॥ పో॥ పురిని గై సేయింపుము! రాజతరుణుల ంపుము! కరిరథహయములు రాగ వరతూర్యరవములు మ్రోగ॥ । వారకామినులు లాడఁగ, జటులవందిబృందము గూడఁగ, నారా ణేశర్మ హృద్విహారున కెదురుగ మనము॥ పో॥

వ. అని చెప్పిన శత్రుఘ్నుం డాక్షణంబున నన్నియేర్పాటులుఁ ు. అంత, సామంత పౌరజన వందిమాగధ వారకాంతాదులుఁ బరివే చి కొలువ, బ్రాహ్మణు లాశీర్వదింప, భేరీమృదంగకాహళాదిమంగ నాదంబు లలర, రాజకామినులు బల్లకులయందురా రాముపాదు ద్వయంబు శిరసావహించి తమ్మునితోఁ గూడఁ బాదచారియైకొంత రంబు జని యప్పుడు —

తో: కాంచెను భరతుఁడక్క-జముగ రవిసంకాశము విధికల్పితము। చిత శశినిభ మతిసుందరమును నయిన దివ్యపుష్పకము॥ రా॥

వ. ఇట్లు గాంచి యానందభరితుండై యుండ, నాంజనేయుం ని యె:

హిం_కాఫి: ఆటతాళము. (మెుర్రిక్క_న) వలె.

కనుఁగొను భూవర! కను లలరార! యొనర విమానము జను చుచున్నది ॥కను॥ అందు శ్రీరాముఁడు నవనిజ-సుమిత్రానందన- ్రివనగచరు లున్నారు॥ కను॥ వరమోక్షగుండనివాసునిఁ గొలు చు సరగ విభీషణుఁ డరుదెంచుచున్నాఁడు॥ కను॥

వ. అని పలుకునంతలో విమానంబు సమీపించె. రాజకాంతలు దలయినవారు శిబికాదులనుండి క్రింద దిగి నిలువంబడి చేతు లెత్తి ాపుచు,

తో: అదుగో! రాముం డదుగో! లక్ష్మణుఁ డదిగో! సీతాదేవి। కడువడి గన్నులకఱవు దీఱఁగ గాంచుడు వారలఁటివి॥ రా॥

వ. బహువిధంబుల యెలుగెత్తి పెద్దగాఁ జెప్పుకొనుచుండిరి.

వ. భరతుండును రాముని జూచి క్రిందనుండి చేతులు ముకుళించి మ్రొక్కినఁ, గాంచి రాముండు మహానందంబున విమానంబుఁ గ్రిందికిఁ బఱపించి,

తో: తమ్ములఁ బౌరులఁ దల్లుల దాదులఁ దక్కిన పరిజనములను। సమ్మదమునఁ బుష్పక మెక్కుడునటుసలిపి పఱపె గ్రమ్మరను॥

వ. అని బహుకాలంబునకుఁ జూచిన మక్కువచే రాముండు భరతుని దనయంకతలంబునఁ గూర్చుండఁబెట్టుకొని కుశలం బడిగె. భరతుండును సీతాలక్ష్మణుల నాదరించి సుగ్రీవాంగద నల నీల జాంబవంత సుషేణ ప్రముఖవానరులఁ జిత్రంబుగా నవలోకించి క్షేమంబడిగి సుగ్రీవునిఁ గౌగిలించుకొని యిట్లనియె:

గీ. నీసహాయంబుచే రావణాసురాది
శత్రులను గెల్చెమాయన్న మిత్రతనయ!
నలువురము సుమ్మి యన్నదమ్ములము మేము!
ప్రీతి నీతోడ నేవుర మైతి మిపుడు.

వ. అని శ్లాఘించె. అప్పుడు శత్రుఘ్నుండు రామ లక్ష్మణ సీతాదేవులకు నమస్కరించిన, దీవించిరి. అంత రాముండు—

తో: తల్లులకును బ్రణమిల్లిన వారలు దనయుని లేవగ నెత్తి। యుల్లంబున వగనొందిన పిమ్మటను నుబ్బిరి యక్కున నొత్తి॥ రా॥

వ. అప్పుడు భరతుండు—

తో: తారమయోధ్య కి త్తఱిఁ జేరఁగ, సందర్శన భాగ్యముగూడెె। శ్రీరఘురామా॥ రా॥

జంఝూటి—అటతాళము. (ఆదిమారుని) వలె.

ఇఁక రాజ్యము నీవే యేలుము రామా! యొకనాఁటికి నాచేతఁ
పరంధామ! ॥ఇఁక॥ పదియాఁగులు మునుపటికంటె ధనము
'యె ఖజానాకొట్టుఁగో! వినుము॥ ఇఁక॥ పాదుకలను రాజ్యభార
తి; నీపాదుకలను నీ కర్పణజేసితిని॥ ఇఁక॥ నీపంపుఁజేయుచునిను
వను నేపట్ల మోక్షగుండేశ్వర నేను॥ ఇఁక॥

వ. అని యిట్లు పలికిన వనచరులు మోదించిరి. అంతలో విమా
నందిగ్రామంబు సమీపించె. అప్పుడు రామానుమతంబున నందఱు
వతునియాశ్రమంబుఁ జేరిరి. అప్పుడు—

తో: ధనదునిఁ జేరఁగ బనివినిమొద నే నని వీడ్కొని పై కెగిరి।
విమానము వినువీధిని వైశ్రవణునినగరము దారి॥ రా॥

వ. రాముండు కులగురువగు వసిష్ఠమహామునికి నమస్కరించి
ంది యామునయనుమతిచే సర్వాసనంబునఁ గూర్చుండె. అనంత
భరతుండు—

తో: తల్లి నాకు దత్తంబుసేసె; నే దత్తము చేసితి నీకు వల్లభ
మావదాజ్యమునకుఁ బాలింపుము దయ విడకు॥ రా॥

వ. అని పాదంబులకు సాగిలిపడి, వేఁడుకొనియె. ఇంతలోఁ గైక

తో: నాతప్పిదము మనంబున నుంపక నాయన్నా దయయుంచి।
డ నవనీతలమెల్లను నీ వేలుము సైరించి॥ రా॥

వ. అని యనేకవిధంబులఁ బ్రార్థించె. అప్పుడు వసిష్ఠుండు లేచి
ధిమతప్రకారము సమ్మతింపుమని చెప్పిన రాముఁడు నియ్యొ
ం. అంత రామ లక్ష్మణ భరత శత్రుఘ్నులకు క్షురకర్మంబులు
చి సుగ్రీవ విభీషణాదులు గూడి తైలంబుఁ బూసి,

జడ లూడఁదీసి స్నానము
గడువడిఁ జేయించి వస్త్ర-గంధంబులు మేల్

దొడవులు నలంకరించిరి
పుడమిసుత కపుడు దారముఖ చెలు లెల్లన్.

వ. అభ్యంగనస్నానంబుఁ జేయించి సర్వమాల్యాభరణాదులఁ జే నలంకరించిరి. అప్పుడు గౌసల్య కొడుకును జూచి యానందించె. శత్రుఘ్నునియనుమతిచే సుమంత్రుండు రథం బాయితంబుజేసిఁ దెచ్చిన, రాముం డారోహించి,

రగడ: సాకేతము జేరెన్ రాముఁడు సకుటుంబముగాఁగన్
సౌమిత్రియు మఱి శత్రుఘ్నుండును జామరలు వీవఁగ
భరతుండును శ్వేతచ్ఛత్రము జెలగబట్టగఁ గోతులమూఁకలు
గూడను ముట్టగ, భానుజయువరాట్ప్రముఖవానరులు
దానవపతియు రథద్విపార్శ్వముల రామునియానతి రయమున
నెక్కియు,
వేమఱు రాగను, వెంబడిజొక్కియు, సాకేతము జేరెన్.
ఇంద్రుడు తనరథ మెక్కియు రాగను, జంద్రముఖులు ధరజాతను
వేగను, కైకసుమిత్రా కౌసల్యాదులఁ బ్రకటతారాప్రముఖ
భామినుల
శిబికారూఢులఁ జేసుక నడవఁగఁ బ్రబలివాద్యములు బరువడి
మోయఁగ
సాకేతముచేరెన్ రాముఁడు సకుటుంబముగాఁగన్.
నందిబృందకైవారము లలరగఁ ముందుభటులుసమ్మోదమునఁ
గొలువఁగ
వారకామినులు వరుసగనాడగ వారకగాయకవర్యులు బాడఁగఁ
జౌరులు గుములై బరువడిఁ జూడఁగఁ గూరిమి నర్థులు గొబ్బున
వేడఁగఁ
బురిశృంగారముఁ బొసఁగఁగఁ గాంచుచు నరుదగు నాశ్చర్యం
బునఁ దేలుచు
సాకేతముఁజేరెన్ రాముఁడు సకుటుంబముగాఁగన్.

వ. ఇట్లయోధ్యఁజేరిరి. అవ్వార్తవిని రామసందర్శనకుతూహల మానసలై పౌరకాంతలు భర్మహర్మ్యాగ్రంబుల పయికెక్కి సేసలు చల్లుచు శరీరంబులు పులకాంకురములు నొంద నిట్లనుచున్నారు.

కీర్తన : ఏకతాళము-(సైరంధ్రి) వలె.

పట్టాభిరాముఁ జూడరే! పట్టాభిరామునకు నిపుడు పట్టాభిషేక మగును! బట్టపుదేవి జనకపట్టియే యగు నౌర॥ పట్టా॥ నీలాబ్దగాత్రుఁ డగు నితఁడు, నీరజనేత్రుఁ డగు లీలావతారుఁడగు బాలించి మూడ నగు॥ పట్టాభి॥ శ్రీమోక్షగుండేశుని నేఁడు సీతాసమన్వితుని శ్రీమీఱఁ గాంచితిమి యేమి సుదిన మగు॥ పట్టాభి॥

వ. ఇాతసురూపవంతుండగు ననంత తేజోభిరాముని రాముని గాంతాయుతంబుగఁ గాంతారమునకుఁ బంపి దురంతచింతాక్రాంతులఁ జేసెఁగదా! కైక యత్యంత కఠినాత్మురాలుగాక,

తో: కైక నసఁగ నక్కరలే దెంతటి ఘనులైనను లోకమునఁ। బ్రాతకర్మము పగిదిని నడతురు గాక యన్య మొకటగునా! ॥రా॥

వ. కైకప్రేరణలేకున్న లోకకంటకులగు కైకసి సుతప్రముఖా నేక రాకాసిమూక లేకరణిని జెడుదురు! పాకారి ముఖ్యదివౌకసుల కే కరణిని మేలుచేకూఱు. ఇది యవశ్యంబు గాఁదగినకార్యమే! సరి యనుకొనుచుండ నంతలో—

తో: నిజభవనము సన్నిధికిఁ జేరి మానితరథ మవరోహించి। నిజమాతలకు ననేక దండములు నేర్పుతోడ నర్పించి॥రా॥ కొలువు కూటమునకును జని రత్నోజ్జ్వలసింహాసనమునను। గొలువుదీరి తనుఁ గొలుచు మముందట నిలిచిన భరతున కనెను॥ రా॥

హంసధ్వని : ఆదితాళము-(సరోజాస) వలె.

మదాజ్ఞానుసారుండవై ప్రాజ్ఞతతో నడవుము॥ మదా॥ సంజ్ఞను నెల్లపనులుసరగున నెఱవేర్పుము॥ మదా॥ దానవభర్తకు వానరభర్తకు వేరువేరుగను విడుదులు జత పరుపుము॥ మదా॥ రాజకాంతలను

రయమున నంతిపురంబులకును బంపు! ఘనముగ సురవరుగను॥ మదా॥ అభిషేకార్థము యత్నము సలుపుము! శుభముగ మోక్షపురవిభుమదిం దలంచుచు వడి॥ మదా॥

వ. తదాజ్ఞను శిరసావహించి భరతుండు సర్వము నెఱవేర్చి యన్నకు నిట్లనియె:

క. రవితనయ విభీషణ సుర
భవయువరాజాదులకును దగ వేర్వేఱ్గా
నివసింపంగం దావులు మ
ద్భవనంబున నేర్పఱిచితిం బరమదయాళూ.

వ. అని విన్నవించి పిమ్మట సుగ్రీవుని చేరంబోయి యిట్లనియె:

తో: శ్రీరాముని కభిషేకము చేయగ సింధుజలముకావలెను ;। మారుతమునకు సమానంబుగ జను వారిని బంపంగవలెను॥ రా॥

వ. అని తెలిపిన సుగ్రీవుండు మంచిదని గవాక్ష నీల న లాంజ నేయుల చేరం బిలిచి క్రమంబున నిట్లనియె :

కీర్తన : త్రిశ్రజాతి—(సంతతంబున) వలె.

పోయి రాం దగు వాయుజవముతోం॥ బోయిరా॥ తోయధుల జలముం దూర్ణంబునంగొని తెచ్చుటకు॥ బోయి॥ ఓగవాక్షనీవుం బ్రాగబ్ధిజలమును వేగమెక్కికొని యేగెడులోపల॥ బోయి॥ నీల, దక్షిణాబ్ది నీరము ముహూర్త కాలమునకుం జేర్పంగా వలెం గావునం॥ బో॥ ఓనలుండా ! పశ్చి మోదధిజలము లానందముగం దెచ్చి యర్పింపంగా నీవు॥ బోయి॥ పావని, యుత్తర పాథోధిసలిలంబున్న । పావనతీర్థము వేవేగం దేవడి॥ బో॥ శ్రీమోక్షగుండ శ్రీరామాభిషేకార్థమై మీరు మోదాబ్ధి యం డోలలాడుచు॥ బోయిరాందగు।

వ. మఱియు సమస్త పుణ్యనదీతీర్థంబులు తెచ్చుటకు సుషేణ-జాంబవంతుల నియమించిన వారందఱును గనకకలశంబులు ధరించి వారివారి నియామక స్థలములనుగూర్చి యరిగిరి. అనంతరంబు,

తో: భరతుని పంపున దేశమంతటను భటతండమ్ములు చాట । పురజనులెల్ల రలంకరణమ్ములు మురువుగఁ దీర్చిరి వీఁట॥

శహానరాగము : ఏకతాళము—(ఎంతని వే) వలె.

పురము నలంకరణము జేసిరి పురుషులు జెలులుఁగ।శోభాకరముగ సొగసుగఁ॥ బురము॥ పరిమళఘనసారమ్మృగమద । భరితచందనంబుఁ బరగఁ గూర్చి యలికిరి॥పురము॥ గోడలపై మేడలపైఁ జూడఁగఁ జిత్తరువుల్ వేడుకలర వ్రాసిరి నాడెముగను ॥ గో ॥ యీడులేని మాడువుల ధ్వజములను బైడికలశములు బాగుగ నెత్తిరి॥ పురము॥ ముంగిళులఁగ ముత్యముల రంగవల్లు లలరఁగ, మంగళముగ భర్మ స్తంభమ్ముల ముంగి॥ రంగుమీఱఁ బచ్చలు గూర్చినతోరణములు శుభమా రంగ నటు గట్టిరి॥ పురము॥ చల్లనిపండ్లు దగఁ గొల్లఁగ నెల్లెడలఁ నల్లలితాగరు సౌరభధూమము జల్లని వెల్లివిరియ మోకగుండ శ్రీరఘు ! వల్లభుండు రంజిల్లి మెచ్చగను॥ బురము॥

వ. ఇటువలె నారాత్రి నాలుగుయామంబులు నిద్రాహారంబులు వర్జించి సమస్తజనంబులు పురము శృంగారించుట లోనగు కార్యములఁ బ్రవర్తించిరి. అంతఁ దెల్లవాఱిన వసిష్ఠుండు సనుదెంచి,

క. పట్టాభి రామమూర్తికిఁ
బట్టము గట్టంగ నేఁడు భవ్యదినం; బీ
పట్టున రామునకున్ ధర
పట్టికిఁ గైసేయువలయుఁ బదిలముగాఁగఁ.

తో: అంత వసిష్ఠుని యానతిఁ దలకొని కాంతలు బురుషులు గలిసి । వంతులు వేసి వసంతము లాడిరి వావివరుసలను దెలిసి॥ రా॥

వ. ఇట్లు శ్రీసీతారామసహితంబుగా సకల పురుషులు స్త్రీలును జేరి మంగళవాద్యంబులు మ్రోయుచుండఁ జెలరేగి,

కీర్తన: ఏకతాళము—(దారిజూ) వలె.

ఎంతో వైభవ ముదవఁ జెలఁగుచు, వసంతోత్సవము వేడ్క-సలుప దొడఁగిరి॥ యెంతో॥ తరుణులుఁ బురుషులుఁ మురువుగఁ

వరుసలఁ సరగ దెలిసి చల్లుకొనుచును॥ జన మెంతో॥ ఇతరేతరంబు దఱుముచుఁ జేతః ప్రీతిఁ ఖ్యాతి నెన్నుచుఁ ॥ జన మెంతో॥ బీరమ్ము జేయుచుఁ, బేరమ్ము దీయుచుఁ వదనమ్ము లలర సరసమ్ముల నిమ్ముల నమ్మించి చిమ్మించి చల్లుము॥ నెంతో॥ రారాదా చల్లగా రాదా! యని చీరుచు మారము బారుచుచు॥ జనమెం॥ మంచిపసుపు నీరు సున్నము నిం పెసఁగఁగఁ, గుసుగుస ద్రిసముతో బిసికి చల్లులాడుచు॥ జనమెం॥ వరమోక్షగుండ రాఘుప్రభు కటాక్ష ముంచుటఁ, బరీక్ష బట్టుచును దీక్షతో వంతులాడుచును॥ జన మెంతో॥

వ. ఇట్లు కొంతవడవు పంతంబులు మెఱయ వసంతంబు లాడి శ్రీరామచంద్రమహాప్రభువును జాయాయుతంబుగఁ బీఠంబులపయిఁ గూర్చుండఁ జేసి సువాసినులు నివాళు లిచ్చిరి. ఎట్లనిన,

ఉశేనిరాగము: ఆదితాళము. (ఈరాజా) వలె.

సీతారామునకుఁ బ్రీతిగను హారతు లొసగరె ॥సీతా॥ యాతుధానులఁ గోత గోయఁగ, భూతలంబునం దుదయించిన ॥సీతా॥ మేలుగ ధరాపాలు రరయఁగ నోలి శూలిచాపము విఱచిన ॥సీతా॥ దండిగను మోక్షగుండపురమున నిండు వేడ్కతో నివసించిన ॥సీతా॥ శ్రీయుతముగ నారాయణార్చితుఁడై యనంతముగ విలసిల్లెడు ॥సీతా॥

వ. ఇట్లు హారతు లిచ్చి యామీఁదఁ శోభనంబులు పాడిరి. ఎటులనిన:

కళ్యాణి: ఆదితాళము. (మనవి)వలె.

శోభన మనియనరే సుదతులార ॥శోభన॥ ప్రాభవమున సీతా భగవతితో శోభిలురామునకు సుదతులారా ॥శో॥ భూతావళులను బ్రోచుచునుండెడు సీతారామునకు సుదతు ॥శో॥ భానువంశసంభవుడయి వెలసిన జానకిరామునకు సుదతు ॥శో॥ దశకంఠుని శపథముగొని కూల్చిన దశరథరామునకు సుదతు॥శో॥ మోక్షగుండమున ముదమున

వెలసిన మోహనరామునకు సుదతు ॥శో॥ సరగ నారాయణశర్మను
బ్రోచిన ధరణిజరామునకు సుదతు ॥శోభన॥

వ. ఇట్లు శోభనంబులు పాడుచు సంపెంగతైలంబునం దల లంటి
యనంతరంబున నలుగుబెట్టు విధం బెట్లన్నను,

నలుగుపాట : రూపకము (దాసిక్) వలె.

రామల్ నలుగు లొసగిరి విరాజితకరులై యా ॥రామల్॥
రామున కరిభీమునకు భూమిజాతనయునకుం దగం గామితములు జెలువారగ
అలరామల్॥ మోముల దరహాసములు బ్రేముం జిగురింపంగం గోమ
లతనువుల జిగి గలుగంగ నాం ॥రా॥ ఈదంపలను గొలువ నీనాటికి గలి
గెను మోదం బరుచుచు విశదముగా నా ॥ రా॥ మోక్షగుండమున వెల
సిన మోక్షాంగనను గలసి సాక్షిగం జెలువొందిన రామున కా॥రామల్
నలుగు లొసంగిరి॥

వ. అటుపిమ్మట,

గీ. మంగళస్నాన మాడించి మధుపతులిత
చికురమును గూర్చి శడిమూర్చి చిక్కుదీసి
కీలుగంటులు ఘటియించి పూలు ముడిచి
పరగ సాంబ్రాణి నవ్యధూపములు వేసి.

తో. శ్రీరామునకును సీతాదేవికిం బ్రేజీనాంబరములు గట్టి।
హార మకుట కేయూర కంకణాద్యాభరణంబులు వెట్టి ॥రా॥

వగలడేలు నగుమొగముల సొగసుగ మృగమదతిలకము దిద్ది।
దగ బరిమళయుత మగుచందన మింపుగ నెమ్మేనుల నద్ది ॥రామ॥

వ. ఇట్లు శృంగారించి సకల జనులు స్నానంబు లొనరించి శుచి
ర్భూతులయి నవీనాంబరములు ధరించిరి. అంత—

బేహాగ్: ఆదితాళము. (నిదురలేక)వలె.

సభామండపము జేరెను శ్రీరాముండు పట్టాభిరాముండు
వేడ్క॥సభా॥ వాసవ నీలప్రభాసములంకృత భాసురనవ్య సోపానరంజిత

॥సభా॥ ధర్మమయస్తంభభరితమై శశికాంతనిర్మలవేదికానిర్మాణ మగు॥ సభా॥ ఖ్యాతిగ దనయనుజాతులు వెనువెంట నేతేర సీతాసమేతుఁడై దివ్య ॥సభా॥ కరుణాకటాక్షవీక్షణమున బ్రజలను సరయుఁచు మోహు గుండాధిపుఁ డపుడు ॥సభామండపము॥

సీ. బిరుదరాజులు వేవేలు నెన్నుచు బట్టు
లొలసి కైవారముల్ బలుకుచుండ
ససస్వరమ్ముగ యజుస్సామాదు లాశీఃపు
రస్సృతి భూసురాగ్రిణులు సెప్ప
శ్రుతిహితగాన సంగతి భావమొనయించి
నట్టువచెలు లభినయము సూప
ఇదువుల్ కర్పూర హారతుల్ గైసేసి
పాడుచు మ్రోల నివాళియొసఁగ

గీ. జనకనందన వామాంకమున రహింప
భరత శత్రుఘ్ను లొలి వీవనలు వీవఁ
గోరి సౌమిత్రి వెలిపట్టుగొడుగు వట్ట,
ననిల తనయుఁడు చరణ పంకజము లొత్త
కొలు వమరె సింహాపీఠి రఘూద్వహుండు.

వ. ఇట్లు కొలువుదీఱియున్న కాలంబున,

రగడ: వచ్చిరి సీతాపతి వైభవమును
ముచ్చటగాఁగని మోదమందుటకు
గౌతమ సంయమి గర్గుఁడు శల్యుఁడు
శతానందుఁడును శాండిల్యుండును
యాజ్ఞవల్క్యుఁడును అగస్త్యపాదుఁడు
భరద్వాజుఁడును భర్గుఁడు హారితుఁడు
ఆపస్తంబుఁడు నత్రి శుకుండును

మౌద్గల్యుండును మాండవ్యుండును
రేణుకాత్మజుఁడు ఋశ్యశృంగముని
కౌండిన్యుండును గాలవ శౌనక
సాలంకాయన వాలఖిల్యులును
మైత్రావరుణ మరీచులు వ్యాసుఁడు
కణ్వ పరాశర కౌశిక నారద
వాల్మీక్యాది తపస్వులు పనివడి॥ వచ్చి॥
నరు లురగులు కిన్నరులు చారణులు
సురలు గరుడ యక్షులు గంధర్వులు
సాధ్య సిద్ధ ఖేచరవర్గంబులు
విద్యాధరులును విశ్వేదేవత
లష్టదిగీశులు అష్టవసువులు
అప్సరోంగనలు నలకింపురుషులు॥ వచ్చి॥

వ. ఇట్లువచ్చిన ఋష్యాదుల కెదురేఁగి తోడితెచ్చి సిద్ధాసనంబులఁ గూర్చుండఁ బెట్టి పూజించె. వారి యనుమతంబున సింహాసనాసీనుఁడైన రామునకు వా రిట్లనిరి:

సురటి : ఆదితాళము – (మాకులమునకీ)వరె.

శ్రీరామపట్టాభిషేకలగ్నము సమకూరెను బ్రొద్దు మీఱెను; ఈ రాజ్యభారము వారక నీవు భరింపుము పరిపాలింపుము॥ శ్రీ॥ నీయవతారముచే సాధువులకు మేలాయెను! వెతలు వోయెను! శ్రీయుత మోక్షపురీశ్వర యందఱుఁ జేరిరి! చూడఁ గోరిరి!

వ. అని ప్రశంస చేయుచున్న సమయంబున—

తో: హనుమంతుఁడులో నగు ప్లవగులు జతురబ్ధుల జలములు గొనుచు। జనుదెంచియు రాముని ముందఱ నుంచిన వారినతఁడుదయ గనుచు॥ రా॥

వ. వారి నెల్ల సమ్మానించె. అంత వారు రామునకు నమస్క-రించి, యవ్వల నిలిచి చూచుచుండిరి. అప్పుడు వసిష్ఠ వామదేవాది ఋషులు పట్టాభిషేకం బొనర్చుటకు సంకల్పించిరి.

శ్రీ రా మ ప ట్టా - భి షే క ము.

కళ్యాణి : అటతాళము.

శ్రీరామపట్టాభిషేకమహోత్సవ మారూఢిఁ గనఁగ నేత్రానంద కరము! చారుతులసీకుశవిరాజితమై వరకుసుమ కస్తురిసారమిళిత సుగంధపూరితమై ప్రియమై జయమై తనరారుసింధుజలంబుతో మనసార నభిషేకం బొనర్చిరి॥ శ్రీరామ॥

భరతశత్రుఘ్ను లుభయపార్శ్వంబుల, సీత సరి యెడమదిక్కున లక్ష్మణుఁడు పడమటను, వరుస గరువలిపట్టి తూర్పునను, యువరాజ జాంబవంత రవిజ విభీషణులుఁ దగను గిలిమూల మొద లొరసి కోణములందు నిలిచి దృగుత్సవంబుగఁ గొలువ నలరెను॥ శ్రీరామ॥

నవరత్నమయభూషణములు హారంబులు దివిజవల్లభుఁడు దెచ్చి యియ్యఁగను, వివిధవాద్యమ్ములు మొఱయఁగను, ఖేచరులు గూడి యవిరళంబుగ కుసుమవర్షమును గురియ మెఱయఁ గోటిభాను కాంతులు గలకిరీటము రమ్యముగ ధరియింప నలరెను॥ శ్రీరామ॥

వారక వసిష్ఠ వాల్మీకి జాబాలి వామదేవాదులు వైభోగమున్,గ సారెకు నాశీర్వదింపఁగను, వారాంగనలు నొయ్యారముగ

మోదించి యాడఁగను, గరము ధరను దాఘ్యారినారాయణమనోబ్జ విహారుఁడగు శ్రీమోక్షగుండ॥ శ్రీరాము॥

తో. వామభాగమున వైభోగంబుగ భూమీపుత్రిక మెలఁగ। క్షేమంబుగ మణిసింహాసనమున శ్రీరఘురాముఁడు వెలుగ ॥రా॥

క. కనుఁగొని శంకర ఫణిపతు
లనిమిషపతి నిర్జరౌఘ యక్షాదులు శో
భనముగఁ గరములు మోడిచి
కొనియాడిరి రాము నసురకోటివిరామున్.

శంకరుడు: కేదారరూపకము. (సాటి) వలె.

రామ! సీతారామ! పరంధామ! భక్తకామ! జయసుందర రామ॥ సోమ సూర్య వహ్నిమండలగత! నీమహిమల్ సామాన్యమె రూపింపఁగ ॥రా॥ భూతలాదిభూతకోశాతీత! మోక్షగుండపుర రాజిత! వీతరాగ! నారాయణకవివర చేతః కంజాతస్థిత! ధాతృస్తుత!॥ రామసీత॥ తేవారము. నీమహామహిమఁ దెలియనేర లోకాభిరామా!

భూమి భారంబు వాపి ప్రోచితివి రిపులజోపి!
క్షేమముగ దేవతాళి చిక్కులను బాసిహాయి
వేమరుఁజరింపఁ గలరు విశ్రమింపంగఁ గలరు.

శేషుఁడు: శంకరాభరణము—ఆదితాళము. (కరివరదా) వలె.

నినుఁ దెలిసి పొగడఁద రమా శ్రీరామా॥ నినుఁ దెలిసి॥ సులభముగాను సుషుమ్నానాడియందలరుచు వెలిగెఁడు నాత్మమయుని నినుఁ దె॥ అణువులో నణువువై, ఘనములో ఘనమువై యణిమాదులకును నందరాని॥ నినుఁ దెలి॥ అక్షయముగ నారాయణవరకవి మోక్షగుండమున వీక్షించెను॥ నినుఁ దెలి॥

తో: నిరతము మమ్మేల నిలువ నీకఁ గడు వెలిపించెడు రావణుని। బోరిగొంటివి మా పుణ్యంబున సుఖముగ నుండెద మిఁక భువిని॥

క. తనముందట సంగీతము
మన మలరఁగఁ బాడు మనుచు మమ్మేచెడు నా
దనుజేంద్రునిఁ గ్రూరాత్ముని
దునిమితి వీఁక నిన్నుఁ బాడుదుము శ్రీరామా!

తో: వెనుకొని యాగహవిస్సులు దానే గొనుచుండును దానవుఁడు । దునిసెను నీచే దురమునఁ గ్రమ్మఱ దొరకెను మా కవి యిపుడు॥ రా॥

క. కడువడి నరులు గయాదుల
నిడుపిండంబులను జెంద నియ్యఁడు మాకున్
వెడరక్కసుఁ డీల్గిన ని
ప్పుడు మా కవి దొరకె నీదు భూరికరుణచేఁ

వ. అనియిట్లు యక్ష కిన్నర కింపురుష విద్యాధరాదులు వేర్వేఱ బొగడి రామునిచే ననుజ్ఞాతులై స్వస్థానంబులకుం జనిరి. అంతరాముండు వేదపారగులగు బ్రాహ్మణులకు లక్షగోదానంబులు లక్షతురంగదానంబులు జేసి, పిమ్మట వస్త్రాభరణసువర్ణదానంబు లమితంబుగా నొనర్చె.

తో: పొంగుచు సుగ్రీవునకును దానవపుంగవునకు హారములు, । నంగదునకు మణియంగదములుఁ, గపు లందఱికిని బహుమతులు॥ రా॥ సమ్మదమున నిడి సత్కరించి తన సన్నిధిఁ గొల్చుచు నున్న యమ్మారుతిఁ గనియనుగు వరములోయన్నా! యిచ్చెదనన్న॥ రా॥ నామదిలో నీనామస్మరణ మనారతమును జేయుచును నేమారక నే నెసఁగుభక్తి నాకిమ్ము పూర్ణ మగుదయను॥ రా॥

గీ. ఎంతదాఁక భవన్నామ మెంతదాఁక
నీదుస్మరణము భూమిపై నిలువఁగలదొ
యంతదాఁకను నాదేహ మవనియందు
నిలిచియుండఁగ వర మిమ్ము కలుషహరణ.

వ. అనిన, రాముం డానందించి,

తో: చక్కఁగ నీయిష్టంబు లొసంగితిఁ జయ్యన నినుమెచ్చితిని।
తక్కఁగఁ గల్పాంతమున నిన్ను ధాతను జేసెద సమ్మతిని॥ రాను॥

వ. అటుమీఁద మత్పదంబు నొందఁగలవు. అని రాముండు వరంబు లిచ్చిన విని సీతాదేవి తానిట్లనియె:

తో: ఇలమీఁదను నీ వెచటనున్న నందిష్టమయిన భోగములు।
గలిగి సుఖింతువుగాక! నీకు నిఁక గలుగవు మఱి లోపములు॥ రా॥

వ. అని యాపురాణదంపతులు తత్త్వం బుపదేశించి మహాశీర్వాదపూర్వకంబుగా ననుగ్రహించిరి. వరంబులకు హనుమంతుండు బ్రహ్మానందంబు నొంది, పునః పునఃప్రణామంబు లాచరించి,

కళ్యాణి : ఆదితాళము - (సీతాధిపతీ)వలె.

జయ రమారమణ! గోవిందా! హరీ! జయ సుమాస్త్రశోభిత సముజ్జ్వలాంగా! కుసుకుమారిమనోహరా! ॥జయ॥ అరుణసితాసిత వరకృష్ణస్ఫటికాంచితవర్ణవిలక్షణా! విల॥ జయ॥ అమలమోక్షకుండాధిప, నారాయణకవిహృదయ విరాజితా॥ జయ॥

వ. అని పొగడుచు యథేచ్ఛఁగా జని హిమవత్పర్వతంబున హనుమంతుండు దపంబు జేయుచుండె. సుగ్రీవుండు గపికోటులుగొల్వ గిష్కింధ కరిగె. విభీషణుండు లంకఁ బ్రవేశించి రాజ్యం బేలుచుండె. రాముండు దన్నాశ్రయించి కరుణాపాత్రుండైన గుహునిఁ గని,

తో: మంతనమ్మునం జింతించుచు నీమహిని భోగమున బ్రబలి యంతమందు నాయం దైక్యంబై యలరెదుపొమ్మిఁక గదలి॥ రా॥

వ. అని సెలవిచ్చి యనేకరత్నాభరణాదులచే సత్కరించె. గుహుండానందించి రామధ్యానంబుఁ జేయుచు శృంగిబేరమునకుఁ జనియె. పిమ్మట సాయంకాలం బయిన,

ఏకాంతసేవ ప్రారంభము.

తో: అంత రామ-సీతాంగనలకు నేకాంత సేవ సలుపఁగను।
నంతరంగమున నలరి సువాసిను లాలోచనఁ జేయుచును॥ రా॥

వ. అన్యోన్యాహూయమానలై రి. ఎట్లనిన —

చెలుల కీర్తన : ఆటతాళము – (ఒకదివ్య)వలె.

శ్రీరామునికొలువుఁ జేయ రారమ్మా! కోరిక లెల్లఁ జేకూరుగదమ్మా! ||శ్రీ|| భవబంధభయములు బాయు గదమ్మా! యవిరళము క్తి కరామలక మమ్మా||శ్రీ|| నారాయణశర్మాధారుఁ డోయమ్మా! ధారుణి మోక్షప్రదాత గదమ్మా!|| శ్రీ|| మన పురాకృతములు మంచివోయమ్మా! ఘనమోక్షగుండేశుఁ గన గలిగె నమ్మా! ||శ్రీ||

వ. అని పిలుచుకొనుచు నాక్షణంబున,

క. బంగారుసరిగచీరెలు
రంగుగఁ బట్టుచు బాగడ రవికలు మాణి
క్యాంగద భూషణములు మెఱ
యంగను ధరియించి వచ్చి రంగనలెల్లన్.

వ. ఇట్లు వచ్చి యత్యద్భుత జగన్మోహన దివ్యమంగళవిగ్రహుం డగు శ్రీరామచంద్రమహాప్రభుపును వీక్షించి,

కీర్తన : ఆదితాళము-(నీతితో) వలె.

అంద మౌరాముని సుందరము జూడరే|| యంద|| కందర్పసహస్రదివ్యాకారుఁడని తెలియరే|| యంద|| వామభాగమున వేడ్కభూమితనయ నిల్వఁగ, సామీప్యము దాశ్రితులు సంతసమునఁ గొల్వగ, సౌమిత్రి లోనైన యనుజన్ములతోఁ జెల్వగ|| నందమా|| హారకేయూరాదిభూషణావళి ధరించెనే! ధారుణి శ్రీమోక్షగుండ ధాముఁ డసమించెనే! నారాయణశర్మ హృదయసారసమున నిలిచెనే! ||యంద||

గీ. అనుచు నభివర్ణనము జేసి యంతమీఁద
రామచంద్రుని యంతఃపురంబునందు
స్ఫటికమయహంసతూలికా శయ్యపైకి
వేడ్కతోఁ జేర్చి యిట్లని వేడి రపుడు.

కీర్తన : ఆదితాళము-(రామమంత్రం) వలె.

పవ్వళింపుము రామ॥ పవ్వ॥ జవ్వను లమరించినట్టి పువ్వుపా న్పుపైని ॥ జయ॥ వివిధకాంతుల నలరు విపులవసతుల కవల శుద్ధస్ఫటిక మణిమయగేహంబులోపల॥ బవ్వ॥ ప్రీతినెక్కొన భూజాత సంగతి భాతిగ నారాయణహృత్పద్మశయ్యను॥ బవ్వ॥ బల్పసం దగు స్వయంకల్పితం బగు తల్పమునకు మోక్షగుండధామశుభ మగు॥ బవ్వ॥

తో: ఆవిధమున నాత్మారాము సుషుప్త్యాంతఃపుర వరమునను। భావన మగు హృత్పద్మతల్పమునఁ బవ్వళింపఁ జేసియుదు॥ రా॥

వ. తిన్నగా సీతాదేవి తావునకు వెళ్ళి యిట్లనుచున్నారు:

కీర్తన : అటతాళము-(నమిలాం) వలె.

పతిసంగతి వేడ్కఁ బవ్వళింతువుగాని పదవమ్మ పడకింటికి; పతి వియోగంబునఁ బడినయలజడులెల్లఁ బాసె; సుఖ యిమ్మన వఱలుము దేవి॥ నారాయణార్చితుని సూరిజనస్తుతు శ్రీరఘునాయకునిఁ జేరితివమ్మ॥ పతి॥

వ. అని చెలులు జానకినిఁ బానుపుఁ జేర్చి ఇట్లు బాడిరి.

కీర్తన: అటతాళము (కాంతుఁడు)వలె.

చల్లగను శ్రీరామునిపైఁ జల్లరే విరజాజులు మల్లెమొల్లలు సంపెగలు చేమంతివిరులు లాజలు॥జల్లగను॥ అందముగఁ జెలువొందు లసదరవిందములు జెంగలువలు బొందుగను దాసానకుసుమములు బాగడ లును గురువకములు ॥జల్ల॥ పారిజాతప్రసూనములు మందారములు సుర పొన్నలుఁ గోరి నారాయణ మనోజ్ఞవిహారుని పయిఁ గన్నెలు జల్లగను శ్రీ రామునిపై ॥జల్లరే విరజాజులు॥

తో: కమ్మనితావులు ఘుమ్మని దెసలను గ్రమ్ముసుగంధముఁ దీసి। కొమ్మలు బంగరు గురిగల ముత్తముఁగొని దంపతులను డాసి॥ రా॥

హంసధ్వని: ఆదితాళము. (రవికుల) వలె.

పరిమళకలిత గంధము బూయరే॥ పరిమళ కలిత-లలితాంతులిత॥ భరిత పరిమళకలిత॥ సారతర మగు మృగమదసారవిరచిత ఘునకచోర

సురజోయుతఘనసారపూరిత పరిమళ॥ కలిత॥ ప్రీతియారీతిగా, గీతికల్ బాడుచుఁ, సీతాసమేతుఁడై చెలఁగిన రాముని చేతను రంజిలఁ జేరియుఁ బరిమళ॥కలిత॥ భూమిమోక్షగుండంబున వేడ్క వసించి వేదువు నారాయణశర్మను మన్నించి కామితముల్ గడు నొసఁగి ప్రేమ నెగడు రామునకును బరిమళకలితగంధము॥

వ. ఈ విధంబున సుగంధంబు లలంకారంబుగా నలఁది,

క. మధురంబులైన ఫలములు
మధురాపూపములుగొన్ని మఱిపళ్ళెములన్
మధుకర వేణులమర్చిరి
పృథివిజకున్ రామునకును బ్రియము దలిర్పన్.

కళ్యాణి: రూపకము. (పరమ) వలె.

ఆరగింపుము మురమార జనకజాతసహితంబుగ॥ నా॥ నారికేళ కదలికా ఖర్జూర దాడిమంబులున్, జంబీర చూత ద్రాక్షలున్, సుసార పుష్పసార మిళితంబుగ॥ నార॥ మేలుగన్ జిలేబి మణుగుబూలు కర్జకాయలున్ బూరీలు నామవడలు నతిరసాలు బూందిలాడు సురుచిరముగ॥ నార॥ సారపప్పు నెయ్యి పంచదార గూర్చి యుంచిరి తాళ్లూరి శ్రీనారాయణాఖ్యచారుహృత్సహార! మధురంబుగ॥ నార॥

వ. ఇట్లు సమస్తమైన ఉపాహారంబులు సమర్పించి, యనంతరంబు—

గీ. పసిడిఁ దాపిన రత్నాల పళ్ళెరమునఁ
గప్పురపు పీడియములు బొంకముగఁ గూర్చి
నేర్పునన్ జానకీరామ నృపులమోల
నుంచి సౌభాగ్యవతులు ప్రార్థించి రిట్లు:

బ్యాండుస్వరము—ఆదితాళము.

విడెము సేయు రఘువరా! కడు వేడుకలర నఘహరా! పుడమికుమారి నేర్పునఁ జుట్టి యిచ్చిన మడుపులు మురిపెంట మఱి యందుకొని వేగ॥ వి॥

సత్త్వాభిషిక్తుండవై బలువేషధారిఁడ జనకపట్టిని గూడఁ కొని పవళించితివి రామా! రామా! పార్వతీసుతనామా! ॥శ్రీరామ॥

నీ నామమున నూతనమగ్ని గా; మాయవలన గుణము లాయెను; నాయనిమిష నాగము ధర్మాధర్మములు; నీదే యీయఖిలం బాయెను॥ శ్రీరామ॥

శక్తిత్రయము నీవే; శ్రద్ధాత్రయము నీవే; ముక్తిత్రయము నీవే;॥ మహాశక్తిత్రయము నీవే; నీవే భక్తిత్రయము నీవే॥ శ్రీరామ॥

కాలత్రయము నీవే; కర్తృత్రయము నీవే; కర్మత్రయము నీవే; కాయత్రయము నీవే; నీవే కళాత్రయము నీవే॥ శ్రీరామ॥

దీక్షాత్రయము నీవే; దేహత్రయము నీవే; చతుస్త్రయము నీవే; జగత్త్రయము నీవే; నీవే లక్ష్యత్రయము నీవే॥ శ్రీరామ॥

జ్ఞానత్రయము నీవే; నాడీత్రయము నీవే; స్థానత్రయము నీవే; లోకత్రయము నీవే; నీవే త్రిగుణములు నీవే॥ శ్రీరామ॥

గుణగణములు నీవే; ఘనఘనులలో ఘనము నీవే; సనకాది యోగిహృదయసంచారుఁడవు నీవే; సచరాచరరూపములు నీవే॥ శ్రీరామ॥

ప్రళయకాలమునందు ప్రపంచము నీయందుఁ బ్రభవించి వృద్ధి నొందును; ప్రళయకాలమునందు నీయందుఁ బవళించు నీ యందు॥ శ్రీరామ॥

లోకములు సృష్టించు నాటకమున బ్రహ్మరూపుఁడ వగుదు నీవు లోకరక్షణముఁ జేసెదవు; నన్ను బ్రోచుటకు నీ వె దేవరు॥ శ్రీరామ॥

బంగారు ముక్కుటుయ్య బహుభూషణంబు లయిన భంగి నీ వొక్కఁడ వయ్యు బహు నామరూపములఁ బరఁగి ప్రబలితి విటువలెను॥ శ్రీరామ॥

బహుభిన్నభాండస్థితవారి దీపవతు దేహముల బహిరంతరింద్రియ ములఁ భాసిల్లఁ జేయుచును మిగుల విహరించుచుందువు॥ శ్రీరామ॥

శ్రీరామ చిద్విలాస! శ్రీమోతుగుండవాస! నారాయణాఖ్య దాసాధారామితోల్లాస! చంద్రికారమ్యదరహాస! ॥ శ్రీరామచంద్ర లాలీ! సీతాసమేతలాలి! కారుణ్యసాంద్ర లాలీ! కల్యాణమయ లాలీ! లాలి! కలుషాపహర లాలీ.

ఇట్లు లాలిపాటఁబాడి వారు నిద్రాముద్రితులైన పిమ్మట—

శహాన: ఏకతాళము-(ఎంతని నే నం) వలె.

సందడిఁజేయం దగ దింపొందఁగ జనరమ్మా! మీమీమందిరము లకును॥సందడి॥ పొందుగ నిద్రానందంబుల రఘునందన-సీతాసుందరు లుండిరి॥ సందడి॥ కానల సన్మునులసాంగత్యము సలుపుచును, దానవు లను వెనుదవిలి చంపుచును॥ కానల॥ మానుగ నిద్రలు మాని యుండి రటు గాన, సుప్తులై మేనులు మఱచిరి॥సందడి॥ ఈ రేయిఁ మీరెల్లఁ గూరికి వేగినను కూరిమితో సింగారము లలరఁగ॥ ఈరే॥ కోరి మోతు పుర శ్రీరఘువీరుని జేరి మేల్కొలుపు జేతురుగా కిఁక॥ సందడి॥

వ. అని చెప్పుకొనుచుఁ దమ యిరవులకుఁ జని నిద్రించి వేకువ జామున లేచి,

క. అమ్మా! శ్రీరాముఁడు సీ
తమ్మయు మేల్కొనఁగ లేదు; త్వరగాఁ జని మో
దమ్మున మేల్కొల్పఁగ రా
రమ్మా! యని లేచి వచ్చి రామామణులుఁ.

వ. చనుదెంచి ద్వారంబున నిలిచి యారాము ననంత రాము నిగా భావించి.

మేలుకొలుపు: అటతాళము.

శ్రీరామ! రామ! సీతారామ! యిదె తెల్లవాఱవచ్చె నిద్ర మేలుకో॥ పౌరులు సకలోపచారము లొనరింపఁ గోరి వచ్చినారు మేలుకో॥ రామా! మేలుకొనుమా ॥

దశవిధ ప్రణవనాదములనే కుక్కుటధ్వనులు మొండయ్యెను మేలుకో! దిశలెల్ల వెలుఁగ దేదీప్యమానజ్ఞాన దినకరుఁ డుదయించె మేలుకో॥ రామ॥

రమణ నిక్షేపావరణశక్తు లనునట్టి కుముదములే ముకుళించె మేలుకో॥ విమలమైనజ్ఞాన—విజ్ఞానము లను కమలముల్ వికసించె మేలుకో॥ రామ॥ పలుపలురంగుల భాసిల్లుచున్నది కొలువుకూటముఁ జేర మేలుకో॥ అలరు నాదజ్యోతి యనుసింహాసనమున నాసీనుఁడ వగుదువు మేలుకో॥ రామ॥

అనుపమావస్థాత్రయం బనునట్టి సీయనుజులు జేరిరి మేలుకో! ఘనముగఁ దదవస్థాకార్యము లొనరింపఁగను నియమింతువు మేలుకో॥ రామ॥

అంచితసద్బోధ మనెడు పురోహితుఁ డరుదెంచియున్నాఁ డదె మేలుకో॥ పంచాంగమందలి భావమెల్ల విమర్శించి బోధించును మేలుకో॥ రామ॥

కనఁ జతుర్వాక్యమాగధవందిగాయక కవులు వచ్చినారు మేలుకో! అనయము నీ కన్న నన్య మొక్కటియు లే దని పల్కుచున్నారు మేలుకో॥ రామ॥

అంతరాంతర త్రిపుటి యను నంతఃపురములో నవనీజతోఁ గూడ మేలుకో॥ కాంత నం దుంచి యొక్కఁడ వేగి కడు రాజకార్యములను దీర్ప మేలుకో॥ రామ॥

అష్టవిధ ప్రకృతు లను సచివులు బరివేష్టింప వచ్చిరి మేలుకో! స్పష్టముగా నన్నిపనులను నియమించి ద్రష్టవై యుందువు మేలుకో॥ రామ॥

అతులితకోటిసూర్యప్రభాభాసిత మగు కిరీటము దాల్తు మేలుకో! ప్రతిలేని బ్రహ్మాండభాండసామ్రాజ్యముఁ బాలన సేతువు మేలుకో॥ రామ॥

కామాదిచోరవర్గము జ్ఞానధనమును గైకొనఁ బూనిరి మేలుకో! యే మరకయు వారిఁ బోవిడిచీశ్వర తద్ధన మిఁక నద్ధా తున్న మేలుకో॥ రామ॥

సాక్షాన్నారాయణస్వాంతవారిజసీమ లక్షించి యున్నాఁడు మేలుకో! అక్షయమైన స్వయంప్రభ జూపఁగ మోతుగుండేశ్వర మేలుకో॥ రామా మేలుకొనుమా॥

వ. ఇట్లు మేలుకొలిపిన నిద్రలేచి రాముండు కాలోచితకృత్యంబులు దీర్చుకొని మజ్జనంబాడి సీతాసహితంబుగా సమస్తాలంకారంబులు చేసికొని భోజనంబొనర్చి మహావిభవంబుగా గొలువుకూటంబుఁ జేరి లక్ష్మణునకు యువరాజ్యం బిచ్చి తాను లోకాతీతపరమాత్ముండయ్యును లోకవిడంబనార్థ మవతరించెఁ గాన, దుష్టనిగ్రహ శిష్టానుగ్రహంబులు సేయుచుఁ బదునొకండు వేలసంవత్సరములు ధర్మంబుగా రాజ్యపరిపాలనంబుఁ జేయుచు సుఖంబుండె. అట్టికాలంబున—

తో: జనులకు దుర్భిక్షభయంబులు విషసర్పచోరభయములును। ననువుదప్పు రోగాదిభయంబుల నందక భోగము లొందుచును॥ రా॥

వ. సంతోషంబున నలరారుచుండిరి. పృథివి సర్వసస్యసంపూర్ణంబయియొప్పె. వృక్షంబులుఁ గుసుమఫలభరితంబులై యుండెఁ బార్వతీ! యిట్టి మహనీయచరిత్రం బాద్యంతంబుఁ గర్ణరసాయనంబుగా నీకొఱకు వివరించితిఁ గదా! యట్టి రామమూర్తి కృపాప్రసాదం బనుభవించి ముక్తురాలవుగమ్మా!

క. నాచేసీకుపదిష్టం
బై చెల్లిన మోతుగుండహరిచారిత్రం
బాచంద్రార్కంబుగనీ
భూచక్రమునందు నలరుఁ బూర్ణేందుముఖీ!

వ. అని బోధించిన పార్వతీదేవి బ్రహ్మానందవారాశియందోలలాడి శంకరగురుపదారవిందంబులకు వందనంబు లాచరించె. అనంతరం బయ్యాదిమదంపతులనుఁ గూర్చి మంగళంబు పాడె నెట్టులనిన:

చేగడ: అటతాళము. (కమలాంబ) వలె.

నిత్యమంగళం నిత్యానందునకు॥ నిత్య॥ అత్యంతజగదాకారి కికి॥ నిత్యమంగ॥ సత్యజ్ఞానానంతసాక్షిరూపునకు నిత్యానపాయిని యగు సీతకు॥ నిత్యమంగ॥ సాక్షాన్నారాయణసరసహృద్గోచర మోక్షగుండ రామమూర్తికి సీతకు॥ నిత్యమంగ॥

వ. ఇట్లు మంగళముఁ బాడి శ్రీ సీతారామబ్రహ్మప్రతిఫలితదివ్యాపోజ్యోతిస్స్వరూపంబుఁ దనహృత్కమలకర్ణికాంతరంబున సూక్ష్మంబుగాఁ గనుచు నిజానందంబునఁ దేలుచు గైలాసంబున నుండె.

ఆశ్వాసాంతము.

తో. అని తాళ్ళూరి నారాయణకవి రామాయణమును హరికథను। ఘనముగఁ జెప్పెను గథయం దిది రణకాండము చిలుకును సుధను॥ రా॥

ఇది వినువారలఁ కిహసౌఖ్యంబులు గొదువలేక చేకురును। ముదమునఁ దుదకట ముక్తిలభించును మోక్షగుండహరికృపను॥ రా॥

రామ రామ యనవే - శ్రీరామాయణకథ వినవే॥ పార్వతీ॥

గీ. మొదలి కావ్యమ్ము వాల్మీకిమునికృతమ్ము
రామచరితమ్ము భక్తలోకామృతమ్ము
హరికథగఁ గూర్చె రక్తి నారాయణుండు
వసుధ వెలయుత మాశశి భాస్కరముగ.

మోక్షగుండరామాయణము.

సంపూర్ణము.